# అద్భుత

# సజీవ సాక్ష్యములు



సేకరణ : సిస్టర్ గ్రేస్ విజయ టి.యస్

# ప్రభువు నామమునకే సదా మహిమ కలుగును గాక!






ప్రభువు పరిచర్యలో డా॥ సుందర రావు టి.యస్ గారు మరియు గ్రేస్ విజయ గారు








ప్రభువు సేవలో ఆనందిస్తున్న డా॥ సుందర రావు గారు మరియు గ్రేస్ విజయ గారు



# అద్భుత

# సజీవ సాక్ష్యములు

# అద్భుత సజీవ సాక్ష్యములు

ప్రథమ ముద్రణ
**జులై, 2016**

ప్రతులు
**1000 కాపీలు**

వెల
**రూ. 50/-**

రచయిత
**సిస్టర్. గ్రేస్ విజయ**
**విజయవాడ, అమెరికా**

ప్రచురణ

# మనసులో మాట



క్రీస్తునందు ప్రియ సోదరి గ్రేస్ విజయగారి అంకురిత దీక్షతో, ధృడ నిశ్చయంతో తెలుగు ప్రజల సజీవ సాక్ష్యాలను సేకరించి
వారి స్వంత ఖర్చులతో ప్రింట్ చేసి అనేకులకు పంచిపెట్టే ఈ అద్భుత పరిచర్యకు నేను ఆశ్చర్యపోతున్నాను. దేవునికి హృదయమారా స్తుతులు సమర్పిస్తున్నాను. సాక్ష్యాలు సేకరించటం అనేది సామాన్యమైన పని కాదు, అనేక సంవత్సరాలు ప్రచురణ పరిచర్యలో వున్న నాకు అది ఎంత కష్టతరమో నాకు బాగా తెలుసు. వివిధ ప్రజలతో మాట్లాడటం వారి ఆధ్యాత్మిక అనుభవాలను సేకరించటం సార్వత్రిక సంఘానికి క్షేమం కలిగేలా అందరికీ అందుబాటులో ఈ పుస్తకాలను ఉంచటానికి కృప చూపుతున్న దేవునికే సమస్తమైన మహిమ ఘనత ప్రభావాలు.

ఈ పుస్తకాలన్నీ UECF వెబ్ సైట్‌లో వుంచటం వలన ప్రపంచ వ్యాప్తంగా వున్న తెలుగు ప్రజలు వీటిని చదివి ఎంతగానో దీవించ బడుతున్నారు. UECF ప్రసిడెంట్ గారు సోదరులు పిల్లి జాషువ గారికి ప్రత్యేక అభినందనలు.

ప్రకటన గ్రంథం 7వ అధ్యాయంలో పరలోకపు దృశ్యాన్ని మనము చూస్తాము. ప్రతి జనములోనుండి, ప్రతి జాతిలో నుండి, ప్రతి భాషలోనుండి, ప్రతి ప్రజలలోనుండి

ప్రభువును స్తుతించి, ఆరాధించి, సేవించేవారిని చూస్తాము. ఈ పుస్తకాలలోని సాక్ష్యాలు మీరు చదువుతుండగా మీకు కూడా అలాంటి అనుభూతే కలుగుతుంది అనటం అతిశయోక్తి కాదు, సందేహమే లేదు. అందరిలోనుండి తనకు సాక్ష్యంగా ప్రజలను ఏర్పరచుకుంటున్న దేవునికి మరో మారు వందనాలు సమర్పిస్తూ... ప్రియులు సుందర్రావు గారు సోదరి గ్రేస్ విజయగారికి దేవుడు అప్పగించిన ఈ అద్భుత పరిచర్యను బట్టి ఈ దంపతులిరువురినీ మనసారా అభినందిస్తున్నాను.

దేవుడు తన వాగ్ధానం ప్రకారం పక్షిరాజు యవ్వన బలాన్ని ఈ ప్రియులకు ప్రసాదించి రానున్న రోజుల్లో ఇంకా అనేక గ్రంధాలు వీరిద్వారా వెలువడాలని కాంక్షిస్తూ.... ప్రభువు కృపాసనం వద్ద విజ్ఞాపన చేస్తున్నాను.

ప్రభువు పరిచర్యలో....

(డా॥ దేవసహాయం దండల)
ప్రసిడెంట్, సేవియర్స్ హార్ట్‌బీట్ మినిస్ట్రీస్
ఎడిటర్, స్పందన ఆధ్యాత్మిక మాస పత్రిక
విజయవాడ
ఫోన్ 9490113300
devadandala@gmail.com

# మంచి మాట



ప్రభుని పాదాలకు నమస్కరించి స్తుతిస్తున్నాను మీకు నా శుభాకాంక్షలు

ఘనమైన దేవుని ఆరాధిస్తూ, ప్రతి దినము క్షమాపణ కోరుతూ, నిరంతరము కృతజ్ఞత చెల్లిస్తూ విజ్ఞాపనల యందు ఎడతెగక ఆనందించుచు విశ్వాసుల విలువైన సాక్షానుభవాలు సేకరించాను. అ సాక్ష్యాలు అనేకులకు ఆశీర్వాదకరంగా ఉండాలని దేవునికి కృతజ్ఞతతో దేవుడు నాకిచ్చిన యీ పనిని నమ్మకంగా కొనసాగించు ధన్యతనిచ్చారు. ఆపోస్తలుల కార్యాలలో ప్రతి వ్యక్తి 29వ ఆద్యాయము కావాలి (ACTS) పద్ధితిలో ప్రార్ధించుట విశ్వాసికి అత్యవసరము. ACTS అనగా కార్యములు గనుక విశ్వాసి పత్రికలుగా ప్రతి చోట సాక్షిగా కార్యాచరణలో నిమగ్నమై యుండు వారి అనుభవాలన్నీ చదవరులకెంతో స్పూర్తినిస్తాయి. జాతి, మత, కుల విబేధాలకతీతంగా క్రీస్తు రక్తబంధఫలముగా ఒక పుస్తకములో ఇమిడి యుండుట గమనార్హం. మహిమకరమైన తలంపులు దేవుని గూర్చి మధుర భావాలు ఆయన పొలంలో పని చేసే సాక్షి జీవితాన్ని కొనసాగిస్తున్న శ్రేష్ట సాక్షుల జీవితాన్ని ఒక పుస్తకములో పొందుపర్చు కృప నాకనుగ్రహించారని దేవుని వినయంతో స్తుతిస్తున్నాను.

ఈతరంలో మాదిరి చూపే వ్యక్తుల జీవితానుభవాలు పుస్తకం ద్వారా తెలిసికోగలము. ఈ సాక్ష్యములో వ్యక్తులకు దేవుడు మధుర హృదయ వైద్యుడు నిజమైన

రాజు. ఈ క్రీస్తు జ్ఞానమునకు మించిన ప్రేమనందించే దాత. అంతే కాదు అన్యోన్య సహవాసం కలిగి జీవించుటకు స్ఫూర్తినిస్తాయి. క్రీస్తునందున్న వారే శ్రేష్టమైన జ్ఞానవంతులని వారి ప్రభావము అనేకుల రక్షణకు దోహదము చేస్తూ ఆత్మల జాలరులుగా సేవలను అభినందించి దేవుని స్తుతించే ధన్యతనిస్తాయి. ఇందు దాయబడిన ప్రతి విశ్వాసికి నా నిండు కృతజ్ఞతలు, అభినందనలు. గతంలో నుండి నేటి వరకు ఎంతో ప్రోత్సహాన్నిచ్చి స్పందన ద్వారా వేలాది మందికి పరిచయం చేస్తూ ముద్రణకై గొప్ప సహకారాన్ని సహనంతో అందించే డా॥ దేవ సహాయం గార్కి వందనాలు.

ప్రింట్ అయిన సాక్ష్యాలను స్వయంగా జాయ్ పీటర్‌గారు, మైఖల్ డేవిడ్ ద్వారా స్వీకరిస్తూ, తప్పొప్పులను సరిచేస్తూ, అదనపు గొప్ప సాక్ష్యాలనందించి సహకరించిన రీతికి వారికి ప్రత్యేక ధన్యవాదాలు. ఒక్క నెలరోజులు అమెరికా నుండి విజయవాడ చేరి అవిరామంగా పుస్తక ముద్రణ కొనసాగించుటలో సహకరిస్తున్న ఎవాంజలిన్ (మస్తాన్‌బీ) నాకు కుడి భుజంగా సేవలందిస్తూ పరిచర్యలో తనవంతు కృషికై కృతజ్ఞతలు ఇటీవల స్వయంగా కన్పించి పరిచయమై ముద్రణకు, సలహాలకు జత పనివానిగా నుండిన రెవరెండ్ విజయ్‌పాల్ గారిని నేను అభినందిస్తూ, మరెన్నో గొప్ప కార్యాలు ఆయన పరిచర్యలో చేయాలని దీవిస్తున్నారు. ఎందరో మరెందరో ప్రత్యేక్షంగా, పరోక్షంగా సహకరిస్తూ ప్రోత్సహిస్తూ అభినందిస్తున్నందుకై వందనాలు. నా యీ పుస్తక సేకరణ పరిచర్యకు సహకరిస్తున్న నా కుమార్తె, కుమారుడు కూడా అవసరమగు వనరులు, పెన్ను, పేపరు, స్కానింగులలోను ఆర్థికంగా పుస్తక ముద్రణలోను గతం నుండి నేటి వరకు చూపిన ప్రత్యేక శ్రద్ధ అభినందనీయాలు. వారి చేయూతలో దగ్గర దగ్గరగా 40 పుస్తకాలు నేటికి 37 పుస్తకాలు www.uecf.net వెబ్‌సైట్‌లో నుండి అనేకులకు అందుబాటులో ఉండుట ప్రభువు కృప. మా యీ పుస్తకాలు నేడు పొందుపరుచుటకు సిద్ధంగా ఉండుటకు ప్రభువిచ్చిన మహాశక్తిని బట్టి స్తుతిస్తున్నాను.

మా చదవరుల అభినందన అభినందన, ప్రోత్సహనికైనా నా వందనాలు

పరిచయం లేని సందేశాలనందుకొని డి.టి.పి. చేస్తూ 600 పేజీలకు పైగా ముగించిన ప్రతిభ నా కుమారుని పేరు గల డేవిడ్ మైఖల్‌ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెల్పుచున్నాను.

**నాకిష్టమైన మాట : పరలోకం నీ కళ్ళలోను, క్రీస్తు నీ గుండెల్లోను ఉంటే**
**లోకం నీ కాళ్ళ క్రింద ఉండదా!**

శుభాకాంక్షలతో సదా మీ సేవలో....

సోదరి గ్రేస్ విజయ.

# విషయసూచిక


ముందుమాట 05

మంచి మాట 07

సాక్షుల పరిచయం 13

1. నా జీవితం ధన్యమైనదని దేవుని స్తుతిస్తున్నాను. 22

భాను, అమెరికా, న్యూయార్క్

2. క్రీస్తును శ్రమలో ఎరిగి ఆయన కృపతో జీవించుచున్నాను 31

సూర్య నారాయణ మూర్తి, హైదరాబాదు.

3. క్రీస్తు సజీవుడగు దేవుడు, మాట్లాడి బోధించే గొప్ప రక్షకుడు. 45

స్వాతి సుధాకర్, విజయవాడ

4. బైబిలు ఒక వీలునామా ఆ పెన్నిధిని బట్టి క్రీస్తును కీర్తిస్తున్నాను. 49

శాంతి సుబ్బారావు , విజయవాడ

5. ఎంత పాపినైనను యేసు చేర్చుకొనును. 53

సుబ్బారావు , విజయవాడ

6. అద్భుతాలు చేయు దేవుడు నా రక్షకుడు 57

ప్రీతమ్ చీలి, అమెరికా

7. బాల్యము నుండి క్రీస్తు ప్రేమ, కాపుదల 64

శ్రీమతి చాంధిని వింధ్య, విజయవాడ

8. యేసు క్రీస్తు మార్గము, సత్యము 74

రోష్నా శ్రీధర్, అమెరికా

9. ఉజ్జీవంతో నిండిన ఆత్మాభిషేకం సుధ, గుంటూరు 83

10. సువార్త ప్రకటించు పాదములు సుందరములు 92

కృష్ణ ప్రసాద్, విజయవాడ

11. బాల్యం నుండి నేటి వరకు తోడై యుండి కాపాడు కాపరి 96

అమ్మాజీ రావు గారు, అమెరికా

12. భూమిపై పరమ కానాను అనుభవాలు 100

శ్రీమతి లీల, హైదరాబాదు.

13. చేతబడి ప్రభావము నుండి రక్షించి.... 112
యేసు రత్నమ్మ , కడప .
14. క్రైస్తవ సంస్థ ద్వారా క్రీస్తును స్వీకరించాను 116
లీలా, విశాఖపట్నం
15. అన్ని వేదాలను పటించి క్రీస్తును గురించి బైబిలు తెలిపిన సత్యాలు 120
డాక్టరు రాగా బింద్రా, చైనా/అమెరికా
16. అద్భుత శక్తిగల దేవుడు నన్ను వెదకి రక్షించి సేవకు సిద్ధపరిచారు. 130
ఎస్తేరు పద్మ, హైదరాబాదు
17. యేసు నామము స్తుతించుటలో అద్భుత శక్తి దాగిఉన్నదని.. 134
సూర్య భగవాన్,
18. సృష్టికర్తను కనుగొని విదేశాలలో జీవించే కృప పొందాను 138
సుదర్శన్, సింగపూరు
19. కష్టాలలో ఆదరించు క్రీస్తు రమాదేవి, హైదరాబాదు 145
20. క్రీస్తు దీనులను ఆదరించువాడని నమ్మాను పరమేశ్వరి, 149
21. సజీవుడు వాక్యం ద్వారా మాట్లాడి రక్షణ ఇచ్చారు 152
ప్రీతి క్రిష్ణన్, బెంగళూరు
22. క్రీస్తు నా కొరకు రక్తమిచ్చిబలిఅయ్యారు జయమ్మ విజయవాడ 155
23. స్వస్థపరచు ప్రభువు గొప్పమేలులు చేశారు సత్యవతి, చిలుకూరు 159
24. దేవుని ఆరాధించకుండా బ్రతుకలేము క్రీస్తే నిజ రక్షకుడు. 164
గండికోట శ్రీనివాస్
25. లోతైన భక్తితో క్రీస్తుతో జీవించుట నేర్చుకున్నాను 166
శోభ హైదరాబాదు
26. క్రీస్తే సర్వాధికారి, సజీవుడు, అద్భుతాలు చేయువాడు 172
సునిత, హైదరాబాదు
27. దుర్వాసనాల వలన అన్ని కోల్పోయిన నన్ను క్రీస్తు కాపాడారు 174
రెవ. డా. అబ్రహాము గారు
28. క్రీస్తు పాదాలను అనుసరించుట నా ప్రభువు నేర్పారు. 178
దివ్య, హైదరాబాద్

29. స్వస్థపరచు దేవుడు స్వరముతో మాట్లాడు దేవుడు 184
వెంకట్రావు , విజయవాడ
30. ఎన్నికలేని నన్ను ప్రభువు ఉన్నత స్థానమిచ్చి నడిపిస్తున్నారు 187
ఆదిలక్ష్మి అమెరికా/ కాకినాడ
31. ఏకాంత జీవితంలో దు:ఖమును తొలగించిన నా ప్రభువు 192
రాజ్యలక్ష్మి, టెక్సాస్, అమెరికా
32. సత్యాన్వేషణలో క్రీస్తు నన్ను రక్షించి నడిపిస్తున్నారు. 201
లలిత, హైదరాబాదు / అమెరికా
33. దిక్కులేని దీన దరిద్రులకు అండగా ఉండు క్రీస్తు నా రక్షకుడు. 206
అబ్రహాము , విజయవాడ
34. నా యవ్వన జీవితంలో ప్రత్యక్షమైన దేవుని ప్రేమ, చక్రవర్తి గారు 211
35. క్రీస్తు నన్ను వెదకి రక్షించుటకు విశ్వాసులను పరిచయం చేశారు. 216
అమలేశ్వరీ, హైదరాబాదు
36. రక్షణ, స్వస్థత ఇచ్చేది క్రీస్తేనని విశ్వసించి వెంబడిస్తున్నాను. 219
నాగేశ్వర రావు, విజయవాడ
37. నా రక్షణకు కారణభూతుడైన యేసు క్రీస్తు. ఉమా శంకర్ 222
38. బైబిలులోని వాక్యము సత్యములు, చంద్ర శేఖర్ రెడ్డి 224
39. కృపామయుడగు క్రీస్తే రక్షకుడని తెలిసికొన్నాను 229
విజయ్ వెంకట్రామన్, గిండీ, మద్రాసు
40. క్రీస్తును ప్రేమించుటలో గొప్ప శాంతి హెప్సీబా, అమెరికా 236
41. క్రీస్తును నమ్మిన వారి జీవితం ద్వారా క్రీస్తును కనుగొన్నాను 241
పరంజ్యోతి, ఏలూరు
42. క్రీస్తు ప్రేమను కనుగొన్నాను రాంబాబు, 245
43. క్రీస్తు నన్ను ఆదరించి నడిపిస్తున్నాడు జీవన కుమారి 249
44. కేన్సర్ వ్యాధితో పోరాడి గెలిచిన విజేత సేమ్ భల్లా, 252
45. యేసు ప్రభువు సర్వ శక్తిమంతుడు, అల్ఫా, ఒమేగా 255
సుశీలా భల్లా, ముంబాయి
46. ప్రేమగల నాన్ననిచ్చిన దేవుని ప్రేమిస్తున్నాను ఆర్తీ భల్లా, ఢిల్లీ 258

47. విలువైన జీవిత పాఠాలు నేర్పించిన నాన్న 262

గ్రేస్ అపూర్వ, అమెరికా

48. క్రీస్తు ప్రేమలో ఎదిగే గొప్ప అవకాశం 264

ప్రవీణ్ కుమార్ (సేమ్ అల్లుడు)

49. క్రీస్తు నా జీవితంలో చాలును గంగా 266

50. క్రీస్తే మార్గము, సత్యము, జీవము సెంతిల్ కుమార్, చెన్నై 269

51. మంచి స్నేహితులు దేవుడిచ్చిన బహుమతి క్లే పాల్, అమెరికా 272

52. నా ప్రభువు నన్ను క్షమించి రక్షించారు జెస్సికా, అమెరికా 275

53. క్రీస్తే నిత్యజీవమిచ్చు ఏకైక దేవుడు వేదాచలము, బెంగళూరు 278

54. ప్రభుని సేవ చేయుటకు నా కు నా తల్లి జన్మ ఇచ్చింది 281

ఫ్రెడ్డి పాల్ గారు, కర్నూలు

55. ఎముకలలో అగ్నిని కలిగియున్న దైవజనుడు 283

బెన్సన్ ఇడహోసా, ఆఫ్రికా

56. ఐడాస్కడ్డర్ సి.యం.సి వెల్లూరులో వైద్యశాలకు గణనీయమైన సేవలందించింది. 289

ఐడాస్కడ్డర్, అమెరికా / వెల్లూరు.

57. క్రైస్తవ మిషనరీ ఇండియా ప్రజలకు సువార్త అందించిన మెడికల్ ఆఫీసరుగారి జీవిత విశేషాలు. 294

డాక్టరు లెహ్మన్ జీవితం, అమెరికా.

# సాక్షుల పరిచయము

ఆత్మీయ జీవితము చిగురించుటకు భక్తుల సహవాసం అత్యవసరము. విగ్రహ పూజలలో లీనమై నిజ దేవుని తెలిసికోలేని ఎందరో లోకాశలలో తీనమై నశించుచుండగా, క్రీస్తు వెదకి రక్షించిన గొప్ప విశ్వాసుల సాక్ష్యాలు మీకు పరిచయం చేస్తున్నాను. దేవుని పరిచర్యలో ఒక దీన పాత్రగా నన్ను ఉపయోగించుకొన్న నా రక్షకునికి నా హృదయ పూర్వకమైన కృతజ్ఞతలు సమర్పించుకుంటున్నారు.

**1. భాను - అమెరికా :001-516-616-5119**

హిందూ సాంప్రాదాయాలలో ఉన్న పూర్వీకులకు భిన్నంగా తల్లి నిజ రక్షకుని ఆశ్రయించి, భర్తను రక్షించుకున్నారు. ఆమె అచంలంచల భక్తి ప్రార్థనా జీవితమునకు చెల్లి అరుణకు గొప్ప పునాదిగా నిలిచింది. ఇరువురి కుటుంబాల వలన నేడు అమెరికాలో ఫార్మసీలో వందల మందికి జీవనోపాదిని కలిగిస్తూ విశ్వాసయాత్ర కొనసాగిస్తూ ఆదర్శంగా నిలచియున్నారు. వివాహ సమయంలో తల్లిదండ్రుల అకాల మరణం కంటనీరు తెప్పిస్తుంది. యెహోవాను స్తుతించుట మంచిది, మహోన్నతుడా నీ నామమును కీర్తించుట మంచిది. అని చాటి చప్పే భాను జీవితం గొప్ప ప్రేరణ ఇచ్చి అనేకులు అనుసరించు ధన్యత ఇస్తుంది.

**2. సూర్య నారాయణ మూర్తి చింతలపూడి గారు :**

వ్యాపారస్తుల వంశంలో జన్మించి చిన్న వయసులో ఆంధ్రా బ్యాంకులో ఆఫీసరుగా రాణించే రోజులలో వెన్నెముక సమస్యతో చక్రాల కుర్చీకి పరిమితమయ్యారు. తల్లి మరచినా మరువని దేవుని ఆసుపత్రిలో క్రైస్తవురాలి సలహా పాటించి క్రీస్తును నమ్ముకున్నారు. గొప్ప మనసున్న ఫ్లోరీ అనే అందమైన యువతితో ప్రభువు మాట్లాడి మూర్తిగారిని వివాహం చేసుకోమని తెలుపగా నాటి నుండి నేటి వరకు మంచి సంఘం ప్రోత్సాహంతో గొప్ప ఆదర్శవంతమైన క్రైస్తవ జీవితాన్ని కొనసాగిస్తున్నారు. క్రీస్తుకు సాక్షిగా ఉండుటకు అంగ వైకల్యం అడ్డురాదని నిరూపించారు.

**3. స్వాతి సుధాకర్ చింతలపూడి గారు - అమెరికా/విజయవాడ**

మత్తయి 9:9 క్రీస్తును నమ్మిన శిష్యుడు మత్తయి గతంలో లోకాశలుగలవాడు, క్రీస్తు పెదవుల నుండి వచ్చిన మధురమైన మాట అతనిని సమస్తము విడచి దేవుని సేవించు ధన్యత ఇచ్చింది. నేడు అమెరికాలో ఉన్న డాక్టరు గిరి గారి తల్లిదండ్రులు గిరి తన స్నేహితుని ద్వారా విశ్వాసాన్ని తన సాక్ష్యము ద్వారా రక్షణానుభవం పొందు భాగ్యమునందించారు. గిరి తల్లిదండ్రులు విజవాడలో ప్రముఖ బట్టల వ్యాపారస్థులు కళేశ్వరరావు రోడ్డులో 14వ నెంబరు శాంతి టేక్స్టైల్ నడిపేవారు. వీరి కుటింబీకులంతా క్రీస్తును స్వీకరించి నేడు 22మంది భక్తితో సేవించుట ఆశ్చర్యం కలిగిస్తుంది. మూర్తిగారు వీరి స్వంత బంధువుగా వారి వంశంలో క్రీస్తు అనుచరునిగా అనేకులకు గొప్ప అనుభవ సాక్ష్యాన్ని అందిస్తున్నారు. డాక్టర్ గిరి సోదరుడు

సుధాకర్ క్యాన్సరుతో మరణించు సమయంలో గొప్ప నిరీక్షణ కనపరిచారు. వీరి సాక్ష్యాలు క్రైస్తవులకు నిరీక్షణ అందిస్తాయి.

**4, 5. శాంతి, సుబ్బారావు గారు**

14వ వస్త్రలతకు అధినేతలే స్వాతి, శాంతి అన్నయ్య భార్య కాగా వీరంతా కృపా నిధి సంఘ సభ్యులు సుబ్బారావు గారు ఇల్లు విడచి 7 సం॥లు వ్యర్థమైన జీవితం గడిపిన రోజులలో శాంతి చూపిన నిబ్బరము సంఘ ప్రార్థనల ప్రభావం చాలా శక్తి గల ప్రార్థన బైబిలు మన వీలునామా అన్నారు. వీరిలో 22 మంది సాక్ష్యాలు పొందుపర్చు అవకాశం లేనప్పటికీ ఈ ముగురి అనుభవాలు అందరికీ ఆశ్చర్యం కలిగించే విశ్వాసం వృద్ధి చేస్తాయని నా నమ్మకము. వీరి ముగురిని సంప్రదించు ఫోను శాంతి సెల్ : 9246414335

**6. ప్రీతమ్ చీలి గారు - అమెరికా :**

హిప్రీతమ్ నా స్నేహితురాలి అక్క కుమారుడు సతిమణీ డాలీ విజయవాడలో విద్య అభ్యసించింది. వీరి వివాహానికి నేను వెళ్లాను. ఎంతో కోరికతో బిడ్డ కొరకు నిరీక్షించు సమయంలో లోపముతో మరణ అంచుటను తాకిన పసి బిడ్డ ప్రాణము కోసం తండ్రి, తల్లి ప్రార్థన చేసి సజీవంగా పొందుకున్న క్లిష్ట పరిస్థితిలో దేవుని వాగ్దానాలను నమ్మి అంచలంచల విశ్వాసులుగా వారి సాక్ష్యం వివరించారు. నేడు వారి బిడ్డ ప్రత్యేక స్కూలులో చదువుచూ సమర్థవంతురాలు గా బిడ్డ జీవితాన్ని వివరించారు. అవయవ లోపాలు కలిగిన బిడ్డను పొందిన తల్లిదండ్రులకు గొప్ప ఐరట కలిగించే ఈ సాక్ష్యము అపురూపము.

వారి ఫోను నెబరు : 001-609-865-9461

**7. చాంధినీ విండ్య గారు అమెరికా (రిటైర్డ్ ప్రిన్సీపాల్)**

గతంలో చేసిన ప్రాంతంలోనే నేను చాంధీనిగారు విజయవాడలో సుపరిచితులు, అమెరికాలో ప్రార్థనా సెల్ బృదంలో సభ్యులమయ్యాము. ఆమె సాక్ష్యము ఆడియో ద్వారా విని వ్రాయగలిగాను, ఆమె యవ్వనంలో భర్తను కోల్పొయిననూ గొప్ప వాగ్దానాలను పొంది క్రీస్తుతో నడచి బిడ్డలను ఉన్నత స్థాయికి చేర్చారు. పేద, గొప్ప తేడా తెలియని నిరాడంబర జీవిగా నాకు కొన్ని సాక్ష్యములను పరిచయం చేశారు. వారి పరిచయంలో విన్న సాక్షాలను బట్టి ఆమె ప్రేమ గలది. వీరి గురించి తప్పక తెలిసికోగలరు. రాజ్యలక్ష్మి, ఆది లక్ష్మి, వెంకటరావుగారు, రత్నమ్మ, గారిని వీరు పరిచయం చేసారు. ఎందరో పాస్టర్లకు ఆర్థిక సహాయము అందించుచు ప్రేమ చూపేవారు. జయ కుమార్ గారి ద్వారా అబ్రహాము గారు, దానియేలు గారు, అమలేశ్వరీ, నాగశ్వర రావు గార్ల పరిచయాలు వీరి కృషి మాత్రమే

**8. రోష్నా శ్రీధర్ గారు - అమెరికా**

ప్రార్థనా సెల్‌సభ్యులు పరిచయం చేసిన ముస్లిము యువతి సాక్ష్యము (చెప్పనాశక్యమైన అద్భుతాల నిలయం క్రైస్తవ యువకుని వివాహమాడింది. అతనిని ముస్లీంగా మార్చాలని విశ్వ ప్రయత్నాలు చేసింది. నా దేవుడు సజీవుడు మాట్లాడే దేవుడన్న మాట నమ్మి ఆయనను

చేరింది. ఇంటికి తిరిగి వచ్చి అసంకల్పితంగా గోడపై క్యాలెండరుపై ఉన్న వాక్యాన్ని తెలుగులో చదివింది. శాశ్వతమైన ప్రేమతో నిన్ను ప్రేమిస్తున్నాను. విడువక నీపై కృప చూపుదును. ఆ కృప నాటి నుండి నేటి వరకు తెలుగు రాని రోష్నా చదివే అద్భుతమిచ్చిన దేవునిని నమ్మింది. అమెరికాలో వర్జీనీయలో ఉద్యోగిగా ఉంటూ విరామ సమయంలో క్రీస్తు నిజ రక్షకుడని వాక్యం చెప్తూ దేవునిని మహిమపరుస్తుంది. **ఫోను నెంబరు : 001-571-242-6764**

**9. శ్రీమతి సుధ గారు : గుంటూరు**

మంగళగిరి కాలేజిలో లెక్షరరుగా పని చేస్తున్నారు. బాల గోల హిందూ మతం నుండి రక్షించబడి అమెరికాలో మంచి సాక్షిగా ఉంటూ మేము ప్రార్థన సెల్‌లో వినే దైవ సందేశాలను బట్టి ఆత్మీయ మేలులు పొందుటకు బాలతో పరిచయం చేయబడిన గొప్ప తలాంతులు గల వ్యక్తి సుధగారు. శ్రావ్యంగా పాట పాడి స్తుతిస్తారు. సుతి మెత్తగా మధురమైన రీతిగా వాక్యము వివరించగల నేర్పు గలవారు. వీరి వాక్యాలు విన్నారు. ఆడియో సాక్ష్యము విని చదువరులంతా వివరంగా ఆమెకు స్ఫూర్తినిచ్చిన అనుభవాలన్నీ తెలిసికోవాలనే ఆకాంక్షతో మీకందిస్తున్నాను. వీరందరి సాక్ష్య సుమమాలలో సువాసనలు వెదజల్లె పరిమాణలో నేను ఉక్కిరి బిక్కిరి వీరి ఫోను 8019400291

**10. శ్రీకృష్ణ ప్రసాద్ గారు -విజయవాడ**

సత్యాన్వేషణలో క్రీస్తే సజీవుడని నమ్మాను. నా భార్య ముందుగా క్రీస్తును నమ్మింది. అనేక అనారోగ్యాలు సంభవించాయి. బాబు కనుదృష్టి కోల్పోగా ప్రార్థనా ద్వారా స్వస్థత పొందాడు. దేవుని కీర్తించి ఆనందిస్తున్నారు. సంఘ కాపరి నడిపింపు క్రీస్తు ప్రేమలో సాగిపోవు కృప నిస్తుంది. అన్య దేవతలనెంతో భక్తితో పూజించిననూ లభించని గొప్ప శాంతి ఈ ప్రభువులో ఉన్నదన్నారు ఫోను 969436980

**11. అమ్మాజీ గారు - అమెరికా :001-785-580-8002**

బాల్యం నుండి క్రీస్తు విశ్వాసంలో కొనసాగి హిందూ సాంప్రదాయంలో ఉన్న ఉన్న భర్తను వివాహం ద్వారా రక్షించుకున్నారు. ఎన్నో ప్రేమహీన అనుభవాలను ఓర్పుగా సహించి అద్భుతంగా అక్కగారి సహకారంతో అమెరికా లో స్థిరపడినారు. 40 సంవత్సరాలుగా అమెరికాలో తెలుగు ప్రార్థన సెల్‌లో ఒంటరిగా ఉన్నప్పుడు న్యూజెర్సీ మా ప్రేయర్ సెల్, పేనుయేలు సంఘ సభ్యులు సన్నిహితులయ్యారు. ఎన్నో అద్భుతాలు చవిచూసి కొనసాగుచున్నారు.

**12. శ్రీమతి లీలా గారు - హైదరాబాద్**

హిందూ సాంప్రదాయలలో జీవిస్తూ వివాహం ద్వారా అత్తగారు విశ్వాసీ అయిననూ క్షమించలేని బలహీనతలు ఆర్థిక పరంగా ఇబ్బందులు ఎన్నో శోధనలలో ప్రభువు దర్శనాలు స్వరంతో మాట్లాడి కర్తవ్యము బోధించి స్థాయి వీరి రక్షణానుభవం అందల మెక్కించగా మంచి వక్తగా పరిచయమయ్యారు. వీరు గొప్ప ఆదర్శము మా ప్రార్థనా సెల్‌లో ముఖ్య

విశ్వాసీ బాల గోరి గారి అతి సన్నిహితులైన స్నేహితులు పరస్పరం హైదరాబాదులో బలపడిన గొప్ప అనుభవాలన్నీ క్లుప్తంగా వివరించారు. లీలాగారు నాకు అతి సన్నిహితులై ఎన్నో ఆత్మీయ అనుభవాలు పంచుకున్నారు. వీరి సంప్రతింపులు ఎందరికో ప్రోత్సాహాన్ని అందిస్తున్నాయి. ఫోను 9052017181

**13. శ్రీమతి యేసు రత్నమ్మ – కడప**

శ్రీమతి చాందినీ గారు నివసించే అమెరికా టెక్సాస్ ప్రాంతంలో యేసు రత్నమ్మ గారి కుమార్తెతో పరిచయం ద్వారా వీరి సాక్ష్యము సేకరించగలిగాను భయంకర సైతాను శక్తులు తీవ్రంగా బాధించగా క్రీస్తును ఆశ్రయించి విడుదల పొందాను. కన్నీటి ప్రార్థనల ద్వారా బిడ్డలు గొప్ప విద్యను, ఉద్యోగాలను పొందారు. దీన స్థితి నుండి విడిపించిన రీతిని బట్టి దేవునికి కృతజ్ఞత కలిగి ఉన్నారు. వీరి ఫోను : ఇండియా – 9046518831,

అమెరికా – 001-904-651-8831

**14. డాక్టరు లీలా – విశాఖ పట్టణం (రష్యా)**

హిందూ సాంప్రదాయ కుటుంబంలో జన్మించి స్నేహితుల ద్వారా క్రీస్తును రష్యాలో చదివే రోజులలో రక్షణ స్థిరత కొరకు బాప్తిస్మం పొంది, విశాఖలో అమ్మ నాన్నల వ్యతిరేకతలను ఎదుర్కొంటూ దృఢ విశ్వాసంతో నిలిచిన డాక్టరు లీలా యవ్వనస్థులకు గొప్ప స్ఫూర్తి ఇటీవల వివాహం ప్రభువే నిర్ణయించారు.

**15. డాక్టరు రాగాబింద్రా – అమెరికా**

ఆంధ్ర ప్రదేశ్‌లో విద్య ముగించి రష్యాలో డాక్టరు కోర్సు చదివే రోజులలో సత్యాన్వేషణతో క్రీస్తు ఔన్నత్యాన్ని గ్రహించు కృప తోటి విశ్వాసుల జీవితాలను పత్రికగా చదువుట వల్ల వివరించిన ఆడియో ద్వారా లీలా, రాగా బింద్రా స్వరాన్ని సిస్టరు జయశీల ప్రార్థన సెల్ ద్వారా సేకరించాను. అమెరికా ఫోను – 001-732-654-7852

**16. శృతి పద్మ – హైదరాబాద్**

శృతి తండ్రి మిలటరీ ఆఫీసరుగా తల్లి పూజారి వంశస్థురాలిగా జీవిస్తున్న వారికి ఇద్దరు అమ్మాయిలలో శృతి చిన్నది. పెద్దమ్మాయి స్నేహితుల ప్రభావంతో క్రీస్తుని నమ్మింది. చెల్లికి, ఈమ్మకు క్రీస్తే నిజ దేవుడని పదే పదే ప్రోత్సహించేది. అకస్మిక మరణ సమయంలో క్రీస్తును నమ్మండని తల్లికి, చెల్లి శృతితో చెప్పి ప్రభువుని చేరింది. నేడు తల్లి శృతి ప్రభుని నమ్మి ఆయన సేవలో నిమగ్నమయ్యారు. వీరి సాక్ష్యము ఆశ్చర్యం కలిగిస్తుంది.

**17. సూర్య భగవాన్ – హైదరాబాద్**

హించేత ప్రభావంతో తన భార్య ఎన్నో క్లిష్టమైన అనుభవాలలో నలిగిన సమయంలో క్రీస్తును నమ్మిన విశ్వాసుల పరిచయంతో ఒక పేద వృద్ధ విశ్వాసీగా కేవలము విశ్వాస సహితమైన ప్రార్థన ద్వారా మూడు మాటలను నమ్మకంతో ఉచ్చరించింది. అద్భుత విడుదల పొందగా సూర్య భగవాన్‌గారు క్రీస్తును నమ్మి అనుచరుడయ్యాడు. ఆత్మ జాలరిగా ఉన్నారు.

18. సుదర్శన్ గారు

సింగపూరు చేరి క్రీస్తు కొరకు ఆత్మల జాలరిగా సిద్ధపర్చిన రీతి చాలా ఆశ్చర్యం కలిగించ గలదు. క్రీస్తును ద్వేషిస్తూ దైవజనులకు అపహాస్యం చేస్తున్న సుదర్శన్‌గారు యవ్వనంలో నక్షత్రముల సంఖ్యను ఆయనే నియమించెను. వాక్యము ద్వారా రక్షణ పొందారు. వీరి సాక్ష్యము వింతైన అనుభవం.

19. రమాదేవి గారు

అన్య ఆచారంలో ఉన్న నేను చదువుకునే రోజులలో బాల్యంలో ప్రైవేటుకు వెళ్ళినపుడు సుదర్శన్ గారి ద్వారా క్రీస్తు ప్రేమను కనుగొన్నాను. 10వ తరగతిలోనే వివాహ అనుభవం తప్ప లేదు. అమ్మ భక్తులను ఆదరించేది. భర్త మారాలని ప్రార్థన చేసేది. అవసరాలు తీర్చబడి జీవితాలు మారడం వివరించింది.

20. పరమేశ్వరీ గారు

బాల్యంలో విగ్రహారాధనలలో అవాంతితో గడిపాను, ఒకసారి టీచరు బాధించగా ఏడుస్తూ నదిని చేరినపుడు బైబిలు కనిపిస్తే వాక్యం చదువగా వాక్యం దేవుడై ఉండగా ఆమె జీవితాన్ని మార్చింది. ఆమె దానిని వివరించిన తీరు అద్భుతం.

21. ప్రీతి క్రిష్ణన్ గారు

అన్య దేవతలను బాల్యం నుండి సేవిస్తూ క్రమము పాటించేది. క్రొత్త నిబంధన ద్వారా క్రీస్తును కనుగొనుట గొప్పగా ఆయనను అన్వేషించింది. న్యూలైఫ్ సహవాసంలో బలపడింది. క్రీస్తు ప్రేమను రుచి చూచి తెలిసికొని రక్షణ పొంది బాప్తిస్మము తీసుకొని స్థిరపడి సాక్షిగా జీవిస్తుంది.

22. జయమ్మ గారు

హిందూ ఆచారాలను అనుసరించేది, పెండ్లి తరువాత మేకలు బలులుగా అర్పించేవారు. క్రైస్తవ విశ్వాసులు ప్రార్థనలకు ఆహ్వానించారు. భర్త అకారణంగా కోర్టు జైలు శిక్షలో అవమానాలన్నీ క్రీస్తును నమ్మిన తరువాత తొలగించబడినవి. క్రీస్తు అద్భుత దేవుడని సాక్ష్యమిస్తున్నది.

23. సత్యవతి గారు

హిందూ ఆచారాలను అనుసరించి ఆనందించే రోజులలో సంతోషంగా గడిపింది. గాని గుండె జబ్బు వల్ల వివాహ సమస్యలలో నలిగిపోయింది. ఆసుపత్రి పాలై దు:ఖపడేది. స్వస్థపరచు దేవుని గురించి తెలిసికొని అప్రయత్నంగా ప్రభువా అని పలికి అద్భుతములన్ని పొంది క్రీస్తుకు సాక్షిగా నిలిచింది.

24. గండికోట శ్రీనివాస్ గారు

బాల్యంలో నాన్నమ్మ గారికి కాన్సరు వ్యాధి సోకగా క్రీస్తును నమ్మిన విశ్వాసుల పరిచర్య సందేశాల ద్వారా క్రీస్తును నమ్మాను. సంతానం లేనపుడు ప్రార్థన ద్వారా పొందాను.

వ్యాపారంలో నష్టం కలిగింది. పాస్టరు జయకుమార్‌గారి సందేశాల వల్ల రక్షణ బాప్తిస్మం స్థిరత కలిగి దేవునిలో ఆనందంగా జీవిస్తున్నారు.

**25. శోభ గారు**

బాల్యం నుండి భక్తిగా ఉన్నానని భ్రమపడ్డాను. 7వ తరగతిలో బాప్తిస్మము తీసుకొని దేవునికి దగ్గర కావాలని ఆశించాను. చిన్న దానివి కద 2 సంవత్సరాలు కనిపెట్టు అన్నారు. వివాహ జీవితంలో నా భర్త దూర ప్రాంతంలో ఉద్యోగినిగా ఉండగా మామగారి పరిచర్య, నిరాధరణలో గొప్పగా ఆదరించి కాపాడిన నా రక్షకుడి ప్రేమ మరువలేను. బాబు యాక్సిడెంటులో లివరు బాధలో ఉండగా ప్రార్థన ద్వారా కాపాడారు. అమ్మ స్వస్థత, బాబు స్వస్థత ద్వారా అన్యుడైన డాక్టరు శాస్త్రీగారు నేను నమ్మిన దేవుడు గొప్ప దేవుడు నిజమైన దేవుడని సాక్ష్య మిచ్చాడు.

**26. సునీత**

ప్రతి విశ్వాసీ ఆత్మీయ జీవితం బలం కొరకు మంచి సందేశాలను అందించే సంఘం, పాస్టరుగారు అవసరం పి.ఆర్.కె రావు గారు, మాకు చాలా ఆత్మీయ పాఠాలు నేర్పి మమ్ములను విశ్వాసంలో అభివృద్ధి చెందేలా ఆత్మీయత చూపారు. నాన్న గారి అకాల మరణము, ఆర్థిక లేమి బాధించగా అజ్ఞానినైన నాకు జ్ఞానమిచ్చి ఇంజనీరుగా నిలిపిన క్రీస్తు ప్రేమను వివరించింది.

**27. డా॥ అబ్రహాము గారు**

అన భయంకరమైన త్రాగుడు, దుర్మార్గపు జీవితంలో వ్యసపాల పాలై కుటుంబాన్ని దుర్గతి పాలు చేశారు. ఆస్తి పూర్తిగా హరించింది. మోసగాడిగా వ్యభిచారిగా విచ్చలవిడిగా జీవించిన నాకు క్రీస్తు క్రొత్త మార్గం చూపి రక్షించారు. తన పాపాలన్నీ ఒప్పుకొని క్రీస్తు చేత రక్షించబడి మారిన జీవితంలో వేదాంత విద్య చదివి ఆత్మల జాలరిగా ప్రభుని మహిమ పరచుచున్నానరు

**28. దివ్య గారు**

క్రైస్తవ జీవితం ఆరంభించి సమస్యలలో ఉపవాసంతో ప్రార్థించి జవాబు పొందారు. వివాహ సమస్యలో అద్భుతంగా నిర్ణయాలు చేసుకోగలిగారు. క్రీస్తును వెంబడించి గొప్ప దర్శనాలు పొంది క్రీస్తు స్వరాన్ని విని ప్రవచనాల నెరవేర్పుతో వివాహము విద్యలో గొప్ప విడుదల పొంది, ప్రగతితో జీవితాన్ని అద్భుతంగా మలచుకొన్న ప్రతిభశీలిగా నిలిచారు. అనుక్షణం ఆసక్తితో సాగే వీరి సాక్ష్యం అపురూపం.

**29. వెంకట్రావు గారు, విజయవాడ**

మా ఆరాధ్య దైవము ఆంజనేయులు ప్రతి మంగళవారము పూజలు చేసేవారము

నాకు కొన్ని సంవత్సరాలుగా వింతైన శరీర బాధ ఆవరించింది. శరీరమంతా తీవ్రమైన చెమటలు ఆవరించి చాలా నిరస స్థితికి దిగజారి పోయేవాడిని. వెంటనే ఆసుపత్రిలో చికిత్స చేయించుకొనగానే ఏ షుగరు వ్యాధి లేదని చెప్పి పంపేవారు. నా ఆలోచనలతో ఈ క్రీస్తును

నమ్మి ధ్యానిస్తే ఆయన స్వరంతో మాట్లాడు శక్తి గలవాడు నా బలహీనతను తొలగించాడు. గతంలో నమ్మిన విగ్రహాలలో శక్తి లేదు. ఈ క్రీస్తును స్తుతించుటలో గొప్ప శక్తి దాగి ఉన్నదని అనుబవం ద్వారా తెలిసికోగలిగాను. చాలా కఠినంగా ఉండే నాలో ఏదో చలనము కలిగింది. కన్నీటితో పశ్చాత్తాపభావం నాలో కలిగింది.

### 30. ఆదిలక్ష్మి గారు

బేబి జీవితం కన్నీటి లోయలలో పెద్ద కుమార్తెగా జన్మించింది. వివాహనంతరం పూజలు తగ్గించి, తోటి కోడలు భక్తి గురించి పరిచయం చేయగా క్రీస్తును నమ్మింది. అమ్మ పెద్దమ్మతో పిఠాపురం ఆసుపత్రిలో క్రైస్తవ నర్సుల సందేశాల ద్వారా క్రీస్తును దృఢంగా నమ్మి బిడ్డలకు క్రీస్తును పరిచయం చేసింది. బంధువులలో ఒకరు వచ్చి క్రీస్తు ప్రేమను తెలియచేసింది. తల్లి 40 మందిని పైగా రక్షించి ఆత్మల జాలరిగా జీవిస్తుంది. తల్లి ప్రార్థన ఫలితంగా కుమారుడు ఉన్నత విద్య చేబూని అమెరికా చేరగా బేబి పల్లెటేరి వనిత ఒంటరిగా వచ్చి క్రైస్తవ సహవాసంలో శ్రావ్యంగా పాడి ఆశర్యపరుస్తుంది.

### 31. రాజ్యలక్ష్మి గారు

తూర్పు గోదావరి జిల్లా ఏడిద అనే గ్రామంలో జన్మించింది. అమెరికా చేరి స్థిరపడే స్థాయికి చేరుటకు క్రీస్తు అద్భుత హస్తం నడిపించిందని స్పష్టంగా సాక్ష్యమిచ్చింది. తల్లి 9మంది సంతానంలో అశాంతితో ఆత్మహత్య పాలయినప్పుడు తండ్రి తిరిగి వేరే అమెను వివాహం చేసుకొని ప్రేమించక ఒంటరిగా కుమిలిపోయింది. అన్నలు భార్య ప్రేమతో లీనమై చెల్లెలిని నిర్లక్ష్యం చేశారు. చివరకు క్రీస్తు అగాపే ప్రేమను కనుగొన్నది. భర్తను ఓర్పుతో రక్షించుకొన్నది. కుమార్తె వివాహం అమెరికా వివాహం విచ్ఛిన్నమయినపుడు రెండవ వివాహం లో విశ్వాసిని పొందింది. సంపూర్ణంగా కుటుంబం అమెరికాలో స్థిరపడి గొప్ప సాక్షులుగా జీవించుట ఎంతో గొప్ప దీవెనగా ఎంచి ప్రభుని ఘనపర్చుచున్నారు.

### 32. లలిత గారు

హిందూ ఆచారాలను అనుసరించే జీవితంలో బాధ్యతలు లేని భర్తతో ఒంటరిగా 5 మంది ఆడపిల్లలను పెంచుటలో ఎంతో ఓర్పు కలిగింది. బిడ్డలు సమర్థులై తల్లికి చేయుతనిచ్చి ఉన్నత విద్యలనందుకున్నారు. గొప్ప సంబంధాల ద్వారా వివాహాలు జరిగాయి అవమానించిన చోట ఘనతనిచ్చి భర్త రేసు గుర్రాల వ్యసనాన్ని తప్పించి రక్షించారు. మన్నా మినిస్ట్రీస్ విశ్వాసుల సహవాసంలో బలము పొంది క్రీస్తుకు సాక్షులుగా జీవిస్తున్నారు.

### 33. సేమ్ భల్లా గారు

నా కుటుంబ సభ్యులు 9మంది సంతానంలో చివరిగా ఉన్న చెల్లి సుశీలా జోయన్‌గారు అతి గారాబంగా పెరిగింది. బొంబాయిలో కస్టమ్స్ ఆఫీసరు సేమ్ భల్లా అనే ఉత్తమ వ్యక్తిని వివాహం చేసుకొని స్థిరపడి ఇద్దరు అమ్మాలతో అద్భుతంగా ఆదర్శంగా, ఆనందంగా గడిపారు అనుకోని చేదు జీవితం ఎదుర్కొన్న వీరు సేమ్‌కు 4వ స్టెజి కాన్సరు అని తెలిసి కుప్ప కూలి

కృంగిన స్థితిలో అద్భుతంగా నాలుగు సంవత్సరాలు జీవింపచేసి ఉత్తమ పాఠాలు ఆనందంగా ప్రభుని చేరుట 2016 మే మా అందరికి ఆశ్చర్యం కలిగించింది. స్వయంగా వ్రాసిన స్వీయగాథ ఆదర్శనీయం.

**34. అబ్రహాము గారు విజయవాడ**

బాల్యం చాలా దీన స్థితిలో గడిచింది. అమ్మ విస్తరాకులు అమ్మి అన్నం పెట్టెది. 4వ తరగతిలో తండ్రి మరణం బాధించింది. స్నేహితుల ద్వారా సంఘములో పాస్టరు గారి బోధల ద్వారా రక్షింపబడినాను. నాకు శారా భార్యగా లభించింది. అన్ని పరిస్థితులు బాగుపడి క్రీస్తులో జీవిస్తున్నాను.

**35. చక్రవర్తిగారు**

విగ్రహారాధన ధ్యేయంగా ఉన్న కుటుంబంలో జన్మించారు. మరణమంటే భయంగా ఉండేది. 7వ తరగతిలో ఒక క్రీస్తు విశ్వాసీ ప్రార్ధన చేసి కనిపెట్టి ఆత్మీయ శక్తిని పొందాలని తెలిపింది. పట్టులతో నాతో మాట్లాడు ప్రభువా అని ప్రార్ధించి జవాబు పొందాను. మరనాథ సంఘంలో రక్షణపొంది బలపడ్డారు. ప్రభువును ఆశ్రయించి జీవించి ప్రార్ధనలకు జవాబు పొంది ఆనందిస్తున్నారు.

**36. అమలేశ్వరీ గారు**

అమలేశ్వరీ భర్తకు బాల్యము నుండి మైగ్రేన్ తలనొప్పి చాలా ఎక్కువగా ఉండేది. చాలా బాధతో మరణము మేము ఆత్మహత్య చేసుకోవాలనుకునేవారు. సహించ లేక బాధ పడు పరిస్థితి గమనించిన వారి ఇంటి ప్రక్కవారు క్రీస్తును నమ్మినందున యేసు నామములో ప్రార్ధించినచో ఏ వ్యాధి అయినా తగ్గిపోతుందని తెలిపారు. క్రీస్తులో నమ్మకముగా జీవిస్తున్నారు

**37. నాగేశ్వర రావు గారు**

పదవ తరగతిలో రెండవ క్లాసులో పాస్ అవుతావు నీవు గనుక యేసును నమ్ముకుంటే చాలా దీవెనలు పొందుకుంటావు, అనే మాటల ద్వారా క్రీస్తును నమ్మి నిజమైన ఆప్యాయత అందించేవారు. ఆత్మీయ బంధువులుగా నిలిచారు. ఆత్మీయంగా బలపడి మంచి సహవాసంలో క్రీస్తును గురించి మరి ఎక్కువగా తెలికోగలము.

**38. ఉమా శంకర్ / డానియేల్ గారు**

వీరు దైవజనులను, సేవకులను, సేవకురాండ్రను బాగా బాధించేవారు. ఆ సమయంలో దేవుడు ఆయనను ఒక ముల్లు ఉంచారు. ఆయన కుడి కాలుపై గడ్డగా ఉంచినాడు. ఆ ముల్లు ద్వారా దేవుడు తన్ను ప్రేమించి, తన బిడ్డగా చేసుకొనుటకు ఇష్టపడియున్నాడు. ఆత్మీయ మనో నేత్రములు తెరచి జీవము గల దేవుని తెలిసికొనే భాగ్యము ఇచ్చినందులకు ముందుగా సేవకులను క్షమించి దేవుడు నాకు ఆరోగ్యము, స్వస్థత ఇచ్చినారు

**39. చంద్ర శేఖర్ రెడ్డి గారు**

హిందూ ఆచారాలలో గడిపారు. వెంకటేశ్వర్లు, శివుడు వీరి ఆరాధ్య దైవములు. భక్తితో పూజలు చేసే వారు వారి తల్లికి క్రీస్తును గురించి ఎవరో పరిచయము చేశారు. అన్ని

విగ్రహములతో పాటు క్రీస్తును కూడ పూజించుట వలన క్రీస్తును గురించి తెలుసుకోగలిగారు. క్రీస్తును గురించి సువార్త బోధించే ఎలీషా గారు మంచితనము, ఆప్యాయత ఆయన బోధలు విను అవకాశము మాకు కలిగింది.

**40. కృష్ణ ప్రసాద్ గారు**

విగ్రహారాధనలో ఉన్న వీరి జీవితంలో సజీవుడైన ఏకైక దేవుడుగా నిలిచారు. ఆయన క్రీస్తు ప్రేమకు సజీవ సాక్షిగా జీవించారు. మన కొరకు మరణించి, తిరిగి లేచి తోడుగా ఉన్న క్రీస్తును స్తుతించి ప్రార్థించారు. ప్రభువు వీరి జీవితంలో అనేక కష్టాలు బాధలలో సంరక్షించి ఆయన బిడ్డగా అంగీకరించారు. వీరి జీవిత సాక్ష్యం అద్భుతం.

**41. విజయ్ వెంక ట్రామన్**

ఆయనను క్రీస్తు ప్రేమించి, వెదకి రక్షించి తన స్వరక్తమిచ్చి తన బిడ్డగా స్వీకరించారు. ఆయనకున్న జ్ఞానమును బట్టి గానీ, సమర్థత యోగ్యతను బట్టి కాక క్రీస్తు బిడ్డగా ఆయన స్వీకరించి ఉచిత కృప ద్వారా బండపై నిలిపి ఆయన అడుగులు స్థిరపరిచారు.

**42. హెప్సీబా గారు**

ఎన్నిక లేని ఆమెను తల్లిదండ్రులకు దూరమై నిరాశతో కృంగిన ఆమెకు దేవుడు ప్రతి సమయంలో వారికి కవసరమగు వ్యక్తులను వారి జీవితంలో నిలిపి వీరి జీవితాన్ని అత్యంత సమసర్థవంతంగా తీర్చిదిద్దే ధన్యత ఇచ్చారు. వీరి సాక్ష్యము అమోఘమైనది.

**43. పరం జ్యోతి గారు**

హిందూ కుటింబీకురాలిగా పూజలు చేస్తూ అన్ని ఆచారాలను పాటించేది వారి అక్క అరుణ కూడ గతంలో పూజ చేసినను క్రీస్తును నమ్మిన తరువాత క్రీస్తే తన జీవిత సర్వస్వముగా భావించి బైబిలు చదువుట, ప్రార్థించుట తోటి విశ్వాసులలో క్రైస్తవ ఆరాధనలలో లీనమయ్యేది. ఎల్లప్పుడూ ఆనందంగా ఉండేది. అరుణ ద్వారా రక్షించబడి క్రీస్తులో జీవిస్తున్నది.

**44. రాంబాబు గారు**

క్రీస్తును ప్రేమించి నమ్మకంగా దేవునిని వెంబడించిన విశ్వాసీ అరుణ గారి ప్రేమ వల్ల నిజ దేవునిని గూర్చి తెలిసికొనగలిగారు. నశించిన జీవితాను వెదకి రక్షించే రక్షకుడు ప్రేమగల క్రీస్తేనని అనుభవ పూర్వకముగా తెలిసికోగలిగారు

**45. జీవనకుమారీ గారు**

అరుణ గారు నన్ను చేరదీసి ఆదరించి జీవించే మార్గం చూపారు. క్రీస్తు అనే గొప్ప ఆదరించు దేవుడిని పరిచయం చేసారు. వీరి నాన్నకు లివరు పాడయి కామెర్ల వ్యాధితో నీరసమైనపుడు ఆమె 8వ తరగతి చదువును మానివేసాను. వీరి నాన్నమ్మకు తన స్నేహితుల పరిచయం వలన క్రీస్తును నమ్మి ప్రార్థన చేసుకొనేది. ఆమె క్రీస్తును ఆరాధించి ప్రార్థనలకు వెళ్ళుట వలన నాకు క్రీస్తును గూరించి తెలుసుకొనే అవకాశం కలిగింది.

# 1. విలువైన భక్తి గల తల్లి బోధలలో ప్రభావితమైన నా జీవితం ధన్యమైనదని దేవుని స్తుతిస్తున్నాను.

భాను, అమెరికా, న్యూయార్క్

"దేవుని స్తుతియించుడి ఎల్లప్పుడు దేవుని స్తుతియించుడి". కీర్తనలు: 150:1



ప్రభువు నామమును స్తుతించి కీర్తించుట ఎంతో మంచిది. స్తుతి ఆరాధన విశ్వాసికి ఉచ్ఛ్వాస, నిస్వాసగా భావిస్తూ పాడుట నేర్పిన నా తల్లిని బట్టి స్తుతిస్తూ నా జీవిత సాక్ష్యాన్ని మీతో పంచుకొను ధన్యతకై దేవుని స్తుతిస్తున్నాను. సాంకేతికంగా కొనసాగే ఒక ప్రేయర్ సేల్ వారు ఆడియో సాక్ష్యమును సేకరించుటను బట్టి వారిని అభినందిస్తూ కృతజ్ఞత తెల్పుకుంటున్నాను.

నా చెల్లి అరుణా ప్రసాద్ వెనిగండ్ల గారి సాక్ష్యము మీకు సుపరిచితము కదా! ఆమె అభ్యర్ధన మేరకు నేను నా అనుభవాలను మీతో పంచుకోగలను. నాకొక ఆలోచన కల్గింది. ఆయన కృప న్యాయము గూర్చి పాడెదను అన్న గాయకుడగుదావీదు మాటలు నాకు గొప్ప స్ఫూర్తినందించాయి.

దేవుని స్తుతించి, ఆరాధించి ఆయన చూపు ప్రేమకై ఎన్ని మాటలు చెప్పినా, ఎన్ని పాటలు పాడినా సరిపోదని నా నమ్మకము. ప్రార్ధన గుంపులోనున్న అనేకుల విశ్వాసము హామీతో పాటు గతంలో విశ్వాస వీరులు మనకు పునాదిగా నిలిచారు.

విశ్వాసము లేకుండా దేవునికి ఇష్టుడై యుండుట అసాధ్యము. హెబ్రీ-11:6: దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన వున్నాడనియు తన్ను వెదుకు వారికి ఫలము దయ చేయువాడనియు నమ్మవలెను గదా-

దేవుడు చేసిన కార్యాలు ఎంచుకొని కృతజ్ఞత చూపువారెందరు? నా ఈ అనుభవాలన్నీ చదవరులు బాగా గ్రహించి ఆత్మీయ మేలు పొందాలని నా దీన ప్రార్ధన. మంచి విశ్వాసి, వక్త దైవజనురాలైన రూతు జర్మియ గారి బోధలన్నీ ఆణిముత్యాలుగా ఎందరో అందుకొని గొప్ప జ్ఞానాన్ని అందుకొనుటను బట్టి నేను ఆనందిస్తు నేను విన్న గొప్ప అద్భుత సాక్ష్యాలు, పాడు పాటలు, మాటలను బట్టి నేను కూడా దేవుని కృపాసత్యం గూర్చి తెలుపుటకు ఆశిస్తున్నాను. ఈ గొప్ప అవకాశమిచ్చిన విశ్వాసులకు నా నిండు కృతజ్ఞతలు. నాటి నుండి విశ్వాసుల సాక్ష్యాలు అవిరామంగా కొనసాగుచునే ఉన్నాయి. నేను చాలా గొప్పగా ప్రభావితమైన

అద్భుత సాక్షి మరెవరో కాదు, నన్ను అరుణను మా కన్నతల్లి నిజామాబాదులో నాన్నతో కలిసి టీచరు ఉద్యోగము చేసేవారు. లోపములేని రాజీపడని ఆదర్శవంతమైన ఉపాధ్యాయినిగా, గొప్ప తల్లిగా, రక్షించు నేర్పు గల భార్యగా, ఆత్మ జాలరిగా నిలిచారు.

నా తల్లిగారి పేరు లలిత గారు. నాకు, ఆరుణకు ప్రార్ధన విలువను, అచంచల విశ్వాస జీవితాన్ని మాకు నేర్పారు. ఆమె ఒక మంచి పత్రికగా ఉండగా ఆమెను బాగా చదవగల్గి జీవిత విలువల్ని క్షుణ్ణంగా నేర్చుకొను ధన్యతను మేము పొందాము. అమ్మ గూర్చి ఆరుణ సాక్ష్యం ద్వారా ఆమె విశ్వాసాన్ని కలిగిన రీతిని బట్టి, అమ్మ గతంలో పాడిన పాటలు అర్ధవంతమై మా రెండు జీవితాలకు గొప్ప స్ఫూర్తిని కలిగించాయి. ఆమెకు నాన్న గారితో వివాహమైన తరువాత నాన్న నిర్లక్ష్య వైఖరి, రక్షణ లేని దౌర్భాగ్య స్థితిలో ఆమె చూపిన ప్రేమ, ఓర్పు, బాల్యంలో మేము గమనించేవారము. చెక్కు చెదరని చిరునవ్వుతో శ్రావ్యంగా దేవునికి స్తుతి పాటలు పాడుతూ తన కర్తవ్యాన్ని నిర్వహించే నేర్పు, ఓర్పు మరవలేను.

దేవుడు అందంగా అల్లిన కృప అనే వలయాన్ని గ్రహిస్తూ, అది సరిహద్దులన్నీ విస్తరించిన రీతిని బట్టి నా చెల్లి అరుణ, నేను ఆమె విశ్వాస జీవితానికి ప్రత్యక్ష సాక్షులము. మా నాన్నగారు, స్నేహితుల ఇష్టాలకు అనుగుణంగా కాలయాపన చేస్తూ రాత్రికి ఇల్లు చేరేవారు. అమ్మ ఇంటి పని, స్కూలు టీచరు పని చేస్తూ, ఆర్ధికంగా సహాయ పడాలని ప్రేవేటు చెప్పుటకు అమ్మ కాలాన్ని సద్వినియోగం చేసుకొనుట మేము నేర్చుకున్నాము. నా తల్లి ఏకాంతంగా మోకాళ్ళపై నిలిచి కన్నీటితో స్తుతించి ఆరాధించి ప్రార్ధన చేయుట, మేమిద్దరమూ రోజూ గమనించి చాలా నేర్చుకొని నేటి మా కుటుంబ జీవితానికి అమ్మ ప్రార్ధనాత్మను అనుకరిస్తూ విశ్వాసంతో విజేతలుగా ఇద్దరము నిలిచే భాగ్యము పొందాము.

నా తల్లి దేవుని ఆరాధించుట, ఆమె అనాధిగా పాడుట కళ్ళారా చూసి, నేర్చుకొని ప్రతి పాటను, ప్రతి పద్యాన్ని నేర్చుకున్నాను. నేను పాడి వినిపించగలను ఆ పాట పాడుతూ ప్రభుని ప్రేమలో పరవశంలో ఆనందించిన ఆమె ముఖంను మర్చిపోజాలను.

పాట:

ఆనందం - మహానందం నా ప్రియుని స్వరం మధురము
ముఖము మనోహరము, ప్రియుని ముఖము మనోహరము
నశియించిన పాపిని నాకు, శాశ్వతమైన కృప చూపి,
నా యేసుడెగా, రక్షించెనుగా నా ప్రభువును నే సేవింతునుగా
ఆనంద భరితుడనై నేను అతని నీడలో కూర్చుందున్, వాడబారను
ఏ నాటికి వరదుని పాడుచు నుండెదను

అమ్మ యవ్వన దశలో 22 సం॥ల వయస్సులో మా ఇద్దరితో ఒంటరిగా నిలిచి రోజూ ఆలస్యంగా వచ్చే భర్తకై వీక్షించుచు నిబ్బరంగా నిలిచేది. నాకు ఆ రోజుల్లో అమ్మ మనస్సులో భాదలన్నీ అర్ధమయ్యేవి కాదు. అవన్నీ అతి చిన్న వయస్సులో ఉన్న మా ఇద్దరికీ

ఎలా చెప్పగలదు? మేము గ్రహించలేమని అమ్మకు తెలుసు. అయితే ఆమె ధైర్యంగా నిలబడి చేదు అనుభవాలన్ని అస్తవ్యస్థంగా ఉన్న నాన్న ప్రవర్తన, ఆర్ధిక ఇబ్బందులన్నీ ఓర్పుతో ఆనందంగా భరించిందని సూటిగా చెప్పగలను.

"ఆనందించుడి మరలా చెప్పెదను ఆనందించుడి మీ సహసమును సకల జనులకు తెలియబడనీయుడి" పిలిప్పీ 4:4 ఈ వాక్యమును నెరవేర్చిన ధీరవనిత నాతల్లి. ఎన్నో చెప్పుకోలేని కలవరాలన్నీ గుండెల్లో పదిలంగా దాచుకొని ఆమె దేవునిని సదా ప్రార్థిస్తూ మమ్ములను ప్రార్థించమని కోరింది. నేడు అమెరికాలో సమర్ధవంతంగా విశ్వాస జీవితాన్ని కొనసాగించు తీరు ఆమె నేర్పిన విద్యయే.

క్రీస్తు యేసు నందు ఆయన మనకు చేసిన ఉపకారముల ద్వారా అత్యధికమైన తన కృపా మహాదైశ్వర్యమును రాబోవు యుగలములలో కనబరచును. ఎఫెస్సీ 2:6

ఈ వాక్యమును బట్టి విస్తరించిన కృప, ఉచిత కృప గమనిస్తే కృప ద్వారా దేవుడు ఎన్నుకొని పిలిచిన వారందరికీ చాలా ప్రోత్సాహన్నిస్తుంది. నాజీవితం బాల్యం చాలా ఆనందంగా, ఆత్మీయంగా గడిపి విద్యలో బి.యస్.సి.లో చేరగలిగాను. నా స్నేహితుల ప్రభావము, లోకేచ్ఛల కాంక్ష, యవ్వన జీవిత ప్రభావమును బట్టి కాలేజీకి వెళ్ళుటకు నిర్లక్ష్య భావం చూపేవాడిని. పరీక్ష సమయాల్లో మూడు రోజుల్లో చదువు ముగించే జ్ఞానముండేది. అమ్మ మాత్రము నేను చదివే సమయములో ఒక మూల కూర్చొని ప్రార్థించుచూ కాలము గడిపి నాకు ధైర్యమునిచ్చేది.

అపోకా-1:8 పరిశుద్ధాత్మ మీ మీదకు వచ్చునప్పుడు మీరు శక్తిని పొందెదరు, భూదిగంతముల వరకు సాక్షులై యుండెదరన్న మాట ఆధారంగా మా జీవితాలు నేడు కొనసాగుటలో అమ్మ కన్నీటి ప్రార్ధన దాగి ఉంది. అమ్మ గతంలో నా చదువులో విజయమునకై ప్రార్థించే తీరును బట్టి నేను పాఠాలన్నీ అవగాహన చేసికోగలిగే వాడిని. దేవుని స్పష్టమైన నడిపింపును స్పష్టంగా చూడగలిగాను. ప్రభువు అనేక కలలు, దర్శనాల ద్వారా మాట్లాడేవారు. ఆమె విజ్ఞానమైన నడిపింపునకు పరిశుద్ధాత్మయే సహాయకునిగా నిలిచి ప్రతి మాట తలంపులలో తగిన సమయోచిత జ్ఞానం అందించేవారని నాడు నేడు కూడా నేను నమ్మాను. అదే నేను, చెల్లి స్పష్టంగా నేర్చుకోగలిగాము. నా రక్షణ కొరకు అమ్మ బాగా ప్రార్థించేవారు. నా తల్లికి సోదరుడు దైవజనులు సజ్జా బర్నబాస్ గుడివాడలో నేడు స్థిరపడ్డారు. అమ్మ పేర స్వచ్ఛంద సంస్థలు నిర్వహించబడు బాధ్యత ఆయన స్వీకరించారు. ఆయన విశ్వాసంతో ఎన్నో ఉజ్జీవ కూటాలు నిర్వహించి గొప్ప దైవ జనులను ప్రసంగీకులుగా ఆహ్వానించేవారు.

నేను 17 సంగల వయస్సు కలిగిన రోజులలో ప్రతి సంవత్సరము నిర్వహించే మహా సభలలో ఒక సారి దైవజనులు ఎ.జె. మాత్యూష్ గారి ప్రసంగాన్ని విన్నాను. ఆయన క్రీస్తు రాజై యున్నారని రక్షణతో సిద్ధపడి నిరీక్షంచాలని చెప్పుచూ ఆ దేవుని ఉగ్రతను ప్రకటన గ్రంధ వాక్య భాగము ద్వారా బాగా వివరించారు. నా హృదయములో కలవరం

చెలరేగింది. పశ్చాత్తాపంతో క్రీస్తుని క్షమాపణ కోరి రక్షణానుభవాన్ని పొందాను. చెప్పనా శక్యమైన ఆనందం పొందాను. నామట్టుకయితే ఉచిత రక్షణానుభవం ప్రభుని కృప గనుక పాప స్థితి నుండి దేవుడు తప్పించుట అద్భుత కృప అని నమ్ముతాను. నమ్మిన నేను నీటి బాప్తీస్మము తీసుకొన్నాను. యవ్వనంలో ఉన్న ఉద్రేకాల ఒత్తిడికి క్రీస్తు ప్రేమ నుండి కాస్త వెనుకబడుట సంభవించేది. అనగా చిన్న పాపాలతో నేను తప్పిపోయేవాడిని. ప్రభువు తన అపారమైన కృపతో కృంగిపోయిన వారిని లేపి ఉద్ధరించు ప్రేమమయుడు గనుక దర్శనముల ద్వారా హెచ్చరించి, సరియైన మార్గములో నడిపించేవారు.

ఒక దర్శనము చాలా సూటిగా నా బలహీనతలన్నీ తెలియజేసింది. అదేమనగా నా కాళ్ళు చాలా నొప్పిగా ఉండగా నా తల్లిదండ్రులు ఆస్పత్రిలో చేర్చారు. డాక్టర్లు క్షుణ్ణంగా పరీక్షించారు "బాబూ, నీ కాళ్ళు మోకాళ్ళ భాగములో చాలా పుచ్చిపోయి క్షీణించిపోయినందున, కేవలం ఎక్సర్‌సైజ్ చేసి దానిని సరి చేసికోవచ్చు. క్రమమైన అభ్యాసమే దీనికి మందు" అని డాక్టర్లు తెల్పుట దర్శనంలోనే చూడగలిగాను. సడిలిన మోకాళ్ళు బలపడాలి, శక్తిని పొందాలి అంటే కేవలము ప్రార్ధనా జీవితమనే అభ్యాసము రోజు క్రమముగా చేయాలని స్పష్టంగా అర్ధము చేసుకొన్నాను. నా ప్రార్ధనలే నా మోకాళ్ళ జీవితాన్ని సరిదిద్దుటకై ప్రభువు చూపిన దర్శనాలకు నిలబడ్డాను. ప్రార్ధనలేమి కూడా మహా పాపమని విశ్వాసికి ఊపిరి వంటిదని నమ్మి, క్రమంగా ప్రార్ధించుట కొనసాగించాను. నా తల్లి ప్రార్ధన ఫలితంగానే నేను డిగ్రీలో ప్రధమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాను. ఆ తరువాత పి.జి. కోర్సులో రెండవ లిస్టులో 23వ నెంబరుగా నా పేరు నమోదయింది.

ప్రభువు వాక్యం ద్వారా మాట్లాడారు హైదరాబాదు విశ్వవిద్యాలయంలో చేరాను. అమ్మ అవిరామంగా చేసే ప్రార్ధనలేమనగా నా ఇద్దరు బిడ్డలు అరుణ, భాను క్రీస్తుకు నమ్మకమైన సాక్షులుగా జీవించాలి. నా తల్లి ప్రార్ధనా ఫలితంగా ఆలస్యమైననూ ఓ స్త్రీ నీ భర్తను రక్షించుకొందువేమో అన్న వాక్యాధారంగా నాన్న రక్షణానుభవం అమ్మకు పరమానందాన్ని కల్గించింది. ఇద్దరు కలిసి ఎందరికో ఆత్మీయంగా సహాయపడ్డారు. వారిలో నా భార్య శాంతి, అరుణ భర్త ప్రసాద్ కూడా ఉన్నారు. అరుణ భర్త ప్రసాద్ మా ప్రాంతములో బాల్యము గడిపినవాడు. అమ్మ దగ్గర ప్రైవేటు చదివి క్రైస్తవ విశ్వాసాన్ని పదును పెట్టుకొన్న మంచి విశ్వాసి.

నేను, ప్రసాద్ చివరకు అమెరికా చేరాము. అరుణకు ప్రసాద్‌ను భర్తగా నిర్ణయించారు. అరుణ స్నేహితురాలగు శాంతి నిజానికి శాంత స్వభావిని అద్భుతంగా నాకు ప్రభువే సమకూర్చారు. అమ్మ ఉత్తరాల ద్వారా శాంతి ఆధ్యాత్మిక మెలకువలెన్నో నేర్చుకొన్నది. నేను పెండ్లి సంబంధం ఏ విలువలను చూడాలని ప్రయత్నించింది లేదు. ఆమె నా జీవితంలో ప్రవేశించిన నాటి నుండి నేటి వరకు అద్భుతానుభవాలలో చాలా దీవెనలు పొందాను. యిసుకపై పునాది కాక యేసు అనే బండపై విశ్వాసాన్ని స్థిరపరిస్తే దేవునికి ఎంతైనా

కృతజ్ఞత చెల్లించు ఆవశ్యకత ఉంది. మాకు ప్రధానం చేయించబడిన రోజు అమ్మ 67వ కీర్తన అందించింది.

దేవుడు మిమ్మును కరుణించి మిమ్మును ఆశీర్వదించునుగాక.
ఆయన తన ముఖ కాంతి మీ మీద ప్రకాశింపజేయునుగాక.
ప్రజలందరూ నిన్ను స్తుతించెదరుగాక.
దేవుడు మా దేవుడు మమ్మును ఆశీర్వదించును
దేవుడు మమ్మును దీవించును. కీర్తనలు 67:2,3,6

అమ్మ తన కాబోవు కోడలు శాంతిని కోరిన ఉత్తమమైన కోరిన ఏదనగా మా వివాహము ద్వారా అన్యజనులంతా, బంధువులంతా రక్షణ మార్గం తెలిసుకొని దేవుని వారసులు కావాలని కాంక్షించింది. ఆమె వ్రాసిన ఉత్తరము నా భార్య యిప్పటికీ చాలా జాగ్రత్తగా భద్రపర్చుకొని గౌరవిస్తూ ఆమె కోరిన రీతిగా నాకు ప్రేమతో అన్ని విషయాల్లో సహకరిస్తూ నమ్మకంగా జీవించుచున్నది.

అమ్మ చెప్పిన మాట ఏదనగా అందరూ యీ భూమి మీద రక్షణ మార్గంలోనే నడవాలి. మనకు ఉచితంగా యిచ్చిన రక్షణను బట్టి సాక్ష్యమివ్వాలి, పాటలు పాడి స్తుతించాలి, యేసుక్రీస్తు ద్వారా మన పాపపు సంకెళ్ళ నుండి లభించిన విడుదల, శాప విముక్తి గూర్చి "ఎవరూ పాడని గీతమును యేసును గూర్చి పాడుటకై హేతువు లేకయే ప్రేమించును.

యేసుకు నేనేమివ్వగలను హల్లెలూయ అని పాడెదను
ఆనందముతో సాగిదెను అని ప్రతి విశ్వాసి పలుకగల్గాలి
అందుకే మనలను అద్భుతంగా ఏర్పర్చుకున్నారు.

మా వంశము వారంతా హిందూ సాంప్రదాయములోనే ఉండేవారు. అమ్మ ముందుగా రక్షించబడుటను బట్టి మాకు విగ్రహారాధన చేయు అవకాశం పొందక ధన్యులమయ్యాము. "దావీదు చెప్పిన మాటలు నాకు చాలా ఇష్టము" పాపములో నుండి వచ్చాను, పాపములోనే జన్మించాను, ప్రభూ నన్ను ఆదుకో, శరణు వేడుకొనుటకు ఎవరూ నాకు లేరు, నీవేనా శరణుగా ఉన్నావు యిదే క్రీస్తులో నా భావం. క్రీస్తులోనే అన్ని ప్రశ్నలకు జవాబుంది అదే సువార్త సత్యము అది ప్రచురించి, స్తుతించుటకే మనలను ఏర్పరచుకొన్నారు.

అందువలన మనము సంప్రదించే హిందూ స్నేహితులతో మాట్లాడే మాటలలో యీ గొప్ప సత్యాన్ని వివరించాలి. సత్యము కోసం నమ్మకాన్ని నిలుపుకోవాడానికి శ్రమల నెదుర్కోవాలిగాని మేళ్ళ కోసం ఉద్యోగాలు మరెన్నో ఉపయోగాల కోసం విశ్వాసాన్ని కోల్పోరాదు. బైబిలులో ఆదికాండం నుండి ప్రకటన వరకు క్రీస్తు సహజ లక్షణాలు, లక్ష్యాలు, విమోచన క్రియలను గూర్చి నిగూఢంగా దాగిన సత్యాలను గ్రహించాలి.

సామాన్యంగా క్రైస్తవులంతా పాడే పాటలలో మరణ పునరుత్తాన వివరణ క్రీస్తు ఆదర్శాలు, సందేశాలు సవివరంగా బైబిలులో వ్రాయబడ్డాయి. అవి మంచి ఆధ్యాత్మికతని,

వేదాంత జ్ఞానానందించగలవు. మా జీవితాల్లో ప్రతి సంఘటనలలో జీవిత గమనములో నా నడకలో క్రీస్తు చేసిన జ్ఞానాన్ని మరచే వారము కాము. క్రీస్తు సిలువలో కార్చిన రక్తము, ఆయన త్యాగము, ఆవిలువ క్షమాభావం మరణము ఇవన్నీ ప్రతి చోట సాక్ష్యంగా వివరిస్తు ఆనందిస్తున్నాను.

అమెరికా జీవితంలో నన్ను, నా చెల్లి అరుణ కుటుంబాల్లో మంచి సంఘ సహవాసాల ద్వారా, దైవ జనుల సందేశాల ద్వారా ఆత్మీయంగా బలాన్ని పొందుకొని దేవుని ప్రేమలో మా ఉద్యోగ భారాలన్నీ ప్రభువుపై ఉంచి యేసువైపు చూచుచూ సాగిపోతున్నాము. అన్ని కాలంబుల అన్న ఆనందాన్నందిచే అర్ధవంతైన పాటలో ఆదర్శముతో కూడిన క్రీస్తు ఔన్నత్యాన్ని గ్రహించి ఆనందించినాము.

"అన్ని కాలంబులాన్ను మెహూవా ని - న్నెన్నందరంబయో - కన్నా
తండ్రి = వన్నెకెక్కిన మోక్ష - వాసళి సన్నుతు - లున్నతమైయుండ - మున్నెనీకు
1. నిన్ను బ్రకటనసేయ - నిఖిల లోకములను - బన్నుగజేసిన - బలుడ
వేవె = ఉన్న లోకంబుల - నుడుగక కరుణాసం - పన్నతతో నేలు -
ప్రభుడ వీవె=అన్ని జీవుల నెఱిగి - యాహార మిచ్చును - నున్న సర్వ
జ్ఞ-డవు నీవే=ఎన్న శక్యముగాక - ఉన్న లక్షణముల - సన్నుతించుటకు
నె-జాలుదునా ॥నన్ని॥
2.పుట్టింప నీవంచు - బోషింప నీవంచు - గిట్టింప నీవంచు - గీర్తింతును
వట్టి పనికి మాలి - నట్టి మానవుల చే-పట్టి రక్షింప బా - ధ్యండ వంచు
దట్టమైన కృపను - దరిజేర్చ నాకిచ్చి - పట్టయి నిలచియుండు - ప్రభుడ
వంచు=గట్టడచేగడ - ముట్టుదనుక నా - పట్టుకొలది నిన్ను -బ్రస్తు తింతు ॥నన్ని॥
3. కారుణ్యనిధి వీవు - కఠినాత్ముడను నేను - భూరి శుద్ధుడ వీవు - పాపి
నేను = సార భాగ్యుడ వీవు - జగతిలో నాకన్న - దరిద్రుడే లేడు-
తరచి చూడ=సార సద్గుణముల - సంపన్నుడవు నీవు - ఘోర దుర్గుణ
సం-చారి, నేను=ఏరీతి స్తుతియింతు - నే రీతి సేవింతు - నెర మెన్నక
ప్రోవ - నెర సమ్మతి ॥నన్ని॥

పాటలో అర్ధంగా వింటే ఎంత గొప్ప వేదాంత సారాంశము దాగి ఉంటుంది. కారుణ్య నిధి నీవు అని పిలుస్తూ ప్రభు నా నేరాలు ఎన్నితే మన మెక్కడుంటాము? యేసు, రక్షణ నిచ్చేది నీవే దేవా, మన పాపస్థితి అర్ధమైతే దేవుడు చాలా గొప్పవానిగా కనిపిస్తాడు. బైబీలు పఠిస్తూ ఆంధ్ర క్రైస్తవ కీర్తనల పుస్తకములోనివన్నీ తీరిగ్గా ధ్యానిస్తూ అర్ధము చేసికోగల్గితే చాలా మంచిది అనియు, ఆహ్లాదాన్నందమనియు ధృడంగా చెప్పగలను.

పురుషోత్తం చౌదరి గారి పాటలు బట్టి భానుమూర్తి గారి పాటలు హిందూ సాంప్రదాయం నుండి నిజదేవుని అన్వేషించి క్రీస్తును అంగీకరించిన దైవజనుల మనోభావాలు

ఎంతో గొప్పగా పాటల రూపంలో వివరించారు. నేను ఆ పాటలు రోజూ పాడుకుంటూ ఆనందిస్తాను. జీవితంలో ఓర్పుతో కనిపెట్టి అద్భుతంగా పొందుకున్న 8 సం॥ల నిరీక్షణ ఫలితంగా సంతానం పొందగలిగాము. పెండ్లయిన తరువాత 8 సం॥లు సంతానము లేకపోవుట చాలా బాధాకరమైనను నా దేవుడు నాపట్ల దయకల్గి సంతానమిచ్చారు. దేవుడు మా దంపతులకు ముత్యాలవంటి ఆరోగ్యవంతమైన బిడ్డలనిచ్చి సంతోషపెట్టినారు.

గంతలో 1996 సం॥లో భారంతో ప్రార్ధించాము. డాక్టర్లను కూడా సంప్రదించాము. ఒకరోజు నేను ఆఫీసులో నిలబడగా శాంతి గర్భవతినని చేసిన ఫోన్ నన్ను పరమానంద భరితుడిని చేసింది.

1999 –2000 సం॥లలో బిడ్డను పొందాము. అమ్మ గతంలో మా కొరకు చేసిన ప్రార్ధనల ఫలితంగా ఉద్యోగంలో మంచి ప్రగతి సాధించగలిగాను. స్పెషల్ ఫేవర్ అనగా ప్రత్యేక గుర్తింపు అభిమానం పొందాను. ఉద్యోగంలో ఉండగా 27 సం॥ల వయస్సు గల నన్ను సలహా కోరేస్థాయికి నన్ను దీవించారు. వారి గౌరవము మర్యాదలు నన్ను దేవుని మరింత స్తుతించుటకై నేర్పించాయి.

నా చెల్లి అరుణ భర్త గారు ప్రసాద్ వెనిగండ్ల ఫార్మసీ కంపెనీ పనులు ఆరంభిస్తూ 2003లో న్యూయార్కు చేరాము. యెషయా 28:25

అతడు నేలను చదును చేసిన తరువాత నల్ల జీలకర్రను చల్లును తెల్లజీలకర్ర చల్లును. గోధుమలు వరసగా విత్తును. యవలను తానేర్పరచిన చేసులో చల్లును దాని అంచున మిరప మొలకలు వేయునుగదా?

మంచి గోధుమలు మొలకెత్తుట నల్ల జీలకర్ర మొలుచుట యివన్నీ ఆశ్చర్యకరమైన ఆలోచనలనిచ్చి శక్తితో సమర్ధతతో నడిపించే ఆలోచన కర్త, ఆశ్చర్యకరుడే మన రక్షకుడు. అధిక జ్ఞాన వివేకములు బుద్ధి సంపదనిచ్చువాడు దేవుడే. ఆ రీతిగా మమ్ములను నడిపించాడు. సంఘ పరిచర్యలలో ప్రత్యేక బాధ్యతలందించాడు. ఆత్మీయంగా అద్భుతంగా నడిపించేవాడు. 13 సం॥లుగా ఒకే సంఘ కాపరి దైవ సందేశాల ఫలితంగా ఆత్మ వర్ధిల్లింది. నన్ను షెప్పర్డ్ బోర్డులో సభ్యునిగా నన్ను నిలబెట్టారు. ఈ బాధ్యతలలో నేను మంచి సాక్ష్యమును కాపాడుకొనకపోతే నా జీవితం అర్ధవంతం కానరాదని నమ్మి భయముతో వణుకుతు రక్షణను కొనసాగించేవాడిని. గొప్ప ఓర్పు చూపించి క్రీస్తు చూపిన మజిలి చూపించవలసి వచ్చేది. నిరంతర ప్రార్ధనల ద్వారానే సాధించగలిగాను.

మంచిగా సాగే సంఘ పరిచర్యలలో సంఘ కాపరులిద్దరి మధ్య భయంకరమైన విబేధాలు ఆరంభమయ్యాయి. వీరిమధ్య నా పాత్ర ఏమి? నేనెట్లా ప్రవర్తించాలి?

నేననేక బాధ్యతగల సంఘ పెద్దగా నేను నిర్వహించు కర్తవ్యమేమని తీవ్రంగా ఆలోచించి, చివరకు రాత్రంతా నా భార్య శాంతితో సంప్రదించి, ప్రార్ధించి పర్సనాలిటీ కాంప్లెక్స్ సఖ్యత కోసం భారంతో విజ్ఞాపన చేసేవారము.

అందరి సమక్షములో నిరుత్సాహ స్థితికి చేరిన సభ్యుల సమక్షంలో యిద్దరము ప్రార్ధించాము. ఇక నేనే ఛైర్మన్‌గా నా విధులు నిర్వహించగలనని, పరిస్థితులన్నీ చక్కదిద్దు ప్రయత్నము చేయదలచానని నా నిర్ణయాన్ని తెలియజేశాను. నాకే ఆ పరిస్థితి సరిగా అర్ధంకాని స్థితిలో ప్రార్ధిస్తూ సోఫాలో నుండగా ప్రభువు నాతో దర్శనములో మాట్లాడారు. ఆ దర్శనములో నేను మొదటిగా చూసిన దేమనగా పెద్ద పర్వతము, దాని ఆరంభము కన్నా అంతము ఎంత దూరము ప్రయాణించి చేరవలెనో అర్ధమయింది. నేను ఎలా నా ప్రయాణాన్ని నిర్వహించాలో ఆలోచనలోనుండగా తెల్లని గడ్డమున్న వ్యక్తి నన్ను చేరి "నీవు దాటి వెళ్ళలా"? అని అడిగారు. ఔనని జవాబిచ్చాను "చివరి వరకు నీతోనే ఉంటాను అని" స్పష్టంగా తెలిపారు. వెంటనే నా భార్య శాంతితో చెప్పి, రండి, ప్రార్ధించుదామని తెల్పింది. ప్రతి సమస్య పరిష్కారానికి ప్రభువే తగిన జవాబు. అందుకే ప్రీతి గల మన యేసు  ఎంత గొప్ప మిత్రుడు మతి లేని దయచేత హత్తుకొని ప్రేమించాను. నేను, శాంతి సంఘ సమస్యలన్నీ ప్రార్ధించి దేవునికే అప్పగించాము. 2 సం॥లుగా పాస్టరు గారి అసిస్టెంటుగా నా వంతు కృషి ప్రార్దనా పూర్వకంగా చేస్తూ ఆ సంఘన్ని నిలబెట్టారు.

సౌలు కుమారుడగు కుంటివాడైన మెఫీబోషేతును దావీదు తను జీవించి బల్లపై భోజనమునకు కూర్చొండబెట్టిన సందర్భములో "చచ్చిన కుక్కనైన నాపై దయ చూపుటకు నేను ఏపాటివాడను? నీ కృపను అద్భుతంగా విస్తరింపజేసి నీ నామ ఘనతకై నన్ను వాడుకో ప్రభూ అని నేను దీనంగా ప్రార్ధించాను. కేవలము ఏమాత్రంఅసమాధానంతో కాక నిర్మలమైన మనస్సులతో ఐక్యతలో నా దృక్పధములో ఏ సంఘమయినా అందరు విశ్వాసులైననూ సిలువ వేయబడిన యేసునే ప్రకటించాలి, సేవించాలి ప్రతి దినము ఆయన సిలువ నెత్తుకొని సవినయముగా క్రీస్తును వెంబడించాలి. క్రీస్తు సన్నిధి కోరి అనుభవించి తరించాలి, యివే నా జీవితాశయములుగా ఎంచుకొని, ప్రతి విశ్వాసి, అట్లె దృక్పధంతో జీవితాన్ని క్రీస్తువైపు చూచుచూ సాగిపోవాలి. మనము కావాలని కోరుకొని ఏది చేయలేము గాని దేవుని చిత్తానుసారములో జీవిస్తూ ప్రతి దినము ఆయన కృపకై ఆధారపడి జీవించాలి. నా కిష్టమైన పాటలన్నీ రోజూ పాడుకుంటూ ఎంతో శాంతిని ఆనందాన్ని పొందుతాను. పాటలు సందేశాలనిస్తాయి "తెరువుము  నీ హృదయ ద్వారము ధర్మ కర్మంబులు వస్త్రము నేడే కప్పుకున్న నీ పాపము కడిగి, నీతిగా శుద్ధి చేసే ఔషదము ఏదీ లేదు, ఒప్పుకొనుము నీ పాపమును అపరాధినంటూ వేడుకో క్రీస్తు తన రక్తమందు కడుగును అప్పుడు రక్షణ పొందుదువు" ఈ రక్షణ సందేశాన్ని శ్రావ్య స్నేహితుల సమక్షములో పాడి క్రీస్తు మాత్రమే పాప క్షమాపణనిచ్చి మారు మనస్సునివ్వగలడని అమెరికాలో ఉద్యోగంలో సహా ధైర్యంగా సాక్ష్యమిచ్చు కృపను ప్రభువిస్తున్నారు. అందరికీ నా హెచ్చరిక ఒకటే సత్య దేవుని గూర్చి ఆయన కృపను గూర్చి నిత్యమూ ధ్యానిస్తూ, కీర్తించుచూ జీవిత గమనంలో క్రీస్తు కొరకు సాక్షిగా నిర్మలమైన జీవితాన్న కొనసాగించాలి. నా చెల్లి, నేను కుటుంబాలతో సహా అమ్మ

నేర్పిన పాటలను క్రియా రూపంగా అవలంబిస్తూ దేవుడు ప్రసాదంగా యిచ్చిన నా భార్య శాంతి, అరుణ భర్త ప్రసాద్‌లతో గంపెడు సంతానంతో ఆదర్శంగా జీవించు భాగ్యాన్ని ఇచ్చిన దేవునికే నిండుగా స్తుతిస్తూ కృతజ్ఞత తెల్పుకుంటున్నాను. “ఇమ్మానుయేలు రక్తము యింపైనయుటగున్, ఓ పాపియందు మున్గను పాపంబు పోవును. నాకు ఆరు మంది సంతానం. నా చెల్లికి నలుగురు సంతానంతో దీవించిన రీతిని బట్టి వారిని క్రీస్తు ప్రేమలో పెంచు భాగ్యం ప్రభువిచ్చారు. ఈ సాక్ష్యము చదువరులందరికీ స్ఫూర్తిగా ఉండాలని నా నిరంతరం ప్రార్ధన. ఈ ఆడియో సాక్ష్యమునకు తెల్పుటకు ప్రోత్సహించిన విశ్వాసులందరికీ నా కృతజ్ఞతలు.

అమెరికాలో పుస్తకాల ద్వారా పరిచమైన గ్రేస్ విజయ ఆంటి 7 సం॥లుగా నా సాక్ష్యము అడిగిననూ అందించు అవకాశం రాలేదు. దేవుడిచ్చిన ఈ సమయంలో నా అనుభవ సాక్ష్యాన్ని మీకందించు కృపనిచ్చిన కృప గల దేవునికే వందనాలు.

మీరంతా ప్రభువు కొరకు సాక్షులుగా జీవించాలని సదా కీర్తించి ఆనందించాలని నా నిరంతర ప్రార్ధన.

**మా కొరకు ప్రార్ధించండి– ఆమెన్**

# ౨. క్రీస్తే నిజ రక్షకుడని శ్రమలో తెలిసికొని కృపపై ఆధారపడి జీవించుచున్నాను.

**చింతలపూడి సూర్య నారాయణ మూర్తి, హైదరాబాదు.**

**"పర్వతములు తొలగిపోయినను, మెట్టలు తత్తరిల్లినను నా కృప నిన్ను విడిచిపోదు. సమాధాన విషయమైన నా నిబంధన తొలగిపోదు అని నీయందు జాలిపడు యెహోవా సెలవిచ్చుచున్నాడు" యెషయా 54:10**

**పరిచయము :**



ప్రభుని దివ్యచరణాలకు నమస్కరించి స్తుతిస్తూ, యేసు క్రీస్తు నా పట్ల చేసిన అద్భుత కార్యాలు, వాక్యానుసారంగా నేర్పించిన విలువైన పాఠాలన్ని మీకు వివరించు భాగ్యమును బట్టి సంతోషిస్తున్నాను.

నా పూర్తి పేరు చింతలపూడి సూర్యనారాయణ మూర్తి. ఆంధ్రా బ్యాంకులో ఆఫీసరుగా పని చేసి ఇటీవల పదవి విరమణ చేశాను. దేవుని సేవలో నిమగ్నమై ప్రభుని సన్నిధిలో ఆనందిస్తున్నాను. మా తల్లిదండ్రులు విగ్రహారాధికులు నేను కూడ చిన్నప్పటి నుండి దేవుడంటే చాలా భయ భక్తులలో పెరిగాను. స్కూల్లో చదివే రోజులలో ఎక్కువ ఆసక్తితో "సంపూర్ణ రామాయణం" లాంటి భక్తి సినిమాలు చూచేవాడిని. యుక్త వయసు వచ్చినపుడు ఇంట్లో వాళ్ళందరికంటే ఎక్కువగా పండుగలు ఆచరించేవాడిని. ఒకసారి వినాయక చవితికి మట్టి ప్రతిమను కొనడానికి బజారుకు వెళ్ళాను. ఆ విగ్రహాలు తయారు చేసే వ్యక్తి దగ్గర కుప్పగా పోసిన బంకమట్టితో పాటు విగ్రహ మూస చూచాను. దానిలో మట్టి ఉంచి నేలకేసి కొట్టగానే ఆ విగ్రహము తయారు అయింది. మొదటిసారిగా మనస్సులో చాలా కలత కలిగింది. ఈ విగ్రహాన్నే కదా నేను దేవునిగా పూజించాలి అనే బాధ కలిగింది.

ఇంకా కొంచెం వయసు పెరిగి 20, 21వ సంవత్సరముల వయసు వచ్చేసరికీ రెండు సిద్ధాంతాలు నాలో బలంగా నాటుకొని పోయాయి. వాటిలో మొదటిది ఏ పేరున పిలిచినను, మ్రొక్కిననూ ఒకే దేవునికే చెందుతుంది. రెండవదిగా మానవ సేవయే మాదవ సేవ. ఎవరికీ హాని చేయకుండా, సాటి మనిషికి సహాయం చేస్తే తప్పకుండ దేవుని దగ్గరకు వెళ్తాము అనేది!

చదువులో శ్రద్ధ కలిగినందున మంచి మార్కులతో విద్యాభ్యాసం ముగించాను. 19వ సంవత్సరములోనే ఆంధ్రా బ్యాంకులో ఉద్యోగము లభించింది. ఈ దినములలో నాకు ఒక భయంకరమైన పీడకల వస్తూ ఉండేది. అదేమిటంటే నేను ఒక దారిలో నడుస్తూ ఉండగా ఎదురుగా పాములు కనిపించేవి. కుడికి కాని ఎడమకు కానీ మరలటానికి వీలు లేకుండా అంతటా పాములు కనిపించేవి. ముందుకు సాగే వీలు లేక వెనుకకు తిరిగేవాడిని వెనుక కూడా అప్పటి వరకు నేను నడచి వచ్చిన దారి అంతా పాములతో నిండి యుండేది. అంతలో రెండు పాములు నా కాళ్ళకు చుట్టుకొనేవి. నేను భయంతో పాములు చుట్టుకుని ఉన్న నా కాళ్ళను ఈడ్చుకుంటు నడువడానికి ప్రయత్నించేవాడిని. అంతలో భయంతో మెళకువ వచ్చేది. ఒళ్ళంతా చెమటలతో నిండి యుండేది. గుండె వేగముగా కొట్టుకునేది. ఈ పీడ కలల గురించి ఎవరితో చెప్పుకోలేదు.

**శారీరక భాధలు - ఆరంభము :**

ఉద్యోగములో చేరి ఆనందంగా గడిపే రోజులలో ఆకస్మాత్తుగా వెన్నులో నొప్పి ఆరంభమయింది. డాక్టర్లను సంప్రదించగా బ్యాంకు పని చేసేవారికి వీపు నొప్పి మామూలే అని చెప్పి నొప్పి తగ్గటానికి టాబ్లెట్లు ఇచ్చి పంపివేశారు. దానికి తోడుగా చాలా ఎక్కువగా తలనొప్పి వస్తూ ఉండేది. ఈ తలనొప్పికి రెండు కారణాలు ఉండేవి 1. మైగ్రేన్ తలనొప్పి ఎండలో బయటికి వెళితే తలనొప్పి వచ్చేది. కొంచెం ఏకాగ్రతతో ఏదైనా పుస్తకం చదివినా తలనొప్పి వచ్చేది. 2. సైనసైటిస్ ఎప్పుడు ఒక ప్రక్క ముక్కు భాగం మూసుకుని పోయేది. తలస్నానం చేస్తే తలనొప్పి, ఐస్‌క్రీమ్ తింటే తలనొప్పి. తలనొప్పిగా ఉందని పడుకుంటే నిద్ర లేచేటప్పటికి ఇంకా ఎక్కువయ్యేది.

ఇవన్నీ బాధించిననూ ఉద్యోగము శ్రద్ధగా చేస్తూ డిపార్టుమెంటు పరీక్షలలో మంచి ప్రతిభ చూపగా, 24వ ఏట ప్రమోషన్ లభించి 1986 సంవత్సరములో ముంబాయికి బదిలీ అయింది.

ఒక రోజు ఆఫీసులో పని చేయుచుండగా రెండు కాళ్ళు మొద్దుబారిపోయి ఉండడం గమనించాను స్పర్శ లేకుండా పోయింది. ఆ రోజు మొదలుకొని క్రమ క్రమేపీ కాళ్ళలో స్వాధీనము పోవడం ఆరంభమయింది. వెన్నులో ఎక్కడ నొప్పి ఉండేదో అక్కడ వరకు, అరికాలు నుండి భుజములకు కొంచెం క్రింది వరకు తీవ్రమైన స్పర్శపోయింది. తల్లిదండ్రులు, తోబుట్టువులు హైదరాబాదులో ఉన్నారు గనుక వైద్య పరీక్షలు చేయించుటకు ఉద్యోగమునకు సెలవు పెట్టి ముంబాయి నుండి హైదరాబాదు వచ్చేశాను. చాలా పరీక్షలు చేసిన తరువాత వెన్నెముకకు ఆపరేషన్ చేయాలి అని వైద్యులు నిర్ణయించారు. ఇంకా రెండు రోజులలో ఆపరేషన్ అనగా నేను పూర్తిగా నడక కోల్పోయి మంచం పట్టాను.

1986వ సంవత్సరము సెప్టెంబరు నెలలో గాంధీ ఆసుపత్రిలో వెన్నెముకకు పెద్ద ఆపరేషను చేశారు. ఆపరేషన్ ద్వారా వెన్నెముకలో అడ్డుగా ఏర్పడిన చీమును తొలగించారు. ఆ చీముకు పరీక్ష చేయగా అది ఎముకలలో క్షయ (బోన్ టి.బి.)గా నిర్ధారణ అయింది. ఆపరేషన్

చేసిన డాక్టర్లు 6 నెలలు లేదా ఒక సంవత్సరములో నేను బాగవుతానని తిరిగి ఎప్పటిలాగే నడుస్తానని చెప్పారు.  కాని నెలలు గడచిపోతున్నా కొంచెం స్పర్శ తిరిగి వచ్చింది కానీ కాళ్ళ మీద స్వాధీనము కొంచెం కూడా తిరిగి రాలేదు. చాలా నిస్పృహ ఆవరించేది, క్షయ వ్యాధి తగ్గింది కాని జరిగిన నష్టము నుండి కాళ్ళ నరములు కోలుకోలేదు.

గాంధీ ఆసుపత్రిలో మూడున్నర నెలలు ఉన్నాను. అక్కడ ఉన్న సమయంలో ఒక నర్సు ఆంటీ నాకు యేసుక్రీస్తు గురించి చెప్పింది కానీ ఆమె చెప్పిన విధానము అస్సలు నచ్చలేదు. మా దేవుళ్ళు మాకు ఉన్నారు, దేవుని ఏ పేరుతో పిలిచినా ఒక్కటే అని చెప్పి యేసుక్రీస్తును అంగీకరించలేదు. మరియు తాను బైబిలు ఇచ్చానా స్వీకరించలేదు. గాంధీ ఆస్పత్రి నుండి డిశ్చార్జి అయి ఇంటికి వచ్చిన తరువాత ఎవరు ఏ పూజలు చెప్పిననూ ఆ పూజలు శ్రద్ధగా చేసేవారము. జాతకాలు చూపించుకోవడం, గ్రహ శాంతులు చేయడం లాంటివి ఎన్నో చేశాము. తీర్థ యాత్రలు చేశాము ఎన్ని చేసినా కాళ్ళలో స్వాధీనము రాలేదు. నడక రాలేదు. ఇది ఇలా ఉండగా మా కుటుంబంలో చాలా కలతలు మనస్పర్ధలు వచ్చాయి. మా ఇంట్లో ఆరుగురం ఉండేవారము. అమ్మ, నాన్న తమ్ముడు, చెల్లి, అమ్మమ్మ ఉండేవారు. గతంలో చాలా ఆహ్లాదంగా కాలం గడిచేది. కానీ నేను అనారోగ్యం పాలైన తరువాత మా ఇంటిలో శాంతి కరువయింది. మా ఆరుగురిలో ఏ ఇద్దరికి సఖ్యత ఉండేది కాదు. అంతే కాకుండా నాకు భవిష్యత్తును తలచుకుంటే చాలా భయం కలిగేది. ముందు ముందు నన్ను ఎవరు చూసుకుంటారు? నా గతి ఏమిటి అనే ఆలోచనలు చాలా భయపెట్టేవి. జీవితం మీద ఆశ లేకుండా పోయింది. ఎవరైనా విషం ఇస్తే త్రాగి మరణించాలని కోరిక కలుగుతూ ఉండేది. దేవుడు నాకేమి చేయడం లేదనే ఆలోచన ఎక్కువ కాసాగింది. నేను ఏమి పాపము చేశాను? నాకు ఎందుకు ఈ బాధ రావాలి? ఇంత మంది దేవుళ్ళను ఆశ్రయించినా ఫలితమేమిటి? అసలు దేవుడు లేడు అని నాస్తిక స్థితికి చేరాను. టి.వి. చూస్తూ, పుస్తకాలు చదువుతూ కాలం గడపాలని నిర్ణయించుకున్నాను. ఈ విధంగా 3 సంవత్సరాలు గడిచిపోయాయి.

**క్రీస్తును గురించి అవగాహన ఆరంభము :**

**"నన్ను వెదకని వారికి నేను దొరకితిని"** (యెషయా 65:1)

1989 నవంబరు నెలలో హైదరాబాదు ఉస్మానియా ఆసుపత్రిలో మళ్ళీ చికిత్స కొరకు చేరాను. అక్కడ మొత్తం మూడు నెలలు ఉన్నాను. నేను విరామ సమయంలో చక్రాల కుర్చీలో కూర్చుని ఆసుపత్రి వార్డు అంతా తిరిగేవాడిని. ఒక రోజు నా ప్రక్క రూమ్‌లో ఉన్న తన కుమార్తె చికిత్స కోసము వచ్చిన మధ్య వయస్కురాలైన ఒక స్త్రీ నన్ను సమీపించి

"బాబూ, నిన్ను చిన్న వయసులో చక్రాల కుర్చిలో చూస్తే చాలా బాధ కలుగు తుంది. నీవు ఇప్పటికే చాలా రకాల పూజలు చేసి ఉంటావు. ఒక విషయం చెబుతాను విను. నువ్వు యేసు క్రీస్తుకు కొంత కాలం ప్రార్థించు ఆ తరువాత నీ ఇష్టం" అని చెప్పి తాను ఏవిధంగా యేసు క్రీస్తును నమ్ముకున్నారో వివరించారు. తాను చదువుకుంటున్న దినములలో తన

క్లాసు పుస్తకములో “దేవుడు అంటే కామ, క్రోద, లోభ, మోహ, మద, మచ్చరాలను జయించినవాడు” అని వ్రాయబడి ఉండడము చూసి, మరి నేను పూజించే దేవుళ్లలో ఎవ్వరికీ కూడా ఈ లక్షణాలు లేవు కదా అని సంధిగ్ధావస్థలో ఉన్న సమయంలో తనను ఒక స్త్రీ కలిసి “అమ్మా, ఏ లక్షణాలు గల దేవుని కొరకు వెదకుతున్నావో, బలహీనతలకు అతీతుడైన ఉత్తమ లక్షణాలు గల ఆ దేవుడు నీకు ఈ పుస్తకములో దొరుకుతాడు” అని ఆవిడకు బైబిలు బహుమతిగా ఇచ్చింది. ఆ విధంగా ఆవిడ క్రీస్తును తెలుసుకున్నారు. తన పేరు ఝాన్సీరాణి.

ఈ విధంగా తన అనుభవం నాతో పంచుకొని నాకు కూడా బైబిలు చదువమని ఇచ్చింది. యేసు క్రీస్తును వెంబడించిన ఝాన్సీరాణి గారి కుటుంబము ఎంతగానో దీవించబడినారు. ఆ దినములలో నేను చాలా మేగజైన్లు, పుస్తకాలు చదివేవాడిని. ఈ బైబిలు కూడా ఇంకొక పుస్తకము ఇందులో ఏముంటుందో తెలుసుకుందాం. ఇష్టం లేకపోతే మానుకోవచ్చు అనే ఉ ద్దేశ్యంతో క్రొత్త నిబంధన గ్రంథాన్ని చదువుటకు ఆరంభించాను. యేసుప్రభువు పలికిన మాటలు ఆయన బోధించిన విషయములు నాలో వింతైన మార్పు తేసాగాయి. అప్పటి వరకు నేను పాటించిన వాటికి, యేసుక్రీస్తు బోధించిన వాటికి చాలా వ్యత్యాసము కనిపించింది.

ఒక ఉదాహరణ : గతంలో నన్ను కలువడానికి వచ్చినవారు “నీ పూర్వ జన్మ కర్మ నీవు అనుభవించక తప్పదు” అని చెప్పేవారు. ఈ మాటలు విన్నప్పుడు నడువలేక మంచం పట్టినటువంటి నాకు ఏ విధంగాను ఉపశమనం దొరుక లేదు. కొంచెం కూడా ఆదరణ కలుగలేదు. సరికదా బాధ ఇంకా ఎక్కువ అయ్యేది. పూర్వ జన్మ ఉన్నదో లేదో తెలియదు. అప్పుడు ఏ పాపము చేశానో తెలియదు కానీ ఇప్పుడు అనుభవించక తప్పదు అన్న మాటలకు కష్టములో ఉన్న వ్యక్తికి దుఖం ఇంకా ఎక్కువ అవుతుంది. కానీ నేను చదివిన బైబిలు గ్రంథములో యేసుక్రీస్తు ప్రేమతో రోగులను స్వస్థపరిచారు. యేసు రోగులపై చూపిన ప్రేమ, దయ నన్ను చాలా ఆకర్షించాయి. నాకు కూడ క్రీస్తు తప్పక స్వస్థత ఇస్తాడనే ఆశ కలిగింది.

ఒక రోజు నేను తీసుకుంటున్న చికిత్సకు రియాక్షను వచ్చి మూత్రము రావటము ఆగిపోయింది. కడుపు ఉబ్బిపోయి చాలా బాధపడ్డాను. అప్పుడు కాథెటరు ద్వారా మూత్రము బయటకు తీశారు. కానీ ఆ తరువాత నుండి యూరిన్ ఇన్‌ఫెక్షన్ వచ్చింది. ఎన్ని మందులు వాడినా, ఎన్ని ఇంజక్షన్లు తీసుకున్నా ఆ ఇన్‌ఫెకషన్ తగ్గలేదు. చాలా భయము కలిగింది. ఎందుకనగా కిడ్నీలు కూడా దెబ్బతింటాయని భయము, ఆందోళన కలిగింది. అప్పటి వరకు పూజ చేసుకునేటప్పుడు నేను దేవుళ్ళుగా నమ్మిన వారికి ఒక్కొక్క శ్లోకము చదువుతూ ఆఖరిలో యేసు క్రీస్తుకు కూడా రెండు ముక్కలు ప్రార్థించేవాడిని. కాని ఇప్పుడు యేసు ప్రభువు ఒక్కరికే మనస్పూర్తిగా ప్రార్థన చేశాను. దేవునికి ప్రార్థించిన మరుసటి రోజే ఆ వ్యాధి పూర్తిగా నయం అయింది. యేసుక్రీస్తుకే మహిమ కలుగును గాక! బైబిలులో ఎంతో మంది రోగులను

బాగు చేసిన ప్రభువు నన్ను కూడా బాగు చేశారు. అప్పటి నుండి యేసుక్రీస్తు నందు విశ్వాసంలో చాలా బలపడ్డాను. అప్పటి వరకు నవలలు చదివినట్టుగా బైబిలు చదివిన నేను ఇంకా శ్రద్ధతో ఆసక్తితో మరియు ప్రభువును గురించి లోతుగా తెలుసుకోవాలనే ఆశతో చదవడం ప్రారంభించాను.

ఒక రోజు ప్రస్తుతం మా సంఘకాపరి అయినటువంటి సహో. అబ్రహాము కె.డి.యస్ గారి సాక్ష్యము మరియు ఆయన ద్వారా దేవుడు జరిగించిన ఒక అద్భుతమైన స్వస్థత గురించి వివరించబడిన కరపత్రము నా దగ్గరకు వచ్చింది. సహో. అబ్రహాము గారు యేసు క్రీస్తు నామములో ప్రార్థన చేసినపుడు వెన్నెముక వ్యాధితో చాలా కాలము నుండి నడవలేకపోతున్న ఒక స్త్రీ ఆ క్షణమే బాగుచేయబడి లేచి నడచింది. మా నాన్నగారు ఆ సహోదరుని ఇంటికి వెళ్ళి నా గురించి ప్రార్థించుటకు ఆసుపత్రికి రమ్మని అడిగినపుడు ఆయన వచ్చి యేసుక్రీస్తును గురించి ఆయన సిలువ యాగము గురించి మరియు ఆయన పొందిన గాయముల ద్వారా మనము ఎలా స్వస్థత పొందుతాము అనే అంశము గురించి వివరంగా బోధించి నా కొరకు ప్రార్థన చేశారు తద్వారా యేసు క్రీస్తు నన్ను ఎంతో ఆకర్షించారు.

అటు పిమ్మట మొత్తము 3 నెలలు ఉస్మానియా ఆసుపత్రిలో ఉండి డిశ్చార్జి అయి ఇంటికి తిరిగి వచ్చేశాము. (నాకు అప్పుడు అర్థము కాలేదు గానీ చికిత్స కొరకు ఆసుపత్రిలో జాయిన్ అయిన నా జీవితాన్ని సృష్టికర్త అయిన యేసుక్రీస్తు ఒక అద్భుతమైన మలుపు తిప్పారని) ఇంటికి తిరిగి వచ్చిన తరువాత ప్రతి రోజు కొంచెం సమయం బైబిలు చదివేవాడిని. ఆ తరువాత ఎప్పటిలాగే సినిమాలు చూచేవాడిని. చర్చికి మా నాన్నగారు వెళ్ళనిచ్చేవారు కాదు. క్రైస్తవ సహవాసము లేకపోవడం మూలముగా ఏ మాత్రము ఎదుగు బొదుగు లేకుండా ఒక సంవత్సరము గడిచి పోయింది. పట్టుదలతో ముందుకు సాగడం లేదని మనస్సాక్షి చేత గద్దించబడినవాడనై ఇంట్లో ఎవ్వరికి తెలియకుండా సహో. అబ్రహాము కె.డి.యస్ గారి ఇంటికి వెళ్ళాను. ఆయన నన్ను గుర్తించి ఆహ్వానించారు. అప్పటి నుండి ప్రతి శనివారము ఆఫీసు నుండి సరాసరి ఆయన ఇంటికి వెళ్ళే వాడిని. సహో. అబ్రహాము గారు నాకు యేసు ప్రభువు గురించి, దైవత్వం గురించి మరియు బైబిలులో లిఖించబడిన సత్యములను గురించి చాలా వివరంగా చెప్పారు. యేసుక్రీస్తునందు విశ్వాసంలో ఎంతో బలపడ్డాను. ఆయన నాకు పరవస్తు సూర్యనారాయణ గారి సాక్ష్యము ఉన్న క్యాసెట్లు ఇచ్చారు. పరవస్తు గారు వేదాలు చదివి తెలుసుకున్న సత్యాలు, క్రీస్తును గురించి వేదాలలో వ్రాయబడిన విషయములు గ్రహించిన తరువాత నేను వెళ్తున్న మార్గము సరైనదని పరలోకము లేదా మోక్షము పొందుకొనుటకు యేసు క్రీస్తు మార్గమని మరియు యేసు రక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్ర పరుస్తుందని గ్రహించాను. నాకు రక్షణ నిశ్చయత కలిగింది. నమ్మి బాప్తిస్మము పొందుట అవసరమని అర్థము చేసుకొని 1991వ సంవత్సరములో నీటి బాప్తిస్మము పొందాను. నీటి బాప్తిస్మము నా క్రైస్తవ జీవితానికి ఒక మంచి మలుపు దేవునితో సహవాసమును

అనుభవ పూర్వకముగా తెలుసుకున్నాను. దేవుడు మనతో మాట్లటము అంటే ఏమిటో గ్రహించాను. బాప్తిస్మము తరువాత నా మనో నేత్రములు వెలిగింపబడి పరిశుద్ధ గ్రంథమును ధ్యానించినపుడు ఆత్మీయ సత్యాలు తేట తెల్లమవ్వసాగాయి. పరిశుద్ధాత్మ అను వరమును పొందుకున్నాను. బాప్తిస్మము తీసుకున్న తరువాత కాళ్ళకు పాములు చుట్టుకోవడం వంటి పీడ కలలు ఎప్పుడూ రాలేదు. నేను వెళ్ళవలసిన దారిలోని పాములను ప్రభువు సంహరించి నా మార్గమును సరాళము చేశారు. దయ్యముల ప్రభావం నుండి దురాత్మల నుండి యేసుక్రీస్తు నన్ను విడిపించారు. నాకు వచ్చిన ఆ టి.బి. వ్యాధి చాలా చెడ్డది మరియు నా శరీరంలో బాగా ముదిరిపోయింది. సైతాను కలిగించిన మరణాపాయము నుండి దేవుడు నన్ను కాపాడారని నేను విశ్వసిస్తున్నాను.

ఒకసారి నాకు తల్లిదండ్రులకు మధ్య పెద్ద తగాదా జరిగింది. నేను కలత చెందిన మనస్సుతో ఒక మూలకు వెళ్ళిపోయి దేవుని వాక్యమును ఊరట కొరకు చదవడం ఆరంభించాను. అప్పుడు దేవుడు ఈ విధంగా మాట్లాడారు.

**“భూదిగంతముల నుండి నేను పట్టుకొని దాని కొనల నుండి పిలుచుకొనిన వాడా నీవు నా దాసుడవనియు నేను నిన్ను ఉపేక్షింపక ఏర్పరచుకుంటి ననియు నేను నీతో చెప్పియున్నాను, నీకు తోడై యున్నాను. భయపడకుము నేను నీ దేవుడనైయున్నాను, దిగులుపడకుము నేను నిన్ను బలపరతును, నీకు సహాయము చేయువాడను నేనే. నీ మీద కోపపడినవారందరు సిగ్గుపడి విస్మయమొందెదరు.”** (యెషయా 41:9-13)

ఈ వాక్య భాగము చదువుతున్నప్పుడు దేవుడు దానిని ఆ క్షణమే నా కొరకే వ్రాయించినారా! అనిపించింది. కృగిపోయి ఉన్న నన్ను ఎంతో ఆదరించారు. ముఖ్యముగా ప్రభువు నన్ను యేర్పరచుకున్నారు అనే విషయము, తన దాసునిగా నన్ను చేసుకున్న విషయము ఎంతో గొప్పది. భూదిగంతముల వరకు సాక్షిగా ఉండగలనని మా పాస్టరు గారి ద్వారా ప్రవచన వాక్యమును ప్రభువు అనుగ్రహించారు.

2016 మార్చి 21వ తారీఖున ప్రపంచమంతటటా ఉన్న క్రైస్తవులు యేసు క్రీస్తు యొక్క సిలువ మరణము మరియు పునరుత్థానమును జ్ఞాపకము చేసుకొనే గుడ్ ఫ్రైడే, ఈస్టర్ సండే పండుగ దినములలో అమెరికాలో ఉంటున్న భార్యయైన బాలా గారి ద్వారా పరిచయమైన సహోదరి జయశీల ప్రేయర్ సెల్‌లో ఆడియో రికార్డింగు ద్వారా నా సాక్ష్యము పంచుకొను భాగ్యము కలిగింది. ఇచ్చినందుకు సహోదరి జయశీల గార్కి నా కృతజ్ఞతలు తెలిపాను. వీరికి నా స్నేహితులైన ఠాగూరు గారి సతీమణి బాలా గారికి వందనాలు తెలిపాను. వీరి ద్వారా నా సాక్ష్యము భూదిగంతముల వరకు కంప్యూటరులో రికార్డు చేయబడి రెండు భాగాలుగా అనేకులకు చేర్చబడింది. సాక్ష్య సేకరణలో దైవచిత్తానికి లోబడి పని చేస్తున్న శ్రీమతి గ్రేస్ విజయ ఆంటీ ద్వారా ఈ పుస్తకము నా సాక్ష్యము ప్రచురించు ధన్యత లభించింది. ఈ విధంగా 1991 లో పాస్టరు అబ్రహాము గారి ద్వారా ఇవ్వబడిన దేవుని వాక్కు నా జీవితంలో

నెరవేరింది. యేసు క్రీస్తుకే సదా స్తుతి మహిమ కలుగును గాక. సహో. బాలా గారికి, సహో. జయశీల గారికి మరియు గ్రేస్ విజయ ఆంటీ గారికి ఎంతగానో కృతజ్ఞతలు తెలియజేయుచున్నాను. ప్రభువు వారికి నూరంతలు ప్రతిఫలము అనుగ్రహించును గాక. అమెరికాలో తెలుగు విశ్వాసులు అనేకుల సాక్ష్యములను ఆడియో ద్వారా ఎంతోమంది ఎన్నో దేశములలో వినగలిగేటట్లు చేస్తున్న దేవుని ప్రత్యేక ప్రణాళికను బట్టి దేవుని స్తుతిస్తున్నాను.

ఆదివారము నాడు యేసుక్రీస్తు మందిరములో జరిగే ఆరాధనకు మా నాన్నగారు నన్ను వెళ్ళనిచ్చేవారు కాదు. ఆ ఆటంకము తొలగిపోవాలని చాలా ప్రార్థించేవాడిని. ఆ దినములలో మా నాన్నగారికి హైదరాబాదు నుండి విజయవాడ బదిలీ అయింది. దానిని రద్దు చేయించుకొనుటకు చాలా ప్రయత్నము చేసారు కానీ వీలు కాలేదు. 1991-92లో నాన్నగారు విజయవాడ వెళ్ళి పోయారు. ప్రభువు కృప వల్ల ఆ మరుసటి ఆదివారము నుండి నేను మందిరములో జరిగే ఆరాధనకు వెళ్ళసాగాను. 1992-93లో క్రిస్టమస్ పండుగ వేడుకలలో మా సంఘ పాస్టరుగారి ద్వారా క్రమము తప్పకుండా ఆరాధనకు వచ్చినందుకు బహుమతి అందుకొని క్రీస్తు యేసు యొక్క మహిమను మరొక సారి నా జీవితంలో అనుభవించాను.

**నేను నమ్మిన సిద్ధాతములు నన్ను పరలోకమునకు తీసుకొని వెళ్ళలేవని దేవుని వాక్యం ద్వారా గ్రహించుట :-**

గతంలో నేను నమ్మిన సిద్ధాతములలో మొదటిది: 'ఏ పేరుతో పిలిచినా దేవుడు పలుకుతాడు' అనేది ఈ నా నమ్మకము సరైనది కాదని బైబిలు చదువుచున్నప్పుడు ఈ క్రింది వచనముల ద్వారా ప్రభువు నాకు ఋజువు చేసారు. **"తన్ను ఎందరు అంగీకరించారో వారికందరికీ అనగా తన నామమునందు విశ్వాసముంచిన వారికి దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను"** (యోహాను 1:12)

ఇక్కడ యేసు ప్రభువు 'తన్ను ఎందరు అంగీకరించిరో' అని వదిలి వేయకుండా 'తన నామము నందు విశ్వాస ముంచిన వారికి' అని వక్కానించి చెప్పారు. ఆయన పిల్లలము అవ్వాలంటే ఆయన నామమును తెలిసికొని విశ్వసించాల్సిన అవసరము ఉంది. అంతే కద నన్ను ఎవరైనా పిలవాలి అంటే నా పేరుతోనే పిలిస్తేనే పలుకుతాను. ఏదో ఒక పేరుతో పిలిస్తే పలుకను గదా! అదే విధంగా అదే విధంగా సృష్టికర్త అయిన దేవునికి ఒక నిర్దిష్టమైన నామము కలదు. ఆ నామములోనే మనకు పరలోక ప్రాప్తి.

అపొ. కా 4:12లో ఈ విధంగా వ్రాయబడింది : **"మరి ఎవని వలనను రక్షణ కలుగదు ఈ నామములోనే రక్షణ పొందవలెను గాని ఆకాశం క్రింద మనుష్యులలో ఇవ్వబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము".**

యోహాను 14:6లో యేసు ప్రభువు **"నేనే మార్గమును, సత్యమును, జీవమును"** నా ద్వారానే తప్ప ఎవడును తండ్రి యొద్దకు రాడు అని సెలవిచ్చారు.

మన యొక్క దైనందిన జీవితంలో ప్రతి విషయములో మనము నిర్దిష్టముగా ఉంటాము

కానీ దేవుని విషయము వచ్చేటప్పటికి ఏదైనా పర్వాలేదు అంటాము. ఎప్పుడైనా సత్యము నిర్దిష్టముగా ఉంటుంది.

నేను నమ్మిన రెండవ సిద్ధాతము: 'మానవ సేవయే మాధవ సేవ' అనగా ఇతరులకు సహాయ పడగలిగితే దేవునికి చేసినట్టే అనియు దేవుడు ప్రతిఫలమిస్తాడని నమ్మాను. అయితే పరిశుద్ధ గ్రంథములో దేవుడు ఈ విధంగా వ్రాయించారు. **"మేమందరము అపవిత్రులవంటివారమైతిమి, మా నీతి క్రియలన్నియు మురికి గుడ్డవలె నాయెను".** (యెషయా 64:6)

సృష్టికర్తయైన దేవునికి దూరంగా ఉండి మనము చేసే దానధర్మాలు మొదలైన నీతి క్రియలు ఆయన దృష్టికి మురికి గుడ్డవలె ఉన్నవి. యేసును నమ్మిన తరువాత ఆయన ప్రేమకు ప్రభావితమై ఇతరులను ప్రేమించి తప్పక సహాయము చేస్తాము. అయితే మనము మన నీతి క్రియల వలన దేవునిని చేరుకోలేము. మనం చేసే కొన్ని మంచి పనులు కొండంత ఉన్న మన పాపములను ఎప్పటికీ కొట్టివేయలేవు. భ్రమలో ఉన్న నన్ను దేవుని వాక్యము విడిపించింది. నాకు దేవుడు నేర్పించిన ఈ సత్యములు చాలా మందితో పంచుకున్నాను. విన్నవారు చాలా మంది ఆశ్చర్య పడ్డారు.

యెషయా గ్రంథము 53:4-6లో **"నిశ్చయముగా ఆయన (యేసుక్రీస్తు) మన రోగములను భరించెను. మన వ్యసనములను వహించెను.... ఆయన పొందిన దెబ్బల (గాయముల) చేత మనకు స్వస్థత కలుగుచున్నది".** అని వ్రాయించిన ప్రభువు, గతములో యూరిన్ ఇన్‌ఫెక్షన్ నుండి బాగు చేసిన కృప గల యేసు క్రీస్తు నా జీవితంలో మరొక అద్భుతము జరిగించారు. ఒకసారి మా సంఘము యొక్క వార్షికోత్సవపు ప్రార్థనకు వెళ్ళాను. ఆ ప్రార్థనలో సుమారు 2000 మంది కూర్చుని యున్నారు. ప్రార్థన చేస్తున్న దేవుని సేవకుడు ప్రార్థన మధ్యలో ఈ విధంగా పలికారు: **"ఇక్కడ కూర్చుని యున్న వారిలో ఒకరు తల నొప్పితో చాలా బాధపతున్నారు దేవుడు ఇప్పుడు తనను బాగు చేస్తున్నారు అని పలికాడు"**

ఈ సాక్ష్యములో ఇంతకు ముందు తెలిపియున్న ప్రకారము నేను తలనొప్పితో చాలా బాధపడుతూ ఉండేవాడిని. 365 రోజులు తలనొప్పి ఉండేది. ఇప్పుడు దేవుడు ఈ వాక్కు నా కొరకేనని అర్థం కాలేదు. 2000 మందిలో ప్రభువు శక్తి ఎవరిని తాకిందో అనుకున్నాను. ఎందుకంటే ఆ సమయంలో కూడా నేను చాలా తలనొప్పితో ఆ ప్రార్థనలో కూర్చుని యున్నాను. యేసు క్రీస్తు నామమునకు మహిమ కలుగును గాక. ఆ మరుసటి దినము నుండి తలనొప్పి బాధ మాయమైపోయింది. నా జీవితంలో ఇది ప్రభువు జరిగించిన గొప్ప స్వస్థత కార్యము.

యేసు క్రీస్తు తెలియక ముందు స్వస్థత కోసం మరియు మనశ్శాంతి కోసం చాలా చోట్ల వెదికాను. చాలా మార్గములలో నడిచాను. అవన్నీ కూడా ఎండమావులు అని తెలుసుకున్నాను. కానీ యేసు క్రీస్తును నమ్మి ఆయనను వెంబడించిన తరువాత ఎన్నడు వెనుకకు చూడలేదు.

యోహాను 6:35-36లో యేసు ఈ విధంగా సెలవిచ్చారు. **"జీవాహారము నేనే నా**

**యొద్దకు వచ్చువాడు ఏమాత్రమును ఆకలిగొనడు. నాయందు విశ్వాసముంచువాడు ఎప్పుడును దప్పిగొనడు"** అని వ్రాయబడిన ప్రకారము ఆయన నా ఆత్మీయ ఆకలిని తీర్చారు. నా దాహమును తీర్చి నా ప్రాణమునకు సేద తీర్చారు.

**"ప్రయాసపడి భారము మోయుచున్న సమస్తజనులారా నాయొద్దకు రండి నేను మీకు విశ్రాంతిని కలుగజేయుదును"** (మత్తయి 11:28) అని వాగ్ధానము చేసిన క్రీస్తు నా ప్రాణమునకు విశ్రాంతి అనుగ్రహించారు. యేసు క్రీస్తు యొక్క రక్షణలోకి రాకముందు వెన్నెముక ఆపరేషన్ అయి చక్రాల కుర్చీకి పరిమితమయినపుడు భవిష్యత్తు గురించి భయము కమ్ముకొని ఉండేది. ఆ భయానికి ముఖ్య కారణము నా బాగోగులు ఎవరు చూస్తారు అని! ఇప్పుడు నాతో పాటు ఉన్న నా తల్లిదండ్రులు మరియు తోబుట్టువులు ఎల్లకాలము నాతో ఉండరు కద! నేను ఊహించినట్లుగానే ఒక్కొక్కరు కొద్ది కాలములోనే దూరమై పోయారు. నేను ప్రభువును నమ్మిన కొదద్ది కాలమునకు మా అమ్మమ్మగారు మరణించారు. చెల్లికి వివాహం అయి వెళ్ళిపోయింది. తమ్ముడు పై చదువుల కొరకు అమెరికా వెళ్ళిపోయాడు. మా నాన్నగారు విజయవాడ వెళ్ళిపోయారు. కొంత కాలము నాతో పాటు ఉన్న తరువాత తనకు అనుగుణంగా నేను ఉండడం లేదని మా అమ్మగారు కూడా నన్ను ఒంటరిగా వదిలి విజయవాడ వెళ్ళిపోయారు. రెండున్నర సంవత్సరములు నేను ఒక్కడినే అనగా ఇమ్మానుయేలుగా (అనగా దేవుడు మనకు తోడు) పిలువబడిన యేసుక్రీస్తే తోడుగా జీవించాను. ఎటువంటి శ్రమ గాని, కష్టము కానీ, అనారోగ్యము కాని రాకుండా నన్ను ప్రభువు కనుపాపవలె కాపాడారు.

'నన్ను ఎవరు చూచుకుంటారని' భయపడ్డావు కద! నిన్ను ప్రేమించే నీ సృష్టికర్తయైన దేవుడను **"నేను నిన్ను ఆదరించువాడను"** అని ప్రభువు నాకు ఋజువు చేశారు. అంతే కాకుండా నడవలేక చక్రాల కుర్చీలో ఉన్న కుమారుడిని వదిలి ఏ తల్లికూడా ఉండలేదు. కానీ మా అమ్మగారు నన్ను విడచి వెళ్ళి పోయారు. అయితే ఇవన్నీ నా మేలు కొరకే జరిగాయి. దేవునికి ఇంకా దగ్గర అయ్యాను. యెషయా 49:15, 16లో దేవుడు చేసిన వాగ్ధానము

**"స్త్రీ తన గర్భమున పుట్టిన బిడ్డను కరుణింపకుండ తన చంటి పిల్లను మరచునా? వారైన మరచుదురు గాని నేను నిన్ను మరువను. చూడుము నా అరచేతుల మీదనే నిన్ను చెక్కియున్నాను నీ ప్రాకారములు నిత్యము నా యెదుట ఉన్నవి"** నా జీవితంలో అక్షరాలా నెరవేరింది.

మా చెల్లికి పెళ్ళి సంబంధములు చూచే దినములలో మా ఇంటికి వచ్చిన వారికి నన్ను పరిచయం చేయుటకు మా తల్లిదండ్రులు చాలా సార్లు ఇష్టపడేవారు కాదు. కొన్ని సార్లు ఆఫీసులోనే ఎక్కువ సేపు ఉండిపోయి మా చెల్లెలిని చూచుకోవడానికి వచ్చిన వారు వెళ్ళిపోయిన తరువాత నేను ఇంటికి చేరుకునే వాడిని. చదువుకునే రోజులలో వచ్చిన మంచి మార్కులను

బట్టి మరియు చిన్న వయసులోనే వచ్చిన బ్యాంకు ఉద్యోగమును బట్టి ఒకప్పుడు ఎంతో గర్వంగా నన్ను మా తల్లిదండ్రులు అందరికీ పరిచయం చేసేవారు. కానీ నడువలేకుండా ఉన్న నన్ను తమ కుమారుడిగా చెప్పుకొనుట నామోషిగా భావించారు. అయితే సృష్టికర్తయైన దేవుడు ఆకాశ మహాకాశములు పట్టజాలనటువంటి యెహోవా దేవుడు ఆయన కుమారుడనయ్యే అధికారము ఇచ్చారు. నన్ను తన కుమారునిగా చేసుకొని తన కుమారుని ఆత్మను నాకిచ్చి క్రీస్తు తోడి వారసత్వము నాకిచ్చారు. నన్ను తన కుమారునిగా చెప్పుకొనుటకు మరియు ఆయన నా తండ్రియని నా దేవుడని చెప్పుకొనుటకు ఇష్టపడుచున్నారు. ఎంత గొప్ప భాగ్యము? (యోహాను 1:12, రోమా 8:15-17)

యేసు క్రీస్తు నా జీవితంలో చేసిన ఇంకొక అద్భుతము గురించి మీతో పంచు కోవాలని ఆశపడుతున్నాను. మా చెల్లెలి వివాహ సమయంలో ఇల్లంతా చుట్టాలతో వారి బ్యాగులతో నిండిపోయింది. నాకు బైబిలు చదువుకొనుటకు, ప్రార్థన చేసుకొనుటకు ఎక్కడా స్థలము లేక బాల్కనీలోకి వెళ్ళాను. మా బాల్కనీ దగ్గరలో ఒక చెట్టు ఉంది. ఆ దినములలో నేను మత్తయి సువార్త ధ్యానించు చున్నాను.

మత్తయి 6:25, 26 వచనములలో ప్రభువు ఏమని బోధిస్తారంటే **"ఏమి తిందుమో, ఏమి త్రాగుదుమో అని మీ ప్రాణమును గూర్చి అయిననూ ఏమి ధరించుకొందుమో అని మీ దేహమును గూర్చియైననూ చింతింపకుడి. ఆహారము కంటే, ప్రాణము, వస్త్రము కంటే దేహమును గొప్పవి కావా? ఆకాశ పక్షులను చూడుడి. అవి విత్తవు, కోయవు కొట్లలో కూర్చుకొనవు. అయిననూ మీ పరలోకపు తండ్రి వాటిని పోషించుచున్నాడు. మీరు వాటి కంటే బహు శ్రేష్టులు కారా"**. ఈ వచనములను చదివి ధ్యానిస్తూ తల పైకెత్తాను. బాల్కనీకి దగ్గరగా ఉన్న కొమ్మ మీద ఒక పావురము వ్రాలి ఒక చిన్న పండును నోట కరచుకొని ఎగిరిపోయింది. చాలా ఆశ్చర్య పోయి తలవంచు కొని మళ్ళీ అవే వచనములను చదివి ప్రభువు చెప్పిన మాటలను మననం చేసుకుంటూ మరోసారి తల ఎత్తాను. ఈ సారి ఒక గోరువంక అదే కొమ్మ మీద వ్రాలి ఇంకొక చిన్న ఎర్రని పండును తీసుకొని వెళ్ళి పోయింది. గొప్ప అనుభూతికి లోనై తలవంచి ఆ రెండు వచనములను మళ్ళీ చదివాను. ఈ సారి తల ఎత్తినపుడు ఒక ఆకు పచ్చని చిలుక ఆ కొమ్మ మీద వ్రాలి ఇంకొక పండును ముక్కున పెట్టుకొని వెళ్ళి పోయింది. నా ఆనందానికి అవధులు లేవు. ఆకాశమును, నక్షత్రములను, భూమిని సముద్రములను వాటిలోని సమస్తమును, నన్ను సృష్టించిన ఆ పరలోకపు తండ్రి బైబిలులో వ్రాయించిన మాటలను నా కళ్ళ ఎదుటే జరిగిస్తూ చూడు నా కుమారుడా! ఆ పక్షులను పోషించుచున్న నేను వాటికంటే శ్రేష్టమైన నిన్ను పోషించలేనా? నీవు భయపడవద్దు అని నాకు అనుగ్రహించిన ఈ ప్రత్యక్షత కొరకై దేవునికి వేవేల వందనాలు. ఇటువంటి ప్రత్యక్షతలు చాలా అరుదు. ఈ కార్యమును నా యెడల జరిగించి తాను నన్ను ఎంత ప్రేమిస్తున్నారో యేసు ప్రభువు మరొకసారి ఋజువు చేసుకున్నారు.

**శాశ్వతమైన ప్రేమతో ప్రేమించే మన ప్రభువు :**

తన స్వరూపములో నన్ను చేసుకొని, నేను నరకమును తప్పించుకొని పరలోకమును పొందుకొనుటకు తన రక్తముతో నా పాపమంతటిని కడిగిన యేసుక్రీస్తుతో సహవాసము కలిగియుండే ధన్యత కలిగింది. ఆయనను పూర్ణ హృదయముతో ప్రేమించాలని సేవించాలని చాలా ఆశపడేవాడిని కానీ పొరపాట్లు జరుగుతూ ఉండేవి. ఒక సమయంలో ఆయనకు తగినట్లుగా జీవించలేక పోతున్నాననే వ్యధ అంతకంతకు ఎక్కువ కాసాగింది. దేవుడు నన్ను విడిచిపెట్టేస్తాడేమో, నాకు దూరముగా వెళ్ళిపోతారేమో అన్న ఆలోచనలు నన్ను చాలా కృంగదీసాయి. అటువంటి స్థితి గుండా నేను వెళ్తున్నప్పుడు ఒకరోజు "యేసు పిలుచుచున్నాడు" అనే మ్యాగజైను పోస్టులో వచ్చింది. ఆ పుస్తకము పై అట్ట మీద ఈ వచనము ప్రింటు చేయబడి ఉంది. **"పర్వతములు తొలగిపోయినను మెట్టలు తత్తరిల్లినను నా కృప నిన్ను విడిచిపోదు. సమాధాన విషయమైన నా నిబంధన తొలగిపోదు అని నీ యందు జాలిపడు యెహోవా సెలవిచ్చుచున్నాడు"**. (యెషయా 54:10)

ఇది చదివిన వెంటనే నాలో ఉన్న భారమంతా తొలగిపోయింది. దేవుడు నన్ను విడిచిపెట్టి వెళ్ళిపోతారేమో అని భయపడుతున్న నాతో దేవుడు మాట్లాడి పర్వతములు తొలగిపోయినను నా కృప నిన్ను విడిచిపోదు అని వాగ్ధానము చేసి నన్ను ఎంతగానో ఆదరించారు. యేసు క్రీస్తు రక్తము ద్వారా నా రక్షణ మరియు నిత్య జీవము విషయమై ఆయన చేసిన నిబంధన ఎప్పటికీ తొలగిపోదు అనియు మరియు ఆయన నాయందు జాలిపడుతున్నాడనియు, నాయందు సంతోషించు చున్నారనియు ఆయన పలికిన మాటలు నన్ను తిరిగి ఆయన మార్గములలో నిలబెట్టాయి. మనలను ఏ మాత్రమును విడువని ఎన్నడును ఎడబాయని ఆ ప్రభువు ఋణమును మనము ఎప్పటికీ తీర్చలేము.

మా అమ్మగారు కూడ నన్ను విడచి విజయవాడ వెళ్ళిపోయిన తరువాత నేను నివసిస్తున్న గృహమును పవిత్ర పరచుకొన్నాను. ఈ గృహమును 24 సం॥ వయసులో నేను ప్రభువును నమ్ముకొనక ముందే దేవుడు నాకు అనుగ్రహించారు. అది నా పేరు మీద ఉంది. లేకపోయినట్లైతే బహుశా నా కుటుంబ సభ్యులు నేను వారి మాటకు వ్యతిరేకముగా ప్రభువును వెంబడించుచున్నందుకు ఇంట్లో నుండి వెళ్ళిపొమ్మని అనేవారేమో. జరుగబోయేది కూడ ముందే తెలిసిన దేవుడు ఈ విషయంలో ఎంతో సహాయము చేసి నాకు మంచి ఉద్యోగమును మంచి గృహమును అనుగ్రహించి నా కాళ్ళ మీద నేను నిలువబడేటట్లు చేశాడు.

**అద్భుత రీతిలో ప్రభువు జరిగించిన నా వివాహము :-**

ఒకసారి మా అమ్మగారు విజయవాడ నుండి నాకు చాలా దు:ఖముతో ఫోను చేసి నా వివాహము గురించి మాట్లాడసాగింది. నా తల్లిదండ్రుల వయసు పైబడుతుంది కాబట్టి వాళ్ళను చూసుకోవడానికి ఒక మనిషి కావాలి కాబట్టి నన్ను వెంటనే పెళ్ళి చేసుకోమని గొడవ చేయసాగింది. వారి కులమునకు చెందిన సంబంధములు చూసి నన్ను బలవంతం

చేయసాగారు. నాకు ఉన్న పరిస్థితిని బట్టి నేను వివాహము చేసుకోకుండ ఉండిపోవాలని నిర్ణయించుకున్నాను. ఒకవేళ చేసుకుంటే ప్రభువును నమ్ముకున్న వ్యక్తినే చేసుకోవాలి అని మనస్సు స్థిరపరచుకున్నాను. ఎందుకంటే "విశ్వాసికి అవిశ్వాసితో పొత్తు లేదు" బైబిలులో వ్రాయబడి ఉంది. ఆ రోజు మా అమ్మగారితో ఫోనులో మాట్లాడిన తరువాత ప్రభువు సన్నిధిలో ప్రార్థించాను. నా వివాహము విషయంలో దేవుని చిత్తం కొరకు మొఱ్ఱపెట్టాను. మన ప్రార్థనలకు ప్రత్యుత్తరమిచ్చేటటువంటి ప్రభువు వాక్యం ద్వారా నాతో మాట్లాడి నేను వివాహము చేసుకొనుటయే తన చిత్తమని నాకు తెలియచేశారు. నడువలేని స్థితిలో ఉన్న నేను ఎవ్వరిని కూడ వివాహము చేసుకొనమని అడుగలేను గనుక ప్రభువా మీరు ఎవరినైతే నా కొరకు సిద్ధపరిచారో వారే తమంతట తాము నన్ను వివాహము చేసుకొంటానని అడుగునట్లు దయచేయుమని ప్రార్థించాను.

ఈ ప్రార్థన దేవునికి నాకు తప్ప మరి ఎవరికినీ తెలియదు. ఆశ్చర్య రీతిగా నేను ఈ ప్రార్థన చేసుకున్న 3 వారములలోపే ఒక రోజు మా పాస్టరుగారు మా ఇంటికి వచ్చి "మూర్తీ, మన చర్చికి వచ్చే ఒక అమ్మాయి నిన్ను వివాహము చేసుకోవడానికి ఇష్టపడుతున్నది" అని చెప్పి తన వివరాలు ఇచ్చి వెళ్ళారు. నమ్మశక్యము కాని కార్యమును దేవుడు నా యెడల జరిగించారు.

ఇదంతా కూడా ప్రభువు ఏ విధముగా జరిగించారంటే ఉన్నత విద్య నభ్యసించినటువంటి తమ కుమారునికి పెండ్లి సంబంధములు చూచుచున్న ఒక కుటుంబము మా పాస్టరుగారిని కలిసి మా సంఘంలో తమకు సరిపోయే వారు ఎవరైనా ఉంటే వారి వివరములిమ్మని వచ్చారు. మా పాస్టరుగారు బాగుగా చదువుకున్నటువంటి ఫ్లోరీని పిలిచి జరిగినది చెప్పి తన ఫోటో మరియు తన వివరములు ఇవ్వమని అడిగారు. అయితే దీనికి కొన్ని దినముల ముందే ప్రభువు ఫ్లోరీతో మాట్లాడి "నీవు నా కుమారుడైన మూర్తిని వివాహము చేసుకుంటావా" అని అడిగారు. దేవుని ఇష్టమునకు లోబడినటువంటి ఫ్లోరీ మా పాస్టరుగారు తన వివరములను అడిగినపుడు "నేను మూర్తిని వివాహము చేసుకుంటాను" అని చెప్పింది. సంభ్రమాశ్చర్యములకు గురి అయినటువంటి పాస్టరు గారు దేవుని నడిపింపు కొరకు మూడు దినములు ఉపవాస ప్రార్థన చేయగా "ఈ వివాహమునకు నేను దిగి వచ్చుచున్నాను" అని ఆ పరలోకపు తండ్రి సెలవిచ్చారు. ఈ విధంగా 1997వ సంవత్సరము జనవరి/ఫిబ్రవరి నెలలో మా వివాహము నిశ్చయింప బడింది. కానీ ఇరువైపుల కుటుంబసభ్యులు చాలా వ్యతిరేకించారు. ఈ వివాహము జరుగదేమో అన్నంతగా పరిస్థితులు మారిపోయాయి. అయితే ప్రభువు నాతో మాట్లాడి "జూన్ నెల 5వ తారీఖున మీ వివాహము జరుగుతుంది" అని తెలియజేశారు. ఆ దినము సమీపించు కొలది దేవుడు పరిస్థితులను చక్కబరచి ఆయన వాగ్దానము చేసిన రీతిగా ఆయన చేతుల మీదుగా ఆయన సన్నిధిలో ఆయన నామమునకు ఘనత తెచ్చే విధంగా మా వివాహము జరిగింది. మొదటి నుండి చివరి వరకు మా పాస్టరుగారు ఎంతో బాసటగా నిలిచారు.

పెండ్లి పనులన్నీ కూడా మా సంఘ సభ్యులే భుజాన వేసుకున్నారు. మా కాపరి గారికి మరియు సహాయము చేసిన వారందరికీ కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను.

చదువులో గాని, రూపములో గాని, ఉద్యోగములో గాని, ప్రవర్తనలో గాని ఏ కొదువ లేని భార్యను సాటియైన సహాయముగా నాకు అనుగ్రహించి ఆయన నమ్మదగిన దేవుడని మరో సారి ఋజువు చేసుకున్నారు.

**మనుష్యులందరు ఎందుకు మరణించాలి:**

యేసుక్రీస్తును, పరిశుద్ధ గ్రంథమును నేను ఎరుగక మునుపు ఒక ప్రశ్నకు నాకు ఎక్కడా సమాధానము దొరుకలేదు. "ఈ భూమిమీద పుట్టిన ప్రతి ఒక్కరు ఎందుకు మరణించాలి? శరీర అవయములు అన్నీ బాగుగా పనిచేస్తూ కనీసం ఒక్కరైనా చావు లేకుండా జీవిస్తూ ఉండవచ్చు కదా?" అనేది.

దీనికి సమాధానం బైబిలులో ఉంది. **"ఒక మనుష్యుని (ఆదాము) ద్వారా పాపమును, పాపము ద్వారా మరణమును లోకములో ఎలాగు ప్రవేశించెనో అలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్త మాయెను"** (రోమా 5:12)

**నా మనస్సాక్షిని పవిత్ర పరచిన ప్రభువు :-**

చదువుకునే రోజులలో స్నేహితులు ఆడ పిల్లల మీద జోకులు వేయడము ఎగతాళి చేయడములాంటివి చేసేవారము. మనం చేస్తున్నది తప్పు కదా అని నేను అన్నప్పుడు, "అదేమి తప్పుకాదు! ఎందుకంటే స్త్రీ పురుషుల మధ్య ఆకర్షణ అనేది దేవుడు పెట్టినదే" అని మమ్ములను మేము సమర్థించుకునే వారము. కానీ యేసుక్రీస్తును నమ్మి పరిశుద్ధ గ్రంథమును ధ్యానించిన తరువాత ఆయన పరిశుద్ధ రక్తము చేత నా మనస్సాక్షి ప్రోక్షింపబడింది. దేవుని దృష్టికి హేయమైనవి చేయకుండా ప్రభువు కాపాడుతున్నారు. తప్పును తప్పు అని చెప్పి దాని నుండి దూరముగా ఉండే కృప ఇచ్చారు.

ఈ విధముగా ఒకప్పుడు అపరాధముల వలన మృతుడనై యున్నటువంటి నన్ను తన రక్తముతో కడిగి యేసుక్రీస్తునందు నూతన సృష్టిగా చేసిన తండ్రికి వేవేల వందనములు.

అంధకార సంబంధమైన సాతాను అధికారములో నుండి విడిపించి మనలను ఎంతో ప్రేమించినటువంటి యేసు క్రీస్తు రాజ్య నివాసిగా నన్ను చేసుకున్నారు. నరకమునుండి తప్పించి ఆయనతో పాటు నిత్యము జీవించే కృపను ఇచ్చారు. ప్రభువైన యేసుక్రీస్తు నా జీవితమునకు ఒక అర్థమును, గురిని అనుగ్ర హించారు. ఆయన యొక్క సేవలో వాడుకుంటున్నారు.

జీవితమంతా క్రీస్తు మహిమార్థము జీవించాలని నా ఆకాంక్ష అయిఉన్నది. 32 సంవత్సరములు ఉద్యోగము చేసిన తరువాత 2014 మార్చి నెలలో పదవి విరమణ చేశాను.

నన్ను పూర్తిగా స్వస్థపరచి నన్ను నడిపిస్తానని దేవుడు చేసిన వాగ్ధానమును నమ్మి ఆ నెరవేర్పు కొరకు ఎదురు చూచుచున్నాను. ఈ సాక్ష్యమును దేవుడు దీవించును గాక. ప్రచురణ కొరకు సహకరించిన గ్రేస్ విజయ ఆంటీ గారికి వందనములు.

ఈ సాక్ష్యమును చదివిన వారందరిని దేవుడు దీవించును గాక! ఆమెన్.



# 3. క్రీస్తు సజీవుడగు దేవుడు, మాట్లాడి బోధించే గొప్ప మనసున్న రక్షకుడు.

స్వాతి సుధాకర్, విజయవాడ

"నీ దేవుడైన యెహోవాను నేను భయపడకుము, నేను నీకు సహాయము చేసెదనని చెప్పుచూ నీచేతిని పట్టుకొనుచున్నాను. పురుగు వంటి యాకోబు స్వల్ప జనమగు ఇశ్రాయేలూ, భయపడకుడి. నేను నాకు సహాయము చేయు చున్నాను. అని యెహోవా సెలవిచ్చుచున్నాడు" యెష 41:13,14



ప్రభువైన యేసు నామముకు స్తుతి కలుగును గాక.

అందరికి వందనములు, నా పేరు స్వాతి సనాతన హిందూ కుటుంబంలో జన్మించాను. 20వ ఏట నా వివాహముచింతలపుడి సుధాకర్ గారితో వివాహము జరిగింది. మా మామగారి పేరు చింతలపుడి బుచ్చి రంగారావుగారు అత్తగారు శివలీల గారు గొప్ప పలుకుబడి కలిగి మంచి పేరు గల మంచి వ్యక్తులు నాకు పెద్ద కోడలి బాధ్యతలతో పాటు వ్యాపారస్తుల ఆచారాల ద్వారా అన్ని పూజలు చేయు బాధ్యత ఉండేది.

నా భర్త పెద్ద కుమారుడు కాగా, ముగ్గురు తమ్ముళ్ళు ఒక చెల్లెలు ఉండేవారు. ఐదు కుటుంబాలు కలిసి జీవించేవారము. చాలా అన్యోన్యంగా ఆనందంగా గడిపేవారము. మాకు ఇద్దరు ఆడ పిల్లలు కల్గారు. మాకు బట్టల వ్యాపారము ఉంది. అది చాలా పెద్దది. మా మరుదులలో మూడవ కుమారుడు డాక్టరు చదివాడు. చదువుకుంటున్న వైద్యుడుగా స్నేహితుడైన జోయల్ ద్వారా క్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. తల్లిదండ్రులను విదేశాలకు ఆహ్వానించి దేవుని శక్తిని సువార్తను సవివరంగా చాలాసార్లు చెప్పినను పాత ఆచారాలను వదులుకోలేక పోయారు. చివరకు ఒకసారి రోడ్డు మీద నడుస్తూ ఒక చర్చిని చూచి ఆగి లోనికి ప్రవేశించి ఆ ధ్యానం ఇష్టమైనదని క్రమంగా ఆరాధనలలో పాల్గొని క్రైస్తవులయ్యారు. అత్తగారు మామగారు ఇంట్లో బిడ్డలందరితో కుటుంబ ప్రార్థన ఆరంభించారు. నిలువెత్తు వెండి విగ్రహాలు ఇంట్లో ఉండేవి. విగ్రహాలకు బొట్టుపెట్టుట పాలాభిషేకం చేసి పూజకు సిద్ధపర్చు బాధ్యత నేనే వహించేదాన్ని. మామగారికి ఎవరు బోధించలేదు గాని ప్రబోధ సెంటరులో చాలా పుస్తకాలు కొని చదివేవారు. క్రమంగా బైబిలు చదివేవారు. పెద్ద

కోడలైన నన్ను పిలిచి ఈ పుస్తకములో మంచి సత్యాలున్నాయి. చదువుకో అనేవారు. నేను ఆ పుస్తకాలు చదివితే క్రీస్తు మతంలోకి మారిపోతానని భయంతో వద్దండి అని చెప్పేదాన్ని. అత్తయ్య మామయ్య ముగ్గురు కుమారులను కుమార్తెలను పిలిచి బైబిలు గ్రంథంలో సామెతలలో ఒక అధ్యాయము కీర్తనల గ్రంథములో ఒక అధ్యాయం చదివి వినిపిస్తూ ఒక పాట పాడి ప్రార్థన చేసేవారు. ఆయన క్రమము తప్పేవారు కాదు. ఆయనంటే అందరికి భయంతో పాటు గౌరవముండేది. బలవంతంగానే కూర్చుని పాల్గొనుట మానలేదు.

వినాయకుడి పండుగ వేడుక సమయంలో ఇంట్లోనే మండపం కట్టించి పూజలు చేసిన నేను ఒక రోజు విగ్రహ పూజలన్నీ ముగించిన తరువాత "ఇవన్నీ వ్యర్థమే అని" ప్రభువు స్వరం వినిపించింది. తెలియకుండానే హల్లెలూయ స్తుతి స్తోత్రము అని అరిచాను. పరలోక దర్శనాన్ని చూచాను. అందులో ఉన్న వైభవాన్ని చూస్తు ఉండగా జనాలు వెళ్లి వస్తున్నారు. నేను పెద్ద కోట గుమ్మము దగ్గర ఉండి పోయాను. ఇదే దర్శనము గురించి మా మామయ్యగారితో చెప్పగానే ప్రభువు నిన్ను దర్శించాడని ప్రభవుని నమ్మి బైబిలు చదివి సత్యము గ్రహించు అన్నారు. నేను నెమ్మదిగా విగ్రహారాధన మాని వేసి క్రీస్తునే నమ్మాలని నిశ్చయత కలిగి బైబిలు చదువుట కారంభించాను మెల్లగా ఒక్కొక్కరము మామయ్య, అత్తయ్య గారు నిమ్మన దేవుడు గొప్పవాడని గ్రహించి ప్రతి వ్యక్తికి వ్యక్తిగతంగా గొప్ప దర్శనాలు అనుభవాలు పొందగా నేడు 21 మంది ఒకే కుటుంబంగా క్రీస్తును సేవిస్తున్నాము. గత జీవితం వేరు. నేడు క్రీస్తు కేంద్రంగా ఉన్న కుటుంబంగా గొప్ప సుఖ శాంతులతో సమృద్ధితో ఉన్నాము. ఫిలదెల్ఫియ సంఘముతో పరిచయం కలిగి ఆ సంఘానికి వెళ్ళి వాక్యము విని భక్తితో మెళకువలు పొందాము. ఆ చర్చికి అనుబంధంగా కృపానిధి సంఘం మా ఇంటి దగ్గర గాంధీనగర్‌లో ఉందని వారి ద్వారా నిర్వహించుటను బట్టి క్రమంగా శుక్రవారం ఉ పవాస ప్రార్థన, ఆదివారం సంఘ ఆరాధన ఇతర కూడికలకు వెళ్ళి ఆత్మీయ మేలులు పొందుచున్నాము. మాకు సన్నిహితంగా ఉన్న శకుంతల టీచరు నన్ను కలిసినపుడు విగ్రహాలను నమ్ముట కంటే క్రీస్తును నమ్ముకో జీవము గల దేవుడు, మనుషులతో మాట్లాడే దేవుడు అన్నారు. ఆ మాటలు నేను నమ్మాను గతంలో ఘనంగా పూజలు చేసినను ఏ అవసరాలను బట్టి గాని, ఆర్థిక సమస్యలను బట్టి గాని ఆందోళనలు కేసు వివరములు బట్టి గాని దేవుడిని మార్చుకుంటారు. అయితే మా కుటుంబంలో ఎవరికి ఏ లోటు లేదు. నిజ దేవుడని పూర్తిగా నమ్మాము. ఏ పరిస్థితులలో ఆ మార్గం వదలి వెనుకంజ వేయలేదు. క్రీస్తు ప్రేమలో లోతుకు పాతుకుపోయిన నా కుటుంబంలో భయంకర శోధన వాటిల్లింది. నా భర్తకు క్యాన్సరు వచ్చింది. అంతకు ముందుగా అత్తయ్య గారి మరణము ఆ తరువాత ఎక్కువగా దేవుని వాక్యం ధ్యానించేవారు. ఆయన మరణించాక వారి బాధ్యతలను బట్టి బట్టల కొట్టు పనులు నా భర్తగారే చూచుకునేవారు. ఆయనకు వ్యాధి వలన బలహీనులయ్యారు. గాని కొలుకున్న తరువాత ఇద్దరము అమెరికా వచ్చాము. పెద్ద పాపకు ఘనంగా వివాహము చేశాము.

అమెరికాలో అల్లుడు మరియు పాప ఉద్యోగాలలో స్థిరపడగా ఆనందించాము. అమెరికాలో ఉండగా వ్యాధి తగ్గింది. ఇండియా చేరాక ప్రభువునే సదా ద్యానిస్తూ నిబ్బరంగా ఉండేవారు. దు:ఖపడి విచారము కనబర్చక ప్రభువు నందు గొప్ప నిరీక్షణ గలవారై బైబిలు తన దగ్గరనే ఉంచుకొని దేవుని మాటలు వినుట ధ్యానించుట నోటితో స్తుతించుచు ఆయన ప్రేమించిన క్రీస్తు సన్నిధి చేరారు. నేను చాలా బాధపడ్డాను. దేవుడిని ఎక్కువగా ప్రేమించిన నాకు ఎడబాటు కలిగించాడని. రక్షించలేకపోయాడు అని దిగులుపడ్డాను. దేవుని వాక్య ధ్యానంలోనాయన వాగ్ధానాలు నమ్మిన తరువాత నాలో ఓదార్పు పొంది

“నా ప్రాణమా, నాలో నీవు ఎలా కృంగి యున్నావు, యెహోవా యందే ఇంకను నిరీక్షణ యుంచుము. నీవు ఈతి బాధలు కఠిన శ్రమలు అవమానములే కలిగిన వేళ నీ కొరకై మరణించిన యేసు ప్రేమను ఎన్నడు తలపోయుము

అల్పకాల శ్రమల మెదప ఆదరించునులే నా భర్తను కోల్పోయినపుడు దు:ఖ పడ్డాను గానీ రెండవ పెండ్లి కొరకు చాలా దు:ఖపడ్డాను. నా భ్త లేరనే తీవ్ర వేదనకు గురయ్యాను. నా దగ్గర కుటీంబీకులున్నను నా బాధ్యత నాకే కదా. నిర్ణయము తీసుకొవలసి వస్తే నేనే ఒంటరిగా చేయాలని ఆ పని భారంగా తోచినను ప్రభువే నాకు సహాయము చేస్తాడని గొప్ప నిరీక్షణతో వేచియున్నాను. అద్భుత రీతిగా ఉన్నత విద్య చదివిన నాకుమార్తెకు ఇంజనీరుగా ఉండిన క్రీస్తును నమ్మిన కుటుంబంలో అల్లుడు దొరకుట దేవుని కృపగా భావించి స్తుతిస్తున్నాను. పాప అత్తయ్య, మామ గారు ఉద్యోగస్తులు హెబ్రోను సహవాసంలో మంచి విశ్వాసులు నా అల్లుడు కుటుంబములో కూడా క్రమంగా కుటుంబారధన నిర్వహించు వారిగా చూచి చాలా సంతోషించాను. నేను కోరిన భక్తగలవారిని ప్రార్ధన ద్వారా దేవుడే సమకూర్చారు. దేవునికి అసాధ్యమైన దేదయినా కలదా? క్రైస్త వివాహము చేయుట నా తోబుట్టువులకు వింతగా తోచింది. దేవుడు నన్ను దర్శించి విగ్రహాల పూజ మర్మమని తెలిపి నా బాధ్యత లలో భారము వహించి వాగ్ధానాల ద్వారా ధైర్యపరచుచున్న నా రక్షకునికి ఎన్నడు సాక్షిగా ఉండాలని నా ఆకాంక్ష నాకు తోడుగా ఉంటున్న శాంతి భర్త 7 సంవత్సరాలుగా విడిపోగా ఆమెను ఎన్నోరకాల బాధలకు గురి చేసిన సుబ్బారావుగారు కొరకు సంఘమంతా కన్నీరు కార్చి ప్రార్ధించారు. అద్భుతంగా ఆయన మారుమనస్సు పొంది శాంతిని చేరారు. ప్రభువు ఎంత పాపినైనా క్షమించి చేర్చుకుంటారనియు నశించిన దానిని వెదకి రక్షించిన అనుభవం ద్వారా అనేకులు ఆశ్చర్యపడ్డారు. సంఘంలో తిరిగి సభ్యులయ్యారు. బాప్తిస్మము తీసుకొని చిత్త శుద్ధిడై వ్యసనాలు లేక నమ్మకస్తులుగా మారారు. నా భర్త బ్రతికిన రోజుల్లో ఆయన మార్పును అంగీకరించి షాపు బాధ్యతలన్ని అంగీకరించారు.

నా తల్లిదండ్రుల కుటింబీకులెవరికీ క్రీస్తును గురించి తెలియదు. వారి కొరకు ప్రాస్థిస్తున్నాను. నాకు బహిరంగంగా సాక్ష్యము చెప్పుట తెలియదు. నా జీవితంలో మరుపు రాని సంఘటన బొట్టు తీసివేయుట ఈ అనుబవం అనేకులకు మాదికరంగా ఉండగలదని నా దృఢ విశ్వాసము.

నా భర్త ఉన్న రోజులలోనే బాప్తిస్మము తీసుకున్నాను. బొట్టు తీయాలంటే అందరు భర్త లేడా అని ప్రశ్నించగలరు దానికై భయపడేదాన్ని టి.వి.లో వాక్యం విన్నప్పుడు కేవలము నా కొరకు చెపుతున్నారా అనిపించేది. నాకు బొట్టుపై చాలా వ్యామోహముండేది. ఆడవారికి హిందువులకు ఎక్కువగా తెలుసు అందరూ యోగ్యంగా చూచె నొసటిపై బొట్టు లేనిచో చిన్న చూపుగా భావిస్తారు. దేవుడే బొట్టు గురించి మాట్లాడాలని కనిపెట్టాను. ప్రార్థించాను. ఒక కలలో నెనొక తరగతిలో కూర్చుని యున్నట్లుగా చూచాను. బొర్డుపై ఎవరో అక్షరాలు వ్రాస్తున్నారు. “ఆయన ప్రియ బిడ్డగా మారాలి” అని చెప్పగా విన్నాను.

ఆ తరువాత ఒక పర్వతాన్ని చూచాను దానిపైకి మనుష్యులంతా జంతువుల వలె ఎక్కుచూ ఉన్నారు. బొట్టులేఇ వారికి రాజు కోటలో ప్రవేశము లేదనన్నారు. ఆపివేసి నన్ను అవమానపర్చారని బాధపడ్డాను. వెళకువ వచ్చిన తరువాత నాకు అర్థమైన దేమనగా నేను బొట్టు ఉంచుకొని పరలోక రాజ్యంలో ప్రవేవింపలేను. వెంటనే కుటుంబమంతా నీటి బాప్తిస్మము తీసుకొని సంఘ సభ్యత్వం పొంది ప్రభువులో ఆనందించాము. తరచు స్వాతి స్వాతి అని నన్ను అతి ప్రేమతో పిలిచిన ప్రభువు ఆదరణ నేనెన్నడు మరువలేను. నా ప్రియ ప్రభువు తన కుడి హస్తముతో విధవరాలిగా ఉన్న నన్ను నిత్యము నడిపిస్తున్నారు. నా సాక్ష్యము అనేకులకు విశ్వాసము అభివృద్ధి కలిగించే రీతిగా ఉండాలని నా దీన ప్రార్థన మరొక సారి 2016లో అమెరికా చేరి ప్రెయర్ సెల్‌లో రెండు చోట్ల సాక్ష్యము చెప్పాను. రికార్డు చేసిన సోదరి జయశీల గారికి వందనాలు. విజయవాడలోను, అమెరికాలోను సహవాసిగా నన్ను గ్రేస్ ఆంటీ మరువలేను.

దేవునికే సదా స్తుతి కల్గును గాక. ఆమెన్

# 4. బైబిలు ఒక వీలునామా ఆ పెన్నిధిని బట్టి క్రీస్తును కీర్తిస్తున్నాను.

**శాంతి సుబ్బారావు , విజయవాడ**

“అతడు నాకు మొఱ్ఱ పెట్టగా నేను ఉత్తరమిచ్చెదను, శ్రమలో నేనతనికి తోడైయుండెదను, అతని విడిపించి గొప్ప చేసెదను” కీర్తనలు 91:15



ప్రభువైన యేసు నామము ఎల్లప్పుడు మహిమ ఘనత కలుగును గాక. ప్రియమైన విశ్వాసులందరికి నా శుభాకాంక్షలు.

నా పేరు శాంతి మార్చబడింది. మేము విజయవాడ వాస్తవ్యులము విగ్రహారాధన చేసే వ్యాపారస్తులము. మా నాన్న గారు చాలా పేరున్న ప్రసిద్ధి గాంచిన వస్త్రలతలో వస్త్రముల వ్యాపారస్తులుగా అందరి వ్యాపారులకు సుపరిచితులు. కాళేశ్వరరావు వన్ టౌన్‌లో పోలిసు స్టేసనుకు ఎదురుగా ఉన్న 14వ షాపు శాంతి అనినా పేరున బట్టల కొట్టు నేటికీ ఉంది. నాన్నగారి పేరు చింతలపుడి బుచ్చిరంగా రావు గారు, అమ్మ పేరు శివ లీలా గారు వారికి 5 మంది సంతానంలో నలుగురు కొడుకులు నేను ఒకే ఒక్క కూతురును నా పేరు శాంతిగా పెట్టారు.

మా అన్నయ్యలలో మూడవ సోదరుడు డాక్టరుగా కర్నూలులో చదివే రోజులలో తన స్నేహితుడైన జోయల్ గారి ద్వారా క్రీస్తుకు పరిచయస్తుడయ్యాడు. ఆయన భార్య కూడా క్రీస్తుకు విశ్వాసిగా మారి భార్యగా, గొప్ప విశ్వాసులుగా నార్త్ క్యారలిన్ అమెరికాలో ఉన్నారు. అమ్మ నాన్నలు విదేశాలలో ఉన్న గిరి అన్నయ్యను దర్శించగా అన్నయ్య క్రీస్తు గురించి సువార్త చెప్పేవాడు. ఈ రీతిగా చాలా సంవత్సరాలుగా అవిరామంగా ప్రార్థించిన గిరి అన్నయ్య ప్రార్థనలు ఫలించి అమ్మ, నాన్నలు విజయవాడలో ప్రబోధ సెంటరు సమీపంలో సి.యస్.ఐ చర్చి రోడ్డు ప్రక్కగా చూచి ఇష్టపడి క్రమముగా మందిరానికి వెళ్ళి క్రీస్తును నమ్మారు. వీరి విశ్వాస ఫలంగా నలుగురు అన్నయ్యలు వారి కుటుంబాలు నాతో పాటు కలిసి క్రీస్తే రక్షకుడని నమ్మి 21 మంది సభ్యులము క్రీస్తు అనుచరులమయ్యాము.

గతంలో మా తల్లి దండ్రులు మా అన్నయ్య వదినలకు ఇష్టంలేక పోయినా రాత్రి 11.00 గంటలకు కుటుంబ ప్రార్థన ఆరంభించి కీర్తనలు సామెతలు ఒక్కొక్క అధ్యాయము చదివి వివరిస్తూ పాటలు పాడి ప్రార్థన చేయడం వలన నిజంగానే నిజరక్షకునిగా స్వీకరించి అందరు

ప్రభువుకు దాసులయ్యారు. సుఖంగా ఆనందంగా గడిపే రోజులలో గాఢాంధకారము అలుముకున్నది. మెడికల్ జాబులో ఉన్న సుబ్బారావు గారు నా భర్తగా ఇంట్లో ప్రవేశించారు. దగ్గమందు ఎక్కువగా తీసుకునే చెడు అలవాటుకు బానిస అయ్యాడు. నేను డిగ్రి చదివాను, వివేకంతో భర్తను మార్చకోవాలని విశ్వ ప్రయత్నాలు చేసాను. క్రీస్తును నమ్మినందున ప్రార్థన నాకు గొప్ప ఆశ్రయపురంగా మారింది. సంఘ ప్రార్థనలు సహ విశ్వాసుల ఆదరణ అమ్మ, నాన్న ప్రార్థనా బలం ద్వారా నేను ఆత్మ హత్య వంటి నిరుత్సాహ స్థితికి చేరకుండా ప్రభువు కాపాడారు.

నా భర్తకు దేనిమీద ఏకాగ్రత ఉండేది కాదు. నేను వాక్యము ద్వారా గొప్ప ఆదరణ పొందాను. శ్రమ దినమున కృంగిన యెడల చేతకాని వాడనగుదువు. నీ కట్టడలు నేర్చుకొనుటకు నన్ను ఎన్నుకున్నారని తలంచి రోజు ధైర్యం తెచ్చుకొని నిరీక్షణతో కనిపెట్టెదానను. ప్రతి వ్యక్తి పట్ల జగత్తు పునాది వేయబడకముందే ఏర్పరచుకొని తన చిత్తం చొప్పున ప్రత్యేక ప్రణాళికలో జీవితాన్ని కొనసాగిస్తారని నమ్మాను.

"దేవుని ప్రేమించువారికి అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడిన వారికి మేలు కలుగుటకై సమస్తము సమకూడి జరుగుచున్నవని ఎరుగుదుము" రోమా 8:28

ప్రభువును విశ్వసించినవాడు చింతించరాదు, బాధల్లో కృంగిపోరాదు. ఆయన నిర్ణయంలో మనకు శ్రమ చెడు బాధ కలిగించినా దేవుడు మనలను సమస్యలు బాధల నుండి తప్పించి తుఫానులను అణచి ఒడ్డుకు చేర్చి భద్రపరుస్తారని నమ్మాను. నా భర్త నాకు బిడ్డలకు దూరమైన 7 సంవత్సరాలలో అప్పుడప్పుడు ఫోను చేసేవారు. వివరాలు చెప్పేవారు కాదు. ఎలా ఉన్నారో తెలిసేది కాదు. ఎక్కడ ఉండిననూ వెల్దామనుఉంటే అక్కడ నుండి మరొక చోటికి వెళ్ళిపోయేవాడు. కొన్ని సార్లు ఉపవాస ప్రార&థనా ద్వారా గొప్ప జవాబు లబించేది. దీని ద్వారా బలపడి ఆదరణ పొందే దానిని.

ప్రార్థనలో ఉండగానే ఫోను వస్తే ఆయన మాట వింటే చాలు అనిపించేది. కొన్ని సార్లు హలలో అనే మాట వినిపించేది. సంఘమంతా చేసిన ప్రార్థన ద్వారా, నా స్వకీయులంతా భారంతో ప్రార్థన చేయగా నా బిడ్డలు ఒంటరిగా కన్నీటితో మొఱ్ఱ పెట్టగా గొప్ప విజయం ఎదుర్కొన్నాను. నా బిడ్డలకు ప్రవచనాత్మక సందేశాలు ప్రభువు ఇచ్చేవారు. నేను కృంగిన వేళలో ప్రార్థనా సమావేశానికి ఒక కేరళ పాస్టరుగారు ప్రవచనం చెప్పారు. ఆ ముందు రోజు నేను ప్రార్థనలో ముందు రోజు నా పేరు చెప్పి ఆదరించాలని అడిగాను. సరిగ్గా ప్రార్థన సమయంలో శాంతి ప్రార్థనలకు జవాబు లభిస్తుందని చెప్పారు. దేవునిని ఎంతో స్తుతించాను. వాక్యం అనే పాలతో నన్ను పోషించారు. క్రీస్తు వాగ్దానాల ద్వారా ధైర్యం కలిగింది. అందరు నా పట్ల దేవుడు జతపరచిన వారినెవరు వేరు చేయలేరని ధైర్యం చెప్పేవారు.

"సియోను నివాసులారా, ఉత్సాహ ధ్వని చేయుడి, ఇశ్రాయేలీయులారా జయధ్వని చేయుడి. తాను మీకు విధించిన శిక్షను కొట్టివేసియున్నాడు"

"సియోను ధైర్యము తెచ్చుకొనుము నీ దేవుడైన యెహోవా నీ మధ్య ఉన్నాడు ఆయన శక్తిమంతుడు ఆయన మిమ్మును రక్షించును" జఫన్యా 3:13, 15

దైవ వాక్యం ద్వారా నాతో సూటిగా మాట్లాడేవారు. క్రీస్తు రక్తము ప్రతి పాపము నుండి పరిశుద్ధులనుగా చేసి విమోచిస్తుందని నిరీక్షించేదానిని. ఈ వాగ్దానం నాకిచ్చిన నాభర్తరక్షణ కొరకు నిరీక్షించే ఓర్పు ఇచ్చారు. "నేను మీకు ఆదకన కర్తను పంపుతాను" యెహాను 14:2 అనే వాగ్దానమును బట్టి నా భర్తకు తోడుగా ఉన్నారు.

ఒకసారి ఫోను ద్వారా ఎక్కడ ఉన్నారో తెలిసికొని వెల్దామనే సరికి మరొక ప్రాంతము వెళ్ళేవారు. నేను చేసే స్వంత ప్రయత్నాలు వ్యర్థమని బయలు పరిచారు. చర్చిలో బేబి ఆంటీ విజయ ఆంటీ అర్థము వివరించి ధైర్యం చెప్పేవారు. వారందరు చూపిన ప్రేమ ఆదరణను బట్టి కన్నీటితో దు:ఖ పడకుండా ఎల్లప్పుడు ఆనందంగా జీవించుట అనేకులకు ఆశ్చర్యం కలిగించేది. క్రీస్తు నామములో శక్తి ఉందని నమ్మాను. నా భర్త ఎన్నో సంవత్సరాలుగా మత్తు పదార్థాలు త్రాగినను అవయవాలు కాలిపోయి కృషించిపోకుండా సంరక్షించిన రీతిని బట్టి అద్భుత రీతిగా మంచి ఆరోగ్యముతో ఇల్లు చేరిన నా భర్తను బట్టి స్తుతించాను. పశ్చాత్తాప హృదయముతో ఆరోగ్యంగా 7 సుధీర్ఘ సంవత్సరాల ఎడబాటు తరువాత ఇల్లు చేరారు. బురదలోని పద్మము వలె నా భర్త తిరిగి రాగలిగారు. కొలిమిలో కాల్చబడిన సువర్ణము వలె మస్టును వదిలించుకొని మంచి పరివర్తనతో పరిశుద్ధ జీవితం జీవించుటకు నిర్ణయించుకొని నన్ను చేరారు. ప్రభువు చెప్పిన హెచ్చరిక ఏమనగా ఇక వెలుగు సంబంధిగా జీవితాన్ని నడిపించుకోవాలి. పాపాలు క్షమించినట్లు నా భర్తకు స్థిరత్వం కలిగించారు. శుద్ధీకరణ జరిగినందున వాగ్ధానాల పట్ల మాకు నమ్మిక కలిగింది. గతంలో నా భర్తలేని ఇంట్లో లేకుండా చిన్న రేకుల షెడ్డులో ఉంటు చిన్న ఉద్యోగం ద్వారా సంపాదిస్తు బిడ్డలను పోషిస్తూ ఎవరిపై ఆధారపడ కూడదని తలంచాను కాని నా బిడ్డల చదువు కొరకు నా వాళ్ళు సహాయపడ్డారు. వారు మంచి స్థితిలో ఉన్నారు. నాకు లోబడి జీవిస్తూ భక్తి గల జీవితాన్ని జీవించుట నేర్చుకున్నారు.

నా భర్త రాక కోసం ఓర్పుతో జీవిస్తూ పెద్ద భవనంలో జీవించిన జీవితాన్ని వదలి పేదరికాన్ని స్వీకరించాను. 70 రూపాయలు ఉంటే గొప్ప ఆస్తి అని తలంచేదాన్ని. ఇప్పుడు లక్షలకు వారసురాలనయ్యాను. నలుపు తెలుపుగా మారనట్లు చెడు కొట్టివేయబడి మంచి నిలిచింది. సమాధాన కర్తయగు క్రీస్తు మా కుటుంబాన్ని రక్షించి నిలబెట్టారు. మా సంఘ పాస్టరు ప్రార్థనలు ప్రేమాభిమానాలతో పాటు గ్రేస్ ఆంటీ, బేబి ఆంటీ, విజయ ఆంటీ రమా ఆంటీ మరి కొందరు విశ్వాసులంతా ఎడతెగని ప్రార్థనలు ఆప్యాయతతో కూడిన ఆదరణ మాటలు నాకు ఎంతో ఊరట కలిగించి ధైర్యాన్ని ఇచ్చాయి. వీరి వల్ల ఒంటరితనంలో ధైర్యంగా బ్రతికాను. అమ్మ, నాన్న ప్రార్థనలు ప్రాకారంగా కంచు కోటగా నా కుటుంబాన్ని సంరక్షించాయి. నా భర్త గానీ నేను గానీ ఆత్మహత్యకు గురి కాకుండా ప్రభువే కాపాడారు.

“బలులనైనను నైవేద్యములనైనను నీవు కోరుట లేదు, దహన బలులనైను పాప పరిహారార్థ బలులనైనను నీవుఉ తెమ్మనలేదు. కీర్తనలు 40:11

నా భర్త మార్పును నేను నమ్మినను నా పెద్దన్నయ్య సుధాకర్‌కు నమ్మకము కలిగిన తరువాత నా భర్తకు వ్యాపారాన్ని పూర్తిగా అప్పగించారు. అందరు తిరిగి గౌరవంగా ఆప్యాయంగా నా భర్తను తమ హృదయాల్లో ఇంట్లో చేర్చుకున్నారు. గతాన్ని ఆలోచిస్తే నన్ను ప్రభువు ఎలా జీవింప చేశారోనని తలంచి ఎంతో స్తుతిస్తాను. చాల ఆశ్చర్యంతో సాక్షమిస్తూ జీవిస్తున్నాను. నా కన్నీరు ముత్యాలుగా మార్చాడు. అట్టి దేవుని ప్రేమ చాలా గొప్పది. నా భర్త తోబుట్టువులంతా నన్ను చూచినపుడు “అమ్మా, శాంతి నీవు నమ్మిన దేవుడు నిజముగా ఆశ్చర్యాలు అద్భుతాలు” జరిగించువాడని స్వయంగా సుబ్బారావును చూచి ప్రశంశిస్తామని తెల్పారు. నన్ను నా ఓర్పును కొనియాడారు.

నేడు వస్త్రలతలో 500 షాపులుంటాయి. ఈ రోజు నా భర్తను వారి మధ్య ఉన్నత స్థానములో నిలబెట్టారు. చెదరగొట్టిన వారిని సమకూర్చువాడు. దూర పర్చిన వారిని తిరిగి నడిపిస్తారు. వ్యాపారస్థుల కమీటిలో ఒక ప్రాముఖ్యమైన పదవినిచ్చి గౌరవిస్తున్నారు. తృణీకరించబడిన వ్యక్తిని యోగ్యునిగా ఎంచారు. దేవునికి అసాధ్యమైన దేమైనా కలదా? దేవుడు హెబ్రీ 11వ అధ్యాయంలో చెప్పబడిన విశ్వాస వీరుల జీవితం కనబడని వాటిని నిరీక్షించి పొందినవారే తెలియని అనుభవాలలోనికి నడిపించగలిగారు. సైతాను బెదిరింపులన్నీ ఒక్కమ్మడిగా చేధించు శక్తిగలవాడు. ఆపత్కాలములో నమ్ముకొనదగిన సహాయకుడు నా తల్లిదండ్రుల కన్నీటి ప్రార్థన నా జీవితానికి ప్రాకారంగా నిలిచింది. పెద్ద వయసులో వారిద్దరు చెరొక గదిలో నా జీవితము బాగుపడాలని ప్రార్థించుట గమనించే దానిని. వారిద్దరు నా స్థితిని బట్టి కృంగిపోయి బయటకు కూడా వెళ్ళుట తగ్గించేశారు.

అమ్మ మాటలు కొండంత ధైర్యం కల్గించేవి. కుటుంబ ప్రార్థన ద్వారా అందరము విప్పి మాట్లాడుకొని అవకాశం కల్గేది. వాక్య ధ్యానము ప్రార్థనతో పాటు సమాధానముతో జీవించగలిగాము. మా బంధువులు స్నేహితులు ఉమ్మడిగా జీవించు ఐక్యతను చూచి చాలా ఆశ్చర్యంతో ఎలా సాధ్యమైంది. అని ప్రశ్నించేవారు. వస్త్రలతలో ధైర్యంగా శాంతి పేరు పెట్టబడిన షాపులో విగ్రహాలన్ని తొలగించి పూర్తిగా బైబిలు వాక్యాలు నింపారు. ఎన్నో పుస్తకాలు కొని స్వయంగా భక్తిని పెంచుకోగల్గారు. రైలు ఎక్కితేనే గమ్యం చేరుకోగలము. ప్లాటు ఫారంపై నిలిస్తే వెళ్ళలేము. క్రీస్తుతో నడిస్తేనే ఆయన ఓన్నత్యాన్ని గుర్తించగలము. మన హృాదయములలో దేవుడుంటే ధైర్యం సమాధానం లభిస్తాయి. సమస్యలకు పరిష్కారము ఉన్నా లేకపోయినా యేసు చాలును. లోకాన్ని జయించిన క్రీస్తు మన రక్షకుడు అది చాలు. మన విశ్వాసాన్ని బల పర్చుటకే శ్రమలు అనుమతిస్తాడు. నా సాక్ష్యము ద్వారా విశ్వాసాన్ని బలపర్చుటకు శ్రమలనిచ్చి విడిపించారు. దేవునికే మహిమ కలుగును ఆమెన్.

# 5. ఎంత పాపినైనను యేసు చేర్చుకొనును అంతటా చాటించే జీవితమిచ్చిన క్రీస్తు స్తుతిపాత్రుడు.

**సుబ్బారావు , విజయవాడ**

**"ఇరుకులో నాకు విశాలత కలుగజేసినవాడవు నీవే" కీర్తనలు 4:1**



ప్రభువైన యేసు నామము సదా స్తుతి నొందును గాక.

నా పేరు సుబ్బారావు. నా సాక్ష్యము పంచుకొను భాగ్యము దేవుడిచ్చారు. మీకు నా వందనాలు. నేను గుంటూరు వాస్తవ్యుడను. 1963 సం॥లో జన్మించాను. ప్రముఖ వ్యాపారవేత్త చింతలపుడి బుచ్చిరంగారావు. ఏకైక పుత్రిక శాంతితో వివాహము జరిగింది. విజయవాడలోనే స్థిరపడ్డాము. నాకిద్దరు బిడ్డలు జన్మించారు. గతంలో మెడికల్ వ్యాపారములో ట్రైనింగు తీసుకున్నాను. మందుల పంపణీలో పని చేసేవాడిని చెడు స్నేహితుల ప్రభావంతో దగ్గమందు మత్తు కలిగించేది. గనుక దానిని అధిక పాళ్ళలో సేవించి మత్తుగా జీవించుటకారంభించాను. నా కుటుంబ జీవితాన్ని నేనే బుద్ధిహీనత వల్ల పెళ్ళగించుకున్నాను.

మా మామగారు చాలా పరువు పలుకుబడి కలిగిన వ్యక్తి నలుగురు ముత్యాల వంటి కుమారులు తగిన కోడళ్ళతో ఉమ్మడి కుటుంబంగా, ఎంతో అన్యోన్యతతో జీవించి అందరికి ఆదర్శవంతంగా జీవించే వారి మధ్య నేను చనిపోయిన వ్యక్తిగా ఇమడలేక పోయాను. నన్ను ఆ ఇంట్లో గౌరవంగా ఉంచుకోలేని వ్యసనక్రాంతునిగా నిలిచాను. చివరకు ఇల్లు వదలి ఏడు సుధీర్ఘ సంవత్సరాలు భార్యను బిడ్డలను వదిలిపెట్టి దూర ప్రాంతాలకు వెళ్ళిపోయాను. గూడులేని పక్షిగా ఎన్నో విబిన్న వ్యాపారాలలో నష్టపడి ఏకాకిగా మత్తులోనే జీవించి తీరని దు:ఖాన్ని శాంతికి బిడ్డలకు కలిగించి బాధపెట్టాను.

దేవునికి మనుష్యులకు విరోధముగా తప్పిపోయిన కుమారుడు ఆస్తిని ఖర్చు చేసి తినడానికి పందుల పొట్టు ఆశ్రయించినట్లు నేను మారాను. ఆహారము లేకపోయినా పర్వాలేదు గాని మత్తు పదార్థము కావాలని తపించాను. అత్తమామలకు నలుగురు కుమారులలో పాటు ఐదవ కుమారునిగా సకల మర్యాదలు పొందిన నేను అన్ని విధాల మరుదుల సహకారముతో

వ్యాపారం ఆరంభించాను. నా అలవాట్లు వారికి భిన్నంగా ఉండేవి. చివరకు నా సోదరునితో కూడా వ్యాపారము ఆరంభించి చాలా తీవ్రంగా నష్టపడ్డాను. నా చేతి పని ఏది చేసినా సత్ఫలితాలు కనిపించేవి కాదు. శాంతి తోబుట్టువులకు శాంతిపై వల్లమాలిన ప్రేమాభిమానాలుండేవి. ఆమెను బట్టి నన్ను చేరదీసి సరిచేసి పైకి తేవాలని చాలా ప్రయత్నించారు. నేను తెగిన గాలిపటం వలె విభిన్న వృత్తులు చేపట్టి చివరకు హైదరాబాదులో చివరలో బి.బి. నగర్‌లో మిల్లులో పనికి నియమించారు. పని మాత్రము చాలా బాధ్యతతో నిర్వహించేవాడిని. జన సంచారములోనికి ప్రవేశించాలంటే 5 కి.మి. దాటి రావలసి వచ్చేది. నేను నా భార్య బిడ్డలతో కాపురముండదలచగా అత్తగారు శాంతి బిడ్డలు ఆ ప్రాంతం చేరి నివాసయోగ్యము లేనందున సామాను తీసుకొని తిరిగి వెళ్ళిపోయారు. వాళ్ళను పంపి త్వరలో మిల్లు వ్యాపారము వదులుకొని వెళ్ళుటకు ప్రయత్నించగా నన్ను బంధీని చేసినట్లు సెక్యూరిటీని పెట్టి నా పని చేయించుకున్నారు. యజమాని ఫరో కంటే కఠినుడిగా ప్రవర్తించేవాడు. ఆఫీసు తనిఖీకి వచ్చిన ఆఫీసర్లు నా పరిస్థితి గుర్తించారు. గ్రద్ద తన పిల్లలను రెక్కల చాటున దాచి సంరక్షించిన రీతిగా నా జీవితాన్ని దేవుడు భద్రపరిచేవాడు. నాకు తిరుగ డబ్బులిచ్చి నన్ను విడిపించి హైదరాబాదు రోడ్డుకు చేర్చి మేలు చేశారు. ఆపత్కాలములో నమ్ముకొన దగిన దేవుడు నా అత్తమామలు, నా బార్య బిడ్డల అవిరామ ప్రార్థనల వల్లనే ఈ అద్భుతం సంభవించింది.

పేతురు చెరలో ఉండగా సంఘము అత్యాసక్తితో ప్రార్థించగా సంకెళ్ళు విడిపోయిన రీతిగా ప్రభువు నా పట్ల దయ చూపాడు. నా బలహీనత వల్ల చాలా శ్రమలు ఎదుర్కొన్నాను. ఆ తరువాత మద్రాసులో పెద్ద గెస్టు హౌస్ సంరక్షించే ఆఫీసరు పదవి లభించింది. ఏ లోటు లేదు. కోరిన డబ్బు కోరిన మంచి భోజనమున్నను ఆకలి ఉండేది కాదు. సంతృప్తి నెమ్మది శాంతి లేదు. ఏదో అసహనము, తీవ్రమైన లోటు, చింత, దిగులు ఆవరించేది. ఆ తరువాత అనంతపురం చేరాను. ఒక సంస్థకు ఇన్‌చార్జిగా ఉంచారు. కాషియర్ పోస్టు నమ్మకంతో ఇచ్చేవారు. దేనిలో స్థిరతలేని నాకు స్థిరత కలిగింది. కృపానిధి సంఘంలో దైవజనులు కీ.శే. జేకబ్ జాన్ గారు వారి సతిమణీ సంఘ సభ్యులలో సంఘ ప్రార్థనలు నిరంతరము చేస్తూ శాంతికి వైర్యం చెప్పుచూ ఆదరించేవారు. ముఖ్యంగా నా భార్య ప్రియమైనదిగా గొప్పగా నా పట్ల చూపిన ప్రేమ చేసిన ప్రార్థన మరువలేను. చివరకు పలువిధ పథములు చేరి ఫలితం లేక దేవుని ప్రేమించిన నా భార్య సంఘాన్ని చేరాను. నా బావమరిది. డాక్టరు గిరి గారు కౌన్సెలింగు ఇప్పించాలని 2007 వ సంవత్సరము విజయవాడలో ప్రయత్నించారు. ఇవన్నీ వ్యర్థము క్రీస్తు రక్తము ప్రతి పాపమునుండి విమోచన కలిగిస్తుందన్న సత్యము శాంతి నమ్మి ప్రార్థించి నా మార్పుకై చాలా నిరీక్షించింది. 2007 మార్చి 27వ తేదిన నేను నా పాపల కొరకు పశ్చాత్తాప పడి క్రీస్తును హత్తుకున్న రోజు క్రీస్తుతో అభయము పొందాను. కానీ నా

స్వకీయులందరికీ నా మార్పు పట్ల నమ్మకం కలుగలేదు. నన్ను అన్ని కోణాల నుండి గమనించి పరిక్షించారు. ఎక్కడ తృణీకరించబడి అవమానించబడ్డానో అదే స్థలములో గొప్ప దీవెనకరమైన జీవితం నన్ను ఆహ్వానించింది. ఎవరైతే వారింట్లో నివసించడానికి సమ్మతించలేదో వారే ఆప్యాయంగా నన్ను చేర్చుకున్నారు. అది దేవుని కార్యము. మా శాంతి పెద్దన్నయ్య సుధాకర్‌గారు వస్త్రలతలో 14వ నంబరు షాపు శాంతి పేరున ఉండగా మామగారి మరణం తరువాత ఆయన నిర్వహిస్తూ నాకు పనిని నేర్పించి నా మీద పూర్తి నమ్మకమేర్పడిన తరువాత ఆ పనులు భారము నేడు నాపై ఉంచారు. సుదాకర్‌గారు సాధారణంగా ఎవరినీ నమ్మేవారు కాదు. రెండు సంవత్సరాలలో వ్యాపార మెళకువలన్నీ నేర్చుకున్నాను. క్రీస్తును వెంబడించి బాప్తిస్మ అనుభవం కృపానిధి సంఘంలో పొంది గొప్పగా వాక్యం బోధించే దైవజనుల సహవాసంలో ఆత్మీయంగా కూడా తర్ఫీదు పొందాను.

“నేనును నా ఇంటివారును యెహోవాను సేవిస్తాము” మాటను బట్టి క్రీస్తును వెంబడిస్తూ ఉమ్మడి కుటుంబంగా అందరము కలిసి మామగారు అత్తగారు బ్రతికిన రోజుల్లో కలిసి పాటలు పాడి వాక్యం ధ్యానించి ప్రార్థించుకొను క్రమంలో ప్రభువు మహిమార్థము జీవిస్తున్నాము.

ప్రభువు ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త బలవంతుడైన దేవుడు, నిత్యుడగు తండ్రి, ఆయనే నా రక్షకుడు. అద్భుత రీతిగా ఇరుకున మొఱ్ఱ పెట్టగా విశాల స్థలంలో నాకు ఉత్తరమిచ్చిన శక్తిమంతుడు. నా పాప ఉన్నత విద్య చదివి ఇంజనీరుతో వివాహము తరువాత అమెరికాలో స్థిరపడ్డారు. రెండవ పాపను కూడా గొప్పగా స్థిరపరిచారు.

“పక్షిరాజు తన గూడు లేని తన పిల్లలపైన అల్లాడుచు రెక్కలు చాపుకొని వాటిని పట్టుకొని తన రెక్కల మీద వాటిని మోయునట్లు యెహోవా మాత్రమే వానిని నడిపించెను. పొలముల పంట వానికి తినిపించెను” ద్వితి 32:11-13

పక్షులకు రెక్లతో ఎగురుట నేర్పుటకు తర్ఫీదునిచ్చిన రీతిగా గూడు చెదర గొట్టి నన్ను ఆయన అలింగనముతో చేర్చుకొని ఆదరించి ఓదార్చి కనుపాపగా నన్ను కాపాడుచున్నారు. నన్ను తృణీకరించిన వారితో ఆప్యాయతతో వ్యాపారాన్ని సమర్థవంతంగా నడిపి ఉపకారిగా నన్నుంచారు. కృపానిధి సంఘం ఏర్పడిన విధము ఏడు మంది విశ్వాసుల కన్నీటి ప్రార్థనా పలితంగా అనేక హిందూ కుటుంబాలు క్రీస్తును నమ్మి స్థిరపడి నాలాంటి వారి ఆత్మీయ అభివృద్ధికి తోడ్పడుట నా భార్య ఒంటరి జీవితంలో ఆదరించుట దైవజనులు జాకబ్ జాన్ గారి మరణము తరువాత వారి బిడ్డలు రెట్టింపు ఆత్మాభిషేకముతో ఆ సంఘం నడిపించుటను బట్టి దేవుని స్తుతిస్తున్నాము. గ్రేస్ ఆంటీ, బేబి ఆంటీ, విజయ ఆంటీ రమా ఆంటీ మరి కొందరు విశ్వాసుల ఎడతెగని ప్రార్థనల సహకారంతో విశ్వాసులందరిని ప్రేమిస్తూ మమ్ములను కూడా ప్రార్థనల ద్వారా నిలబెట్టారు. గత చేదు అనుభవాలలో, అపజయాలలో నా పక్షంగా

ఏ లాయరు కూడా పనిచేయు అవసరత రాలేదు. ఎన్నో సంవత్స రాలుగా మత్తు పదార్థాలను స్వీకరించినా నా అవయవాలు పాడవలేదు. ఈ అనుభవాలన్ని దేవుని చిత్తంలో అద్భుతంగా నన్ను వెదకి రక్షించు క్రీస్తు చూపిన అపార ప్రేమను తలస్తాను నా సాక్ష్యము మీకు మేలుగా ఉండాలని మీ కోసం ప్రార్థిస్తున్నాను.

నా స్వకీయులంతా ఇంకా దేవునిని ఎరుగని విగ్రహారాధనలోనే ఉన్నారు. వారి రక్షణకై ప్రార్థిస్తున్నాము. గమ్యము గుర్తించక వృధాగా కాలము గడుపుచూ మత్తు పదార్థాల మత్తులో నా భార్య బిడ్డలను వదలి 7 సంవత్సరాలు నిర్లక్ష్య జీవితం జీవించి నన్ను క్షమించి నన్ను ప్రేమించి గొప్ప కుటుంబాన్ని వదిలి చిన్న రేకుల షెడ్‌లో నా భార్య వదలి చిన్న రేకుల షేడ్‌లో నా భార్య తలదాచుకొని ఇబ్బందులు పడి ఆత్మాభిమానం నిలిచి, కన్నీటితో ప్రతిదినము నిరీక్షిస్తూ క్రీస్తును నమ్మి తప్పక నన్ను మార్చి కుటుంబంలో చేరుస్తారన్నా సుధీర్ఘ నిరీక్షణ ఫలించుట నా జీవితంలో ముఖ్యమైన అద్భుతము చెడిన నేను మారుట రెండవ అద్భుతము. నా కొరకు ప్రార్థించిన కృపానిధి సంఘముకు నా వందనాలు. దేవునికే సదా మహిమ కలుగును గాక. అందరము నిత్య రాజ్య వారసులము కావాలని ప్రార్థిస్తున్నాను.

# 6. అద్భుతాలు చేయు దేవుడు నా రక్షకుడు

ప్రీతమ్ చీలి, అమెరికా

**నాకు మొఱ్ఱపెట్టుము నేను నీకు ఉత్తరమిచ్చెదను. నీవు గ్రహింపలేని గొప్ప సంగతులను నీకు తెలియజేతును" యిర్మియా 33:3**

మాట నెరవేర్చు దేవుడు యెహోవా అను నామము గల దేవుడు సెలవిచ్చాడు.




ప్రభువు దివ్య నామములో మీకు శుభములు కలుగును గాక!

నా స్వీయ అనుభవములను మీతో పంచుకొను ధన్యత ఇచ్చిన నా క్రీస్తుకు వందనములు సమర్పిస్తున్నాను.

నేను సామాన్య క్రైస్తవ కుటుంబంలో జన్మించాను. నా తల్లిదండ్రుల వివాహ జీవితంలో 9 సుదీర్ఘ సంవత్సరములు సంతానము లేనివారుగా జీవించగా అమెరికా నుండి సువార్త సేవార్ధము మా ప్రాంతమునకు విచ్చేసిన మిషనరీల బృందము నా తల్లి కొరకు ప్రార్థించారు. వారి ప్రార్థనా ఫలితముగా ఆ తరువాత సంవత్సరములో నేను జన్మించాను. తిమోతి జీవితంలో అతని అమ్మమ్మ గారి ప్రభావము వల్ల అతని భక్తి జీవితము గూర్చి పౌలు పత్రికలలో వివరించిన రీతిగా నా రక్షణానుభవానికి నా అమ్మమ్మగారు కీలక పాత్ర వహించారని తెల్పుటకెంతో ఆనందిస్తున్నాను. మా ప్రాంతంలో డిగ్రీ చదువు పూర్తి చేసుకొని హైదరాబాదులో ఉన్నత విద్య కొరకు వెళ్ళాను. మంచి భక్తి గల కుటుంబము నుండి వచ్చిన ఆలీవ్‌తో వివాహోము విజయవాడలో జరిగింది.

ఉద్యోగము నిమిత్తము క్రొత్త కాపురము హైదరాబాదులో ఆరంభించాము. బాల్యము నుండి సబ్బాతు దినము పరిశుద్ధముగా ఆచరించాలని నేర్చుకొన్నందున ఆ సమీపంలో దైవ వాక్యము, ప్రార్థనా సహవాసము పరిశుద్ధాత్మ ఉనికి గల అసెంబ్లీస్ ఆఫ్ గాడ్, ఎ.జి. చర్చికి వెళ్ళుటకారంభించాము.

న్యూ లైఫ్ ఎ.జి. చర్చి సంఘ ఆరాధనలు చాలా ఉజ్జీవముగా ఉన్నందున మేము చాలా ఆనందముగా సంఘ కార్యకలాపాలలో పాల్గొనేవారము. దేవుని కృపవలన 1995వ సంవత్సరము వివాహము జరిగిన తరువాత 1999లో అమెరికాలో నివసించు ధన్యత లభించింది. న్యూ జెర్సి అమెరికా చేరిన వెంటనే మరల మంచి సంఘమునకు వెళ్ళు ధన్యత కలిగినది. ఎవాంజిల్ చర్చి స్కాచ్ ప్లెయిన్ లో పాస్టరు కెవిన్ బ్రెన్నన్ గారి ఆధ్వర్యంలో జరిగే

సంఘ పరిచర్యలో వారి విలువైన వాక్య పరిచర్య ద్వారా ఆత్మీయముగా చాలా స్ఫూర్తి పొందాను.

ఆయన భక్తి జీవితము నాకు చాలా ఆదర్శంగా నిలిచింది. ఆయన నాకు రోల్ మాడల్‌గా నిలిచారు. ఆయన నిర్వహించే విభిన్న సంఘ కార్యక్రమాలలో చురుకుగా ఆసక్తిగా పాల్గొనుచూ క్రీస్తు ప్రభునిలో అతి సన్నిహిత సంబంధం కలిగి ఆత్మీయముగా ఎదిగాను. వేదికపై మినిస్ట్రీ, సండే స్కూలు కార్యక్రమాలు రాయల్‌రాంజర్, హెూమ్ కేర్ గ్రూపు వారికి లీడరుగా విధులను సమర్థవంతముగా నిర్వహించసాగాను. సంఘంలో డీకన్‌గా పదవి స్వీకారము రెండు పర్యాయములు చేయగలిగాను. వి.బి.యస్. తరగతులు నిర్వాహణ జూనియర్ బైబీలు క్విజ్ నిర్వహించే కోచ్‌గా పని చేసి దేవుని పరిచర్యలో ఆనందించేవాడిని.

అమెరికా ప్రయాణము చేయుటకు ముందుగా వివాహము మరుసటి సంవత్సరము 1996లో మేము సికింద్రాబాదులో ఉన్న రోజులలో మాకు ఒక కుమార్తె జన్మించింది. ఆమె పేరు కారలిన్. ఎప్రిల్ నెలలో పుట్టిన ఆ చిన్నారి పాప సామాన్య రీతిగా అందరి పాపలవలె ఆరోగ్యంగా అందరూ ఆనందపడే స్థితిలో లేదు. మానసిక బుద్ధి మాంద్యం గల బిడ్డను పొందాము. ఆమె పుట్టిన ఐదవ రోజుననే కామెర్ల వ్యాధి మెదడు నుండి కాళ్ళ వరకు వ్యాపించింది. వెంటనే ఆమెను ఎమర్జెన్సీ ట్రీట్‌మెంట్‌లో ఇంటెన్సివ్ కేర్ ద్వారా ప్రత్యేక వైద్యం చేయు అవసరత కలిగింది. నా భార్య పాలు పట్టించే అవకాశం కలుగలేదు. ఐ.సి.యు కిటికి గుండా దూరం నుండి గమనించుట తప్ప ఏమి చేయలేని అసహాయతలో దు:ఖించేవారము. డాక్టర్లు ఆమెను గమనించి 50 శాతం మాత్రం జీవించే అవకాశం ఉన్నదని చెప్పారు. ఎంతో నమ్మకముగా దేవుని ప్రేమించి వెంబడించే మా జీవితములలో ఈ పరిస్థితిని ఎందువలన ఎదుర్కొనవలసి వచ్చిందో ఏ మాత్రము అర్థము కాలేదు.

మేము దర్శించుచున్న సంఘమంతా అత్యాసక్తితో పాప కొరకు ప్రార్థించారు

జీసస్ కాల్స్ (యేసు పిలచుచున్నాడు) అనే పేరు గల ప్రార్థనా గోపురమునకు ప్రార్థన కావాలని ఫోను చేశాము. ఆ స్థలములో నున్న ప్రార్థనా యోధులు ప్రార్థించారు. డాక్టరు వైద్య పరీక్షలు జరుపుచూ పాపలో ఉన్న రక్తము మార్పు చేయాలని క్రొత్త రక్తము తాజాగా ఎక్కించాలని తెల్పారు. 'ఒ' గ్రూపు రక్తము అవసరముంది. నేను ఉద్యోగము చేయు సంస్థలో లాన్ అడ్మినిస్ట్రేటరు హెూదాలో నాతో పని చేయువారికందరికి నెట్‌వర్కు ద్వారా బ్రాడ్ కాస్ట్ చేయడం ద్వారా 400 వందల మందిలో ఇద్దరు 600 మిల్లీ లీటర్ల రక్తము దానము చేసారు. ఈ రక్తము మార్పిడీ చేయు విధానాన్ని నా కళ్ళతో చూడలేక దూరంగా నిలిచాను. కొన్ని రకాల గొట్టాలు కడుపులోపలికి కొన్ని బయట అమర్చగా రక్త మార్పిడి సవ్యంగా సాగినందున కాస్త కుదుట పడగానే 12 రోజులు గడిచాయి. ఈ సంఘటన నా జీవితములో గొప్ప అద్భుతముగా భావిస్తాను. మరణపు అంచున చేరిన పాప సజీవంగా మాకు లభించింది. ఈ శ్రమ బాధ అంతయు విశ్వాస జీవితంలో అభివృద్ధి చెంది పరిణతి గల విశ్వాసులుగా

మమ్ములను నిలిపింది. ఆయన చెంత చేరి ప్రార్థించుటలో మెళకువలను పొంది ఆదరించబడ్డాము.

అంగవైకల్యముతో పాటు గుండెల్లో రంధ్రము ఉన్నదని డాక్టర్లు పరీక్షల ద్వారా గ్రహించి, పాప వయసు కనీసము ఒక సంవత్సరము కావాలన్నారు. ఆపరేషన్ నిర్వహించదలిచారు. మేము ఎడతెగక ప్రార్థించేవారము. ఆ తరువాత సంవత్సరము యేసు పిలుచుచున్నాడు పరిచర్యల అధినేత డి.జి.యస్. దినకరన్ గారు మరణాంతరము వారి కుమారుడైన పాల్ దినకరన్ గారు నిర్వహించే సంస్థ వారు రాజమండ్రిలో జరిగిన మహాసభలకు వెళ్ళి ఆరాధనలో పాల్గొన్నాము.

రెండవ అద్భుతము :- మేము పాపకు ఆపరేషన్ చేయించుటకు ప్రయత్నించు రోజులలో ప్రార్థించుట ప్రాముఖ్యమని ఎంచి ప్రార్థించి, దైవజనునిచే ప్రార్థనలు చేయించిన ఫలితంగా ఆమె గుండెలో రంధ్రము పూర్తిగా పూడిపోయింది. అది మా జీవితాల్లో రెండవ అద్భుతంగా నమ్ముతాము. హైదరాబాదులో నున్న పిల్లల డాక్టర్ల సలహా మేరకు మనో వికాసంలో బాల బాలికలకు ప్రత్యేక తర్ఫీదు అందించేసంస్థలు అమెరికాలో ఉంటాయని ఆప్రాంతము వెళ్ళు ప్రయాత్నాలు చేయాలని డాక్టర్లు తెలిపారు. ప్రభువు మహా కృప వల్ల నా ఉద్యోగరీత్యా అమెరికా చేరిన పాపకై ప్రత్యేక వసతి గల స్కూలులో చేర్పించగలిగాము. నేడు మా పాప కారలీన్ 20 సంవత్సరాల యువతి స్పీచ్ రావాలని థెరపీలో తర్ఫీదు పొందుచూ స్కూలుకు వెళ్ళి చదువుకొనుచున్నది.

ప్రత్యేక శ్రద్ధ వహించే స్కూలు ద్వారా కంప్యూటరు, ఐపాడ్ ఉపయోగించుట నేర్చుకొన్నందున ఇతరులతో సమాచారం పంచుకొనుట అందుకొనుటలో సంతోషించగలుగుచున్నది. ఉద్యోగముచే యుటెట్లు అనే ప్రోగ్రాములో చేరి నేర్చుకొనుచున్నది. 2017 జూన్ నెల నాటికి ఆ చదువులో గ్రాడ్యుయేషన్ తీసుకొనుటకు సిద్ధపడుచున్నది. ఆటల పోటీలలో కూడ పాల్గొనుటకు ట్రైనింగ్ తీసుకొన్నది. 2016 మేలో ప్రత్యేకంగా పాప వంటి వారికి నిర్వహించే ఆటల పోటిలలో కూడా పాల్గొనుటకు పేరు నమోదు చేసుకొన్నది. దేవుని ప్రత్యేక చిత్తము ఆయన అద్భుత హస్తము మమ్ములను సక్రమంగా నడిపించుచున్నదని చాలా స్పష్టంగా గ్రహించగలుగుచున్నాము. మా పాప కారలిన్జన్మించినది మొదలు నేను నా భార్య క్రీస్తుకు అతి సన్నిహితముగా జీవించగలుగుచున్నాము.

20 సంవత్సరముల క్రితము నేడు మేము చూస్తున్న దృశ్యాన్ని చూడలేకపోయాము గానీ, అద్భుత దేవుడు మమ్ములను ఆశ్చర్యరీతిగా నడిపించుచున్నారు. **"యెహోవాను బట్టి సంతోషించుము ఆయన నీ హృదయవాంఛలను తీర్చును" కీర్తనలు 37:4**

డాక్టరు పాల్ దినకరన్ గారి సందేశములలో ఒకసారి మార్త, మరియల అనుభవాలను వివరించారు.

"ప్రభవా మీరు ఉండి ఉంటే లాజరు చనిపోయేవాడు కాదు కదా" అనే మాటను యేసుతో

వారు వ్యక్తము చేశారు. మరియ మార్తల అభిప్రాయంలో 90% లేదా 95% లాజరు తిరిగి బ్రతుకగలడేమో అనుకున్నారు గాని 100% తప్పక జీవిస్తాడని అనుకోలేదు. గాని మన నమ్మకము దేవుడు చేయగలడని దృఢంగా నమ్మాలి. అపనమ్మకములేని విశ్వాసాన్ని దేవుడు మన నుండి కోరుచున్నాడు.

**"మీ హృదయములను కలవరపడనీయకుడి, దేవునియందు విశ్వాసముంచుచున్నారు. నాయందును విశ్వాసముంచుడి. నా నామమున మీరు నన్నేమి అడిగిననూ నేను చేతును" యోహాను 14:1, 14**

డాక్టర్ పాల్ దినకరన్ గారి పరిచర్యలు వారి అద్భుత ప్రార్థనలు నా జీవితంలో గొప్ప ఆశ్చర్యకార్యములను అందుకొను ధన్యత ఇచ్చినందున వారి పరిచర్యలను అభినందిస్తున్నాను. దీనిని బట్టి దేవునికి సదా మహిమను చెల్లిస్తున్నాను. వీరి పరిచర్యల ఫలితంగా అనేకులు అభాగ్యులు గొప్ప అద్భుత ములను అనుభవించాలని దేవుని ప్రార్థిస్తు మనస్సారా కోరుకుంటున్నాను.

యిర్మియా 33:3 వాక్యమును బట్టి నాకు మొఱ్ఱపెట్టుము, నిగూఢమైన గొప్ప అనుభవములను అందుకొనగలమని నేను నమ్మాను. దేవుడు ప్రార్థనలకు జవాబునిచ్చే సత్యమైన దేవుడు. నేను నమ్మిన క్రీస్తు నా కుమార్తె జీవితంలో గొప్ప ఆనందం కలిగించారు. ఆమె మా జీవితాలను ప్రవేశించుటను బట్టి నేను నా కుటుంబము యేసునే సేవిస్తూ క్రీస్తు కొరకు ప్రతిచోట సాక్షులుగా నిలుపుచున్నారు. మా నిరీక్షణ మా ఆనందానికి ఆలంబన క్రీస్తు గొప్ప ప్రేమ ఆదరణగా చెప్పగలను. ఆదివారము ఉదయము ఇంగ్లీషులో ఆరాధనలకు వెళ్ళుట, కొన్ని సార్లు స్థానికంగా న్యూ జెర్సీలో ఉన్న లో నున్న తెలుగు వారు నిర్వహించే సహవాసంలో పాల్గొనుటకు ఆనందిస్తాము.

డా॥ పాల్ దినకరన్ గారు మే 2016లో మా సహోవాసంలో వాక్య పరిచర్య చేయు సమయంలో ఈ సాక్ష్యమును పంచుకొనే భాగ్యము కలిగింది.

డా॥ పాల్ దినకరన్ గారి కుటుంబమునకు నా కృతజ్ఞతలు. యు.ఇ.సి.ఎఫ్. వారిచ్చిన అవకాశాన్ని బట్టి నా సాక్ష్యము వివరించిన ధన్యతకు వారికి నా వందనములు.

మనమంతా క్రీస్తు యేసుని మంచి శిష్యులముగా జీవిద్దాం! ఆమెన్

# Carolin Cheeli's Testimony

***Greetings in the name of Jesus Christ our Lord and Savior.***

I was born and raised in a Christian family. Parents did not have children for 9 years and one of missionaries from USA came to India and prayed over my mom and I was born the next year. Influenced by prayerful grandmother and accepted Jesus Christ as a Lord Savior. Completed degree and moved to Hyderabad for higher studies. Married in 1995 with Olive and stated attending New Life AG church and enjoyed worshipping Lord Jesus. Moved to USA in 1999 and started attended Evangel Church, Scotch Plains, NJ.  Pastor Kevin Brennan was role model and his sermons drew me closer to Jesus which made to develop intimacy with Lord Jesus. God gave me an opportunity to service various ministries in the church - Dwelling Place, Altar ministry, Royal Ranger, Sunday School Teaching, Leader for Homecare groups, Coach for Junior Bible Quiz, VBS and served twice as a Deacon.

Olive and I got married in 1995 and Carolin was born in Secunderabad in April 1996 with downs syndrome. When she was 5 days old she got Jaundice which reached from foot to brain. She was transferred to Intensive Care Unit. My wife Olive could not nurse her during that time. All we could do was to watch her suffering from window of ICU.

Doctors said she has only 50% chances of living. We could not understand why God gave us a child and taking back

again so soon. Entire New Life AG church was praying and we also called Jesus Calls prayer tower and prayer warrior prayed over the phone.

Doctors mentioned about Blood Transfusion and since she was only day's baby they need fresh blood. I was working as a LAN Administrator at that time and sent Network broadcast to entire company to reach out to me with get O-group and two people in entire 400 people. 2 People donated 600 ml of blood. I could not watch the process from outside the window of ICU. One outlet and inlet of pipes on her stomach and blood transfusion took place successfully and after 12 days we took her home. It is a greatest miracle done by Jesus I ever experienced. God used this suffering as a tool to bring us to Himself which produces maturity in faith.

Carolin was born with a hole in heart which needs a surgery and Doctors said after 1 year they wanted perform a surgery. Next year we met Dr. Paul Dhinakaran personally in Rajahmundry and he prayed over and hole closed by itself and no need of surgery. This was second miracle.

Pediatrician suggested to go to America because of resources for special kids and God brought us this blessed country in 1999 and today Carolin is 20 years old and attends school and gets speech therapy, occupational therapy and physical therapy. School also focused on teaching life skills. Carolin also received an IPAD with communication apps loaded and was able to communicate. She is also getting job training from the school and next year (June 2017) she would get graduated. She is participating Special Olympics in May 2016. We started experiencing God's hand in our lives ever since Carolin

was born. God gave us Carolin to bring me and Olive to get closer to HIM.

I did not see the big picture 20 years ago. But God is awesome and Bible says psalms 37:4 **delight yourself in the Lord and he will give the desires of your heart.** One of the devotions Dr. Paul Dhinakaran mentioned about John 11 Martha and Mary When Jesus told to believe that Lazarus would live. Dr Paul says, may be both sisters believed 90 % or 95 % that Lazarus will come back to life. We have to trust Jesus 100%. I mean ruthless trust. John 14:1 Jesus says **“Don’t trouble your hearts but trust in God and trust in me.**

I give glory to God for all the miracles and I truly appreciate prayers Dr Paul and Jesus calls ministry. May God bless Jesus calls ministry and many may experience God’s touch and miracles in their lives.

I just want leave this verse with you by closing – Jeremiah 33:3 says **“Call onto me and I will tell you great and unsearchable things which you do not know”.** That is our hotline because HE is a prayer answering God.

# 7. బాల్యము నుండి క్రీస్తు ప్రేమ కాపుదల నన్ను వెంబడించింది.

**శ్రీమతి చాంధిని వింధ్య, విజయవాడ / అమెరికా**

"నీ దేవుడైన యెహోవానగు నేను భయపడకుము నేను నీకు సహాయము చేసెదనని చెప్పుచూ నీ కుడి చేతిని పట్టుకొనుచున్నాను" యెషయా 41:13



ప్రభువు కృపను బట్టి సాక్ష్యము చెప్పుకునే విశ్వాసీగా క్రీస్తు నన్ను విశ్వాసములో నిలబెట్టినందుకు కృతజ్ఞాతా స్తుతులు చెల్లించుచున్నాను. మీకు నా శుభాకాంక్షలు నన్ను ప్రభువు తన కంటి పాపవలె బాల్యము నుండి నేటి వరకు నా జీవితంలో ఏరీతిగా కాపాడారో నేను సాక్ష్యము చెప్పాలనీ ఆశిస్తున్నాను. ఎన్నో అద్భుతములను ఆశ్చర్యరీతిగా అనుభవించి ఈ స్థితి వరకు తోడుగా నుండి యేసయ్యా ప్రేయర్ సెల్‌లో శ్రీదేవి గారి ఆధ్వార్యాన నిర్వహించే ప్రార్థన గుంపులో సహ విశ్వాసుల సహవాసంలో ఆడియో రికార్డింగు ద్వారా నా సాక్ష్యమును చెప్పుకునే భాగ్యమును బట్టి సంతోషిస్తున్నాను. నిర్వాహకులకు నా నిండు కృతజ్ఞతలు తెలుపుచున్నాను.

నా బాల్యము చాలా ఆనందంగా ప్రేమ బాధ్యతలు గల క్రైస్తవ తల్లిదండ్రుల పెంపకంలో హాయిగా గడిచింది. మా అమ్మ నాన్నగారు ఉద్యోగంలో బిజీగా ఉన్నను మా అవసరాలన్నీ కనిపెట్టి చూచేవారు. మా తాతయ్యగారు క్రైస్తవుడిగా మిషనరీ సహవాసంలో గణనీయమైన సేవలందించారు. ఆ ప్రాంతంలో సంతోషముగారంటే చాలా గౌరవం, పేరు ప్రతిష్టలు గలవారని తెలుసు. మా నాన్నమ్మ అగ్ర జాతి కులములో జన్మించి క్రీస్తు విశ్వాసీగా మారి తాతయ్యకు క్రీస్తు సేవలో సహకరించింది.మా నాన్నమ్మ, తాతయ్యల మరణం గురించి ప్రభువు ముందుగానే తెలియజేశారంట. నాన్నమ్మ మరణిస్తుందని చెప్పి మరణించిన తరువాత కండ్లు మూయండి అని చెప్పారట. తాతయ్య చనిపోతానని ముందే మా అత్తయ్యగారికి టెలిగ్రాము ఇచ్చి వచ్చాక నీ ఖర్చులకు సొమ్ము కావాలా అని కొంత ఇచ్చారట. మిషనరీలకు సహకరించి చాలా మందిని క్రైస్తవులుగా మార్చిన అనుభవాలు నాన్నగారు చెప్పేవారు. నేను పుట్టే నాటికి చనిపోయారు. ఇద్దరు గుండెపోటుతోనే చనిపోయారు. అమ్మ నాన్న చిన్నప్పుడు చర్చికి క్రమంగా తీసుకొని వెళ్ళేవారు. ఉదయాన్నే బైబిలు చదివి ప్రార్థించుకోవాలని హెచ్చరించేవారు. వారి మాటలు పాటించి దైవభీతితో మేమంతా కాలం గడిపేవారము.

అమ్మ, నాన్న ఇద్దరు మెడికల్ ఫీల్డులోనే పని చేశారు. అమ్మ నర్సుగా, నాన్న రేడియాలజిస్టుగా వారి ఉద్యోగములలో లీనమైపోయేవారు. మా ఆలనా పాలనా పని మనిషి వద్ద జరిగింది. భక్తిగా లేకపోతే నరకమునకు వెళ్తాము అనే భయంతో బాగా ప్రార్ధన చేసుకొనేదానిని మా ఇంటికి పాస్టర్లు క్రమంగా వచ్చేవారు. పాస్టర్ల ప్రార్ధనలను ఇష్టపడి భయంతో నా కొరకు చేయించుకొనే క్రమము పాటించాను. మేము వెళ్ళే లూథరన్ చర్చి క్రమంలో ఆరాధనలో కొన్ని పాటలు పాస్టరుగారు పాడితే అనుకరించుట పరిపాటి. ప్రభువా మమ్ము కనికరించుము క్రీస్తు, మమ్మును కనికరించుము ఈ పాటలన్ని ఒక్క దాన్నే చాలాసార్లు పాడుకొనేదానిని ఎప్పుడూ నిద్రపోయే చాందినీ క్లాసు ఫస్టు వచ్చిందని మా అన్నయ్యలు ఆశ్చర్యపడేవారు. దేవుడు నన్ను దీవించేవారు. నేను బి.యస్.సి చివరి సంవత్సరములో నుండగా చివరిగా వ్రాసిన పరీక్ష సంతృప్తికరంగా వ్రాయలేదు. మంచి మార్కులు రాలేదని చాలా ఏడ్చాను. ప్రతి పరీక్ష సమయంలో ప్రార్థించేదానిని. ప్రభువు కృప నాపై ఉండుటను బట్టి మంచి మార్కులతో ఉత్తీర్ణురాలనయ్యాను.

నన్ను ప్రేమించి ఎప్పుడు ధైర్యపరిచే నాన్నగారు నా ఫలితాలు రాకముందే మరణించుట నన్ను చాలా దు:ఖ క్రాంతురాలిని చేసింది. అమ్మ నాకు కోరిన డబ్బులు ఇచ్చేది. ఆ తరువాత ఉన్నత విద్యకై యం.యస్.సి చదువుటకు వేరే ప్రాంతము వెళ్ళవలసి వచ్చింది. క్రొత్తగా చేరిన విధ్యార్థులను ర్యాగింగ్ చేసి ఏడిపించేవారు. అది తప్పించుకోవాలంటే ఆ సమయంలో ప్రార్థించుకొనేదాన్ని. చదువు ముగిసిన వెంటనే మొదటిగా వచ్చిన సంబంధంతో లెక్చరరుతో వివాహము జరిగింది. నా వ్యక్తిగత ప్రార్ధననూ ఎన్నడును మరువలేదు. నా భర్తకు చాలా ఆస్థి ఉండేది. స్థిరాస్థి ఉన్ననూ వాడుకోవడానికి చేతిలో డబ్బు ఉండేది కాదు. ఒక ప్రైవేటు కాలేజిలో లెక్చరరుగా పని ఆరంభించాను. 1970వ సంవత్సరములో నా ఉద్యోగంలో జీతాలు 10 నెలలకు ఒకసారి వచ్చేది. ఇబ్బందిగా ఉండేది. ఆ రోజులలో కర్నూలు జిల్లా పత్తికొండలో జాబు వచ్చింది. అప్పట్లో నా వయస్సు 21 సంవత్సరములు పెద్ద బాబు పుట్టాడు. పాల డబ్బకు డబ్బులు సరిపోయేవి కాదు. మా బావ గారు వ్యాపారంలో బాగా సంపాదించారు. ఉమ్మడి కుటుంబం నుండి వేరు కాపురంలో చాలా ఇబ్బందులు ఉండేవి. అవసరముల కొరకు చాలా దూరము వెళ్ళి ఉద్యోగము చేయవలసి వచ్చింది. బాబు పాలు సరిపోయేవి కాదు. నేను ఉద్యోగము చేయవలసి వచ్చినపుడు నా దగ్గర ఉన్న మా అమ్మ గారు నాతో పాటు బాలింతగా ఉన్న మరొక స్త్రీ పాలు పట్టించాలనీ అమ్మ మా బాబును అప్పగించింది. ఆమె పాలు త్రాగిన వెంటనే బాబుకు కళ్ళలో కళ్ళకలక వచ్చింది. అది చివరకు పసుపు రంగుగా మారి నల్లని కనుగ్రుడ్లు కనిపించక పోయినపుడు చాలా బాధ పడినాము. చాలా ఏడ్చాము నేను నా భర్త చాలా ప్రార్థించాము. కండ్లపై బైబిలు ఉంచి విశ్వాసంతో ప్రార్థించాను. ప్రార్ధనల ఆలకించి జవాబిచ్చు నమ్మదగిన దేవుడు తెల్లవారే సరికి వ్యాధి బాగు చేశాడు. నేను నేటి వరకు నా అనుభవాలను సాక్ష్యంగా ఏనాడు వివరించలేదు. ఈ అవకాశం

దేవుడు నాకిచ్చినందుకు దేవుని స్తుతిస్తున్నాను.

గత అనుభవాలన్నీ దేవుడు నాకు జ్ఞాపకం ఏస్తూ వచ్చాడు. బాల్యం నుండి నా కళ్ళ ముందు చాలా దృశ్యాలు కనిపించేవి. నాకు సన్నిహితులైన ఒకరిని ఆసుపత్రిలో దర్శించి గుంటూరు నుండి నర్సారావు పేట వెళ్ళాను. ఆ రాత్రి నా భర్త లేచి వెళ్ళినట్లుగా 1988 ఏప్రిల్ 18వ తేదిన నాకు కలిగిన అనుభవం తరువాత 1988 ఎప్రిల్ 19 తేదిన జె.యం.జి కాలేజి తెనాలిలో ఎగ్జామినర్‌గా వెళ్ళవలసి వచ్చింది ఆ గేటు వరకు వచ్చాను. ప్రిన్సిపాల్ గారు, కొందరు లెక్చరర్స్ కూర్చొని ఉన్నారు. వారంతా అమ్మా, నీవు ఇంటికి వెళ్ళు. మేమే పరీక్ష విషయాలు చూచుకుంటామని ఇంటికి పంపారు. నా స్టూడెంట్స్ కొందరు నాతో ఉన్నారు. ఆటోలో ఇల్లు చేరాను. నా ఇంటి దగ్గర సందు తిరిగే సరికి నా ఇంటి ముందు జనాలంతా గుమి కూడి యున్నారు. నా భర్త మరణించగా మంచముపై పరుండబెట్టిన దృశ్యం కనిపించింది. అవాక్కయ్యాను. ఆరోగ్యంతో నున్న నా భర్త మరణించుట ఏమిటి? అని అనుకున్నాను. బి.పి. గాని డయాబెటిస్ వంటి వ్యాధులేమి లేవు.

నేను భయం బాధతో కృంగి పోయాను. కంటి నిండా నీరు కూడా రాలేదు. నిశ్చేతతో నిలిచాను. బాధతో బిగ్గరగా అరిచాను. నాకెందుకు భర్త కంటే ముందుగా మరణము రాలేదేమి అని బాధపడ్డాను. రోజు నేను నా భర్త కంటే ముందుగా మరణించాలనే ఆశతో ఉండేదాన్ని, నా భర్త భూ స్థాపన కార్యక్రమము తరువాత బంధువులంతా వెళ్ళిపోయారు. నా కుమారుడు లేని ఇంట్లోనేనుండలేనని అత్తగారు మామగారితో వెళ్ళిపోయింది. అప్పట్లో బిడ్డలు 9, 8, 7 తరగతులలో నుండేవారు. వారితో ఒంటరిగా మిగిలిపోయాను. నాకు ఒంటరి స్థితి కలిగినదేమి అని చాలా నిరాశ నిండి బెంగతో బిడ్డలతో బాధపడేదాన్ని నా బిడ్డల బాధ్యతలు నాకు తప్పవు కద! నేనే తండ్రి తల్లిగా నిలిచి బాధ్యతలు స్వీకరించాలనే బాధ మరింత బాధించేది. ప్రభువు నిరంతరము యధార్ధవంతులను బలపర్చుటకు ఆయన కన్నులు లోకమంతా సంచారము చేయుచున్నవి. ప్రభువు ప్రేమించే వారిని దేవుడు ఆశీర్వదిస్తాడు. తగిన రీతిగా బాధలలో, శ్రమలలో ఆదరించుటకు తన దూతల ద్వారా తగిన ఊరట ఇస్తారు. నా జీవితంలో నాకు జరిగిన అనుభవాన్ని మరచిపోతాను. విజయవాడలో ఉన్న మారుమూల ప్రాంతంలో నివసించే పేద విశ్వాసీ, తూర్పు ప్రాంతానికి చెంది కుడిపవిటతో పల్లెటూరు వేష బాషలు మాట్లాడు అనామకురాలై ఇంటికి వచ్చింది. భర్త పోయిన మానసిక వ్యధలో కుమిలిపోతున్న నన్ను దర్శించి అమ్మా, మనలను ప్రేమించే దేవుడు నాకు కనిపించి నీ దగ్గరకు వెళ్ళమని చెప్పి ప్రార్థించమన్నారు.

నా బిడ్డ భర్తను కొల్పోయి ముగ్గురు బిడ్డల బాధ్యత ఎలా నిర్వహించాలని దు:ఖ పడుచున్నది. ఏడువవద్దు నీ పిల్లలను నేనే చూచుకుంటాను భయపడవద్దని నీతో చెప్పమన్నాను. నాకెవరు దిక్కు లేరని ఏడ్చుచున్న ఆ స్త్రీని చూడాలంటే నేను చెప్పె దారిలో వెళ్ళాలని అడ్రాసు చెప్పుటను బట్టి నిన్ను చేరాను తల్లీ దిగులు పడవద్దు. దేవుని దయ నీపై

ఉందని ఆ స్త్రీ ధైర్యము చెప్పి ప్రార్థించి వెళ్ళిపోయింది. మరొక స్త్రీ నా కోసం ప్రార్థించి ప్రవచనాత్మకంగా అదే మాటలు తెలిపింది. చాలా ఆశ్చర్యము కలిగింది. దేవుడు నన్ను కనిపెట్టి చూస్తున్నాడు. నాకు అభయమిచ్చారనే విశ్వాసము కలిగింది. ఆ స్త్రీలను ఆ తరువాత ఎన్నడు చూడలేదు. ప్రభువే నన్ను ప్రేమించి దూతలను పంపారని నమ్మి ప్రవచనాత్మకంగా తెలిపిన మాటలను ఎల్లప్పుడు మనస్సులో నిలుపుకొని ధ్యానించే దానను కృతజ్ఞాత భావంతో కన్నీరు కార్చాను. అత్యంత ప్రేమా స్వరూపి నీవే ప్రభువా అని స్తుతించాను.

ఆ ప్రవచనములు ప్రార్ధనలో పలుకుచున్నందున నాకు ఆత్మీయ అనుభవములు లేనందున సరిగా స్థానికంగా ఉన్న పాస్టర్లు వచ్చి ప్రార్థించి ఆదరించి వాక్యం బోధించేవారు. ఆ రోజుల్లో రోజు కైకలూరు ప్రయాణం చేసి తిరిగి రాత్రి 6.30కు ఇంటికి చేరేదాన్ని. నేను విజయవాడలో కాలేజికి బదిలీ కావాలని తీవ్ర ప్రయత్నాలు కొనసాగించాను. మా అన్నయ్య గుండె డాక్టరుగా పెద్దవారితో పరిచయములు ఉన్నందున హోమ్ మినిష్టరు ఇంద్రారెడ్డి గారు అప్పట్లో అన్నయ్యకు మంచి స్నేహితుడు నేను ఆఫీసులో ట్రాన్స్‌ఫర్ కొరకు కనిపెట్టు సమయంలో ఆ స్థానిక ఆఫీసరుగారు మా బందువులే గనుక అక్కడున్న సమయంలో అకస్మత్తుగా ఇంద్రారెడ్డి గారు నన్ను చూచారు. ఒక బిల్డింగు నిర్మించిన సంధర్భంలో వేడుకలు జరుగుచుండగా ఆయన ఆ సమయంలో ఆ ప్రాంతంలో ఉండు అవకాశం కలిగింది. గతంలో నేను చేసిన 2 లేదా 3 ప్రయత్నములు ఆగిపోయి నిరాశలో ఉండగా ఇంద్రారెడ్డి గారు పలుకరింపు క్రొత్త నిరీక్షణ ఇచ్చాయి. అమ్మా ఎందుకు కనిపెడుతున్నావు? బదిలీ కోసం నిలిచానని అక్కడ ఆఫీసర్లు తెలిపారు. ఆ సమయంలో ఏకాంతంగా నా అవసరం తీరాలని భారంతో ప్రార్ధన చేసుకుంటున్నాను. అమ్మా ఇక్కడే ఉండు నేను తిరిగి వచ్చి మాట్లాడుతాను అని వెళ్ళి నాలుగు కవర్లు చేతిలో పెట్టారు.

1. ట్రాన్స్‌ఫర్ ఆర్డరు కాగితాలు
2. మీ ప్రిన్సిపాల్ గారికి ఇవ్వవలసిన కవరు
3. కైకలూరు ప్రిన్సిపాల్ గారికి ఇవ్వవలసిన కవరు
4. విజయవాడ ప్రిన్సిపాల్ గారికి ఇవ్వవలసిన కవరు

నా స్థానంలో ఎవరిని నియమించాలని నిర్ణయంచారో వారికి ఆర్డరు పత్రాలన్ని కొంత వ్యవధిలో సిద్ధమయ్యాయి. చాలా అద్భుతంగా నా పనులు అనుకూల పరచిన రీతి ఆశ్చర్యం కలిగించింది.

ఈ కవర్లు ఇచ్చిన తరువాత అమ్మా నీవు సింహాద్రి ఎక్స్‌ప్రేస్‌లో ప్రయాణం చేసి కైకలూరులో దిగి పనులు చక్కపెట్టుకో నీవు ఒక మంచి లెక్చరరుగా మంచి పేరు తెచ్చుకోవాలి. అంతే కాదు మంచి పేరు గల తల్లి నీ బాధ్యతలు నిర్వహించాలి. అని దీవించి ఆప్యాయతతో మాట్లాడారు. ఈ మాటలు అందరి ముందు నిలిచి తెలిపారు. దేవుడే దయగల వ్యక్తుల ద్వారా అవసరములు తీర్చగలరని గ్రహించాను.

"యెహోవా యందు భయభక్తులు గలవారి చుట్టూ ఆయన దూత కావలి యుండి వారిని రక్షించును" కీర్తన 34:7

ఆ అనుభవం తరువాత క్రమంగా 25 సంవత్సరములు విజయవాడ కాలేజిలో ఉద్యోగం చేశాను. నా ఉద్యోగం విరమణ సమయానికి 37 సంవత్సరాలుగా శ్రద్ధగా పని చేసి అందరి మన్ననలను పొందగలిగాను. నన్ను అందరూ ప్రేమించి లోబడే విద్యార్థులు, గౌరవించే సహ ఉద్యోగస్తులలో సమర్ధవంతంగా జీవించాను. నా భర్త లేని స్థితిలో ఒంటరి పోరాటంలో ముగ్గురు పిల్లలను విద్యావంతులను చేయుటకు దేవుడే సమయం చేసి చెప్పిన ప్రవచనాన్ని నెరవేర్చితోడుగా ఉండి నన్ను చేయి పట్టి నడిపించారు.

స్వస్థతానుభవం : గతంలో నా భర్త బ్రతికిన రోజులలో నాకు చాల కాలం నుండి కడుపు ప్రాంతంలో బొడ్డు క్రింద భాగంలో కుడి ప్రక్కగా చాలా నొప్పి వచ్చేది. ఆరు నెలలకు ఒకసారి వస్తూ ఉండేది. జ్వరం వచ్చి పోయిన తరువాత నీరసం వచ్చే రీతిగా చాలా బలహీన స్థితికి చేరేదానిని.

అది 1989 ఎప్రీల్‌లో మరలా నొప్పి ఆరంభం అయింది. నా భర్త తాత్కాలిక ఉపశమనానికి మాత్రలు వాడేవారు. కాలు నడిచే స్థితి కోల్పోయేదానను చాలా బాధ పడ్డాను. నేను వెళ్ళు లూథరన్ సంఘంలో శ్రమల దినాలు 40 రోజులు లెంట్ డేస్ అంటారు. ప్రతి దినము నాదగ్గరకు వచ్చి ప్రార్థించేవారు. నాకు సుపరిచితమైన ఒక అక్కయ్య వచ్చి నా స్థితి చూచి నాతో ఉంటానని కోరింది. పర్వాలేదని పంపివేశాను. ఆ రోజు రాత్రి అందరు నిద్రించే సమయంలో ప్రభువు సన్నిధి నన్ను చేరింది. ఆ గదంతా వింతైన వెలుగుతో నింపబడింది. ఒక నిలువుటంగీ ధరించిన వ్యక్తి నన్ను సమీపించి నా చీర అస్తవ్యస్థంగా చెదిరి ఉండగా దానిని సరిచేసి నాకు విపరీతమైన నొప్పి ఉన్న స్థలంలో తన చేతితో ఆ ప్రాంతాన్ని తాకారు. ప్రభువే నా దగ్గరకు వచ్చారని నాకు బాగా తెలిసింది వెంటనే లేచి కూర్చున్నాను. ఆక్షణం నుండి నేటి వరకు ఏ నొప్పి నన్ను చేరలేదు. ఆ ప్రభుని స్పర్శను నేనెన్నడు మరువలేను.

నా భర్తకు నర్సాపురంలో స్థిరాస్థులుండేవి. అక్కడ ఇల్లు కట్టుకొన్నాము. ఆయన మరణించారు. బిడ్డల చదువుల కొరకు డబ్బు అవసరం గనుక ఆ ఇల్లు అమ్మినప్పుడు కొంత డబ్బు వచ్చింది. ఫైనాన్స్ కంపెనిలో ఉంచాలను కొన్నాను ఇరుగు పొరుగు వారి మాటలు నన్ను చాలా బాధ పరిచాయి. చిన్న వయసులో ఉన్న కుమారునికి ఉద్యోగం వస్తుందా? ఇల్లు అమ్ముతున్నారా? సరిగా ఆదుకొన్నవారే లేరు. పిల్లలు నాకు ధైర్యము చెప్పేవారు. ఇద్దరి పేరు ఫైనాన్స్ కంపనిలో సొమ్మంతా ఆశతో దాచానని తలంచాను. ఆడపిల్ల జ్యోతి పెండ్లి సమయం వచ్చింది డబ్బు కట్నంగా ఇవ్వవలసి వచ్చింది. ఆమె అత్తగారు అడిగారు. ఆ సంబంధం మొదటిగా వచ్చిందని ఇష్టపడ్డాను. 1993లో కట్టుకొన్న ఇల్లు అమ్మిన సొమ్మంతా ఫైనాన్సు కంపనికి చెందిన ఇద్దరు వ్యక్తులు కూడ మోసం చేసి డబ్బు లేదన్నారు. ప్రొవిడెంట్ ఫండు నుండి సొమ్ము తీసుకొన్నాను. పెద్ద బాబుకు లక్ష ఖర్చు

చేసి దూర ప్రాంతంలో ఉద్యోగం కొరకు పంపాను. నా కుమార్తె వివాహము నిర్ణయించినపుడు ఎన్నో లక్షలు ఖర్చు చేసి ఘనంగా చేసిన వివాహము కేవలం సమయోచితంగా అందిన సొమ్మును బట్టి ఆనందించి దేవుని స్తుతించాను. పెద్ద బాబు ఉద్యోగం నుండి లభించిన సొమ్ము ద్వారా పెద్దయ్య దగ్గర అప్పుగా తీసుకొన్నాను.

ఉచితముగా సహాయము కోరుటకు ఇష్టపడే దానను కాదు. ముఖ్యంగా పుట్టింటి వారిని ఆశ్రయించదలచుకోలేదు. ఆ సొమ్ము తీర్చుకొన్నాను. పిరికి దానను అయిననూ ధైర్యంగా నిలబడి బాధ్యతలను నిర్వహించుటకు నేను నమ్మిన దేవుడు నాకు ఆలోచన కర్తగా ఉండి నన్ను చేయి పట్టి నడిపించారు. నన్ను దీన స్థితిలో జాలి పడే స్థితిలో నుంచలేదు. నిబ్బరంగా తల ఎత్తి సమస్యలన్ని సాధించుకోగలిగాను. ప్రభువు నాకు ఎన్నో దర్శనములను ఇచ్చేవారు. మా నాన్న 1970లో మరణించే సమయంలో దూతలతో తీసుకొని వెళ్ళునట్లు దర్శనము చూపించారు. 1995వ సంవత్సరములో అమ్మకు కిరీటము పెట్టిన తలతో దూతల సన్నిధి తోడు ఉండగా ఆనందముగా పరలోకములో ప్రవేశించుట చూడగలిగాను. నా కుమార్తెకు మంచి భర్త లభించగా ఎంతో సంతోషించాను. ఆమెకు మొదటిగా గర్భము దేవుడిచ్చిన సమయంలో ఎంతో స్తుతించిన రోజులలో అల్లుడు నరేష్ గురించి ప్రభువు దర్శనము చూపించారు.

ఆ దర్శనములో నరేష్‌కు స్పృహ కొల్పోయి శవంగా ఉన్నట్లు చూచాను. క్రొత్తగా వివాహము అయిన దంపతులు గనుక ఈ ఆందోళన కలిగించింది. మూడు రోజులుగా కీడు తొలగించాలని భారంతో ప్రార్థన చేశాను. మూడవ రోజు ప్రార్థనలో నరేష్ నవ్వుచున్నట్లు దర్శనములో చూచాను. ఈ దర్శనాలన్నీ నెరవేరతాయని తలంచలేదు. భ్రమపడుతున్నట్లు ఆలోచించి కనిపెట్టాను. ముగ్గురు పిల్లల కొరకు ప్రార్థన చేయించి నేను కూడ ప్రార్థన చేసేదాన్ని

కుమార్తె కుటుంబము వెస్ట్ఇండీస్‌లో స్థిరపడ్డారు. పెద్ద బాబు అమెరికాలో స్థిరపడ్డాడు. చిన్నబాబు అట్లాంటాలో స్థిరపడినాడు. బిడ్డలను బాగా దీవించారు. నేడు కుమార్తె కుటుంబము అమెరికాలో స్థిరపడింది. ఈ విధంగా ముగ్గురు కుటుంబాలు అమెరికాలో స్థిరపడిన స్థితిని బట్టి దేవుని స్తుతిస్తూ కృతజ్ఞతతో దేవుని ప్రేమించి సేవిస్తున్నాను. నా కుమార్తెకు 3 నెలలు గర్భము ధరించి యున్న కాలంలో అల్లుడు నరేష్‌కు మూత్రపిండాల్లో రాళ్ళున్నాయని తెలిసింది. ఆ రాళ్ళు కొమ్ములుగా పెరిగి బాధిస్తాయని వాటిని తీయాలంటే కిడ్నీ ఆపరేషన్ చేయాలన్నారు. మత్తు మందు వల్ల వెంటనే స్పృహ రాలేదు. ఆ సమయంలో చిన్నయ్య రేడియోలజీ డాక్టరుగా ఉండి సహాయము చేశాడు. నరేష్‌ను ప్రత్యేక ఆసుపత్రికి తరలించారు. జ్యోతిని చూసిన వారందరు జాలి పడ్డారు ఆ సమయంలో నాకు వచ్చిన దర్శనము జ్ఞాపకము వచ్చింది.

రాబోవు శ్రమను ప్రభువు చూపించారని గ్రహించి దేవుని క్షమాపణ అడిగి మోకాళ్ళపై నిలిచి దీనంగా ప్రార్థించాను. ఆ తరువాత ఆలస్యంగా స్పృహ వచ్చింది. నేను కూడ బిడ్డల పట్ల దేవునికి శ్రద్ధ ఉన్నట్లు తెలుసుకొని స్తుతించాను. చాలా సార్లు నాకు దర్శనములో పెద్ద

వేదికపై నిలిచి వాక్యము చెప్పుచున్నట్లు కనిపించింది. కొన్ని సార్లు చర్చి పాస్టరు గారు నన్ను బైబిలు చదవమని అడిగేవారు నాకు భయం అని చెప్పి పెద్ద లెక్చరరుగా ఉన్నారు కద! మీకు భయమెందుకని అనేవారు. ఆ రోజుల్లో విజయవాడలో ఎంతో బాధ్యత గల లెక్చరరుగా అంచెలంచెలుగా జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్‌గా నియమించబడ్డాను. 37 సంవత్సరములు సేవ చేశాను. చివరకు జాయింట్ డైరెక్టర్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ పదవిలో దేవుడే నిలబెట్టారు మంచి పదవులు ఇచ్చి గౌరవంగా నిలిపారు. గతంలో ఒక ఉదయము నిరుడు ఆగిపోగా కడుపు చాల నొప్పి ఉండేది. గోరు తగిలిననూ విపరీతంగా బాధ కలిగేది. ఈ రీతిగా 15 రోజులు బాధ పడ్డాను. పిల్లలకు తెలుపలేదు. దర్శనంలో నా పరిస్థితిని బట్టి కడుపు ఆపరేషన్ చేసి ఒక గడ్డలోపల నుండి తీసి వేసినట్లుగా ఆ దృశ్యాన్ని చూచాను. నా అక్క నన్ను ధైర్యపరచి భయపడడం వల్ల ప్రార్థనలో తెల్లని గడ్డ చూపారు. దేవుని చిత్తంలో శ్రమ ఉంది గనుక బాగు చేశారని ధైర్యమిచ్చింది.

నాకు చాల కాలంగా ఉబ్బస వ్యాధి ఉండేది. పిల్లలు చిన్న వయసులో నుండగా నేను ఉబ్బసంతో బాధపడే రోజుల్లో మంచము చుట్టూ చేరి దీనంగా నిలిచేవారు. ఆ తరువాత థైరాయిడ్ సమస్య కూడ బాధించింది. మా చిన్ననయ్యకు థైరాయిడ్ సమస్య కడుపు గడ్డ విషయాలను తెలుసుకొని తన దగ్గర స్కానరు ఉంది గనుక క్యాన్సరుగా మారునని భయపడి బాధపడేవారు. దూర ప్రాంతము నుండి నా కుమార్తె జ్యోతి వస్తుండగా మద్రాసు వెళ్ళవలసి వచ్చింది. ఆ రోజు తెలిసిన వ్యక్తి నాకు ఎదురయ్యారు. ఎవరోనని గమనించి చూడగా ఆయనే గొప్ప దైవజనుడగు డి.జి.యస్ దినకరన్ గారు యేసు పిలుచుచున్నాడు అధినేత. ఆయనతో ప్రార్థన చేయించుకోవాలని చాల కోరుకున్నాను. ఆయన కరచాలనం చేసారు. వెంటనే నాకు ఆపరేషన్ చేయనైయున్నారు. దయతో ప్రార్థించమని ప్రాధేయపడ్డాను. మంచి ప్రార్థన చేశారు చాలా ధైర్యము కలిగింది. ఏ అపాయము రాదమ్మా అని అభయ మిచ్చారు. ఎన్ని సార్లు వాక్యము విన్నను నాకు గుర్తు ఉండేది కాదు.

దర్శనములో చూపినట్లు పెద్ద చర్చిలో వాక్య పరిచర్య చేయుట క్రిస్టమస్ వేడుకలో చురుగ్గా పాల్గొనుట ద్వారా దేవుని పనిలో సాగిపోయేదాన్ని కొందరు పాస్టర్లు నీటి బాప్తిస్మము అవసరమని నా రక్షణానుభవమును గమనించి హెచ్చరించారు. జీవగ్రంథములో నీ పేరుందా బాప్తిస్మం వేరుగా తీసుకుంటే ఆ పరిచర్యకు చందాలివ్వాలి అనేవారు. నా పొరపాట్లు నా బలహీనతలు క్రీస్తు నందు లోతైన పశ్చాత్తాపంతో సిద్ధపడినపుడు రక్షణానందం లభించింది. స్వరము ద్వారా హెచ్చరికకు లోబడి నమ్మి బాప్తిస్మము పొందినపుడు జీవ గ్రంథములో పేరుంటుందని ఆశపడిన సమయంలో మా ఇంటికి సమీపంగా ఉండే జయకుమార్ పాస్టరుగారు మా సంఘం నుండి బాప్తిస్మం జరిగే కార్యక్రమములలో మీరు కూడ నీటి బాప్తిస్మము తీసుకుంటే మంచిదని సలహా ఇచ్చారు. ముందుగా సిద్ధపడి ఉన్నందున వెంటనే అదే రోజు దేవుని చిత్తము నా పట్ల నెరవేరునట్లు లూథరన్ పాస్టరు గారిని కూడ ఆహ్వానించగా

నీటి బాప్తిస్మము తీసుకోగలిగాను. నా కడుపు నొప్పి కొరకు ఆపరేషన్ చేయించుకొనే సమయంలో రక్తము 10 గ్రాములు ఉండడం వలన నా కుమార్తె జ్యోతి రక్తము ఇచ్చింది. మరొక స్టూడెంటు తన రక్తమిచ్చినపుడు ఆపరేషన్ చేశారు. ప్రభువు కొద్ది కాలంలోనే స్వస్థ పరిచారు. హల్లెలూయ.

నా ఇద్దరు కుమారులు నా కుమార్తె కూడ అమెరికాలోనే కుటుంబాలతో స్థిరపడినందు వలన అమెరికా వెళ్ళుట సంభవించింది. అమెరికా జీవితానికి అలవాటు అయింది. ఇండియాకు వస్తూ పోతూ ఉండేదాన్ని 2012 సంవత్సరములో ఇండియాకు రావాలని కారులో ప్రయాణం చేయు సమయంలో ప్రమాదాన్ని ఎదుర్కొన్నాను. మరొక పర్యాయము ప్రభువు స్వరము విన్నాను

"నా చేతులలో నిన్ను ఎత్తుకొని యున్నాను"

ఈ మాట క్రొత్తగా ఉందని భావించాను. నా చేతులతో చెక్కుకున్నాను అని వాక్యములో ఉంది కద! అనుకున్నాను. పోలిసులు కారు ప్రమాదం గురించి విచారణ చేశారు.

మీకు చాలా రక్తము కారుతుంది కద అని చికిత్స చేయించి పంపారు. ఆ తరువాత దినకరన్ గారు ఎదురవుట ప్రార్థించి అభయమిచ్చుట, మా అమ్మాయి రక్తదానము చేయుట వలన స్వస్థత తొందరగా జరిగింది. ప్రతి అనుభవంలో ప్రభువు అద్భుత హస్తాన్ని చూడగలిగాను. ఇండియా ప్రయాణం సమయంలో కారు ప్రమాదంలో కారు రేడియోషన్ వద్దని పంపివేసారు కద! ఫోనులో మాట్లాడే సమయంలో మరొక సారి ప్రభుని స్వరము విన్నాను. ఎందుకు భయపడుచున్నావు? కాలునొప్పితోనే ఇండియా ప్రయాణించే సమయంలో ఒక ఆఫీసరుగారు నన్ను ఆపారు. అది విమానాశ్రయంలో అమ్మా, కదలవద్దు నిలబడు నీ కొరకు వీల్ చైర్ ఇస్తాము అని ఆఫర్ చేశారు వెంటనే నా కుమార్తె ప్రశ్నించింది. అమ్మా నీవు వీల్ చైర్ కొసం అడిగావా? లేదనగానే ఇద్దరము ఆశ్చర్యపోయాము. ప్రభువు తనను ప్రేమించిన వారి కొరకు తన దూతల ద్వారా సహాయమందిస్తారనియు కృపాక్షేమములు అనే దూతలు వెంబడించి రక్షిస్తారని విన్నాను. నా జీవితంలో అక్షరాల నిజం అయింది. సంతోషముతో ప్రయాణము కొనసాగిస్తూ దేవునికి కృతజ్ఞత తెలిపాను. మా అన్నయ్య నన్ను విమానాశ్రయంలో కలిసాడు. కాలును గమనించిం వెంటనే స్కాను తీయాలి నీ కాలు ప్రమాద స్థితిలో ఉంది అన్నాడు. రేడియోలజీలో ప్రవేశం కలిగిన అన్నయ్య స్కానింగు రిపోర్టు చూపాడు. నిజానికి మోకాలు వద్ద కాలు విరిగింది. ఎముకలు చెదిరిపోయి ప్రక్కకు జరిగాయి. అవి అతకక పోతే జీవితాంతము కుంటి దానను అయ్యే ప్రమాదము ఉండేది. ఈ స్థితిలో ఉన్న కాలు నొప్పితో సుదూర ప్రయాణం ఏ విధంగా చేసానో అర్థంకాలేదు. సరియైన వైద్యం అభించగా స్వస్థత పొందాను. అమెరికా ప్రవేశించాను. సోషల్ సెక్యూరీటిలో కొన్ని రాయితీలు కావాలని ధరఖాస్తు పెట్టుకొన్నాను. అడ్రసు తప్పుగా ఇచ్చినందున వివరములకు చాలా ఆలస్యం అయింది. మరొక సారి జ్యోతి అడ్రాసు గమనించింది. సరిచేయగా అల్లుడు నరేష్

నన్ను ఆఫీసుకు తీసుకొని వెళ్ళారు. ఏ రీతిగా మాట్లాడాలో తెలియదు. దేవా దేవా అనే పదము నోటిలో ఉంచుకొని ఒంటరిగా వెళ్ళి మాట్లాడాను. 10 రోజుల తరువాత అన్ని ఉపయోగాలతో కార్డు లభించింది. అది చాలా అద్భుతము అని గ్రహించి దేవుని స్తుతించాను. నా బిడ్డలు నా సంతోషాన్ని గమనించి అమ్మా, ఎప్పుడు దేవా, అని దేవుని తలస్తూ నీ నమ్మకంతో చేసే ప్రార్థన ద్వారా మంచి ఫలితాలు పొందగలుగుచున్నావని ప్రశంసించారు.

దేవుడు చక్కగా నడిపిస్తూ ఆదరించుచున్నారు. ఏ వ్యాధి వచ్చిననూ డాక్టరును సంప్రదించగల వైద్య సదుపాయము లభించింది. ప్రభువు నా బిడ్డలకు అమెరికాలో మంచి ఉద్యోగాలను ఇచ్చి స్థిరపరిచారు. కుమార్తె, అల్లుడు నరేష్ టి.క్యాష్‌లో బిడ్డలతో స్థిరపరిచాడు. పెద్దబాబు గుండె డాక్టరు, చిన్న బాబు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా అమెరికాలో స్థిరపడి ప్రశాంతంగా జీవిస్తున్నారు. గతంలో పసిపిల్లలతో భర్త లేని జీవితంలో ఏరీతిగా పెంచాలని దేవునిని ఆశ్రయించిన ఫలితంగా అద్భుతరీతిగా ఉన్నతమైన స్థితిని ఇచ్చారు. ముగ్గురు బిడ్డలకు ఇద్దరు చొప్పున పాప, బాబులను ఇచ్చారు. ఆరుమంది మనుమ సంతానమిచ్చి ఆనందాన్ని ఇచ్చారు. అర్హతలేని నాకు గొప్ప స్థితికి చేర్చి దీవించిన కృపకై సదా స్తుతిస్తాను. కొన్ని సార్లు ప్రభువు నన్ను ఎంతగానో ప్రేమిస్తున్నారని గ్రహించి నా బిడ్డలు కూడ ఆ రీతిగా ప్రేమించాలని ఆశతో ఉండేదాన్ని చివరకు ప్రభువు గొప్ప జీవిత సత్యాన్ని నేర్పించాడు. సూటిగా నన్ను ప్రశ్నించాడు అమ్మా, నీకు నా ప్రేమ కావాలా? బిడ్డల ప్రేమ కావాలా? వెంటనే నాకు వివేకము కలిగి ప్రభువా నాకు నీ ప్రేమే కావాలి నీ ప్రేమ ఉంటే నా బిడ్డల ప్రేమ తప్పక లభిస్తుంది. అనే సత్యాన్ని స్పష్టంగా గ్రహించాను. నన్ను ఎక్కలేని ఎత్తైన కొండ ఎక్కె ధన్యత ఇచ్చారు, ఉన్నత స్థితిని ఇచ్చి ఇతరులపై ఆధారపడే దీనస్థితి నుండి తొలగించి ఊహించలేనంతగా నన్ను నా బిడ్డలను దీవించారు. ప్రతి క్షణం తోడుగా ఉండి నడిపిస్తున్నారు.

అమెరికా జీవితంలో ప్రార్థనపరులైన తెలుగు విశ్వాసుల సహవాసం లభించింది. సెల్‌ఫోను ద్వారా ప్రార్థనలు, వాక్య పరిచర్య చేయు బోధకుల పరిచయాలు కలిగాయి. ఆత్మకు పోషణ లభిస్తుంది. పెనుయేలు ప్రార్థన గుంపు పెర్సిస్ బండారి గారి ఆధ్వార్యాన నడిపించ బడుచూ అమెరికాలో న్యూజెర్సిలో ఉదయకాలం ఆరాధించే ధన్యత పొందాను. ఆ తరువాత శ్రీదేవి గారి ప్రార్థనా సమయంలో పాల్గొని ఆనందిస్తూ ఉన్నప్పుడు ప్రథమంగా నా సాక్ష్యము వివరంగా ఆడియో రికార్డు చేయుట ద్వారా పుస్తకములో చేర్చబడు గొప్ప ధన్యతను ప్రభువే నాకు అనుగ్రహించాడు. ఈ ప్రార్థన సెల్ ముగింపులో పరలోక ప్రార్థన చెప్పు అవకాశం లభించినందుకు నేనెంతో ఆనందిస్తున్నాను

పరలోక ప్రార్థన అనుభవం నాకెంతో ఇష్టమైనది. ఎందుకనగా ఆ ప్రార్థనలో గొప్ప విలువైన అనుభవాలు దాగియున్నాయి. విశ్వాసము, సమర్పణ, ఆరాధన, నిరీక్షణ దేవుని చిత్తంపై ఆధారపడుట, పశ్చాత్తాపము, క్షమాపణ, విజ్ఞాపన ఈ ఆత్మీయ సత్యాల నిధి దాగి ఉంది ఎంతో తృప్తి లభించింది. దేవునిపై విశ్వాసం ఉంచినప్పుడు ఎన్నడు ఎవరికీ భయపడు

అవసరం లేదని గ్రహించాను వాక్య పరిచర్య చేసే అవకాశాలు కూడా ప్రభువు ఇస్తున్నాడు. అది నాకు దేవుడిచ్చిన గొప్ప భాగ్యమని భావించి దేవునిని ఎల్లప్పుడు దేవునిని స్తుతిస్తున్నాను. చివరిగా ఆయన రాజ్యములో వారసురాలిని కావాలి. అదే నా జీవితాశయమై యున్నది.

నాకొక విజ్ఞాపన మిగిలింది నా మనువడికి టైప్ వన్ డయాబిటిస్ వ్యాధి వచ్చింది పూర్తి స్వస్థత కొరకు ప్రార్థన చేస్తున్నాము. మీరు కూడ దయతో ప్రార్థన చేయండి.

ఈ సాక్ష్యము నా బాల్యము నుండి నేటి వరకు జరిగిన జరుగుచున్న సంఘటనలను పొందుపరచి మీకందించే భాగ్యము కలిగించిన నా కాపరియైన దేవునికి నిండు కృతజ్ఞతాస్తుతులనర్పిస్తున్నాను. మొదటిగా ఆడియోలో పూర్తి సాక్ష్యము సేకరించిన యేసయ్య ప్రేయర్ సెల్ వారికి నా వందనాలు. ఓర్పుగా నా సాక్ష్యము విన్నవారికి, ఈ రీతిగా చదువుచున్న వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నాకు ఇచ్చిన ప్రోత్సాహమును బట్టి సహ విశ్వాసులందరిని ప్రభువు దీవించాలని నా దీన ప్రార్థన.

ప్రభువు సన్నిధి సదా మనతో ఉండునుగాక! ఆమెన్.

# 8. యేసు క్రీస్తు సజీవుడుగా కనపర్చుకొని నేనే మార్గము సత్యము అని నిరూపించాడు

**రోష్నా శ్రీధర్, అమెరికా**

**"నీ మార్గము యెహోవాకు అప్పగించుము. నీవు ఆయనను నమ్ముకొనుము ఆయన నీ కార్యము నెరవేర్చును" కీర్తనలు 37:5**



దేవుని నామమునకు స్తోత్రములు

ఈ సాక్ష్యము చదువుచున్న మీకు వందనములు. అందరిని రక్షించే రక్షకుడగు క్రీస్తు నన్ను తన రక్తము ద్వారా రక్షించి పరిశుద్ధాత్మను నాకు సహకారిగా ఉంచి నా సాక్ష్యము వివరించుటకు కృపను ఇచ్చారు. నా సాక్ష్యము దావరా దేవుడు మహిమపరచబడాలనీ నా ప్రార్థన. క్రీస్తు తన ప్రేమ త్యాగము ద్వారా అనేకులను తన స్వకీయ జనాంగముగా చేసికొని అనేకులను ఆత్మీయంగా బలపరచుచున్నందున క్రీస్తుకు మహిమ కలుగును గాక!

నా బాల్యము ఇస్లాం మంతంలో నిష్టగా ఆచారాలన్ని పాటించు కుటుంబములో జన్మించాను. ముస్లిం మతంలో ఖురాను పఠించుచు అల్లాను భక్తితో ఆరాధిస్తూ పండుగల సమయంలో ఉపవాసం చేస్తూ అల్లా తప్ప వేరే దేవుళ్ళ గురించి ఆలోచించరాదనే భక్తి పాటించాను. నా తల్లిదండ్రులు తాతయ్యలు, అమ్మమ్మ, నాన్నమ్మ అందరు మతము పట్ల చాలా నియమాలు పాటించేవారు. మా స్వకీయులందరికీ వేరే మతంలో ప్రవేశించే అవకాశాలు లేవు. ఇస్లాము సిద్ధాంతాల పునాదులు స్థిరంగా మాతో నిలిచి ఉండేవి.

నా యీ సాక్ష్యము దేవుడు నన్ను మార్చుకొని నా ద్వారా క్రీస్తే సత్యము, మార్గము జీవమని స్పష్టంగా బోధించి నా ద్వారా ఈ సాక్ష్యము ప్రత్యేక్షంగా అనేకులకు మేలు కలుగుటకై నన్ను నిలబెట్టారని నా దృఢ విశ్వాసము.

**కల ద్వారా క్రీస్తు వెలుగైయున్నాడని తెలియజేయుట :**

నాకు బాల్యంలో తరచుగా ఒక కల వస్తూ ఉండేది. నేను మక్కా పుణ్యక్షేత్రము దర్శించుటకు వెళ్ళగా సింహ ద్వారంలో ప్రవేశించు సమయంలో ఆకస్మత్తుగా ఒక వ్యక్తి గొప్ప వింత దివ్య కాంతితో ప్రకాశించుచుండగా నేను లోపలికి వెళ్తుండగా అడ్డగించాడు. అనేక సార్లు అదే రీతిగా లోపలికి వెళ్ళి మక్కా ముస్లిం వారి పుణ్యక్షేత్రము గనుక ఆరాధించుట ఆటంకము కలిగించే వ్యక్తి ముఖము స్పష్టంగా చూడదలిచాను గాని ఆ కాంతి తేజస్సుతో నేను గుర్తించలేదు

ఆ సంఘటనల ద్వారా నేను మరెన్నో ఉపవాసములు చేసాను. వెలుగైన క్రీస్తే ఆ వ్యక్తి అని క్రీస్తు వెలుగు అనే పేరు గల వాడని నాకెవరు తెలుపలేదు. క్రమంగా నమాజు చేయుచు ఉపవాసాలు ఎక్కువ చేస్తూ మనస్సులో ఆరాటాన్ని తగ్గించాలని ప్రయత్నించే దానిని మరి ఏ దేవుళ్ళకు లొంగరాదని తలంచేదాన్ని కాని నా ప్రభువు నన్ను తన కొరకూ సాక్షిగా ఉండుటకు ఎన్నుకొని ప్రత్యేకించుకున్నారని నా పట్ల ప్రత్యేక ప్రణాళిక కలిగియున్నారని తరువాత గ్రహించాను. ఇస్లాము ధర్మాలాధారంగా మంచి క్రియలు అనగా ధానధర్మాలు చేస్తే దీవించే అల్లా తప్పులు చేస్తే క్షమించగలరు గనుక తప్పించుకోగలమని నమ్మాను. విధ్యాభ్యాసము పూర్తి చేసిన తరువాత క్రైస్తవ మతానికి చెందిన శ్రీధర్‌ను క్రైస్తవ వివాహము చేసికొనే అవకాశము కలిగింది. ఆచారానికే శ్రీధర్‌పై ప్రేమ గౌరవము వల్ల స్వీకరించగలిగాను గాని నా హృదయములో క్రీస్తు లేడు. దేవుడే వివాహ వ్యవస్థ నిర్ణయించగలరని పరలోకంలోనే స్థిరపరచినపుడు భూలోకములో జరుగునని నమ్మాను.

**అమెరికా ప్రవేశము, సత్యాన్వేషణ :**

నా తల్లిదండ్రులు నేను క్రైస్తవమతానికి చెందిన భర్తను ఎన్నుకొని స్వీకరించుట వల్ల అవాక్కయ్యారు. ఎలా జరిగిందో నాకే ఆశ్చర్యం కలిగింది. దేవుడే నాకీ ప్రణాళిక ప్రకారము నిర్ణయించిన కుటుంబ జీవితం బట్టి దేవుడే చేసాడని నమ్మాను. అమెరికాలో ఇద్దరము చేరి క్రొత్త జీవితాన్ని ఆరంభించాము. ఎవరి మతం వారిది, ఆయన క్రీస్తును నమ్మి ఆదివారం క్రమంగా చర్చికి వెళ్ళేవారు. నేను మాత్రము నమాజు చేసుకొనుట అల్లాను గౌరవిస్తూ ఉపవాసములు మానలేదు. నా మట్టుకు నేను నా భర్తను ఇస్లాము విశ్వాసిగా మార్చాలని తీవ్రంగా ప్రయత్నించి కృషి చేసాను. నా సన్నిహితులు ఇస్లాం భక్తిలో నన్ను ప్రోత్సహించి నీ భర్తను ఇస్లాం మతస్తుడుగా మార్చితే దీవెన వస్తుందని చెప్పారు.

దేవుడు భక్తుల మనవులు వింటాడు గనుక నా కోరిక నేరవేర్చునని నమ్మాను

అల్లా, నేను రెండు పడవలపై కాళ్ళు ఉంచలేను గనుక ఒకే విశ్వాసంలో ఉండాలంటే నావిశ్వాసములో ఇస్లాము భక్తునిగా నా భర్త మారాలి. అని కోరాను. ఈ ఆలోచనలతో కొన్ని సంవత్సరములు గడిచాయి. నా మనస్సులో తెలియని వేదన దాగి ఉండేది. నేనునమ్మిన అల్లా నాకు జవాబు ఇవ్వడంలేదని దిగులుగా ఉన్ననూ నిరీక్షణతో ఎక్కువగా ఖురాను చదివేదాన్ని. ఉద్యోగం చేస్తూ కూడ ఉపవాసములు మానలేదు. ప్రప్రథమంగా మాకు ఒక పాప పుట్టింది మా పాపను రెండు మతాలలో ఏ మతానికి ప్రాధాన్యత ఇచ్చి పెంచాలో కలవరంగా ఉండేది. నా పద్ధతిలోనే పెంచసాగాను.

అల్లా దేవుడని నేర్పుతూ నా భర్తను ప్రశ్నించుటకు ఆరంభించాను. శ్రీధర్ నీ విశ్వాసము ఏమి? నా ముస్లిం మతం గురించి ఆలోచించరాదా? బాల్యం నుండి నా భర్తలో ఉన్న విశ్వాసాన్ని కదిలించాలని విశ్వ ప్రయత్నాలు చేసాను. నా భర్త జవాబు చాలా సూటిగా ధృఢంగా ఉంది. నేను నమ్మిన క్రీస్తు మాట్లాడే దేవుడు జీవము గలవాడు. ప్రార్థనలకు

జవాబిస్తాడు. ఈ రీతిగా మా చర్చ కొనసాగేది. నాకు తెలియని సత్యం ఏదనగా అసాధ్యమైన విషయము ఏదనగా మాట్లాడే దేవుడు అని ఎప్పుడు వినలేదు. ప్రార్థనలకు నిజంగా జవాబిస్తాడా? అని తలస్తున్నాను. నాకు జవాబు ఎందుకు రాలేదు. సామాన్యంగా భిన్నాభిప్రాయాలు గల ఇద్దరు వ్యక్తులలో ఏకత్వము లోపించగా ప్రశాంతంగా ఒకరికొకరు ఏకాంతంగా కూర్చుని ఒక అభిప్రాయానికి రావడము ఎందువలన అనగా యేసయ్యా మాత్రమే అని తలంచాను. క్రీస్తును ఖురానులో ఒక ప్రవక్త అని గౌరవించేదాన్ని అల్లా మాత్రమే దేవుడని నమాజు క్రమంగా చేసేదాన్ని నా భర్త నమ్మకములో క్రీస్తే దేవుడు మాట్లాడుటకు శక్తిమంతుడని విన్న తరువాత ఆ క్రీస్తును ప్రార్థించి తగిన జవాబు పొందాలని నిర్ణచించుకొన్నాను. నేను అడిగినపుడు తగిన జవాబు రానిచో నేను ఇస్లాము మతంలో అల్లానే నమ్మాలని భర్తను ఒప్పించాలని తలంచాను. ఒక ప్రక్క అల్లాను సేవిస్తూ మరో ప్రక్క మహమ్మద్ ప్రవక్త అయితే క్రీస్తు దేవుడు అగునో కాదో అని తలంచి క్రీస్తును ప్రార్థించుటకు ఆరంభించాను.

"ప్రభువా నేను ఏ సత్యమును అనుసరించాలో నా భర్తతో తెలుపండి అని పదే పదే ప్రార్థించాను. యేసయ్య చర్చిలో ఉంటారని క్రైస్తవుల నమ్మకం గనుక నేను కూడ నా భర్తతో చర్చిలో ఆరాధనలో పాల్గొన్నాను. వేదిక సమీపంలో ప్రభు రాత్రి భోజనం తీసుకొను సమయంలో ఒక ఆదివారం రొట్టె ద్రాక్షరసం తీసుకొను సమయంలో ఒక ఆదివారము రొట్టె, ద్రాక్షరసం సేవించుటకు అనుమతి ఉంది. నమ్మకం లేకున్ననూ పెండ్లి కొరకు చిలకరింపు బాప్తిస్మము తీసుకొన్నాను. ఈ రీతిగా నా విశ్వాస జీవితము మూడు సంవత్సరములు కొనసాగించాను. ఒకరోజు ప్రభువు స్వరము విన్నాను. అది ఆదివారము ప్రభువు రాత్రి భోజనంలో పాల్గొనదలిచాను. వేదిక వద్ద సమీపంలో రొట్టె ద్రాక్షరసం స్వీకరించు సమయంలో నీవు నిజమగు సత్యాన్ని తెలుసుకొన వలసినది నీ భర్త తెలుసుకోవాలని ఆశిస్తున్నావు. ఈ మాటలు స్పష్టంగా విన్నాను. ఆ సమయంలో అందరు ప్రార్థనలో ఉన్నారు. నేను అవాక్కయ్యాను.

నేను తెలుకొనవలసిన సత్యము ఏమి? చెప్పినది ఎవరు? అని ఆలోచించుచుటకు ఆరంభించాను. ఇదే ఆలోచనలలో ఇల్లు చేరాను. ఈ మాటలు నా చెవిలో మారు మ్రోగుటకారంభించినవి. ఇల్లు చేరిన తరువాత యాధృచ్ఛికంగా గోడపై ఉన్న తెలుగు క్యాలెండరుపై నా దృష్టి పడింది. నేను ముస్లిముగా బాల్యం నుండి హిందీ ఉర్దూ ఇంగ్లీష్ చదువగలిగి వ్రాయగలిగే సామర్థ్యం పొందాను. తెలుగులో అఆలు కూడ రావు.

**"శాశ్వతమైన ప్రేమతో నేను నిన్ను ప్రేమించుచున్నాను గనుక విడువక నీ యెడల కృప చూపుచున్నాను" యిర్మియా 31:3**

తాత్కాలికంగా ప్రేమించే ప్రజలను చూచాను గాని, సూటిగా శాశ్వత కాలము ప్రేమించే దేవుడే నాతో స్వయంగా మాట్లాడి, అద్భుతంగా తెలుగులో మాటలు గ్రహించే సామర్థ్యత

ఇచ్చారని నమ్మాను. విడువక కృప చూపు దేవునిని సత్యము ఎలా ఉంది ఆయననే ప్రార్థించాలని నా మనస్సులో స్థిరంగా నమ్మిక కలిగి ఆయననే వెంబడించాలనే ఆశ కలిగింది. అది పరిశుద్ధాత్మ నడిపింపు అని తరువాత తెలుసుకోగలిగాను. నేను ఎన్నడు తెలుగు క్యాలెండరులో వాక్యాలను చూడలేదు కాని ఆ రోజు అసంకల్పిత ప్రతీకార చర్యగా చూడడము, చదవడం నాకు చాలా ఆశ్చర్యంగా తోచి వెంటనే నా భర్తను పిలిచి చదువుట గమనించిన నా భర్త ఈ మాట బైబిలులో ఉందని తెలిపారు. అది యిర్మియా పుస్తకములో ఉందని నాకు తెలియదు ఆ రోజు క్రొత్తగా దేవుని స్వరాన్ని వినుటతో పాటు నాకు తెలియని భాష అయిన తెలుగులో బైబిలు వాగ్ధానము చదివిన అనుభవం మరుపురానిదిగా నిలిచింది. నిజంగా ఆ మాటల సారాంశము నా హృదయమును తాకింది. ఎంతో గొప్ప ఆదరణతో నిండిన మాటలు బైబిలులో ఉంటాయా అని ఆ యేసయ్యను సూటిగా ప్రార్ధన చేసి సత్యాన్ని గురించి సదవగాహన కలిగి ఆక్రీస్తును గురించి తెలుసుకొనదలిచాను.

నాలో చెలరేగిన అలజడి నా భర్తకు తెలిపి కలవరము కలిగించాలని అనుకోలేదు గాని మౌనంగా ఉండిపోయాను. నా తల్లిదండ్రులకు కూడ క్రీస్తు స్వరము విన్నానని తెలుపలేదు. నా స్నేహితులకు, స్వకీయులకు నా అనుభవాలు చెప్పినా నమ్మరని నాకు తెలుసు. నాలో మరొక క్రొత్త ఆలోచన కలిగింది. క్రీస్తును ప్రేమిస్తే అల్లాకు కోపం వస్తుందని సందేహము కలిగింది. ఈ విభిన్న ఆలోచనలు ఆంతర్యంలో అగ్ని రేగిన రీతిగా దహించసాగాయి. నా సృష్టికర్త నాతో మాట్లాడినపుడు ఆయన ఎవరో ఆయన గురించి తెలుసుకొనవలసిన ఆరాటము కలిగినందున ప్రతి ఆదివారము క్రమంగా  నా భర్తతో కలిసి సంఘ ఆరాధనలో పాల్గోనుటకు ఆరంభించాను. నా భర్త సన్నిహితులు కొందరు మంచి విశ్వాసులు గనుక వారి సహవాసంలో నాకు ఆత్మీయంగా మేలు కలిగింది. ఎన్నో తెలియని విషయములు గ్రహించగా విశ్వాసము కలిగింది.

ఒక సారి సహవాసంలో క్రీస్తును గూర్చిన పాఠములు వివరణలో మత్తయి సువార్తలో “అడుగుడి మీకియ్యబడును, తట్టుడి, మీకు తీయబడును, వెదకుడి, మీకు దొరకును” వాక్యము నా ప్రశ్నలకు జవాబు ఇచ్చేది. క్రీస్తే నాతో మాట్లాడుతున్నట్టు అనుభవం కలిగేది. ఇంత స్పష్టంగా ప్రేమతో నాతో మాట్లాడు దేవుడు మనకున్నాడా అని చాలా ఆశ్చర్యపడేదాన్ని. క్రీస్తే నిజమైన దేవుడని మార్గము, సత్యము, జీవము ఆయనే అని నమ్మాను. క్రీస్తు నామమంలో ప్రార్థించుటకు ఆరంభించాను. ప్రభువా నీవు నన్ను ప్రేమిస్తున్నావు. శాశ్వతమైన ప్రేమ నాపై నీకు ఉన్నదని గ్రహిస్తున్నాను. అయిననూ ఈ సత్యాలు నమ్మానని నన్ను నేను స్థిరంగా ఇతరులతో విశ్వాసాన్ని పంచుకోవాలంటే కొంత ఆధారముకై దర్శనము గాని ప్రభుని స్వరము గాని వినాలని ఒక అనుభవం గాని కావాలని ప్రభుని ప్రార్థించాను.

అల్లాను ఎంతో కాలము నమాజులు ఉపవాసములు చేసినను దర్శనములు లేవు గనుక క్రీస్తును నమ్మి వెంబడించాలనే కోరికతో ప్రార్థన కొనసాగించాను. ప్రభువా నన్నెందుకు

పిలిచావు. ఎన్నోసారులు దైవజనులు ప్రత్యేకించబడిన జనాంగము ఎన్నుకొనబడిన ప్రజలు అని అంటున్నారు. నేను ముస్లిము నుండి క్రైస్తవ విశ్వాసంలో ఉండుటకు నిశ్చయించుకొన్నాను గనుక నన్ను పిలిచిన అనుభవంలో ధృఢంగా స్థిరపరచు అని అడిగాను.

ప్రభువు మరలా వాక్యము ద్వారా నన్ను స్థిరపరచినారు.

**"నేను నా గొఱ్ఱెలను ఎరుగుదును. నా గొఱ్ఱెలు నన్ను ఎరుగును మరియు గొఱ్ఱెల కొరకు నా ప్రాణము పెట్టుచున్నాను. నా దొడ్డివి కానివి వేరే గొఱ్ఱెలునాకు కలవు వాటిని కూడ నేను తోడుకొని రావలెను. అవి నా స్వరము వినును. అప్పుడు మంద ఒక్కటియు గొఱ్ఱెల కాపరి ఒక్కడు అగును." యోహాను 10:10, 16**

నేను గొఱ్ఱెలలో ఒకనిగా ఆయన స్వరం వింటున్నాననియు, ఆయనే నా మంచి కాపరి అని గుర్తించాను. ఆ స్వరముతో తెలిపిన మాటలు బైబిలులో గుర్తించగలిగాను. వేరే గుంపులో గొఱ్ఱెలు కూడ దేవునిని వెంబడిస్తాయని తెలుసుకొన్నాను.

**"గర్భములో నేను నిన్ను రూపింపక మునుపే నిన్ను ఎరిగితిని. నీవు గర్భము నుండి బయలుపడకమునుపే నిన్ను ప్రతిష్ఠించితిని. జనములకు ప్రవక్తగా నిన్ను నియమించితిని. యిర్మియా 1:5**

ఈ మాటలు అర్థమైన తరువాత మరికొన్ని విషయములు నేర్పించారు.

"నీకు బాల్యములో దైవాన్వేషణ రాదు. తల్లిదండ్రులు వారి విశ్వాసంతో పెంచుతారు. సరియైన పరిస్థితులలో సత్యాన్వేషణకు అనుకూలము కాదు గాని తగిన యుక్త వయసులో నీకు నీవుగా అవగాహనతో సత్యమైన దేవుడెవరు? అని తెలుసుకొనగల జ్ఞానవగాహన కలిగినపుడే గ్రహించగలవు.

నీవు తల్లి గర్భములో ఉన్నప్పుడే నిన్ను ఎరుగుదును. నీవు గ్రహించు వరకు నీ మరణ పర్యంతము నిన్ను వెంబడించి పిలుస్తూనే ఉంటాను. ప్రేమతో నాకు గ్రహింపు కలిగించారు. నేను ఈ సత్యాలన్నీ వివరంగా నమ్మాను. బలహీన పరిస్థితులలో విశ్వాస జీవితం నుండి తొలగిపోగలనని ప్రభువు బాల్యము నుండి తరచుగా కనిపించిన మక్కా దర్శనము జ్ఞాపకము చేసారు. మక్కా పుణ్యక్షేత్రానికి ప్రవేశించనీయకుండ వెలుగుగా నింపబడిన వ్యక్తి నన్ను ఆటంకపరచినది యేసేనని నేనే ఆ రక్షకుడనని తెలిపారు.

**"నేను లోకమునకు వెలుగును నన్ను వెంబడించువాడు చీకటిలో నడువక జీవపు వెలుగు కలిగి ఉండునని వారితో చెప్పెను".**

ఆయన వైపు తిరిగి వెంబడించిన వారికి నిత్య జీవమిస్తాను అన్నారు. మార్గము, సత్యము, జీవము యేసేనని ఏనాడు వదులుకోలేదు. దేవుని రాజ్యాన్ని పొందుకోవాలంటే కొన్ని వదులుకోవాలి అనే ధైర్యమిచ్చారు. నాలో కలిగిన నమ్మికను బట్టి స్వకీయులు ముఖ్యంగా తల్లిదండ్రులు, స్నేహితులు నాకు దూరము కావచ్చు. వీరిని వదులు కొను పరిస్థితిలో విలువైన సత్యాన్ని నేను స్వీకరించగలిగాను అనే నిశ్చయత నిబ్బరాన్ని పొందాను. నేను నమ్మిన క్రొత్త

విశ్వాసమును బట్టి ఇస్లాము మతాన్ని ఎందుకు వదిలిపెట్టావని నా వాళ్ళు ప్రశ్నిస్తే నేనేమి జవాబు చెప్పాలో ప్రార్థించి మాట్లాడాలని ముందుగానే నిర్ణయించుకొన్నాను.

గతంలో తెలియని జీవిత సత్యాలు అమూల్య మర్మములు తెలిసినందున నా హృదయంలో చాలా ఆనందించాను. ఆయనలో ఆనందించుటలో బలాన్ని పొందాను. అర్థము కాని ప్రశ్నలు మనస్సులో చెలరేగినపుడు ఖురానులో కూడా బైబిలును సంప్రదించాలనే మాట కూడ ఉందని నాకు తెలుసును. ఆ మాట ఆధారంగా యేసు చెప్పిన మాటలను శ్రద్ధగా తెలుసుకొని నమ్మాను. అందులోనున్న గొప్ప సత్యమేదనగా రక్షణ క్రీస్తులోనే ఉంది. అమెరికాకు వెళ్ళినది 2008 వ సంవత్సరము నుండి 2010 సంవత్సరము వరకు 3 సంవత్సరములు మానసిక క్షోభ తరువాత స్థిరమైన క్రీస్తు విశ్వాసిగా ఇస్లాము మతాన్ని పూర్తిగా వదిలి ప్రభువు ప్రేమలో కొనసాగాను. 2009 ఈస్టరు రోజున నీటి బాప్తిస్మము తీసుకొన్నాను. నా భవిష్యత్తు క్రీస్తుతో ఆనందంగా కొనసాగుతుందని నమ్మాను. క్రీస్తు దేవుడు కాగల జనులు ధన్యులు.

**"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను" యోహాను 3:16**

నమ్మిన వారికి నిత్య జీవమిస్తాడు. గతంలో ఇస్లాము మతంలో నమ్మిక ఆధారంగా మంచి పనులు చేస్తే అల్లా తన కృపతో స్వీకరిస్తాడని తలంచేదాన్ని కాని క్రీస్తు అందించే నిత్య జీవము గొప్ప ఆధిక్యత గలది. ఆ వాగ్ధానములో నిరీక్షణ ఉంది. నిత్య జీవము కొరకు నన్ను సిద్ధపరచుచున్నారని సత్యము గ్రహించాక ఇస్లాములో తెలుసుకొన్న సత్యాల కన్నా మరెక్కువ గొప్ప సత్యాల విలువ గ్రహించాక ఎందుకు నమ్ముకోకూడదని నన్ను నేను ధైర్యపరచుకున్నాను

**"పరలోక రాజ్యము మంచి ముత్యములు కొనవెదకుచున్న వర్తకుని పోలియున్నది. అతడు అమూల్యమైన ఒక ముత్యమును కనుగొని పోయి తనకు కలిగినదంతయు అమ్మి దానిని కొనును" మత్తయి 13:45**

అందువలన దేవుని రాజ్యము చాలా విలువైనదని నమ్మాను. ఈ సత్యమును అనుసరించుట వలన వదులుకున్నవన్నీ బాధకరమైనవైనను సహించాను. నాలో నిజమైన శాంతి ఆనందం ఉండుట నాకే ఆశ్చర్యం కలిగించేది. నేను అనుకున్నవన్ని జరిగిననూ, జరుగకపోయిననూ దిగులు చింత నా దరి చేరలేదు ఏదైనా పొరపాటు చేసానా అనే సంశయము రాలేదు. అల్లాను వదిలినందుకు కొన్ని శ్రమలు ఎదుర్కొన్నాను. శ్రమలో దేవుడే నాకు అతి సన్నిహితుడుగా నిలిచాడు. తల్లి తండ్రి నన్ను విడచినను యెహోవా నన్ను చేరదీయుననియు దేవుడొక్కడే ఆదరించువాడని నమ్మాను. దేవుని స్వకీయ సంపాద్యముగా నన్ను సంపాదించుకొన్నారు. అందరూ నేను పొందిన అనుభవం పొందాలని నా కోరిక. మంచి కాపరిని రక్షకునిగా అంగీకరించి నిత్య జీవాన్ని క్రీస్తు మాత్రమే ప్రసాదించగలరని ధృఢంగా నావారు నమ్మాలని నా తపన. ఈ సత్యాలన్నీ చెప్పి నమ్మించాలని ఆశించిననూ నా తల్లిదండ్రులు నమ్మరని బాధ. నా భర్తకు మాత్రము నాలో వచ్చిన మార్పును చూచి

చెప్పనశక్యమైన ఆనందంలో ఉప్పొంగిపోయేవారు. నా భర్త నా కోసం ప్రార్థన చేశారు గనుక నాలో మార్పు జరిగిందని నా నమ్మకం. దేవునికే సదా కోట్లాది వందనములు చెల్లించుటకు ఎల్లప్పుడు ఇష్టపడుతాను.

ఈ నా సాక్ష్యము అనేకులకు ఆత్మీయ మేలుకొలుపుగా ఉండాలని, దీని వలన దేవుడే మహిమ పొందాలని నిరంతర ప్రార్థన అయి ఉన్నది. నేను ఎంతో ఆనందంగా ఒక క్రీస్తు బిడ్డగా జీవించు వార్త తెలిసికొనిన నా తల్లిదండ్రులు చాలా బాధపడ్డారు. ఎందుకిలా చేసావని గద్దించి నాతో మాట్లాడటం మాని వేసారు. నా నమ్మికను బట్టి చాలా విషయాలు త్యాగం చేయవలసి వచ్చింది. బైబిలులో వ్రాయబడిన గ్రుడ్డివాని స్వస్థతను బట్టి పుట్టు గ్రుడ్డివాడికి కళ్ళు ఇచ్చాడని దేవునినిస్తుతించుటకు బదులుగా అతనిని వెలివేసి అంగీకరించలేదు. నేను కూడ క్రీస్తు శక్తిని ఎరుగనందున గ్రుడ్డివాడితో సమానంగా ఆత్మీయంగా అంధత్వంలో ఉన్న నేను సత్యమును తెలుసుకొనే కనువిప్పు కలిగింది.

ప్రభువు మరొక సారి నాకు బోధించిన సత్యమేమనగా “అమ్మా నీవు సత్యాన్ని తెలిసికొన్నావు నేను వెలుగైయున్నానని నీవు చూచావు గాని ఎందరో చూడలేని వారిగా అంధకారంలో ఉన్నారు. చాలా నిరుత్సాహ స్థితిలో వెలుగును కనుగొన్నావు. గ్రుడ్డివానికి చూపు కలిగినపుడు పొందు ఆనందము నీ వలె అందరూ పొందునట్లు నీవు సాక్ష్యము చెప్పాలి. ప్రార్థించాలి అని తెలిపారు. ఆ భావాలన్ని లుదియా వలె హృదయములో భద్రపరచుకొని దేవుని బిడ్డగా సీయోను కుమార్తెగా జీవించుటకారంభించాను. యూదా పత్రికలో ఉన్న రీతిగా అగ్నిలో నుండి బయటకు లాగి రక్షించు బాధ్యత నాపై ఉన్నదని గ్రహించాను. కండ్లుండి చూడలేనివారెందరో ఉన్నారు. ఒక క్రీస్తు కొరకై జీవించాలని ధృఢ నిశ్చయము చేసికొన్నాను. నా జీవితం ద్వారా కేవలము దేవునిని మహిమ పరచాలి అదే నా ఆకాంక్ష చివరిగా నా జీవితంలో ఎదుర్కొన్న గొప్ప శోధన శ్రమను గూర్చి తెలుపుటకు ఆశిస్తున్నాను.

అది 2014వ సంవత్సరము కాలులో చిన్న నొప్పి కలిగి నా వెనుక భాగము చేరి నేను కూర్చొనలేక నడువలేక చాలా శ్రమపడేదాన్ని. విపరీతమైన బాధతో విలవిలలాడుటను బట్టి కొన్ని వారాలు మంచము దిగలేని స్థితి కలిగింది. మూడు నెలలుగా జీతము లేని ఆర్థిక లేమి కలిగింది. నా మొదటి సంతానమైన పాపకు 6 నెలల వయసు గనుక పాప వలన నా సంరక్షణ భారము నా భర్తపై పడింది. ఇంటిపని, పాప పని, నా పనితో సతమతమయ్యేవారు. ఉద్యోగము మానవలసివచ్చింది. నా భర్తకు తగిన గొప్ప మనస్సు, ప్రేమ ఓర్పు ప్రభువే ఇచ్చారు. వైద్య పరిక్షలలో నా వెన్నెముకకు ఆపరేషన్ అవసరము అన్నారు. నొప్పి విపరీతంగా బాధించగా సహించలేకపోయేదాన్ని. నా జీవిత పరుగును కొనసాగించాలంటే కేవలము విశ్వాసమును దృఢపరచుకొని క్రీస్తు వైపు చూచుట చాలా అవసరమని గ్రహించాను. ప్రార్థనా ప్రభావము ద్వారా, ఆపరేషన్ ద్వారా తిరిగినడువగలననే ఆశ నాలో ఉండేది. నా సన్నిహితులు స్నేహితులు నీవు ఆపరేషన్ వలన చాలా శ్రమను ఎదుర్కోవాలి. నీవే ఈ విశ్వాస పరీక్షలో

విజయం సాధించాలి నిబ్బరంగా ఉండు అన్నారు.

**"ప్రభువా నీ కట్టడలను నేర్చుకొనుటకు శ్రమనొందుట మేలాయెను" కీర్తన 119:71**

వాక్యము ద్వారా ప్రభువు నన్ను ఎక్కలేని కొండ ఎక్కించి క్రొత్త విధమైన విశ్వాసమును మెరుగుపెట్టుటకు ఆశించుచున్నారని స్పష్టంగా గ్రహించి ఓర్పుతో కనిపెట్టాను. నేను భరించలేని నొప్పివలన నా విశ్వాసం సడలిపోవునన్న సంశయము కలిగేది. ప్రతి పరిస్థితిలో తగిన జవాబు ఇవ్వగల ఏకైక ఆధారము బైబిలు వాగ్దానమే కద!

వాక్యభాగములో సారాంశము నాకు ఊరట కలిగించింది.

"నా సన్నిధిలో నిలిచి నమ్మకంతో స్థిరత కలిగి ఉండాలి అన్ని సమయము లలో కృతజ్ఞత కలిగి నాపై సంపూర్ణంగా ఆధారపడాలి జీవించాలి మంచి ధైర్యము కలిగి యేసువైపు చూచుచూ సాగిపోయాను.

**"ఆయన నా కాళ్ళు జింక కాళ్ళవలే చేయుచున్నాడు. ఎత్తైన స్థలముల మీద నన్ను నిలుపుచున్నాడు" కీర్తన 18:33**

**"మన అతిక్రమములను బట్టి అతడు గాయపరచబడెను మన దోషములను బట్టి నలుగగొట్టబడెను" యెషయా 53:5** నేను వినయంతో ఆయన పాదములు చేరి ప్రార్థించేదానిని అదే నాకు కావలసిన ఓదార్పు ఇస్తుంది.

ప్రభువా నా పొరపాట్లు క్షమించండి. నా శ్రమను భరించుటకు తగిన విశ్వాసాన్ని ఓర్పును ప్రసాదించండి. ఈ బాధలన్నీ సంతోషంగా భరించే శక్తి ఇవ్వండి. నేను ఈ పరిస్థితులలో నీ నామాన్ని మహిమపరచే కృప నివ్వండి. ఆమెన్. వాగ్ధానాలన్ని నమ్ముటకు ఆరంభించాను.

**"యెహోవా కొరకు ఎదురుచూచువారు నూతన బలము పొందుదురు. వారు పక్షిరాజు వలె రెక్కలు చాపి పైకి ఎగురుదురు. అలయక పరుగెత్తుదురు సొమ్మసిల్లక నడిచిపోవుదురు." యెషయా 40:31**

దేవుని కొరకు ఎదురు చూచుటలో గొప్ప శక్తి లభిస్తుంది. ఈ వాక్య భాగము నాకు అధిక బలము కలిగించింది.

2015 మార్చి 4వ తేది నా వెన్నెముకకు ఆపరేషన్ చేయుటకు ఆరంభించారు. ఆపరేషన్ సమయంలో నా భర్త విలువైన ప్రేమను చూపి సపర్యలు చేసారు. దేవుడు మంచి భర్తను ఇచ్చినందుకు చాలా స్తుతించాను. ఆపరేషన్ తరువాత నేను సరిగా నడచుటకు ఆరంభించాను. నా నొప్పి తగ్గింది లేచి నడుచుటకు కృప చూపిన క్రీస్తు అద్భుత స్వస్థతకై దేవునిని స్తుతించి ఘనపరిచాను. నా హృదయములో ఆయనను పూర్ణ ఆత్మతో, పూర్ణ హృదయము తో ప్రేమించుటకారంభించాను. ప్రేమ కృతజ్ఞతతో నా హృదయము పొంగి పోయింది. దైవ వాక్యమును స్వతంత్రించుకొన్నాను.

**"కాబట్టి, అన్యజనులారా, ఆయనను కొనియాడుడి, యెహోవాను స్తుతించుడి. ఆయన నిరంతరము స్తుతికి అర్హుడు" కీర్తన 117:2**

నా ఈ అనుభవాలను బట్టి దేవుడు కొన్ని సార్లు కఠినమైన క్లిష్ట పోరాటాలు యుద్ధాలనెదుర్కొనే అవకాశములను ఎవరికిస్తాడో తెలుసునా? కేవలము క్రీస్తు కొరకు నిలిచే సైనికులమైన మనకు బలమైన రీతిగా సమస్యలనెదుర్కొన గలిగి పోరాటాలు సలిపి విజేతలగుదురనే సమర్థతను ఇచ్చి సంతోషపెట్టగలరు.

గతంలో క్రీసు నెరుగని స్థితిలో ఉండగా నా వివాహము క్రైస్తవ యువకునితో జరుగుట నిర్ణయించి, ఆయన కృప వల్ల, నా భర్త ప్రార్థన వల్ల నేను నా భర్తను ముస్లింగా మార్చాలని ఆశిస్తే నా భర్త నన్ను సత్యం తెలుసుకోమని స్వరముతో మాట్లాడి నన్ను క్రీస్తు తన బిడ్డగా మార్చుకొన్నారు. అందరూ దూరమై ఒంటరి పోరాటంలో నలిగిపోయిన స్థితిలో క్రీస్తు వాక్యం ద్వారా బలపరిచారు. మంచి వ్యక్తులతో పరిచయం కలిగించారు. అధినేతలతో పరిచయమైనందున నా సాక్ష్యము ఆడియో రికార్డింగ్ చేయబడింది. సాక్ష్యాల సేకరణ ద్వారా గ్రేస్ ఆంటీ గారు నా సాక్ష్యము మీకు పరిచయం చేయుటకు నా జీవితంలో ప్రభువు నిర్ణయించిన గొప్ప భాగ్యమని తలస్తూ చదువుచున్న

మీకు ఆత్మీయ బలాన్ని దేవుడు అందించును గాక! ఆమెన్

# 9. నామాకార్థ క్రైస్తవ్యం కాక ఉజ్జీవంతో ఆత్మాభిషేకం నిండిన జీవితమిచ్చిన క్రీస్తు నా కాపరి.

**శ్రీమతి సుధ, గుంటూరు జిల్లా**

**"మీలో ఎవరికైననూ జ్ఞానము కొదువగా ఉన్న యెడల అతడు దేవుని అడుగవలెను అప్పుడది అతనికి అనుగ్రహించబడును. ఆయన ఎవనిని గద్దింపక అందరికి ధారళముగా దయచేయువాడు". యాకోబు 1:5**



యేసు క్రీస్తు నామంలో మీకు శుభములు!

నా సాక్ష్యము వివరించుటకు ముందుగా నా కిష్టమైన పాటలో భావం వివరిస్తాను. "నా ప్రాణ ప్రియుడు యేసురాజు నాకు జీవజల మిచ్చెను నా జీవమే మార్చెను ఘన సాక్షిగా నన్ను మార్చెను. నీవే లేని జీవితము వ్యర్థము. నన్ను తన బిడ్డగా మార్చెను. అపరాధిని, ఘోరపాపినని నను విడువని దేవుడు, నను మరువని దేవుడు నా స్థితిని చూచి నా దరి చేరి, నా గతిని మార్చారు. ఘనసాక్షిగా నిలిపారు. నా జీవితాన్ని నూతన పర్చి స్తుతి పాత్రగా మార్చారు. తన స్వజనులలో తన నామము ప్రకటించుటకే నా స్థితిని చూచి నా దరి చేరి ఘనసాక్షిగా మార్చారు. దేవునికే స్తుతి మహిమ కలుగును గాక.

నా పేరు సుధారాణి మా నివాసము గుంటూరు. నేను బాల్యము నుండి లూథరన్ సంఘ సభ్యురాలిని. తాతయ్య, అమ్మ నాన్న గార్లతో క్రమమైన కుటుంబ ఆరాధనలతో భక్తిగా నా జీవితాన్ని గడిపాను. దేవుడు శక్తిగలవాడని అద్భుతాలు చేయువాడని, ఆయనను ఆశ్రయించువారికి గొప్ప కాపరిగా ఉండి ఆత్మతో నడిపించేవాడని అనుభవం నాకేమాత్రము తెలియకుండా చాలా కాలము గడిపాను. హిందువులు వారి దేవుళ్ళను, ముస్లింలు అల్లాను, క్రైస్తవులు క్రీస్తును ఆచారముగా క్రమము పాటిస్తారని నమ్మాను. కేవలము నామాకార్థ క్రైస్తవురాలిగా జీవించాను.

మొదటిగా నా తల్లి బాల్యము నుండి విశ్వాస జీవితాన్ని అలవరచుకొన్నాను. దేవుడు సర్వశక్తిమంతుడని, రాజమ్మగారనే దైవజనురాలి ద్వారా తెలిసికోగలిగాను. నేను డిగ్రిలో ఉన్నప్పుడు అనారోగ్యం వాటిల్లగా రాజమ్మగారికి స్వస్థత వరమున్నదని తెలిసికొని ఆమెను దర్శించాము. ఆమె పేదరాలు చిన్న ఇంటిలో ఉండేది. ఆమె తాటి ఆకుల చాపపై నన్ను

కూర్చొబెట్టి కొబ్బరి నూనె తీసి యేసు నామములో ప్రార్థన చేసి నాకు రాసింది. దేవునిలో శక్తి ఉందని నాకు కలిగిన స్వస్థత ఆదారంగా నమ్మాను. ఆ రోజుల్లో నాకు చదువు పట్ల ఆసక్తి ఉండేది కాదు నాలో దేవుని పట్ల విశ్వాసము కలిగిన తరువాత జ్ఞానము కొరకు ప్రార్థించి అది పొందుకోవాలని ఆశించి ప్రార్థించుట కారంభించాను. బి.యస్.సి డిగ్రీ దిగ్విజయంగా పూర్తి చేసుకొని పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సులో యం.యస్.సి లో చేరాను. క్రొత్త మనుషులతో క్రొత్త జీవితం ఆరంభించాను.

క్రొత్తగా చేరిన విధ్యార్థులను సీనియర్స్ ఏడ్పించి ఆనందించడం ర్యాగింగు అంటారు. అది తప్పించుకోవాలని, అదే సమయంలో ఉజ్జీవంతో జరిగే ప్రార్థనా సమావేశములు ఇ.యు.ఇ.జి.ఎఫ్ కార్యక్రములలో పాల్గొనుటకు ఆశించాను. వారంతా యవ్వనంలో నున్న గొప్ప విశ్వాసులు అగుట వలన నేను విశ్వాసంలో అభివృద్ధి చెందాను. నాకు జ్ఞాపకం చాలా తక్కువగా ఉండేది. ఏవేవో ప్రశ్నలు అడుగగా అందరూ నవ్వుకొనేవారు. నిజానికి దేవుడు జ్ఞానులను సిగ్గుపరచుటకు వెఱ్ఱివారిని ఎన్నుకుంటారని కొరింథీలో వ్రాయబడింది కద!

“ఏ శరీరియు దేవునియెదుట అతిశయింపబడకుండునట్లు జ్ఞానులను సిగ్గుపరచుటకు లోకములోనుండు వెఱ్ఱివారిని దేవుడు ఏర్పరచుకొని యున్నాడు. బలవంతులైనవారిని సిగ్గుపరచుటకు లోకములో బలహీనులైనవారిని దేవుడు ఏర్పరచుకొని యున్నాడు” 1 కొరింథీ 1:27

ఆ తరువాత 2000 సంవత్సరము వరకు సాధారణ జీవితము గడిపాను. మధ్య తరగతి కుటుంబము గనుక ఆర్థిక సమస్యలు ఉండేవి. యుక్త వయసులో నాకొక లెక్చరర్ గారితో వివాహము అయింది. మేము మా నివాసానికి దగ్గరగా ఉన్న చర్చికి వెళ్ళేవారము. ఆ ప్రార్థనా సమావేశంలో బోధించిన పాస్టరు గారు చెప్పిన వాక్యం నన్ను ఆలోచింపజేసినది.

“మానవుడు దేవుని యొద్ద దొంగిలునా? అయితే మీరు నా యొద్ద దొంగిలితిరి. దేని విషయములో మీ యొద్ద దొంగిలితిమి అని మీరందరు పదియవ భాగమును, ప్రతిష్టార్పణములును ఇయ్యక దొంగిలితిరి. ఈ జనులందరు నా యొద్ద దొంగిలుచునే యున్నారు. నా మందిరములో ఆహారము నుండునట్లు పదియవ భాగమంతయు మీరు నా మందిరములోనికి తీసుకొని రండి. దీని చేసి మీరు నన్ను శోధించిన యెడల నేను ఆకాశపు వాకిండ్లను విప్పి పట్టజాలనంతా విస్తారముగా దీవెనలను కుమ్మరించెదను.

ఈ మాటలన్ని గ్రహించిన తరువాత నా హృదయములో ఆలోచనలన్నీ పాస్టరుగారు చెప్పుచున్నారేమిటని ఆశ్చర్యపడ్డాను. అప్పటికీ నా పర్సులో 200 రూపాయలున్నవి. అది వెంటనే చందా అనగా కానుకగా అర్పించాను. ఆ తరువాత పర్సు చూడగా మరి కొంత సొమ్ము ఉంది. అప్పటిలో నా జీతము అప్పులకు సరిపోయేది. ఎప్పుడయితే 10% దేవునికి అర్పించుట ప్రారంభించానో అప్పుడు చాలా సమృద్ధి లభించింది. దేవుని వాక్య ధ్యానములో ప్రార్థనలో కొనసాగిపోయినను నాకు రక్షణానుభవముందనియు విశ్వాసములో నున్నానని

తలంచేదాన్ని. పరిశుద్ధాత్మ దేవుడు నాలో నుండి వాక్యము ఇతరులకు చెప్పాలని హెచ్చరించుటను ఉపేక్షించాను. ఒక రోజు నేను బస్సులో ఉండగా ఒక స్త్రీ పలుకరించింది. ఆమె యవ్వనస్థురాలు నుదిటిపై బొట్టు పెట్టుకున్నది. నన్ను క్రైస్తవురాలిగా గుర్తించి నన్ను పలుకరించి క్రీస్తు మాటలు ప్రార్థన నాకు చాలా ఇష్టమండి మీరేమైనా నాకు చెప్పగలరా? అని అడిగింది. నాకు వెంటనే లోలోపల మరొక హెచ్చరిక వినిపించింది. జ్ఞానం గురించి యాకోబు పత్రికలో ఉన్న వివరములు బోధించి, జ్ఞానము గురించి సామెతల గ్రంథములో ఎన్నో వాక్యములున్నవి.

"జ్ఞానము ముత్యముల కన్న శ్రేష్టమైనది, విలువగల సొత్తులేవియు దానితో సాటి కావు. ఆలోచన చెప్పుటయు లెస్సయైన జ్ఞానమునిచ్చుటయు నా వశము జ్ఞానాధారము నేనే పరాక్రమము నాదే" సామెతలు 8:11, 14

"జ్ఞానము గలవానికి ఉపదేశము చేయగా వాడు మరింత జ్ఞానము నొందును యెహోవాయందు భయభక్తులు కలిగియుండుటయే జ్ఞానమునకు మూలము పరిశుద్ధ దేవుని గూర్చి తెలివియే వివేచనకు ఆదారము" సామెతలు 8:9,10

జ్ఞానము గురించి బోధించుట ద్వారా నాకు జవాబు లభించింది. నాకు నేనుగా అడిగి వాక్యము బోధించుట కన్నా ఎవరైన నన్ను అడిగినపుడు వాక్య బోధన చేయుటకు నన్ను దేవుడు ఏర్పరచుకున్నాడనే అవగాహన కలిగింది. లూథరన్ చర్చిలో ఉన్నప్పుడు చిలకరింపు బాప్తిస్మము గనుక నీటి బాప్తిస్మము అవసరమని బోధకుల ద్వారా సహ విశ్వాసుల అనుభవముల ద్వారా నీటి బాప్తిస్మము తీసుకొన్నాను. ఆ తరువాత 2007 సం॥ అక్టోబరు 2వ తేది నా స్నేహితురాలు పరిశుద్ధాత్మ నింపుదల కూడికలు ఉన్నవని నన్ను పిలిచింది. నా భర్త దూరముగా ప్రార్థనా సమావేశములకు నన్ను పంపేవారు కాదు. నా స్నేహితురాలు మణిమాల చెప్పినదేమనగా క్రీస్తు కొరకు ఒక్క అడుగు వేస్తే క్రీస్తు మన కొరకు తొమ్మిది ముందుకు అడుగులు వేస్తాడు. నా భర్తను ఒప్పించాలని ఆశించి ప్రార్థన చేసి అడిగాను.

సరే సుధా సెలవు దినము అన్నావు కదా పిల్లలను తీసుకొని వెళ్ళు అన్నాడు. ప్రార్థనా సమావేశములు 2 రోజులు కొనసాగాయి అందరూ పరిశుద్ధాత్మతో బాషలు మాట్లాడు అనుభవం చూస్తు ఇది నిజమా? అని సంశయించాను. రిబ్కా అనే అక్క నాకు పరిచయం అయింది. ఆమె చాలా గొప్ప విశ్వాసీ ఆత్మపూర్ణురాలు ఆమె నా కోసం ప్రార్థన చేసింది. నా ఆత్మీయ జీవితం గురించి ప్రవచనాత్మకంగా చెప్పుటకారంభించింది. ఆమె చాలా సమయం తీసుకొని ప్రార్థన చేస్తుంది. అని తలంచాను, ఏమి ప్రార్థన చేసుంది అని తలంచాను ఆమె నన్ను వాక్యం బోధించమని అడిగింది. నాకేమి తెలియదే అని ఆలోచించసాగాను. కాస్త ఆందోళన చెందాను కానీ ఉదయాన్నే చదివిన తిమోతి పత్రికలో చాలా ముఖ్యాంశాలు ధ్యానం చేశాను. తిమోతిని పౌలు ఏరీతిగా నడిపించాడో గ్రహించి ఆనందించాను. ఆ భావములన్ని జ్ఞాపకము వచ్చినవి. ఆ అంశానికి సంబంధించిన వాక్య భాగములన్ని సేకరించుకున్నాను నా వాక్య

భాగమునకు 15 నిమిషాలు ఇచ్చింది. ప్రార్థించి వేదిక చేరి తిమోతి గురించి తల్లి అమ్మమ్మల పెంపకము, పౌలు బోధనాంశాలు చెప్పుటకు ఆరంభించాను. నేనెంత సేపు చెప్పానో నాకే తెలియదు. భయపడ్డావు గానీ గంట సేపు వివరంగా చక్కగా చెప్పావు సుమా అని రిబ్కా అక్క అభినందించింది. సుమా, నీవు పరిశుద్ధాత్మ అభిషేకాన్ని పొందుకుంటే మరింతగా దేవుడు నిన్ను వాడుకొంటాడు అని ప్రోత్సాహన్నందించింది. అసలు నేను ఈ మీటింగుకు వచ్చిన ఉద్ధేశ్యము పరిశుద్ధాత్మను పొందుకోవాలని ఎందుకు పొందుకోలేకపోతున్నాను? చావే మేలా అని ఒక్క క్షణం ఆలోచించే సమయంలో గొప్ప వింతైన వెలుగు ఆవరించింది. ఆ స్థలం నుండి ఎక్కడికో వెళ్ళిన భావం కలిగింది.

యెహెజ్కేలు 37:1–14 వాక్య భాగం 5వ వచనంలో

"మీరు బ్రతుకునట్లు నేను మీలో జీవాత్మను రప్పించుచున్నాను" యెహెజ్కేలు 37:5

"నేను చూడగా అక్కడ గుమ్మపుకుడి ప్రక్కన నీళ్ళు ఉబికి పారుచుండెనుఆ నీళ్ళ గుండ నడిపించగా ఆ నీళ్ళు చీలమండల లోతు ఉండెను. ఆయన మరీ వెయ్యి మూరలు కొలచి నీళ్ళ గుండ నన్ను నడిపించగా నీళ్ళు మోకాళ్ళ లోతు ఉండెను. ఆయన ఇంకా వెయ్యి మూరలు కొలచి నీళ్ళ గుండ నన్ను నడిపించగా నీళ్ళు మిక్కిలి లోతై నేను దాటలేనంత నది కనబడెను. నన్ను ఆత్మీయముగా బలపర్చుచున్న రిబ్కా అక్క నా ఆత్మీయ జీవితము చీలమండము లోతు ఉన్నదా ఎట్లున్నది ఆలోచించుకో అన్నది. 2008 సం॥లో మరొక మంచి అవకాము లభించింది. అక్టోబరు నెలలో గతంలో ఆత్మ తాకిడి పొందిన స్థలం వెళ్ళాను. నా భర్త కూడ అనుమతి ఇచ్చారు. ఆ ప్రాంతంలో అర్ధరాత్రి 12 గంటల సమయమైంది. అందరు స్తుతించుచున్నారు. నాకు అప్పటికే పడక గది ఇచ్చారు. నేను కూడా వారితో చేరి ప్రార్థించాలని ప్రయత్నించాను. ఏడుపు రాలేదు, ప్రార్థన కూడ రాలేదు. ఇక ప్రార్థించుటకారంభించగానే బాల్యము నుండి నుండి నేను చేసిన చిన్న, చిన్న పొరపాట్లు జ్ఞాపకమునకు వచ్చాయి. జామ కాయల దొంగతనం కూడా చూపించారు. ప్రతి పాపమును ఒప్పుకొని పశ్చాత్తాపముతో ప్రార్థించగలిగాను. ఆ క్షణంలో దవడ కదిలింది నోటి మాట తడబడింది. నత్తిగా మాటలు ఆరంభమయ్యాయి. ఆ తరువాత రోజు ప్రార్థన సేవకై విచ్చేసిన దైవజనుడు నా తలపై చేతి ఉంచి ఆత్మతో ప్రార్థించారు. నా నోటి నుండి క్రొత్త భాష ఆరంభమైంది. అన్య భాషలు మాట్లాడే అనుభవం ఆరంభమైంది. ఆ క్షణం నిజమైన రక్షణానుభవాన్ని పొందాను. పరిశుద్ధాత్మ సహకారంతో పాపాలకు ప్రాయశ్చిత్తముగా క్రీస్తు రక్తములో పాపాలన్ని కడుగబడిన మారు మనస్సు నిశ్చయత పొందాను. మారు మనస్సుతో పరిశుద్ధాత్మ అభిషేకం నిండుగా పొందాను. చెప్పనాశక్యముకాని ఆనందము నాలో నెలకొన్నది.

"పేతురు, మీరు మారుమనస్సు పొంది పాప క్షమాపణ నిమ్మిత్తము ప్రతివాడు యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి. అపుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు. ఈ వాక్యము నా జీవితములో అక్షరాల నెరవేరినది. ఆ తరువాత 2009 సంవత్సరము మే

నెలలో మరొక సారి చిన్న చర్చిలో పెంతెకోస్తు స్త్రీల కూడికలలో ఒక వాక్యం నన్ను తీవ్రంగా కలత పెట్టింది. యాకోబు మస్తకి వృక్షము క్రింద దాచిన పెన్నిధి గూర్చియు, స్త్రీలు నగలు ధరించు విషయము గూర్చి సవివరంగా భోధించారు. నగలు తగవా? ఈ రీతిగా బోధిస్తున్నారేమిటి అని ఆలోచించాను. దినకరన్ గారి కోడలు, జడ్సన్ అబ్రహాము గారి భార్య వీరంతా దైవజనులైననూ వారు కనీసం కొన్ని నగలు ధరించుట గమనించాను. నాకేందుకు ఈ అడ్డుగానుగల సమస్య తలెత్తిందని తీవ్రంగా ఆలోచించాను. చివరకు దేవుడే నాతో సూటిగా నగలు ఉంచుకోవాలో తీసివేయాలో చెప్పాలని కనిపెట్టి ప్రార్థన చేశాను.

ప్రభువా నీవు మాట్లాడే దేవుడవు కద! ఎందుకు మాట్లాడవు, నాతో మాట్లాడండి, నీ స్వరము వినిపించు ప్రభువా నీదాసుడాలకించున్. ఆ రాత్రి ప్రభువు దర్శనమిచ్చి సంతోషపెట్టారు. నా ప్రార్థన ఆలకించినందుకు స్తుతించాను. ఆ దర్శనములో జేవురు రంగులో ఆకాశాన్ని చూచాను. రిబ్కా అక్క చేతిలో కొన్ని కాగితాలున్నవి. ఒక్కొక్క కాగితాన్ని నా కందిస్తున్నారు. చాలా గంభీరంగా ఒక స్వరం వినిపించింది. చాలా మాటలతో కొన్ని గుర్తులతో ఆజ్ఞలు ఉండుట చూచాను. నీ దేవుడైన యెహోవాను నేనే, నేను తప్ప వేరే దేవుడు నీకుండకూడదు. పేతురు పత్రికలో వాక్య భాగము కూడా సందేశముగా గ్రహించాను. బైబిలులో ఎక్కడ వ్రాయబడినదో గుర్తించాను.

“జడలు అల్లుకొనుటయు, బంగారు నగలు పెట్టుకొనుటయు, వస్త్రములు ధరించుకొనుట యైననూ, వెలుపటి అలంకారము మీకు అలంకారముగా నుండక సాధువైనట్టియు, మృధువైనట్టి యునైన అక్షయ అలంకారమగు మీ హృదయ అంతరంగ స్వభావము మీకు అలంకారముగా ఉండవలెను. అదే దేవుని దృష్టికి మిక్కిలి విలువ గలది. ఈ భావాలన్నీ ప్రభువు నాకు స్వరం ద్వారా తెలియజేసారని ఆనంద భరితురాలనై ఉదయకాలమున భర్తకు టీ అందించు సమయం లో తెల్పాను. దేవుడు మాట్లాడే దేవుడని కూడ తెలిపాను. వాక్య భాగము కూడ ప్రభువే చూపించారు. గొప్ప దేవుడే మనకున్నారు. దేవుడు స్పష్టంగా సూటిగా మాట్లాడాడు గనుక చాలా భయం కలిగింది. దేవుడు మాట్లాడాడని గ్రహించిన తరువాత బాహ్య అలంకారములన్ని అనవసరమని తెలుసుకోగలిగాను. ప్రభువా మాట్లాడు అని అడిగాను. ఈ రీతిగా జవాబు తెలిపావా అని మనస్సులో తలంచాను నాలో భయం, బాధతో పాటు అంత రంగంలో యుద్ధము ఆరంభమైనది. నాకేమి తోచలేదు. నాకు తెలిసినది ప్రార్థన చేయుట గనుక ప్రార్థించుచునే ఉన్నాను. నేను నగలన్నీ తీసివేసిన స్థితిని ఉద్యోగము చేయు స్థలములో, బస్సులో ప్రయాణము చేయునపుడు, బంధువులు, స్నేహితుల సమక్షంలో ఎట్లు ఎదుర్కోవాలో ఆలోచించాను. అందరూ గమనించి విమర్శిస్తారని కాస్త భయపడ్డాను. వారందరికీ ఎలా జవాబు ఇవ్వాలో ప్రభువా మీరే సహాయము చేయండని ప్రార్థించుకున్నాను. అన్ని పరిస్థితులలో లోబడాలి అనే తలంపు కలిగిన తరువాత నెమ్మది కలిగింది.

నేను లెక్చరరుగా పరీక్ష పత్రాలన్నీ ప్రత్యేక ఆఫీసు నుండి తీసుకొను

వెళ్ళు బాధ్యతలో ఉండగా సుపరిచితమైన మరొక లెక్చరరుగారు హలో మేడమ్ మీరు నగలేమీ పెట్టుకోలేదేమి అని అరిచి చెప్పింది. ఏమిటండీ అన్నీ తీసివేయాలా? అని అడిగినపుడు బైబీలు తీసి నాకు ప్రభువిచ్చిన వాక్య భాగం చూపించాను. దేవుని స్వరానికి లోబడినానని తెలిపాను. కాలేజిలో ప్రిన్సిపాల్ గారు, స్టాఫ్ సభ్యులంతా నన్ను పరికించి చూచి, కనీసం చిన్న గొలుసన్నా వేసుకోవచ్చు కద! అన్నారు. మరుసటి రోజు పోలిస్ స్టేషన్ ప్రత్యేక ఆఫీసులో పరీక్షల పేపర్లు తీసుకొను సమయంలో ఒక సహధ్యాయిని సుధాగారూ, మీ ముఖము దివ్య కాంతిలో వెలుగుతుందని తెలిపింది. ఆమె గతంలో నగలతో నన్ను చూచింది. ఆమె నాలో దేవుని ప్రసన్నత చూడగలిగింది. ఈ రీతిగా నగలు తీయుట ద్వారా చాలా ఆశీర్వాదాలు పొందాను. ఒకసారి ఆత్మీయముగా బలపర్చిన రిబ్కా అక్క వస్తుందని తెలిసి ఆమెను కలిసి ఆరాధనలో కళ్ళు మూసుకొని ప్రార్థించుటకారంభించాను. రిబ్కా అక్క మరొసారి తలపై చేతులుంచి ప్రార్థించింది. ప్రవచనాత్మకంగా నాతో దేవుడు బుద్ధి వాక్యం జ్ఞాన వాక్యం ప్రభువు ఇస్తున్నారని ఈ వరాన్ని సక్రమంగా వాడుకోవాలనీ తెల్పారు. నా జీవితంలో ప్రభువు అద్భుత రీతిగా వాడుకుంటున్న రీతిని బట్టి ఆ వరాలు నాలో నిలిచి ఫలిస్తున్నాయని స్పష్టంగా గ్రహించి కృతజ్ఞతతో దేవుని స్తుతించి మహిమపరచుచున్నాను. నాతో క్రీస్తు నిలిచి ఉండినందున 50% మార్పుతో కాక 100% మార్పు చెందాను.

2009వ సంవత్సరములో ప్రభువు మరొకసారీ వాక్యము ద్వారా హెచ్చరించారు.

“నీవు లేచి రేయి మొదటి జామున మొట్టపెట్టుము నీళ్ళు కుమ్మరించునట్లు దేవుని సన్నిధిని నీ హృదయమును కుమ్మరించుము” విలాప 2:19

యిర్మీయాలో మరణమును గూర్చిన హెచ్చరిక తెలియజేసారు.

“తెలివి గల స్త్రీలను కనుగొనుడి, మన కన్నులు కన్నీళ్ళు విడచునట్లును మన కనురెప్పల నుండి నీళ్ళు ఒలుకునట్లును వారు త్వరపడి రోదన ధ్వని చేయవలెను. వారిని నాశనము చేయుటకై మరణము కిటికీల కెక్కుచున్నది. మన నగరులలో ప్రవేశించుచున్నది. యిర్మీయా 9:17, 21

రేయి మొదటి జామున లేచుట చాలా క్లిష్టంగా తోచేది. రోజు మేముండే గుంటూరు నుండి మంగళ గిరి వెళ్ళి ప్రయాణం చేసిన అలసట ఉండేది. నేను బోటనీ లెక్చరరుగా బాధ్యత గల ఉద్యోగము చేయవలసి వచ్చేది. కనీసం 6 లేదా 8 గంటలు నిద్ర చాలా అవసరమని చెపుతారు. ఒక దైవజనుని సందేశముతో ఒక గంటలో దివ్య శక్తిని నింపగల సమర్థుడు మన దేవుడు. అదే సత్యమును నమ్మాను.

2009 వ సంవత్సరము జూలై 29వ తేది ఉదయం 3.15 నుండి 5:15 వరకు ప్రార్థించే సమయంలో మరొక దర్శనాన్ని చూచాను. నా చేతికి గిఫ్ట ప్యాకేట్ ఇవ్వబడింది. రంగు రంగుల పొట్లాలతో చుట్టబడి యుండి అవి నా కందించుటకు సంసిద్ధమైయున్నవి. మరొక రోజు రాళ్ళతో కట్టబడిన బలిపీఠము కనిపించింది. బాగుగా ఎర్రగా కాలిన బొగ్గుల మంట

కనిపించింది. బలిపీఠము ఇదే రీతిగా ఉంటుందా, అని అనుకున్నాను. ఆ మంటలో నేను దహించబడిన అనుభవంగా నా శరీరమంతా శక్తితో నింపబడి షాక్ తిన్న అనుభవంలా కనిపించింది. మరొక దర్శనములో నేను నడుస్తున్నట్లుగా చూచాను. ఆ తరువాత సైకిల్, ఆ తరువాత ఎక్స్‌ప్రెస్ రైలులో వేగంగా ప్రయాణిస్తున్నట్లు చూచాను ఆ తరువాత స్టేజి ఏదనగా శూన్యంలో ప్రయాణిస్తున్న అనుభవంలో నా కుడి ప్రక్కన భూగోళం (గ్లోబు) కనిపించింది. మరోక సారి జేవురు రంగులో ఆకాశం మరలా కనిపించింది. కుడి ప్రక్కగా సింహం తల కనిపించింది. ఎడమ ప్రక్కగా మెల్లని స్వరాన్ని విన్నాను. వింతైన భయం వణుకు ఆవరించింది. మరొకసారి మెల్లని స్వరం వినిపించింది. "నన్ను నేను నీకు ప్రత్యక్షపరచుకుంటాను" గిఫ్టు ఇవ్వడం, అగ్నిజ్వాల స్వరం ఈ అనుభవాలతో పాటుగా అన్ని నాలో ప్రవేశించిన అనుభూతి కలిగింది. మరొక సారి 2010 ఆగష్టు 4వ తేది నేను కాలేజిలో ఉండగా నా తల ఆనించి నిద్రపోవు సమయంలో బాత్ రూం ఎక్కడ అని అడుగగా పైన అంచున కట్టబడిన కట్టడము కనిపించింది. కొంచెం జారితే పడిపోతాము కద అని ఆందోళన పడ్డాను.

ఆ సమయంలో ఒక పర్వతమును చూచాను. నా ఫోనులో దృశ్యాలు కనిపించాయి. సందేశములు, ఫోటోలు క్రమంగా చూడగలిగాను. తెల్ల పర్వతమును చూచాను అది పరిశుద్ధ పర్వతము కావచ్చు. బైబిలులో నీ పరిశుద్ధ పర్వతమును ఎక్కగలిగిన వాడెవడు? యదార్థమైన హృదయముతో నీతిని అనుసరించువాడే కదా! అని జ్ఞాపకమునకు వచ్చింది.

"త్వరలో నీకు కలుగబోవు కీడు తగ్గిస్తాను" ఆ మాట కాస్త కలవరం కలిగించింది. కీడు కొట్టివేస్తానన్న మాట బైబిలులో ఉన్నది. గానీ కీడును తగ్గించుట అని తెలిపారు ఏమిటి అని ఆలోచించాను. అదే సంవత్సరము తరువాత ఆగష్టు 8వ తేది మలేరియా టైఫాయిడ్ జ్వరము వచ్చి 13వ తేదిన తగ్గింది. కాలేజికి వెళ్ళి ఇంటికి వచ్చాను. మా బంధువుల అబ్బాయి ఆసుపత్రిలో ఉన్నాడు నన్ను ప్రార్థించమని అడిగి నూనె ప్యాకెట్ చేతిలో పట్టుకొని నన్ను అడిగారు నాలో ఆత్మ శక్తి ఆవరించింది నాకు గ్రహింపు కలిగింది. నన్ను దైవ శక్తి తాకుచున్న విషయము నాకు స్పష్టంగా తెలియజేశారు. నాలో క్రీస్తు సన్నిధి నిలిచిన అనుభవం ప్రక్క పడకలో ఉన్న రోగి బంధువులు గుర్తించారు. అమ్మా మాకు కూడ ప్రార్థన చేయండి అని అడిగారు. నా భర్తకు తీవ్ర జ్వరం వలన వైద్య పరీక్షల ఫలితంగా ప్లేట్ లెట్స్ చాలా తగ్గిపోయాయి. 22వేలకు చాలా తక్కువగా ఉన్నవన్నారు. అవి కేవలము గవర్నమెంటు ఆసుపత్రిలో అభిస్తాయని తెలిపారు. ఆ తరువాత ప్రైవేటు ఆసుపత్రిలో పరిక్షించి ఒక్క ప్యాకేటు ఎక్కించారు. నేను ఇంకను నా భర్తతో ఆసుపత్రిలో ఉండగా ఆదివారం ఆరాధనలో పాల్గొనవలెనని ఆశించి ప్రార్థించాను. నా భర్త నా బాధ గమనించి కుగ్లర్ ఆసుపత్రి సమీపంలో ఒక ఆసుపత్రి ఉన్నది చూచుకొని వెళ్ళి ఆరాధనలో పాల్గొనవచ్చును కద! వెళ్ళు అని తెలిపారు. చాలా ఆనందించాను.

ఆ ఉదయాన్నే నా భర్తకు వైద్య చికిత్స చేయాలి ప్లేట్లేట్స్ ఎక్కించాలి. డబ్బు కట్టాలి. నేను

సంఘారాధనలో ఉత్సాహంతో పాల్గొన్నాను. సంఘ పరిచర్య సమయంలో దేవునికిచ్చుటను గూర్చి చెప్పి సంఘ నిర్మాణానికి మీకు తోచిన కానుకనిమ్మని అడిగారు. అప్పటికి నా వద్ద రెండు ప్లేట్లెట్స్ ఎక్కించు డబ్బు మాత్రమే నా పర్సులో ఉంచాను అప్రయత్నంగా నా దగ్గర ఉన్న సొమ్మంతా చందాగా ఇచ్చి వేశాను. కానుకలిచ్చుటలో సంతృప్తి అనుభవం ద్వారా అవగాహన కాగలదు కద! నా భర్త ఆరోగ్యం గూర్చిన ఆందోళన ఉండగా నా ప్రక్క నున్న ఒక స్త్రీ నన్ను చేరింది.

"అమ్మా, నా బిడ్డకు జ్వరంగా ఉంది మీరు వచ్చి ప్రార్థించగలరా అని దీనంగా ప్రాధేయపడింది. నేను త్వరపడి భర్తకు పరిచర్య చేయాలి అనే ఖంగారులో ఉన్నాను. నేను వెళ్ళి జ్వరము ఉన్న బిడ్డకు నూనె రాసి ప్రార్థించాను. ఆమె కృతజ్ఞతగా పండ్లు ఇచ్చింది. నేను నా భర్త పడకను చేరాను. డాక్టరు గారు నాతో చెప్పిన మాటలు నన్ను ఆశ్చర్యపర్చాయి. అమ్మా, నీ ప్లేట్లెట్స్ పెరిగాయి ఎక్కించవలసిన అవసరం లేదు. నాకు ఖర్చు చేయు అవసరత లేదు. నాతో ప్రభువు చెప్పిన మాట జ్ఞాపకం చేసుకున్నాను. నీకు కీడు తగ్గించగలను అదే మాట నెరవేర్చిన ప్రభువుకు కృతజ్ఞతతో ప్రార్థించి స్తుతించాను. నా భర్తకు ఆరోగ్యము కుదుట పడిన తరువాత డిశ్చార్జి చేశారు. ఇంటికి చేరుకున్నాము నేను అనేక ప్రార్థన సమావేశములలో వాక్యము పంచుకొనుట, సాక్ష్యము పంచుకొనుటలో ప్రభువు వాగ్దానము చేసిన రీతిగా ప్రవచనము నెరవేరునట్లు బహుగా సేవలో లీనమై ఆనందించాను. ఆయన కృపగా భావిస్తున్నాను. ప్రభువు పరిచర్యను అంచెలంచెలుగా అభివృద్ధి చేశారు. ప్రథముగా పరిశుద్ధాత్మ అభిషేకము పొందకమునుపే నేను గర్భములో ఉన్నప్పుడే ఏర్పరచుకొన్న దేవుడు పని చేస్తున్న ప్రాంతంలో ఒక కాథలిక్ టీచరుతో పరిచయం కలిగింది. ఆమెకు దైవ వాక్యం పట్ల చాలా ఆసక్తి ఉండేది. పదే పదే ప్రతి సోమవారము నన్ను చేరి నిన్న ఆదివారము పాస్టరుగారు చెప్పినవాక్యం నాకు చెప్పండి అని అడిగారు. ఒక్క మాట కూడ జ్ఞాపకమునకు రాలేదు ఏమి చెప్పలేకపోయాను. రెండవ సారి కూడ చెప్పలేక సిగ్గుపడ్డాను. మూడవ సోమవారం నాటికి శ్రద్ధగా విని రాసుకొని ఆ రాత్రి ఒంటిగంట వరకు సరిగా సిద్ధపడి రెడిగా ఉన్నాను. ఆ సోమవారం ఉదయాన్నే నా బల్లపై వ్రాసి యుంచిన పేపర్లు చదివారు. నా భర్తకు వాక్యం వినే శ్రద్ధ లేనందున నేను వ్రాసిన వాక్యం చదివినట్లు తెలిసికొని చాలా ఆనందించాను ఈ రీతిగా ప్రతి ఆదివారము విన్న ప్రసంగాలన్ని వివరంగా రాసికొనుట అడిగిన వారికి వివరించుటలో చాలా ఆనందించేదాన్ని.

నేను ప్రతిరోజు గుంటూరు నుండి మంగళగిరి చేరి ఉద్యోగం చేయు చున్నాను. గనుక ప్రయాణంలో చాలా మంది స్త్రీలు ప్రత్యేక కంపార్టుమెంటులో ఉండేవారు. ఒక రోజు నా ప్రక్కన ఉన్న చాలా దు:ఖముతో ఉండుట గమనించాను నేనొక పాట పాడనా అని అడిగాను సరేనన్నది. ఆదరణ ఇచ్చే పాట పాడాను. ఆమె దు:ఖ భారం తీరిపోగా చాలా ఊరట చెందానని కృతజ్ఞత తెలిపింది. ఆమెకు దైవ వాక్యం వివరించుకారంభిం చాను. ఈ అనుభవాన్ని

ఆశీర్వదకరంగా ప్రభువు మార్చాడు. తోటి ప్రయాణీకులు బైబిలు తెచ్చుకొని నా వాక్యం శ్రద్ధగా వినుటకు ఆరంభించారు. నాకు దేవుడిచ్చిన అవకాశాన్ని సరిగా వాడుకుంటూ వ్రాసిన ఆదివార ప్రసంగాలు కూడా చదువుకొనుటకు సర్కులేటు చేయగలిగాను. నేను చెప్పుకొనదగిన మంచిదాన్ని కాదు. నాకున్న ఇరుకులు ఇబ్బందులలో నన్ను ప్రేమించి పనికి రాని బుద్ధిహీనురాలనైన నాకు జ్ఞానమిచ్చి అనేకులకు ఉపకారిగా నన్ను వాడుకుంటున్నారు. మా కాలేజిలో బాలా గారికి బంధువుగా తెలిసింది. ఆమె అమెరికాలో కుటుంబంతో మంచి విశ్వాసిగా జీవిస్తుంది. ఆమె మంగళగిరి విశ్వాసీ. ఆమె ఇండియా వచ్చినపుడు చూడగలిగాను. గుంటూరులో స్థానికంగా లెంటు సమయంలో ప్రసంగించు వేళలో బాలను అక్కను ఆహ్వానించాను.వారు నా వాక్యం విని ఆనందించి అమెరికాలో న్యూ జెర్సిలో మా ప్రేయర్ సెల్‌లో మాట్లాడాలని బండారు క్రిష్టఫరుగారికి పరిచయం చేయగా వాక్య పరిచర్య చేయు ధన్యత పొందాను. ఈ రీతిగా వివిధ సంఘాల వారు నన్ను ఆహ్వానించు అవవకాశాలన్నీ ప్రభువును మహిమ పరచుటకు హేతువైనది. లోబడనొల్లని మనసు గల నన్ను అజ్ఞానిగా ఉ న్న నన్ను దేవుడే స్థిరపరచి బలపరచి ఆత్మాభిషేకమిచ్చి దర్శనవరమిచ్చి భవిష్యత్తులో జరుగబోవు విషయాలు బోధపర్చుచు ప్రభువు తన కుడి చేతిలో నన్ను పట్టుకొని నన్ను నడిపిస్తున్నారు

నా జీవితంలో ఎన్నో ఆత్మీయ పాఠములు ప్రభువు నేర్పించాడు. ఎన్ని ఎక్కువ శ్రమలు వస్తే అన్ని దీవెనలు ఇస్తారని తెలుసుకున్నాను. కొన్నిసార్లు శ్రమలు భరించలేనని ప్రార్థించేదానని వాటి నుండి తప్పించి ఆనందం ఇచ్చేవారు. ఈ అనుభవాన్ని గతంలో నామకార్థంగా ఉన్న చర్చి క్రమంలో తెలిసికొనలేదు. లోతైన ఆత్మీయత గల వ్యక్తుల సహకారంతో ఆత్మీయ పాఠాలు నేర్చుకొన్నాను. మీరంతా ఆత్మీయంగా అభివృద్ధి పొంది విన్న వాక్యం నీరు కట్టి ఫలించాలని నా ప్రార్థన. దేవుడు నాలో ఆయన మాటలు ఉంచి ధైర్యపరుస్తున్నారు. మీరంతా మంచి సాక్షులుగా రక్షణానుభవం, ఆత్మీయాభిషేకం పొందాలనీ నా సాక్ష్యము ప్రభువు దీవించాలనీ ఆశిస్తూ సర్వ మహిమ ఘనత ప్రభువుకే చెందాలని కోరుకుంటున్నాను.

**నా మనస్సులో పాట మాటల రూపంలో వ్రాస్తున్నాను.**

**"ప్రభు, నీతో ఉండుట నా జీవిత వాంఛయ్యా**
**నీ చిత్తం నెరవేర్చుటయే నా హృదయ తపనయ్యా**
**యేసయ్యా, నిన్నే కదా నా ఎదుట సదా నిలుపుకున్నాను**
**నా బరువు బాధ్యతలన్నీ నీ పాదాల చెంత చేర్చాను**
**కరుణ కృప నిరంతర శాంతి నిచ్చే దేవా**
**నా జీవితం నశియింపక కాపాడు**
**నా కాపరి యేసయ్యా ఎల్లప్పుడు ఉన్నవాడా**
**శక్తి పరుడా స్వస్థత పర్చువాడా నీకే వందనములు ఆమెన్...**

# 10. సువార్త ప్రకటించు పాదములు సుందరములని నా రక్షణ ద్వారా తెలుసుకొన్నాను.

**కృష్ణ ప్రసాద్, విజయవాడ**

**"భయపడకుము నమ్మికమాత్రముంచుము" లూకా 8:50**



ప్రభువు నామములో మీకు వందనములు

ప్రభువు సజీవుడు నా జీవితంలో గొప్ప అద్భుతములు చేశారు. విగ్రహారాధనలో ఉన్న నా జీవితంలో సజీవుడైన ఏకైక దేవుడుగా నిలిచారు. నేను ఆయన ప్రేమకు సజీవ సాక్షిని. నా కొరకు మరణించి, తిరిగి లేచి తోడుగా ఉన్న క్రీస్తును స్తుతించి ప్రార్థించి నా సాక్ష్యము వివరిస్తాను. ప్రియమైన ప్రభువా నా జీవితంలో అనేక కష్టాలు బాధలలో సంరక్షించి నన్ను నీ బిడ్డగా అంగీకరించినందుకు వందనములు. ఈ జీవితంలో న్యాయంగా జీవిస్తూ దీన మనస్సు కలిగియుండుటకు సహాయము చేస్తున్నందుకు స్తుతులు. నేనెదుర్కొను సమస్యలు మంచువలె కరిగించగలవు. నా కుడిచేయి పట్టకొని నడిపించినందుకు, నాకు తోడుగా ఉన్నందుకు స్తుతిస్తూ యేసు నామంలో ప్రార్థిస్తున్నాను తండ్రి ఆమెన్.

నా జీవితంలో నాకిష్టమైన పాటలో భావాలు నన్ను చాలా ప్రభావం చేయగా ఎల్లప్పుడు ఆరాధించుటకు ఇష్టపడుతున్నాను. ప్రభువా, నేను నిన్ను పూర్ణ బలముతో సేవించెదను. నా జీవితంలో ఎబినేజరుగా ఇంత వరకు ఆదుకొన్నావు. దేవా, అందుకే నిన్ను ఆరాధిస్తాను. ప్రభువు రాఫాగా స్వస్థపరచు దేవునిగా అద్భుతాలు చేసావు. శాంతిని ఇచ్చే షాలోముగా ఉన్నందుకు ఆరాధిస్తున్నాను. ఆరాధన, ఆరాధన, ఆరాధన, నీకే ప్రభూ ఆమెన్.

**పరిచయము :**

నా పేరు శివరామ కృష్ణ ప్రసాద్ కానీ అందరూ కృష్ణ ప్రసాద్ అని పిలుస్తారు. బంగారపు పని చేసే వంశంలో జన్మించాను. చాలా సనాతనా ఆచార పూజలలో సదా నిమగ్నమయ్యేవారము. పూజలు పూర్తికాకపోతే మంచి నీరు కూడ త్రాగేవారము కాదు. ప్రతి రోజు, ప్రతి వారము, ప్రతి నెలలో పుణ్య క్షేత్రాలు తిరుగుటకు ఆసక్తి చూపేవారము. మాలో ఎవరికీ శాంతి సమాధానము ఉండేది కాదు. నేనయితే మూడు సార్లు శబరిమలై దర్శించాను.

ముందుగా నా భార్య యేసు క్రీస్తును నమ్మి ప్రశాంతతో గడుపుట గమనించగా మేమంతా

నేడు క్రీస్తు అనుచరులమయ్యాము. ఎన్నో అద్భుతాలు ఆశ్చర్య కార్యాలు ప్రభువు మా పట్ల చేసి చేయిపట్టి నడిపిస్తున్నారు. నా జీవితంలో నా హృదయాన్ని తాకిన వాక్యబాగములో అమూల్యమైన భావాలను పొందుకున్నాను.

**"యాయీరు కుమార్తెను స్వస్థపరచుట, రక్త స్రావ రోగిని స్వస్థపరచుట క్రీస్తు గొప్ప మహాత్యంను గ్రహించే ధన్యతనిస్తాయి. లూకా 8:40-56**

నాలాటివారి శ్రమల పట్ల దయ చూపినట్లే ఏకైక కుమార్తె గల యాయీరును కనికరించి, ధైర్యపరచి నమ్మికయుంచుమని ఆప్యాయంగా మాట్లాడిన రీతిగా నా అనుభవాల్లో కనపరిచారు. నా వివాహ జీవితంలో దేవుడు దీవించి ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమార్తెలను ఇచ్చి దీవించారు.

మా ఇంట్లో నా భార్య క్రీస్తును నమ్మిన వారి ద్వారా సువార్త విని, చర్చికి వెళ్ళి సందేశాల ద్వారా మారుమనస్సు పొంది, బాప్తిస్మము పొందింది. ఆమె విశ్వాసమును గమనించి నేను కూడ బిడ్డలతో సంఘ ఆరాధనలలో పాల్గొనేవాడను. పాప క్షమాపణ, రక్షణ, నీటి బాప్తిస్మము, పరిశుద్ధాత్మ నడిపింపు గురించి బోధల ద్వారా, బైబిలు చదివి ధ్యానించి విశ్వాసము కలిగినందున క్రమంగా చర్చి కార్యక్రమములలో పాల్గొన్నాము. ప్రార్థన, వాక్యము, సహవాసము, కన్నీరు, ఉపవాసము, రొట్టె విరచుట బల్ల అనుభవం. మా కుటుంబంలో గతంలో లేని ప్రశాంతత లభించగా ఆయన ప్రేమలో సాగిపోవుచున్నాము.

ఆ రోజులలో అకస్మాత్తుగా నా కుమారునికి 10 సంవత్సరముల వయస్సులో జ్వరం వచ్చింది. స్కూలుకు వెళ్ళుటకు ఇష్టపడుట లేదు. చాలా రోజులుగా స్కూలుకు వెళ్ళనని మొండితనం చేయగా పదే పదే కారణము గురించి ప్రశ్నించగా నా కళ్ళు కనిపించుట లేదని తెలిపాడు. వెంటనే కంటి డాక్టరుతో పరీక్షించగా ఏమి అర్థము కానందున బ్రెయిన్ డాక్టరుకు చూపించాలని తెలిపాడు. తలకు యం.ఆర్.ఐ తీయించాలని తెలిపారు. ఆ పరీక్ష పూర్తి అయి దాని ఫలితం తెలియు వరకు నాలో ఆందోళనకు అంతం లేదు. విపరీతమైన కలవర స్థితిలో కదిలిపోయాను. ఆ తరువాత స్కాను రిపోర్టు చూచి చాలా ప్రమాదకరంగా ఉంది ఆపరేషన్ చేయాలన్నారు. చాలా అల్లాడిపోయి కృంగి పోయాను. ఆర్థికంగా మేము ఆస్థిపరులము కాదు. ఆపరేషన్ కొరకు అప్పు చేయుట తప్పదు. అన్నిటికి సంసిద్ధము అయ్యాము. పుట్టినప్పటి నుండి 10 సంవత్సరాలుగా సవ్యంగానే ఉన్నాడు అకస్మాత్తుగా ఈ భయంకర స్థితి ఏమిటి? నయనము ప్రదానము అంటారు. లోకమంతా చీకటిగా ఉన్నట్లు నా బిడ్డ జీవించాలా? ఆ రాత్రంతా కన్నీటితో ప్రార్థించాము. ఆ తరువాత ఆదివారము ఆరాధనకు వెళ్ళలేదు. రిపోర్టుల ఆధారంగా ఆస్పత్రిలో చేరాలన్నారు? సమయానికి నా వద్ద డబ్బు కూడ లేదు. ఆ మరుసటి రోజు ఉదయము 9 గంటలకు స్కూటరుపై గుడ్డివాడిగా ఉన్న బాబు, కన్నీళ్ళు నిండగా నేను గ్రుడ్డివాడిగానే బాధతో ఆసుపత్రి చేరాము. నేను ఆపరేషన్ సమయంలో ప్రార్థించాను. ప్రభువా, నా తప్పులన్నీ క్షమించు నా బిడ్డను కనికరించు అని నాకు తెలిసిన పాటను మనస్సారా పాడుకున్నాను.

"నేను పాపిని ప్రభు, నిన్నాశ్రయించాను. నన్ను ప్రేమించి, నన్ను ఆదుకో యేసయ్యా,

అపరాధినై అంధుడనై అపవాది అనుచరుడనై సంచరించితిని. చీకటిలో వంచన చేసితిని కలువరిలో ఘోర సిలువ భరించుట చూచిన వారు కలవరమొందారు. పాపినైన నా కొరకు మరణము జయించితివి ప్రభువా.

దేవుని వెదికే వారికి ఫలము దయచేయునని దృఢంగా నమ్మాను. ఆపరేషన్ చేయదలచి మరలా పరిక్షించి ఏమి తెలియలేదని వేరే డాక్టరును సంప్రదించాలన్నారు. రిపోర్టు బాగుంది. ఎందుకు కనబడుట లేదో మరలా బ్రెయిన్ డాక్టరు దగ్గరకెళ్ళమన్నారు. ఆయనకు కూడ అర్థంకాక రెటీనా డాక్టరుతో సంప్రదించాలన్నారు. ఆయన బాగా పరీక్షించి అందరికీ రెటీనా వెనుక గులాబి రంగు పొర ద్వారా రంగులు చూడగలరు కానీ బాబుకది తెల్లగా ఉంది అని మాత్రమే చెప్పగలిగారు. ఆయనకు తోచిన రీతిగా కేవలము 30 రూపాయలు ఖరీదు గల మాత్రలు వాడమని రాసి ఇచ్చి పంపివేశారు. ఆ మాత్రలు మూడు రోజులకు సరిపోయినవి. మేమంతా చర్చి వారితో కలిసి ఆ మూడు రోజులు భారంతో స్వస్థతకై కన్నీటితో ప్రార్థించాము.

4 లేదా 5 రోజులు గడిచాయి. మా ప్రార్థన కొనసాగించాము. ఆకస్మాత్తుగా బాబు చెప్పినవార్త మమ్ములను అందరిని ఆశ్చర్యపరచింది. నాన్న నా కన్నులు కొద్దిగా కనిపిస్తున్నాయి. అది చాలని మరలా స్తుతిస్తూ ప్రార్థన కొనసాగించి నిరీక్షణతో పూర్తిగా స్వస్థత పొందాలని కోరాము. క్రమంగా చూపు పెరిగింది. చాలా పూర్తిగా చూడగలిగాడు. చాలా తెలివైనవాడు గనుక శ్రద్ధగా చదివి విద్యావంతుడై నేడు బాధ్యత గల ఉద్యోగిగా నిలిచాడు. మా కన్నీరంతా తుడిచాడు. అవి ఆనందబాష్పాలుగా ప్రభువు మార్చి మమ్ములను సంతోషపరిచారు.

**"నీదేవుడనగు యెహోవానగు నేను భయపడకుము. నేను నీకు సహాయము చేసేదనని చెప్పుచూ నీ కుడి చేతిని పట్టుకొనుచున్నాను" యెషయా 41:13**

**"నా కుమారుడా, సొలొమోనా, నీ తండ్రి యొక్క దేవుడైన యెహోవా అందరి హృదయమును పరిశోధించువాడును, ఆలోచనలన్నిటిని, సంకల్పములన్నిటినీ ఎరిగినవాడునై యున్నాడు. నీవు ఆయనను తెలుసుకొని హృదయపూర్వకముగాను ఆయనను సేవించుము. ఆయనను వెదకిన యెడల ఆయన ప్రత్యక్షమగును" 1దిన 28:9**

**నేను నా కుటుంబము బాగా ప్రభువును ప్రేమించి ఆయనను ఆశ్రయించాము. నాలాటి వారిని తనయెడల యథార్థ హృదయము గలవారిని బలపరచుటకై యెహోవా కనుదృష్టి లోకమందంతటా సంచారము చేయుచున్నది. 2దిన 16:9**

నాకు ప్రభువు సమర్థతపై మంచి నమ్మకము కలిగి అతి శ్రద్ధగా ఆయనను సేవిస్తూ వాక్యంతో అమూల్య వాగ్దానములను స్వతంత్రించుకొనుచూ, నాతోటి వారితో నమ్మకంగా, సాక్షిగా ఉంటున్నాను. ప్రతి సమస్యలో గొప్ప విడుదల ఇచ్చువాడని నమ్మి ఆయనను ఆశ్రయిస్తున్నాను.

యాయీరు కుమార్తెను స్వస్థపరచుటకు వెళ్తూ 12 సంవత్సరముల రక్తస్రావం కలిగిన స్త్రీ వస్త్రపు చెంగు ముట్టగా ఆమె ఆయన ప్రభావాన్ని స్వీకరించి స్వస్థత పొందగా యేసు "ఎవరో నన్ను ముట్టెను" అన్నాడు. ఆ మాటను బట్టి దేవుడు చేసిన మేలులన్ని ఇతరులంతా గ్రహించాలంటే బహిరంగంగా సాక్ష్యము చెప్పాలనే క్రీస్తు సంకల్పము అని గ్రహించాను.

దేనికి చింతించకూడదనియు మన చింత యావత్తు దేవునిపై వేయాలి. అయితే మన సమస్యలలో దాపరికం లేకుండా అన్ని వివరంగా దేవునికి విన్నవించుకోవాలి. అప్పుడే దేవుడు ఆయన కాపుదల ఇస్తాడు. దేవుడు కోరేది ఏమనగా మీకాలో స్పష్టంగా వివరించాడు.

**"మనుష్యుడా ఏది ఉత్తమమో తెలియజేయబడియున్నది. న్యాయముగా నడచుకొనుటయు, కనికరమును ప్రేమించుటయు, దీనమనస్సు కలిగి నీ దేవుని యెదుట ప్రవర్తించుటయు ఇంతే కదా యెహోవా నిన్ను అడుగుచున్నాడు". మీకా6:8**

దీని అర్థము న్యాయమును ప్రేమించాలి.

దీనమనస్సు కలిగి యుండాలి, కనికరమును ప్రేమించాలి. ఇదే జీవిత ధ్యేయము. యాయీరు ప్రియమైన కుమార్తెను క్రీస్తు తప్పక బాగు చేస్తారని నమ్మాడు. ఎందుకనగా తన ముందే దారిలో 12 సంవత్సరముల బాధతో ఉన్న రక్త స్రావ రోగిని బాగుచేసిన అద్భుతం చూచాడు. అయిననూ చనిపోయిన కుమార్తె గూర్చిన వార్త విని కలవరపడిన తండ్రి బాధ గ్రహించగలిగిన క్రీస్తు నా కుమారుడి కళ్ళు లేని స్థితిలో నేను కార్చిన కన్నీరు చూచాడు. నా హృదయ వేదన చూచాడు. నన్ను కనికరించాడు. అట్లే యాయీరుతో "భయపడవద్దు, నమ్మికయుంచుము అని తెలిపాడు.

గతంలో నాకుకలిగిన బాధలో నా పరివారమంతా ఎన్నో విధాలుగా ఓదార్చి ధైర్యం చెప్పారు కానీ ప్రభువు చెప్పిన మాటతో యాయీరుకు ధైర్యం కలిగిందో లేదో గాని నాకు పూర్తి అభయము కలిగింది. నా కుటుంబమంతా దేవుడు చేసిన ఈ అద్భుతాన్ని మరువగలమా? ఏమి ఇత్తునయా, ఏమి ఇత్తునయా నీ ప్రేమకు సాటిగను, నా రక్షణ పాత్రను చేబూని అర్పింతు కృతజ్ఞతలు ఎన్నికలేని నేను విగ్రహాలను క్రమంగా పూజించిన నేను సువార్త విని నమ్మి సజీవుడైన క్రీస్తును ఆశ్రయించి వెంబడించుట వలన గొప్ప అద్భుతానికి, గొప్ప సాక్ష్యాలుగా మా కుటుంబాన్ని దీవించారు. శ్రమలో గొప్ప దీవెన దాగి ఉంటుంది. గనుక ప్రభుని సేవించి నిత్యరాజ్యవారసులు కావాలని నా ప్రార్థన.

దేవుడు మిమ్ములను ఆశీర్వదించును గాక. ఆమెన్

# 11. అనేక మేలులు చేయు దేవుడు నాకు బాల్యం నుండి నేటి వరకు తోడై యుండి కాపాడు కాపరిగా ఉన్నారు.

**అమ్మాజీ రావు గారు, అమెరికా**

**"దేవుడు మనకు ఆశ్రయమును దుర్గమునై యున్నాడు. ఆపత్కాలమున ఆయన నమ్ముకొనదగిన సహాయకుడు. సైన్యములకు అధిపతియగు యెహెూవా మనకు తోడైయున్నాడు. యాకోబు యొక్క దేవుడు మనకు ఆశ్రయమై యున్నాడు." కీర్తనలు 146:1, 11**

ప్రభువు నామమునకు సదా స్తుతి కలుగును గాక!



నా సాక్ష్యాన్ని మీకందించుటకు భాగ్యము ఇచ్చిన నా రక్షకునికి సదా స్తుతి కలుగును గాక.వాగ్దానములనిచ్చి నెరవేర్చువాడగు నా దేవుడు నా పట్ల చేసిన అనేక మేలులను కృతజ్ఞతలు చెల్లించు కొనుచున్నాను.

నా పేరు అమ్మాజీ గండు, పశ్చిమ గోదావరి జిల్లా, ఉండ్రాజవరం అనే చిన్న గ్రామంలో నా బాల్యం గడిపాను. నా తల్లిదండ్రులు క్రైస్తవులుగా మంచి విశ్వాస జీవితం జీవించి మా అందరికీ ఆదర్శంగా నిలిచారు. వారి పేర్లు మత్తి దేవిడ్‌గారు, దయామణిగారు ఇద్దరు ఉపాధ్యాయ వృత్తిలో కాలము గడిపారు. మేము 6మంది సంతానము ఒక అక్క, నలుగురు తమ్ముళ్ళు ఉన్నారు. మా నాన్నగారు జీవిత కాలమంతా సత్కార్యాలు చేస్తూ సంఘ పరిచర్యలలో పాల్గొనేవారు. ఇతరుల అవసరాలలో పాలు పొందుచూ ప్రతి వ్యక్తిని ప్రేమించేవారు. ప్రతి కుటుంబంలో అవసరాలు సమకూర్చుట, వారిపై ఆదరణ చూపుట గమనించే దాన్ని. వారి అనారోగ్యం సమయాలలో దర్శించి ప్రార్థించే వారు. ప్రసంగాలు కూడా చేసేవారు. నేను మౌనంగా ఉంటూ ప్రతి విషయం గమనించే మనస్తత్వం కలిగి నాటి నుండి నేటి వరకు అదే లక్షణము కలిగి చాలా ఆనందంగా ఉంటున్నాను.

మా ఇంటిలో ఒకే ఒక పెద్ద బైబిలు ఉండేది. అందరికీ అందుబాటులో భోజనపు బల్లపై ఉండుట వల్ల ఎవరికి అవసరమైతే వారు తీసుకొని &శ్రద్ధగా చదివేవారము. అందరిలో దైవభక్తి పాప భీతి, దైవ నీతి ఉండేది. మా పెద్దమ్మ మేమున్న గ్రామానికి రెండున్నర మైళ్ళ దూరంలో నివసించేది. ఆమె కూడా చాలా దైవభక్తి గల స్త్రీ అయినందున మా ఇంటికి వచ్చినపుడు నన్ను గమనించి "అమ్మాజీ, నీవు బైబిలు కథలు, పాటలు బాగా నేర్చుకోవాలని

ఆశ ఉంటే మా ఊర్లో చాలా మంచిగా సండే స్కూలు జరుగుతుంది. నీవు ఓపికతో నడచి రాగలిగితే చాలా సంగతులు నేర్చుకుంటావు" అని హెచ్చరించింది. అంతే కాదు ఒక సంవత్సరము వస్తే బైబిలు ఉచితంగా లభిస్తుంది అని చెప్పింది.

బాల్యం నుండి సృష్టికర్తను స్మరణకు తెచ్చుకోవాలనే వాక్యం నాలో నిలిచి యుండేది. ఆ రోజులలో ప్రతి ఆదివారము ఉదయాన్నే లేచి అడ్డదారిలో చాలా తక్కువ దూరం ఉండునని నిర్మానుష్యంగా ఉన్న దారిలో అడవి వలె ఉన్న దారిలో ఒంటరిగా నడచి వెళ్తూ దారిలో పాటలు పాడుకుంటూ మనుష్య సంచారం లేని ఆ దారిలో భయం కలిగిననూ నడిచి వెళ్ళేదానిని. పురుగు పుట్ర తప్పించు కోవాలని ఒక చిన్న కర్రను ఆడిస్తూ వెళ్ళి చాలా బైబిలు కథలు ఆసక్తితో వింటూ పూర్తిగా ఒక సంవత్సరము వెళ్ళగా మంచి బైబిలు బహుమతిగా పొందాను. చాలా ఆనందించాను. మేరీ జోన్సు ఆమె బైబిలు గురించి విన్నప్పుడు ఆమె ఎంతగా శ్రమించి ఒక బైబిలు పొందిందో తెలుసుకున్నాను. పెద్దవారితో కలిసి నా బాల్యంలో 8 సంవత్సరాల వయసులో ఈ అనుభవాలన్నీ మధుర స్మృతులుగా మిగిలాయి.

బాల్యంలోనే క్రైస్తవ కీర్తనల పుస్తకంలో పాటలు కంఠతగా నేర్చుకోగలిగాను. చెప్పులు కూడ లేకుండా నడిచి వెళ్ళి శ్రావ్యంగా దేవుని స్తుతి గీతాలు పాడుట వల్ల నేను ప్రక్కింటిలో ఉన్న నా వయసున్న పిల్లలను పిలిచి సండేస్కూలులో నేర్చుకున్న విషయాలన్ని నేను నేర్పించి ఆనందించేదానిని. అనుకోని రీతిగా మా ప్రక్క వీధిలోకి ప్రార్థించే ఒక కుటుంబం చేరింది. వారి ఇంట్లో నిత్యము, ప్రార్థనలు జరుగుచూ ఉండేవి. ఆ మీటింగు సమయంలో బిగ్గరగా పాటలు పాడుట, హల్లేలూయ అనే కేకలు బాగా వినిపించేవి. ప్రవచనాల గురించి దర్శనముల గురించి చర్చించుకొనుట వినేదాన్ని. కొన్ని సార్లు కొందరు దేవుని స్వరాన్ని విన్నాను, దేవుడు కనిపించాడు అనే మాటలు వినిపించేవి. నాకు దేవుడు కనిపించుట లేదేమీ? అని ఏడ్చేదానిని. ఆయనను చూడాలనే ఆశ ఉండేది. ఒక రోజు రాత్రి ప్రభువా, నాకు కనబడు, నాతో మాట్లాడు, అని ప్రార్థించి నిద్ర పోయాను. ఆ రోజు కలలో ప్రభువు కనిపించి చందా కర్రలో డబ్బులు వేస్తున్న దృశ్యాన్ని క్రిస్మస్ కాలంలో చూచాను. ఎంతో ఆనందం కలిగింది. అప్పటి నుండి నాలో ఎంతో విశ్వాసము కలిగింది. ఏది అడిగిననూ ప్రభువు ఇస్తారనే నమ్మకము ఆ రోజులలో నిలిచిపోయింది. ఈ అనుభవాలన్నీ కనీసము అర్థ శతాబ్ధము అనగా 50 సంవత్సరముల గతానుభవాలు. దేవుడు ప్రేమామయుడు. నాకు మంచి తల్లిదండ్రులను బాల్యాన్ని ఇచ్చి విలువైన జీవితంలో ప్రేమగా చూచే భర్తను బిడ్డలను ఇచ్చి నేడు మంచి క్రైస్తవ సహవాసాన్ని ఇచ్చి నన్ను నడిపించుట దేవుని దయ అని నా నమ్మకము. హైస్కూలు విద్య ముగించిన తరువాత భీమవరం కాలేజిలో చేరి చదువు కొనసాగించే రోజులలో మా అక్కయ్య నా కాలేజి జీవితములో మా అక్క చదువు పూర్తి చేసుకొనగా ఉన్నత విద్యావకాశాలు అమెరికాలో పి. హెచ్.డి చదువుట కొరకు ఆహ్వానము పొందింది. అది దేవుని మహా కృపగా భావిస్తున్నాను. అమెరికా జీవితంలో నర్సులకు సదావకాశాలు ఉన్నాయని నన్ను అమెరికాకు రప్పించాలనే మంచి ఆశయంతో నన్ను నర్సింగు చదువుకోవాలని ప్రోత్సహించింది. అక్క

సలహాను బట్టి చదువును పూర్తి చేసుకొని అమెరికా చేరాను. ఏ ఇబ్బంది లేకుండా గ్రీన్ కార్డు వసతి కూడా లభించింది. దేవుడే తన ఉత్తమ ప్రణాళికను బట్టి నా కుటుంబం సుస్థిరంగా అమెరికాలో స్థిరపడుట కొరకు ముందుగా తన దూతను పంపి సిద్ధపరచినట్లు అక్కను ముందుగా పంపి గ్రీను కార్డు కూడ ఇప్పించి ఇబ్బందులు లేకుండా స్థిరపరిచారు. నాయొక్క వివాహము కూడ సుపరిచితులైన రావుగారితో నిర్ణయంచారు. 10 నెలల తరువాత ఆయన క్రైస్తవ విశ్వాసీగా నిలిచి స్వకీయులంతా నేటికి హిందూ ఆచారాలలో నిలిచి జీవించుచున్నను, నీ దేవుడే నా దేవుడని విశ్వాసముంచి నన్ను చాలా ప్రేమతో చూచుకునేవారు. మాకు అమెరికాలో బాబు పాప కలిగారు. నా భర్త కుంటింబీకులకు ఆయన క్రైస్తవునిగా మారుట నచ్చనందున మేము కొన్ని సంవత్సరాలు అందరికి దూరంగా ఆప్యాయతలు లేకనే గడిపాము. అమెరికాలో సంఘ సభ్యులుగా నాటి నుండి నేటి వరకు నా భర్త నేను కుటుంబంతో సంఘ పరిచర్యలో ఎంతో ఆసక్తితో పాల్గొనుచూ మంచి క్రైస్తవులుగా జీవించుచున్నాము. మా నిరంతర ప్రార్థనా  ఫలితంగా నేడు నా భర్త పరివారమంతా మమ్ములను మా బిడ్డలను అంగీకరించి చాలా ఆప్యాయత చూపించు ధన్యత ఇచ్చారు. మా పుట్టింటి వారి స్థలములో ప్రభువు నన్ను నా కుటుంబాన్ని దీవించిన రీతిని బట్టి కృతజ్ఞతతో సంఘము కొరకై చర్చిని నిర్మించుటకు  నిర్ణయించుకున్నాము. ప్రార్థన చేసి అనేకులకు ఆశీర్వాదంగా ఉండు మందిరాన్ని నిర్మించాము. నేడు చాలా చక్కగా నిర్వహణ కొనసాగుచూ ఆరాధనలు జరుగుచున్నవి.

**ప్రమాదము ఎదుర్కొనుట :-**

మా కుటుంబము ఆనందంతో జీవించు కాలములో నా కుమారునితో ఒక రోజు ఉ దయకాలములో టి.వి. ఇంటర్వ్యూ కొరకు కారులో ప్రయాణిస్తుండగా చలి కాలము మంచు వలన తీవ్రమైన ప్రమాదము సంభవించింది. ఆ కారు నాలుగు సార్లు పైకి కిందికి ఎగిరి చాలా దూరము దొర్లి ఆగింది. మాకు ఏమీ అవలేదు గానీ బాబుకు చాలా గాయాలు అయ్యాయి. మూడు ఆపరేషన్లు జరిగాయి. భయంకర ప్రమాదంలో సజీవంగా కాపాడారు. మరణము అంచులను తాకిన మమ్ములను రక్షించిన ప్రభువుకు ఏమి చెల్లించి ఋణము తీర్చుకొనగలను, అని కృతజ్ఞతతో స్తుతించుచూ ఆయనను సేవిస్తున్నాను.

**కేన్సరు నుండి స్వస్థత పరిచారు :**

మరొక సారి మరణము నుండి రక్షించిన రీతిని బట్టి ఎంతో ఆశ్చర్యపడ్డాను. రొమ్ము క్యాన్సరు వచ్చినపుడు నేను కూడా నర్సుగా ఉన్నందున తగిన చికిత్సా ద్వారా సకాలములో అమెరికా వైద్య సదుపాయమును బట్టి తీవ్రమైన శ్రమ పడకుండా ఆయన రెక్కలు ఆరోగ్యము కలుగజేస్తాయని నమ్మాను గనుక అద్భుతంగా నేను స్వస్థత పొందాను. నా బిడ్డలు, భర్త ప్రేమ ఆదరణ నన్ను నిలబెట్టాయి. అన్నికన్నా మిన్నగా నేను నమ్మిన నా ప్రభువు శ్రమలో నుండి నన్ను విడిపించి మంచి ఆరోగ్యము ఇచ్చారు.

ఆమెరికాలో కొన్ని విభిన్న ఉద్యోగాలు చేసి ఎంతో ఆరోగ్యంతో నేను నా భర్త పదవి విరమణ చేశాము. నా జీవితం పట్ల దేవునికి ప్రేమ ఉండుట వలన నాకు అవసరమైన

రీతిగా నా కాలము ప్రభువును ధ్యానించుటలోను, మంచి విశ్వాసుల సహవాసంలో గొప్ప ప్రసంగాలు, ప్రార్ధనలు ఆరాధన, స్వంత భాష అయిన తెలుగులో నిర్వహించుచున్న మా ప్రేయర్ సెల్ మరియు పెనుయేలు ప్రార్ధన గుంపుతో కలిసి ప్రార్ధించు భాగ్యం ప్రభువే ఇచ్చారు. నాకు తెలిసిన సిస్టరు మా ప్రాంతంలో తెలుగు మాట్లాడే వ్యక్తిగా నాకు కొన్ని సంవత్సరాల క్రితం పరిచయం చేశారు. మేము దూర ప్రాంతంలో ఉన్ననూ న్యూ జెర్సీలో ఉన్న ఈ ప్రార్ధనా సెల్ శ్రీ క్రిష్టొఫర్ బండారీగారు సతీమణి శ్రీమతి పెర్సిస్ గారు ఉదయం 5.30 గంటల నుండి కొనసాగించగా మేము 4.30 గంటలకు లేచి ప్రభువు సన్నిధిలో పెనుయేలు ప్రార్ధనా సహవాసంలో పాల్గొనుట నాకు ప్రభువు అందించిన గొప్ప పెన్నిధిగా భావిస్తున్నాను. నేను కూడ ప్రార్ధించు భాగ్యము లభిస్తుంది. అందువల్ల రోజంతా ఎంతో ఆనందంగా గడుపుచున్నాను. రాత్రిసమయంలో 9 గం॥ల నుండి 12 గం॥ల వరకు ప్రార్ధనలు జరుగుట వలన గొప్ప దైవ జనుల ద్వారా విలువైన వాక్య పరిచర్య తరువాత విజ్ఞాపన ప్రార్ధనల ద్వారా పరస్పరము ఆత్మీయంగా అనుబంధం పెంచుకొని క్రీస్తు ప్రేమలో కొనసాగుచున్నాము. ప్రేయర్ సెల్‌లో నన్ను ప్రతి వ్యక్తి ఎంతో అభిమానంగా చూస్తు ఈమేయిల్ ద్వారా సందేశాలు అందుకొనుట చాలా ఆసక్తితో కూడిన ఆనందంగా పొందుచున్నాము.

ఈ సాక్ష్యము మీకందించుటకు సహకరించిన గ్రేస్ సిస్టరు గార్కి వందనములు. మేమంతా కలిసి చేస్తున్న ప్రార్ధనలకు జవాబులు పొందగా అంతా కలిసి స్తుతించు సమయం ఆహ్లాదాన్ని కలిగిస్తుంది.

**కుమారుని గుండె జబ్బు నుండి స్వస్థత లభించుట :**

అతి చిన్న వయసులో నా కుమారునికి గుండె పోటు రాగా మా ప్రార్ధనా గుంపు ఎంతో ఆసక్తితో ప్రార్ధించారు. దేవునికి అసాధ్యమేదైనా కలదా? మేలులతో నింపువాడు సర్వశక్తి గల దేవుడు కద! శ్రమలో తోడుగా ఉంటానన్న దేవుడు నాకు మొఱ్ఱ పెట్టుము నేను నీకు ఉత్తరమిచ్చెదను అని తెలిపారు. నమ్మిన వారికి అండగా ఉండే దేవుడు గనుక నా బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యము ఇచ్చి మమ్ములను విశ్వాసంలో స్థిరపరిచారు. బాబు అమెరికా అమ్మాయిని భార్యగా ఎంచుకున్నాడు. ఆ అమ్మాయి నా కుమారునితో అనోన్యంగా జీవిస్తూ మంచి కుమార్తెను పొంది, రెండవ బిడ్డ కొరకు ఎదురు చూస్తున్నారు. మంచి విశ్వాసిగా ఉండు మా కుటుంబంలో ఆప్యాయత పంచుకొనుట ప్రభువు అందించిన ఆశీర్వాదమని స్తుతిస్తూ ఘనపరుస్తున్నాను. కుమార్తె వివాహం కొరకు కనిపెట్టి ప్రార్ధన చేస్తున్నాను. నా జీవితంలో బాల్యం నుండి నేటి వరకు ఎన్నో మేలులతో ఆశీర్వదించి ఆత్మీయ కుటుంబంలో నిత్యము సహవాసమందిస్తూ, నన్ను, నా భర్తను ఆరోగ్యంగా కాపాడుచూ నడిపిస్తున్న దేవునికి స్తుతి స్తోత్రము చెల్లిస్తున్నాను. అద్భుత రీతిగా మామగారి ఆస్తిలో కొంత మాకు స్వాధీనము చేయుటకై నిర్ణయించారు. మా భర్తగారు, నేను ఇండియాకు వెళ్ళి అందరి ప్రేమను పొందాము. అది దేవుని ఉచిత కృపగా భావిస్తున్నాను. నాకు కళ్ళు ఆపరేషన్ జరిగిననూ సంపూర్ణ ఆరోగ్యము కలిగి దేవునిని ఘనపర్చుచున్నాను. మీకు సదా దీవెనలు కలుగును గాక! ఆమెన్.

# 12. ఈ తరములో భూమిపై పరమ కానాను అనుభవాలను ఇచ్చి ఆశీర్వదించారు.

**శ్రీమతి లీలా, హైదరాబాదు.**

**"అంత్య దినములయందు నేను మనుష్యులందరి మీదను నా ఆత్మను కుమ్మరించెదను. మీ కుమారులును, మీ కుమార్తెలును ప్రవచించెదరు. మీ యవనులకు దర్శనములు కలుగును. మీ వృద్ధులు కలలు కందురు."**
**అపొ.కా. 2:17**



ప్రభువు యొక్క అధికమైన ప్రేమను బట్టి గొప్పదైన ఆయన కృపను బట్టి ఆయన నా జీవితములో చేసిన ఆశ్చర్యమైన అద్భుతమైన కార్యములు మీకు తెలియజేయాలని మీ ముందుకు వచ్చాను.
మనమెలా ఉన్నప్పటికీ ఆయన మనలను తన బిడ్డలుగా అంగీకరిస్తారు అయితే ఆయన బిడ్డలుగా నిలచి ఉండాలి అంటే మనము ఆయన చేతిలో దిద్దబడాలి, చెక్కబడాలి, సరిచేయబడాలి.

ఒక ఆభరణమును కంసాలి తయారు చెయ్యాలి అంటే తన మనసులో ఉన్న ఆభరణము రూపు రావాలి అంటే ఎంతో జాగ్రత్తగా తగిన వేడితో దానిని ఉంచి, వంచి తయారు చేస్తాడు వేడి ఎక్కువ అయితే విరిగిపోతుందని, తక్కువ అయితే వంచడానికి రాదు అని పరలోకపు తండ్రి మనలను చాలా జాగ్రత్తగా సరియైన వేడిలో అంటే అవసరమైన శ్రమలను మాత్రము అనుమతించి మంచి ఆభరణములుగా మనలను తయారు చేస్తారు. ఆయనకు ఉపయోగపడే పాత్రలుగా తయారు చేస్తున్నారు.

మనలో పనికి రాని తీగెలను పెరికి పారవేస్తున్నారు. ఆయన మనలను ఇలా చెక్కుతూ, దిద్దుతూ మనలో చేదును కూకటి వేళ్లతో పెరికి వేస్తుంటే మనకు చాలా నొప్పి బాధ కలుగుతుంది. ఆయన శిక్షణ ఒక్కోసారి చాలా కఠినంగానే ఉంటుంది. అయినా అది మన మేలు కొరకే, ఈ రోజు రేపు మేలు కాదు. ఈ సంవత్సరం పై సంవత్సరం మేలు కాదు మొత్తం జీవితానికి మేలు చేయాలని ఆయన సంకల్పము. ఇంత వరకు నాకు చేసిన మేలులు ఆయన నాపై చూపిన కృప గురించిన సంగతులు మీతో పంచుకోవాలి అని.

నా పేరు లీల. కృష్ణా జిల్లాలోని ఘంటసాలపాలెం మా వూరు. ఇప్పుడు అయితే మేము హైదరాబాద్‌లో ఉంటున్నాము. నిజదేవుని ఎరుగని కుటుంబములు మావి. మా వివాహామునకు

కొద్ది సంవత్సరములు ముందు మా అత్తగారి కుటుంబము ప్రభువును నమ్ముకోవడం జరిగింది.

అందరి దేవుళ్ళు ఒక్కటే అనే మా నాన్నగారు ఈ సంబంధం వచ్చినప్పుడు వారు ప్రార్థన చేసుకుంటారు అంటే పట్టించుకోలేదు కాని వారి పద్ధతిలో వివాహం జరిగించడానికి ఇష్టపడలేదు. నేనూ ఒప్పుకోలేదు. అయితే అది దేవుని చిత్తము కాబట్టి సంవత్సరం తరువాత పరిశుద్ధవివాహము మా అత్తగారి గృహములోనే జరిగింది.దేవుడు అంటే తెలియని మాకు, ఏ మాత్రం భక్తిలేని మాకు పరిశుద్ధవివాహం జరిగించారు పెద్దలు.

మా వూరు అంతటిలో పురుషులలో మా మామయ్యగారు ఒకరే ప్రార్థన చేసికునేవారు. ఆయనను 'ప్రార్థన శ్రీరామమూర్తిగారు' అనేవారు. ఆ రోజులలో మా యింటిలోనే ఆదివారం ఆరాధనలు జరిగేవి. నేను ఎప్పుడు వెళ్ళేదాన్ని కాదు. వివాహం తరువాత నాకు చాలా సమస్యలు, శ్రమలు కలిగాయి. వాటిని పరిష్కరించుకోవాలి అని చాలా ప్రయత్నములు చేశాను. మా నాన్నగారు మాకు చాలా నేర్పేవారు మీకు ఏదైనా శ్రమ, కష్టము వస్తే ఎవరికి చెప్పకూడదు జ్ఞానముతో మీరే పరిష్కరించు కోవాలి అని. మా నాన్నగారు దేశభక్తులు. దేశభక్తి గురించి, దేశభక్తుల గురించి చెబుతూ చదివిస్తూ ఉండేవారు. ఆయన పెంపకము ప్రభావము నా మీద ఎక్కువే ఉండేది అప్పటికి ఇప్పటికి.

నా సమస్యలు మాత్రము పరిష్కరించబడలేదు. ఇంకా జటిలం కాసాగాయి. వీటిని పరిష్కరించుకోవడం నా వల్లకాదు. అనే సమయమునకు ప్రభువు నన్ను దర్శించారు. అప్పటికి మా వివాహం జరిగి పది సంవత్సరములు మాకు ముగ్గురు పిల్లలు.

మొదటిగా ఒక కల; నా దగ్గరకు ఒక పాము త్వరత్వరగా వస్తోంది. నేను చాలా భయపడి పోతున్నాను. అప్పుడే "భయపడకు భయపడకు" అనే స్వరము. ఆ స్వరముతో బాటు ఒక పెద్దాయన తెల్లని వస్త్రములు తెల్లని గడ్డముతో దిగి వచ్చారు. ఆయన రాకతో ఆ పాము ఎటు వెళ్ళిపోయిందో తెలియదు. కలను మా అత్తగారికి చెప్పినప్పుడు ఆయన యేసు ప్రభువే అన్నారు. నేను అయితే నమ్మలేదు. ఎందుకంటే నేనెప్పుడూ ఆయనకు ప్రార్థనచేయలేదు. మా యింటిలో ప్రార్థనలు జరుగుచున్నప్పుడు విశ్వాసులకు కావలసినవన్నీ సమకూర్చి వారు ప్రార్థించే సమయానికి నా గదికి వెళ్ళిపోయేదాన్ని అందుకే యేసుప్రభువు అని చెబితే నమ్మలేదు.

ఒకరోజు ఒక మాట నాతో చెబుతున్నారు ఒకరు; "నేను నీ కష్టమును, కన్నీటిని చూసి నీకు సహాయము చేయదానికి వచ్చాను" అని నాతో అలా మాట్లాడేవారు. బైబిల్‌లో దేవుడు అని కాస్త ఆలస్యంగానైనా తెలిసుకున్నాను. తరువాత ప్రార్థించడం మొదలు పెట్టాను.

తరువాత ఒక కల: పెద్ద పాము. గదంత బారుఉంది. దాని తల లావుగా ఉంది. అయితే దాని తల భూమిలోనికి దిగిపోయి ఉంది. దాని తల మీద పెద్దరాయి పడిఉంది.

యేసుప్రభువు దేవుడు అని తెలిసికొని ఆయన సిలువ దగ్గర ఎప్పుడు మోకరించాలో అప్పుడు క్రీస్తు విజయమునకు సూచనగా అపవాది తల చితక్కొట్టబడి ఉంది అని తెలిసింది.

ఒకరోజు గదంతా వెలుగుతో నింపబడి ఉంది. ఆశ్చర్యంగా కళ్ళు తెరచాను. అప్పుడాయన

అంటున్నారు;– “నీకు వెలుగు వచ్చియున్నది లెమ్ము” అని నేను ప్రార్థన చేసికొనే దానిని కాని సంఘమునకు వెళ్ళేదాన్నికాదు. ఎందుకంటే పాస్టర్లు హిందూ దేవుళ్ళని తిడుతారు అని

పరిశుద్ధాత్ముడు దిగివచ్చి నన్ను ప్రార్థనలో నడిపించేవారు. ఎలా మోకరించాలో, ఎలా విధేయతగా ఉండాలో, ఎలా ప్రార్థించాలో నేర్పించేవారు. పుట్టిన పసికందును తల్లి పెంచిన రీతిగా! అప్పుడప్పుడు బొట్టుతీయమని చెప్పేవారు కొన్నిసార్లు చెప్పిన తరువాత నేను అడిగాను;– ప్రభువా నీ కుమార్తెను అని నీకు తెలుసు, నాకు తెలుసు నేనీ బొట్టు చిన్నప్పటినుండి పెట్టుకుంటున్నాను. ఎందుకు తీయడం ప్రభువా అని అడిగాను.

“నీవు నా కుమార్తెవు అని లోకమునకు తెలియాలి” అని అన్నారు. ఆయన మాటలో శక్తి ఉంది. వెంటనే బొట్టు పెట్టుకోవడం మానివేసాను. తండ్రిలా ఆదరించారు, గురువులా బోధించారు, స్నేహితునిలా సరిచేశారు. ఒక్కోసారి లెక్కలు రాని విధ్యార్థికి లెక్కల మాష్టారు తొడపాశం పెట్టి లెక్క నేర్పించిన రీతిగా కొన్ని పాఠాలు దండనతో నేర్పించారు అంటే శ్రమలతో. ఒకరోజు పగటి వేళ ఒక నెంబరు చూపించారు. అది ఒక లారీ నెంబరు. ప్రక్కనే ఉన్న నా భర్తకు ఆ నెంబరు చెప్పాను. ఆయన ఆశ్చర్యంగా చూసి ఆ నంబరు లారీ కొనాలని అనుకుంటున్నాను అన్నారు.

“ఆ నంబరు లారీతో అంతా నష్టమే వస్తుంది” అని దేవుడు చెబుతున్నారు అని చెప్పాను.

అయినా 6,7 నెలలు తరువాత ఆ నంబరు లారీ తీసుకొని వైజాగ్ వెళ్ళడం జరిగింది. అది 1996 సం॥ ఆ సంవత్సరము దేవుడు విశాఖపట్టణముపై తన ఆత్మను కుమ్మరిస్తానని అక్కడి సంఘములకు వాగ్ధానమిచ్చిన సంవత్సరము.

దక్షిణ కొరియా దేశంలో సంవత్సరం చివర విశ్వాసులు ప్రార్థిస్తూ ఉండగా ప్రవచనము ద్వారా భక్తులకు సెలవిచ్చిన మాటలు. వారు మ్యాప్ చూసుకొని వారికి చెప్పిన ఆ పట్టణము అనగా విశాఖపట్టణమును వెదకి పట్టుకొని ఆ పట్టణ ప్రజలకు ఆ శుభవార్తను తెలియజెప్పిన సంవత్సరము. ఆ సంవత్సరము మేము విశాఖపట్టణములోని గాజువాక ప్రాంతమునకు వెళ్ళాము. మేముంటున్న ఇంటికి దగ్గరలోనే మా గ్రామస్తులు నాభర్తకు పరిచయస్తులు, ప్రార్థనా పరులు మమ్మల్ని ప్రేమతో ఆదరించారు. వారి దగ్గర దేవుని గురించిన అనేక సంగతులు తెలిసికున్నాను. వారితో బాటు ఆరాధనకు, రెవ. సుధీర్ కుమార్ మహంతిగారు నడిపిస్తున్న సి.ఎల్.సి. చర్చ్‌కు వెళ్ళడం ఆరంభించాను. నాతో పాటు పిల్లలు వచ్చేవారు.

అక్కడ పాస్టర్‌గారు హిందూ దేవుళ్ళని తిట్టడం నేను వినలేదుగాని; దేవుడు మనలను ఎంత ప్రేమిస్తున్నాడో చెప్పడం విన్నాను. మన మెలా ఉంటామో, ఎలా ఉండాలో, ఎలా ఉండకూడదో చెప్పడం విన్నాను. ఆ సంగతులు నేర్చుకున్నాను.

చక్కని ప్రార్థనా కూడికలు జరిగేవి. ఒక తల్లిగారు ఎలా రక్షించబడాలో, చెప్పినప్పుడు నేను ప్రార్థించాను. నన్ను రక్షించండి ప్రభువా, నా పాపములు క్షమించండి మీకు వ్యతిరేకముగా చేసిన పాపములు జ్ఞాపకము చేయమని ఆదాము నుండి సంక్రమించిన పాపశాపములు కొట్టివేయమని వేడుకొంటున్నాను. ప్రభువు నా ప్రార్థన ఆలకించి ఒక రోజు అర్థరాత్రి దాటిన

తరువాత ఇలా చెప్పారు. "ఇప్పుడు నీవు దేవుని కుమార్తెవు అనబడుదువు. సంతోషించి గంతులు వేయుము". ఆయన మాటతోబాటు నాలోనికి తెల్లగా, మృధువుగా, మెరుపులా ఉన్నది పోయబడింది. అప్పుడు నాకెన్నో సమస్యలు ఉన్నాయి కాని నేను ఎంతో సంతోషించాను. ప్రభువు నా లోనికి సంతోషం కుమ్మరించారా! అన్న రీతిగా ఆనందించాను. ఎందుకంటే హృదయాంతరంగము నుండి సంతోషం ఉప్పొంగింది.

ఆ తరువాత ఆ తల్లిగారు నీకు రక్షణ ఇచ్చారు గదా, నీపేరు జీవగ్రంథములో చూపించారు. నీకేమి పేరు పెట్టారో అడుగు అన్నారు. ప్రార్థిస్తూ అడిగాను నా పేరు ఏమిటి ప్రభువా అని, "నీ పేరు మరియ" అన్నారు. ఏ మరియ ప్రభువా అని అడిగాను. "మగ్ధలేనే మరియ" అని చెప్పారు. కళ్ళు మూసుకొని వున్న నా యెదుట నడుస్తూ చెప్పారు. నేననుకున్నాను నా చేయి చాచితే ఆయనను తాకవచ్చు అని. నా దేవుడు మాట్లాడే దేవుడు.

యేసు ప్రభువును దేవునిగా నమ్ముతూ అందుకు సాక్ష్యార్ధముగా బాప్తీస్మము తీసుకున్నాను.

ఆ తరువాత జరిగిన మీటింగులలో పరిశుద్ధాత్మను పొందుకున్నాను. ఆ మీటింగు చివర పాస్టరుగారు సేవకు సమర్పించుకునే వారు లేచి నిలబడండి అని పిలుపునిచ్చారు. కొందరితో బాటు నేను నిలబడ్డాను అయన ఒక్కొక్కరికి ప్రార్థన చేస్తున్నారు. నాకు పాస్టర్‌గారు ఇంకా దూరంగా ఉండగానే నాలో నుండి ఒకరు స్తుతి స్తుతి అని చెబుతున్నారు. అది నేను కాదు అని నాకు అర్థం అవుతుంది. కాని ఏమి జరిగిందో తెలియదు. ఆ తరువాత రోజు ఇంటిలో ప్రార్థిస్తూ ఉండగా క్రొత్త భాషలు వచ్చాయి. దేవుడు పరిశుద్ధాత్మను అనుగ్రహించాడు.

ఆ రోజులలో నేనొక ప్రార్థన చేస్తూ ఉండే దానిని. ఈ పట్టణములో ఆత్మను కుమ్మరిస్తానని వాగ్దానము చేశారు. ప్రభువా నా పైన నీ ఉజ్జీవపు ఆత్మను క్రుమ్మరించండి, ఉజ్జీవములో నేను ఉండాలి. అపొస్తులులపై క్రుమ్మరించిన ఆత్మను నాపై క్రుమ్మరించండి అని ప్రార్థించే దానను. ఒక రోజు తలుపులన్నీ మూసివున్న గదిలో నేను ప్రార్థిస్తూ ఉండగా రివ్వున వీచేగాలి లోపలికి వచ్చి నాపై వ్రాలగా నేను భాషలతో ప్రవచించాను. ఇంకొక రోజు అగ్ని నాపై వ్రాలగా నేను ప్రార్థించాను. ఇంకొక రోజు ప్రార్థిస్తూ ఉండగా దూరదేశము నుండి పావురము బయలుదేరి వచ్చింది. చాలా దూరము ప్రయాణించిందని నాకు అర్థం అవుతోంది. నేను ప్రార్థన ఆపి కళ్ళుమూసి ఆ పావురమును చూస్తూ ఉన్నాను. వచ్చి వచ్చి నాపై వ్రాలగా నాలో నుండి వేగంగా బలంగా పరిశుద్ధాత్ముడు ప్రార్థించాడు.

మన ఇహలోకపు తండ్రులు మనకు మంచి ఈవులనియ్య నెరిగియుండగా పరలోకపు తండ్రి నిశ్చయముగా మనకు పరిశుద్ధాత్మను అను గ్రహించును అను వాక్యము నిజము.

కలలో నేనొక షాపుకు వెళ్ళాను అక్కడ దేవదూతలు వస్త్రములు విక్రయిస్తున్నారు. నేను వెళ్ళగానే ఒక చీర చూపించారు. అది నేను కొనుక్కోవలసిన చీర. ఆ చీరను చూసి నేను అనుకుంటున్నాను. ఇది చాలా ఖరీదయిన చీర కాని నా దగ్గర అంత డబ్బులేదు అని. దేవదూతలకు నా ఆలోచన అర్థం అవుతుంది. అప్పుడే ఒక పెద్దాయన దిగి వస్తున్నారు. ఆ

దూత ఆయనను చూపి 'మీ నాన్నగారు వస్తున్నారు' అని చెప్పాడు. అప్పుడు నేను ఆ చీరను తీసుకున్నాను. ఎందుకంటే ఆ ధనము మా నాన్నగారు చెల్లించివేస్తారు మరి.

నా అవసరత ఏది అయినా ఆత్మీయమైనది అయినా, భౌతికపరమైని అయినా, ఎంత పెద్దది అయినా ఆయనవైపు నిర్భయంగా చూడవచ్చు.

ఒకరోజు  కలలో అయితే అందరూ విశ్వాసుల ఉన్నారు. ఒక ఫంక్షన్ జరుగుతోంది. అందరూ మంచి మంచి వస్త్రములు ధరించియున్నారు. నా కెలాంటి వస్త్రము కనబడటం లేదు. మెలకువ వచ్చాక భయపడి ప్రభువును అడిగాను. ప్రభువా ఇది నువ్వు ఇచ్చిన కల అర్థం అవుతోంది. నా కెలాంటి డ్రస్ లేదు ఎందుకు ప్రభువా అని రెండు రోజులు అడిగాను. ఆయన సమాధానము చెప్పక పోవడంతో ఏడ్చాను. అపుడు ఇలా అడిగారు "నీ శరీరము ఎక్కడయినా కనబడుతుందా?"  లేదు ప్రభువా నా గోరు కూడా కనబడటంలేదు అన్నాను. మళ్ళీ జాగ్రత్తగా కల గుర్తుచేసుకుంటూ "నేను నీకు మహిమ  వస్త్రమును ఇచ్చాను" అని చెప్పారు. ఆదాము, హవ్వమ్మలు పాపము చేయకముందు దిగంబరులుగా లేరు. వారికి మహిమ వస్త్రము ఉండేది. ఆజ్ఞాతిక్రమముతో దానిని కోల్పోయారు. ఇప్పుడు యేసు ప్రభువు మన పాపమును శాపమును కొట్టివేయడంతో మనము తిరిగి అన్నీ పొందుకోవచ్చు.  ఆ మహిమ వస్త్రమే నాకిచ్చారు ప్రభువు.

ఒక రోజు ప్రార్థిస్తూ ఉన్నాను. నా వస్త్రములు చాలా చాలా తెల్లగా మారిపోయాయి. నేనూ మారిపోతున్నాను. నేను నిజంగా మారిపోతున్నట్లే అనిపించి కళ్ళు తెరిచాను. అపుడు ప్రభువంటున్నారు; "క్రీస్తు పోలికలోనికి నిన్ను మార్చెదను" అని. ఆయన పోలిక ప్రేమ, మంచితనం, నీతి, పరిశుద్ధత. ఈ పోలిక నాకు ఇచ్చి నేనును నా తోటి సోదరీ సోదరులను ప్రేమించాలని ఆయన ఆలోచన అని తెలిసింది. నేనెందుకు ఆయనకు ప్రార్థించడం మొదలు పెట్టానో మీకు చెప్పలేదు కదూ! నా భర్త మద్యపానము అనే దురలవాటుకు బానిస అయ్యారు. ఆయనను దేవుడు మార్చుతారు అని నేను యేసుప్రభువును నమ్మాను. కాని ఆయన నన్ను మార్చుతున్నారు. ఆ సమస్యను అలాగే ఉంచి నాతో మాట్లాడుతూ, నన్ను దిద్దుతూ నాతో సహవాసం చేస్తూ ఉన్నారు. సమస్యలు ఎలా ఉన్నా నేను ఆయన ప్రేమను ఆస్వాదిస్తున్నాను. ఆ సమస్య ఎలా ఉన్నా నేను ప్రభువును విడిచి పోలేను. ఇంత ప్రేమను, స్నేహమును ఎవరు వదులుకుంటారు?

ఒకరోజు తెల్లవారక ముందు ప్రభువు ఇలా మాట్లాడుతున్నారు; "చలికాలము గడచిపోయెను, వర్షాకాలము తీరిపోయెను, వర్షమికరాదు పావురము స్వరము మన దేశములో వినబడుచున్నది లే, లే నా కుమార్తె" అని.  పరిశుద్ధాత్ముడు మన దేశములో తన స్వరము వినిపిస్తూ దేశస్తులను మేల్కొల్పుతున్నాడు, నేనును మేల్కొనవలెను ఆయన చెప్పేది వినవలెను.

బాప్తీస్మము, రక్షణ, పరిశుద్ధాత్మ, ఉజ్జీవము ఇవన్నీ నాకు అనుగ్రహించిన తరువాత ఒక రోజు మరొక కల వచ్చింది అదేమనగా: తండ్రియైన దేవుడు ఎత్తైన సింహాసనంపై కూర్చున్నారు.

ఆయన పాదముల వద్ద నేను కూర్చుని ఉన్నాను. ఆయన అడిగారు; “ఎంతసేపు ఇలా కూర్చుంటావు” అని. (అంటే మేము వైజాగ్ నుండి వెళ్ళిపోవలసిన పరిస్థితి కాని నేను ఇక్కడే ఉంటాను ప్రభువా అంటున్నాను) మరి ఏమి చెయ్యాలి ప్రభువా అని అడిగాను. “వెళ్ళు, వెళ్ళి నీవారి మధ్య సాక్షిగా ఉండు” అని చెప్పి లేచి వెళ్ళిపోయారు.

నీకు నూతన హృదయం ఇచ్చాను అని చెప్పారు. కొత్త హృదయం సంతోషించే మనసు కష్టమయినా, నష్టమయినా సంతోషంగా ఉండే మనసు ఇచ్చారు. అప్పటికే లారీలో అంతా నష్టమే వస్తోంది. అప్పుల వారికి లారీ ఇచ్చేసి మా గ్రామమునకు వెళ్ళిపోయాము.

పిల్లలు ముగ్గురూ చిన్నవాళ్ళు ఏమి చెయ్యలేని పరిస్థితి కాస్త విచారపడుతూ ఉండగా ప్రభువు ఇలా చెప్పారు. “దేనిని గురించి నీవు చింతించవద్దు నేను నీకు ఎంత అయినా ఎప్పుడయినా ధనము ఇవ్వగలను, నువ్వు నన్ను తెలిసికోవాలని” చెప్పారు.

ఒక రోజు నన్ను బాగా విసిగిస్తున్న వ్యక్తితో కాస్త గట్టిగా మాట్లాడాను, కోపంగా కూడా మాట్లాడాను. ఆ తరువాత ప్రభువు నన్ను ఇలా ప్రశ్నించారు. “నేను తియ్యని ద్రాక్షవల్లిని తీసుకొచ్చి పెడితే నువ్వు ఎందుకు కారు ద్రాక్షలు కాస్తున్నావు” అని. ఎందుకు అంటే వారిని ప్రేమించమని ప్రభువు నాతో చెప్పారు. నిరంతరము నిందిస్తూ, హింసిస్తూ ఉండే వారిని ప్రేమించడం నాకు చేతకావట్లేదు ప్రభువా అని కన్నీరు కార్చాను. ఆయన అన్నారు “నేను నేర్పిస్తాను” అని. నేర్పించారు. వారి హృదయంలో బాధ కూడా నాకు చెప్పారు. తరువాత వారి మీద జాలిపడటం వారిని ప్రేమించడం ఎలాగో అర్థమయింది.

ఎవరయినా అనవసరంగా మనలను నిందిస్తున్నారు అంటే వారి హృదయస్థితి సరిగాలేదు. వారి మనస్సులో నెమ్మది లేదు, సంతోషము లేదు, నిందలు వినకుండా వారి మనసు చూడాలి. వారి కష్టము చూసి సహాయం చేయగలగాలి. ఆయన బిడ్డలుగా ఇది మన బాధ్యత.

ఇంకొకసారి హింసించే వారిని గురించి ప్రభువుతో ఇలా అన్నాను; వీరు నా హృదయంను తూట్లు పొడుస్తున్నారు ప్రభువా అన్నాను, “నా హృదయమును కూడా తూట్లు పొడుస్తున్నారు మరి” అన్నారు. నా కష్టములో ఆయన ఎప్పుడూ నన్ను విడువలేదు. మా వూరి కొచ్చిన కొద్ది కాలమునకు ప్రభువు ఒక మాట చెప్పారు. “నేను నిన్ను ఒక పట్టణమునకు తీసుకొని వెళ్తాను. ఆ పట్టణములోను, నువ్వు వెళ్ళబోవు సంఘములోను నేను నా ఆత్మను క్రుమ్మరిస్తాను” అని. కొద్దికాలమునకు మా అత్తగారు అనారోగ్యముతో హైదరాబాదులోని హాస్పిటల్‌లో చేర్పించబడ్డారు. ఆమెను చూడడానికి మేము హైదరాబాద్ వెళ్ళాము. కొన్ని రోజులు వారితోనే ఉన్నాము. ఒక ఆదివారం ఆరాధనకు వెళ్ళాము. విజయవాడలో ఉన్న మరనాథ విశ్వాస సమాజము వారు అపుడు హైదరాబాద్‌లో కూడా సంఘం స్థాపించారు. గుళ్ళపల్లి మోజెస్ చౌదరిగారు మా మామగారికి పరిచయస్తులు కాబట్టి మేము ఆ సమాజమునకు వెళ్ళాము. ఒక ఆదివారము సమాజములో ప్రార్థిస్తూ ఉండగా దేవుని ఆత్మ బలముగా నా మీదికి దిగిరాగా నేను ప్రవచించాను “ఈ పట్టణములోనూ, ఈ సంఘములోనూ నేను నా ఆత్మను క్రుమ్మరించబోవుచున్నాను”అని. అప్పుడు అనుకున్నాను మేము రావలసిన పట్టణము ఇదే

అని, సంఘము ఇదే అని.

పల్లెటూరిలో ఉన్న కొద్దిపాటి పొలమును అమ్మివేసి అయిన వారి చేతికి ఇచ్చాము. వడ్డీ సహాయంతో బ్రతకవచ్చుని, దేవుని మాట ప్రకారము ఈ పట్టణమునకు వచ్చాము. ఎలాంటి ఉద్యోగము కాని వ్యాపారముకాని లేదు.

ముగ్గురు చిన్నపిల్లలు ఎన్నో సమస్యలు ఏ ఆశలేదు. దేవుడు వున్నారు, ఆయనే ఆధారం అనుకున్నాను. సంఘము ఆదరించింది, కుటుంబమునకు అండగా ఉంది. సమృద్ధిగా వాక్యము దొరికే సంఘము. ఈ సంఘమును గుళ్ళపల్లి మోజెస్ చౌదరి గారు, డా॥ నిరీక్షణా కంచెర్ల గారు, శ్రీమతి తబిత గారు నడిపిస్తున్నారు. కొత్తలో, శ్రమలలో ఏమి గుర్తు ఉండేదికాదు కాని పరిశుద్ధాత్ముడు ఆత్మజ్ఞానమునిచ్చి ఎప్పుడు ఎలా ఉండాలో ఎలా ప్రవర్తించాలో నేర్పించారు. సంఘము ఒక గొప్ప విశ్వావిధ్యాలయము. అ....ఆ...ల చదువుల నుండి గొప్ప గొప్ప డాక్టరేట్ చదువుల వరకు ఇక్కడే చదువుకో వచ్చును. లోకములోని విశ్వవిధ్యాలయములలో దొరకని జ్ఞానము ఇక్కడ పొందుకొనవచ్చు.

దేవుడు వాక్కుద్వారాను, దర్శనము ద్వారాను, కలలు ద్వారాను నన్ను దర్శిస్తున్నారు. శ్రమలలో సంతోషముగా ఉండడం నేర్చుకున్నాను. నా పరిస్థితి ఏది అయినా ఆయన మార్చివేయగలడు. ఆయనయందు విశ్వాసము నన్ను నిలబెట్టింది. ఈ దేవుడు రోగాలు తగ్గిస్తాడు, ఆశీర్వదిస్తాడు, వ్యసనపరులను మారుస్తాడని విన్నాను కానీ మనిషిలో తరతరాలుగా పేరుకుపోయి ఉన్న పనికి రాని చెత్తను తొలగింపగలరని, మనిషి వ్యక్తిత్వమును నూతనముగా రూపించగలడని తెలిసుకున్నాను. తోటి మనిషి ప్రవర్తనతో సంబంధంలేకుడా వారిని ప్రేమించడము, వారి కొరకు ప్రార్థించడము, అవసరమైతే సహాయము చేయగల ఉన్నతమైన మనసును ఇవ్వగల గొప్పవాడని అర్థం అయింది.

ఆయన కాడి నా భుజము మీద ఉంటే ద్వేషించే వారిని సహితము ప్రేమించగలను. ఈ సంగతి చాలా ఆశ్చర్యము కలిగించింది. నాకు ప్రభువు ఆర్థిక ఆశీర్వాదములు ఇచ్చారు అని సాక్ష్యమివ్వడం కంటే నా మనసును దేవుడు ఎలా నూతనపరచుతున్నారో సాక్ష్యమివ్వడానికి ఇష్టపడతాను. ఒక సంఘటనతో దాదాపు మరణించిన స్థితిలో నా భర్త హాస్పిటల్‌లో చేర్పించబడ్డారు. అసలు ఆయన బ్రతకడు కాబట్టి హాస్పిటల్‌లో చేర్పించుకోము అన్నారు డాక్టర్లు. తెలిసిన వారి సహాయంతో, తెలిసిన డాక్టర్ల సహాయముతో ఎలాగో హాస్పిటల్‌లో చేర్పించాము. అతను ఎట్టి పరిస్థితిల్లోను బ్రతకడు, బ్రతికినా బెడ్‌పైనే తన చేతితో ఒక గ్లాసు కూడా లేపలేడు అని ఆ రోజు డాక్టర్లు చెప్పిన మాట. ఈ 24 గంటలు, ఇంకో 24 గంటలు అంటూ 5 రోజులు ఐ.సి.యు.లో ఉంచారు. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉంది.

వారం రోజులు హాస్పటల్‌లో ఉన్నాము. అపుడు డాక్టర్లు అన్నారు. ఇప్పుడు బాగానే ఉన్నాడు కాని నోటితో ఏ ఆహారము ఇంకా 6 నెలలుపాటు తీసుకోలేడు కాబట్టి ఆపరేషన్ చేసి ట్యూబ్ అమరుస్తాము. ఆహారము దాని నుండి మీరు ఇవ్వాలి అని చెప్పి ఆపరేషన్ చేసి ట్యూబ్ అమర్చి ఇంటికి పంపించారు.

3 రోజులు తర్వాత కొంచెం టీ ఇవ్వమని మెల్లగా త్రాగేశారు. హాస్పిటల్‌కు వెళ్ళవలసిన 15 రోజుల లోపు నోటిద్వారా ఆహారం తీసికోవడం మొదలుపెట్టారు.

డాక్టర్లు చాలా ఆశ్చర్యపోయారు. ఆ డాక్టరు ఒక మాట అన్నారు. సురేంద్రా మేము నిన్ను బ్రతికించలేదు ఎందుకు అంటే ఈ అయిదు రోజులు నీకు మేము ఎలాంటి మందులు ఇవ్వలేదు. నీ భార్య ప్రార్థన చేసే దేవుడే నిన్ను బ్రతికించాడు అని నా దేవుని గురించి ఆ డాక్టరు సాక్ష్యమిచ్చారు. చచ్చిన వారిని సహితము బ్రతికించగల నా దేవుడు ఒక మాట అన్నారు.

"వాగ్దానమిచ్చాను కాబట్టి నేను నీ భర్తను బ్రతికించాను అనుకుంటున్నావా? లాజరును ఎలా లేపానో నీ భర్తను అలా లేపాను" అని నా ప్రభువు నాతో చెప్పారు. ఆయనకు నేనెంత ఋణపడి ఉండాలి. రెండు సార్లు చనిపోవలసిన యాక్సిడెంట్‌లో ఆయనను బ్రతికించారు. నా భర్తపట్ల ఆయనకు ఒక ఆలోచన ఉంది. ఒక ప్రణాళిక ఉంది. అది నెరవేరుస్తారు నా దేవుడు నమ్మదగిన దేవుడు. నన్ను ఎన్నో ప్రమాదములనుండి కాపాడారు. ఒకసారి కుక్కర్ పేలిపోయింది. కుక్కర్ విజిల్ చాలా సేపటి నుండి రాలేదు అని స్టౌవ్ కట్టేయడానికి వెళ్లాను. ప్రెజర్ అంతా కుక్కర్‌లో ఉండిపోయి నేను కట్టేయగానే అది చాలా పెద్ద శబ్ధముతో పేలిపోయింది. అందులో మరిగే చారు నా కళ్ళలో పడిపోయి కళ్ళు మూసుకు పోయాయి. విపరీతమైన మంట అప్పుడు ఇంటిలో ఎవరూ లేరు. నేను ప్రభువుతో అన్నాను; ప్రభువా ఏమి కనబడటం లేదు అని. ఒక అదృశ్య హస్తం నా చేతిని పట్టుకొని బయటకు నడిపించింది. ఈ పరిస్థితిలో నన్ను చూసిన మా చుట్టు పక్కల వారు ఇలా అనుకున్నారు;- 'ఈమెకు కళు ్ళ కనబడవు' అని. కాని నా కళ్ళకు ఇలా ఏ హానీ జరగక పోవడం చూసి - 'వీరి దేవుడు ఈమెను కాపాడారు' అని సాక్ష్యమిచ్చారు. ఆయన నన్ను, నా భర్తను, నా పిల్లలను కాపాడుతున్న విధానము బట్టి ఆయనకే లెక్కలేని స్తుతులు చెల్లించుచున్నాను.

నాకెపుడూ ఒక కల చూపించేవారు, ఏమిటంటే కలలో ప్రయాణం చేస్తూ ఉండేదానను. కొండల్లో, గుట్టల్లో, రాళ్ళలో, నీళ్ళలో నాతోపాటు నా కుమారుడు ఒక్కడే ఉండేవాడు. నేను ప్రభువును అడిగాను. నాతోపాటు నా కుమారుడు ఒక్కడే కనబడుతున్నాడు ఎందుకని ప్రభువా అని అడిగాను. అప్పుడు ఆయన నాతో ఇలా చెప్పారు; "అతను నీ కుమారుడు కాదు, నీకు కుమారునిగా అనుగ్రహించబడిన యేసుక్రీస్తు" ఆయన ఎపుడూ నాకు తోడుగా ఉన్నారు. రక్షించబడిన నాటినుండి అప్పుడొకర్ని, అప్పుడొకర్ని ప్రభువు లోనికి నడిపించడానికి, శ్రమలలో, కన్నీటితో ఉన్న వారిని ఓదార్చడానికి, ధైర్యపరచడానికి కావలసిన మాటలు హృదయములో ప్రేమను ఉంచారు. వారు ధైర్యం తెచ్చుకొని ప్రభువుతో నిలబడితే ఎంతో సంతోషము కలిగేది.

కష్టములెట్లున్నను ఆయనలో ఆనందమే, అరణ్య మార్గములో ఆనందమే మరి. అద్భుతములు చూస్తాము. ఒకసారి పరలోకము చూపించారు. ఎంత అందముగా ఉందో! వర్ణించడము అసాద్యము. నేను ఆకాశములో ఎగురతూ యెహోవాయే దేవుడు అని ప్రకటించడమూ

చూశాను. ఇప్పుడు నా సాక్ష్యము ద్వారా నేను యెహోవాయే దేవుడు అని ప్రకటన చేయుచున్నాను నిందిస్తున్న వారి మీద, అన్యాయం చేసిన వారి మీద అప్పుడప్పుడు ఆయాసపడకుండా ఉండలేకపోయేదాన్ని, అప్పుడు ప్రార్థించే ముందు వారి కొరకు ప్రార్థించేదాన్ని. వారి కొరకు హృదయపూర్వకముగా ప్రార్థించినపుడు నాలో సమాధానము మరళా వచ్చేది. ఇంకా ఉదయమే పరలోకపు ప్రార్థన చేసేదాన్ని నిద్రలేచి కళ్ళు తెరవకముందే హృదయపూర్వకముగా పరలోక ప్రార్థన చేసేదాన్ని.

ఎందుకు అంటే ఎప్పుడూ అపవాది దృష్టి అంతా మన మీదే ఉంటుంది. మనము లేవక ముందే మన ఆలోచనలు పాడు చేస్తాడు. మన సహోదరుల మీద నిందలు మోపుతాడు. 'నీకు వారు అన్యాయము చేశారు. నిన్ను నిందించారు కాబట్టి పగతీర్చుకొ' మని ప్రేరేపిస్తాడు.

అపవాదికి ఎంత మాత్రము అవకాశము ఇవ్వకుండా ఉదయమే ఆయన రాజ్యమును ఆహ్వానించడము, ప్రభువా నీ రాజ్యము వచ్చును గాక, నా కుటుంబములో, నా సంఘములో, నా దేశములో ఆయన రాజ్యములో అపవాదికి ప్రవేశంలో ఉండదుకదా! నీ చిత్తము నా హృదయములో, నా జీవితములో, నా కుటుంబములో నెరవేర్పుబడును గాక అని దుష్టుడి నుండి తప్పించమని ప్రార్థిస్తూ ఉండేదాన్ని అలా అపవాది బాణముల నుండి తప్పించుకుని మనసులో నెమ్మది, ధైర్యము పొందుకునే దానను. ఒకసారి ప్రభువును ఇలా అడిగాను; ప్రభువా ఇన్ని శ్రమలు ఏమిటి? ఒకదాని తరువాత ఒకటి తట్టుకొవడం కష్టముగా ఉందయ్యా! అని అడిగాను. అప్పుడు ప్రభువు ఇలా చెప్పారు; "బంగారమును ఏడుసార్లు కరిగించి వడపోస్తేనే అది స్వచ్ఛమైన బంగారముగా మారుతుంది" అని చెప్పారు.

ఆయన ఒకమాట  మాట్లాడితే తిరిగి నేను ఇంకేమి ప్రశ్నించడానికి ఉండదు. మనుష్యుడు మాట్లాడినట్లు ఎవరును ఎన్నడునూ మాట్లాడలేదు. హైదరాబాద్ వచ్చిన తరువాత ప్రభువు తరచుగా ఇలా చెప్పేవారు. "నిన్ను కనానుకు తీసుకొని వెళతాను" అని చెప్పేవారు, నా కర్థమయ్యేది కాదు. అప్పటికి పెద్దమ్మాయి ఇంటర్ అయిపోయింది. తనంది ఇలా; 'నేను జాబ్ చేస్తూ చదువుకుంటాను' అని, ఏమీ మాట్లాడలేని స్థితి. జాబ్‌లో జాయినయింది. ఒక సంవత్సరము ఎక్స్‌ఫిరియన్స్‌తో డెల్ అనే ఇంటర్నేషనల్ సంస్థలో చేరింది. తరువాత పిల్లల చదువుకు తోడ్పడింది. కుమారుని చదువు చివరలోనే కుమార్తెల వివాహములు జరిగాయి. ఎంతో ఘనంగానూ, సంతోషంతోనూ వివాహములు దేవుడే జరిగించాడు. ఎందుకు అంటే మాకు అసాధ్యము కాబట్టి. దేవునిని ఎరుగని బంధువులు, తెలిసిన వారును అన్నారు; 'నిజంగా మీ దేవుడే మీకు సహాయము చేస్తున్నాడ'ని నా భర్త కూడా ఆ వ్యసనము నుండి విడిపించబడ్డారు. ఒకరోజు ప్రభువు మాట్లాడుతున్నారు, "నేను నిన్ను కనానుకు చేర్పించాను" అని, ఎలా ప్రభువా అని అడిగాను; "ఐగుప్తు పాపము నుండి విడిపించాను, అరణ్యమార్గము గుండా నిన్ను నడిపించాను, ఇప్పుడు కనానులో చేర్పించాను" అని చెప్పారు.

నా ప్రయాణం గుర్తుచేశారు. ఈ లోకములోని విధానములు, కట్టుబాటులు, సంప్రదాయాలు తెలుసుకొని, ఐగుప్తు పాపము తెలియదు. మొదటి మనిషి అయిన ఆదాము, హవ్వమ్మల

పాపము నాలో ప్రవేశించిదని తెలియదు, ఈ లోకములో సరిగా ఉండాలి అనుకున్నాను కాని సృష్టికర్త ఏమి చెబుతున్నారో తెలియదు. ఆయన దేనిని పాపము అని చెబుతున్నారో తెలియదు. ఆయన ధర్మశాస్త్రమేదో తెలియదు. పరిశుద్ధాత్మ ద్వారా ఈ సంగతులు తెలియజేసి నన్ను అరణ్యయాత్రకు నడిపించారు. అరణ్యములో ముళ్లు, రాళ్ళు, సింహాములు, పులులు, పాములు, సముద్రము, కొండలు, లోయలు.

సముద్రము లాంటి ఈతి బాధలతో నేను ఉండగా సముద్రమును ఎండి పోజేసి నన్ను సురక్షితముగా కనానుకు చేర్చించారు. లోపలిపోరాటములు, కోపము, అసహనము, చింత, దుఃఖాలు, ఈ పోరాటములతో విజయము ఇచ్చారు. కుటుంబ సంబంధమైన పోరాటములలో విజయమునిచ్చారు. ఎవరయినా అనవసరంగా విమర్శించినా నేను నవ్వుతూ వెళ్ళిపోతాను. నా పిల్లలు అంటారు! 'వాళ్ళు నిన్ను పొగడలేదమ్మా' అని. నేను అనుకుంటాను. నోటి మాటలు చేత కలుగు నొప్పి నాకు తెలియకుండా ఆయన నన్ను చాటుచేస్తున్నారు అని యోబుగ్రంథములో మాట నాకు గుర్తుకు వస్తుంది. ఇప్పుడు అయితే నేను అన్ని పోరాటములు ముగించుకొని ఆయన కనుదృష్టి నిరంతరము ఉండే కనానులో సమృద్ధిలో ఆనందిస్తున్నాను.

రోగములలోను, కరువులలోను, అసమాధానముతోను పుట్టి వాటితోనే చనిపోవాలని ఆయన కోరుకోవడంలేదు. పరలోక ఆనందము ఈ భూమిపై తన ప్రజలు అనుభవించాలని, సంతోషము, సమాధానము అనే ఆయన స్వాస్థ్యము మనము అనుభవించాలి అని ఆయన కోరుకుంటున్నారు.

ఒకమాట మీతో పంచుకోవాలి అనుకుంటున్నాను. దేవునిని మనము ఎరిగిన తరువాత మన తండ్రి అని, మన కోసము ప్రాణము ఇచ్చిన ప్రభువు అని తెలిసిన తరువాత ఆయన విధులు కట్టడలు నేర్చుకొనవలసిందే, ఇదే మనకు క్షేమము. మీకా 6,8లో ప్రభువు ఇలా చెప్పుచున్నారు. "మనుష్యుడా ఏది ఉత్తమమో అది నీకు తెలియజేయబడియున్నది; న్యాయముగా నడుచుకొనుటయు కనికరమును ప్రేమించుటయు "దీనమనస్సు కలిగి నీ దేవుని ఎదుట ప్రవర్తించుటయు , ఇంతే కదా యెహోవా నిన్ను అడుగుచున్నాడు" ఇశ్రాయేలీయుల ప్రజలకు ఆయన ధర్మశాస్త్రము ఇచ్చి అనుసరించమని చెప్పినపుడు వారు దానిని గైకొనక పోయినప్పుడు, ఆయన వారిని స్వంత పిల్లలని చూడలేదు. దేశదేశములకు వెళ్ళగొట్టారు. వారు అనుభవించిన శ్రమలు ఏ దేశస్తులు అనుభవించలేదని బైబిల్ చరిత్ర కూడా చెబుతోంది.

స్వంత పిల్లలనే ఆయన విడిచిపెట్టక తీర్పు తీర్చారు. మనమయితే అన్యజనాంగము నుండి రక్షించబడినవారము. ఆయన నీతి, న్యాయము అనుసరించక పోతే మనము ఏలాగు తప్పించుకోగలము. ఆయన న్యాయ విధులుపాటించి, దేవునికి, దేశమునకు, సార్వత్రిక సంఘమునకు మనము దీవెనకరముగా ఉండాలని నా ప్రార్థన నేను భారతదేశదేశ పౌరురాలును నాకు నా దేశమంటే ప్రేమఉంది. నేను ఏ మతమూ పుచ్చుకోలేదండి సృష్టికర్తకు మతము ఒకటి ఉందని ఎవరు చెప్పగలరు?

భూమిని, ఆకాశమును అందున్న సమస్తమును సృష్టించిన తండ్రి తన కుమారుని పిలిచి; "నా ప్రజలు వారి పాపములతో విసిగియున్నారు కాబట్టి ఎలా జీవించాలో వారికి నేర్పించి, వారి పాపశాప విమోచన కొరకు నీ ప్రాణమును బలిగా అర్పించ"మని తండ్రి ఆదేశిస్తే; విధేయుడైన ఆ కుమారుడు క్రీస్తుయేసు, తండ్రి చెప్పిన రీతిగా తను జీవించి లోకమునకు చూపించి తన ప్రాణమును మన కొరకు అర్పించారు. ఈ సంగతి రూఢిగా తెలిసిన తరువాత ఆయనను దేవుడు అని నమ్మి ఆయన ముందు మోకరించాను. అంతటి ప్రేమను ఎవరు వదులుకోగలరు. ఇందులో మతము లేదు కదండీ! నా తండ్రి నా చిన్నప్పుడు ఏది మంచో, ఏది చెడో, ఏది మాట్లాడాలో, ఏది మాట్లాడకూడదో, ఎలా ఆలోచించాలో నేర్పించేవారు.

సమస్తముపై అధికారి అయిన నా పరలోకపు తండ్రి మరి ఎక్కువగా నేర్పించగలరు. కాపాడగలరు అలాగే కాపాడారు, నేర్పించారు. నా మరణము వరకు ఇలాగే సంరక్షించగలరు అని రూఢిగానమ్ముతున్నాను.

2016 సం॥ల క్రిందట తండ్రిమాట విని తండ్రిని నమ్మి ఆయన ప్రేమను లోకమునకు చూపించాలని వచ్చింది. యేసుక్రీస్తు ఒక్కడే, ఆయన 12మందిని శిష్యులుగా చేసుకున్నారు. ఆ పన్నెండు మంది ఇప్పుడు ప్రపంచ జనాభాలో సగము మందికి పైగా విస్తరించారు.

సగము పైగా క్రీస్తురాజ్యము బలము పొందుకొని అపవాదిని దాని అనుచరులను నరకమునకు వెళ్ళగొట్టి తాళము వేయవలెను. ఇంకను స్వాధీన పరచుకొనవలసిన హృదయములున్నవి. గెలిచిన క్రీస్తు గెలుస్తునే ఉన్నారు, ఓడిపోయిన అపవాది ఈ లోకమును విడిచి వెళ్ళిపోవలసియున్నది. ఇవన్నీ త్వరగా జరగాలి అంటే సార్వత్రక సంఘములో గొప్ప ఉజ్జీవము రావాలి. సమాజములోను సంస్కరణలు కావాలి.

ఈ పనిని సార్వత్రిక సంఘము చెయ్యాలి అని నా ప్రార్థన, పనియు అయి ఉన్నది.

యాజకులు బూరలు ఊదుచూ ముందు నడువగా ప్రధానులు, అధికారులు నీతి న్యాయములు అనుసరిస్తూ పరిపాలించాలి. ప్రజలు అనుసరించాలి. ప్రపంచమునకు సార్వత్రిక సంఘము దారి చూపాలి. అంతటి శక్తివంతమైన సంఘముగా రూపాంతరము చెందవలసియున్నది. ఇంకా పెక్కుమాటలు, దర్శనములు, కలలు ఉన్నాయి. కొన్ని మాత్రమే మీతో పంచుకున్నాను. ఇవి నా ఒక్కదానితోనే కాదండి, అయనను ఆశ్రయించిన వారందరితో, ఆయనను ఇంకా ఇంకా తెలిసికోవాలని అనుకునేవారందరితో ఆయన మాట్లాడతారు. అయితే కొందరు భయముచేతనో, ఇంకా ఏవైనా కారణములచేతనో ఆయన స్వరము వినలేకపోవచ్చును కాని ఆయన మనతో ముచ్చటించవలెనని కోరుకుంటున్నారు. ఆయన ప్రేమను మన ద్వారా లోకమునకు చూపించడానికి ఆయన ఇష్టపడతారు. ఎందుకు అంటే మనము ఆయన సృష్టి, మనమంటే ఆయనకు ప్రాణము పెట్టినంత ప్రేమ మరి.

నా ప్రభువు నాకెన్నో చేశారు. ఆయన ప్రాణము పెట్టుట ద్వారా వచ్చిన ఐశ్వర్యము అనుభవింపచేస్తున్నారు. క్రీస్తులో స్వతంత్రులుగాను, సమాధానము అనుభవించే వారిగాను, నీతిని అనుసరించువారిగాను నన్నునూ ఉంచుతున్నారు. నాదేశ ప్రజలు వీటిని అనుభవించాలి.

అందుకు నేనేమి చేయాలో చెబుతున్నారు. నా ప్రయత్నములన్నిటిని సఫలము చేస్తారనీ నమ్ముతున్నాను.

నా సాక్ష్యము చెప్పడానికి అవకాశము ఇచ్చిన అమెరికాలో ఉంటూ ప్రేయర్ సెల్ నడుపుతూ ఉన్న జయశీల గార్కి దేవుని ప్రేమను బట్టి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ప్రేయర్ సెల్‌ను దేవుడు దీవించాలనీ, విస్తరింపజేయాలని కోరుకుంటున్నాను.

ప్రభువు నాకు కొన్ని ఆలోచనలు తెలియపరచడంతో "మంచి విత్తనములు" అను చిన్న పుస్తకము వ్రాయగలిగాను. ఈ పుస్తకములో – "నిన్ను వలె నీ పొరుగువానిని ప్రేమించు" అనే ఆజ్ఞతో, పొరుగువానికి ఎలాంటి సహాయం చేయాలి. కుటుంబములు శాంతి, సమాధానముతో ఉండాలి అంటే క్రీస్తునెరిగిన వారు ఏమిచెయ్యాలి. అనే దానిగురించి వ్రాసాను. స్నేహితుల సహాయంతో ఆ పనిని చేసే ప్రయత్నంలో ఉన్నాను.

సాక్ష్యములను పుస్తకరూపములో ప్రచురపరుస్తూ, బావితరములకు ఈ సాక్ష్యములు అందించాలనీ తపన పడుతున్న గ్రేస్ విజయగార్కి, ఆవిడ పనిని ప్రభువు దీవించాలనీ, ఈ పుస్తకమును ప్రచురపరుస్తున్నందుకు కృతజ్ఞతలు చెల్లించుకుంటున్నాను.

ప్రేయర్ సెల్‌కు నన్ను పరిచయం చేసిన నా చిరకాల స్నేహితురాలు బాల గోలీ గారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. దశాబ్ధకాలముగా మా స్నేహమును ఆయనతో ఫలవంతము చేస్తున్న ప్రభువుకు బాలగార్ని బట్టి కృతజ్ఞతలు చెల్లించుకుంటున్నాను.

చదువుచున్న వారి అందరి హృదయములను ఉజ్జీవింపచేయవలెనని ప్రభువును ప్రార్థిస్తూ, సార్వత్రిక సంఘములో ప్రభావంతమైన ఉజ్జీవము కుమ్మరించాలని ఆకాంక్షిస్తూ, ప్రార్థిస్తూ

చదువరీ, మీకు కూడా అట్టి అనుభవాలు కావాలని ప్రార్థించండి. దేవుని సన్నిధి మీకు తోడైయుండును గాక. ఆమెన్.

# 13. చేతబడి ప్రభావము నుండి క్రీస్తు నన్ను రక్షించి విడిపించి నాకు రక్షకుడయ్యాడు.

**యేసు రత్నమ్మ, కడప.**

"నాకు మొఱ్ఱపెట్టుము నేను నీకు ఉత్తరమిచ్చెదను. నీవు గ్రహింపలేని గొప్ప సంగతులను నీకు తెలియజేసెదను" యిర్మీయా 33:3



పరిచయము :

ప్రభువు కృప వల్ల సాక్ష్యమును వివరించు భాగ్యము పొందగలిగినందుకు దేవుని స్తుతించుచున్నాను. నేను కడప దగ్గర పల్లెటూరులో నా బాల్య జీవితాన్ని గడిపాను. మా తాతగారు క్రైస్తవ మతంలో అడుగు పెట్టారు. నా పేరు యేసు రత్నమ్మ నామకార్థ క్రైస్తవులమే గాని క్రీస్తుతో సరియగు సంబంధము లేకుండా పెరిగాను. నా బంధువులంతా హిందువులుగానే ఉన్నారు. మా తల్లిదండ్రులకు ఏడుగురు సంతానము కల్గారు. ఆదివారము సండేస్కూలులో ఫలహారాలు పంచుతారని వెళ్ళవారము. మాంత్రికులను కూడా ఆశ్రయించేవారము. రమేష్ గారితో నాకు వివాహము అయింది. ఆ తరువాత నా ఆరోగ్యము క్షీణించింది. నా కడుపులో నొప్పి ఉండేది. ఆ రోజుల్లో అన్నయ్య సొలొమోను గారు హైదరాబాదులో నివాసముండేవాడు. నా ఆరోగ్యము గురించి శ్రద్ధ తీసుకొని డాక్టర్లకు చూపించేవాడు. నాకు ముగ్గురు సంతానము కలిగిననూ అన్నయ్య ఎక్కువ శ్రద్ధ చూపేవారు. నన్ను మాంత్రికుని చెంతకు తీసుకొని వెళ్ళినపుడు అతడు నల్ల కోడిని తెమ్మని ముగ్గు వేసి ఎడమ చేతితో కోడి మెడను కోసి రక్త తీసేవాడు. ఏవేవో కర్మ కాండలు చేసి నన్ను బాధించేవారు. నా ప్రవర్తన సరిగా లేనందున నన్ను మెంటల్ ఆసుపత్రిలో చేర్పించారు. నేను ఆరోగ్యంగా ఉన్నానని భ్రమపడేవారు. నాకు నిద్రపట్టేది కాదు. రోజంతా మెళకువగా ఉండి పగలు మధ్యాహ్నం 3 గం॥లకు ముఖం కడుగుకొనగా ఎద్దైనా తినడానికి పెట్టేవారు. మనసు దిగులుగా ఉండేది. ఆతరువాత కొన్ని సంవత్సరాలుగా బలహీనత తగ్గలేదు. బయటకు పారిపోయి రోడ్డు మీద పడిపోగా నా భర్త పిల్లలు ఇంటికి తీసుకొని వచ్చేవారు. మాకు దగ్గర పాస్టరు గారి ఇల్లు ఉండేది. ఆ సమీపంలో పడిపోయానంటా నా బలహీనతను ఆయన గమనించారు, క్రైస్తవులు పరిచయస్తులు ఎవరు లేరు. క్రిస్టమస్ సమయంలో బంధువులంతా చేరి ఒకే సారి చర్చికి వెళ్ళుట సంవత్సరములో జల్సాగా గడిపి తిరిగి ఇల్లు చేరేవారము. చర్చిలో పాస్టరు సురేష్

గారు ప్రార్థన కార్యక్రమమునకు నడిపించేవారు. నా కాళ్ళు చేతులు బిగుసుకొని ఉండేవి. నాకు గల అనారోగ్యంను గుర్తించి నా తలపై నూనె రాసి ప్రార్థించి తలపై చేతులుంచి బలమైన శక్తివంతమైన ప్రార్థన ప్రభావం వల్ల సైతాను శక్తికి బంధీని గనుక క్రింద పడిపోయాను. నా భర్త చాలా దయ ప్రేమతో ఆయా చోట్ల పడిపోయిన నన్ను ఎత్తుకొని ఇల్లు చేర్చి ఆహారము పెట్టేవారు. నా పరిస్థితి చూచిన సంఘస్తులు నలుగురు నా కొరకు నా స్వస్థత కొరకు భారంతో ప్రార్థించారు. మెల్లగా నేను మంచం దిగి మోకరించి ప్రార్థించుట నేర్చుకొన్నాను. క్రీస్తు మంచి రక్షకుడనియు మన పాపాల కొరకు బలియాగంగా తన రక్తము కార్చి మనలను రక్షించారు గనుక మన పాపాలన్నీ క్రీస్తు సముఖంలో ఒప్పుకొని కన్నీటితో ప్రార్థించి పాపవిమోచన పొందాలని హెచ్చరించారు. ప్రతి మాట నా నోటితో చెప్పించి ఒప్పుకోలు ప్రార్థన చేయించారు. నాకు ప్రార్థన చేయుట చేతకాదు. నాకు లోకాశలు అధికంగా ఉండేవి. సినిమాలు చూసేదాన్ని నగలపై విపరీతమైన ఇష్టం ఉండేది. క్రొత్త నగలు, చీరలు కొనాలనే పిచ్చి విపరీతంగా ఉండేది. వ్యాధి ఉన్న నాకు వ్యామోహాలు ఉండేవి.

గోళ్ళకు రంగు పెట్టుకోవాలనే ఆశ ఉండేది. పాస్టరు సురేష్‌గారు నా పరిస్థితి గమనించి, నా పాప స్థితిని గ్రహించేరీతిగా ఎన్నో విధాలుగా వ్యాకం బోధించి నాలో పరివర్తన కలిగించాలని తీవ్రంగా ప్రయత్నించారు. క్రీస్తు ప్రేమ బలవంతం చేయగా ఆత్మల భారము కలిగిన దైవజనులు అసహాయ స్థితిలో ఉన్న పాపుల రక్షణకై ఎన్నో విధాలుగా ప్రేమ, ఓర్పు చివరకు నా కొరకు విజ్ఞాపన చేసి భారంతో ప్రార్థించు విధము గ్రహించిన నాకు నా హృదయంలో చలనము కలిగింది. నేను జీవిస్తున్న వ్యర్థ జీవితముపై అసహ్యత కలిగింది. నాలో పశ్చాత్తాపం ఆరంభము కాగానే నా పాపాలన్నీ జ్ఞాపకం రాగానే కన్నీటితో దేవుని యెదుట ఒప్పుకొన్నాను. ఎన్నో పాపాలు చేశాను. లోకాశలలో మునిగిపోయాను. దేవుడిచ్చిన జీవితము పట్ల కృతజ్ఞత లేని స్థితిలో జీవించాను. పాపక్షమాపణ పొందిన స్థితిని నేను వాక్యానుసారంగా తెలిసికొన్నాను. బాప్తిస్మము అనగానేమి? ఎందుకు తీసుకోవాలి. పరిశుద్ధాత్మ నడిపింపు ఎలా ఉంటుంది. ఇవన్నీ మంచి సందేశాలు పాస్టరుగారి ద్వారా గ్రహించాను. అది పెంతెకోస్తు అనుభవాలు గల చర్చి గనుక పరిశుద్ధాత్మ అభిషేకము, ఆత్మీయ నడిపింపు, ఆత్మవరాలను గురించి చాలా వివరంగా అవగాహన కలిగిన తరువాత ప్రార్థన ద్వారా మారుమనస్సు పొంది బాప్తిస్మము పొందుటకు నిశ్చయించుకొన్నాను.

నా కుమార్తె, మా అన్న భార్య కూడా నాతో ఏకీభవించారు. పెంతెకోస్తు సంఘంలో చాలా మంది నగలు తీసివేస్తారు. అట్టి అనుభవం నాభర్తకు ఇష్టం లేనందున నన్ను బ్రతికి ఉండగానే చంపినట్లు అన్నీ తీసివేసావు. నీవు నీ చేతితో అన్న పెట్టినపుడు తినుటకు నాకు ఇష్టంలేదు అని బాధించేవారు. నేను ఆత్మీయంగా అభివృద్ధి పొందుచున్నందున ప్రభువా, పరిశుద్ధాలంకారములే నాకు అలంకారముగా కావాలి. గతంలో పిచ్చిగా లోకాశలపై బాహ్యా అలంకరణ పై తాపత్రయపడినాను. ఇప్పుడు నీ బిడ్డగా మారిన తరువాత నీకు నీవు కావాలి. నీ కొరకు నేను జీవించాలి. లోకాశలపై పూర్తి జయం ఇచ్చి నీ ఆత్మతో నన్ను నింపండి. అని ప్రార్థన చేశాను. దేవుని వలె పవిత్రమైన జీవితం జీవిస్తూ ఆయన సారూప్యంలోకి మారాలి. నా నోరు నీ మాటలే పలకాలి అని తలంచి ప్రార్థించాను. ముగ్గురు పిల్లల తరువాత బాబు

పుట్టాడు. నా బిడ్డలను భక్తి జీవితంలో నడిపించే ధన్యత ఇచ్చాడు. నా బిడ్డలు మంచి విద్యావంతులు అయ్యారు. రక్షణ పొంది బాప్తిస్మము తీసుకొన్నారు. నేను ఎక్కువ చదువుకోలేదు. గతంలో నేను బాధలలో ఉండగా నాకు మరణము కావాలన్నా బాధ కలిగేది. నా భర్త ప్రవర్తన నిర్లక్ష వైఖరితో నా బిడ్డల బాధ్యతలు ఎక్కువై ఎలుకల మందు తీసుకున్నాను. అద్భుత రీతిగా ప్రభువే సహాయపడి సకాలములో ఆసుపత్రిలో చేర్పించగా బ్రతికాను. దేవుడే బ్రతికించారు. నేడు అట్టి కోరిక రానీయక దేవునిని క్షమాపణ అడిగి తిరిగి ప్రభువును వెంబడిస్తూ విశ్వాస జీవితాన్ని కొనసాగించాను. నా భర్త కూడ సరైన విద్య లేనివాడు. నా బంధువులంతా మంచి విధ్యలో మంచి ఉద్యోగము చేసుకొనేవారు. మాకు ఆర్థిక పరిస్థితి సరిగా లేదు. స్వంత గృహము కూడ లేదు. ప్రతిసారి అద్దె ఇంటివారు ఖాళి చేయమని ఒత్తిడి చేసేవారు. నాకొక స్వంత గృహము కావాలని ప్రార్థించాను. ప్రతి అవసరమునకు ప్రార్థనయే ఆధారము, పిల్లల పరీక్షలు ఇంటర్వ్యు సమయంలో కన్నీటితో ప్రార్థించేదానిని. నా పాపాలన్ని క్షమించి నా బిడ్డలను కనికరించి మంచి జీవితాలు ప్రసాదించాలని వేడుకొనేదానను. నా కుమార్తె అమెరికాలో స్థిరపడిన తరువాత తల్లిదండ్రులను సన్మానిస్తూ మమ్ములను అమెరికా ఆహ్వానించిన విధానాన్ని బట్టి చదువు లేదు, డబ్బులేక ఇబ్బందులలో నుండి రప్పించిన క్రీస్తు గొప్పగా దీవించారు. ఏ బండ నుండి చెక్కబడ్డామో ఏ గోతి నుండి తీయబడితిమో అది మర్చిపోలేదు.

“నేనింతగా ఆశీర్వదించబడుటకు నేనేపాటివాడను, నీ కుటుంబము ఏపాటిది అని గొప్ప రాజైన దావీదు చెప్పగా, నేను ఎందుకు స్తుతించి ఘనపర్చలేనని తలుస్తూ ఉంటాను. 2సమూ 7:18

గతంలో మాంత్రిక శక్తి ప్రభావము నాపై నుండి బాధించిన రీతిగా ఎన్నటికీ ఆ స్థితి రానీయవద్దని నిరంతరము ప్రార్థించేదాన్ని. 2016 జనవరిలో చాలా శోధనలు బాధలు ఎదుర్కొన్నాను. పెద్దమ్మాయి ఇంటి వద్ద ఉన్న కాలంలో కాలు విరిగింది. నా కుమారుడు వచ్చి నన్ను చాలా ఆదరించాడు. ఆటోలో ఆసుపత్రికి తీసుకొని వెళ్ళారు. ఆయన రక్తము ఔషదముగా మార్చమని, ఆయన పొందిన గాయములచేత నాకు స్వస్థత లభిస్తుంది అన్న నమ్మకంతో ప్రార్థించాను. కాలు విరిగినదని తలంచిన నేను డాక్టరు పరీక్షల ద్వారా లోపం లేదన్నారు. కాలు క్రింద పెట్టి నడువలేని నన్ను ప్రభువే స్వస్థత పరచి దయ చూపారు. నిరంతరము దేవుని ధ్యానంలో గడిపే దానిని. సమీపంలో ఉపవాస ప్రార్థనలు జరుగుచున్నవని తెలుసుకొని వెళ్ళి ఏకీభవించి ప్రార్థన చేయుటకు నన్ను తీసుకొని వెళ్ళమని మా బిడ్డలకు చెప్పగా ఇంట్లోనే ప్రార్థించుకోమని చెప్పారు. నా కోడలు 12 రోజులకు సరిపడు బట్టలు సూట్‌కేసులో సర్దగా నాకు చర్చి సమీపంలో ఉన్న బంధువుల దగ్గర ఉంటూ ఉపవాస ప్రార్థనలో ఆత్మీయ బలము పొందాలని చాలా తపించాను. నా కొరకు పాస్టరమ్మగారు కుర్చి వేయమనగా వద్దని చెప్పి క్రింద కూర్చుని మోకరించి ప్రార్థించి ప్రార్థనలు జరుగు కాలములో దేవుని సన్నిధిలో ఆనందించాను నా కాలు అద్భుతంగా ప్రార్థన ద్వారా నడుచుటకు ఇష్టమైన స్థితి నుండి రక్షించి స్వస్థతనిచ్చి మీటింగులకు రాగలనన్న స్థితి గూర్చి సాక్ష్యము చెప్పాను. అనేక బాధలు, శోధనలు తప్పలేదు. పిల్లలు ఆడుకొనుచుండగా ఒక బంతి నాకు గాయమైన

కాలికి తాకి బాధించింది. నాకు తెలిసిన పరమ ఔషదము ప్రార్థనయే. దేవునిని ఆశ్రయించి ప్రార్థించిన తరువాత పూర్తి నెమ్మది కలిగింది. దేవునికే మహిమ కలుగును గాక! నా కుమార్తె అమెరికాకు ఆహ్వానించింది. నా భర్త కు చదువు జ్ఞానము లేదు. బాష రాదు. నా భర్త ధైర్యంగా అమెరికా వచ్చారు. ఆ తరువాత నేను వెళ్ళవలసి యుండగా నా ప్రభువు నాకు తోడుగా ఉంటారు అని ధైర్యము తెచ్చుకొన్నాను.

అబ్రహామును తెలియని దేశానికి నడిపించిన దేవుడు నాకు తోడుగా ఉంటాడని నమ్మాను. ప్రభువా నాతో ఉండాలి, నాతో మాట్లాడాలి అని నిత్యము ప్రార్థించేదాన్ని.

జనవరి 1వ తేది వాగ్ధానములో "నీ కుడిచేయి పట్టి నిన్ను నడిపించెదను భయపడకుము" యెష 41:13 అనే వాగ్ధానము ధైర్యమిచ్చింది.

విమానాశ్రయం చేరినపుడు దేవునిని స్తుతించుచు నడిచేదాన్ని. ప్రతి వస్తువు తనిఖీ జరుగునపుడు భయం కలిగేది. చక్రాల కుర్చీ సమకూర్చుటను బట్టి వీల్ చైర్ నడిపించు వ్యక్తి చాలా సహాయపడ్డాడు. ఇశ్రాయేలు, సింగపూరు దర్శించే అవకాశం కూడా ప్రభువు ఇచ్చారు. అమెరికాలో మొదటి సారి దర్శించినది న్యూయార్కు గనుక చెకింగు జరిగింది. సైతానుకు సిగ్గు కలిగించి ఎలాంటి ఆటంకము రాకుండా సహాయము చేయమని ప్రార్థించాను. సరైన గేటు దగ్గరకు వెళ్ళనందున ఇబ్బంది పడిననూ ప్రార్థన ద్వారా అనామకులు నాకు సహాయం చేశారు. సరైన విమానము ఎక్కించారు. చివరకు కూతురు, అల్లుడు విమానాశ్రయంలో ఆహ్వానించి ఎదుర్కొని ఆవిధంగా వారి ఇంటికి చేరుకున్నాము. నాలుగు నెలలు అమెరికాలో గడపాలి గనుక నాలుగు వారాలుగా అమెరికాలో ఆనందించే కృప కొరకు వేడాను. అమెరికాలో సెప్టెంబరు 2016 వరకు కాలం గడిపి తిరిగి హైదరాబాదు చేరుట నా కర్తవ్యము. మార్గములలో దూతలను కావలి యుంచి రక్షించు ప్రభువు నాకు ముందు వెనుక ఆవరించి కంటి రెప్పలా సంరక్షించుట దేవుని దయ గనుక సదా స్తుతించి కృతజ్ఞత చెల్లించుచున్నాను. రెండవ అమ్మాయి భక్తి గల విశ్వాసుల సహవాసంలో సింగపూర్‌లో జీవితం గడిపే కృపను ఇచ్చారు. మా బాబు కూడ అమెరికా రావాలని నా కోరిక. మనము ఎదుర్కొంటున్న నొప్పులు బాధలలో దేవునిని ప్రార్థించినపుడు సైతాను సిగ్గుపడగలడు. మనము నమ్మిన దేవుడు మన పక్షముగా ఉండి ఎల్లప్పుడు సహాయము చేయుటకు కనిపెట్టుకొని ఉంటారని నా జీవిత అనుభవమే సాక్ష్యము.

నా భర్త త్రాగుబోతుగా ఉండి నన్ను నా విశ్వాసాన్ని నిర్లక్ష్యము చేయగా ఆయన కొరకు ప్రార్థించాను. ప్రభువు ఆయనను మార్చారు. దేవునికి అసాధ్యమేదైనా కలదా? నేను ఏనాడో మాంత్రిక శక్తికి బలై నాశనమునకు నడిపించబడినపుడు రోడ్డుమీద పడిపోయి బుద్ధి సరిగాలేని అసహాయ స్థితిలో లోకాశలతో జీవిస్తూ క్రీస్తును తలంచక ఆదివారం చర్చి కార్యక్రమాలలో నిర్లక్ష్యము చేసి వృథా జీవితాన్ని జీవించిన నాకు బిడ్డల ద్వారా మరలా క్రీస్తు క్రీస్తు ప్రేమకు నిజమైన బలమైన సాక్షిగా మార్చి ప్రభువు నాకు కోటగా దుర్గముగా, కాపరిగా, ఆశ్రయ స్థానమై కాపాడారు. దైవభక్తుల సహవాసము ఇచ్చారు.

యేసు క్రీస్తు ఎంత పాపినైన కరుణించి చేర్చుకొనును గనుక నా సాక్ష్యము చదివిన మీరు యేసే నిజమైన రక్షకుడని నమ్మి ఆయనను ఆశ్రయించి దీవెనలు పొందాలని నా ప్రార్థన.

దేవుడు మిమ్ములను ఆత్మీయంగా బలపర్చి దీవించునుగాక. ఆమెన్.

# 14. క్రైస్తవ సంస్థలో క్రీస్తును గురించి తెలుసుకొని క్రీస్తే రక్షకుడని చైనాలో స్వీకరించాను.

**డాక్టరు లీలా, విశాఖపట్టణం.**

**"కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి. అప్పుడవన్నియు మీకు దొరకును" మత్తయి 6:33**



ప్రభువు దివ్యనామములో అందరికి వందనములు నేను అన్య మతంలో జన్మించాను. నాన్నగారు చంద్రమౌళిగారు. అమ్మ నాగ రత్నమ్మ గారికి ఏకైక పుత్రికను. నా పేరు లీలా విశాఖపట్నంలో విద్యను ముగించి విద్యాభ్యాసం క్రైస్తవ సంస్థ అయినందున క్రీస్తు గురించి తెలిసికొన్నాను. ఎలా ప్రార్థన చేయాలో నేర్పించారు. అందరి దేవుళ్ళు ఒక్కరే అన్న భావనతో పెరిగాను. ఉన్నత విద్య కొరకు ఆంధ్రలో డాక్టరు సీటు రానందున చైనా దేశం చేరాను.

ఎంత వేదాంతులైనా విద్యావంతులైనా సుఖ జీవనము కొరకు దేవుని ఆశ్రయించాలి. నా జీవితంలో క్రీస్తు అధిపతిగా ఉండాలని నన్ను ఆయన చిత్తంలో జగత్తు పునాది వేయబడకముందే ఎన్నుకున్నారు గనుక చైనాకు చేర్చి అక్కడ క్రీస్తును అంకీత భావంతో సేవించే వారి గుంపులో చేర్చారు. నాతో చదివిన క్రైస్తవ విధ్యార్థుల ఆనందకరమైన శాంతి గల సత్ప్రవర్తన ద్వారా ఆకర్షింపబడ్డాను. నా వలె అన్య మతస్తురాలైన కడప వాస్తవ్యలగు రాగా బింద్రా కూడా క్రైస్తవుల ప్రభావం వలన హాస్టలులో నిర్వహించే ప్రార్థనలో పాల్గొన్నాను. అందరి దేవుళ్ళు ఒక్కటేనన్న భావనతో నేను రాగా బింద్రా గతంలో వలె జీవించేవారము గాని మా నమ్మకాలు తారుమారు అయ్యాయి. దేవుడు అందరికి కావాలి కద, క్రీస్తు మాటలు విందామని శుక్రవారము, ఆదివారము జరిగే ప్రార్థనలలో ఏకీభవించాను. బైబిలులో అంశాలన్నీ కథల రూపంలో ఇద్దరు సోదరీమనులు ఆకర్షణీయంగా వివరించేవారు. అబ్రహాము మోషే, యోసెపు కథలు విన్నాము. పది ఆజ్ఞల సినిమా ఇంగ్లీషులో చూచాము. సరిగా అర్థం కాలేదు. మా అమ్మను తరచుగా ప్రశ్నించేదానిని మనకు చాలా మంది దేవుళ్ళు ఉన్నారు కద, క్రైస్తవులకు ఒకే దేవుడు ఎందుకుంటాడు అనే ప్రశ్న ఉండేది. పండుగలు ఆచారపరంగా చేసేదాన్ని గాని మనస్సు నిండా ఏ దేవుడు ఉండేవాడు కాదు. నా స్నేహితులు చైనాలో ఉండగా బైబిలు ఇచ్చి చదువుకోమని చెప్పారు. అప్పటి నుండి రెండు విశ్వాసాలలో నుండి ధ్యానించుటకు అలవాటు అయింది. బైబిలు క్రమంగా చదువుట వల్ల చాలా విషయాలు తెలిసాయి. ప్రార్థించుట చాలా

ఆసక్తికరంగకుండేది. నెమ్మదిగా అందరితో పాటుగా క్రీస్తే సత్యము, మార్గము, జీవమని తెలిసికొని ప్రశాంతంగా నా విద్యను కొనసాగించాను. ప్రతి సంవత్సరము డబ్బు చెల్లించుటకు దేవుడు సహాయం అద్భుతంగా చేసేవాడు. ఇండియా వెళ్ళిన తరువాత దేవుని గూర్చిన నమ్మకాన్ని ఏ విధంగా దాచగలను? ఏ మందిరానికి అయినా తల్లిదండ్రులకు వ్యతిరేకంగా ఎలా వెళ్ళగలను? ఇదే బాధ నాలో ఉండేది. నా స్నేహితులు చెప్పిన సత్యమేమనగా నా నమ్మకాన్ని ఒప్పుకోవాలి, అయితే నేను క్రైస్తవ నమ్మకములో ఉంటే స్నేహితులు చిన్న చూపు చూస్తారు. ఇంట్లో పూజలలో పాల్గొనకపోతే తల్లిదండ్రులు బాధిస్తారనే బావనలో భారంతో ప్రార్థన చేశాను. ప్రార్థన ఫలితంగా పూజలు పూర్తిగా మానివేశాను. ప్రక్క అపార్టుమెంటులో ఒక క్రైస్తవ కుటుంబము నివసించుట గమనించి వందనాలు అని పలుకరించాను. ఆమె చాలా ఆనందించి చర్చికి వెళ్ళుటకు సహాకరించ గలనని అభయమిచ్చింది. దేవుడే ఆమె ద్వారా నా హృదయంలో ఆరాధనలో పాల్గొని దేవుని సేవించుటకు ధన్యత సిద్ధపరిచారు. నాకు ఇష్టమైన కలువరి సిలువ పాట పాడి వినిపించాను. అమ్మ మౌనంగా విన్నది కాని నాన్నకు నా నిర్ణయము చాలా కోపము తెప్పించింది. కేవలము చైనాలో డాక్టరుగా తిరిగి వస్తుందని నాన్న ఆశించగా దూర దేశంలో అన్యమతంలో కలిసిపోయి దానిలో లీనమయిపోయి మనస్సు పాడు చేసుకున్నానని మెంటల్ డాక్టరు ద్వారా సైకాలజి డిపార్టుమెంటులో సంప్రదింపదలిచారు. వారందరినీ నొప్పించలేక తల క్రింద బైబిలు దాచుకొని చాటుగా ప్రార్థించుకొనేదాన్ని. ప్రభువు సన్నిధి నాతో ఉంది. పూజలు చేయమని చాలా బలవంతం చేయగా ఆచారంగా వెళ్ళుచూ మనస్సులో దేవునిని తలంచుకొనే దానిని. ఆ తరువాత 2008వ సంవత్సరము చైనాలో డాక్టరు కోర్సులో ఉండగా ఇండియా రాలేదు. అప్పుడే ప్రార్థనలు తీవ్రంగా చేసుకొని ఆధ్యాత్మికంగా చాలా ఎదిగాను. ప్రార్థనా అనుభవం వాక్య ధ్యానంలో చాలా తర్ఫీదు ఇచ్చేవారు. చైనా చదువు చాలా క్లిష్టంగా ఉండగా కాపీ కొట్టెవారము. ఇండియా వచ్చిన తరువాత మంచి చర్చి అనుభవం పొంది ప్రక్కన ఉన్న ఆంటీ తోడుతో ప్రభువులో ఆనందించే దానిని. చైనాలో డాక్టరు కోర్సు ముగించినను ఇండియాలో ప్రాక్టీసు కావాలంటే కొన్ని ప్రత్యేక పరీక్షలలో విజయాన్ని పొందాలి. డిల్లీలో పరీక్షలు వ్రాయాలి. కోచింగు కొరకు ఢిల్లీ వెళ్ళగా మళయాళి క్రైస్తవ విశ్వాసుల సహవాసము లభించింది. కాపీ చేయకుండా శోధనలలో జయం పొందాను. మొదటి పరీక్షలలో అపజయం పొందాను. చివరకు ప్రభువు కృప, దయ వల్ల ఉత్తీర్ణత సాధించి మంచి స్తలములో ఉద్యోగాన్ని పొందాను. గవర్నమెంటులో ఉద్యోగము చేయదలిచాను గాని ఉద్యోగాలు మోసాలు, లంచాలపై ఆధారపడి ఉండేవి. డబ్బు చెల్లించిన తరువాత పొందిన ఉద్యోగములో దేవునికి మహిమ రాదని ప్రార్థించాను. వెంటనే ప్రార్థనా ఫలితంగా మంచి గవర్నమెంటు ఉద్యోగము లభించింది. దేవుని స్తుతించాను. 2013వ సంవత్సరము మా అమ్మకు చాలా జబ్బు చేసింది. చాలా పరీక్షల తరువాత ఆమె నిమోనియ జ్వరంతో చాలా నీరసపడిపోయారు.

రక్తస్రావము అయింది. ఆమెకు స్పృహ కోల్పోవు స్థితి వచ్చింది. విశాఖ కె.జి.హెచ్ ఆసుపత్రిలో చేర్చదలిచాము. డాక్టరుగా ఆమె స్థితి నాకు అర్థం కాలేదు. నమ్మకంగా ప్రార్థించగా పరీక్షలు నార్మలుగా వచ్చాయి. డాక్టర్లు చాలా ఆశ్చర్యపడ్డారు. వెంటనే డిశ్చార్చి చేశారు. శరీరానికి వాపు వచ్చి బాధపడిన అమ్మకు పూర్తి స్వస్థత లభించింది. చాలా సంతోషించి స్తుతించాము. నేను చేస్తున్న ఉద్యోగం చాలా బాగుంది. ఆ ప్రాంతంలో మెడికల్ ఆఫీసరుగా ఉన్నాను. మా నాన్నకు తీవ్రంగా గుండె పోటు వచ్చింది. తెలిసినవారు లేకపోయిన డబ్బు లేకపోయినా ఆసుపత్రిలో చేరుట చాలా క్లిష్ట పరిస్థితి అయింది. అమ్మ దగ్గం సమర్థత లేదు. నా మీద బాధ్యత పడింది. నేను చేయగలిగినదంతా ప్రార్థించుట గనుక నమ్మకంగా ప్రార్థించాను. గుండెను పరీక్షించి ఎంజియోగ్రామ్ చేయాలన్నారు. సమస్తము ప్రమాదము లేకుండా జరిగే రీతిగా బాగా ప్రార్థించాను. ఆసుపత్రిలో సరైన ట్రీటుమెంటు కావాలంటే యం.యల్.ఎ రికమెండేషన్ చాలా అవసరమగును. దేవుడే నా విజ్ఞాపన రికమెండేషనుగా స్వీకరించి నాన్నకు అద్భుతంగా స్వస్థత లభించింది. గతంలో సిగరేట్లు కాల్చుట, మందు సేవించుట అలవాటుగా ఉండేది. క్రమంగా వాటిని మానుకున్నారు. నేడు అమ్మ, నాన్న ఆరోగ్యంగా జీవిస్తున్నారు. ప్రభువు ఇచ్చిన వాగ్ధానము నెరవేర్చారు. ఒక రోజు అమ్మకు కాలు నొప్పి అని చెప్పగానే నాకు తెలిసిన మాత్ర వేశాను. ఒళ్ళంతా దురద వచ్చింది. కండ్లు తెల వేశారు. నరాలు దొరకలేదు. అమ్మకు రక్షణ కూడా లేదు. తప్పక రక్షించాలని ప్రార్థన చేశాను. రెండు మూడు సార్లు వాంతులు అయ్యాయి. ఆ తరువాత క్రమంగా కోలుకున్నారు. ఒక ప్రక్క క్రీస్తు కొరకు జీవిస్తూ తల్లిదండ్రుల రక్షణ కొరకు భారంతో ప్రార్థన చేశాను. ప్రతి ప్రార్థన ఆలకిస్తున్నారు. నా తల్లిదండ్రులు నా కోరికలన్నీ మన్నించి వారి డబ్బు అంతా ఖర్చు పెట్టి చైనాలో చదివించి త్యాగము చేశారు.

నా విశ్వాసం ద్వారా వారిని నొప్పించాను గాని వారు కూడా నిజమైన దేవునిని కనుగొని ఆ దేవునిని ప్రేమించాలని నా ప్రార్థన. నేను ఒంటరిగా ఢిల్లీలో ఉన్నప్పుడు మళయాళ క్రైస్తవుల సహవాసంలో నీటి బాప్తిస్మము తీసుకున్నాను. సరిగ్గా మార్చి 5వ తేది ముందు రోజు 4వ తేదిన నేను ప్రభువుకు ఇష్టమైన బిడ్డగా మారాలని బాప్తిస్మము ద్వారా పరిశుద్ధాత్మ నడిపింపు స్పష్టంగా పొందాను. నా నమ్మకాన్ని అమ్మ కాదనలేకపోతున్నారు. నా కిష్టమైన క్రైస్తవ వివాహమును చేయుటకు సహితము సమ్మతించారు. నాకు తగిన సహచరుడిని పొందాలని అతడు రక్షణ పొందినవాడై యుండాలని నేను భారంతో ప్రార్థన చేస్తున్నాను. ఆయనను నమ్మిన వారికి ప్రభువు సహాయము చేయుటకు ఇష్టపడువాడని నమ్మి నిరీక్షిస్తున్నాను.

నేను ప్రభువు ఉత్తముడని రుచి చూచి తెలిసికోగలిగాను. ఆయన సన్నిధి చాలా శాంతితో నిండినదై మధురానుభవం కలిగినదని నాకు తెలుసు. నా స్నేహితులంతా యేసే రక్షకుడని నమ్మాలని నా సాక్ష్యము వివరిస్తూ ఉంటాను. ప్రార్థన చేస్తునే ఉంటాను. నా నమ్మకం కొందరికి వింతగా ఉండి విమర్శిస్తుంటారు. బంధువుల స్నేహితుల విమర్శలు వినుటకు

ఇష్టపడక పార్టీలకు, వేడుకలకు చాలా వరకు వెళ్ళకుండా నన్ను నేను కాపాడుకున్నాను. నేను మంచి విశ్వాసంలో జీవించి అనేకులకు సాక్ష్యంగా ఉండాలని చాలా ఆశతో నిరీక్షిస్తునే ఉన్నాను. నా తల్లిదండ్రులు బంధువు వర్గమంతా నీ ఒక్కగానొక్క కుమార్తె వివాహము చేయవా? అని ప్రశ్నించుచుండగా ఏమి చెప్పాలో తెలియని స్థితిలో కలవరపడుచున్నారు. తల్లిదండ్రులిద్దరు ప్రమాద స్థితిలో ఉండగా నిర్గమ 23:20 లో వాగ్దానము ఇచ్చి నెరవేర్చారు.

"ఇదిగో త్రోవలో నిన్ను కాపాడి నేను సిద్ధపరిచిన చోటుకు నిన్ను రప్పించుటకకు ఒక దూతను నీకు ముందుగా పంపుచున్నాను". నిర్గమ 23:20

నేను నమ్మిన క్రీస్తు విలువైన వైద్య వృత్తిని బహుమతిగా ఇచ్చారు. నాన్నను అమ్మను ప్రమాద స్థితి నుండి అద్భుతంగా తప్పించారు. ఆయన చేసిన ఉపకారములకు ఏమి చెల్లించగలను? రక్షణ పాత్రను చేబూని ఆయన కృప కొరకు కనిపెట్టు చున్నాను. నా హృదయంలో ఉన్న పాట ఇదే

"నా ప్రియమైన యేసు ప్రభు స్తోత్రము స్తోత్రమయా
నీవు చేసిన ఉపకారములకై స్తోత్రము స్తోత్రమయా"

నా భవిష్యత్తు కొరకు చదువరులంతా ప్రార్థన చేయండి. క్రీస్తే నిజమైన లోక రక్షకుడు మనమంతా ఒకరోజు నిత్యత్వములో కలుద్దాం

దేవుడు మిమ్మలను ఆశీర్వదించును గాక. ఆమెన్. హల్లెలూయ.

# 15.అన్ని వేదాలను పఠించి క్రీస్తును గురించి బైబిలు తెలిపిన సత్యాలు నిజమని నమ్మి. జీవిస్తున్నాను

**డాక్టరు రాగా బింద్రా, చైనా/అమెరికా**

**"మీరు నా నామమున దేనిని అడుగుదురో తండ్రి కుమారునియందు మహిమపరచబడుటకైనేను చేతును " యోహాను 14:13**



పరిచయము :

సాంప్రదాయ హిందూ కుటుంబంలో జన్మించి సాయిబాబకు ఎక్కువ పూజలు చేస్తూ బాల్యం గడిపాను. నాన్నగారు ఉన్నత ఉద్యోగిగా ఉ ండినందున ఆర్థికంగా లోటు లేదు. అమ్మ ఇంటిలోనే ఉండేది. నేను ఏకైక కుమార్తెను అయినందున నేను కోరినవన్ని పొందగలిగి చాలా హాయిగా నా బాల్యాన్ని ఆనందించాను. నాన్న రావు చౌదరిగారు అమ్మ పేరు లక్ష్మి నల్లపాటి జగత్తు పునాది వేయబడకముందే నా పట్ల ప్రత్యేక ప్రణాళిక ద్వారా నన్ను దేవుని ప్రేమ తాకినందున క్రీస్తుకు మంచి బిడ్డగా మారాను. నా రక్షణ అంచెలంచెలుగా కొనసాగింది. నా జీవితంలో ప్రభావితం చేసిన దైవ వాక్యము ఆధారముగా నా పూర్తి జీవితం కొనసాగింది.

"తన చిత్త ప్రకారము దయాసంకల్పము చొప్పున యేసు క్రీస్తు ద్వారా తనకు కుమారులనుగా స్వీకరించుటకై మనలను ముందుగా తన కోసము నిర్ణయించుకొని మనము తన యెదుట పరిశుద్ధులమును, నిర్దోషులమునై యుండవలెనని జగత్తు పునాది వేయబడకముందే ప్రేమ చేత ఆయన క్రీస్తులో ఏర్పరచుకొనెను". ఎఫేసి 1:6

ప్రభువు తన మహా కృప చొప్పున ఈ సాక్ష్యాన్ని మొదటిగా జయశీల గారి ప్రేయర్ సెల్‌లో ఆడియోగా చెప్పుటకు ప్రభువు అవకాశమిచ్చాడు. దేవునికే నా నిండు కృతజ్ఞతలు. సహకరించిన జయశీల గారికి ప్రచురించిన ఆంటీ గారికి వందనములు. నా ద్వారా దేవుడు ఏమి చెప్పాలని కోరుచున్నాడో ఆ సంఘటనలన్నీ జ్ఞాపకము రావాలనియు, దీని ద్వారా నేను ప్రేమించి ఆరాధిస్తున్న క్రీస్తు సర్వదా మహిమ కలుగాలనియు నా దీన ప్రార్థన.

బాల్యం అనుభవాలు :

నా బాల్యంలో బైబిలు పరిచయము ఆశ్చర్యంగా కలిగింది. రెండు సంఘటనలు నాకు జ్ఞాపకమునకు ఉన్నవి. వీటి ద్వారా దేవుడు నన్ను ఎన్నుకొని నడిపిస్తున్నారని ధృఢంగా నమ్ముచున్నాను. నేను కూడా మా స్వకీయుల అనుభవంతో భగవత్‌గీత చదువమని ప్రోత్సహించగా ఆ గ్రంథం పట్ల కాస్త అవగాహన ఉంది. ఎవరైన పాపము చేసినపుడు ఆ పాపాలకు శిక్ష అనుభవించక తప్పదు. ఏదో రీతిగా మరో జన్మలో అది తీరాలి. ఆ పాపపు శిక్ష నుండి తప్పించుకొనుటకు సాధ్యము కాదు. కృష్ణ భగవానుడు చెప్పాడని ఉంది. అవి నమ్మలేక పోయాను. ఆయనకు అనేక మంది భార్యలున్నారు. మా తాతయ్య గారు మహా భారతం గురించి కథలుగా చెప్పేవారు. దేవుడని ఆయన ఏమి చేసినా పర్వాలేదు. మనకు శిక్ష ఉంటుందా? ఎక్కువ ఆలోచించాలని లేదు. ఆయనకు హక్కులు ఉండవచ్చు అని సమర్థించుకున్నాను. ఎందుకో చాలా తీవ్రంగా స్వర్గం నరకం గురించి పదే పదే ఆలోచించేదాన్ని బాగా తెలుసుకోవాలనే కుతుహలము ఉండేది. ఎవరు వివరంగా తెలియచేయలేదు. నేను చైనాలో డాక్టరు కోర్సు చదువుట దేవుని ప్రణాళికలో ప్రాముఖ్యత వహించింది. అక్కడ పరిచయమైన క్రైస్తవ స్నేహితుల ద్వారా చాలా మంచి విషయములు నేర్చుకున్నాను. నీవెన్ని మంచి పనులు చేసినను దేవుని దృష్టిలో అవి మురికి గుడ్డలుగా ఉంటాయి. కాని క్రీస్తు నామమంలో ఏది చేసినా ప్రతిఫలము తప్పక లభిస్తుందని తెలిసింది. క్రీస్తు ద్వారా చేసిన ఏ పనికి అయిన విలువ లభిస్తుంది. తృప్తి శాంతి నెమ్మది లభిస్తుందని అర్థమయింది. మేము కడప ప్రాంతానికి చెందినవారము అనంతపురంలో కూడా ఉన్నాము. నాన్నకు ఒక అక్క చెల్లి ఉన్నారు. పల్లెటూరులో జమీందారుల వలె జీవించిన నానమ్మ తాతయ్య అనుమాన స్పదంగా మరణించారు. నాన్నను ఇంజనీరుగా చదివించి మంచి ఉద్యోగములో ఉంచగలిగాను. అమ్మ ఆస్తిగలది కావునా కట్నం తెచ్చింది. ఉద్యోగ రీత్యా నాన్న వేరే ఊరు చేరిననూ నేను అమ్మతో ఉండి కర్నూలులో 1-5 తరగతులు చదివాను. నాకు చాలా గుర్తు ఉన్న సంఘటన ఏదనగా నా మూడవ తరగతిలో స్నేహితురాలు ఆటోలో కలిసి ప్రయాణం చేస్తూ స్కూలుకు వెళ్ళేవారము. క్రిస్మస్ గ్రీటింగు కార్డు ఇచ్చింది. క్రీస్తు సిలువలో ముళ్ల కిరీటము పెట్టబడిన కిరీటము చూచి నేను ప్రశ్నించాను. మన తలంపులు మంచివి కానందున మన పాపాలు ఆయన భరిస్తు తలపై ముళ్ళ కిరీటము ధరించాడని తెలిపింది. ఆ స్నేహితురాలితో ఇంటింటికి వెళ్ళి క్యారల్స్ పాడి గ్రీటింగ్స్ పంచాము. ఆ తరువాత 6వ తరగతిలో క్రీస్తును గురించి మరొకసారి విన్నాను. ఒకసారి కిరాణ కొట్టు నుండి ఇంటికి వచ్చు సమయంలో నాకు స్నేహితులెవరు లేరే అని బాధపడేదాన్ని ఒకమ్మాయి మా స్కూలులో చదువుట గమనించి ఆమె ఇంటికి వస్తావా అని ఆహ్వానించింది. ఆమె ఆ ఇల్లు మారిపోతు బిజీగా ఉంది. క్రీస్తును నమ్ముకుంటున్నాము క్రీస్తు మాట్లాడే దేవుడు నీవు తప్పకక చదువుకోమని చెప్పి బైబిలు నాకు బహుమతిగా ఇచ్చింది. అప్పటి నుండి మాట్లాడే దేవుని గురించి తెలుసుకొంఆలని ఆశించి నా బెడ్ రూంలో దాచి చదువుటకు ఆరంభించాను. ఆదికాండము చదువుతున్నాను

అర్థం కాలేదు. వెంటనే పెట్టెలో బట్టల క్రింద దాచిపెట్టి మర్చిపోయాను. బైబిలు అర్థం చేసుకోవాలని ఆశ ఉండేది.

అనుకోని రీతిగా నాన్నగారికి అమెరికాలో ప్రవేశము కలిగింది. ఆ రోజుల్లో నేను 7వ తరగతి చదువుచున్నాను. అమ్మమ్మ కూడా మాతోనే ఉండేది. 7వ తరగతి పూర్తి అయ్యాక అమ్మ పుట్టింటికి మేనమామ గారి ఇంటికి అనంతపురము వెళ్ళాము. సామాను సర్దుకొనే సమయంలో బట్టల క్రింద ఉన్న బైబిలును అమ్మ చూచింది. అమ్మా నీవు చదువుచున్నావా అని ప్రశ్నించగా ఏమి చెప్పలేక మౌనంగా ఉండిపోయాను. అమ్మకు క్రైస్తవులు అంటే తక్కువ వారనే భావంతో ఆ బైబిలు విసిరి పడవేసింది. ఆ తరువాత అమ్మా నేను అమెరికా వచ్చేశాము. నేను అమ్మ నాన్నలకు ఏకైక పుత్రికను గనుక చాలా గారాభంగా పెంచారు. అమెరికాలో చదివించలేదు గాని 10వ తరగతి చదువుటకు కర్నూలులో హాస్టలులో ఉంచగా మంచి మార్కులతో పాసయ్యాను. బాల్యము నుండి డాక్టరు కావాలన్న ఆశయముండుటచే ఇంటరులో సైన్సు గ్రూపు తీసుకొని మంచి మార్కులు పొందాలని శ్రద్ధగా చదివాను. కాని కోరిన ర్యాంకు రాలేదు. ఈ లోగా నా స్నేహితురాలు చైనాలో డాక్టరు కోర్సు గురించి వివరాలు తెలుసుకొని నేను అడిగిన కోరిక తీర్చుటకు ఇష్టపడిన నా తల్లిదండ్రులు నన్ను చైనా పంపుటకు నిర్ణయించారు. వారు సాయి బాబ భక్తులు. నేను కూడా సాయిబాబను ఇష్టపడి పూజించేదానిని. ఆ రాత్రి సాయిబాబ నాతో అమ్మా నీవు తప్పక డాక్టరు అవుతావని చెప్పారు. కాని సరిగ్గా ఒక్క సంవత్సరము తరువాత క్రీస్తును తెలిసికొని ఆయనను వెండించుటకు ఆరంభించాను. నేను క్రీస్తును నమ్ముతానని సైతాను గ్రహించి నన్ను క్రీస్తును నమ్మకుండా భ్రమ పెట్టాలని ఆ రీతిగా నాకు వచ్చిందని గ్రహించాను. దేవుడు తన కొరకు ఏర్పరచుకొనిన వ్యక్తులను సైతాను తన హస్తాలతో చేర్చుటకై ప్రలోభ పెడతాడని నాకు పూర్తిగా అర్థమయింది. ఆర్థికంగా నాన్న నాకు ఏది లోటు చేసేవారు కాదు గనుక చైనా హాస్టలులో ప్రత్యేక గది మంచి వసతులు ఏర్పరచుకున్నాను. నా ప్రక్క గదిలో ఇద్దరు అమ్మాయిలు క్రీస్తును వెంబడించి మంచి విశ్వాసులు రక్షణానుభవం అవసరమనియు నరకము పరలోకము స్థిరమైన స్థలములు అని తెలియచెప్పేవారు. బాల్యంలో అమ్మమ్మ భగవత్ గీత చదివి విఇపించేది. నరకం గురించి వివరాలు తెలుసుకోవాలని చాలా ఆశ ఉండేది. నేను కూడా శ్రద్ధగా భగవత్‌గీత చదివినందున పాపం చేయు వారికి పాపపు శిక్ష ఉంటుంది. అది అనుభవించాలి మరో జన్మలో అయినా తప్పదు. కృష్ణుడి సందేశాలు నమ్మాలనిపించలేదు. చాలా మంది భార్యలుండుట నాకు నచ్చలేదు. తాతయ్య కూడా మహా బారతం వివరించేవారు. గాని అంత లోతుగా అనుసరించలేదు.

మనము ఎన్ని మంచి పనులు చేసిననూ వ్యర్థమే. క్రీస్తు ద్వారా చేసిన పనులకు గుర్తింపు ప్రతి ఫలం ఉంటుందని నా క్రైస్తవ స్నేహితులు చెప్పేవారు. తరచుగా చెడ్డ కలలు వస్తుండేవి. కలతగా ఉండేది. డాక్టరు కోర్సు చదివే విద్యార్థులు కొందరు కలిసి బైబిలు చదువుట ముందుగా

ఆరాధన స్తుతి పాట పాడుట ప్రార్థించుట అను క్రమం పాటిస్తూ నన్ను కూడా ఆహ్వానించారు. క్రైస్తవులు పాడి దేవుళ్ళను ప్రార్థిస్తే హిందువులంతా చేరి సాయిబాబను భజన ద్వారా పూజించుటకు కొందరిని ప్రోత్సహించి సమకూర్చినను అది జీవము లేని పరిచర్య గనుక కొనసాగించలేకపోయాను. నా స్నేహితులు నన్ను ఆహ్వానించుట మానలేదు. వారు పాడిన అర్థవంతమైన పాట నన్ను తీవ్రంగా ఆకర్షించింది. తప్పిపోయిన కుమారుని చరిత్ర వివరణ ద్వారా ఎం.బి. మాసిలామణి గారి రచన "మార్గము చూపుము ఇంటికి నా తండ్రి ఇంటికి నా తండ్రి ఇంటికి" తప్పిపోయిన పాపి దూర ప్రాంతంలో బాగుండునని తలంచి మార్గం తప్పాననియు పశ్చాత్తాప గీతము నాలో చలనము కలిగించింది. కొన్ని పాపాలు చేయరాదని తలస్తు మాటిమాటికి అవే పొరపాట్లు చేస్తున్నాను. సాయిబాబను శక్తిని ఇమ్మని అడిగినను జవాబు రాలేదు. నాలో తృప్తి లేదు ఆ రోజుల్లో క్రీస్తును గురించిన సినిమా "ఫాషన్ ఆఫ్ దిగాడ్" స్నేహితులతో కలిసి చూచాను. క్రీస్తు శ్రమలను చూచి కన్నీరు కార్చాను. దారుణంగా హింసలు అవమానాలు ఎదుర్కొన్నారని గ్రహించాను. నా పాపాల కొరకు ఎన్నో ఘోర శిక్షలు భరించారని తలంచాను. పాపము గురించి సరియైన అవగాహన కలిగింది. "క్రీస్తు రక్తము వలన క్షమాపణ కలిగియున్నదని సత్యాన్ని నా ఆత్మీయ నేత్రాలతో గమనించాను. మా స్నేహితులంతా ఏదో రీతిగా అశాంతితో ఉండుటను బట్టి కలిసి ప్రార్థించాలని నిర్ణయించుకున్నారు.

నాకు రక్షణ అవసరమని గ్రహించి పశ్చాత్తాపంతో ప్రార్థించి గొప్ప నెమ్మది పొందాను. ఆ సమయంలో కాలేజికి సెలవులిచ్చారు గనుక ఎక్కువ సమయం ప్రార్థనలో పాల్గొని ఆధ్యాత్మికంగా చాలా అభివృద్ధి పొందగలిగాను. ఎల్లప్పుడు వాక్య ధ్యానము ప్రార్థన సహవాసంపై ఆసక్తి కలిగిన రోజులలో ఇంటి వద్ద ఉన్న అమ్మతో నా విశ్వాసం గురించి వివరించాను. అందరి దేవుళ్ళకు పూజ చేయి ఎవరిని వదులుకోకు అని చెప్పారు. అమ్మను బాధ పెట్టరాదని సరేనన్నాను. ఆ తరువాత వాక్యము చదువగానే నా స్థితి స్పష్టంగా తెలిసింది.

"నీవు వెచ్చగానైనను చల్లగానైననూ ఉండక నులివెచ్చగా ఉన్నావు గనుక నేను నిన్ను నా నోటి నుండి ఉమ్మివేయ నుద్దేశించుచున్నాను" ప్రక 3:16

విశ్వాస జీవితంలో రెండు పడవలపై కాలు పెడుతున్నానా? నిర్జీవ స్థితికి దిగజారిపోగలనని భయపడ్డాను. ఇంత గొప్ప రక్షణానుభవం ఎలా వదలివేయగలను? 2007వ సంవత్సరం క్రొత్తగా అడుగు పెట్టిన రోజులలో వాగ్దానము తీసుకొనుట పరిపాటి. ఆ వాగ్దానాన్ని నమ్మాను.

"అందుకు వారు ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము అప్పుడు నీవును నీఇంటివారును రక్షణ పొందుదురు" అపొ 16:31

నేను నమ్మలేనని ఈ వాగ్దానము వచ్చిందా? అని తలంచాను. క్రీస్తును మాత్రమే నమ్మాలని ధృఢంగా నిర్ణయించుకున్నాను. ఇంతలో ఇండియా వెళ్ళాను ఇంటిలో పూజలు చేయమని సాధువును దర్శించాలని నిర్భంధించసాగారు. నాన్న మాట కాదనలేక చెన్నై వెళ్ళాను. నాన్న

నేను ఒక హోటల్‌లో దిగాము. పని పూర్తి అయిన తరువాత భోజనానికి కూర్చున్న సమయంలో వింతగా స్ట్రోక్ వచ్చి కళ్ళు తిరిగి అపస్మారక స్థితికి చేరుట చూచి చాలా భయంతో అరిచాను. మాట్లాడు నాన్న అని పలుకరించినను ఏమి సమాధానం లేదు. ముందుగా ఆయన అరిచాక స్పృహ కొల్పోయారు. నా దగ్గర కారు డ్రైవరు చాలా సహాయపడ్డాడు. మద్రాసులో భాష తెలియని స్థలము గనుక చాలా ఏడ్చాను. డాక్టరును పిలిపించాము. డయాబేటిస్ ఉన్నందున షుగరు తగ్గినందున ఆ స్థితి ఏర్పడగా ఏదైనా తాగించాలనుకున్న నోరు తెరిచే స్థితిలో లేరు. మరొక హస్పటల్‌కు తీసుకొని వెళ్ళాము. ముందుగా భోజనానికి తిన్న తినకపోయినా బిల్లు కట్టాలని నిర్భంధించాడు. డబ్బుల పర్సు నాన్న జేబులోననే ఉంది. ఆయన కదలలేని స్థితిలో డ్రైవరు తన డబ్బు కట్టాడు. ఆ రాత్రి మిషనంరీ ఆసుపత్రిలో చేర్పించగానే సెలైన్ పెట్టి పరమార్శించారు. నాతో ఉన్న నర్సు అమ్మా, క్రీస్తును నమ్ముతావా? మీ నాన్న కొరకు ప్రార్థించదలిస్తే గుడిలోకి వెళ్ళి ప్రార్థించుకో అని తెలిపింది. వెంటనే లోనికి వెళ్లి ప్రవేశించి బైబిలు చదివి ప్రార్థించాను. ప్రభువే స్వస్థత ఇచ్చారని నా దృఢనమ్మకము. ఒక గంట విశ్రాంతి తీసుకొని ఆంధ్రా చేరాము. నాన్నతో పూజకై ధైర్యంగా నిరాకరించలేదని నా మనస్సాక్షి నిందించినందున చాలా దు:ఖపడి ప్రభువుని క్షమాపణ కోరాను. నీ ఇంటి వారిని రక్షించగలనన్న వాగ్ధానము నిబంధనగా స్థిరపరచిన కృపను బట్టి స్తుతించాను. ఆ తరువాత చైనా తిరిగి చేరాను. ఈ సారి నాలో పిరికి తనంతో తప్పించే స్థితిలో ఉండక నా ఈ విశ్వాసం నుండి ఎన్నడు తొలగిపోనని దృఢంగా చెప్పవలెనని తలంచాను. నీవు ఎందుకు క్రీస్తును నమ్మావు అని ఎవరైనా అడిగితే నేను స్పష్టంగా నమ్మిన సత్యాన్ని విశ్వాసానుభవాలు చెప్పాలంటే బైబిలు జ్ఞానమునాకుండాలని తలంచి శ్రద్ధగా పరిశోధనాత్మకంగా ధ్యానించుట కారంభించాను. పౌలు కూడా విశ్వాసులందరికి తన పత్రికలలో అదే బోధించాడు. క్రీస్తు పరిశుద్ధుడు, బలికి అర్హుడు ఆయన పవిత్ర రక్తమే ప్రతి పాపిని పరిశుద్ధుని చేసి నిత్య రాజ్య వారసుల్ని చేస్తుంది. నాలుగు సువార్తలలో క్రీస్తు జన్మము అసాధ్యమైనది. అందరివలె శోధించబడియు జయించిన ఏకైక దైవము మాత్రమే కాదు అందరు చనిపోతారు గాని మరణించి తిరిగిలేచిన ప్రత్యేక దైవంగా తెలుసుకున్నాను. అందరికి చెప్పాలని నిశ్చయించుకున్నాను. ఒకనికి తీర్పు తీర్చుటకు అర్హుడు. ఆయనను రక్షకునిగా అంగీకరించి మారుమనస్సు పొందినపుడు తీర్పులోనికి రాము గాని పరలోకంలో ఆయన చేర్చుకుంటాడు. అంతే కాదు పరలోకానికి ఏకైక మార్గము సత్యము జీవమైయున్నాడని నేడు సాక్ష్యమివ్వగలను.

"యేసు నేనే మార్గమును సత్యమును జీవమును నా ద్వారానే తప్ప ఎవడును తండ్రి యొద్దకు రాడు". యోహాను 14:6

నిజానికి దేవుని ముందు ఎవరున్నారు? సృష్టి ఎలా ఉంటుంది. ఈ ప్రశ్నలకు జవాబు "ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవుడైయుండెను, వాక్యమును నమ్మితే దేవునిని నమ్మినట్లే అని భావించాను. క్రొత్త సంవత్సరములో వాగ్ధానము ద్వారా నాన్న రక్షింపబడ్డారు.

గతంలో కృష్ణుడు గురించి ఆలోచించేదాన్ని క్రీస్తే గొప్ప దేవుడు ఉత్తముడు పవిత్రుడు నిత్య జీవానికి ఏకైక మార్గం క్రీస్తే

మనము క్రీస్తును నమ్మినపుడు సత్యము ద్వారా నడిపిస్తాడు. క్రీస్తు చరిత్ర ద్వారా నెరవేర్చుట నేడు దర్శించిన పవిత్ర దేశాల సందర్శనలో అన్ని ఆర్కియాలజి సంబంధించిన ఆధారాలున్నాయి. ఇశ్రాయేలీయులను ప్రత్యేకించి ఏర్పరచుకొనుట ద్వారా లేఖనము పట్ల అధిక విశ్వాసంతో నడిపించు సమర్థుడు. ప్రతి శుక్ర ఆదివారాలు మేము హస్టలులో కలిసి ప్రార్థన చేసుకునేవారము. వాక్యము ధానిస్తూ విజ్ఞాపన చేసేవారము. వాక్యము ధ్యానిస్తూ మా ప్రార్థనలకు మంచి జవాబు లభించేది.

“నా యందు మీరును మీయందు నా మాటలును నిలచియుండిన యెడల మీకేది ఇష్టమో అడుగుడి అది మీకు అనుగ్రహించబడును” యోహాను 15:7

అన్ని పనులకు ప్రభువు తగిన సమయంలో జవాబు ఇస్తాడని తెలుసుకొను కృప ఇచ్చాడు. క్రొత్త అనుభవాలు నేర్పాడు. బైబిలు సందేశము ఆధారంగా దశమ భాగము దేవునికి ఇవ్వాలని అర్థమయింది. మలాకీ 3:10

దేవునికి దశమ భాగమిస్తే దేవుడు ఆకాశ వాకిళ్ళు తెరచి ఆశీర్వాదాలను కుమ్మరిస్తాడు. అది గొప్ప సవాలుగా నాముందు నిలిచింది. నాకున్న పాకెట్ మనీలో 10వ వంతు దేవునికి అర్పించసాగాను. ఆ పని చేయుట ద్వారా ప్రభువు ప్రత్యేకంగా దీవించాడు. గతంలో చాలి చాలని సోమ్ము అయినపుడు బిగులుట చూచి ఆశ్చర్యం కలిగించింది. నాన్నగారి వద్ద సొమ్ము కూడా సమృద్ధిగా అభివృద్ధి కాసాగింది. నా ఆత్మీయ జీవితంలో మరొక స్థాయి పరాశు ద్ధాత్మలో ప్రార్థించుట ఆత్మ నడిపింపు ఎలా ఉంటుంది. ఎలా పొందుతాము అనే ఆశ నాలో కల్గి క్రీస్తును నమ్మిన విశ్వాసుల సాక్ష్యాలు చదివి ఇంటర్‌నెట్ ద్వారా విశ్వాసం అభివృద్ధి చేసుకున్నాను. నాకు అవగాహనలో ఆత్మను గురించి తెలిసికోగలిగినను అనుభవం రాలేదు.

ఒక రోజు బజారుకు వెళ్ళినపుడు రొట్టె కొనాలని ప్రేరణ కలిగింది. బ్రెడ్ కొన్నాను. ఎదురుగా నాకు ఒక బిచ్చగాడు కనిపించాడు. ఆ రొట్టె అతనికి ఇవ్వాలనే స్వరము మెల్లగా నాతో చెప్పినట్లు గ్రహించాను. ఎందుకో ఆ స్వరాన్ని పట్టించుకోక ఉపేక్షించి మౌనంగా ఇల్లు చేరాను. “ప్రభువా, ఆకలిగొంటిని నా ఆకలి తీర్చవా? అల్పులైన నా బిడ్డలకు ఆకలి తీర్చితే నాకు చేసినట్లే” ఈ మాటలు జ్ఞాపకమునకు వచ్చిన వెంటనే పశ్చాత్తాపపడ్డాను. ప్రేమ గల దేవుడు కృపామయుడు గనుక మరలా మరొక అవకాశమిచ్చారు. ఈ సారి నేను నిర్లక్ష్యంగా లేను. వెంటనే అనుసరించాను. మరొకసారి అవకాశము దేవుడే ఇచ్చారని ఎంచి దానిని వదులుకోలేదు. దైవ నడిపింపు గ్రహించాను. ప్రభువు నాకు స్వరంతో చెప్పిన మరోక మాట ఏదనగా “మీ అమ్మమ్మ కొరకు నీవు లేచి ప్రార్థించు అన్నాడు. నేను వెంటనే లెచి ప్రార్థించాను. ఆ తరువాత రోజు నిజంగానే అమ్మమ్మకు వడ దెబ్బ తగిలి ప్రమాదస్థితికి చేరింది. మామయ్య ఆస్పత్రిలో చేర్చి సెలైన్ ఎక్కించగానే ఆమె ఆరోగ్యము సరైనది ప్రభువు

నాతో ప్రార్థన చేయించారు. వీటి ద్వారా ఈ అద్భుత అనుభవాలు నాలో విశ్వాసం అంచెలంచెలుగా అభివృద్ధి చెందింది. మరొక సారి స్వస్థతల గురించి గ్రహించ గలిగాను. ఒసారి ప్రమాద వశాత్తు క్రింద పడ్డాను. కాలు బెణికి వాచింది. నడువలేకపోయాను. మరొక మూడు వారాలు కనిపెట్టాలన్నారు. అప్పటి వరకు సరిగా ప్రార్థించని నేను బాధతో ప్రభుని పాదాలు చేరాను. అద్భుత శక్తి గల ప్రభువు నన్ను స్వస్థపరిచారు. వెంటనే లేచి నడువగలిగాను. ఈ విశ్వాసయాత్ర కొనసాగిస్తునే నా డాక్టరు డిగ్రి పూర్తి చేశాను. గ్రాడ్యుయేషన్ పూర్తి అయింది. ఆ వేడుకకై నా తల్లిదండ్రులిద్దరు చైనా చేరారు. రెండు వారాలున్నారు. ఈ సారి మా నాన్న అమ్మ ఇద్దరితో నా విశ్వాస జీవితాన్ని వివరించి చెప్పాను. నా ధైర్యం చూచి మా నాన్నకు చాలా కోపం వచ్చింది. వెంటనే ఇండియా వెళ్ళలేదు. స్నేహితులతో కలిసి ప్రార్థించేదానను.

క్రైస్తవ విశ్వాసిగా జీవించుట సామాన్యమైన అనుభవం కాదు. ఎన్నో అవమానాలు నింద దూషణ శ్రమలు ఎదుర్కోవాలిగాని క్రీస్తు తన శక్తిని ఇచ్చి ఆత్మీయంగా బలపరచి తోడుగా ఉ ంటారని మా స్నేహితులమంతా ధైర్యం తెచ్చుకున్నాము.

"నశించిపోవు సువర్ణము అగ్ని పరీక్ష వలన శుద్ధపరచబడుచున్నది కద. దానికంటె అమూల్యమైన విశ్వాసము ఈ శోధనల చేత పరీక్షకు నిలిచినదై యేసు క్రీస్తు ప్రత్యక్షమైనపుడు మీకు మెప్పును మహియు ఘనతయు కలుగుటకు కారణమగును". 1పేతురు 1:7

అనేక శోధనలన్నీ ఎదుర్కొనినను బంగారము అగ్నిచే కాల్చబడి అమూల్యముగా శుద్ధి చేయబడినట్లుగా మన విశ్వాసంలో మార్పు లభిస్తుందని అందరము నమ్మాము. రాబోవు శ్రమకై నన్ను చక్కగా సిద్ధపరిచారు. నాకు గ్రీన్ కార్డు వచ్చే చాన్స్ ఉన్నది. అమెరికా వచ్చి తీసికోవాలన్నారు. ప్రభువు నాతో సూటిగా మాట్లాడారు. గ్రీన్ కార్డు దొరకకపోయినను నీవు నన్ను విడచిపెట్టవు కద. ప్రభువా, నీవే నాకు సర్వస్వముగా భావిస్తున్నాను. నిన్ను వదలి వెళ్ళలేను. నీవే స్వర్గానికి వెళ్ళు మార్గానివి కదా. నిన్ను నేను వదులుకోలేను దేవా నా బహుమానము నీవే కద అని అబ్రహాము అన్నాడు నేను కూడా అదే చెప్పగలను అని ప్రార్థించాను. గ్రీన్ కార్డు తిరస్కరించబడిందని నాకు తోచింది. అందుకే ఈరీతిగా ప్రశ్నించారని భావించాను. చైనా నుండి నా చదువు పూర్తి చేసుకొని ఇండియాలో ఇల్లు లేదు. అమెరికాలో స్థిరపడుటకు అక్కడకు చేరాను. నేను డాక్టరు డిగ్రి పొందానన్న కృతజ్ఞతగా సాయిబాబ పూజ నిర్వహించాలని అమ్మ నాన్న నిర్ణయించారు. నేను హారతి పట్టుకోవాలని పట్టుపట్టారు.

"వారి విగ్రహములు వెండివి బంగారువి అవి మనుష్యుల చేతి పనులు" కీర్తన 115:4

నేను ఆంధోళనతో ఉండగా ప్రభువు నాకు మంచి వాక్యభాగాన్ని జ్ఞాపకము చేశారు. అపవాదిని ఎదురించండి. వాడు మీ యొద్దనుండి పారిపోవును. ఇదే వాక్యము ఆధారంగా నాన్న నేను క్రీస్తును దృఢంగా నమ్మాను. నేను ఈ పని చేయను అని ధైర్యంగా చెప్పగా చాలా కోపము వచ్చింది. నేను ఎన్నడయితే దేవుని మహిమపరచు అవకాశాలనుపయోగించి

బహిరంగంగా క్రీస్తును ఎరుగుదునని ఒప్పుకుంటున్నానో అప్పుడే స్పష్టంగా దేవుని దీవెనలను చూడగలిగాను. మా నాన్న మాట విననందువలన నాపై చాలా ఆగ్రహాముతో మాట్లాడకపోవుట వల్ల చాలా బాధపడ్డాను. నేను ఏకైక పుత్రికగా ఉండి ఏది అడిగితే అది ఇచ్చే నాన్న అమితంగా ప్రేమించే నాన్న నాకు దూరమగుట బాధ లిగింది. నా ముఖం కూడా చూడను అన్నారు. పరలోకపుతండ్రిని ప్రేమించుట ద్వారా ఇహలోకపు తండ్రి దూరమగుచున్నారని దు:ఖపడ్డాను

"నా తల్లిదండ్రులు నన్ను విడచినను యెహోవా నన్ను చేరదీయును" కీర్తన 27:10

నాన్న కూడా కోపంతో ఉండగా ప్రార్థించాను. అదే సమయంలో నాన్నకు ఈమేయిల్ వచ్చింది. గ్రీన్ కార్డు నాకు రాలేదని తెలిసింది. కారణము వివరించలేదు. అద్భుతంగా నాన్న నాతో మాట్లాడే అవకాశము కలిగింది. అన్నం తిన్నావా పాప అని అడిగారు. సంతోషంతో దేవుని స్తుతించాను. ఏదో జరిగిందన్న అనుమానంతో అమ్మ నాతో సంప్రదించి నాన్న ఈమేల్ చూచారు. చైనాలో ఉన్నందున ఆలస్యంగా చేరినందున గ్రీన్ కార్డ్ నిరాకరించారేమో నన్ను నిందిస్తారేమోనని చాలా భయపడ్డాను. కాని లాయరు గారి నుండి వచ్చిన ఉత్తరములో కారణము వివరంగా తెలియచేశారు. మా నాన్నగారు సిటిజన్‌షిప్ తిసుకునే పరిస్థితిలో గ్రీన్ కార్డు కేటగిరి మారిపోవుట వలన జరిగిందన్నారు. ఆయన కారణము తెలిసినను నన్ను నిందించుటకు కారణము ఏమనగా సాయిబాబను పూజించుట మానివేసినందున ఈ స్థితి సంభించింది అన్నారు. దేవునిని నిజముగా ప్రేమించువారికి అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడినవారికి మేలు కలుగుటకై సమస్తము సమకూడి జరుగుచున్నవని మనము ఎరుగుదుము" రోమా 8:28

నేడు నాకు వీసా లేనందున స్టూడెంట్ వీసా తెచ్చుకోవాలనియు పాత లాయరుగారిని మార్చాలని తలంచాను. నా సమస్య క్లిష్టంగా ఉన్నదని ఎవరు ముందుకు రాలేదు. నాన్న గారి స్నేహితుడొకరు కొందరి లాయర్ల ఫోను నంబర్లను ఇచ్చి ప్రయత్నించమన్నారు. ఒక లాయరు చివరకు ఒప్పుకున్నారుగా చాలా కటువుగా మాట్లాడు తత్వము గలవాడయినను మేలు చేస్తాడని నమ్మాను.

మంచి న్యాయాధిపతి అయిన క్రీస్తు నాకున్నారని చాలా ధైర్యంగా ఉండి ప్రార్థిస్తునే ఉన్నాను. నేను నమ్మిన క్రీస్తును బట్టి నాన్నలో అసహనం కలిగింది. సాయిబాబలో లేని ప్రత్యేకత క్రీస్తులో ఉన్న ప్రత్యేకత ఏమిటి అని సూటిగా నన్ను ప్రశ్నించారు. ప్రభువే నాలో ఉండి మాట్లాగారు. క్రీస్తు మంచి దేవుడు మంచి ప్రవక్త అద్భుతాలు చేయువాడు. మత్తయిలో వాక్యాభాగాలు చూపించాను నాన్న మాత్రం అన్ని దేవుళ్ళు ఒక్కటే అని నమ్మాలి నీవు బాగా చదువుకున్నావు విదేశాలకు వెళ్ళి జ్ఞానము సంపాదించావని తెలిస్తే ఇలా అన్య దేవుళ్ళను నమ్ముకొని వచ్చావన్నారు. ఆ తరువాత నానమ్మకము గూర్చి మరింత వివరంగా తెలియజేశాను. నా గ్రీన్ కార్డు ప్రాసెసింగు కొరకు కేసు ఫైలు చేద్దాములే అని నాన్న చాలా ప్రశాంతంగా

చెప్పారు. కాస్త నెమ్మది కలిగింది. ఈ కేసు ఫలితంగా ఇండియా వెళ్ళరాదు కాని అమెరికాలో ఉండవచ్చు అని తెలిపారు. నా మనస్సుకు శాంతి కలిగింది. అందరము ప్రశాంతంగా కాలం గడిపాము. ఆ తరువాత ఇంటర్‌నెట్‌లో యు.ఇ.సి.ఎఫ్ చర్చి గురించి తెలుసుకున్నాను. ఘంటా వంశీ గారి భార్య స్మితగారు నాకు తెలిసినవారైనందున తరచుగా వెళ్ళి ఆరాధనలలో పాల్గొన్నాను. అయితే మొదటిసారి నాన్నగారినే ఆ చర్చికి ధైర్యంగా తీసుకొని వెళ్ళండి అని కోరాను. నన్ను తీసుకొని వచ్చి చర్చిలో కూర్చున్నారు. దైవజనుడు మంచి బైబిలు వాక్యం చెబుతున్నాడు.

"మీరుఅడుగు పెట్టు స్థలం మీకిస్తాను" అన్న వాగ్ధానము వివరించారు. ఎంతో భారంతో ఉన్న నా హృదయము చాలా ఊరట చెందాను. నన్ను ఎవరు కదల్చరు అనే నమ్మకము కలిగింది. అనుకోని రీతిగా దైవజనుడు వక్తి గల వాక్యం చెప్పు సమర్ధుడు గనుక వారి సాక్ష్యము వారి వాక్య బోధన చాలా సంతోషాన్ని కలిగించింది. మా నాన్నగారికి కొంచెం అయినా అర్థం అయితే మంచిదని మౌనంగా ప్రార్థన చేశాను. ప్రభువే ఎవరి హృదయమయినా కదలించాలి కద! ఆ తరువాత నాకు కోర్టు ద్వారా కేసు ఎంప్లాయిమెంటు ఆథరైజేషన్ కార్డు ద్వారా నేను అమెరికాలో ఉండవచ్చును అన్న అనుమతి పొందాను. డ్రైవర్ లైసెన్సు పొందవచ్చు అన్నారు. 2013వ సంవత్సరములో అది కూడా పొందాను. అమెరికాలో ఉద్యోగం చేయాలంటే పరీక్షలు వ్రాయాలి. అది వ్రాసినను అపజయము పొందాను. చాలా దు:ఖముతో ప్రార్థన చేయగా మరలా వాక్యం ద్వారా బలపరిచారు.

"నీ ప్రవర్తన అంతటియందు ఆయన అధికారమునకు ఒప్పుకొనుము అప్పుడు ఆయన నీ త్రోవలను సరాళము చేయును" సామెతలు 3:6

నీ హృదయవాంఛలు తీర్చును. మా నాన్నగారు స్వంత ఇల్లు కొనాలని ఆశించారు. నా పరిస్థితి గురించి దేవుడు ఆలోచిస్తున్నాడా లేదా సంశయము కలిగింది. నా జీవితం అమెరికాలో స్థిరపడునని తలంచి ఇల్లు దొరకాలని భారంతో ప్రార్థన చేశాను. ప్రతి ప్రార్థనను ఆలకించు దేవుడు 2014 సం॥ నవంబరులో ఇల్లు దయచేశాడు. మరలా వాగ్ధానము ఇచ్చి ఆనందం కలిగించారు.

"అప్పుడు నీ స్థితి మొదట కొద్దిగా ఉండినను తుదకు నీవు మహా అభివృద్ధి పొందుదువు. ఇంటి విషయములో స్థిర నమ్మకము కలుగునట్లు ఒక సూచన అడిగాను. ప్రభువా నా పుట్టిన రోజున ఇల్లు మాకు రావాలి. సరిగ్గా నవంబరు 4వ తేది ఇల్లు మా చేతికి లభించింది. దేవుడిచ్చు బహుమానములు కళ్లకు కనిపించునట్లు ఉంచగలరని నమ్మాను. 2013 సం॥లో పాల్ కారు మోసము చేసి మాకు అమ్మినందున యాక్సిడెంటు అయి స్వల్ప గాయాలతో బయట పడ్డాను. ప్రతి విషయము మన మేలుకొరకు సమకూర్చు ప్రభువును నమ్మినందున నాకు క్రొత్త కారు లభించింది. 2015వ సం॥లో బాప్తిస్మము పొందుటకు తగిన ఆత్మీయ పరిపక్వత పొందానన్న నిశ్చయతతో నీటి బాప్తిస్మము తీసుకున్నాను.

బాప్తిస్మము తీసుకొనుటకు ప్రభువే సిద్ధపరచినారు. ప్రతి అనుభవంలో వాక్యం నాకు అండగా నిలిచింది. వాక్యము దేవుడని నమ్మాను.

"ఒకడు నీటి మూలముగాను, ఆత్మ మూలముగాను జన్మించితెనే గాని దేవుని రాజ్యంలో ప్రవేశింపలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" యోహాను 3:5

ఆత్మమూలముగా కూడా జన్మించాలనియు దేవుని రాజ్యములో ప్రవేశముంటుందని ప్రభువు మాట్లాడారు. అమెరికాలో బ్రిడ్జివాటర్ చర్చిలో పాస్టరుగారితో సంప్రదించాను. రెండు వారాలు గడువిచ్చారు. కొన్ని క్లాసులకు వచ్చి కొన్ని మెళకువలు నేర్చుకోవాలన్నారు. అన్నిటికి లోబడి అన్ని విషయములు తెలిసికొని బాప్తిస్మము తీసుకొని చాలా ఆనందించాను. నా తల్లిదండ్రులు నా విశ్వాసాన్ని అంగీకరించలేరని తెలిసి ఒంటరితనంలో చాలా భయపడ్డాను. ఆ రాత్రి బాగా ప్రార్థన చేశాను. కలలో బాప్తిస్మము తీసుకొను అనుభవం చూపించి నా పేరు లిస్టులో ఉన్నట్లుగా చూచి చాలా ఆశ్చర్యపడ్డాను.

ప్రభువు తన చిత్తములో ఎంతో స్పష్టముగా నా బాప్తిస్మ అనుభవాన్ని సిద్ధపరచినందుకు చాలా స్తుతించాను. నా విశ్వాసము మరొక మెట్టుకు చేరిందని నమ్మాను. గతంలో నా కేసు రాదని తెలిసి నాపై ఆధారపడగలవా? అని ప్రభువు నాతో మాట్లాడారు. ఏది ఏమయినా అంజూరపు చెట్లు పూయక పోయినా చేనిలో పంట రాకపోయినా ఆనందిస్తానని హబక్కూకు చివరిభాగంలో చెప్పినట్లు నేను అంగీకరించి మౌనంగానే భరించాను. ఎవాంజలికల్ చాపెల్‌లో స్మిత గారి పరిచయం వల్ల యు.ఇ.సి.ఎఫ్ చర్చికి కొంత కాలము వెళ్ళగలిగాను. ఆమె నన్ను ఆత్మీయంగా చాలా బలపరచింది. రెండు ప్రార్థన సెల్‌లలో నా సాక్ష్యము రికార్డింగు చేయబడింది.

కీర్తన 91:15లో మొఱపెట్టినట్లు తోడుగా ఉండి సంరక్షించు వాగ్ధానాన్ని నమ్మి నా విశ్వాసయాత్ర కొనసాగిస్తున్నాను. నేను చాలా పిరికిదానను అయినను ధైర్యమిచ్చి అణువణువున ప్రతి అడుగులో తోడుండి చేయిపట్టి నడిపిస్తున్నారు. మా నాన్న ప్రశ్నించినట్లే అమ్మ కూడా నీకు అన్ని ఉన్నవి చదువు, డబ్బు తల్లిదండ్రులు ఉండగా క్రొత్తమతంలోకి ఎందుకు వెళ్ళావు. అపుడు అమ్మకు నా అనుభవ సాక్ష్యం చెప్పు అవకాశము కలిగింది.

అమ్మా, పాపానికి జీతము మరణము శిక్ష తప్పదు. నరకం ఉంటుంది కద నరకం తప్పించుకొను మార్గం క్రైస్తవ నమ్మకంలో ఉంది. ముస్లిం, హిందువుల ఆచారాలలో ఈ వివరములు లేవు. నేను అన్వేశించి జ్ఞానంతో వివేకంతో గొప్ప అవగాహన ఏర్పడిన తరువాత అనుభవ పూర్వకంగా ఈ మతాన్ని స్వీకరించి ఆనందిస్తున్నాను. రెండవ జన్మ లేదు. ఈ జన్మలోనే సత్యం తెలిసికోవాలి. అదే మనలను అన్ని సంశయముల నుండి స్వతంత్రులనుగా చేస్తుంది. నేడు నేను అమెరికలో అమ్మ నాన్నలతో జీవనాన్ని గడుపుతూ మంచి క్రైస్తవ నమ్మకంలో ఉన్న సహచరుడికోసం ప్రార్థిస్తున్నాను. చదువరులంతా ప్రార్థించండి. మనమ్తఆ నిత్యత్వంలో కలిసి ఆనందించే ధన్యత ప్రభువిచ్చును గాక. ఆమెన్.

# 16. అద్భుత శక్తిగల దేవుడు నన్ను వెదకి రక్షించి తలాంతులనిచ్చి సేవకు సిద్ధపరిచారు.

**ఎస్తేరు పద్మ, హైదరాబాదు**

**"నామట్టుకైతే బ్రతుకుట క్రీస్తే చావైతే లాభము" ఫిలిప్పి 1:21**



ప్రభువైన క్రీస్తు సదా స్తుతి నొందును గాక నాపేరు ఎస్తేరు పద్మ నేను ఢిల్లీలో జన్మించాను. నాకు ఆక్క ఉంది. అమ్మ నాన్న విభిన్న మతస్థులుగా ఉండగా నేను క్రీస్తును తెలిసికోకుండానే బాల్యం గడిపాను. నాన్నగారు ఇండియన్ ఆర్మీలో పని చేసేవారు. కెనెడియన్ మతానికి చెందినవారు. అమ్మా పూజారుల కులంలో జన్మించి పూజలు చేసేది. అమ్మ చాలా ప్రముఖ వ్యక్తిగా గజిటెడ్ ఆఫీసరు హెూదాలో సెన్సార్ బోర్డు హెడ్‌గా వృత్తి నిర్వహిస్తూ చాలా బిజీగా ఉండేది. ప్రభువు నా అక్కను మా గృహంలో ఎన్నుకున్నాడు. క్రీస్తు పట్ల ప్రగాడ ప్రేమ కలిగి ఉండేది. అన్నలు లేరు. అక్కను పేరుతోనే పిలిచేదానిని అక్క బాల్యం నుండి ప్రగాఢ విశ్వాసిగా యేసే దేవుడని చాలా దృఢంగా తెల్పేది. పదవ యేట గొప్ప విశ్వాసీగా ఉండుటను చూచి అమ్మ నేను ఆశ్చర్యపడేవారము.

నేను గర్భములో ఉండగానే దేవుని కన్నులు నన్ను దృష్టించాయని చెప్పగలను. నేను నాన్నను క్రీస్తు గురించి ప్రశ్నించి బాప్టిస్మం అనగానేమి అని అడిగితే నీకెందుకు ఈ విషయం నీవు ఇంకా చిన్నదానివి అనేవారు. నా అక్కను నన్ను నా తల్లిని రక్షించి తన సేవ చేయించుటకై ఆమెను పుట్టించి బ్రతికించి తన రాజ్యములోనికి చేర్చుకున్నారు. ఆమె జీవితం మా కొరకు త్యాగం చేశారు. క్రీస్తు మనందరి కోసం తన ప్రాణాన్ని సిలువపై త్యాగం చేశారని నా నమ్మకము. అక్కకు చేతబడి ప్రభావం వల్ల చాలా బాధపడేది. ఢిల్లిలో అతి పెద్ద ఆసుపత్రిలో చూపించి వైద్యం జరిగించినను ప్రయోజనము లేకపోయింది. చెర్లీ నేను తప్పక మరణిస్తాను. నేను నమ్మిన క్రీస్తును చేరి ఆనందంగా ఉంటాను. నీవు మాత్రం దేవుని నమ్మాలి. ఆయన సేవ చేయాలి అని చాలా స్పష్టంగా తెలిపింది. నేను ఆ మాటకు జవాబుగా అంత నమ్మకంగా చెప్పలేను. నేను కృష్ణుడి భక్తురాలిని, అమ్మా కాళిమాతను సేవిస్తుంది. మేమెలా నమ్మగలము. నాన్నగారు పుట్టుకతో క్రైస్తవుడైనా నామాకార్థ జీవితం జీవిస్తూ ఉండేవాడు. బాల్యం నుండి బైబిలు జ్ఞానం ఉంది. అక్క ఆసుపత్రిలో ఉండగా దానియేలు రాజుగారు ప్రార్థించారు. అమ్మకు తక్కువ జాతి వారి దేవుళ్ళ గురించి మాట్లాడుట అవసరమా అని చిరాకు పడ్డారు.

సరిగ్గా 1985వ సం॥ జూన్‌లో అక్క ఆసుపత్రిలో మరణించింది. అప్పుడు అక్కను

ఐ.సియు లోనే ఉంచినపుడు జరిగిన గొప్ప అద్భుత చరిత్రగా అమ్మ వెంటనే కాళ్ల మీద పడి యేడుస్తూ నన్ను కూడా పిలిచారు. ఆ క్షణంలో దేవుని స్వరం గంభీరంగా వినిపించింది. ఇదిగో నీవు చనిపోయిన కూతురుపై నీ చేయి పెట్టాలి. వెంటనే లోబడి నేను అమ్మ మా చేతిని అక్కపై ఉంచాము. చనిపోయిందని చెప్పిన డాక్టర్లు అక్క లేచింది. అమ్మా అని పిలిచింది. అమ్మకు దేవుడు దర్శనమిచ్చాడు. అక్క నేను అమ్మ ఇది దేవుడు చేసిన అద్భుత కార్యమని అక్క నమ్మిన దేవుడు కృష్ణుడు, కాళిమాత కన్నా గొప్ప దేవుడు. మాట్లాడే దేవుడని నమ్మాము. అక్క బ్రతికిన తరువాత మాతో కేవలము 28 రోజులు కలిసి ఉంది. ఆత్మలో నింపబడి ఇద్దరము భాషలు మాట్లాడి ప్రార్థించేవారము.

అమ్మ కూడా మా నమ్మకముతో ఏకీభవించింది. దేవుని విశ్వాసుల సమక్షంలో సమాధి చేయవలసి వస్తుందని ఊహించలేదు. అదే నెల చివరిలో అక్క తాను ప్రేమించిన దేవుని చేరింది. కేవలము మా ఇద్దరి రక్షణ స్థిరత కొరకు ఈమెను బ్రతికించి స్వరంతో మాట్లాడి దర్శనమిచ్చి అమ్మను నన్ను ఆయన సేవార్థము నేడు గొప్పగా నడిపిస్తున్నాడు. ఢిల్లి నుండి విశాఖపట్నం చేరాము. స్నేహ ఎవాంజలికల్ ఫెలోషిప్ ఆరంభించాము. అమ్మ దేవుని సేవలో నిమగ్నమయ్యారు. నాకు వివాహము అయిన వెటనే హైదరాబాదు చేరి స్థిరపడ్డాను. జీవితంలో చాలా క్లిష్టపరిస్థితులు ఎదురవుతాయి. ఒడిదుడుకులు వస్తునే ఉంటాయి. దేవుని పాటలు పాడే మంచి స్వరాన్ని దేవుడు నాకు మంచి తలాంతుగా ఇచ్చి వివిధ ప్రాంతాలలో గాస్పెల్ సింగరుగా నేను ప్రభువు మహిమార్థం పాటలు పాడి దేవునిని ఘనపర్చుచు నా విశ్వాస యాత్ర కొనసాగిస్తున్నాను. మన జీవితాలు దేవుని చేతిలో ఉన్నప్పుడు ఆయన మన పట్ల గల ప్రణాళికను బట్టి వ్యతిరేఖించి సేవలో వెను తిరిగి పరుగెత్తిన యోనాను తిరిగి చేపలో దాచి తిరిగి రక్షించి లేపి చేయవలసిన పని నేర్పించి పూర్తిగా ఆయన కోరిన రీతిగా మనతోనే సంపూర్ణంగా చేయిస్తారని నా అనుభవ జీవితంలో స్పష్టంగా తెలిసికొని ప్రార్థనాత్మతో సాగిపోతున్నాను.

నా అక్క నా నుండి ఏమి కోరినదో అలాగే 16వ యేట క్రీస్తును నమ్మి బాప్తిస్మము తీసుకున్నాను. నా కాలేజి జీవితంలో స్నేహితులు లోకాశలు వెన్నంటి ఉండేవి. చాలా సమయముంది కద! భక్తి చేయుటకు సేవ చేయుటకు ఇది సమయము కాదని నిర్లక్ష్యంక్షుండేదాన్ని. ఒక రోజు నేను క్లాసులో ఉండగా ముక్కు నుండి ధారగా రక్తం స్రవించ సాగింది. నేను కాలేజిలోనే సొమ్మసిల్లి పడిపోయాను. ఆ రోజులలో అమ్మ నా దగ్గర లేరు. ఢిల్లిలో ఉండేవారు. పనివాళ్ళ సహాయంతో ఆంధ్రాలో చదువుకునే దానిని నేను చాలా ప్రమాద స్థితిలో ఉన్నానని కాలేజి అధికారులు నన్ను ఆసుపత్రిలో చేర్పించారు. ఆక్షణంలో నేను కోమాలోనే ఉన్నాను. అపస్మారక దశలో ఉన్నాను. ప్రభువు దర్శనాన్ని చూచాను. నేను నీరు ఉండు చోటిలో దిగి మునిగిపోవు స్థితికి చేరాను.

యేసు హస్తము నా చేయి పట్టుకొని పైకి లాగుట చూస్తున్నాను. నేను చాలా

త్రొట్టిల్లిపోసాగాను. అది దొంగ ఊబిగా గమనించాను. ఆ ఊబి నుండి పైకి రాగానే నాపై నీరుంచి నన్ను శుభ్రం చేశారు. ఆక్షణంలో తెల్లని పావురము ఎగురుచు వచ్చి నాపై నిలలిచింది. నేను స్పృహలో లేను. నాకు వెంటిలెటర్లు అమర్చారు. దేవుని తలంపులు ఆశ్చర్యం కలిగిస్తాయి. ఫోనుగాని టెలిగ్రాము గాని లేకుండా నాకేదో ప్రమాదం సంభవించిందని మనస్సులో అనుమానము కలిగి బాధ కలిగించగా వెంటనే విమానంలో నేనున్న ఆసుపత్రికి వచ్చేశారు. నన్ను చూచి చాలా ఏడిచారంటా. ఒక పాప మరణించగా ఏకైక పుత్రికగా నా స్థితి ప్రమాదకరంగా ఉన్నట్లు చూచి చాలా దు:ఖ పడ్డారంటా అమ్మ ఏడుస్తూ ప్రార్థిస్తు ఉండగానే నేను అకస్మత్తుగా కళ్ళు తెరిచాను. నా మెదడుకు హెమరేజి అయిందని యం.ఆర్.ఐ తీయాలి అన్నారు. ఏ పరీక్ష చేసినా నార్మలు రిపోర్టు వచ్చినందున డాక్టరు ఆశ్చర్యపడేవారంటా. నేను అమ్మతో చెప్పిన మాట ఏదనగా అమ్మా అక్క చనిపోయి తిరిగి బ్రతికిన రోజులలో ప్రభువు సేవ చేస్తానని ప్రమాణం చేసాము కాని వెనుకకు జారిపోయాము. మనము తప్పించుకోదలచిన దేవుడు మనలను ఉపేక్షింపడు. ఆయన కోరినది మనము చేయాలి.

క్రీస్తులోనే నిలిచి చేయు సేవ ఆయనకు ఇష్టమైనదని ఎంచి ఆమ్మ నేను మా జీవితాలను క్రీస్తు పరిచర్యకై అంకితం చేసుకొని నేడు ప్రభుని మహిమ పరచగలుగుచున్నాము. నేడు గాస్పల్ సింగరుగా అనేక ఉజ్జీవ సభలలో యూత్ మీటింగులలో అనేక ప్రాంతాలలో నాకు ఆహ్వానాలు వచ్చాయి. తెలుగు, హిందీ, ఇంగ్లీషు బాషలలో పాటలు పాడి నా జీవిత సాక్ష్యాన్ని వాక్యానుసారంగా వివరిస్తాను. నాతో ఉన్న నా స్నేహితులు ఇతర భాషలలోకి తర్జిమా చేశారు, అనేక ప్రాంతాలలో నాకు ప్రభువిచ్చిన మృధుమధుర స్వరంతో గానం చేయగా ఎందరో ప్రశంశించిన నా స్వంత ఘనతను కోరుకొనక క్రీస్తునే ఘనపర్చుచు నాటినుండి నేటి వరకు పాటలు పాడు పరిచర్య కొనసాగిస్తున్నాను.

క్రీస్తు ప్రేమ బలవంతం చేయగా పౌలు వ్రాసిన లేఖలలో నాకిష్టమైన వాక్యభాగము నేను అనుభవంలో గ్రహించిన గొప్ప సత్యమేమనగా

“దేవుని ప్రేమించువారికి అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడిన వారికి మేలు కలుగుటకై  సమస్తం సమకూడి జరుగుచున్నవని ఎరుగుదుము. మాకు మంచి తలంపులను ఇచ్చి ఆయన సంకల్పము చొప్పున సేవ చేయించుకుంటున్నారు. అనాథలకు ఒక ఆశ్రమము ఆరంభించాము. శని ఆది వారాలలో దూర ప్రాంతాలలో పేద వారి మధ్య సేవ చేయుటకు శ్రమ పడుటకాశిస్తున్నాము. మా ద్వారా నిర్వహించబడుచున్న 5 సంస్థలు విశాఖపట్నంలో ఉన్నవి. వారి మధ్య క్రీస్తు ప్రేమను కనబరచి సువార్త బోధించుటలో పని కలిగియున్నాము. హైదరాబాదులో నేను నా కుటుంబము నివాసం చేస్తున్నాము. అక్కడ కూడా ఆనాథ ఆశ్రమము పెట్టు ప్రయత్నమున్నది.

ఉద్యోగము, ఇంటి పని పిల్లల బాధ్యతలున్ననూ నాకు సేవ చేయాలనే ఆకాంక్షతో చేయుట వల్ల కొన్ని విమర్శలను ఆటంకాలను ఎదుర్కొనవలసి వస్తుంది. ప్రభువు కృపతో ఆయన

నన్ను ఆయన సేవ కొనసాగించు బాధ్యత ఇస్తున్నారు. నా జీవితాంతము వరకు యేసును సేవిస్తూ జీవిత యాత్ర కొనసాగించాలని నాకు చాలా గట్టి సంకల్పమున్నది.

నాకు ఇష్టమైన పాట:
అమ్మ అని పిలిచావా, అది ఎవ్వరు పిలువని పిలుపు
నేను ఎన్నడు వినని పలుకులు
నాదు పాపముచే పట్టబడితిని నిలిచాను నేను ద్రోహినై
దొరికింది నీ పాద సన్నిధి.
తల్లిమరచినా మరువనంటివి నావారు వెలివేసినా విడువనంటివి
నీ అద్భుత ప్రేమ ఎలా మరతును.
బ్రతుకుట నీ కోసమే ప్రభువా చావైతే మేలే కద!
జీవితాంతము వరకు నీ ప్రేమ చాటెద ప్రభువా.
ఈ పాటలోనే సాక్ష్యము ఉంది. అందరము నిత్యత్వంలో కలువాలని నా ప్రార్థన. ఆమెన్

# 17. యేసు నామము స్తుతించుటలో అద్భుత శక్తి దాగిఉన్నదని తెలిసికున్నాను.

**సూర్య భగవాన్,**

**"యెహోవా నామము బలమైన దుర్గము నీతిమంతుడు అందులోనికి పరుగెత్తి సురక్షితముగా ఉండును" సామెతలు 18:10**



ప్రభువైన యేసు నాకిచ్చిన ఈ ధన్యరమైన అవకావాన్ని బట్టి అందరికి వందనములు. యేసుకే స్తుతి మహిమ సదా కలుగును గాక! క్రైస్తవులు ఒకే దేవుడున్నాడని చెబుతూ ఉంటారు. అది నాకుఇష్టం ఉండేది కాదు. యేసును నమ్మాలంటే అనారోగ్యము నుండి కొందరు స్వస్థత లభించినందువల్ల అని కొందరు చెప్పుకొనుట విన్నాను. నేను హిందూ ఆచారాలలోనే జన్మించాను. ఉషతో నా వివాహము జరిగింది. ఆమె అనారోగ్యముతో బాధపడేది. నాకు సుపరిచితమైన అక్కగారు జ్ఞాన సిలువమ్మ గారిని పరిచయము చేశారు. ఆమె క్రీస్తును నమ్మిన విశ్వాసీ. జ్ఞాన సిలువమ్మగారు విశాఖపట్నంలో చిన్న పూరిపాకలో ఉండేది. ప్రార్థన చేసి అవసరములో ఉన్నవారి కొరకు దేవుడు తెలియజేసినట్లు తెలిపేది. మీరు నమ్మిన దేవుళ్లందరు దేవుళ్ళు కానేరరు అనే మాట నాకు బాధ కలిగించేది. అయినను నా భార్య అనారోగ్యము కొరకు క్రీస్తు పేరున ప్రార్థించు విశ్వాసి గనుక నేను ఆమెను ప్రార&థన చేయమని కోరాను.

అమ్మ మీరేమి చేస్తారో చేయండి దేవునికి మీకు నమస్కారము అన్నాను. ఆమె ప్రార్థించే పద్ధతి చాలా క్రొత్తగా ఉండగా గమనించసాగాను. ఒక చిన్న గ్లాసులో నీరు తీసుకున్నది. మేమంతా నేలపై కూర్చుని కనిపెట్టుచున్నాము. స్తుతి స్తోత్రము స్తుతి స్తోత్రము అని పదే పదే ఉచ్చరించింది.

"యెహోవాను స్తుతించుట మంచిది, మహోన్నతుడా నీ నామమును కీర్తించుట మంచిది. స్తుతియాగము అర్పించువాడు దేవునికి ఇష్టుడగును

ఆ స్తుతిని వింటు కూర్చున్నాము. స్తుతి స్తోత్రముతో పాటు యేసురక్తమే జయము అని చెప్పింది. హల్లెలూయా అనే పదాలు నాకు క్రొత్తగా వినిపించాయి ఈ మూడు పదాలలో గొప్ప శక్తి దాగిఉందని అర్థమయింది.

"అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మ వారికి వాక్ శక్తిని అనుగ్రహించిన కొలది అన్య భాషలతో మాట్లాడసాగిరి" అపొ 2:4

ఆ సందర్భములో జరిగినట్లు ఆమె కూడా అన్య భాషలు మాట్లాడింది. నాకు ఏమి అర్థము కాలేదు. నేను క్రీస్తును అంగీకరించిన తరువాత బైబిలు గ్రంథములో ఉన్నట్లు సంభవిస్తున్న ఘట్టాలు గుర్తించగలిగాను.

"నమ్మినవారి యెడల ఈ సూచక క్రియలు కనబడును ఏవనగా, క్రొత్త భాషలు మాట్లాడుదురు. పాములను ఎత్తి పట్టుకుందురు, మరణకరమైనది ఏది త్రాగినను అది వారికి హాని చేయదు. రోగుల మీద చేతులుంచినపుడు వారు స్వస్థత పొందుదురని వారితో చెప్పెను. మార్కు 16:16, 17

ఆశ్చర్యము కలిగిన దేమనగా ప్రార్థన చేయుట నేనెన్నడు చూడలేదు. ఒక వ్యక్తి ఎదురుగా ఉన్న భావనతో మనస్సులో ఏది చెప్పదలచితిమో అది ముఖాముఖిగా మాట్లాడుటయేనని చూచి తెలిసికోగలిగాను. గొప్ప సృష్టికర్తతో అంత స్వతంత్రంగా మాట్లాడవచ్చునా? అని భావించాను. ఎంతో చనువుగా అయ్యా, ప్రభువా, ఈ నీటిని నీవు సిలువలో కార్చిన రక్తముగా మార్చండి. చివరిగా క్రీస్తునామమంలో అడుగుచున్నాను తండ్రీ ఆమెన్ అని చెప్పింది.

"నేను చేయు క్రియలు నాయందు విశ్వాసముంచువాడును చేయును. వాటి కంటె మరీ గొప్పవి అతడు చేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.

ఆమె వాక్యం ఆధారంగా నమ్మింది. ప్రభువా ఈ నీరు రక్తముగా మార్చినందుకై మీకు వందనములు తెల్పి నా భార్య ఉషకు ఆ నీటిని ఇచ్చి త్రాగమని చెప్పింది. ఆ నీరు త్రాగిన వెంటనే ఆమె నేలకు ఒరిగిపోయింది. నెమ్మదిగా లేచిన నా భార్యను ప్రక్కన కూర్చునమని చెప్పింది. ఈ అనుభవానికి ముందుగా నేను నా భార్య స్వస్థతకై చాలా స్థలాలకు తిరిగాను. చాలా మంది మాత్రికులను సంప్రదించాను. నా అనుభవం మీకు తెలియాలని ఆశిస్తున్నాను. మేము సిద్దార్థ అనే మాంత్రికుని దగ్గరకు వెళ్లాము. ఆయన మూడు గ్లాసులలో నీరుంచాడు. అవి త్రాగి మౌనంగా ఉండమన్నాడు. ఆ తరువాత నీరు చిలకరించాడు. నిన్ను తీసుకొని వెళ్తాను నీ పేరు చెప్పకపోతే నిన్ను కాల్చి వేస్తాను అని బెదిరించసాగాడు. ఆ తరువాత కాళ్ళు పట్టుకొని జుట్టు పట్టుకొని వింతగా ప్రవర్తించసాగాడు. అతడు నా భార్యలో సైతానును వదిలించలేకపోయాడు. 1979లో సంఘటన జరిగిన తరువాత క్రీస్తు విశ్వాసీ దగ్గరకు వచ్చిన అనుభవం చాలా విభిన్నంగా ఉంది. దేవుడు కేవలము అంతరంగమును చూచువాడు. ఆమె ప్రార్థించు విధానము నాకు చాలా ఆనందము కలిగించగా నా భార్యలో ఉన్న దుష్ట శక్తి కనబడింది. నాయనా, అబ్బ, తండ్రి అని మొఱ్ఱపెట్టగానే వెంటనే నేను వదలి వెళ్ళిపోతానులే అని వెళ్ళిపోయింది.

"నీ దేహము దేవుని ఆలయమని మీరెరుగరా?" అని పలికింది. నాకామాట నా భార్య నోటి నుండి రాగా ఆశ్చర్య కలిగింది.

యేసు క్రీస్తు గురించి సంపూర్ణంగా తెలిసికోలేక పోయినా ఈ అనుబవం నాలో నిలిచిపోయింది. ఆ తరువాత 1981 అక్టొబరు నెల 10వ తేది సాయంత్రం 4:30

సాయంత్రము మా అక్క నాతో ఉంది. ఆమె రక్త స్రావము తో చాలా క్షీణించిపోయింది. ఆమె కొరకు నేను క్రైస్తవ విశ్వాసి ప్రార్థించిన రీతిగా నమ్మి ప్రార్థించాలని ఆశించాను. ఒక చాపపై నేలపై కూర్చుని స్తుతించుటకు ఆరంభించాను. ఆమె పలికినట్లే ప్రభువా నీకే స్తుతి స్తోత్రము యేసు రక్తమే జయము హల్లెలూయ అని ఉచ్చరించుట కారంభించాను. గ్రాసులో నీరుంచి ప్రార్థన చేసాను.

“ప్రభువా, నీ కల్వరిలో కార్చిన రక్తమును నీళ్ళలో ప్రోక్షించండి దయతో అక్కకు స్వస్థత ప్రసాదించండి. యేసు నామములో ప్రార్థిస్తున్నాను ప్రభువా అమెన్ అని చాలా దీనంగా నమ్మకంగా కండ్లు మూసుకొని ప్రార్థించాను.

“పంన్నెండ్ల నుండి రక్త స్రావ రోగము కలిగిన యొక స్త్రీ ఉండెను ఆమె అనేక వైద్యుల చేత ఎన్నో తిప్పలు పడి తనకు కలిగినదంతయు వ్యయము చేసికొనెను” మార్కు 5:25

ఆమెలోని దురాత్మ బయటకు వచ్చింది. నాకు చాలా దు:ఖం కలిగింది. అక్క కూడ క్రింద పడింది. వెంటనే తమ్ముడా నాకు గోడ మీద యేసు కనిపించారు అని తెలిపింది. వెంటనే నాకెందుకు కనిపించలేదని తలంచి ప్రభువా నాకు కూడా కనిపించవా? అని అడిగాను. ఆ క్షణంలో నా కండ్లు మూసికొని పోయాయి చూడలేక పోయాను. మళ్ళీ ప్రార్థించాను. వెంటనే చూడగలిగాను. నజరేయుడైన యేసు నామంలో నీటిలో వేలుంచి దురాత్మను గద్దించాను. నేను వెళ్ళిపోతాను బాబు అని చెప్పి వెళ్ళిపోయింది. అక్కకు సంపూర్ణ స్వస్థత లభించింది. మేమంతా క్రీస్తే నిజ రక్షకుడని మా పాపలన్నీ ఒప్పుకొని మారుమనస్సు పొంది ఆయనను నిజరక్షకునిగా స్వీకరించాము.

“నా నిబంధనను ఆధారము చేసికొనుచు యెహోవాకు దాసులై యెహోవా నామమును ప్రేమించుచు ఆయనకు పరిచర్య చేయవలెనని ఆయన పక్షమున చేరు అన్యులను నా పరిశుద్ధ పర్వతమునకు తోడుకొని వచ్చెదను” యెషయా 56:6

మా అనుభవ సాక్ష్యాలు అనేకులకు ప్రకటించుటకు ఆరంభించాము. మార్కు 16వ అధ్యాయంలో ఆయన నామంలో చేయు అద్భుతములు జరిగించుచు స్వస్థతా వరం ప్రభువు దయతో ఆయన మహిమ కొరకు నాకిచ్చారు.

ఉన్నవి లేనట్లు లేనివి ఉన్నట్లు చేయగల సమర్థుడు ప్రభువని నమ్మాను. నా స్వంత అవసరాల కొరకు కూడా ప్రార్థించి పొందాను. బిడ్డల చదువులలో దేవుడు కాపాడారు. ఇల్లు కావాలని అడిగాను. అది కూడా ఇప్పించారు. నాలాంటి జీవితం వద్దని బిడ్డలు బాగా చదివి స్థిరపడాలని కోరాను. అదే రీతిగా నా బిడ్డలు ఉన్నత విద్యను పొంది మంచి స్థలాలలో సుస్థిరముగా జీవించుచున్నారు. వారంతా విశ్వాసులుగా సాక్ష్య జీవితం ద్వారా క్రీస్తును ఘనపర్చుచున్నారు. నా స్వకీయుల ద్వారా నింద దూషణలు ఎదుర్కొన్నాను. నా కుమారుడు లండనులో స్థిరపడినాడు. కుమార్తె అమెరికాలో కుటుంబంలో జీవిస్తుంది. నా భార్య ప్రభువును నమ్మింది. బిడ్డలకు క్రైస్తవ వివాహము జరిగించాము. అనేక మంది అన్యులు ఆశ్చర్యపడ్డారు.

"ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవుడైయుండెను, వాక్యము దేవుని యొద్ద ఉండెను, వాక్యము దేవుడైయుండెను, ఆయన ఆదియంది దేవుని యొద్ద ఉండెను. సమస్తమును ఆయన మూలమగా కలిగెను. కలిగియున్న దేదియు ఆయన లేకుండా కలుగలేదు".

యోహాను 1:1-5

వాక్యము దేవుడైయున్నాడని అనేకులు గ్రహించి క్రీస్తును వెంబడించాలని అనేక ప్రాంతములలో సేవ చేస్తున్నాను. బ్రతుకుట క్రీస్తే చావైతే లాభము. అనే ధ్యేయంతో జీవిస్తున్నాను. నా భార్య రక్షణ పొందక మునుపు చాలా శ్రమ భరించాను. నేను వాచీ రిపేర్ పని చేసేవాడిని. ఒక స్త్రీ కను దృష్టి పోయినపుడు వివేకము కలిగించి దేవుని చిత్తము ఎరుగునట్లు బోధించి ప్రార్థించగా స్వస్థత లభించింది. నేడు మధ్య ప్రదేశ్, ఒరిస్సా మొదలగు ప్రాంతాలలో సువార్త బోధిస్తూ సాక్ష్యము చెప్పి అనేకులను క్రిస్తు చెంతకు నడిపించు భారం కలిగి ఉన్నందున సేవకై ప్రార్థించండి. మీ కొరకు ప్రార్థిస్తాను. దేవుని దీవెన కలుగును గాక. ఆమెన్

# 18. సృష్టికర్త దేవుని కనుగొని ఆయనకు సాక్షిగా విదేశాలలో జీవించు కృప పొందాను.

**సుదర్శన్, సింగపూరు.**

**"నక్షత్రముల సంఖ్యను ఆయన నియమించియున్నాడు వాటికన్నిటికి పేరులు పెట్టుచున్నాడు. మన ప్రభువు గొప్పవాడు ఆయన అధిక శక్తి గల వాడు ఆయన జ్ఞానమునకు మితిలేదు." కీర్తనలు 147:4, 5**




పరిచయము :

ప్రభుని పాదములకు నమస్కరించి స్తుతించి నా సాక్ష్యము వివరించుటకు ఆశిస్తున్నాను. నా పేరు సుదర్శన్ నేడు నేను పాస్టరుగా సింగపూర్‌లో సేవ చేస్తున్నాను. గొర్రెల కాపరి వంశములో హిందువుగా జన్మించి విగ్రహాలను పూజించే వారి కుటుంబములో జన్మించాను. నా యవ్వనము వరకు నాస్తికుని దేవునికి విరోధముగా వ్యర్థ జీవితాన్ని జీవించాను.

మాది విశాఖ పట్నం అయినందున షిప్ యార్డు ప్రాంతంలో ఒక ఇంట్లో నివసించేవారము నాన్న పేరు సుబ్రమణ్యము అమ్మ నాకిద్దరు కుమాళ్ళున్నారు. నేనే మొదటి సంతానముగా గారాముగా పెరిగాను. మా నాన్నగారిది చాలా పెద్ద కుటుంబము మా తాత గొప్ప నాస్తికుడు ఏ దేవుళ్ళను ఆరాధించేవాడు కాదు. నాకు ఆయన తత్వముండుటచే ఏ దేవుడికి పూజలు చేసేవాడిని కాదు. స్నేహము అంటే ఇష్టత వల్ల నేను వారితో మసీదుకు, గుళ్ళకు చర్చికి వెళ్ళె వాడిని కానీ ఆరాధనలలో ఏనాడు పాల్గొనలేదు. నిజానికి నా 18వ ఏట దైవము గూర్చిన సత్యాన్వేషణ ఆరంభమయినది. మా అమ్మ తప్పక వ్రతాలు పూజలు ఆచరించుచు నన్ను కూడా పాల్గొనుటకు తీవ్ర ప్రయత్నాలు చేసేది. ఎట్లనగా వరలక్ష్మి దేవి వ్రతము చేయు సమయంలో పూజ వద్ద వెలిగించిన దీపం ఆరిపోవు వరకు భోజనము తినరాదని నియమముండేది. మొదటిగా పెద్ద కుమారుడే తినాలనే ఆచారమును బట్టి నాకు ఆధారముండేది. నాకు నమ్మకము లేదు గనుక ఆకలిగా ఉండి నేనే స్వయంగా ఆరిన దీపమును చూస్తూ తినవలసియుండగా దీపం ఆర్పి చకచక తినేసే వాడిని ఆ సంవత్సరము నా 18వ ఏట కరాటే నేర్చుకొని బాక్సింగు వెళ్ళేవాడిని చాలా నిర్లక్ష్యంగా జీవిస్తూ సమస్త దురలవాట్లకు గురయ్యాను. సిగరెట్లు త్రాగుట చివరకు వ్యభిచారము కూడా ఆరంభించి పతనమయ్యాను. నాన్న చేసేది చాలా చిన్న ఉద్యోగము వల్ల తగిన జీతము లేనందున చాలా

ఇబ్బందుల నెదుర్కొన్నాము.

అమ్మ అయితే మాకు వండినదంతా పెట్టేసి పస్తులుండేది. ఒకసారి ఒక చపాతిని మూడు భాగాలు చేసి మా ముగురికి పెట్టి ఆకలితో ఉపవాసముంటు న్నానని చెప్పేది. ఈ ఇబ్బందులన్నీ మాకే రావాలా? అసలు దేవుడున్నాడా? ఆయనకు చాలా దయ లేదని చాలా కోపము వచ్చేది. ఎప్పుడు స్నేహితులతో సినిమాలకు వెళ్ళేవాడిని. ఇంట్లో పరిస్థితులు బాగు పడాలనే ఆశతో బ్యాంకు దోపిడి చేయాలని నా స్నేహితులతో ప్రణాళికలు చేశాను. దేవునికి నా పట్ల ప్రేమ దయ ఉందని ఆ తరువాత గ్రహించాక ఆ చెడు వ్యసనాలను ఎదుర్కొకుండా తప్పించి రక్షించారు. చివరకు కొంత డబ్బులు దాచి ఒక గన్ కూడా కొనిచ్చాము. దేవుడున్నాడని అందరు నమ్మి పూజలు చేసేవారు. నాకు ప్రార్థించుట, పూజించుట ఏ మాత్రము అలవాటు లేనందున వ్యర్థంగా గడిపాను మా ఆర్థిక పరిస్థితులు గమనించి మా అమ్మ స్నేహితులు క్రైస్తవ స్త్రీలు క్రీస్తును నమ్ముకొని ప్రార్థిస్తే కష్టాలు తీరిపోతాయని ఆశ చూపించారు. మా అమ్మ నమ్మింది. ఇంటింటికి వచ్చి సువార్త బోధించే పాస్టరుగారు ఇంటికి వచ్చి ప్రార్థించే వ్యక్తులను బాధించే వాడిని. పూజలు నమ్మే వారిని కూడా విసిగించే వాడిని ఒకసారి ఇల్లు చేరిన వేళలో మా అమ్మ నాన్న క్రీస్తు బోధలు శ్రద్ధగా వినుట గమనించాను. ఆ పాస్టరు గారిని బెదిరించి మా ఇంటికి రావద్దని చాలా అవమానకరంగా బాధ పెట్టాను. మా పెద్ద అబ్బాయి దేవుని నమ్మనందున ఈ శ్రమలు వస్తున్నాయని అమ్మ అందరికి చెప్పేది. కనీసం హిందు ధర్మ శాస్త్రం తెలుసుకొని నా మనస్సు మారి మంచి ప్రవర్తన కనపర్చి మర్యాదగా ఉంటానని పూజారికి నన్ను అప్పగించారు. ఆ పూజారి చాలా సౌమ్యంగా అడిగాడు. "బాబు, నీకు దేవుడంటే ఎందుకు చాలా కోపపడుచున్నావు. దానికి జవాబుగా నేను నాకు తోచినట్లు గతంలో శ్రీకృష్ణ దేవరాయలు జీవించి రాజ్యమేలిన కాలంలో జనాలకు సమృద్ధిగా ఉండేది. ఆ తరువాత వస్తూ మార్పిడి జరిగింది. జనాలు వారి వద్ద లేని సొమ్మును రాజు దగ్గరకు వెళ్ళి యాచించేవారు. అణాలు, దమ్మిడిలు వచ్చాయి. పేపరు కనిపెట్టారు. నాగరికత అభివృద్ధి అయింది. ఈ రోజుల్లో ఆర్థిక స్థితి సరిగా లేని వారి గతి ఏమి మీరు ఇష్టపడే దేవత లక్ష్మీ ఎపుడు పుట్టింది. ఎవరు పుట్టించారు. దేవుడు మనుష్యులను తయారు చేశాడా మనుష్యులే దేవుళ్ళను తయారు చేశారా? తల తిరిగిపోయే రీతిగా వ్యర్థంగా వాదించాను. నా ప్రశ్నలకు తట్టుకొనుట చేత కానందున నీ కొరకు పూజలు చేసి తీరికగా జవాబు చెప్పాలి అని చెప్పి తప్పించుకున్నాడు. నా చిన్న తమ్ముడు పోలియో వలన సరిగ్గా నడువలేక పోయేవాడు మీరు నమ్మిన దేవుళ్ళు గాని క్రీస్తు గాని అద్భుతం చేసి నా తమ్ముని అంగ వైకల్యము పోగొట్టి నడుస్తే తప్పక దేవుని నమ్ముకుంటాను. నాకు సూటిగా దేవునిని చూపించండి అని అడిగేవాడిని. ఒకసారి చాలా కోపంతో మా ఇంట్లో అమ్మ దగ్గర ఉన్న బైబిలును విసిరి పడవేయగా చివరకు పైన అటకమీద పడింది. నాకు చాలా మంది స్నేహితులు ఉండేవారు. వారితోనే కాలయాపన చేసేవాడిని రోజంతా తిని త్రాగి తిరిగి రాత్రి ఇంటికి వచ్చేవాడిని.

సృష్టికర్తను గుర్తించుట :-

ఒక రోజు రాత్రి సమయంలో ఆరు బయట పండుకొని నిద్రించే సమయంలో ముందుగా ఆకాశాన్ని పరికించి చూడసాగాను. నాన్న ఇల్లు సరిగ్గా చేరేవాడు కాదు. అమ్మ ఒంటరి తనము ఆర్థిక ఇబ్బందులు ఆ బాధలో దేవుడేడి? మా కష్టాలు ఎలా తీరతాయి? అని దిగులుతో ఉన్నాను. సిగరేటు త్రాగి పండుకొన్న సమయంలో గతంలో నేను చదువుకొన్న రోజులలో గ్రహాలను గురించి టీచరు చెప్పగా విన్న విషయాలన్ని జ్ఞాపకము వచ్చాయి. ఆర్థికంగా చితికి పోయి నిలువ నీడ లేక, కడుపు నిండ ఆహారము కరువై చెట్టు క్రింద పండుకొన్న రోజులలోని దీనస్థితి గుర్తుకు వచ్చింది. ఆకాశంలో నక్షత్రాలను సృష్టించింది. ఎవరై యుంటారు? ఈ సముద్రం, చెట్లు, ఓడలు చేసినది ఎవరు? భూమి కంటే 1000 రెట్లు పెద్దదయిన నక్షత్రాలను సృష్టించిన దేవుడు తప్పక ఉండే ఉంటాడు. ఏదో అదృశ్య అద్భుత శక్తి ఉంది. అది సర్వాన్ని నడిపిస్తుంది. అది సర్వాన్ని నడిపిస్తుంది. దేవుడు తప్పక ఉండినట్లు నేనే అవివేకినై గుర్తించలేకపోయాను అని ఆలోచించాను. నెమ్మదిగా నిద్రపోయాను. అకస్మాత్తుగా ఒక మెల్లని స్వరము స్పష్టంగా వినిపించింది. “నేనే వీటన్నిటిని కలుగ చేశాను. నా చెవికి దగ్గర నిలిచి చెప్పిన భావన కలిగింది. హఠాత్తుగా లేచి పరిసరాలను గమనించాను ఎవరు కనిపించలేదు. చాలా ఆశ్చర్యం కలిగింది. ఆ తరువాత ఇల్లు చేరాను. స్నానము చేసి ఏదైనా ఒక గుడికి వెళ్ళాలి అనిపించింది. నా దగ్గర కొంచెం డబ్బుతో కొబ్బరి కాయ, పండ్లు అగరు ఒత్తులను కొన్నాను. నేరుగా గుడికి వెళ్ళాను ఆ గుడి సమీపంలో సాయి యేసు అని భోజనం చేస్తున్న భక్తులను చూచాను. సర్వ దేవుళ్ళను కలిసి ఆరాధించుట గమనించి ఆశ్చర్యం కలిగింది. ఒక ప్రక్క సాయి బాబ విగ్రహము ముస్లీం వారి ఆరాధన క్రీస్తును గూర్చిన భజన చూచి క్రీస్తు తక్కువ జాతి గల వాడని తలంచి మిగిలిన దేవుళ్ళకు పూజ చేసి తిరిగి వస్తుండగా చర్చి కనిపించింది దాటి వచ్చేసాను. ఇంతలో మా మామయ్య నాదగ్గర ఉన్న సైకిలు తీసుకొని వెళ్ళిపోయాడు. నడుస్తు చర్చి దాటి 10 అడుగులు వేయగా ఏ దేవునిని ఖచ్చితంగా నమ్మనప్పుడు క్రీస్తును కూడ ప్రయత్నించి పూజిస్తే తప్పు లేదు కద! అని తలంపు కలిగి వెనుకకు తిరిగి వెళ్ళి చర్చిని సమీపించాను. అది చాలా పెద్ద చర్చి కల్వరి బాప్టిస్టు చర్చి చేరాను.

పెద్ద వేదిక, పెద్ద సీట్లు ఉన్న బేంచీలు కుర్చీలతో నుంది. టూరిస్టులు ఆసక్తితో గమనించి నట్లుగా నను ఆ ప్రాంతాన్ని తిలకించాను. నేను గమనించిన విధానము ఎవరైన వచ్చి చూస్తారని సంశయము కలిగింది. నా ముందు ఎదురుగా పెద్ద సిలువ ఉంది. ఆ వేదిక ప్రాంతంలో పెద్ద బైబిలు ఒకటి తెరచి ఉంది. ఆ పుస్తకంలో ఏముంటుందోనన్న ఆశతో చూడగానే ఒక వాక్యము నాముందు కనిపించింది.

“నక్షత్రముల సంఖ్యను ఆయన నియమించియున్నాడు. వాటికన్నిటికి పేర్లు పెట్టుచున్నాడు. మన ప్రభువు గొప్పవాడు అధిక శక్తి గలవాడు. శక్తి సంపన్నుడు ఆయన జ్ఞానమునకు మితి లేదు” కీర్తన 147:4,5

ఈ పాట నేటికి పాడుతూ ఆనందిస్తాను. దేవునికి స్తోత్రము గానము చేయుటయే మంచిది మనమందరము స్తుతి గానము చేయుటయే మంచిది.

బైబిలు లో వాక్యం గత రాత్రి సరిగ్గా స్వరంతో విన్నాను. నాకు చక్కగా సరిపోయినందున అవాక్కయ్యాను. అధికమైన సంతోషము ఆశ్చర్యము కలిగి నందున పరుగెత్తి ఇల్లు చేరాను. కొంత సేద తీర్చుకొనగానే బైబిలులో మరి ఇంకా ఏ ఏ విషయాలు వ్రాసి ఉన్నవోనని ఆశ మరి ఎక్కువ చదవాలన్న ఆశ కుతూహలము కలిగింది. తిరిగి అదే చర్చికి నడచి వెళ్ళి బైబిలు ఉన్న స్థలం చేరాను. ఆరంభములో ఉన్న వాక్యాన్ని చదువుటకు ఆరంభించాను.

" ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను"ఆది 1:1

గతంలో నేను విసిరి కొట్టిన బైబిలు అటక చేరిన తరువాత అది తీసుకొని అతి శ్రద్ధగా చదువుట కారంభించాను. అది బాగా చిరిగిపోయి చెదలు పట్టి ఉంది మా అమ్మ నాన్నలకు పాస్టరుగారు క్రమంగా ఇంటికి వచ్చి బైబిలు సందేశాలు చెప్పి ప్రార్థించుచు వచ్చారు. నేను క్రీస్తును గూర్చి మరి ఎక్కువగా తెలిసికోవాలని ఆశించాను గనుక చాటుగా నుండి పాస్టరు గారి సందేశము విన్నాను. సరిగా అర్థం కాలేదు నన్ను గమనించి తరువాత వారము ప్రార్థన సమయంలో లోనికి ఆహ్వానించారు. ఆయన సందేశంలో రక్షణ గురించి వివరిస్తూ క్రీస్తు పుట్టుక, జీవితము సువార్త బోధించుట స్వస్థతలు జరిగించుట మరణించుట, తిరిగి పునరుత్థానుడై లేచుట నిత్యత్వమునకై ఆహ్వానించి ఇవన్ని స్పష్టంగా తెలుపగా ఆసక్తితో విన్నాను. మాకు బోధించిన పాస్టరుగారు పూజారుల వంశీయుడుగానుండి క్రీస్తును నమ్మినవాడయినందున వేదాలు తెలుపుచు బైబిలు ఔన్నత్యాన్ని వివరించగా ఆసక్తితో విన్నాను. విశాఖ పట్నంలో సముద్ర తీరము చేరి ప్రార్థన ద్వారా రక్షణానుభవం పొంది బాప్తిస్మము తీసుకొని ప్రభువులో ఆనందించాను.

నాలో గతంలో నున్న వ్యసనాలన్ని క్రమంగా మానివేస్తాను. నాలో గణనీయమైన మార్పును గమనించి నా తల్లిదండ్రులు చాలా ఆశ్చర్యపడ్డారు. మంచి ఉద్యోగము చేసి ఇంటి వారికి సహాయపడాలన్న ఆలోచన తీవ్రమయింది. విదేశాలలో జాబు చేస్తే ఎక్కువ సంపాదించవచ్చునని ప్రయత్నించాను. క్రమంగా సంఘ కార్యక్రమములలో పాల్గొని సహవాసమునందు ఆసక్తితో ఉండుట వలన నా కొరకు అత్యాసక్తితో ఉండుట వల్ల నా కొరకు అత్యాసక్తి తో సంఘము సభ్యులు ప్రార్థన చేశారు. అద్భుత రీతిగా వీసా వచ్చింది. మద్రాసు చేరాలి గనుక సింగపూరు వెళ్ళు ప్రయత్నంలో మొదటిగా మద్రాసు లాడ్జిలో ఉండుట వల్ల నా తోటి వారితో సమయం వచ్చినపుడే ఓర్పుగా సింగపూరు వెళ్ళుటకు నిర్ణయమైనది. ఒక్క వారంలో వెళ్ళవలసియుండగా 15 రోజులు హొటలు, భోజనము ఖర్చులు అధికమగుట వల్ల మా అమ్మ అప్పుచేసి తమ్ముడితో మద్రాసుకు డబ్బు అందించింది. అయినా వెళ్ళడానికి ఆలస్యం అవుతుంది అన్నారు. చేసేదేమి లేక స్వంత ఖర్చులో 2 నెలల 15 రోజులు మద్రాసులోనే ఉండిపోయాము. అది

చాలా ఆందోళన వేదనలో గడిపిన కాలములో ప్రార్థన ఆధారమయినది. ఒక సారి లోకల్ ట్రైనులో ప్రయాణము చేయు వేళలో నిద్రావస్థలో ఒక కల వచ్చింది. సోమవారం ఫలనా సమయంలో సింగపూరు చేరగలమన్నట్లు కలలో స్పష్టంగా చూచాను.

మెలకువ రాగానే నా తోటి వారితో చెప్పాను. దేవుడు చెప్పాడు కద తప్పక నెరవేరునని నిరీక్షించగా ఆ రోజు ప్రయాణము సఫలము కాలేదు. నాతో వారంతా చాలా నిందించారు. లోతైన ప్రార్థనానుభవం ప్రభువు నమ్మదగినవాడు గనుక నన్ను సింగపూరు చేర్చగలరని ధృఢంగా నమ్మాను. నాతోటి వారంతా నన్ను చాలా ఎగతాళి చేస్తూ సోమవారము వెళ్తాము అన్నావు కద, మరలా సోమవారము వస్తుంది వెళ్లగలమని చెప్పగలవా? అన్నారు. అంతే కాదు కలత నిద్రలో నీవు కోరినట్లు నీ ఆశను బట్టి చూచావు అన్నారు. నేను ఆసక్తితో రోషంగా ప్రార్థన చేశాను. సరిగ్గా సోమవారం ఒంటి గంట సమయంలో సింగపూరు చేరాము. ప్రభువు చెప్పింది సరిగ్గా సోమవారము ఒంటి గంట అని చూపారు. ఆలస్యమయినా సమయం సరిగ్గా చూపించి నెరవేర్చిన దేవునికి కృతజ్ఞత తెల్పాను. మేము సింగపూరు చేరిన తరువాత ఆఫీసర్లు విమానాశ్రయంలో ఆపివేసారు. సరిగ్గా నేను సింగపూరు చేరినది 1999వ సంవత్సరము డిసెంబరు నెలలో వీసా సరిగా లేదని నన్ను తీసుకొని వచ్చినపుడే నన్ను తీసుకోని వారు వెళ్ళాలి లేదా తిరిగి ఇండియా పంపివేస్తామని బెదిరించారు. అప్పటికి ప్రభువును నమ్మి 4 నెలలు అయింది. ప్రార్థన చేయుట కొంత వరకు తెలుసుగాని పూర్తి అనుభవం లేదు. బైబిలు పూర్తిగా అర్థము చేసుకోలేని స్థితిలో ఉన్నాను. ఉన్నచోటునే వేదనతో కన్నీటితో ప్రార్థన చేసి నాకు ఇంగ్లీషులో మాట్లాడుట తెలియదు. చిన్న మాటలు మాట్లాడి బ్రతగలనని ధైర్యంతో వచ్చాను. అద్భుత రీతిగా తెలుగు మాట్లాడే వ్యక్తి నా వద్దకు వచ్చి నన్ను సింగపూరు పనికి ఆహ్వానించిన వ్యక్తి వచ్చి ఉత్తరము ఇచ్చినట్లు తెలిపాడు గొప్ప విపత్తు నుండి విడుదల పొందాను మమ్ములనందరినీ తీసుకొని ఒక గదిలో ఉంచారు. నాకు సహాయపడిన ప్రభుని గూర్చి సాక్ష్యం ఎలా చెప్పాలి ఎవరికి చెప్పాలి? ఏ సమయంలో చెప్పాలనే ఆకాంక్ష నాతో నిలిచిపోయింది ప్రార్థన చేశాను. నా పరిసరాల వారంతా విగ్రహారాధన చేస్తూ ఫలాహారం పంచి పెట్టే వాతావరణంలో నేను నిరాకరించగా, నన్ను నానా విధాలుగా నిందించి నా మంచం నుండి క్రిందికి లాగి తింటావా తినవా అని బలవంతము చేశారు. చాలా వాగ్వాదాలు జరిగాయి నన్ను కొట్టడానికి ప్రయత్నించారు. నేను సువార్త బోధించాలంటే సాధ్యము కాలేదు. తగిన వాతావరణం కలుగలేదు ఒంటరిగా ఉండేవాడిని నేనొక వింతగా వారికి కనిపించే వాడిని. నాతో మాట్లాడుటకు ఇష్టపడేవారు కాదు. నాకు వంట రాదు చేతయిన రీతిగా ప్రయత్నించేవాడిని. నా పట్ల దేవుని కృప ఉందని నాకర్థమయింది.

నన్ను తీవ్రంగా బాధించిన నా గదిలో వ్యక్తికి పనిలో ప్రమాద వశాత్తు బొటన వ్రేలు తెగింది. వెంటనే ఆసుపత్రికి తీసుకొని వెళ్ళాము. నేను దయతో మాట్లాడి ప్రేమ చూపించాను.

అతడు క్రొత్తగా వచ్చిన వాడయిందున ఉద్యోగము తీసివేస్తామని బెదిరించారు. అతను భోజనం తయారు చేసుకొని తినగల పరిస్థితి లేదు. నేను వంట చేసి కలిపి స్పూను పెట్టి ఇచ్చేవాడిని నాకు చేత కాకపోయినా వచ్చిరాని వంట చేసేవాడిని. నేను చూపిన ప్రేమకు చాలా సిగ్గుపడి నన్ను బాధించిన విధమును బట్టి పశ్చాత్తాపముతో ఏడుస్తూ క్షమాపణ కోరాడు. నేను క్రీస్తు గురించి సాక్ష్యము చెప్పుటకు నా స్నేహితుడు ప్రథముడయ్యాడు. సువార్త బోధించి కలిసి ప్రార్థించాను. నేను చెప్పిన ప్రార్థన తిరిగి వల్లించాడు. తరువాత రోజు క్రీస్తు ప్రేమను వివరించే సి.డి.లు ఇచ్చి వినమన్నాను. ఆకుమర్తి దానియేలుగారి పాటల క్యాసెట్లు నా దగ్గర ఉన్నవి. అవి అతనికి చాలా ఆదరణ కలిగించాయని తెలిపాడు. మేమిద్దరము ఒకే స్థలములో పని చేసేవారము. మేము పనికి వెళ్ళినపుడు నాతో పాటుగా క్రీస్తు సహవాసంలో పాల్గొని ఆయనను గూర్చి పూర్తిగా తెలుసుకోవాలని ఆశిస్తూ ఆదివారం నాతో పాటు మందిరానికి వచ్చాడు. ప్రభుని గూర్చిన మాటలు కొంచెము కొంచెముగా నాకు తెలిసిన రీతిలో తెలియచెబుతూ అతడు వినుట వలన విశ్వాసము కలుగునన్న మాటను బట్టి క్రీస్తును అంగీకరించుటకు ఆశ చూపాడు. నిర్గమకాండములో సారాంశము మొదటిగా వివరించాను. క్రీస్తును రక్షకునిగా అంగీకరించిన తరువాత ఇద్దరము కలిసి ప్రార్థించేవారము. వర్షము లో కూడా తడిచిపోయిననూ లక్ష్యము చేయక పాటలు పాడేవారం. మొదటగా ప్రార్థనా సెల్ ఆరంభించాము. నేడు వంద మందికి పైగా ప్రార్థించే విశ్వాసులుగా అభివృద్ధియగుట దేవుని అపారమైన కృపగా ఎంచి చాలా స్తుతించుచున్నాను. నిజానికి సింగపూరులో 5 మంది కలిస్తే నేరముగా ఎంచుట పరిపాటి ఒకసారి మేము ప్రార్థించు సమయంలో వచ్చి గమనించారు. ఏమి విమర్శించలేదు. ప్రార్థన చూసికొని దేవునిని ఆరాధించుకుంటున్నామని తెలిపాము. దేవుడే వారి నోళ్ళు మూయించాడు. క్రొత్తగా మా ప్రాంతం వచ్చిన తెలుగు వారికి టాక్సీ డ్రైవర్లు సహితము ఫలానా ప్రార్థనలు సుదర్శన్ గారి ఆధ్వర్యానా నిర్వహిస్తున్నారు. అక్కడికి వెళ్ళండని అడ్రసు చెప్పు రీతిగా దేవుడు దీవించాడు.

నేడు 16 స్థలములలో తెలుగువారి సంఘాలు నిర్వహించబడుటకు ప్రభువు నా దీన పరిచర్యను దీవించుటయే కారణమయింది. నా గతంలో పనికి రాని నన్ను క్రీస్తును తృణీకరించిన నాకు ప్రభువే ప్రేమతో స్వరం ద్వారా సర్వము సృష్టించినది నేనే అని నక్షత్రముల సంఖ్యను ఆయనే నియమించి వాటికి పేర్లు పెట్టిన సమర్థుడు నన్ను నా జీవితాన్ని మార్చారు. నా వ్యసనాల రూపు మార్చారు. నాకు విదేశంలో పని చేసుకొనే ధన్యత ఇచ్చారు. ఎన్నో అవమానాలు, నిందలు, ఆందోళనలు ఒంటరితనంలో నన్ను క్రీస్తు విశ్వాసీగా నిలబెట్టి ప్రార్థనానుభవంలో అభివృద్ధి ఇచ్చారు. సువార్త బోధించి జ్ఞానమిచ్చారు. నా సేవ ద్వారా ఆయనను మహిమపర్చు ధన్యత ఇచ్చారు. విశ్వాస జీవితంలో వెనుకకు జారిపోకుండా నిలబెట్టారు. నేను క్రీస్తు ప్రేమను తెలుసుకొని నాతో సహకరించి సేవ చేయగల భాగస్వామిని భార్యగా నాకందించారు. ఆమె నాకు మంచి సహకారము అందించుట వల్ల నేను ఎంతో

ఆనందిస్తున్నాను. ఈ సాక్ష్యము చదువుచున్న వారంతా క్రీస్తు నిజ రక్షకుడు అనియు నిత్యజీవమునకు ఏకైక మార్గము క్రీస్తేనని నమ్మి ఆయన సేవ చేయుటకు ముందంజ వేసి ఆయనను ప్రేమించి మహిమ పరచాలని నా దీన ప్రార్థన చదువు సరిగా రాని ప్రార్థన రాని నన్ను ఆత్మల జాలరిగా మార్చారు.

మిమ్ములను కూడా ఆయన రాజ్యవ్యాప్తి కొరకు వాడుకోగలడని నమ్మండి. నా జీవితములో నేను గ్రహించిన సత్యమేమనగా ప్రతి వ్యక్తికి సువార్త ప్రకాశము కావాలి. దేవునిని ప్రతి అనుభవంలో మహిమ పరచాలి. ఈ యుగ సంబంధమైన దేవత మనో నేత్రాలకు గ్రుడ్డితనము కలుగచేయును గనుక మెళకవగా ఉండి ప్రార్థించాలి. ప్రతి విషయంలో కృతజ్ఞతాస్తుతులు దేవునికి చెల్లించాలి. స్తుతి ఆరాధన క్రమము నిత్యము పాటించాలి. మన జీవితంలో విశ్వాసంతో పాటు క్రియలు మంచిగా ఉండాలి. దేవుడప్పగించిన పని నమ్మకముగా చేసి దేవునిని ఘనపర్చాలి. సువార్త ప్రకటించుటకు ఆసక్తి కలిగి ఉండాలి లేదా ప్రకటించువారికి ప్రోత్సాహమివ్వాలి. జీవితంలో 1000 మందికి పైగా సువార్త బోధించగల 500 మందిని బాప్తిస్మమునకు నడిపించాను. దేవునికే సదా మహిమ కలుగును గాక ఆమెన్.

# 19. కష్టాలలో ఆదరించు క్రీస్తు ప్రేమకు నేను సాక్షిగా ఉన్నాను.

**డాక్టరు రమాదేవి, హైదరాబాదు.**

**"నేను నీ కట్టడలను నేర్చుకొనునట్లు శ్రమనొంది యుండుట నాకు మేలాయెను" కీర్తన 119:71**



నా పేరు రమాదేవి. నేను క్రీస్తును నమ్మి ఆయనను సేవిస్తున్నాను. నా సాక్ష్యమును తెలియజేయు ధన్యత కలుగజేసిన దేవునికి స్తుతి కలుగును గాక నన్ను వివిధ శ్రమానుభవాల నుండి కాపాడి ఏ రీతిగా రక్షించారో వివరంగా మీకు తెలియజేయుటకు ఆనందిస్తున్నాను. నేను అన్యుల కుటుంబంలో జన్మించి విగ్రహారాధనలే ఆధారముగా బాల్యమంతా గడిపాను. మా నాన్నమ్మ చేసే పూజలలో పాల్గొనుటకు ఆసక్తి చూపేదానిని. తల్లి గర్భములో రూపించకబడక మునుపే సృష్టికర్త కన్నులు నన్ను చూచాయి. ఎన్నో వేల మంది విగ్రహారాధనలు చేసేవారుండగా దేవుడు నన్ను వెదకి రక్షించాడు.

నేను 7వ తరగతి చదివే రోజులలో సుదర్శనం మాస్టరుగారు ఇంట్లో క్రీస్తును గురించి విన్నాను. వారింట్లో ప్రార్థనలు జరిగేవి. పెద్దవారు స్పికరుగా వచ్చారని చెప్పారు. మాష్టారు భార్య నన్ను తోడుగా రమ్మని పిలిచేది. ఆ రీతిగా గొప్ప దైవజనుల మాటలు వినుట సంభవించింది.

ఒకసారి పరవస్తు సూర్య నారాయణగారి ప్రసంగము విని ఆశ్చర్యపడ్డాను. ఆయన ధైర్యముగా సవాలు చేశారు. లోకాన్ని రక్షించడానికి వచ్చిన దేవుని పరిచయం చేస్తాను. విగ్రహాలన్ని మనము నిర్మించినవి. మనమంతా చాలా అజ్ఞానంలో ఉన్నాము. క్రీస్తే సజీవుడు నిజ దేవుడు గనుక నమ్మండి. అని బోధించారు. బాగా చెప్పారని ఆనందించాము. హిందూ ఆచారలన్ని నమ్మి క్రీస్తును అనుసరిస్తే అందరూ బాధించి విమర్శించగలరు గనుక రహస్య క్రైస్తవులుగా ఉండాలి. ఇష్టమున్నను లోకానికి భయపడవలసి వచ్చింది. ఈ నమ్మకముతో ట్యూషను వెళ్ళి దైవ జనుల వాక్యము వింటు క్రీస్తును ప్రేమిస్తూ 10వ తరగతి పాస్ అయ్యాను. ఒక సంవత్సరము ఖాళిగానే ఉన్నాను. వివాహము చేయాలని తల్లిదండ్రులు ప్రయత్నించే రోజులలో నా నమ్మకము గురించి చెప్పాలంటే చాలా భయపడ్డాను. నేను వివాహము చేసుకొనదలచిన వ్యక్తి నాన్నమ్మ ప్రభువును నమ్మినందున కాస్త నెమ్మది

కలిగిననుఆమె భక్తి నా భర్తకు తెలిసి రావాలి కద! అని ఆలోచించాను. నా భర్త చాలా ఆస్తిపరుడని నమ్మి వివాహము చేశారు. ఆస్తి ఆనందము ఇవ్వదని పెద్దలు గ్రహించలేరా? నాకు ఏ విషయంలో సంతోషం లేకుండా చాలా బాధగా ఉండేది. వండిన భోజనం నాందంగా తినే యోగ్యత ఉండేది కాదు. నిద్ర లేని రాత్రులు గడిపాను. నిజమైన దేవుడవని నిన్ను నమ్మి ప్రార్థన చేస్తున్నాను కద నాకు నెమ్మది ఇవ్వమని దేవుని అడిగేదానిని. నన్ను పెంచిన అమ్మతో నాకు కొన్ని సమస్యలు ఎదురయ్యాయి. దేనికి నా భర్త సహాకారము ఉండేది కాదు. ఏదో రీతిగా ఇద్దరు బిడ్డలతో 27 సంవత్సరాల వివాహ జీవితం జీవించాను.

చాలా దు:ఖంతో ఒంటరిగా ఏడ్చేదానిని అమ్మ మేనమామ ప్రభువును నమ్మాడు. ఆయన నా చింతను గమనించి క్రీస్తును సంపూర్ణంగా నమ్ముకో బాప్తిస్మము తీసుకో అని హెచ్చరించాడు. ఇద్దరు బిడ్డలతో తల్లిదండ్రుల ఆశ్రయము కోరి చేరాను. అమ్మకు క్యాన్సరు వ్యాధి వచ్చింది. అనేక మంది దైవజనులు విశ్వాసులు వచ్చి ప్రార్థన చేసేవారు. వారి ప్రార్థనలతో ఏకీభవించి అమ్మకు వ్యాధి తగ్గాలని చాలా ప్రార్థించేదానిని. నా కోసం బాగా ప్రార్థించు అని అమ్మ నన్ను కోరేది. అమ్మలో విశ్వాసము కలిగినందున బాప్తిస్మము తీసుకొని క్రీసు&శ్రీనసే వెంబడించసాగింది. మా నాన్న పొలం పనుల వలన చాలా బిజీగా ఉండేవాడు. నా భర్త జీవితాన్ని మార్చు ప్రభువా అని కన్నీటితో ప్రార్థించేదాన్ని. మా ఊరికి ఏ దైవజనులు వచ్చి ప్రార్థన చేసిననూ నా తల్లి ఇంటికి పిలిచి ఆతిథ్యమిచ్చి భోజనం పెట్టి చందా ఇచ్చి ఆదరించేది. భక్తులకు సేవ చేయుట వల్ల దైవాశీర్వాదము ఉంటుందని అమ్మ నాకు నేర్పించింది. నేడు నేను బిడ్డలతో దీవించబడుట కేవలము ఆ అనుభవం వల్లనే అని నమ్మకంగా చెప్పగలను. నా తమ్ముడు క్రీస్తును నమ్మాడు గాని అన్యురాలిని వివాహమాడినందు వల్ల లోకంలో జీవించుట కారంభించాడు. నానమ్మ సంతానంలో నేను మాత్రము దేవునిని నమ్ముకొని క్రీస్తు ప్రేమలో సాగిపోతున్నాను. నేను పుట్టింటిలోనే గడుపుచూ తండ్రి అలవాట్లు జీవితం సంరి లేనందున ఆడపిల్లలకు పెండ్లి చేసాను. ఇద్దరు పిల్లలు పుట్టి చనిపోయారు. బాధ కలిగిననూ క్రీస్తు ప్రేమలో జీవించాలని నా బిడ్డను ప్రోత్సహించాను. నా తండ్రి ఆ రోజులలో మరణించిన కొంత కాలానికి 2003 సంవత్సరములో నా భర్త కూడ మరణించాడు. నాకు అండగా నా కొడుకు మాత్రమే నా కొడుకు ఎమాత్రమే తోడు ఉన్నాడు. నా భర్త మిగిల్చిన రెండు లక్షల సొమ్ముతో బాబును టెక్నికలు కోర్సు చదివించగలిగాను. చిన్న ఉద్యోగము లభించింది. ఆ కొద్ది సొమ్ముతో హైదరాబాదు చేరి జీవించసాగాము. నా కుమార్తె నా కన్నా గొప్ప విశ్వాసంతో ఉపవాసాలు చేస్తూ ప్రభువులో ఆసక్తి కనబర్చుచు ప్రార్థించేది. ఆమె నా ఇల్లు చేరి నాకు అమ్మకు దిక్కు ఎవరు? ఇల్లు కూడా మామయ్యకు పరిమితం కదా మా కొక ఇల్లు ప్రసాదించండి అని భారంతో ప్రార్థించింది. అద్భుతంగా ప్రభువు నా బిడ్డతో స్వరంతో మాట్లాడారు. అమ్మా నీ కొరకు ఇల్లు సిద్ధం చేశాను స్వాధీనం చేసుకో ఆ తరువాత నాకు ఒక లక్ష రుపాయలు నా భర్త మిగిల్చిన ఆస్తి అందింది. మూడు లక్షల సొమ్ము ఆధారంగా నా భర్త స్నేహితుడు సలహా

మేరకు రెండు లక్షలు ఇవ్వగానే ఇల్లు ఇప్పించారు. ఆ తరువాత కొంత కాలము మిగిలిన సొమ్ము చెల్లించాలని దయ చూపారు.

నాకు 50 వేలు లత్యవసరంగా కావాలిసి వచ్చింది. ఎవరిని అడుగదలచలేదు తినుటకు పచ్చడి వాడుకొని ఖర్చులు తగ్గించుకొని జాగ్రత్తగా జీవిస్తున్నాము. తమ్ముడిని అప్పు అడిగితే లేవని అబద్ధము చెప్పాడు చాలా వేదనకు గురి అయ్యాను. కేవలము ప్రార్థన ఆధారము అయింది. నా బంగారము అమ్మమని నా కుమారునితో చెప్పగా అమ్మ నాన్నతో చాలా శ్రమలు పడ్డావు. తాతయ్య ప్రేమతో ఇచ్చిన నగలు వద్దు అన్నాడు. నా కొరకు ఖర్చు చేయలేను. నీవు త్యాగం చేసి నాన్నతో శ్రమలు భరించి మమ్ములను బ్రతికించి మంచిగా పెంచావు. అది చాలు అమ్మా. అని ప్రేమతో నా కుమారుడు మాట్లాడగా చాలా తృప్తి చెందాను. మా అవసరాల కొసం భారంతో చేసిన ప్రార్థనలు మా అవసరాలు మా తమ్ముడు రాకతో తీర్చుట ప్రభువు చేసిన అద్భుతమని గుర్తించి స్తుతించాము.

అక్కా నీవు ఎలా ఉన్నావు నీ ఇల్లు చూడాలని ఉంది అని నా తమ్ముడు వచ్చాడు. నేనే డబ్బులు అడగాలని ఆలోచించాను. అంతే కాదు, అక్కా నాన్న ఇచ్చిన స్థలము అమ్మాను ఇది ఇద్దరికి చెందినది నీకు 50 వేలు ఇద్దామని వచ్చాను. నాకు అవసరమైయున్న 50 వేలు నా చేతిలో ఉంచాడు. నా బిడ్డలిద్దరూ ఆ డబ్బు సమకూర్చిన ప్రభువును స్తుతించి నా కుమార్తెతో స్వరం ద్వారా చెప్పి నెరవేర్చిన దేవుడు నమ్మదగిన సహాయకుడు. నా భర్త మరణించిన సమయంలో నేను నిద్ర చేయాలంటే విగ్రహాలు ఉన్న దేవాలయంలో పండుకొని తిరిగి మా ఇంటికి రావాలని శాసించింది. నేను క్రీస్తును నమ్మిన దాను ఆ పని చేయలేనని గ్రహించి నా కుమారుడు వెంటనే మా అమ్మకు ఇష్టం లేదు ఆమెతో చేయించుటకు నాకు ఇష్టంలేదు. క్రీస్తును ఆరాధించే దేవాలయంలో పండుకొని వెంటనే నా వెంట హైదరాబాదు తీసుకొని వెళ్ళగలను అని చెప్పాడు. నా మరదలు మాకు క్రీస్తు యెడల భక్తిని గుర్తించి నా పట్ల నా కుమారుని ఆప్యాయత గమనించి ఆశ్చర్యపడింది. ప్రభువే ఈ మంచి అనుభవం ఇచ్చారు. నాకు ఆ రోజులలో మెడ చాలా నొప్పి చేసింది. ఫిజికల్ థెరపి చేయుటకు జ్యోతి అనే అమ్మాయి నా ఇంటికి వచ్చింది. నా నమ్మకం గురించి తెలుసుకొని మంచి సంఘములో క్రీస్తును ఆరాధించేదిగా నాకు పరిచయం చేసింది. అడ్రాసు వివరాలు తెలిపింది. మా బాబు ఆ అడ్రాసు ప్రకారము నన్ను మందిరానికి తీసుకొని వెళ్ళాడు. ఆ దైవసేవకుడు సూటిగా ప్రశ్నించాడు. అమ్మా నీకు రక్షణ స్థిరత ఉందా? నేను పూర్వం పూజలు చేసేదానిని ఇప్పుడు మానివేశాను. నాకు మంచి వాక్యము చెప్పి ప్రార్థనలో నడిపించేవారు లేనందున మీ గురించి తెలుసుకొని వచ్చాను అని తెలిపాను.

సువార్త బోధించి రక్షణ పొందుటకు ఏమి చేయాలో సవివరంగా తెలిపారు. పాప శాపములో ఉన్నానని సరిగా గుర్తించి నా పాపలన్ని క్రీస్తు సన్నిధిలో ఒప్పుకున్నాను. క్రీస్తును వెంబడించాలని ఆశిస్తే క్రమంగా ఆరాధనలకు రావాలి, నమ్మిబాప్తిస్మము పొందాలి, సహవాసంలో అభివృద్ధి

చెందాలని అర్థం అయింది.  అవిధేయత కూడా పాపమని గ్రహించి ఒప్పుకొని నేను నా ముగ్గురు బిడ్డలము బాప్తిస్మము తీసుకొన్నాము. సోమవారాలు ఉపవాసంలో ఉండేదాన్ని సమస్యలు సుళువుగా ప్రార్థన ద్వారా జవాబులు పొంది వేవునిని స్తుతించేదానిని. క్రీస్తు కొరకు సాక్షిగా జీవిస్తున్న రోజులలో ఒక పాపకు గడ్డ వచ్చి బాధతో ఉండగా నాకు పరిచయం అయింది నాకు తెలిసిన దైవజనుని పరిచయం చేసి ప్రార్థన ప్రార్థన చేయించుకో అమ్మా ప్రభువు నీకు తప్పక స్వస్థత ఇస్తారని చెప్పాను. నాలో ఉన్న పరిశుద్ధాత్మ స్వరం నాతో మాట్లాడింది. అమ్మా, నీవు విశ్వాసంతో ప్రార్థిస్తే నేను జవాబిస్తాను కద! అన్నారు. నేను వారింటికి వెళ్ళి యేసు నామంలో నూనె రాసి ప్రార్థించుటకు ఆరంభించాను. వాళ్ళ ఇల్లు చాలా ఇరుకుగా ఉండగా మా ఇంటికి రమ్మని ఆహ్వానించాను. ధైర్యం చెబుతూ విశ్వాసంతో ప్రార్థించసాగాను. అద్భుతంగా ప్రభువు చెప్పినట్లుగా స్వస్థత లభించి ఆ గడ్డ పూర్తిగా కరిగిపోయింది. వారు నా గురించి ప్రార్థన ద్వారా అద్భుతాలు చేస్తుందని సాక్షమిచ్చారు.

దేవుడు నా ప్రార్థనలకు జవాబిస్తున్న అనుభవాలను బట్టి సంఘ సభ్యులతో కలసి మరెక్కువగా ప్రార్థించాలనే ఆశతో ఆసుపత్రిలో కుదరని రోగాలు గలవారు. ప్రార్థన ద్వారా స్వస్థతలు కోరినపుడు సంఘమంతా అత్యాసక్తితో ప్రార్థించగా అద్భుత స్వస్థతలు పొందగలిగాము. ఒక పాపకు ఊపిరి అందనందున చాలా బాధపడుచు ప్రార్థన కోరారు. మేమంతా ప్రార్థించాము. ప్రభువే అద్భుతం చేయగా పాపకు బాగుంది. దేవునికే మహిమ కలుగును గాక. మాకు గతంలో స్నేహంగా ఉన్న వ్యక్తి మమ్మలను కలిసినపుడు ఆమెకు క్యాన్సరు వ్యాధి కలిగిందని బాధతో ప్రార్థించమని కోరింది. ఆమె భర్త దూర ప్రాంతంలో ఉద్యోగిగా ఉండి వెంటనే ఆమెను చేరాడు. మేమంతా ఆమె క్యాన్సరు వ్యాధి రిపోర్టులన్ని నార్మల్గఆ రావాలని ప్రార్థన చేశాము. దేవుడు మా ప్రార్థన ఆలకించి ఆమె భర్త సమక్షంలో మరొక సారి పరీక్షించగా అన్ని రిపోర్టులు నార్మలుగా వచ్చాయి. క్యాన్సరు లేదని డాక్టరు చెప్పగా అందరము దేవుని స్తుతించాము.

“నా మట్టుకు నేను మీ నిమిత్తము ప్రార్థన చేయుట మానుట వలన యెహోవాకు విరోధముగా పాపము చేసినవాడనగుదును. అది నాకు దూరమగును గాక” 1సమూ 12:23

ఈ వాక్యము ద్వారా ప్రభువు ఇతరుల కొరకు ప్రార్థించుట నేర్పించారు. ఈ రీతిగా క్రీస్తును గురించి బాల్యములో తెలిసికొనినను దైవ సేవకుల సలహా మేరకు రక్షణను నొంది నా భర్త నిరాధరణకు పాలై బిడ్డలను పెంచి మంచి భవిష్యత్తును ఇచ్చి దేవుని సేవలో ఇతరుల కొరకు విజ్ఞాపన చేయు భారమిచ్చి అద్భుతాలు చేస్తున్న ప్రభువును స్తుతిస్తున్నాను.

సేవకులను ఆదుకున్నప్పుడు దీవెనలు ఉంటాయని అమ్మ చెప్పింది. దేవుడు నాకిచ్చిన అన్ని విధముల మేలులను బట్టి రక్షణ పాత్ర చేబూని కృతజ్ఞత చెల్లిస్తున్నాను. మా కుటుంబమంతా క్రీస్తు కొరకు జీవించునట్లు ఈ సాక్ష్యము చదివిన వారంతా ప్రార్థించాలని కోరుకుంటున్నాను. నా సాక్ష్యము దేవునికి మహిమ కలిగేలా ఉండాలని ప్రార్థిస్తూ మీకు మీ కుటుంబాలకు మంచి ఆశీర్వాదాలు రావాలని ప్రార్థిస్తున్నాను. ఆమెన్.

# ౨౦. క్రీస్తు అందరికి ప్రభువనియు దీనులను ఆదరించువాడనియు నమ్మాను.

**పరమేశ్వరి, తిరునల్వేలి, మధురై, కేరళ.**

**"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టినవానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్య జీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను" యోహాను 3:16**



పరిచయము :

ప్రభుని పాదములకు నమస్కరించి స్తుతించి నా సాక్ష్యము వివరించుటకు ఆశిస్తున్నాను. నా పేరు పరమేశ్వరి. మా ఊరు పన్నయ్ పురమని చిన్న గ్రామము, మధురైలో నా బాల్యము గడిపాను. అమ్మకు విద్య లేదు. ఇంటి ఇల్లాలుగా ఉండేది. నాన్న చాలా తక్కువ చదువుకున్నారు. 8వ తరగతి వరకు చదువుకున్నారు ఆర్థికంగా పేద వారిగా జీవించాము. మా గ్రామములో పదవ తరగతి విద్య ముగించి ఆ తరువాత 11, 12 తరగతులు బోర్డింగు స్కూలులో మరొక ప్రాంతము చేరి చదువుకున్నాను. నేను బాగా చదివి నా తల్లి దండ్రులకు అండగా ఉండాలనేది నా తీవ్ర కోరికగా ఉండేది. తోటి వారంతా మంచి కుటుంబంలో నుండి వచ్చిన వారిగా నుండి, ఏ దిగులు చింత లేకుండా ఆనందంగా వారి కాలము గడుపుట చూచి, నాకట్టి భాగ్యము లేదు కద! అనే భావన నాలో చాలా బాధగా మిగిలేది. ఒంటరి నాతో చాలా బాధగా మిగిలేది ఒంటరిగా నుండి ఆలోచించుచూ ఎవరితో కలిసి మెలిసి గడుపుటకు ఇష్టపడేదాన్ని కాదు.

ఎవరితోనైనా నా బాధ చెప్పుకోవాలంటే సంకోచించేదాన్ని. చెప్పినప్పటికినీ నా స్థితిని గతిని ఎవరు మార్చలేరని తలంచేదాన్ని. మన బాధలన్నీ పంచుకొని తగిన సహాయము చేయువారుంటారా? అనే అపనమ్మకముండేది. నా ప్రక్క గదిలో ఉన్న ఇద్దరు క్రీస్తును నమ్మిన విశ్వాసులుగా చాలా ఆనందంగా నిబ్బరంగా ధైర్యంగా జీవించుట గమనించి చాలా ఆశ్చర్యపడేదాన్ని వారు ఈ రీతిగా నీతి నిజాయితితో సంతోషంగా జీవించుటకు వారి నమ్మకాలు ఎట్టివి. ఏ శక్తి ద్వారా ఆ స్థితిలో జీవించగలుగుచున్నారోనని అడిగి తెలుసుకోవాలని చాలా ఆశగా ఉండేది. ఒకవేళ నేను అమాయకంగా అడిగిన ప్రశ్నలకు నేను తగిన జవాబులు పొందగలనో లేదోనని భయపడి మౌనంగా ఉన్నాను. క్రైస్తవులు మంచి ప్రవర్తన కలిగినవారై

జీవిస్తారనే సత్యము స్పష్టముగా గ్రహిస్తాను. ఒకసారి నా తరగతిలో లెక్చరరు ఫిజిక్స్ చెప్పు సమయంలో అకారణంగా నన్ను చాలా నొప్పించి బాధించారు. నేను చాలా ఏడ్చాను. నా గదికి వచ్చి దు:ఖముతో మంచంపై పండుకొనవలెనని చేరినపుడు నా గది తాళం వేసి యుండుట చూచాను. అప్పటికి నా రూమ్ మేట్ రాలేదు. నేను అసహాయ స్థితిలో ప్రక్కగది వారిని అడిగి ఆ గదిలో విశ్రాంతి తీసుకోవాలని తెరచిన ఆ గదిలోనికి ప్రవేశించాను. గదిలో వ్యక్తులెవరు లేరు. వారి మంచము పై తెరచిన పుస్తకాన్ని చూచాను. అది క్రైస్తవుల పుణ్య గ్రంథమైన పరిశుద్ధ గ్రంథముగా గమనించాను. తెరచిన పేజిలలో ఒక వాక్య భాగము ఎరుపు అక్షరాలు కలిగిన భాగం నన్ను ఆకర్షించింది.

దేవుడు లోకమును ఎంతో ప్రేమించాడని ఉంది. అనగా గాడ్ ఈస్ లవ్ దేవుడు ప్రేమామయుడు అని తెలిసింది. ఆ సమయంలో ఆ గదిలో ఉన్న అమ్మాయిలు వచ్చి నేను పుస్తకాన్ని చూచిన విధానాన్ని గమనించారు. నేను వెటనే దేవుడు ప్రేమామయుడయితే ఆయన ఎట్టివాడు? ఆయన గురించి వివరించమని అడిగాను. వారు క్రీస్తు పుట్టుక, జీవనము, సుబోధలు, స్వస్థతలు ప్రేమ గల మాటల గురించి ఆయన మరణము, పునరుత్తానము నిత్య జీవము మొదలగు వివరాలన్ని సుస్పష్టంగా తెలియజేశారు. రక్షణ అత్యవసరతను తెలిపి పరలోక వారసులను చేసే ధన్యత రక్షణ స్వీకరించువారికి లభించే ఉచిత కృపగా స్వీకరించుట మనము అంగీకరించుట ద్వారా లభిస్తుందన్న సత్యము నాకు తెలిపారు.ప్రతి వ్యక్తిలో ఆరు లీటర్ల రక్తము మాత్రమే ఉంటుంది. క్రీస్తు రక్తము లోకమందరి పాపాలు కడిగి వేస్తుందని సత్యాన్ని ఎలా నమ్మాలి? అనే అనుమానము చెలరేగింది. అందరి శాపాలు, పాపాలు భరిస్తాడా? నరకము నుండి తప్పిస్తాడా? నమ్ముట సాధ్యమా? ఈ రీతిగా ఆలోచించగా ఆమె వెంటనే జవాబు ఇచ్చింది. పసి పిల్లలు నమ్మినట్లు ఈ నగ్న సత్యాలను నమ్మినపుడే నిజమైన శాంతి లభిస్తుంది. ఇదే మా ఆనంద యాత్రకు కారణమని తెలిపింది. ఈ అద్భుతాలు ఎలా జరుగుతాయని తలంచి ప్రప్రథమంగా అపనమ్మకముతోనే ఉన్నాను. ఏది ఏమైనను దేవుడు ప్రేమామయుడు మాట నా హృదయంలో పని చేసింది. ఆ పుస్తకమును చదివి తెలిసికోవాలన్న తపన కలిగినందన వారిని అడిగి తెలుసుకున్నాను.

బైబిలు ఒక గొప్ప పెన్నిధి, నిధిగా అమూల్యమైన సంగతుల సంపుటిగా స్వయంగా గ్రహించాను. ప్రతి దినము ఆ వాక్యాన్ని ఆశ్రయించాను. దానిలోని గొప్ప సత్యాల సువాసన నన్ను మంచి వ్యక్తిగా మార్చింది. రక్షణ స్వీకరించి క్రీస్తు బిడ్డగా మారాను. వారు వెళ్ళు ప్రార్థనా మందిరానికి వెళుతూ బాప్తిస్మ అనుభవాన్ని పొందాను. ఆయనను నమ్మిన వారంతా తలగా ఉంటారు తోకగా ఉండరు గాని గుర్తింపు పొందగలరని నమ్మారు. మనము క్రీస్తుకు రాయబారులము నిత్య జీవానికి అర్హులమైన పరలోక వారసులముగా జీవించవచ్చునని తెలిసికోగలిగాను. మంచి జీవితం జీవిస్తే నీతి కిరీటము దాచబడియుంది. గొప్ప నిరీక్షణతో జీవించసాగాను నా తోటి వారెట్లు ఆనందంగా జీవిస్తున్నారో ఆ రహస్యము తెలిసికొని

అనుసరించసాగాను. గతములో వేధించిన ఆత్మాన్యూనత భావాలు వ్యతిరేక తలంపులు సమసిపోయాయి ఇదిగో సమస్తమును నూతనమాయెను. మీ అపరాధాలు ఎఱ్ఱనివై కెంపు వలె ఉన్నను గొఱ్ఱె బొచ్చు వలె హిమము కంటె తెల్లవిగా మార్చు శక్తి గల క్రీస్తు రక్తము యొక్క శక్తిని ఆశ్రయించి ధన్యురాలనయ్యాను. దేవుని యందు భయభక్తులు కలిగియుండినచో అది జ్ఞానమునకు మూలమని సొలొమోను జ్ఞాని వ్రాసిన సామెతలు శ్రేష్టమైనవిగా ఎంచాను. నాలో దేవుని శక్తి పని చేయగా నా విద్యారంగంలో గణనీయమైన విజయాలను సాధించగలిగాను. బి.యస్సి. యం.యస్సిలో మంచి మార్కులు పొందాను. రెండు డిగ్రీలు సంపాదించాను. ఆ తరువాత పి.హెచ్.డి కెమిస్ట్రీలో సాధించాను. దేవుడు నన్ను చాలా ఉన్నత స్థానము చేర్చిన విధానాన్ని బట్టి చాలా సంతోషిస్తూ దేవుని ఘనపరచుచున్నాను. ప్రస్తుతము నేను జీవిస్తున్న నా జీవితము నాకు ఆశీర్వాదకారణముగా ఉండుటయేగాక నేను బాల్య దినములలో కోరుకున్న రీతిగా నా తల్లిదండ్రులకు ఆశీర్వాదకరంగా జీవించి వారిని పోషించి ప్రేమించగలుగు భాగ్యము పొందాను. నేను ఇపుడు చాలా ఆనందంగా ప్రభువు నాకందించిన జీవితాన్ని నా సాక్ష్యమును క్రీస్తు తెలియని వారికి చెప్పుటకు సంతోషిస్తున్నాను. ఒకవేళ నేను మరణమును ఎదుర్కొన వలసి వస్తే తప్పక క్రీస్తుతో నిత్యత్వములో జీవించగలను అనే నిరీక్షణ ఉంది. నా యీ సాక్ష్యము మీకు కనువిప్పు కలిగించి అనుమానము రానీయక పసిపిల్లల వలె నమ్మి నిత్య జీవమునకు వారసులై క్రీస్తు కొరకు జీవించాలని నిర్ణయించుకోవాలనేది. నా దీన ప్రార్థన అట్టి కృప మీకందరికి లభించాలని నా ఆకాంక్ష.

కుల, మత, జాతి, రంగు విభేదాలను అధిగమించి అందరికి ప్రభువు ఏకైక రక్షకుడు క్రీస్తేనని ప్రజలంతా నమ్మాలి. ప్రతి మోకాలు వంగాలి. ప్రభువే నిజమైన మార్గము సత్యము జీవమని నమ్మాలి. ఎట్టి ఆత్మాన్యూనత భావాలు మనకు రానీయరాదు. అవి సైతాను కలిగించే నిరుత్సాహ సాధనాలు అని గ్రహించి ఎల్లప్పుడు క్రీస్తువైపు కన్నులెత్తి చూచి ఆదరణ ఆశ్రయము పొందుకోవాలని నా ప్రార్థనయైయున్నది. మా స్వకీయులంతా క్రీస్తును నమ్మి విగ్రహారాధన మాని ప్రార్థనా పరులుగా మారాలని నా ఆశయైయున్నది.

నా వంటి అనామకురాలిని దిగులు చింతలో బాల్యము గడిపిన నేను క్రీస్తును కనుగొనిన తరువాత జ్ఞానంతో అత్యున్నత శిఖరాలందుకోగలిగిన ధన్యత ఇచ్చిన దేవునిని రుచి చూచి ఆయనే ఉత్తముడని తెలిసికున్నాను.

దేవునికే మహిమ కలుగును గాక! ఆమెన్.

# 21. దేవుడు వాక్యమైయున్నాడు సజీవుడు వాక్యం ద్వారా రక్షణనిచ్చారు.

ప్రీతి క్రిష్ణన్, బెంగళూరు

"నీతిమంతుడు విశ్వాస మూలముగా జీవించును" గలతీ 3:12



ప్రభువు నామములో మీకు శుభములు కలుగును గాక.

మేము అన్యదేవతలను పూజించేవారము. విగ్రహారాధనలో గొప్ప క్రమము పాటించేవారము. ఆ దేవుళ్ళ పట్ల భక్తి శ్రద్ధలు కలిగియుండువారము. మేము ఈ లోకంలో కర్మ సిద్ధాంతాన్ని ఏది దేవుడు రాసిపెడితే అదే జరుగుతుందని నమ్మేవారము. 2000 సంవత్సరములో అతి ప్రాధాన్యత గల గొప్ప పేరున్న బిజినెస్ స్కూలులో లక్నోలో చదివించుటకు పెద్దలు నిర్ణయించారు. అది నిర్వహించుటలో చాలా ఒత్తిడి ఎదుర్కొన్నాను. మంచి స్కూలు విద్యాభ్యాసం అభ్యసించిననూ నాకు మంచి మార్కులు వచ్చేవి కాదు. నా కంటే ఎక్కువ సార్లు చాలా మంది విద్యార్థులు రాణించగా నాకు ఈ స్థితి కలిగించిన దేవతలను చేరి మరింత తీవ్రంగా పూజలు కొనసాగించాను. గట్టిగా శ్లోకాలు అరచి చెప్పేవాడిని. నా ఇష్టదైవమైన గణపతిని పూజించినపుడు ఆరాత్రి నల్లని ఆకారం వచ్చి నన్ను బెదరించింది.

నాకు ఇష్టదైవమైన దేవుడు ఆగ్రహము చూపగా చాలా నిరాశ పడ్డాను. మరొక దేవుడిని ప్రార్థించి చూద్దామని ఆలోచించాను. నా దృష్టికి నా ఇంట్లో ఒక క్రైస్తవులు నమ్మిన మత గ్రంథము ఉచితంగా స్కూల్లో విద్యార్థులకు పంచిపెట్టిన గిద్యోను బైబిలు ఎదురుగా కనిపించింది. రోజు చూస్తున్నాను గాని నా నిరాశ సమయంలో నాకొక దేవుడిని ఆరాధించలన్నా ఆలోచన సర్వ సృష్టికర్తయగు క్రీస్తు వలన మాత్రమే సాధ్యమని నేడు దృఢంగా నమ్మగలను. ఆ నల్లపుస్తకాన్ని చేతితో తాకగానే నా హృదయములో భారము తొలగిన భావం కలిగింది.

ఆ క్షణంలో అప్రయత్నంగా తెలియకనే హల్లెలూయ అనే నూతన పదాన్ని వందనములు అనే మాట నా నోరు పలుకుట నాకే ఆశ్చర్యము కలిగించింది. ఆపుస్తకము తెరచి కొన్ని వాక్యాలు చదివాను గాని నాకేమి అర్థం కాలేదు. అంతే కాదు నేనే మరొక మాటను పలికాను.

అదేమనగా

"యేసు నా దగ్గర ఉన్నాడు నేను భయపడను" దేవుని సన్నిధి నేను అనుభవించాను. నా జీవితంలో ఎన్నడు వినని చదవని మాటలు నేను పలుకుట కేవలము క్రీస్తు శక్తి నాపై నిలచి, పరిశుద్ధాత్మ దేవుడు పలికించాడు. అదే రాత్రి దేవుని శక్తిని, ఆయన అపార ప్రేమను అనుభవించాను. క్రీస్తు సువార్త, జననం, సేవ, మరణము, పునరుత్థాన వివరాలన్నీ శ్రద్ధగా చదువుటకు ఆరంభించాను. సిలువపై నా పాపాలు క్షమించుటకై శ్రమపడి మరణించి తిరిగి లేచిన సత్యమును కనుగొన్నాను.

క్రమంగా యేసును మరింత తెలుసుకోవాలని బైబిలు చదువుట ద్వారా ఆయన మెల్లని స్వరం వినుట ద్వారా కొన్ని సార్లు మంచి ఆలోచనలు నాలో కలిగించి తెలియజేయుట ద్వారా అందుకు యేసునే ప్రేమించాలనే అర్థము తెలిసికొనగలిగాను. ఏరీతిగానైనా పరిశుద్ధ గ్రంథాన్ని పూర్తిగా ఆశ్రయించి దానిపై ఆధారపడసాగాను. అదే రోజులలో యాదృచ్ఛికంగా బెంగళూరులో మా అక్కయ్య స్నేహితుల సహకారంతో న్యూ లైఫ్ సహవాసమునకు ఆహ్వానించినందున స్థానిక సంఘ ప్రార్థనా సహవాసంలో క్రీస్తును గూర్చి తెలిసికొన్నది. ఆమె పాస్టరు గారి హెచ్చరికలు క్రీస్తు గురించిన వివరాలు రక్షణానుభవం గురించిన అవగాహన ద్వారా క్రీస్తును నమ్మింది. విగ్రహారాధన వ్యర్థమని గ్రహించాను. ఒకే సమయంలో నాకు అక్కకు కూడ ప్రభువు ప్రేమను కనబరచి ఆమె నమ్ముకొను బిడ్డలుగా మార్చారు. అదే రోజు ఉదయాన్నే ఫోన్ కాల్ ద్వారా చెప్పిన విషయాలు నన్ను ఆశ్చర్యపరిచాయి.

"ప్రీతి, నేను మారుమనస్సు అనుభవాన్ని పొందాను. నా జీవితాన్ని యేసుకు సమర్పించాను. ఆయన వాస్తవమైన సజీవుడగు దేవుడు. నా పాపములు క్షమించి చెప్పనాశ్యక్యము కాని ఆనందముతో శాంతితో వింత అనుభవమిచ్చి నా పట్ల అద్భుతం చేశారు". అని తెలిపింది.

నాకు చెప్పిన సందేశంతో పాటు ప్రీతి, "నీవు కూడ నీ పాపములన్ని క్రీస్తు దగ్గర ఒప్పుకొని విధేయతతో రక్షణానుభవం స్వీకరించు'' ఆ సలహాను విన్న తరువాత వెంటనే నమ్ముకొనలేదు. అక్కా, నేను యేసుతో మాట్లాడి నాకు కూడ నీకు కలిగిన అనుభవం కావాలని అడుగుతాను. ఆయన నాకు తగిన జవాబు ఇచ్చినపుడు తప్పక నీకు తెలియజేస్తాను అని చెప్పాను. మారుమనస్సు అనే అనుభవం తప్పక అందరికీ అవసరమా ప్రభువా? నాకు కూడ తప్పక కావాలా? ఆ మాట బైబిలులో ఏ అద్యాయంలో వివరించారో నాకు చూపండని వినయముతో ప్రార్థించాను. కొన్ని రోజులు గడిచాయి. అద్భుతరీతిగా ఒక వాక్య భాగము నా హృదయముపై ముద్రించబడిన అనుభవం కలిగింది. యోహాను 3 అధ్యాయం. అది ఏమైయున్నదోనని తక్షణమే బైబిలు తెరచి చూడగా నికోదేముతో సంభాషణ వివరాలు క్రొత్తగా జన్మించాలి, నీటిలో, ఆత్మలో బాప్తిస్మము గురించి వివరణ స్పష్టంగా చదివి గ్రహించాను.

నేను చదివిన బైబిలులో మారుమనస్సు అనే మాట ఎరుపు అక్షరాలతో లిఖించబడినది. దేవుడు స్పష్టంగా మారుమనస్సు పొందుడి అని చెప్పినందున నాకు ఆ అనుభవం కావాలని

కోరుకున్నాను. దేవుడు నన్ను ఏమి చేయాలని చెప్పినను నేను చేయుటకు సంసిద్ధమయ్యాను. మొదటిగా బైబిలు చదివిన రాత్రి ఆయన మాటలు నాలో ఉంచిన రీతిని బట్టి ఆ రోజు నుండి నా జీవితా శయాలన్నీ మారిపోయాయి. దేవుడు నా యెడల చాలా మంచి భద్రతను చూపి గణపతి దేవుని భయము నుండి తప్పించి మంచి నెమ్మది ఇచ్చి రక్షించిన రోజు నా జీవితంలో మరువలేను. ఎంత ఎక్కువగా బైబిలు చదివినచో అంతగా నా పాప స్థితి నాకు కనిపించసాగింది. నాకు రక్షకుని అవసరత ఉన్నదని స్పష్టంగా తెలిసికొన్నాను.

ఆ తరువాత సెలవులకు బెంగళూరు వెళ్ళి అక్క రక్షణానుభవం పొందిన సంఘంలో పాస్టరు గారి సందేశాలను స్వీకరించి మారుమనస్సు అనుభవాన్ని పొందాను. దాని అవసరత అర్థము చేసుకొని పశ్చాత్తాప స్థితిని బాగా తెలుసుకోగలిగాను. తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ నామంలో బాప్తీస్మం అనుభవం ఆయన రక్తము ద్వారా పాప క్షమాపణ విమోచన అనుభవం ద్వారా నేర్చుకొన్నాను. అంచెలంచెలుగా ఆత్మీయంగా అభివృద్ధి పథంలో సాగి పోతూ నీటి బాప్తిస్మము తరువాత పరిశుద్ధాత్మ అభిషేకాన్ని పొందాను.

**"దేవుని చేత ఏర్పరచబడిన వారును, పరిశుద్ధులును, ప్రియులైన వారికి తగినట్లు మీరు జాలిగల మనస్సును, దయాళుత్వమును, వినయమును, సాత్వికమును, దీర్ఘశాంతమును ధరించుకొనుడి. కొలొస్సి 3:12**

పరిశుద్ధంగా, యథార్థంగా జీవిస్తూ క్రీస్తు స్వారూప్యంలోకి ఎదుగుచూ ఆత్మ ఫలాలు, ఆత్మ వరాలతో అంతా నింపబడి క్రీస్తుకు సాక్షులుగా జీవించు కృప దేవుడు దయచేయును గాక. ఆమెన్.

# 22.గొర్రెలు మేకలు బలి ఇచ్చన నేను క్రీస్తు నా కొరకు రక్తమిచ్చి బలి అయ్యారని నమ్మాను.

**జయమ్మ, విజయవాడ**

**"ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపము నుండి విముక్తులనుగా చేయును" 1 యోహాను 1:7**



దేవుని నామమునకు స్తుతి స్తోత్రము సదా కలుగును గాక.

ఈ సాక్ష్యమును చదువుటకు సిద్ధపడిన మీకు వందనములు. హిందూ ఆచార ప్రకారము విగ్రహములను ఆశ్రయించి నిత్యము పూజలు చేసేవారము. బాల్యములో తల్లిదండ్రులతో కలిసి పూజించాను. పెండ్లి అయిన తరువాత మరెక్కువ పూజలు చేయుచూ గొర్రెలు, మేకలు, కోళు ్ళ బలిగా ఇచ్చి పూజలు ఆచరించేవారము. నేటికి నా వివాహము జరిగి 40 సంవత్సరాలు పూర్తి అయినవి. నాకిద్దరు బిడ్డలు ఉన్నారు. నా భర్త రైల్వేలో ఉద్యోగిగా పని చేసి రిటైరు అయ్యారు. నా ఇద్దరు బిడ్డలకు వివాహోము అయింది. పాప విశాఖలో ఉంది. మాకు గతంలో చాలా ఆస్తి ఉండేది. స్థలాలు పొలాలు విశాఖపట్నం దగ్గర పల్లెటూరిలో ఉండేవి. ఇతరులు ఇచ్చే స్థితిలో ఉండే రోజులలో మా ఆస్తి దక్కించుకోవాలని ఆ ఊరు వెళ్లి సమస్యలు గొడవలలో మునిగిపోగా నా భర్త ఆయన తమ్ముడు కూడా కేసులలో ఇరుక్కు పోయారు. చివరకు తగాదాలలో 1 సం॥ 6 నెలలు జైలు పాలయ్యారు. చివరకు కేసు పూర్తి అయింది. బేయిలు మీద బయట పడ్డారు. లాయరుగారు ఒక ఉత్తరము ఇచ్చారు తిరిగి ఉద్యోగములో చేరగానే సగం జీతం లభిస్తుందన్నారు. ఉద్యోగము సస్పెండు చేసిన వ్యక్తిగానే చేయవలసి ఉంటుందన్నారు. ఆయన తమ్ముళ్ళు కూడా అదే ఆఫీసులో పని చేసేవారు. నా భర్త అవమానకరంగా భావించి ఉద్యోగం సగం జీతము ఆశించకుండా ఇంట్లోనే ఉండేవారు. కోర్టు కేసు తేలాలని కోరుకునేవారు. ఇంట్లో అంతా దిగులు బాధతో కాలం గడిపే రోజులలో నా పరిస్థితి తెలిసిన కొందరు క్రైస్తవ స్నేహితులు ప్రార్థనలకు వెళ్ళుచు నన్ను రమ్మని ఆహ్వానించారు. ఆ క్రొత్త ప్రాంతంలో మనశ్శాంతి లభించగలదని ఆశించాను. ప్రార్థన మందిరము ఆరాధనలో పాడు పాటలు నన్ను ఆకర్షించాయి. నీవుంటే నాకు చాలు యేసయ్యా, నీ వెంటే నేనుఉంటా యేసయ్యా నీ మాట చాలయ్యా, నీ చూపు చాలయ్యా, నీ నీడ చాలయ్యా, ఆప్తులందరు విడిపోయినా, కష్టాలెదురైనా క్రీస్తు ఉంటే చాలని తెలియజేయు వాక్యాలను బైబిలు కథలలో యోసేపు, దానియేలు, రూతు, ఎస్తేరు వంటి చరిత్రలన్ని విని నమ్మాను.

క్రీస్తు బోధలు ఆయన సిలువ త్యాగము గుర్తించాను. ప్రార్థించుట తెలిసికున్నాను. నాలో గొప్ప శాంతి, నెమ్మది కలుగుటను బట్టి నా భర్తను బాధలో ఆదరించగలిగాను. నా భర్తకు ధైర్యము చెప్పి "ఆఫీసుకు వెళ్ళండి సగం జీతము వచ్చినా పర్వాలేదు. అధికారులకు లోబడుట చాలా అవసరము. ముందుగా మన బిడ్డల చదువులు జీవితం సుఖంగా గడవాలంటే మీరు వెళ్ళడం తప్పదు అన్నాను. క్రమంగా ప్రార్థనలకు వెళ్ళి రక్షణ పొందుటకు ఏమి చేయాలని పాస్టరుగారిని సంప్రదించి క్రీస్తు పాపాలు క్షమించాడన్న నిశ్చయత పశ్చాత్తాప ప్రార్థనలో లభించునని గ్రహించి గతంలో చేసిన పూజలు బలులు ఇవన్నీ పాపాలుగా ఒప్పుకొని క్షమాపణ పొందాను. "ఇది నీ పెదవులకు తగిలెను గనుక నీ పెదవులకు ప్రాయశ్చిత్తామాయెను" యెషయా 6:7

ప్రభువు నన్ను రక్షించాడు అన్న అనుభవంతో పాదిరమ్మగారు ప్రోత్సహించగా నా భర్తకు తెలియకుండా బాప్తిస్మము తీసుకొన్నాను. బొట్టు లేకపోయినా పర్వాలేదు మీరు మీ బాధ నుండి విముక్తి పొందాలని ధైర్యపరిచాను. నా కుమార్తె నా విశ్వాసాన్ని గమనించి అమ్మా నాన్న ఈ కేసే నుండి విడుదల పొందితే నేను కూడా బాప్తిస్మము తీసుకొనుటకు సిద్ధమే అన్నది. నాకుమార్తె ఇంటివారు విశ్వాసులు గనుక వారితో మందిరముకు వెళ్ళుచూ బాప్తిస్మము తీసుకున్నానని ధైర్యంగా చెప్పింది. నా భర్తతో నాన్న మీరు ఈ కేసు నుండి తప్పక రక్షింపబడతారని నానమ్మకము గనుక మీరు కూడా నమ్మి బాప్తిస్మము తీసుకుంటే దేవుడు మీ అవసరాలను తీరుస్తాడు. ఆమె మాటలు విన్నాడు. అమ్మా, ఈ కేసు వివరాలలో నేను బాప్తిస్మము తీసుకుంటే అబద్దాలు చెప్పవలసి వస్తుంది కాబట్టి భయపడి వెనుకంజ వేశారు. నేను నా కుమార్తె ఇచ్చిన ప్రోత్సాహాన్ని బట్టి నా భర్త ఉత్తరము తీసుకొని ఆఫీసుకు వెళ్ళారు. ఆశ్చర్యంగా ఆఫీసరు చూపిన దయ కనికరము బట్టి ఉద్యోగములో చేర్చుకున్నారు. దేవుడు చేసిన గొప్ప మేలులను బట్టి అందరము స్తుతించాము. పోలిసులు ఇద్దరు ఆపీసుకు వచ్చి కోర్టు వాయిదా ఉందని రమ్మని చెప్పి తిరిగి వెళ్ళి నా భర్త వాళ్ళ తమ్ముడు ఉద్యోగములో చేరారని రిపోర్టు ఇచ్చాడు. సస్పెండు చేయలేదని చర్చ జరిగిననూ చర్చ జరిగిననూ నా భర్త మంచి ప్రవర్తనను బట్టి జయినింగు సంతకము చేసి ఉద్యోగము స్వీకరించు దయ కనపరిచారు. ప్రభువే నా భర్త పట్ల దయ చేపారని ఆయన కూడా నమ్మారు. నా భర్త కూడా క్రీస్తును రక్షకునిగా స్వీకరించి బాప్తిస్మము అనుభవం పొందారు. గతంలో కోర్టు వాయిదా సమయంలో కొంత మంది స్నేహితులను అండగా తీసుకొని వెళ్ళవలసి వచ్చేది. వారికి భోజనము హెటలు వసతి కొరకు 15 వేలు ఖర్చు పెట్టవలసివచ్చేది. క్రీస్తును నమ్మిన తరువాత నా భర్త తమ్ముడు మాత్రమే వాయిదా సమయంలో ఖర్చు చేయకనే రాగలిగిన ధన్యత ప్రభువు ఇచ్చి దీవించారు. నా భర్తలో గొప్ప ధైర్యము, నిబ్బరము, శాంతి, సమాధానము నిండాయని ఆనందంగా సాక్ష్యమిచ్చారు. క్రమంగా ఆలయానికి రావడం వలన ఆత్మీయంగా చాలా బలం పొందారు. అద్భుతంగా గతంలో లోటైన 14 వేల జీతము ఆయనకు అందజేశారు. అద్భుత సమృద్ధి

దీవెనలు ఆ ప్రభువు ఇచ్చారు. నా భర్త జైలు పాలైన రోజులలో బెంగతో, దిగులుతో అన్నం సరిగా తిననందుకు అనారోగ్యం వాటిల్లింది. ఎన్నో స్థలాలు మా అవసరాల కొరకు తక్కువ ధరకు అమ్మి వేసామనే చింతలో ఆరోగ్యము కోల్పోయాను. జైలుపాలైన భర్తకు భార్యగా తల ఎత్తుకొని గతంలో ధైర్యంగా జీవించలేక పోయాను. ఇద్దరము ఆత్మహత్య చేసుకొని మరణించాలని ఆశించాము. అద్భుత రీతిగా ప్రభువే మమ్ములను సంరక్షించారు. ఆస్తి కావాలన్నా తగాదాలలోనే జైలుపాలయ్యాము. ఎన్నో బాధలు ఎదుర్కొన్న మాకు దేవుడు నూతన జీవితాన్ని ప్రసాదించి ఎందరికో సాక్ష్యము చెప్పు స్థాయిలో నిలిపారు. నన్ను నా భర్తను నా బిడ్డలను అత్యున్నత స్థితిలో నిలబెట్టారు. అన్నీ కోల్పియిన సమయంలో కోట్ల విలువ గల సర్వసృష్టి  కర్త నా రక్షకుడిగా ఉన్నందున అత్యానంద భరితులమై ఆనందంగా జీవిస్తున్నాము నా శరీరమును నీరు వచ్చి మరలా బలహీనత ఆవరించింది. సైతాను శోధనగా భావించాను. ఆ రోజులలో మాకు డబ్బు ఎక్కువ లేనందున ఆసుపత్రిలో మందులు వాడుటకు ఆపరేషన్‌కు డబ్బులు లేవు. గుండె పెరిగిందన్నారు. నాకు జవాబును ఇచ్చి దర్శనము చూపించి కాపాడిన దేవుడే నాకు దిక్కుగా నిలిచాడు. అదే రోజు మరోక దర్శనము చూచాను. ప్రభువే డాక్టరు రూపంలో వచ్చి గుండె ఆపరేషను జరిగించుట కళ్ళారా చూశాను. గుండె ఎర్రగా ఉ ంది నా చుట్టు మరి కొంతమంది డాక్టర్లు ఉండి కుట్లు వేశారు. రక్షించు ప్రభువా లేదా ఈ దీనురాలిని నీ సన్నిధికి చేర్చుకో అని ప్రార్థించాను దేవుడు అద్భుతంగా నా దీన ప్రార్థన ఆలకించాడు. గొప్ప దర్శనము ద్వారా స్వస్థపరిచారు. దీనులకు అండగా నిలిచే దేవుడు నా పక్షముగా నిలిచి నాకు మేలు చేసినందున కన్నీటితో స్తుతించి ఘనపరిచాను.

మేము అమ్ముకున్న స్థలాలు కాక మరి కొన్ని  స్థలాలు మాకున్నందున వాటిని మంచి ధరకు అమ్మినందున మా అప్పులన్నీ తీర్చగలిగాము. మేము చర్చికి దూరంగా అద్దె ఇంటిలో ఉండేవారము. మాకు స్వంత ఇల్లు కావాలని ప్రార్థించాము. బిడ్డలను చదివించుటకు డబ్బు సరిపోయేది కాదు. చిన్న జీతముతో కుటుంబ పోషణ చేసుకొనుచూ బి.ఎ వరకు చదివించి బాబును ఉద్యోగము చేసుకోమని చెప్పగా నేనింకా చదువుకోవాలని ఆశగా ఉందన్నాడు. ప్రభువు అద్భుత రీతిగా సహాయము చేయగా ఉన్నత విద్య చదివించాము. మంచి ఉద్యోగిగా పూనెలో స్థిరపడకముందే మా బంధువుల అమ్మాయిని మా బాబుకు ఇస్తామని ప్రాదేయపడ్డారు. నాకు మాత్రం క్రైస్తవ విశ్వాసిని కోడలుగా చేసుకోవాలని ఆశించాను.నా భర్త కోరిక చొప్పున రాజీపడి అన్యుల కుటుంబంలో అమ్మాయితో హిందూ పద్ధతిలో వివాహము చేయుట గొప్ప పొరపాటుగా భావించి విచారించి క్షమాపణ కోరాము. బాబుకు ఒక పాప పుట్టింది. ఇద్దరు బిడ్డలు దూర ప్రాంతంలో ఉండగా మేము రైల్వే క్వాటర్లు వదలి అద్దెకుంటూ సొంత ఇల్లు కొరకు ప్రార్థించాము. 5000 ఇచ్చి ఒక స్థలము కొన్నాము. నా భర్తకు రైలు ప్రమాదములో కాలు విరిగింది. రెండు నెలలు కట్టు కట్టుకొని బాదపడిన రోజులలో ఇల్లు నిర్మించలేకపోయాము. నా కుమార్తె ఇల్లు చేరాలని కోరాము గాని వీలు పడలేదు. ఆయన

రైల్వే ఉద్యోగము రిటైర్మెంటు వలన వచ్చిన కొద్ది లక్షల సోమ్ముతో నాలుగు అంతస్తుల భవనాన్ని నిర్మించుకొను ధన్యత ప్రభువు మాకిచ్చారు.

గొప్ప మనశ్శాంతితో చర్చికి దగ్గరగా సహవాస భాగ్యమిచ్చి మా ప్రార్ధనలు ఆలకించి దీవించిన ప్రభువు కనికరముకై దేవుని స్తుతిస్తున్నాము. గతంలో మేము పొగొట్టుకున్న బంగారము, ఆస్తి మొత్తము మాకు దయచేసిన దేవునికి స్తుతి మహిమ కలుగును గాక. దావీదు తిరిగి సమస్తము సంపాదించుకున్నాడు. మా పట్ల కృప చూపిన ప్రభువు వృద్ధాప్యంలో బి.పి, షుగరు రాకుండా కాపాడుచున్నారు. సైతాను అనేకసార్లు నా శరీరముపై దాడి చేస్తునే ఉంది. నా రొమ్ముపై గడ్డ వచ్చి బాధ పెట్టినందున ప్రార్థించాను. పాస్టరు గారు కూడా ప్రార్థన చేశారు. ఆ రాత్రి నేను స్వస్థపరచు ప్రభువా అని ప్రార్థించగానే నన్ను ఆదరించి స్వస్థపరిచారు. ఆయన ప్రేమ వర్ణింపతరము కానిది.

ఆ ప్రభుని మధుర స్వరము మరుపురానిది.

"లెమ్ము, నీ గడ్డ పోయినది చూచుకో" ఆ మాటతో నా గడ్డ మానిపోయింది. జ్వరం తగ్గిపోయింది. నా భర్తకు చూపించి అద్భుత స్వరం గురించి వివరించగా సంతోషించాడు. ఇద్దరము కలిసి దేవుని స్తుతించాము. నా భర్త పొరపాటున స్నేహితులకు డబ్బులు ఇప్పించి ఇరుకున పడిననూ అద్భుతంగా ప్రభువే తప్పించి కాపాడారు. దేవుడు చేసిన మేలులు వర్ణించుటకు నా నోరు చాలదనిపించింది.

నా కుమారుడు కూడా క్రీస్తును రక్షకునిగా అంగీకరించాడు. అన్యురాలిని నా కుమారునికి భార్యగా చేసినందుకు క్రీస్తును ఇష్టపడక బిడ్డలను నా కుమారుని వదలి పుట్టింటికి వెళ్ళింది. విశ్వాసమును బట్టి ఆశ్రమను భరిస్తున్నాడు. పూనె నుండి హైదరాబాదు వచ్చి మంచి ఉ ద్యోగములో స్థిరపడ్డాడు. భార్యలో మార్పు కొరకు కనిపెట్టి ప్రార్థిస్తున్నాడు. నా సాక్ష్యమును బట్టి నా చెల్లి కుటుంబము, కొందరు స్నేహితులు రక్షణానుభవంలో క్రీస్తును అంగీకరించి ప్రేమిస్తున్నారు. దేవుడు చాలా దర్శనాలు చూపించి తన కుడితో నన్ను పట్టుకొని నడిపిసస్తున్నారు నేను నా భర్త పడిన అవమానములు ఆర్థిక లేమి, అనేక సమస్యలలో నా బంధువులు, స్నేహితులు నాకెవరు సహాయపడలేదు గాని మేము నమ్మిన ప్రభువు అండగా ఉండి ప్రతి ప్రార్థనను అలకించి ఆదరించారు. మాకీశ్రమలు రాకపోతే ఎన్నటికీ క్రీస్తును అంగీకరించే అవకాశం లబించేది కాదు. మమ్ములను సిగ్గుపరచిన వారే మేము క్రీస్తు అనుచరులము అయ్యాక మమ్ములను ఆశ్రయించి క్రీస్తు ప్రేమను తెలిపి ప్రార్థించమని కోరుట ప్రభువు దయగా భావించి కృతజ్ఞత తెలిపి స్తుతిస్తున్నాము.

ఎన్నికలేని మా జీవితాలకు విలువ ఇచ్చి ఆర్థికంగా నిలబెట్టి నడిపిస్తున్న నా ప్రభువుకు స్తుతి మహిమ కలుగును గాక. చదువరులను దీవించునుగాక.

# 23. స్వస్థపరచు ప్రభువు నా జీవితంలో గొప్ప మేలులు చేసి దీవించారు.

**సత్యవతి, చిలుకూరు భీమవరం**

"నా వెంబడి రండి నేను మిమ్ములను మనుష్యులను పట్టు జాలరులనుగా చేతును" మత్తయి 4:19



మీకు ప్రభువు పేరట వందనములు. క్రీస్తు ప్రభువు నా సాక్ష్యము చెప్పుటకు అవకాశమిచ్చి దీవించినందుకు దేవునికి స్తుతులు చెల్లిస్తున్నాను.

విగ్రహాలను ఆరాధించే హిందువులుగా నా బాల్యం గడిపాను. అమాయకతలోనే నా వివాహము జరిగింది. పెండ్లయిన తరువాత పాప బాబు ఇద్దరు బిడ్డలు కలిగారు. నాకు గుండెలో నొప్పి ఉండేది. ఆసుపత్రిలోచూపించకొనగా మందులు ఇచ్చారు. ఏమి తగ్గలేదు. నా ఇంటి పనులను స్వయంగా నెమ్మదిగా చేసుకొనే దానిని.

ముఖ్య పండుగలు ఉగాది, సంక్రాంత్రి, దీపావళి సమయాల్లో కూడా ఆసుపత్రిలోనే 10 రోజులకు పైగా గడపవలసివచ్చేది. ఎక్సరే తీసి పరీక్షలు చేసి మందులు వాడినను స్వస్థత లభించక ఏడ్చేదానిని. ఉప్పు, కారం తగ్గించి తినమనేవారు. నా పిల్లల వయసు 10, 8 సంవత్సరములు ఉన్నప్పుడు క్రీస్తు గురించి వినుట వలన చర్చికి వెళితే క్రీస్తు తగ్గిస్తాడని నమ్మి వెళ్లాను. చీకటి శక్తుల ప్రభావం వల్ల ఆ స్థితి కలిగిందని చెప్పి పండ్లు తినాలని సలహా ఇచ్చి పంపారు. 10 వారాలు క్రమంగా ప్రార్థనలకు రమ్మని కూడా తెలిపారు. నాకు ఊపిరి కూడా అందేది కాదు. నా స్థితి గమనించి నా భర్త మరొక పెండ్లి చేసుకుంటారని భయం వెంటాడేది. నేను బ్రతుకుతానో లేదోనని నా చుట్టు ప్రక్క నివసించేవారికి సంశయముండేది. నా కాళ్లు చేతులు చల్లగా మారిపోయేవి. ప్రభువు గొప్ప దేవుడు స్వస్థపరచువాడని విన్నాను గాని ప్రార్థన చేయుట తెలియదు. ఒక రోజు తెలియకుండానే నా బలహీనతలో ప్రభువా అని బిగ్గరగా అరిచాను. నా శరీరములోనికి వింత శక్తి వచ్చింది. ఆ ప్రభువే నాలో ప్రాణం పోసారని నమ్మాను. నా భర్త ధ్యానము మిల్లులకందించే వ్యాపారము చేస్తూ అర్ధరాత్రి ఇల్లు చేరేవారు. ఏదో రీతిగా నెమ్మదిగా వంట చేసి అందించేదానను. నా భర్త వ్యాపారానికి సహాయము చేసి లెక్కలు వ్రాయుటకు క్రీస్తును నమ్మిన మరొక కులంలో వ్యక్తి హిందు మతం మానుకొని క్రీస్తు విశ్వాసీగా ఉన్నందున నా పరిస్థితి చూచి జాలిపడి అమ్మగారు,

నేను నమ్మిన దేవుడు క్రీస్తు అందరికి ప్రభువు గొప్ప స్వస్థతలు చేశారు. రక్త స్రావ రోగిని బాగు చేశాడు. చనిపోయిన లాజరును బ్రతికించాడు. నిన్ను తప్పక స్వస్థపరచుతాడని నమ్ముతున్నాను అని మాటలు చెప్పాడు. నాకు స్వస్థత లభించాలంటే తప్పక ఇంట్లో ఉన్న విగ్రహాలన్నీ తీసి పారేయాలని ప్రార్థించాలని హెచ్చరించారు. వెంటనే నా భర్తతో సంప్రదించాను. ఫోటోలు విగ్రమాలు తీసి పడేసారు. ప్రతి రోజు ఇంటికి పని మీద వచ్చినపుడు సువార్త బోధించేవారు. నాకు నమ్మకము ఏర్పడి క్రీస్తును గురించి మరెక్కువ తెలిసికోవాలని ఆశించగా పాలకొల్లు ప్రాంతంలో ఉజ్జీవ కూటములు జరుగుచున్నవన్నియు ఆయన కుటుంబ సమేతంగా వెళ్ళుచున్నామని తెలిపి ఆసక్తి ఉన్నచో నన్ను కూడా రమ్మని ఆహ్వానించారు. ఆ దైవజనుల వాక్య బోధన శక్తులు ప్రార్థనల ఫలితంగా గొప్ప స్వస్థతలు జరుగుట రక్షణ పొందుటను బట్టి స్టేజి మీద కొందరు సాక్ష్యము వివరిస్తారని కూడా వివరించారు. నాకు వెళ్ళాలని నా బలహీనత పోవుటకు ప్రార్థన చేయించుకోవాలని ఆశించాను. నేను చాలా ఆసక్తితో వాక్యము విన్నాను. నాలో కలిగిన ఆనందాన్ని గమనించిన నా భర్త స్నేహితుడు నాకు స్వస్థత తప్పక లభిస్తుందని నమ్మి ధైర్యపరిచాడు అది 1984 ఫిబ్రవరి 4వ తేదిన రక్షణ పొందిన వారికి బాప్తిస్మము ఇస్తామన్నారు. ఒక మామ గారు సాక్ష్యము వేదికపై చెప్పగా విన్నాను. ఒకమ్మాయి నావలె నీరస స్థితిలో ఉండగా పుట్టింటికి పంపివేయగా ప్రభువును నమ్మి ఆమెపై ఆధారపడింది. భర్త తిరిగి ఆమెను స్వీకరించగా పండంటి కాపురం చేసుకుంటు క్రీస్తు ప్రేమలో ఆనందిస్తుంది. నాకు కూడ ఈ సాక్ష్యనుభవం నా హృదయాన్ని కదిలించి ఆశతో నా భర్తను సంప్రదించలేదు కద అని అన్నాను. అమ్మా, ఏమి పర్వాలేదు. నీవు సిద్ధంగా ఉన్నావు తీసికోమని చెప్పగానే అంగీకరించాను. వరుసగా నీటి దగ్గరకు రాగానే దైవజనులు ఆర్.ఆర్.కె మూర్తి గారు నాతో సువార్త విషయాలు పంచుకున్నారు. బాప్తిస్మము గూర్చి వివరిస్తూ నన్ను ప్రశ్నించిన విశ్వాసము సరియైనదని సమ్మతించి నాకు నీటి బాప్తిస్మము ఇచ్చారు. దైవసేవకుడు ఆయన భార్య నన్ను దర్శించిన నా ఇంటికి వచ్చి ఆత్మీయంగా చాలా బలపర్చేవారు అమ్మా, సైతాను చాలా శోధనలు కలిగిస్తారు. ధైర్యంగా ఉండు అన్నారు. ప్రతి దినము వచ్చే శాంతి మార్గము రేడియోలో ఆర్. ఆర్.కె మూర్తి గారి వద్ద రికార్డుగా వస్తూ ప్రతిసాయంత్రం 7.30 గం॥కు నేను నా పొరుగువారునా ఆడపడుచు కలిసి వినేవారము. ఆ తరువాత సహవాస ప్రార్థన వాకక్యము ధ్యానించుటలో గడిపి ఆత్మీయంగా మేలు పొందాము. రేయి మొదటి జామున లేచి ప్రార్థిస్తే ప్రశాంతంగా ఉంటుందని దైవజనులు సలహా పాటిస్తూ రోజు ఉదయాన్నే ప్రార్థించుట కారంభించాను. నాకు పూర్తిగా శరీరానికి శక్తి రాలేదు చిన్న బరువు కూడ మోయరాదన్నారు. కాని నేను పెద్ద బిందెతో నీరు మోస్తున్నట్లుగా కలలో చూచాను. కలలో నాకు తెలిసిన ఒక బంధువుల అక్కయ్య నా కొరకు ఒక డాక్టరును సిరంజిలో మందు ఎక్కించి నా శరీరములో ప్రవేశ పెట్టగానే గొప్ప బలము నాతో చేకూరింది. ఆ ఉదయాన్నే నన్ను క్రీస్తుకు పరిచయం చేసిన సోదరుడు నా కల వివరించగా చాలా

ఆశ్చర్యపడి ఆ తరువాత ఆనందంలో అమ్మా, నీకు పరలోకపు తండ్రి నీకు డాక్టరు రూపంలో వచ్చి నిన్ను స్వస్థపరిచారని తెలిపారు. అకస్మాత్తుగా నా శరీరం గొప్ప స్వస్థత పొందగానే ఆకలి కలిగింది. అన్ని కూరలు పచ్చళ్ళతో భోజనం చేస్తూ చాలా కాలం తరువాత తృప్తిని పొందాను. కేవలము 20 రోజుల్లో పూర్తిగా కోలుకున్నాను. ప్రభువు నా పట్ల చూపిన కృప దయ గూర్చి ప్రతి చోట సాక్ష్యం చెప్పాలని తపించాను. ఇంటింటికి వెళ్ళి విగ్రహాల శక్తి కన్న క్రీస్తులోనే అద్భుత శక్తి ఉండి నన్ను స్వస్థపరిచారని నాకు తెలిసిన వారికి చెప్పాను. ఆ తరువాత అమ్మమ్మ గారింటికి వెళ్ళాను. ఆ పరిసర ప్రాంతాలలో నా పరిస్థితి గమనించిన వారంతా ఆశ్చర్యపడి నా మాటల పట్ల లక్షముంచారు. ఆ రోజుల్లో పేతురు పునరుత్థాన శక్తితో వెండి బంగారాలు లేవు యేసు నామమున స్వస్థత పొందమని చెప్పిన తీరు 3000 మందికి వాక్యం చెప్పగా అందరూ మారుమనస్సు పొంది బాప్తిస్మము తీసుకొన్న రీతిగా నా నోటితో చెప్పగా విన్నవారు అందరు రక్షణ పొంది బాప్తిస్మము తీసుకొనుట గొప్ప అద్భుతంగా భావిస్తాను. మా బంధువులందరికి నా భర్త తరపున పుట్టింటి వారికి నా సాక్ష్యము చాలా శక్తివంతమైనదిగా క్రియ చేయసాగింది. మా నాన్నమ్మగారు ఆడపడచులు మేనత్తలు చాలా మంది బంధువులంతా ప్రభుని నమ్ముకొన్నారు. కొన్ని సార్లు నాకు తెలిసిన సువార్త తెలిపి సాక్ష్యము వివరించుటకు ఎంత దూరమైన ఎంత రాత్రి అయినా వెల్లి చెప్పినా నా భర్త ఆటంకము చెప్పేవారు కాదు. నాకారోగ్యం లభించుటను బట్టి సంతోషించేవారు. నేను దూర ప్రాంతాలకు వెళ్ళి నీరు తెచ్చుకునే శక్తిని పొందాను. ప్రభువు నాకు కలలో వైద్యం చేసిన నాటి నుండి నేటి వరకు ఏ విధమైన మందులు వాడలేదు. నా భర్త చేసిన కమీషను వ్యాపారములో 40 వేలు సొమ్ము చెల్లించమని స్నేహితుని  కివ్వగా మోసము చేశాడు నష్టపోయాము. నా భర్త ఈ నష్టమును బట్టి వేరే వ్యాపాము చేయదలచి చిలుకూరు మారిన తరువాత కూల్ డ్రింకు బాటిల్స్ వ్యాపారము ఆరంభించారు కాపురము క్రొత్త ఊరు వెళు ళ్ళటకు సహవాసము దూరమగునని చాలా బాధపడ్డాను. పాస్టరుగారు మా ఊరు వచ్చి ప్రార్థన పెట్టాలని మూడు సంవత్సరాలు ప్రార్థించాను. నేను మాత్రము ఉపవాస ప్రార్థనలకు రొట్టె విరచు అనుభవం కొరకు నెలకొకసారి చిలువూరు దర్శించేదాన్ని క్రొత్త ఊరిలో రక్షణ పొందిన విశ్వాసులను చిరువూరు తీసుకొని వెళ్ళి బాప్తిస్మము ఇప్పించేదానిని కొందరు వ్యాధిగ్రస్థులను దైవజనునిచే ప్రార్థన నూనె రాసి చేయించుటకు స్వంత చార్జీలు పెట్టుకొని ప్రభువు పేర ప్రయాసపడి సహవాసం కలిగించేదానిని మా పాప బాబు బి.ఎ. చదువుటకు దేవుడే కృప చూపారు. ఒక స్రీకి చాలా నడుము నొప్పి వల్ల తీవ్రంగా బాధపడుచుండగా చివులూరులో ఉపవాస కూడికలలో ఆమె కొరకు ప్రార్థన చేయించాలని అతి కష్టము మీద నడిపించి బస్సు ఎక్కించి దిగిన తరువాత ప్రతిషాపు దగ్గర ఆగి సేద తీర్చుకుంటు దైవజనుని ఆరాధన స్థలం చేరాము. రాత్రి పగలు సంఘము అత్యాసక్తితో ప్రార్థించగా ఆమెకు అద్భుత స్వస్థత లభించింది. ఆమె స్థితిని తెలిసికొన్నవారు చూచిన వారు కూడా చాలా ఆశ్చర్యపడి

మీ దేవుడు నిజంగా శక్తిగలవాడని ఒప్పుకున్నారు. ఆ స్వస్థపడిన స్త్రీ ఎంతో ఆనందించి కృతజ్ఞతతో ఆ దైవజనుని ఆ ఊరికి ఆహ్వానించి ప్రార్థన కోరింది. నేను 3 సంవత్సరాలుగా ప్రార్థించిన ప్రార్థనకు జవాబు పొందాము.

మేము అద్దెకు ఉన్న ఇంటి వారు మా పాపను చాలా ప్రేమగా చూచేవారు వారి అనుమతితో క్రిస్మస్ వేడుకలకు పాస్టరు గారిని పిలిచి మైకు పెట్టించి ఆరాధన జరిపించి భోజనాలు చేయు ప్రయత్నాలు అన్ని సఫలమయ్యాయి. యీ రీతిగా ప్రతి సంవత్సరము క్రిస్మస్ చాలా ఆడంబరంగా ఆనందంగా ప్రార్థనా పూర్వకముగా జరుపుకోగలిగాము. ప్రార్థన వాక్యము పాటలు దగ్గరగా ఉన్న శివాలయంలో ఆడవారంతా శ్రద్ధగా వినేవారు. ఒకరిని చూచి మరొకరు ప్రోత్సహింపబడి ఇంటింటిలో గృహ కూడికలు ఏర్పాటు చేసుకొని ప్రభువులో ఆనందిస్తూ విశ్వాసాన్ని అభివృద్ధి చేసుకొనుటకు ప్రయాసపడేవారు. ఒక స్త్రీ 3 నెలలుగా గొంతు నొప్పి వల్ల అన్నము మ్రింగలేని స్థితిలో ఉన్నప్పుడు నూనె రాసి యేసు నామంలో ప్రార్థించగా స్వస్థత లభించింది. బాధ తగ్గిన తరువాత క్రీస్తును నమ్మింది. ఈ రీతిగా ఒక్కొక్కరిగా 30 మందికి పైగా బాప్తీస్మము తీసుకొనుటకు అల్పురాలినైన నన్ను ప్రభువు వాడుకొని మహిమ పొందారు. నా స్వంత మేనత్త 40 రోజులు ఉపవాస దీక్ష విగ్రహ పూజలు చేస్తు గడిపేది. నేను నా జీవిత అనుభవాలు తెలిపి క్రీస్తే మాట్లాడే దేవుడని సజీవుడని పరలోకము ఇస్తాడని నమ్మకంతో చెప్పగానే నాకు స్వయంగా కనబడి మాట్లాడితే నమ్ముతానని తెలిపింది. ఆమె కొరకు ప్రార్థించాను. ప్రతి గురువారము సత్య సాయిబాబ పూజలు చేసే సమయంలో క్రీస్తు దర్శనం ఇచ్చారు. క్రీస్తు ప్రేమ గొప్పది. ఆశ గల ప్రాణమును తృప్తిపరచువాడు. ఆమె ఆదర్శనానికి లోబడి క్రీస్తే నిజ రక్షకుడని నమ్ముకున్నది. ఆ క్షణంలోనే ఆత్మల జాలరిగా మారి ఇంటింటికి వెళ్లి క్రీస్తే ఏకైక దైవమని ఏకైక మార్గమని చాటి తెలిపింది. నా మేన కోడలు సత్యవతి మాటలు నమ్మి క్రీస్తును రక్షకునిగా స్వీకరించాను. నాకు కనిపించిన దేవుడని చెప్పసాగింది. తన మరణము గురించి నిరీక్షణతో నిరీక్షణతో ఉండి క్రైస్తవ పద్ధతిలో సమాధి కావాలని కోరింది. తన స్వంత కొడుకు విగ్రహారాధన చేస్తాడని ఇష్టపడక ప్రత్యేకంగా చిన్నగదిలో కాలం గడిపేది. ఆమె మరణ సమయంలో ఆపరేషన్ జరిగి దీన స్థితిలో ఉండగా సత్యవతిని చూడాలని అడిగిందంట నేను వెళ్లలేకపోయినపుడు నా భర్త నా కుమారుడు యేసు నామంలో ప్రార్థించాడట మా ఇద్దరినీ విశ్వాస జీవితానికి బంధువర్గమంతటికి మూలస్తంభాలుగా ఉన్నారని దేవుని మహిమా ర్థము ప్రశంశలనందుకోగలిగాము. నా తమ్ముడు భార్య నమ్మి తన తోబుట్టువులకు సాక్ష్యమిచ్చింది. మేము చిలువూరు నుండి వ్యాపారం నిమిత్తము కాలకూరు చేరిన తరువాత నేను మా మేనత్త చేసిన సువార్త సేవా ఫలితంగా 40 మంది క్రీస్తును నమ్మి ఆత్మీయంగా బలపడ్డారు. అదే గ్రామములో పొలాలు కొనగలిగాము. బిడ్డలను విద్యావంతులముగా మార్చాము. 1999లో నా కుమార్తె వివాహము జరిగించాము. క్రీస్తును నమ్మిన వారి పెండ్లికి వచ్చుటకు కొందరు నిరాకరించారు. అయినను ధైర్యంగా

క్రైస్తవ పద్ధతిలో వివాహము చేసాము. నా భర్త మాత్రము క్రీస్తును నమ్మక కార్తిక నోములు, పూజలు కొనసాగించారు. ఆయనకు రొయ్యల చెరువులో చాలా నష్టాలు దచ్చాయి. ప్రతి క్రిస్మస్ కాలంలో మైకు పెట్టి సువార్త బోధించు సమయంలో సైతాను వ్యక్తుల ద్వారా చాలా ఆటంకాలు కలిగించాడు. బాగా ప్రార్థన చేసి దైవ సేవలో కొనసాగాము.

బాబు యం.యస్సి చదివిన తరువాత హైదరాబాదులో ఉద్యోగము చేయు సమయంలో నేను నా భర్త హైదరాబాదు చేరాము. క్రిస్టమస్ రోజులలో సిద్ధపాటు శుభ్రత ప్రార్థనా సమావేశాలకు అందరిని ఆహ్వానించుటకు ఆ వూరు వెళ్ళాను. నా పాప చాలా ప్రార్థన చేసేది. దర్శనాలు పొందేది. నా భర్త చేపల చెరువులో మందు వేయునపుడు పాలేరు పనివాడి అజాగ్రత్త తొందరపాటు వలన మందు నా భర్త కంటిలో పడింది. 5 రోజులు కండ్లు కనబడలేదు. ఆసుపత్రిలో వైద్యం చేయించగా పొర ఏర్పడింది అన్నారు. నేను పాప కన్నీటితో ప్రార్థన చేయగా పాపకు దర్శనములో నా భర్త చూపు పొందుట చూచి నాన్న యేసు ప్రభువు మీ కన్నులు బాగు చేస్తారని నమ్మండి నేను దర్శనములో చూచాను అని తెలిపింది.

నా భర్త రక్షింపబడుటకు ఆ శ్రమ నొందుట మేలాయెనని నమ్మాము. ఆశ్రమ ద్వారా నా భర్త వెంటనే క్రీస్తే శక్తిమంతుడు, బాగుచేయువాడు. నా కుమార్తె నా భార్య నమ్మిన క్రీస్తును నేను కూడా వెంబడిస్తానని దృఢంగా నిశ్చయించుకొన్నారు. నాతో పాటు ప్రార్థన ఆరాధనలలో పాల్గొనుటకు ఆసక్తి చూపించారు. హైదరాబాదులో మూడు సంవత్సరములు నివసించాము. మా స్వకీయులంతా చిలువూరులో ఉన్నందున వారంతా మాతో ఉండమని ఆహ్వానించారు. మా ఊరిలో కారు షెడ్డు మా ఇంటిలో ఉండగా ఆదివారాలు వారు మా ఇంటికి వచ్చేవారు. కొన్ని సార్లు ఆరాధనను మానుకొని వారందరికీ భోజన సదుపాయాలు చేయవలసి వచ్చేది. ఆత్మీయ సహవాసానికి దూరమయ్యాను. బలహీనత ఆవరించింది.

తిరిగి మా ఊరు చేరి ఆత్మీయంగా బలం పొందాను. మా కుమారుడు క్రీస్తును నమ్మి మంచి విశ్వాసిగా జీవిస్తూ ఆశీర్వాదాలు పొంది మా కొరకు ఇల్లు నిర్మించాడు. వాడు కూడా పెద్ద ఇల్లు నిర్మించుకున్నాడు. ఇంకను మా బంధువులలో రక్షణ పొందవలసినవారు మిగిలి ఉన్నారు. వారి కొరకు ప్రార్థించండి. విగ్రహారాధనలో మునిగి నిజ దేవుని గురించి తెలుసుకోలేని అజ్ఞాన జీవితంలో ఉండగా క్రీస్తు ప్రేమతో జీవించే నా భర్త స్నేహితుడు క్రీస్తును పరిచయం చేయగా నా శరీరము సత్తువలేని అసహాయ స్థితిలో ప్రభువు ఇంజక్షను ద్వారా పరలోక సంబంధమైన వైద్యం చేసిన దర్శనం పొంది ఆ క్షణం నుండి ఆత్మల జాలరిగా క్రీస్తు సేవను నాటి నుండి నేటి వరకు కొనసాగించు ధన్యత ఇచ్చారు. ప్రియ చదువరీ క్రీస్తును స్వంత రక్షకునిగా నమ్మావా? క్రీస్తును నమ్మితే దేవుడు నీకు తోడుగా ఉంటాడు.

దేవుడు మిమ్ములను దీవించును గాక. ఆమెన్

# 24. దేవుని ఆరాధించకుండా బ్రతుకలేము గనుక క్రీస్తు మా జీవితంలో నిజ రక్షకుడు.

**గండికోట శ్రీనివాస్**

**"కుమారులు యెహోవా అనుగ్రహించు స్వాస్థ్యము గర్భఫలము ఆయన ఇచ్చు బహుమానము. యవ్వనకాలంలో పుట్టిన కుమారులు బలవంతుని చేతిలో బాణముల వంటివారు" కీర్తనలు 127:3, 4**



ప్రభువైన యేసు నామములో మీకు శుభములు.

నా పేరు శ్రీనివాస్, నా భార్య పేరు శ్రీదేవి మేము విగ్రహారాధికులుగా జీవించాము. అన్య ఆచారాలు చేసేవారము. మేము గుంటూరు జిల్లాలో తెనాలి ప్రాంతములో నివసిస్తున్నాము. నాన్న గారి పేరు గండి కోట రాజు. అమ్మ పేరు సుబ్బమ్మ. నా భార్య కూడా సదా పూజలు చేయు కుటుంబంలో జన్మించింది. మేము క్రీస్తును తెలిసికొనుటకు ప్రథమ కారణము మా నాన్నమ్మ కోటేశ్వరమ్మగారు వైద్య శాస్త్రము వృద్ధికాని ఆ రోజులలో బ్లడ్ క్యాన్సర్ వ్యాధి గ్రస్థురాలయింది. ఆవ్యాధిని బట్టి జనములు సరిగా దర్శించేవారు కాదు. సరిగా మాట్లాడు వారు లేక చాలా దు:ఖ పడేది. మందులు పనిచేయలేదు.

ఆ రోజుల్లో క్రీస్తును నమ్మిన విశ్వాసులు నాన్నమ్మకు నిరీక్షణ ఇచ్చి క్రీస్తును ఆశ్రయిస్తే ఆయన సకల వ్యాధులు బాగు చేయగలడని తాలిపారు. ఆ రోజుల్లో యేసన్నగారు ప్రతి గ్రామములో ప్రార్థనా కూటములు పెట్టేవారు. వారి పేరున హక్షసన్న మినిస్ట్రీస్ అని నేటికి నిర్వహిస్తున్నారు. యేసన్నగారు నాన్నమ్మగారిని చేరి క్రీస్తు సువార్త తెలిపి శక్తి గల ప్రార్థన చేయగా ఆమెకు అద్భుత స్వస్థత లభించింది. ఆ స్వస్థత చూచిన మేమంతా స్వకీయులతో సహా క్రీస్తే నిజమైన దేవుడనియు అద్భుత స్వస్థత ఇచ్చువాడని నామ్మము. క్రీస్తు ఆరాధనలు మాకు జీవితంలో అతి ప్రాముఖ్యమైనవిగా మారాయి. క్రీస్తును గురించి తెలుసుకోవాలనే ఇష్టత కలిగింది. ఆ రోజులలో విగ్రహారాధన చేయు భార్యతో వివాహమయింది. మాకు వివాహము అయి నాలుగు సంవత్సరములు గడిచినను సంతానము కలుగలేదు. నా భార్య నేను ఆమె కోరికను బట్టి చాలా కొండలెక్కి పూజలు చేసాము. మా నాన్నమ్మ ఆమెకు క్రీస్తుపట్ల విశ్వాసము  గురించి నా భార్యకు పూర్తిగా వివరించింది. కేవలము క్రీస్తును ఆశ్రయిస్తే సంతానము కలుగునని చెప్పింది. నా భార్య క్రీస్తు వలన మేలు కలుగునని నమ్మినందుకు కొన్ని వ్యతిరేకతలు ఎదుర్కొన్నాము. ఓర్పుతో సహించి ప్రార్థించగా ప్రభువు మా ప్రార్థనలనాలకించి మగ బిడ్డను మాకు దయచేశారు. గర్భఫలము యెహోవా ఇచ్చు

బహుమానమని నమ్మి చెప్పనాశక్యముగాని ఆనందము పొందాము. మొదటి సంతానాన్ని బట్టి ఆనందించుచు దేవుని ఆలయానికి వెళ్ళి ఆరాధన క్రమం పాటించుచు జీవిస్తుండగా రెండవ సారి గర్భము ధరించింది. తెనాలి ఆసుపత్రిలో చేర్పించాము. అనుకొనని రీతిగా ఆమెకు గుఱ్ఱపు వాతము వచ్చి ఫిట్స్ వలన పళ్ళు కొరుకుట ఎగిరిపడుట చూచి చాలా భయపడ్డాము. తెనాలి ఆసుపత్రివారు గుంటురు ఆసుపత్రికి తీసుకొని వెళ్ళమన్నారు. ఏడుస్తూ దేవునిని ప్రార్థిస్తూ గుంటూరు చేరాము. డాక్టర్లు అన్ని పరీక్షలు చేశారు. పరిస్థితి ప్రమాదకరముగా ఉన్నదనియు పెద్దప్రాణమును బ్రతికించుట కష్టమని చెప్పెను. నాతో ఆపరేషన్ పత్రాలపై అంగీకార సంతకం తీసుకున్నారు. మా నాన్నమ్మ క్యాన్సరు వ్యాధి బాగు చేసిన గొప్ప దేవుడు నా భార్యను బ్రతికించగలడని దృఢంగా నమ్మాను. కన్నీటితో విశ్వాసంతో ప్రార్థించాను. కృప గల దేవుడు రెండవ కాన్పులో ఆడపిల్లను బహుమానముగా ఇచ్చి తల్లిబిడ్డను బ్రతికించారు. ఇది మా కుటంబాలలో జరిగిన గొప్ప అద్భుతము. రెండు సార్లు ప్రాణాపాయం నుండి తప్పించిన దేవుడు స్తుతి పాత్రుడు. దేవునికే మహిమ కలుగును గాక. నేను కొబ్బరి బొండాల వ్యాపారము చేసేవాడిని నిజమాబాదు జిల్లాకు ఎగుమతి చేయు పనిలో ఉండేవాడిని. నాకెంతో మంది పోటిగా ఉండగా నన్ను వారి మధ్య దీవించిన నాకు మంచి లాభాలు వచ్చుటకు కృప చూపాడు. లక్షల కొద్ది డబ్బును సంపాదించే కృపను ఇచ్చి దీవించారు.

ఆ తరువాత వ్యాపారము అధికము చేయు ప్రయత్నంలో కొబ్బరి తోటలు సంపాదించి విపరీతంగా నష్టపోయాను. నా పరిస్థితి చూచి తోటి వ్యాపారస్థులు చాలా నష్టము పొందుటను బట్టి కలవర పడ్డారు కాని నేను నమ్మిన దేవుడు నన్ను విడచి పెట్టలేదు. దేవుని ప్రేమను రుచి చూచి ఎరిగినందున నీటి బాప్తిస్మము పొందాను. నా భార్య కూడా ఏకీభవించింది. కుటుంబముగా దేవుని సేవిస్తూ శ్రమలు ఎదుర్కొన్నప్పుడు యోబును జ్ఞాపకం చేసుకున్నాము. నా తల్లిదండ్రులు నా భార్య తల్లిదండ్రులు కూడా క్రీస్తే దేవుడని నమ్మి బాప్తిస్మము పొందారు. డబ్బు లేకపోయినా జీవించగలము గాని ఆరాధన లేకపోతే బ్రతుకలేము అనే స్థితికి చేరాము. ఆ తరువాత మా కుటుంబము గోపన్న పాళెము చేరాము. ఆ ప్రాంతంలో గొప్ప దేవుని ఆరాధించి మంచి వాక్యము ప్రసంగించు దేవుని ఆలయానికి ప్రభువు చేర్చారు. మమ్ములను ఆత్మీయంగా బలపరిచే జయకుమార్‌గారు ఆత్మీయ మర్మములు బోధిస్తూ ఆత్మీయ లోతులలోనికి మమ్ములనందరిని నడిపిస్తున్నారు. ఉజ్జీవకరమైన ప్రసంగాల ద్వారా శ్రేష్టమైన ఆత్మీయ ఆహారాన్ని భుజిస్తూ దేవునిలో మరింత బలపడు చున్నాము. యేసే మా బాట యేసే మా శ్వాస ఆయన మందిరమే మా జీవిత గమ్యం కాగాల పరలోకానికి చేర్చు సన్నిధిగా ఆరాధిస్తున్నాము. మా నిరీక్షణ క్రీస్తే విగ్రహాలను పూజిస్తూ నిత్యం నరకం చేరు జీవితాలను మార్చి నిత్య జీవము ఇచ్చి పరలోక వారసులను చేయుటకు మా కుటంబాన్ని ఎన్నుకున్న క్రీస్తుకు కృతజ్ఞతలు చెల్లిస్తున్నాము. నానమ్మ కేన్సరు వ్యాధి వల్ల క్రీస్తు మా జీవితాలకు అదిపతిగా మారి మమ్ములను తన చేయి పట్టి నడిపించి శాంతి గల జీవితాన్ని ఇచ్చారు. మీరు కూడా క్రీస్తును నమ్మి ఆరాధించాలనేదే నా ప్రార్థన. చదివిన వారిని రక్షించి ఆశీర్వదించును గాక. ఆమెన్

# 25. నామకార్థ క్రైస్తవురాలిగా జీవించుటకన్న లోతైన భక్తితో క్రీస్తుతో జీవించుట నేర్చుకున్నాను.

**శోభ, హైదరాబాదు**

**"దుర్దినములు రాకముందే వీటియందు నాకు సంతోషము లేదని చెప్పు సంవత్సరములు రాకముందే తేజస్సునకు సూర్యచంద్ర నక్షత్రములకు చీకటి కమ్మకముందే వాన వెలసిన తరువాత మేఘములు మరలా రాకముందే నీ బాల్యదినములందే నీ సృష్టికర్తను స్మరణకు తెచ్చుకొనుము" ప్రసంగి 12:1,2**




ప్రభువా నీ కృపచే నన్ను సరిదిద్ది పరలోక వారసురాలిననే నిరీక్షణ ఇచ్చారు. ఆశీర్వదించారు ఆపదలో ఆదుకున్నారు. నా సాక్ష్యము నీ మహిమార్థముగా నిలుపండి. ప్రభువైన యేసు నామములో ఆమేన్

ప్రియమైన విశ్వాసులకు నా వందనములు నా పేరు శోభ నా జీవితంలో క్రీస్తు ప్రముఖ స్థానములో నిలిచి నన్ను వెన్నంటి కాపాడిన కృపలను వివరించు భాగ్యము ఇచ్చిన క్రీస్తుకు స్తుతి మహిమ కలుగును గాక.

ఒక సామాన్య క్రైస్తవ కుటుంబంలో పెద్ద కుమార్తెగా జన్మించాను. నా పేరు శోభ మా నాన్న గారు వ్యాపారము చేసేవారు. అన్ని అవసరాలకు ప్రభువు పాదాలను ఆశ్రయించాలని అమ్మ కోరేది. ఒక యవ్వనస్థుల కూడికలో మరణమంటే భయం లేనివారు చేతులు పైకెత్తమని అడిగారు. నేను చేతెలెత్తాను. నీవెందుకు భయపడుట లేదని పాస్టరుగారు అడిగారు. నా పట్ల శ్రద్ధ కలిగి రక్షణ స్థిరత నాకు కావాలని తలంచి, రక్షణ, పాపక్షమాపణ, పరిశుద్ధాత్మ గురించి వివరంగా బోధించారు. నేనేమి పాపాలు చేయలేదు. బాల్యం నుండి భక్తిగా ఉన్నానని భ్రమపడ్డాను. 7వ తరగతిలో బాప్తిస్మము తీసుకొని దేవునికి దగ్గర కావాలని ఆశించాను. చిన్న దానివి కద 2 సంవత్సరాలు కనిపెట్టు అన్నారు. 120వ కీర్తనలో నా శ్రమలో నేను నీకు మొఱ్ఱపెట్టగా నీవు నాకు ఉత్తరమిచ్చావు. అన్న వాక్యం నన్ను ఆదరించింది. నాన్న బైబిలు పుస్తకాలు భక్తుల జీవిత చరిత్రలు కొని పెట్టేవారు. వి.బి.యస్‌లో భక్తసింగు గారి జీవిత చరిత్ర నాకు బహుమతిగా లభించింది. ఆయన రచనలు చాలా ఆధ్యాత్మికత లోనికి నన్ను నడిపించి ప్రతి చిన్న విషయానికి జవాబు పొందుట నేర్పించింది

భక్తసింగు గారి జీవితంలో కోటు బటన్ ఊడిపోయి కనబడనందున మోకరించి ప్రార్థించుట

చాలా వింతగా తోచింది. అతి చిన్న విషయంలో దేవుని సహాయం కోరాలని నేర్చుకున్నాను. చివరకు 10వ తరగతిలో బాప్తిస్మము తీసుకొన్న తరువాత నాకు శ్రమలు ఉండవని తలంచాను. కానీ నా స్వకీయుల నుండి నాకు శ్రమలు వచ్చాయి. బాప్తిస్మము త్వరపడి తీసుకున్నానా? అని ప్రశ్నించుకున్నాను. ఆ సమయంలో వాక్యం ద్వారా బలపర్చారు. గుండె చెదరిన వారిని బాగుచేయువాడు, వారి గాయములను కట్టువాడు కీర్తనలో 147:3 అనే మాట కొండంతా ఆదరణ ఇచ్చింది. ఇక నా జీవితంలో అందని వాటిపై ఆశించరాదనియు చెల్లని విషయాల కొరకు చింతిచరాదనియు నిర్ణయం చేసుకున్నాను. ఆయన సన్నిధి నాతో ఉంటే చాలని తెలిసికొన్నాను. ఆయన సన్నిధి నాతో ఉంటే చాలని తలంచాను.

ఇతర స్త్రీలతో కలిసి దైవసేవకు పరిచర్యకు సహాకరించుటలో చాలా ఆసక్తి చూపే దాన్ని పెద్ద వాళ్ళతో కలిసి సేవ చేయుటను బట్టి బైబిలు,భక్తి పిచ్చి పట్టిందని నిందించారు. తుఫాను వచ్చిన వేళలో కూడా ఆరాధన క్రమము పాటించేదాన్ని ముగ్గురు ఆడపిల్లలలో ఒకరి కన్నా పెండ్లి చేయాలని అమ్మ చాలా ఆశించిది. అమ్మ గుండె జబ్బు బాధతో పెండ్లి చేయుట తన బాధ్యతగా భావించింది. "అమ్మా, నీకు చదువు రాదు. నాకు వద్దంటే నీకు అర్థం కాదని నిందించాను. ఆమె చాలా దు:ఖపడి పెద్ద బాల శిక్ష రాత్రి వేళ పాఠాలు నేర్చుకొని బైబిలు చదువుట కారంభించుననని నమ్మదగిన దేవుడు అసాధ్యాలను సుసాధ్యము చేయగలడు ఆయన చేయు కార్యాలన్ని కనులకు కనబడవు మనుష్యహృదయాలకు గోచరం కాదు. ఆర్థికంగా నాన్నకు సహాయ పడాలని టీచరుగా ఉద్యోగం చేయుటకు నిర్ణయించుకున్నాను. నా జీవితంలో ప్రభావితం చేసిన వాక్యము నాకిప్పటికీ మేలు కొలుపు నిలుస్తుంది.

"దుర్దినములు రాకముందే నీ సృష్టికర్తను స్మరణకు తెచ్చుకోవాలి". ప్రసంగి 12:1

నాకివ్వబడిన ఉద్యోగములో నమ్మకముగా పని చేసి అధికారుల అభిమానం పొందాను. నేను నా విద్యార్థులకు తోటివారికి దేవుని ప్రేమ సువార్త తెలిపి కరపత్రాల నిచ్చుట కొందరు హిందువులకు నచ్చక నా గురించి వ్యతిరేకంగా అధికారికి రిపోర్టు ఇచ్చారు. అధికారి నన్ను సంజాయిషీ అడిగినపుడు

"నేను విరామ సమయంలో ఈ పని చేస్తాను అని తెలిపాను"

నేను జాగ్రత్తగా ఉండాలని తెలిపి నన్ను ఏమి బాధించలేదు. ఒక్కొక్క సమస్యలో ఒక్కొక్క ఓదార్పు, అనుభవం దేవుని ద్వారా పొందేదాన్ని.

నా తల్లి ఆరోగ్యము క్రమంగా క్షీనించసాగింది. మరణము సమీపించిందని డాక్టరు తెలిపారు. అమ్మా కావాలి ప్రభువా, మీరే కాపాడి బ్రతికించాలి అని మొట్టి పెట్టాను. నా పని భక్తి వల్ల పెళ్ళి వద్దనుకున్న సమయంలో చెల్లి పెళ్ళికి సంబంధం ఎదురైంది. నేను నా అవసరాలకై గజిటెడ్ ఆఫీసరు సంతకం కొరకు వెళ్ళగా క్రైస్తవులకు సంతకం అవసరం లేదు నేను క్రైస్తవురాలిగా నిలబడి వాళ్ళందరి కొరకు క్రైస్తవ నామమంలో నమోదు చేసాము. నా

వివాహము జరుగాలంటే క్రీస్తును రక్షకునిగా అంగీకరించిన వ్యక్తి గురించి ప్రార్థన చేశాను. నా ప్రార్థనలకు జవాబుగా సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగంలో ఉన్న వ్యక్తి రక్షణానుభవం గల వ్యక్తి భర్తగా ప్రభువు ఇచ్చారు. మంచి భర్తను, మంచి ఉద్యోగమును సుఖాలు పొందినప్పుడు ప్రతి వ్యక్తిలో నిర్లక్ష్యము చోటు చేసుకొనిన రీతిగా నాలోభక్తి తగ్గింది. వెంటనే ప్రభువు నన్ను హెచ్చరించి గద్దించారు. వాక్యం నన్ను సరిచేసింది.

''నా ప్రాణమా యెహోవాను సన్నుతించుము ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము" కీర్తన 103:1

నేను ఆయన మేలులను మరువకూడదని హెచ్చరికను స్వీకరించి నన్ను క్షమించు ప్రభువా అని ప్రాధేయపడి అడిగాను. నా యవ్వన కాలమంతా క్రీస్తును ప్రేమిస్తూ ఆయననే ప్రేమించి, సేవిస్తు మంచి విశ్వాసులతో కలిసి సువార్త సేవలో ఏకీభవించాను. కర్నూలులో ఉద్యోగం చేస్తూ మామగారి డయాలసిస్ కిడ్నీ వ్యాధి కొరకు ఆదరించాను. నా భర్త విజయవాడలో పని చేసేవారు. నాకు నా మామగారి పరిచర్య కొన్ని సమస్యలకు బాధించిననూ ఎవరితో చెప్పుకొను దానను కాదు. నా ఆదరణ కర్తయగు దేవునిని నమ్ముకొని ధైర్యంగా ఉండేదానిని. ప్రతి శ్రమలో జయ జీవితము ఇచ్చారు. ప్రభువు నా వివాహ జీవితాన్ని దీవించి నా గర్భాన్ని తెరిచారు. 8వ నెలలో శిశువు ఎదుగుదల ఆగిపోయింది. నా బాధలో దేవునికి మొఱ్ఱపెట్టాను. ఆ రోజులలో దేవునితో నడచిన హనోకు వాక్య భాగము నన్ను ఆకర్షించింది. నా బాబుకు ఆ పేరు పెట్టాలని దేవునిని కోరాను. ప్రభువు బిడ్డలైన సువర్ణ ఆంటీ, సుశీలా ఆంటీ, ఎస్తేరు ఆంటీ ద్వారా చాలా ఆదరించారు. వారంతా నాకు ధైర్యం చెప్పి "అమ్మా, శోభ నీవు చిన్న వయసులో దేవుని సువార్త పట్ల ఆసక్తిగా ఉన్నావు కద. దేవుడే నిన్ను కాపాడు శక్తిమంతుడని నమ్ముకో అన్నారు. నాకు బాబు పుట్టిన సమయంలో మా మామగారు మరణించారు. నా భర్త దూరంగా పని చేస్తూ ఉండగా నేను మా మామ గారింట్లో ఉండేదాన్ని మా మామగారు ఇంటి నుండి వెళ్ళిపోమన్నారు. వారికి నేను పరిచర్య చేసి ప్రేమ చూపినను భారమయ్యానని తృణీకరించుట బాధ కలిగించింది. ఏది జరిగినా ఆయన చిత్తంలో మేలుకై చేస్తారని నమ్మి ఇల్లు విడచి బయటకు వచ్చాను. విజయవాడ చేరాను. క్రొత్త ప్రాంతంలో సహవాసము లేదు. దగ్గరగా ఉండే మందిరానికి వెళ్ళాను. పిల్లల పరిచర్య చేయుటకు నన్ను ఆహ్వానించారు. వారానికి ఒక్కసారి సేవ చేయుటము ఆరంభించాను. తృప్తిగా జీవిస్తూ దేవుడు నాకు ఏమి ఇస్తే అది తీసుకొనుట నేర్చుకున్నాను. అమ్మ మా అందరి ఇకరకు రాత్రి వేళ ఒక్కొక్కరి తల దగ్గర ప్రార్థించుట నేర్చుకున్నాను. అదే మా జయ జీవితానికి పునాదిగా నిలిచిందని నేను కూడ అనుకరించాను. నా భర్త ఉద్యోగము చేయు స్థలములో ఆలస్యమయినపుడు రాత్రి అక్కడే నిద్రపోయేవారు. తరచుగా జ్వరం వచ్చినందున ఆసుపత్రిలో చేర్పించగా మేదడు రక్తము క్లాట్ అయిందన్నారు. నాకు దేవుని మీద చాలా కోపం వచ్చింది. వాల్యం నుండి ఎంతో నమ్మకంగా సేవించిననూ నాకీ శ్రమలు ఎందుకు బైబిలు చదవడం మానివేస్తానని

ఆలోచించి అప్రయత్నంలో ఉదయం ప్రార్థన చేసేదాన్ని. ఇంతలో హైదరాబాదు బదిలీ అయింది. హైదరాబాదులో తగిన ఆత్మీయ సహవాసము లేదు. మా ఇంటికి దగ్గరలో అమ్మాయి నన్ను దర్శించి "అక్కా, ఆత్మీయంగా బలపడుటకు గొప్ప దైవజనులు నడిపించే ఆత్మీయ సహవాసముంది వస్తావా అని అడిగింది.

సరేనని వెళ్ళాను. ప్రభువే భక్తి గల విశ్వాసుల ద్వారా మంచి విశ్వాస జీవితంలో నన్ను నిలబెట్టారు. నా భర్తకు వ్యాధి తీవ్రమయింది. నా స్వకీయులంతా చాలా దూరంలో ఉన్నారు. నా భర్త అన్న గారికి నా భర్త పరిస్థితి తెల్పి రమ్మని పిలిచాను గాని సరియైన జవాబు గాని ప్రేమ ఆదరణ లభించలేదు. కష్టసమయాల్లో దేవుని సంఘమును మాత్రమే ఆశ్రయించాలని నేర్చుకున్నాను. ఆసుపత్రికి వెళ్ళిన వేళ ఆ ద్వారము ఉన్న అభయ వాక్యాలు చదివి చాలా ఆశ్చర్యపడ్డాను. గతంలో చూడలేదు. నా కొరకు ప్రభువు వ్రాసి ధైర్యపరిచారు.

"భయపడకుము, నేను నిన్ను రక్షిస్తాను, దిగులుపడకు నేను నీకు తోడై యుంటాను" ప్రభువు నా పక్షమున ఉన్నచో నాకు విరోధి ఎవరు? అనే ధైర్యముతో దేవుడే అసాధ్యమైనది సుసాధ్యము చేయువాడని నమ్మాను. సుర్న ప్రార్థనా మందిరము ఆరాధనలలో క్రమంగా పాల్గొనుట ద్వారా దిగ జారిపోయిన ఆత్మీయ జీవితము తిరిగి ఉజ్జీవంతో నిలిచి సంఘ పరిచర్యలలో చురుకుగా పాల్గొను ఆసక్తి కలిగింది. ఎంతో ప్రశాంతంగా నా భర్త స్వస్థత పొందిన ఆనందంతో మా జీవితాలు కొనసాగే రోజుల్లో మరొక శోధన ఎదుర్కొన్నాను. సరిగ్గా 2012వ సంవత్సరములో నా కుమారుడు సాయంత్రం స్నేహితులతో సరదాగా క్రికెటు ఆడు సమయంలో ఆ బ్యాటు సరిగా వాడి లివరును తాకింది. భయంకరమైన బాధతో అరిచాడు. నేను మొదటిగా సరిగా వినిపించుకోలేదు కాని అది రెండవ సారి విన్నప్పుడు పరుగెత్తి బాబునకు చేరాను. అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. తొందరగా ఆసుపత్రికి తీసుకెళ్లాను. నా భర్త దగ్గర లేరు. బాబు బిగుసుకుపోయి ఉన్నాడు. యోబు వలె నేను చెప్పగలనా? అని తలంచాను. "యెహూవా ఇచ్చాడు" యెహూవా తీసుకొని తీసుకొని వెళ్ళడా? ఆయనకే మహిమ అని చెప్పెను. స్వస్థపరచు దేవుడున్నాడు. నా సంఘము ప్రార్థించి ఆదరించువారున్నారనే నిబ్బరంతో పాస్టరుగారికి ఫోను చేశాను. బాబు లోపలి భాగములో రక్తము కారుచున్నది. రక్తము చాలా కోల్పోయాడు గనుక రక్తము ఎక్కించాలి అన్నారు. బి ప్లస్ గ్రూపు రక్తము నాది కూడా అదే అయినను నాలో 6 గ్రాములు ఇవ్వలేని స్థితిలో వారినే సమకూర్చమని చెప్పాను. ప్రార్థించుట నా తక్షణ కర్తవ్యంగా భావించాను. నేను చాలా మంది అవసరాలలో ప్రార్థించే నాకు శ్రమ కలిగింది. అపజయాన్ని మరణాన్ని ఎదుర్కొని స్థితి వస్తే క్రీస్తు నామానికి అవమానము కల్గును కద. అని భావించాను. నా సమీపంలో కాలనీలో 59 కుటుంబాలలో రెండు కుటుంబాలు మాత్రమే క్రైస్తవులు వారిలో ఒకరు నామకార్థ క్రైస్తవులు, వీరందరికీ బాబు స్వస్థత ఆశ్చర్యం కలిగించాలని ప్రార్థించాను.

బాబు ఆల్ట్రా సౌండుకు లోనై పరీక్షకు తీసుకొని వెళ్ళు సమయంలో బాబుపై చేయి ఉంచి

కన్నీటితో భారంతో ప్రార్థించాను. ఆపరేషన్ చేయుటకు సిద్ధపడిన డాక్టరుగారు నన్ను చూడగానే నన్ను సమీపించారు.

"అమ్మా, ప్రమాదంలో ఉన్నప్పుడు మీ అమ్మగారిని చూచాను. ఇప్పుడు బాగున్నారా అని అడిగారు. బాగున్నారండి అన్నాను. లోపల బాబుకు కిడ్నీ దగ్గర రక్తము ప్రవహిస్తే వెంటనే ఆపరేషన్ ఆపేస్తామన్నారు. తల్లిదండ్రులను సంతకం చేయమన్నారు. నేను సంతకం చేయునపుడు నా తల్లికి వైద్యం చేసిన పెద్ద డాక్టరు శాస్త్రీ గారు నన్ను బాబు దగ్గర చూచి చాలా ఆశ్చర్యపడ్డారు. లివరు ఆపరేషన్ జరిగేది నా బాబుకు అని చెప్పాను. ఆపరేషన్ చేయుటకు సాద్యమగు పరిస్థితి ఏదనగా లోపల రక్త ప్రవాహము ఆగిపోవాలి. దాని కొరకు కన్నీటితో ప్రార్థన చేశాను. "ప్రభువా, అబ్రహాము లోతు గురించి బేరమాడి దేవుని దయను పొందాడు కద, నా దగ్గర 59 కుటుంబాల మధ్య ఒక అద్భుతంగా బాబును స్వస్థపరచమని కోరాను. గతంలో నా తల్లికి గుండె జబ్బు సమయంలో తివరు దగ్గర బుడగలు వచ్చి పగిలిపోయే సమయంలో శబ్ధం వచ్చేది.. దుర్వాసన కూడా కలిగేది. నేను ప్రార్థించాను. శాస్త్రి డాక్టరు గారు అమ్మ దగ్గర చేసినా శక్తివంతమైన ప్రార్థనను గమనించారు. ఆమె స్వస్థత కేవలము నా ప్రార్థన ద్వారా కలిగిందని ఒప్పుకొని ఆ దేవుడే రక్షించాడని ఒప్పుకొని సాక్ష్యమిచ్చారు. అందరి డాక్టర్లు నర్సుల ముందు నన్ను చూపించి ఈ బిడ్డతల్లి ప్రార్థన శక్తి గలది. తల్లినే రక్షించుకోగలిగింది. తన కుమారుని కూడా ఆమె దేవునిని ప్రార్థించి రక్షించుకొనునని నమ్ముతానన్నారు.

ఎన్నో పూజలు చేసే శాస్త్రి గారికి నా దగ్గర ఉన్న క్రొత్త నిబంధన గ్రంథము ఇచ్చాను. లోపల రక్తము ఆగినందున ఆపరేషన్ బాబుకు ఆపివేశామన్నారు. లివరు అతుకుటకు 3 నెలలు పడుతుందని డాక్టర్లు చెప్పారు. ఐ.సి.యు లోనే ఉంచారు. నా తల్లిదండ్రులు తోబుట్టువులు వచ్చి బాబును చూచారు. అందరి కంటె ఎక్కువ ప్రార్థనలో జీవించుచున్నానని నాకేమి హాని కలుగదని వారి దృఢ నమ్మకము పాస్టరుగారు నాకు చాలా ఆదరణ ఇస్తూ, ఎలా ప్రార్థించాలో ఎలా వాక్య ధ్యానం చేయాలో బోధించేవారు. నేను అమ్మను బలహీన స్థితిలో బలహీన స్థితిలో శ్రద్ధతో కాపాడగలిగాను. మామగారి డయాలసిస్ పరిస్థితులలో పరిచర్య చేశాను. ఇక నా బిడ్డకు ఇంట్లో చేయలేనా అని భావించాను. అందరూ సంప్రదించుచున్నారు. ఇంటిలో పరిచర్య చేగలదని డాక్టరు చెప్పిన మాటను బట్టి బాబుతో ఇల్లు చేరాను. శ్రద్ధగా కనిపెట్టి చూచుట కష్టమైనను ఒక నెల రోజులు గడిచాయి. సంఘమంతా మా కోసం ప్రార్థించారు. ఒక నెల తరువాత ఆసుపత్రిలో బాబును చూపించాము. అన్ని పరీక్షలు చేసిన తరువాత అందరు ఆశ్చర్యపడునట్లు లివరు చక్కగా అతుకబడింది. ఇది చూచి డాక్టర్లు ఆశ్చర్యపడి ఎక్సరే జూనియర్ డాక్టర్లకు చూపించి శాస్త్రిగారు మరొకసారి నా దేవుడు గొప్ప దేవుడని నా నమ్మకము చాలా విలువైనదని అందరికి తెలిపి ఆమె నమ్మిన దేవుడు నిజమైన దేవుడు. ప్రతి దినము ఆమె నమ్మకము ప్రార్థన గూర్చి ఆలోచన చేస్తాను.

క్రీస్తు గొప్ప దేవుడని తెలిసి కూడా మౌనంగా ఉన్నావా? అని చెప్పారు. నాకు ఆ డాక్టరుగారి సాక్ష్యము ఆహ్లాదాన్ని కలిగించింది దేవుడే నన్ను ప్రతి అనుభవంలో గొప్ప సాక్షిగా నిలిపి కష్టాల్లో సుఖాల్లో ఆదరించి కాపాడారు. నేటికి నన్ను చేయిపట్టి నడిపిస్తున్నారు. ఆ బాబును నేడు ఇంటరు చదువుచున్నాడు. మీరు మనస్సు పొంది బాప్తిస్మము తీసుకొని ప్రభువులో ఆనందిస్తున్నారు.

నా బిడ్డలిద్దరిని బాల్యము నుండి మంచి బైబిలు బోధించే సండే స్కూలులో ఉంచాను. వారి ఆత్మీయంగా బలపడి వారి తోటి వారి మధ్య గొప్ప సాక్షులుగా ఉన్నారు. నా భర్త నేను బిడ్డలిద్దరితో హైదరాబాదులో స్థిరపడి స్మర్న సభ్యులుగా మంచి దైవజనుడు కాపరిగా ఉండగా ఆత్మీయంగా బలము పొందుచున్నాము. నాకు ఇష్టమైన పాట ఏదనగా చీకటి నన్ను కమ్ముకొనగా దు:ఖము నాకు ఆహారము కాగా ఏకాకినై లోకములోనే కనిపెట్టుకొందును నీ రాకకై నామకార్థ జీవితములో నిర్జీవ స్థితిలో నున్న క్రైస్తవులు ఉజ్జీవము ఎట్లుండునో తెలిసికొను అవకాశాలు లేక ఉంటున్నారు. ప్రభువు నా పట్ల కృప చూపి మంచి ఆశయాలలో దైవ సేవ కొనసాగించు సంఘ క్రమము ఇచ్చారు.

నా తండ్రి మమ్ములను మరణము పాలు చేయ సిద్ధపడినపుడు దోపుడు సొమ్ముగా మా ప్రాణాలను ప్రభువు వాక్యాధారంగా నిలిపారు. చదువురాని అమ్మ పెంపకములో ప్రార్థన నేర్పారు. అమ్మకు భయంకరమైన గుండె జబ్బు సమయంలో బ్రతికించారు.

నా వివాహ జీవితంలో నా భర్త దూర ప్రాంతంలో ఉద్యోగినిగా ఉండగా మామగారి పరిచర్య, నిరాధరణలో గొప్పగా ఆదరించి కాపాడిన నా రక్షకుడి ప్రేమ మరువలేను. బాబు యాక్సిడెంటులో లివరు బాధలో ఉండగా ప్రార్థన ద్వారా కాపాడారు. అమ్మ స్వస్థత, బాబు స్వస్థత ద్వారా అన్యుడైన డాక్టరు శాస్త్రీగారు నేను నమ్మిన దేవుడు గొప్ప దేవుడు నిజమైన దేవుడని సాక్ష్య మిచ్చాడు. క్రైస్తవ జీవితం పూల పానుపు కాదు. కాని ప్రభువు కుడి చేయి పట్టుకొని నడిపించ గలరని మీరు నమ్మి ఆత్మీయంగా ఆశీర్వాదం పొందాలని నా ప్రార్థన

దేవుడు ఈ సాక్ష్యము చదివిన వారిని దీవించును గాక. ఆమెన్.

# 26. క్రీస్తే సర్వాధికారి, సజీవ దేవుడు, గొప్ప అద్భుతాలు చేయు ఆదరణకర్త.

**సునీత, హైదరాబాదు**

**"యెహోవాయే నాబలము నాగానము ఆయన నాకు రక్షణ ఆయెను. ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను" నిర్గమ 15:2**



ప్రభువుకు స్తుతి మహిమ కలుగును గాక, నా పేరు సునిత, హైదరాబాదులో నివసిస్తున్నాను. పి.ఆర్.కె రాజు గారి సంఘ సభ్యురాలిగా దేవుని ప్రేమలో సాగిపోతున్నాను. నా బాల్యాన్ని రెడ్డిపాలెంలో గడిపాను. విగ్రహారాధన చేయు కుటుంబంలో పుట్టాను. పూజలు చేస్తూ, పుణ్య క్షేత్రాలు దర్శిస్తూ కాలు గడిపే వారము. నేను 8 సంవత్సరాల వయస్సులో నా తండ్రి ప్రమాదంలో చనిపోయారు. నా తల్లి చాలా నిరాశతో ఇక దేవుడే లేడు. ఆకస్మత్తుగా నా భర్తను పోగొట్టుకున్నానని దిగులు చెందింది. ఆ విచార సమయంలో క్రీస్తు ప్రేమను పరిచయం చేస్తూ క్రీస్తును నమ్మిన మా బంధువుల ఆంటీ అమ్మకు క్రీస్తు సువార్తను గురించి తెలిపి దు:ఖితులందరికీ ఆదరణ ఇచ్చేది క్రీస్తేనని చెప్పిన సందేశం నమ్మి అమ్మ కూడా క్రీస్తును రక్షకునిగా స్వీకరించింది. నేను అక& అంతా అమ్మ నమ్మికలో నిలిచి క్రీస్తును స్వీకరించాము. బైబిలు చదువు కొనుట ప్రార్థించుట మానలేదు గాని ప్రార్థనా మందిరానికి చాలా అరుదుగా వెళ్ళేవారము. దేవుడు నన్ను ప్రేమించి కనుపాపగా కాపాడేవాడు. నాన్న లేరు గనుక బాగా చదివి మంచి ఉద్యోగము చేసి బాగా సంపాదించి కుటుంబాన్ని ఆదుకోవాలనే కోరిక దృఢంగా కల్గి యుండేదాన్ని. నాకు ఇది సాధ్యమవుతుందా అని దిగులుపడేదాన్ని. కాని దేవునియందు భయభక్తులు కలిగి యుండుట జ్ఞానమునకు మూలము గనుక ఆ వాగ్ధానము నా యందు నెరవేరింది.

ఇంటరులో చాలా మంచి మార్కులు వచ్చాయి. యం.సెట్‌లో మంచి ర్యాంకు పొందాను. నేను నమ్మిన దేవుని సహాయము నా పట్ల ఉంది. ఇంజనీరింగులో చేరాను. ఇక్కడ ఘన విజయం సాధించగా క్యాంపస్ ఇంటర్యూ వల్ల మంచి ఉద్యోగాన్ని పొందాను. మా అక్కకు తక్కువ కట్నంతో పెండ్లి చేసింది. నేను ప్రభువు దయ వల్ల మంచి ప్రసంగాలు వింటు ఆరాధన చేయగల్గిన అనుభవం పి.ఆర్.కె రాజుగారి సంఘమునకు క్రమంగా వెళ్ళుచు చాలా ఆత్మీయంగా మేలు పొందాను. రక్షణ సిర్థత కలిగింది. క్రీస్తును ప్రేమించే విశ్వాసుల

సహవాసంలో అనేక మేలులు పొందాను. గొప్ప రక్షణను ఉచితంగా అందుకొను భాగ్యముకై చాలా స్తుతించి దేవునికి నిండు కృతజ్ఞతలు ప్రతి దినము చెల్లిస్తూ బైబిలో వాగ్ధానాలు నావి అని నమ్మాను.

ప్రతి క్షణం ప్రతి అవసరంలో దేవుడు నాతో ఉండేవాడని స్థిరతలో నా జీవితాన్ని కొనసాగించే రోజులలో నా వివాహము నిశ్చయమైనది. నా భర్తతో ముందుగా క్రైస్తవ వివాహం కొరకు ఒప్పించాను. పరిశుద్ధ వివాహం నా కులస్థులు ఆశ్చర్యపడు రీతిగా ప్రభువు జరిగించారు. ప్రభువు నా గర్భాన్ని తెరిచాడు. నాకు 6వ నెలలో గర్భస్థ శిశువుకు కిడ్నిలలో లోపం ఉందని తెలిపారు. సంఘమంతా భారంతో ప్రార్థన చేశారు. నేను కూడా అద్భుతం చేయమని కన్నిటితో ప్రార్థించాను. ప్రభువు నా ప్రార్థనలకు జవాబుగా మంచి ఆరోగ్యంలో బాబును ప్రసాదించారు.

మొఱ్ఱ పెట్టుము నీకుత్తరమిచ్చెదను కీర్తన 91:15 అని వాగ్ధానమిచ్చిన దేవుడు శ్రమలో తోడుగా ఉండి కన్నీరు తుడచి ఆదరించి విశ్వాసంలో స్థిరపరిచారు.

నా జీవితంలో రక్షణానుభవం తరువాత నీటి బాప్తిస్మము ద్వారా పరిశుద్ధాత్మ ఉనికిని అనుభవించాను. పరలోకములో నాకు స్థానమిచ్చి సంతోష పెట్టుటకు ఇష్టపడు నా దేవుడు సదా కాలము నాతో ఉంటాడని అర్థమయింది ప్రతి జీవికి క్రీస్తే మార్గము సత్యము జీవమని తెలిసికోవాలనే తపనలో సంఘములో అందరు చేయు సంఘ ప్రార్థనలో ఏకీభవిస్తాను. ప్రతి బోధలో సంఘ కాపరి తెలిపే అద్భుతమైన సందేశాలన్నీ మరువక నా హృదయంలో భద్రపరచుకొనుట నా కర్తవ్యంగా విశ్వాస జీవితంలో నేర్చుకున్నాను. బైబిలులో మోషే జీవితము అబ్రహాము, యాకోబు, దానియేలు, రూతు ఎస్తేరు, పౌలు పేతురు జీవితాలలో వారి ఔనత్యాన్ని వివరించి బోధించు పాఠాలు నేర్చుకొన్నాను.

నా జీవితంలో ఇష్టమైన పాట "యెహోవా నా బలమా యథార్థమైనది నీ మార్గం
పరిపూర్ణమైనది నీమార్గం".

బాల్యంలో విగ్రహాలను పూజిస్తూ అమ్మ నాన్నల ప్రేమతో సాగిపోయే నా జీవితంలో నాన్న అకస్మిక మరణము మమ్ములను కృంగ చేయగా ఆ సమయంలో మమ్ములను దృష్టించి చూచిన దేవుడు క్రీస్తును నమ్మిన భక్తులలో చేసిన పరిచయం వలన మా జీవితం మారిపోయింది. నా జీవితాశయం క్రీస్తును వెంబడించుట అని అర్థమైంది. ఎన్నిక లేని నాకు జ్ఞానమిచ్చి ఇంజనీరింగు చదివే అర్హతనిచ్చి ఆశీర్వదించిన ప్రభువుకు నేనేట్లు కృతజ్ఞతలు చెల్లించగలను. నా రక్షణ పాత్రను చేభూని అర్పించు కృతజ్ఞత స్తుతుల ద్వారా నా ఋణాన్ని తీర్చుకొనగలను. నా ప్రభువు చూపు ప్రేమ సంఘ ఆరాధన ద్వారా అద్భుతంగా మమ్ములను ఆత్మీయతలో నడిపించు మా సంఘ కాపరి గారిని బట్టి దేవునికి వందనాలు చెల్లిస్తున్నాను. నా జీవితంలో దేవుని ప్రేమను తెలిసికోగలిగాను గనుక చదువుచున్న మీరు కూడా యేసును వెంబడించాలని నా ప్రార్థన. ఆమెన్

# 27. పలు విధములగు దుర్వ్యాసనాల వలన అన్ని కోల్పోయిన నన్ను క్రీస్తు కాపాడారు

**రెవ. డా. నాయని వెంకటేశ్వర్లు / అబ్రహాము గారు**

"శ్రమలో నేనతనికి తోడై యుండెదను, అతని విడిపించి గొప్ప చేసెదను".
కీర్తన 91:15



ప్రభువు నామములో మీకు వందనములు!

నా పేరు నాయని వెంకటేశ్వర్లు / అబ్రహాము. నా భార్య పేరు లక్ష్మి. నాకు ఐదు మంది సంతానములో నలుగురు ఆడపిల్లలు, ఒక అబ్బాయి కలిగారు. నాది వాయిదా వ్యాపారము 20 మంది పనివారు ఉండేవారు. విగ్రహాలు పూజించే హిందూ కుటుంబంలో జన్మించాను. నేను దేవతల అనుగ్రహంతో పుట్టానని నా తల్లిదండ్రులు చెప్పేవారు. నా జీవితంలో త్రాగుడు, గుట్కాలు, పర స్త్రీ వ్యామోహము ఇట్టి దురలవాట్లన్నీ కలిగి ఉండి చాలా పతనమయ్యాను. నా ఆస్తి అంతా పోగొట్టుకున్నాను. చాలా సార్లు యాక్సిడెంటు ప్రమాదాల నుండి తప్పించబడినాను. అప్పులు చేసి తీర్చక మోసం చేశాను. మాకు 18 ఎకరాల ఆస్తి పొలం ఉండగా తమ్ముడికి నికు పంచుకోవాలని అడుగగా నా చెడు వ్యసనాలను బట్టి పాడు చేస్తానన్న బాధతో తమ్ముడికి అప్పగించి నా అప్పును చూపించారు. ఇది 2001లో జరిగింది. 2002లో కడెం అనే ఊరు చేరి నా పెద్ద కుమార్తె 15 సంవత్సరాల వయసులో అక్క కుమారునితో వివాహము చేశాను. ప్రమాద వశాత్తు మా అక్క క్యాన్సరుతో మరణించింది. నా కుమార్తె సంతానము ఇద్దరు ఒకరి తరువాత ఒకరు అనుకోని రీతిగా మరణించారు. ఒంటరిగా నా ఇల్లు చేరింది. చిన్నమ్మాయి పెండ్లి సమయానికి తమ్ముడి ద్వారా సొమ్ము పొంది పెండ్లి చేశాను. కొంత సొమ్ము సి.యం.డి కంపెనీలో దాచాను. అది కూడ మూత పడింది. చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాను. త్రాగుడు మానలేదు నా కుమారుడు ఒక్కడు 24 గంటలు నొప్పితో ప్రమాద స్థితి ఎదుర్కొనగా మా బావ బ్రతికించాడు. సి.డి.యం కంపనీ ఆఫీసరు జైలు పాలై తిరిగి రాగానే నేను సహాయం చేసిన కృతజ్ఞతకు నన్ను ఒక కంపెనీలో డైరెక్టరుగా ఉంచాడు. 15 వేల రూపాయల జీతము ఇప్పించాడు. శ్రీరాం నగర్ కాలనీ కొండాపూర్‌లో క్రొత్త జీవితం ఆరంభించాను. ఆఫీసరు ఎవో లెక్కలు చెప్పి మోసం చేసి నన్ను చాలా అసహాయునిడి చేశాడు. వస్తువులన్నీ అమ్ముకొని అద్దె కట్టేవాడిని. త్రాగడానికి డబ్బులులేవు. చనిపోదామని తలంచాను. బిడ్డలను పెంచలేని స్థితి కఠిన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొనలేక ఏడుస్తూ చీకటిలో నడుస్తూ నా జీవితం పై నాకు అసహ్యం కలిగింది. నా తమ్ముడు నా బిడ్డలను పోషిస్తాడని చివరి ఆశ ఉండేది గతంలో గొప్ప స్థితిలో ఉన్నప్పుడు

అనేకులను పోషించాను కానీ ఇప్పుడు దిక్కు లేని స్థితికి చేరాను. నా జీవితంలో గొప్ప మలుపు ఎదుర్కొన్నాను. ఎదురుగా మూడు అంతస్తుల భవనంపై పెద్ద సిలువ కనిపించింది. ఆ రాత్రి వెళలో ఎర్రని లైట్సుతో అమర్చబడి దేదిప్యమానంగా గొప్ప వెలుగుతో నా వైపు చూస్తున్న భావన కలిగింది. సిలువలో క్రీస్తు నా వైపు చూస్తు కాంతిలో నిలిచారు. గతంలో ఎప్పుడు చూడలేదు. నన్ను దగ్గరకు పిలుస్తున్న భావంతో మెల్లగా నడుస్తూ వెళ్ళగా సరిగ్గా మా ఇల్లు చేరాను. పిల్లలు పోతున్నారు. నేను వెళ్ళగానే పిల్లలు లేచి పడిపోయిన నన్ను లోనికి తీసుకొని వెళ్ళారంటా? చనిపోవుటకు సిద్ధపడిన నన్ను ఆ సిలువ బ్రతికించింది. ఉదయాన్నే చూడగానే ఆ సిలువ ఎదురింట్లో కనిపించింది. ఆ సిలువ ఉన్న ఇంటి నుండి క్రీస్తుని ఆరాధిస్తున్న పాటలు వినిపించాయి. అది ఆదివారము ఎందుకో సిద్ధపడి వెళ్ళాలనుకున్నాను. దేవుని వాక్యం విన్నాను. ఆ క్రీస్తు ప్రభుని సన్నిధిలో నా పాప స్థితి నాకు బాగా అర్థమయింది. నాకెందరో స్వకీయులు ఉన్ననూ నా బాధలలో ఎవరు నన్ను ఆదుకోలేదు. మరణించుటకు సిద్ధపడి నన్ను ఆ క్రీస్తు రక్షించారు. క్రీస్తు ఎవరు? ఎందుకు ఈ లోకానికి వచ్చాడు? విషయాలు తెలిసికొన్నాను. అంతే కాదు నాలాటి పాపి కొరకు భయంకర సిలువ బాధను భరించాడని నిజాన్ని అర్థము చేసుకున్నాను. నాలాంటి పాపిని రక్షించాలంటే పాపం లేని క్రీస్తు అవసరమని నాకు పాస్టరుగారీ బోధ వలన అర్థమయింది. నా పాపాల కొరకు రక్తఉ చిందించి ప్రాణం పెట్టిన యేసు క్రీస్తు సత్యం అని తెలుసుకున్నాను.

నా దురలవాట్లు మానుటకు శక్తి గల క్రీస్తు నా పట్ల సహాయము చేయునని నమ్మాను. పాస్టరు గారికి నా జీవితం గురించి వివరించి సలహా కోరినాను.

“జీవం గల దేవుడు ప్రభువైన యేసు క్రీస్తును నమ్మండి, నమ్మకంగా వెంబడించండి. ఆ క్రీస్తు మన పాపాలు క్షమించి మన అపరాధలను మన్నించి పరలోక నిరీక్షణను అనుగ్రహించును. ఆయన మన నిత్య అవసరాలు తీర్చును. సమస్యలు పరిస్కరించి బలహీనతలు మన్నించి మీకు, మీ కుటుంబానికి నూతన జీవితాన్ని ప్రసాదిస్తాడు నమ్మండి” అని తెలిపాడు. అంతేకాదు కష్టాలు, కన్నీళ్ళు, తిరస్కారాలు, వేదనలు కరువులు, అశాంతి, అభద్రత, అన్ని మిళితమైన ఈ లోకంలో ఏదీ శాశ్వతం కాదు. కానీ మరణించిన తరువాత శాశ్వత నెమ్మది సమాధానం నిత్య సంతోషము కన్నీళ్ళు లేని పరలోక నివాసము గురించి పాస్టరు గారు వివరించారు. అక్షయమైన పరలోకం కావాలని ఆశించాను. యేసుతో నా జీవితము ఊహించుకొని చాలా ఆనందించాను. నేను యేసును రక్షకునిగా స్వీకరించి పరమానంద భరితుడనయ్యాను.

యేసయ్యను చేరి నా పాపాలు ఒప్పుకొని రక్షణానుభవం పొందానని నా బిడ్డలతో చెప్పాను. నా పెద్ద కూతురు నన్ను గద్దించింది.

“నాన్న యేసయ్యా గొప్ప దేవుడంటే పరిశుద్ధుడు కద! ఆయనను వెంబడించాలి అంటే నీవు కూడా ప్రశాంతంగా ఉండాలి కానీ, నీలో అన్ని దుర్వసనాలు

ఉన్నాయి. నీవు యేసయ్యాతో ఉండలేవు" అన్నది. నా భార్య ఊరు వెళ్ళి తిరిగి వచ్చి నా నమ్మకమును గూర్చి వినగానే నా భార్య నాతో ఏకీభవిస్తూ ప్రార్ధనా మందిరానికి వస్తానని తెలిపింది. క్రీస్తును నమ్మినచో చాలు. ఉచితంగా రక్షణ భాగ్యము లభిస్తుంది. ఎంత గొప్ప భాగ్యము, నేనెంతో భాగ్యవంతుడను. నశించి పోయిన నన్ను వెదకి రక్షించిన నా రక్షకుడు స్తుతి పాత్రుడు. ఎన్నో వేల వందనాలు ప్రభూ అని కృతజ్ఞత తెల్పాను. ఆ రోజులలో ఇల్లు అద్దె కట్టవలసి వచ్చింది. నా దగ్గర డబ్బులు లేవు.

గతంలో వలె భయము నిరుత్సాహము రాలేదు. నేను నమ్మిన దేవుడు నాకు సహాయపడగలడని నమ్మాను. ఇల్లు ఖాళీ చేసి చిన్న ఇల్లు తీసుకొందామని తలంచి 500 రూపాయలు అడ్వాన్సు ఇచ్చి చేరాము. రెండు నెలల అడ్వాన్సు 8, 500 కట్టాలి. మా పరిస్థితి గమనించి డబ్బులకు ఒత్తిడి చేయక కనికరించిన ఇంటి గలవారు. చూపిన దయ కేవలము దేవుని వలననే కలిగినదని నమ్మాను. అదే రోజులలో మాతో అద్దెకున్నదని నమ్మాము. అదే రోజులలో మాతో అద్దెకు ఉన్న స్త్రీ నా భార్యకు మాతో అద్దెకు ఉన్న స్త్రీ నా భార్యకు మంచి పని చూపింది. ఇంటి పని ఉద్యోగములో 4, 800 జీతము నన్ను శ్రమ పడాలి. అయినను సిద్ధపడి అంగీకరించింది. భారమైన పనిని చాలా శ్రద్ధతో ఓప్పిగా చేయగలిగింది. మా సత్ప్రవర్తన గమనించిన ఇంటి ఓనరు కుటుంబముతో పాటు తోటి వారంతా కరుణతో చూచేవారు. మొదటి నెల జీతము నా భార్య తెచ్చి అద్దె ఇచ్చినను 1000 రూ అదనముగా ఖర్చులకు మిగిలాయి. ప్రభువు దయ చూపారు. మేము క్రీస్తును వెంబడిస్తూ ప్రేమిస్తూ క్రమంగా చర్చికి వెళ్ళుట కొనసాగించాము. మా అందరికీ బైబిళ్ళు బహుమతిగా ఇచ్చారు. మేము 600 రూపాయలు చెల్లించాము. మా బిడ్డలు శివశంకర్, శ్రీలక్ష్మి కృష్ణ వేణి వీరు కూడ మా నమ్మకాన్ని అంగీకరించి చర్చికి వచ్చి ఆరాధించుచున్నారు. పెద్దమ్మాయి మాత్రము ఒంటరి జీవితములో కష్టాలు ఎదురైనందున చర్చిని ఆశ్రయించుటకు ఆలస్యం చేసిననూ ఆ క్రీస్తు విలువను శక్తిని తెలిసికొని మాతో చర్చికి వచ్చుట మమ్ము లను ఆనందపర్చింది. నాకున్న ఏకైక కుమారుడు చిన్న ఉద్యోగమైనను చేయుట ద్వారా మాకు ఆర్థికంగా సహాయము చేయాలని ఆశించాడు. పెద్దమ్మాయి విజయ కూడా 6 వేల రూపాయలు సంపాదించేది, కూరగాయలు కొనుటకు డబ్బులుండేవి కాదు, నేను చర్చికి వెళ్ళినను చాలా కాలము నా అలవాట్లు మారలేదు.

ఒక ఆదివారము నా పాత అలవాట్లతో చర్చికి వెళ్లినపుడు పాస్టరు గారు నా పాపాల గురించి ఒప్పుకోవాలని నొక్కి వక్కాణించుట ద్వారా నాలో చాలా పశ్చాత్తాపం కలిగింది. ప్రతి రోజు అందరు బయటకు వెళ్ళిన సమయంలో బిగ్గరగా ఏడుస్తూ నా త్రాగుడు వ్యసనం వదలిపెట్టాలని దు:ఖపడి ఏడ్చేవాడిని. మరొక సారి నాకు స్థిరమైన రక్షణ స్థిరత కలిగింది. మోసగాడినైన నన్ను త్రాగుబోతుగా, వ్యభిచారిగా చేసిన పాపాలన్నీ తీసివేసి జయము ఇచ్చాడు. 12-1-2010 రోజున ప్రభువు కనికరించి సంపూర్ణంగా నూతన వ్యక్తిగా సాక్ష్యమిచ్చు విశ్వాసిగా

మార్చారు.

అదే నెల 19వ తేదిన బాప్తిస్మము తీసుకున్నాను. నా పేరు వెంకటేశ్వర్లు నుండి అబ్రహాముగా మార్చబడింది. నా భార్య పేరు శారాగా మార్చారు. అప్పటి నుండి పరిశు ద్ధాత్మ మాతో ఉండి చాలా ధైర్యముగా జీవించు కృపను ఇచ్చాడు. అనేక స్థలాలలో సాక్ష్యమిచ్చు ధన్యత ఇచ్చారు. సి.యం.డి. సంస్థలో చాలా కాలము ఉద్యోగము చేసి జమ చేయగా మోసం చేశారు. ఆ తరువాత ఆ డబ్బు తిరిగి జమ చేస్తామని చెప్పి 3 నెలలు మభ్య పెట్టారు. చివరకు ప్రభువు లాయరుగారికి మంచి మనస్సు కలిగించి నాకు లక్ష రూపాయలు అనుకొనని రీతిగా ఇప్పించారు. ఇది క్రీస్తును నమ్మిన తరువాత పొందిన అద్భుతము. నాకు హైడ్రో సెల్ ఆపరేషను జరిగింది. ఆ సమయంలో నా వ్యసనాలను బట్టి క్యాన్సరు, ఏయిడ్స్, షుగరు, బి.పి. పరీక్షలన్నీ చేయాలని చెప్పారు, నా భార్య బిడ్డలు కన్నీటితో ప్రార్థన చేశారు. నేను కూడా నా పాపములు క్షమించిన ప్రభువు నా రోగములన్నీ స్వస్థపరచును అనే విశ్వాసము, ధైర్యముతో ప్రార్థన చేయగా నార్మలు రిపోర్టు వచ్చింది. దేవుని స్తుతించాను. కుటుంబ ప్రార్థన ఆరంభించి నేను నా ఇంటివారు యెహోవాను సేవించెదము అని నిర్ణయించుకున్నాము. నా కుమారుడు, కుమార్తె కూడా బాప్తిస్మము తీసుకున్నారు. నా కుమార్తె సండే స్కూలు పరిచర్యలో పాల్గొని దేవునిని మహిమపరచుచున్నది. నా గత జీవితమంతా భయంకర పాపాలలో నిగి కుమిలి కృషించిన స్థితిలో దేవుని సిలువ ద్వారా ఆయన పాదములనాశ్రయించాను.

రక్షణ స్థిరత ద్వారా నేను నా కుటుంబము క్రీస్తులో సమృద్ధిని పొంది స్వంత ఇల్లు, రెండు బైకులు, ఒక కారు, సొంత బిజినెస్‌లలో మేలులతో జీవిస్తూ దేవునిని ఘనపర్చుచున్నాను. దేవుని గూర్చిన జ్ఞానం పొందాలని బి.టి.హెచ్, యం.టి.హెచ్, పి.హెచ్.డి కోర్సులు చదువు ధన్యత ప్రభువు ఇచ్చి ఆయన సేవలో వాడుకొనుచున్నారు. ఈ సాక్ష్యము చదువుచున్న మీకు దేవుని దీవెనలు లభించును గాక. ఆమెన్.

# 28. దర్శనము ద్వారా క్రీస్తు పాదాలను అనుసరించుట నా ప్రభువు నేర్పారు.

**దివ్య, హైదరాబాద్**

"నీ దేవుడైన యెహోవా నీమధ్య ఉన్నాడు ఆయన శక్తిమంతుడు ఆయన మిమ్మును రక్షించును". జెఫన్యా 3:17



ప్రభువు నామములో మీకు వందనములు!

నా సాక్ష్యాన్ని మీకందించుటకు భాగ్యము ఇచ్చిన నా రక్షకునికి సదా స్తుతి కలుగును గాక.

నా పేరు దివ్య నా తల్లిదండ్రుల భక్తిగల పెంపకంలో పెరిగాను. నాన్న పాస్టరుగారు అమ్మ సేవలో సహాయం చేస్తూ అందరి యోగ క్షేమాలు విచారిస్తూ చాలా బిజీగా ఉండేది. మేము ఏడు మంది సంతానము. నేను రెండవ సంతానముగా జన్మించాను. అందరికి మంచి విద్యను అందించి శ్రద్ధ తీసుకున్న తల్లిదండ్రుల పట్ల గౌరవము గానీ అమ్మ నాకు ఎక్కువగా సమయం కెటాయించలేదని బెంగగా ఉండేది. ఆ దిగులు చాలా కాలము నాలో నిలిచి పోయింది. అమ్మ ప్రేమను బాగా కోరుకునేదాన్ని అమ్మ, నాన్నల జీవితాన్ని చూచిన తరువాత సేవ చేయాలంటే నాకు ఇష్టం ఉండేది కాదు. నా డిగ్రీ పూర్తికాక ముందే నా వివాహ ప్రయత్నాలు జరిగాయి. భక్తితో జీవించేదాన్ని. నా వివాహ నిర్ణయములో ఒక అద్భుతము కొనసాగింది. నా జీవితంలో ఈ ఘట్టము అనేక యువతి యువకులకు ఆదర్శం కాగలదు. నా భాగస్వామిని గురించి చాలా ప్రార్థన చేశాను. నేను డిగ్రీ చివరి సంవత్సరము చదువుతుండగా దేవుని చిత్తంలో జీవించాలనే ఆశతో ఉండగా టీ.వి.లో శ్రావ్యంగా పాటలు పాడుతలాంతును బట్టి విదేశంలో నుండి కూడ అనగా జర్మనీ, అమెరికా, లండను నుండి నన్ను వివాహము చేసుకొనదలచి సంప్రదించేవారు. ముక్కు ముఖం తెలియని వారిని ఎలా వివాహం చేసుకోవాలి. అందుకే నన్ను ఇష్టపడిన వారిని వివాహం చేసుకోవాలని ఆశించి చాలా ప్రార్థించాను. నేను పరీక్షలు వ్రాయు సమయంలో ఒక సంబంధము వచ్చింది. మధ్యాహ్నం 1 గంటకు నన్ను చూడటానికి పెళ్ళి సంబంధం వారు వస్తారని త్వరగా కాలేజి నుండి రావాలని అమ్మ చెప్పింది. నేను ఆలస్యంగా 4 గంటలకు ఇల్లు చేరాను. నాకు సంబంధంకు వచ్చిన వ్యక్తి లండనులో ఉన్నారని వాళ్ళ అమ్మ వచ్చింది. కాబోవు అత్త గారికి నేను చాలా నచ్చనంటా నాకు 19

సంవత్సరాలు దాటి 20 సంవత్సరాలు ఉన్నను నాకాబోయే భర్తకు ఉన్న కోరిక ఏమనగా రాబోవు భార్య వయసు 22 సంవత్సరములుండాలి. యం.బి.ఎ చదివి విశాల హృదయం కలిగి ఉండాలి. నన్ను చూచి ఇష్టపడిన కాబోయే అత్తగారు నా కోసము వయసు, చదువు గురించి కొడుకుకు అబద్దము చెప్పింది. నా వివాహనికి సిద్దపాట్లు రెడీ అవుతున్నవి వాళ్ళంతా స్థిరపరచుకొని పెండ్లి సన్నాహాలు ప్లాన్ చేయుటకు బంధు వర్గముతో వస్తామని చెప్పారు. మా నాన్నకు దర్శనంలో ఈ సంబంధం చూపారట. పేరుతో సహా తెలిపారట అక్కకు నెల క్రితమే వివాహము జరిగింది. వెంటనే నా కొరకు అన్ని సంసిద్ధము కావాలి కద! నేను 7 రోజులుగా ప్రార్థనలో గడపాలని చాలా ప్రత్యేకంగా దేవుని చిత్తం తెలిసికోవాలని ఆశించాను. సరిగ్గా 7వ రోజువొకరు తలుపు తట్టి నీ కోసమే వచ్చామని చెప్పాలి. అది నేను కోరుకున్న మనవి. నీ చిత్తంలో జరిగించండి ప్రభువా అని వేడాను. నాకయితే దిగులు బెంగగా ఉండేది. ఎందుకనగా అమ్మ నాన్నలను వదలి వివాహము అయిన తరువాత ముక్కు ముఖం తెలియని వ్యక్తితో జీవించాలని ఆలోచించాను. అమ్మతో కూడ నా మనవి చెప్పాను. ఆ రోజు 4 గంటలకే వస్తాము కనీసం 30 మందిమి వస్తాము అన్నారు. నేను అమ్మా చెల్లి అందరము కనిపెట్టగా 4 గంటలకు రాలేదు. 7 గంటలకు వస్తారని చీర కట్టుకొని ఉన్నాను. ఆ రోజు రాత్రి 11 గంటల వరకు రాలేదు.

నేను ఉపవాసమున్న రోజు రాత్రి 12 గంటల కానున్నది. అపుడు పెండ్లివారు వచ్చారని చెల్లి చెప్పగా విప్పిన చీర మళ్ళి కట్టుకొని సిద్ధమయ్యాను. వివాహము స్థిరమైంది. సరిగ్గా దేవుని చిత్తం లేకపోతే వివాహములో నిందలు బాధలు వస్తాయి. ఒకమ్మాయి నా ప్రార్థన కొరకు వచ్చి చెప్పిన విషయమేమనగా భర్త చాలా మోసగాడనియు, వివాహానికి పనికి రానివాడు, తెలియక డబ్బుగలవాడని వాక్యం ద్వారా మంచిదేనని భ్రమ పడి సరిగా ప్రార్థన లేక వివాహము చేసుకున్న తరువాత విడాకులు తీసుకొని నానా శ్రమలు పెట్టి కొట్టి బాధించగా ఎడమకన్ను చూపు పోయింది. నా జీవితంలో శ్రమలు లేవని కాదు. నాకు వివాహము తర్వాత 3 సంవత్సరాలు గడిచినను గర్భఫలము లేనందున చాలా విమర్శలు ఎదుర్కొన్నాను. నాకు బిడ్డలు లేరని నా అత్తగారు విమర్శలకు చాలా బాధ పడ్డాను. డాక్టరు ఇచ్చే మందులు నా శరీరానికి పడేవి కాదు. అప్పట్లో నేను డెల్ కంపెనిలో ఉద్యోగం చేసేదాన్ని. దేవునికి మొర్ర పెట్టి ఏడ్చేదాన్ని ఆ రోజులలో అత్తగారితో పని చేయు ఒక ఆంటీకి భక్తిగల పని మనిషి ఉండేది. ప్రభువు అంత్య దినాలలో ఆత్మను అందరి మీదకు పంపుతానన్నారు. చిన్నలు పెద్దలు పనివారు అందరికీ ప్రవచనాలు, కలలు, దర్శనాలు వస్తాయని తెలిసిన సత్యమే. నాకు ఆమె తెలియదు. నాకు ఫోను చేసి ప్రవచానాత్మకంగా మాట్లాడింది.

“అమ్మా, దివ్య ప్రభువు నీకొకటి చెప్పమన్నారు, అనేక జనములకు తల్లిని చేయనున్నారు దేవుడు నిన్ను సేవ కొరకు వాడుకుంటారని చెప్పారు”. అయితే నాకిపుడు పిల్లలు లేరు. నాకు పుట్టగలరా? ఆమె నవ్వుతూ, అనేకులకు తల్లివి అనగా నీ బిడ్డలకు కూడా తల్లివిగా ఉ

ంటావు. నీకు స్వంత బిడ్డలు ఉంటారు. నీవు జాయిస్ మేయర్ వలె దేవుని సేవలో వాడబడుతావు. నాకు జాయిస్ మేయర్ అంటే తెలియదు. పాస్టరుగారు కూడా అదే రకంగా సేవ చేస్తానని చెప్పారు. ఇంతలో డాక్టరు గారు నా గర్భము గురించి చెప్పుచూ నీకు మేలో ఐ.వి. ఇంజక్షను ఇప్పించి, ప్రసూతి కొరకు ప్రయత్నిస్తాను అన్నారు. ఒక్క నెల ఎప్రిల్‌లో ఏ మందు తీసుకొనకుండ ఉన్న రోజులలో నాకు గర్భము వస్తే దేవునికి మహిమ కలుగును అని అదే నెలలో నాకు గర్భం రావాలని ప్రార్ధించాను. గొడ్రాలిని అనే నింద రాకూడదని ఆశించి ప్రార్థించిన నా ప్రార్థన దేవుడు విని అదే నెలలో గర్భం నిలబడింది. ఆ రోజులలో దేవునికి కృతజ్ఞతతో "నీ సన్నిధి" అనే పాటను వ్రాసాను. దేవుడు నన్ను వాడుకొనుటకు ఇష్టపడుచున్నాడని అర్థమయింది. గతంలో నా భర్త కూడ పిల్లలు కావాలని దు:ఖ పడుట అత్తగారి మాటలు ఇవన్నీ తప్పించిన క్రీస్తు నా గొప్ప ఆదర్శవంతమైన దేవునిగా వెంబడిస్తూ పిల్లల పెంపకము రిటైర్‌మెంటు ఇవన్నీ దేవుని చిత్తంలోనే బ్రతకాలి. మనము గర్భములో పిండంగా ఉన్నప్పుడే ఆయన కన్నులు మనల్ని చూస్తాయి. ప్రభువు నాకు చాలా సన్నిహితంగా, స్వరంతో దర్శనాలతో మాట్లాడుచూ ఆనందం కలిగించేవారు. పాప పుట్టింది. సరిగ్గా 2010వ సంవత్సరము అక్టోబరు 19వ తేదిన నాతో సూటిగా ప్రార్థనలో నా స్వకీయులందరి గురించి అత్తగారి గురించి కూడ వివరంగా చెప్పి అమ్మా, నేను నిన్ను సేవ కొరకు వాడుకొనబోవుచున్నాని తెల్పి నన్ను తన పరిశుద్ధాత్మ శక్తితో అభిషేకించారు. ఆ రోజు మొదటిగా నాలో క్రొత్త స్వభావము, క్రొత్త తలంపులు ఆశయాలన్నీ మారిపోయాయి. ఆ రోజు గొప్ప దర్శనాన్ని కూడా చూచాను. అది ఎతైన కొండ ప్రాంతము తెల్లని అంగీ వేసుకొని క్రీస్తు దు:ఖంతో కనిపించారు. చాలా కలవరంగా కనిపించారు. ఆయనను చూచిన వారెవరికైన దు:ఖము కలవరము తప్పదు. అన్నట్లు క్రీస్తు కనిపించగా ఆయన పాదాలపై పడ్డాను. "ప్రభువా, ఎందుకిలా దు:ఖిస్తున్నారు అని ప్రశ్నించాను" ప్రభువు తన చూపుడు వేలు పైకొండపైకి చూపించగా చీమల వలె బారులు తీరి ప్రజలు లోయలో పడి నశించి పోతున్నారు. అంతగా నష్టపడిన నరకానికి వెళ్ళు ప్రజలను చూస్తూ ప్రభువు చాలా విచారిస్తున్నారని తెలిసికొన్నాను.

**"నా తండ్రి ఇంట అనేక నివాసములు కలవు లేని యెడల మీతో చెప్పుదును నేను స్థలము సిద్ధపరచ వెళ్ళుచున్నాను" యోహాను 14:2**

నా ఇంటిలో అనేక నివాసాలు వారికై సిద్ధపరచుచుండగా వారు స్వంత లోకాశలతో నలిగి పరలోకం దూరము చేసుకుంటున్నారు. ఆ క్షణం నుండి సువార్త పట్ల ప్రత్యేక శ్రద్ధతో ప్రతిచోట క్రీస్తుకు సాక్షిగా ఉంటూ వాక్య పరిచర్య ఆరంభించగా ప్రభువు తన ఆత్మ ద్వార విలువైన మర్మాలు బోధిస్తూ సమయోచితంగా ఎవరికి ఏ బోధ అవసరమో అట్టి బోధను అందిస్తూ ఆదరిస్తున్నారు. ఒకసారి నేను వాక్యం చెప్పు వేళలో ఒక స్త్రీ అవిరామంగా కన్నీరు కార్చుట గమనించాను. ఆ రోజు జీవితం పట్ల నిరాశతో ఆత్మహత్య ప్రయత్నం

చేయాలనుకున్నదని తెలిసింది. నా వాక్యం ఆమెను ఆత్మీయంగా బ్రతికించి మరణము తప్పించింది. పిల్లలు ఇద్దరు ఆడపిల్లలు కలిగారు. అవరోధాలెన్ని ఉన్ననూ స్త్రీ సమాజ కూడికలలో ఆహ్వానించగా ప్రసంగించుటకు ఆరంభించాను. పాల్ డైరీ చదివే ఒక రోజు పని మనిషి నా సేవ పట్ల ప్రవచనము చదివి ప్రభువా, నీవు కోరిన రీతిగా సేవ చేయలేకపోతున్నాను. నాలో నీ కొరకు నీ సేవ కొరకైన తృష్ణను ఇవ్వండి. ఎముకలలో మంట ద్వారా నశించు ఆత్మలను రక్షించు అవకాశమివ్వండి అని ప్రార్థించాను. ప్రభువు స్వరంతో మాట్లాడి ఆ డైరీ చదివి ఉజ్జీవం పొందాలని తెలిపారు. అంతేకాదు నన్ను యం.ఎ పరీక్షలు వ్రాయమని చెప్పిన ప్రభువు మాట విని ప్రయత్నించాను. నేను ఇంటరు డిగ్రీలో లెక్కల గ్రూపు తీసుకొని చరిత్రలో యం.ఎ. ఎలా చదవాలి? అన్నప్పుడు నా భర్త సహాకరించారు. క్వచను బ్యాంకు పుస్తకాలు చదివాను. పరీక్షల ముందు ప్రభువు మాట్లాడారు, రెండు గంటలు బైబిలు చదువమన్నారు. ప్రభువు చెప్పిన విధంగా బైబిలు చదివి ప్రరీక్షలు వ్రాసాను. నాతో పాటు కొన్ని లక్షల మంది పరీక్షలు వ్రాసారు. తరువాత వచ్చిన ఫలితాలు చూచి అవాక్కయ్యాను. నాకు 64వ ర్యాంకు వచ్చింది. దేవుడే అనుగ్రహించాడు. విజేతగా యం.ఎ. డిగ్రీ పొంది విలువైన లెక్చరర్ ఉద్యోగం సంపాదించాను. 15 లెక్చరర్లకు బోధించే స్థాయికి ఎదిగాను. గోల్డ్ మెడల్స్ పొందాను. దీనికి దేవుడు తన కృపను ఇచ్చాడు. యేసయ్యా చాలా మంచి దేవుడు ప్రేమామయుడు 2013లో అరోరా కాలేజిలో ఉద్యోగం చేస్తున్న రోజులలో గొప్ప మార్పు సంభవించింది. ప్రభువు నన్ను సంపూర్ణ సేవ కొరకు రమ్మన్నారు. నా భర్త వ్యాపారం అభివృద్ధి చెందింది. ఆ రోజోలలో ఇంట్లో తుఫాను ఆరంభమయింది. క్రమంగా నా భర్త వ్యాపారము క్షీణించింది. ఇల్లు అమ్ముకున్నాము. అద్దె కూడ చెల్లించలేని స్థితికి చేరాము. నా అత్త భర్తగారు నిందించసాగారు.

"అకస్మాత్తుగా దేవుడు చెప్పాడని ఉద్యోగం మానివుసావు, వ్యాపారం లేదు ఎలాంటి భార్యవు దొరికావు అని నిందించారు" భార్య భర్తకు సపోర్టుగా ఉండాలి కానీ బాధపెట్టరాదు అన్నారు. నేను ఏమి మాటలాడలేని స్థితికి చేరాను. విమర్శలు భరిస్తూ క్రీస్తు మాటకు విధేయత చూపుతూ దేవుని మాటకు విలువనిస్తూ శ్రమలు భరించే రోజులలో ప్రభువు గొప్ప దర్శనము అనుగ్రహించారు.

నేను ఒక మంచి దారిలో నడుస్తున్నాను, ఆ దారి నుండి ఇటుప్రక్కకు రమ్మని పిలిచారు. ఆ చోటికి వెళ్ళగానే అది భయంకరమైన ముళ్ళ దారి ఆ రోడ్డుపై యేసయ్యా నడుస్తున్నారు. కళ్ళు మూసికొని వెంబడిస్తున్నాను. ఆశ్చర్యకరమైన అనుభవం ఏమనగా యేసయ్యా పాదాలు కనిపించాయి. అవి చాలా పెద్దవిగా ఉండి ఆ ముళ్ళను అణచివేస్తున్నాయి. ఆయన అడుగులలో నేను అడుగులు వేస్తు నడుస్తునే ఉన్నాను. చూచే వారికి మాత్రం నాదారి ముళ్ళదారిగా కనిపిస్తుంది. దీని అర్థం కష్టాలలో క్రీస్తుతో నడిస్తే బాధ దూరం అవుతుంది. ఇదే నన్ను కొండంతా ధైర్యంతో నింపింది. హల్లెలూయ.

నా శ్రమను నాకు చూపించినను ఇంటిలో అత్తగారు, భర్త, నా చుట్టు ఉన్న స్వకీయులు, స్నేహంగా ఉన్నవారందరు నేను నిర్లక్ష్యంగా మంచి ఉద్యోగాన్ని వదిలివేసి సేవకు వచ్చానని విమర్శించారు. నా చేతిలో కనీసము 100 రూపాయలు కూడ లేవు. "ప్రభువా, నీవు చూపిన మార్గాన్ని ఎన్నుకున్నాను. నన్ను ఆదరించి కనికరించు" అని కన్నీటితో ప్రార్థన చేశాను. నా భర్త తల్లి తన కుమారుడు శ్రమల పాలయ్యాడు అనే బాధలోనే ఉంది. నా భర్త తల్లి మాటలను దృష్టిలో ఉంచుకొని తన బాధను తట్టుకోలేని స్థితిలో ఆఫీసు నుండి ఇంటికి చేరి నీ భర్తకు లోబడగలవా? సేవ అని చెబుతున్నావు, నీకు విడాలివ్వడానికి సిద్ధంగా ఉన్నాను అని తెలిపారు. చాలా ఏడ్చాను. ప్రభువా ఈ స్థితిలో నేను ఏమి చేయాలి? నీ చిత్తమును స్పష్టంగా బయలు పరచండి. నా భర్తకు లోబడాలా? నీ చిత్తం జరిగించాలా? ఏమి చేయాలి అని కన్నీటి ప్రార్థన చేశాను. ఆ తరువాత నేను నా భర్తకు లోబడనిచో నన్ను వదిలిపెట్టి వెళతాము అనే శరతును ముందుంచారు.

**"పిలాతు ఆయనను చూచి నీవు మరలా ఉత్తరమేమియు చెప్పవా? నీ మీద వీరు ఎన్నెన్ని నేరములు మోపుచున్నారు చూడుమనిరి". మార్కు 15:4**

వెంటనే పరిశుద్ధాత్ముని స్వరము లోపలి నుండి బోధిస్తుంది. మార్కు 15:4 వాక్యం చదువుకో. నేను దేవుని చిత్తానికి లోబడి బైబిలు తెరచి చూడగానే పిలాతు ఎదుట క్రీస్తు నోరు తెరువకుండ మౌనంగా ఉండుట నాకు నేర్పిస్తున్నారని స్పష్టంగా గ్రహించాను. నా భర్త ఆఫీసు పూర్తి అయిన వెంటనే పైకి వచ్చి ప్రశ్నించారు, నేను నోరు తెరువకుండా ప్రభువు చేసినట్లు మౌనంగా ఉన్నాను. నా భర్త చాలా ఆశ్చర్యపడ్డాడు. అకస్మాత్తుగా ఒక చేతి వచ్చి కన్నీరు తుడచి ఆదరించారు. ఆ చేయి నా భర్త చేయి కాదు గాని యేసయ్యా హస్తము అని ధృఢంగా నమ్మాను. శోధన, శ్రమ, బాధ ఆవరించగా క్రీస్తు మనతో ఉండి ఆదరిస్తాడని నాకు అర్థమయింది. ఆ తరువాత వరుసగా అద్భుతాలు జరిగాయి. ఆర్థిక అవసరాలు తీర్చిన ప్రభువును స్తుతించాము. అద్దె కట్టవలసి వచ్చినపుడు సమయానికి డబ్బు వచ్చేది. మా అవసరాలు తీరుట మాత్రమే కాదు అనేకులు నన్ను చేరినపుడు వారి కొరకు ప్రార్థన చేయగా వారి అవసరాలు తీర్చబడుట, కొందరికి స్వస్థత లభించుట, కొందరు గృహాలు కట్టబడుట ద్వారా నా భర్తలో క్రమంగా మార్పు కలిగి దేవునిపై విశ్వాసం పెరిగింది. నన్ను విమర్శించడం మాని నాలో దేవుని సన్నిధి ఉన్నట్లు నమ్మారు. అత్తగారిలో కూడా మార్పు ప్రభువే కలిగించారు. పరిస్థితులను మార్చినది ప్రభువు వందనాలు. నా భర్త నేడు నేను సేవ చేస్తున్న మారు మూల ప్రాంతాలకు నాతో కూడ వచ్చి కావాల్సిన వనరులను సమకూర్చి నాకు సహకరించుటను బట్టి దేవుని స్తుతిస్తూ ఆయన కృప కొరకు కృతజ్ఞత స్తుతులు చెల్లిస్తున్నాను. నేడు నేను 5 చానెల్స్‌లలో సువార్త ప్రకటించే భాగ్యము ప్రభువిచ్చారు. దాని కొరకు కావాల్సిన వాటిని నా భర్త ద్వారా సమకూర్చుటను బట్టి ఆయన నాకు చెప్పిన మాట నెరర్పును స్పష్టంగా చూస్తున్నాను.

బైబిలులో నాకు ఇష్టమైన వాక్య భాగము

"దానియేలు తన యేలుబడి గ్రంధములో రెండవ సంవత్సరమున కలలు కనెను. అందును గూర్చి ఆయన మనస్సు కలత చెందగా ఆయనకు నిద్ర పట్టకయుండెను" నెబుకద్నెజరు దర్శనాన్ని కొల్పోగా కలవరము చెందాడు. ఈ లోకంలో 7.1 బిలియన్ ప్రజలు ఉన్నారు. ప్రతి వ్యక్తి పట్ల దేవుని ప్రణాళిక స్పష్టంగా ఉంటుంది. గర్భములో పిండముగా ఉన్నప్పుడే దేవుని కన్నులు మనలను చూచాయి. ఆ దేవుని దర్శనం కొల్పోతే కలత చెందగలమని గుర్తించాలి. మన పట్ల దేవునికి అనేక తలంపులు ఉన్నవి.

**"యెహోవా, నా దేవా నీవు మా యెడల జరిగించిన ఆశ్చర్య కార్యములను మా యెడల నీకున్న తలంపులును బహు విస్తారములు అవి లెక్కకు మించియున్నవి" కీర్తనలు 40:5**

దేవుడు మనలను సేవ కొరకు పిలిస్తే ఆ పిలుపును జాగ్రత్తగా కాపాడు కోవాలి. ఆ పిలుపు ఉత్తమమైనది. అది శ్రేష్టమైన పిలుపు, జీవితమనె పరుగు పందెంలో అందరు పరుగెత్తాలి. అంతే కాదు ముగించే వరకు కొనసాగించాలి. గతంలో హేరోదు దుష్ట ఆలోచనను బట్టి దేశమంతా కలవరపడ్డారు. మన వలన మన స్వకీయులంతా బాధపడగలరని తలంచి మంచి తలంపులతో నిండి జీవించాలి.

దేని నిమిత్తము పట్టబడితిమో దానిని వెంబడించాలి. ఫిలి 3:12

ప్రతి దినము దేవుని చిత్తము చేస్తూ ఇచ్చిన దర్శనమునకు లోబడి జీవించాలి. మోషెను 40 సంవత్సరముల తరువాత పిలిచి అవమానము పొందిన చోట ఘనతను ఖ్యాతిని ఇచ్చే దేవుడు మనకున్నాడు. నింద పొందిన చోట ఖ్యాతిని ఇస్తానని వాగ్ధానమిచ్చిన దేవుడు నమ్మదగిన దేవుడు.

నేను ఒక వరము అడిగితిని, దానిని నేను వెదకుచున్నాను అని దావీదు చెబుతున్నాడు.

**"కలను దాని భావమును తెలియజేసిన యెడల దానములును బహుమాన ములును, మహా ఘనతయు నా సముఖములో పొందుదురు" దాని 2:6**

దానియేలు కల, భావము తెలిపినపుడు అతనికి ఘనత కలుగుతుంది. మనకు ప్రభువు ఇచ్చిన శ్రేష్టమైన పిలుపును బట్టి యేసు వైపు చూచుచు గురి యొద్దకు పరుగెత్తాలి. గెలుపు పొంది ప్రతిఫలం పొందాలి.

**"దైవోక్తి లేనియెడల జనులు కట్టులేక తిరుగుదురు" సామె 29:18**

శ్రమలలో తృప్తిని ఇచ్చే దేవుడు ఆయనసేవలో ప్రతిఫలమిచ్చే దేవుడు నన్ను పిలిచి వాడుకుటుంన్నదుకు దేవుని స్తుతిస్తూ మీ కొరకు ప్రార్ధన చేస్తున్నాను.

ఈ సాక్ష్యమును చదివిన వారిని దేవుడు దీవించి తన పని కొరకు వాడుకొనును గాక! ఆమెన్

# 29. స్పష్ఠపరచు దేవుడు స్వరముతో మాట్లాడు దేవుడు నన్ను రక్షించి కాపాడుచున్నారు.

**వెంకట్రావు , విజయవాడ**

**"అతడు నాకు మొఱ్ఱ పెట్టగా నేనతనికి ఉత్తరమిచ్చెదను. శ్రమలో నేనతనికి తోడైయుండెదను. అతని విడిపించి గొప్పచేసెదను." కీర్తన 91:15**



ప్రభువు నామమునకు సదా స్తుతి కలుగును గాక!

ప్రభువు నామమునకు సదా స్తుతి మహిమ కలుగును గాక. నా సాక్ష్యము వివరించుటకు అవకాశమిచ్చిన ప్రభువైన యేసునకు కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను.

నా పేరు వెంకట రావు మాది విజయవాడలో మాచవరంలో నివసిస్తున్నాను. మా ఆరాధ్య దైవము ఆంజనేయులు ప్రతి మంగళవారము పూజలు చేసేవారము

గత 20 సంవత్సరాలుగా అయ్యప్ప భజనలు చేస్తూ గడిపాను. నాకు కొన్ని సంవత్సరాలుగా వింతైన శరీర బాధ ఆవరించింది. ప్రత్యేక కాలంలో శరీరమంతా తీవ్రమైన చెమటలు ఆవరించి చాలా నిరస స్థితికి దిగజారి పోయేవాడిని. వెంటనే ఆసుపత్రిలో చికిత్స చేయించుకొనగానే ఏ షుగరు వ్యాధి లేదని చెప్పి పంపేవారు. ఉదయ కాలంలో టిఫిన్ చేయగానే మరలా ఆకలి వేసేది. తాత్కాలికంగా బలహీనత కొరకు ఇంజక్షన్ చేసేవారు. ఈ రీతిగా ఉదయం మరియు సాయంత్రం5 గంటలకు వచ్చేది. నరాలు చాల బలహీనంగా మారిపోయేవి. అంతు తెలిసేది కాదు. అన్ని దేవుళ్ళను ఆశ్రయించి పూజలు చేస్తూ భయముతో గడిపేవాడిని. ఏ విధమైన మార్పు కూడా నేను పొందలేదు. ఒక ఆదివారం సాయంత్రం సమయంలో ఒక బందువు వచ్చి మాతో టీ సేవించు సమయంలో మరలా శరీరమంతా బలహీనత ఆవరించగా చెమటలు పట్టాయి. నీరసంతో క్షీణించ సాగాను. వేరే డాక్టర్లను సంప్రదించాలని కోరాను. వారు క్రైస్తవ విశ్వాసం గల బంధువులైనందున ప్రార్థన చేద్దామని అంతా కలిసి పాటలు పాడి ఆరాధన వాక్య పఠనం కొనసాగించగా నేను నా భార్య మొదటిసారి క్రీస్తును గురించి తెలిసికొని ఆరాధనలో పాల్గొన్నాము. నాకు క్రీస్తును గురించి ఏమి తెలియదు. పాటలు కూడా పాడలేను. కండ్లు మూసికొని ఉన్నాను. ఆ క్షణంలో నాకు గొప్ప వెలుగు ఆవరించింది. "నిన్ను విడువను నిన్ను ఎడబాయను" అనే మెల్లని స్వరాన్ని స్పష్టంగా విన్నాను. అందరితో పాటు కూర్చీలో కూర్చుని ఉండగా వింత అనుభవం ప్రప్రథమముగా పొందాను.

ఆ వింత వాతావరణము పరిశుద్ధాత్మ ఉనికి అని తెలిపారు. నా ఆరోగ్యము కొరకు ప్రార్థించమని అడిగాను. ఒకరు లేచి మాట్లాడుటను చూడగా ప్రవచనము చెప్పుచున్నాడన్నారు. "కుమారుడా, నేను నీకు రక్షణ కలుగజేయుచున్నాను అన్నారు" ఈ అనుబవం అంతా మా అత్తగారి ఇంట్లో జరిగింది. నేను మా ఇంటికి తిరిగి వెళ్ళాలని పించలేదు. సాయంత్రం 5 గంటలకు ఏమి జరుగనైయున్నదోనని నిరీక్షించగా నాకు గతంలో నీరసం కలుగుట చెమటలు పట్టుట జరుగలేదు. నేను ఏకీభవించిన ప్రార్థనల ఫలితమేనని దృఢంగా నమ్మాను తిరిగి మా ఇల్లు చేరగా అక్కడ అనేక విగ్రహాలు ఉన్నాయి. గనుక నాకు గలిబిలిగా ఉండగా వెంటనే తిరిగి అత్తగారి ఇల్లు చేరాను. యేసుతో ఉన్న శక్తి అన్ని శక్తులకు మించినదై ఉంటుందా? అదే ఆలోచనలతో తీవ్రంగా తలంచి అత్తగారి ఇంట్లో ఉండి ప్రార్థించాను. ఆ తరువాత రోజు ఏ బాధ కూడా కలుగలేదు. దేవునిని పూర్తిగా నమ్మాలని నిర్ణయించు కున్నాము.

దేవుని వాక్యాన్ని చదువుటకు, ప్రార్థన చేయుటకు అలవాటు చేసుకున్నాను. నా చేతికి కట్టిన ఆంజనేయ త్రాడును నాకు నేను కత్తిరించాను. ఆ క్షణంలో విద్యుతు తాకిన అనుభవం కలిగింది. నా మెడలో ఒక గొలుసు ఉండేది. స్నానం చేసిన సమయంలో అది కూడ కత్తెరతో కత్తిరించి తీసి వేశాను. నా శరీరం ఒక్కసారి నా శరీరం జలదరించింది. ఏదో దుష్ట శక్తి దూరమయిన ఆనందం కలిగింది. అత్తగారి ఇంట్లో కూడా నాకు గతంలో గల బలహీనత ఆవరించగా క్రీస్తు పట్ల నమ్మకముగా ఉన్న మా అత్తగారు కూడా ఏకీభవించారు. మా స్వరము విని చుట్టు ప్రక్కల వారంతా చేరారు. అందరము కలిసి స్తుతులు చెప్పుచుండగా ఆశ్చర్య రీతిగా నా బలహీనత చాలా తగ్గిపోయింది. వెంటనే నా ఆలోచనలతో ఈ క్రీస్తును నమ్మి ధ్యానిస్తే ఆయన స్వరంతో మాట్లాడు శక్తి గలవాడు నా బలహీనతను తొలగించాడు. గతంలో నమ్మిన విగ్రహాలలో శక్తి లేదు. ఈ క్రీస్తును స్తుతించుటలో గొప్ప శక్తి దాగి ఉన్నదని అనుబవం ద్వారా తెలిసికోగలిగాను. చాలా కఠినంగా ఉండే నాలో ఏదో చలనము కలిగింది. కన్నీటితో పశ్చాత్తాపభావం నాలో కలిగింది. ఎందరో దేవుళ్ళను పూజించిననూ ఏ దేవుడు నన్ను ఆదుకోలేదు గాని ఈ దేవుడు నా పట్ల చాలా దయతో ఉంటూ స్వరంతో మాట్లాడుచూ నా భయంకరమైన బాధను తప్పించి స్వస్థత ఇచ్చారని నాకు ఆ దేవుని పట్ల చాలా కృతజ్ఞత కలిగినందున శ్రద్ధతో ప్రార్థించుటకు ఆరంభించాను. నిండు హృదయంతో కృతజ్ఞత తెలుపుచున్నాను. నా ఇంటిలో విగ్రహాలన్ని గోడకే అమర్చి ఉండేవి. వాటిని పగలగొట్టి వాటిని పూర్తిగా తొలగించాను. ఆ మంచి పని చేసినందుకు ప్రభువు నన్ను దర్శించారు. నిజానికి మేముండేది చాలా చిన్న పూరిల్లు తాటిఆకులతో కప్పి ఉండేది. పై కప్పు వర్షం అధికంగా పడినపుడు తాటాకులు చెదిరిపోవు శిథిలావస్థలో ఉండగా నాకు దర్శనంలో పెద్ద వర్షం తుఫాను వలన పై కప్పు బురదతో పాటు నీరు కారసాగింది వెంటనే ఎవరో ఉన్నారనే భ్రమతో ఎవరక్కడ? అని అరుస్తూ పలుకరించగా పైన ఇద్దరు వ్యక్తులు కనిపించారు. క్రింది భాగంలో నేను నా కుమారుడు ఉన్నాము.

నా దర్శనంలో పైన షామియాన ఉన్నట్లు గమనించాను. ఆ తరువాత పైకి చూడగా గొప్ప మిరుమిట్లు గొలిపే కాంతిని చూచాను. వెంటనే నా భార్యను పిలిచి అడిగాను. బయట వర్షం వస్తుందా? అడుగగా ఆమె జవాబు నాకు ఆశ్చర్యం కలిగించింది. “ఏ వర్షము కావడం లేదు అన్నది” నేను చాలా ఆశ్చర్య పడ్డాను. పై నుండి చూచిన వ్యక్తులు ఆ కాంతి ఉందంటే దేవుని దర్శనమే. నాకు గతంలో ప్రభువు చెప్పిన మాట పదే పదే నా గుండెలో ప్రతి ధ్వనించేది. నిన్ను విడువను ఎడబాయను అన్న మాట చాలా గొప్ప అభయాన్ని అందించింది. నా జీవితాంతం క్రీస్తు నన్ను సంరక్షించగలడని దృఢంగా నామ్మాను. పాస్టరు గారి బోధలు ప్రభువు పట్ల ప్రగాఢ విశ్వాసాన్ని కలిగిస్తూ, ఆదరిస్తున్నాయి. నాకు సంపూర్ణ స్వస్థత కలిగింది. ప్రతి అనుభవంలో దేవుని చిత్తం గ్రహించుట ఆయనపై ఆధారపడుట నేర్చుకున్నాను. ప్రార్థన చేయుటలో అభ్యాసం చేస్తూ తగిన జవాబులు పొందాను. చాలా ఆనందంగా రోజులు గడుస్తున్నాయి. క్రీస్తే నిజమైన వెలుగు, నిజమైన మార్గము, సజీవుడగు దేవుడు ప్రతి జీవికి గొప్ప అండ అని అర్థం కాగా స్తుతించాను.

కేవలము ఒక్క సంవత్సరము క్రితం మేము దేవుని తెలిసికొని ఆనందంగా నేను నా కుటుంబమంతా క్రీస్తునే ఆరాధిస్తూ ఆనందంగా మా జీవితాన్ని కొనసాగించగలుగుచున్నాము. మా ఇంట్లో పూజ సామాన్లు పూర్తిగా తీసివేసాము. మా అత్తగారు రోజుకొక సైతాను శక్తిని నల్లని ఆకారంగా చూచి మా ఇల్లు చేరింది. “లేచి వెళ్ళిపో అనే మాటలు మా అత్తగారు విన్నారట” మేమంతా ఇల్లు వెదకి చూడగా ఆంజనేయుని విగ్రపహెవరికైనా ఇవ్వాలని పొరపాటున దాచిందట? ఆ చిన్న విషయము కూడ దేవునికి అయిష్టమని విగ్రహారాధనను అసహించుకొనే గొప్ప దేవుడు మనకు ఉన్నాడని దేవుని స్తుతించాము. అప్పటి నుండి రెండు గృహాలలో చీకటి చేరలేదు.

**“యెహోవా నా కాపరి నాకు లేమి కలుగదు పచ్చిక గల చోట్ల ఆయన నన్ను పరుండజేయును”**.కీర్తనలు 23:1

మంచి సహవాసమిచ్చి స్వస్థత ఇచ్చి సంతోషమిచ్చి ప్రేమించిన క్రీస్తును మీరంతా ప్రేమించాలని నా దీన ప్రార్థన ఆమెన్.

# 30. ఎన్నికలేని అభాగ్యురాలైన నన్ను ప్రభువు ఉన్నత స్థానమిచ్చి రక్షణానందముతో నడిపిస్తున్నారు

**ఆదిలక్ష్మి అమెరికా/ కాకినాడ**

**"కొండలతట్టు నా కన్నుతెల్లుచున్నాను. నాకు సహాయము ఎక్కడ నుండి వచ్చును. యెహోవా వలననే నాకు సహాయము కలుగును ఆయన భూమి ఆకాశములను సృజించినవాడు." కీర్తన 121:1,2**



ప్రభువు నామములో మీకు శుభములు నా జీవితములో క్రీస్తు ఊహించని రీతిగా ఆశీర్వదించచిన నా క్లుప్త సాక్ష్యమును మీతో పంచుకొను భాగ్యమును ఇచ్చిన నా ప్రియమైన రక్షకునికి సదా కృతజ్ఞత చెల్లిస్తున్నాను. నా పేరు ఆది లక్ష్మి అందరూ బేబి అని పిలుస్తారు. నా తల్లిదండ్రులకు ఇద్దరము ఆడపిల్లలము జన్మించగా నేను ప్రథమ పుత్రికను. నాన్న పేరు పోతురాజు, అమ్మ పేరు సత్యవతి హిందూ కుటుంబంలో పూజలు చేయు కుటుంబంలోనే జన్మించాము. పూజలలో నిమగ్నమైన మా వంశంలో క్రీస్తును గురించిన శుభవార్త విను అవకాశం మా అమ్మ తోటి కోడలు ద్వారా లభించింది. క్రీస్తు ప్రేమ బలవంతం చేయగా ఎందరో క్రీస్తు అందించిన స్ఫూర్తితో స్కూళు ళ్ళ, ఆసుపత్రులు, అనాధ ఆశ్రమాల వంటి స్వచ్ఛంధ సేవా కార్యక్రమాలు నిర్వహించుట ద్వారా ఎన్నో రీతులుగా క్రీస్తును గురించి విని, విశ్వాసము ద్వారా రక్షణానుభవాన్ని పొందుచున్నారు. మా అమ్మగారు కూడా తన అక్కగారి పిఠాపురం క్రైస్తవ ఆసుపత్రిలో చికిత్సా సమయంలో డాక్టర్లు నర్సులు క్రీస్తు ప్రేమను కనబరచుట, సువార్త బోధించుట ద్వారా క్రీస్తును ఆమె స్వంత రక్షకునిగా స్వీకరించింది. అమ్మ చదువుకున్నందున బైబిలు ద్వారా జ్ఞానము పొందింది. ఇతర వ్యాపకాలన్ని కట్టి పెట్టి కేవలము క్రీస్తును వెంబడిస్తూ బైబిలు చదువుట, ప్రార్థన చేయుట దేవుని సన్నిధి వెదకుటలో కాలము గుడుపుచూ ముసలమ్మ ముచ్చట్లకు దూరమై భక్తిగా జీవించేది. అమ్మ ప్రభావము బాల్యము నుండి నాలో నిలిచి విగ్రహాల జోలికి వెళ్ళకుండా క్రీస్తును ప్రేమిస్తూ అమ్మ మార్గంలోనే పయనించాను. మా నాన్న డ్రైవరుగా పని చేసేవారు. చాలా తక్కువ జీతము వచ్చినా మాకు ఏ లోటు రానీయకుండా చాలా సమృద్ధిలో పెంచేవారు. నా తల్లి క్రీస్తును నమ్ముట మా నాన్నకు ఇష్టంలేనందున మా అమ్మ చాటుగా క్రీస్తును గురించి ఇతరులతో చెప్పుట, ప్రార్థించుట, వాక్యధ్యానము ఇవన్నీ

రహస్యముగా నిర్వహించుచూ కాలం గడిపేది. ప్రార్థనలకు బయటికి వెళ్ళి మందిరములో ఆరాధనలో పాల్గొనే అవకాశము ఉండేది కాదు. నేను ఏడవ తరగతి వరకు చదువుకున్నాను. చెల్లెలు పదవ తరగతి చదివింది. నా 18వ ఏట నాకు వివాహము జరిగింది. నా భర్త వ్యవసాయము పని చేసేవారు. ఇబ్బందులలో ఆలు గడిపేవారము. నాకు బాబు, పాప పుట్టారు. వారిని బాగా చదివించాలని ఆశించి వ్యవసాయపు పనులు మానుకుని కాకినాడ చేరాము. చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాము. పనులు లేనందు కన్నీటితో భారముతో ప్రార్థించే దానిని, అమ్మ మంచి విశ్వాసీ గనుక మా కొరకు చేసిన అవిరామ ప్రార్థన ఫలితంగా అవి ప్రాకారముగా నిలిచి నా కుటుంబము నేడు బాబుతో అమెరికా పరమార్శించే ఉన్నత స్థితికి చేరాను.

మా మామయ్య గారి బంధువులలో ఒకరు క్రీస్తు అనుచరులైనందువల్ల వారింట్లో జరిగే ప్రార్థన కూటములకు రహస్యముగా వెళ్ళి ఆత్మీయ మేలులు పొందాను. నా భర్త లేని సమయంలో ఇంట్లో ప్రార్థన పెట్టించుకునేదాన్ని ఎదో రీతిగా బంధువుల నుండి, తోటి వారి నుండి పూజలు మాని, పండుగలు మాని తక్కువ కులస్థుల నమ్మకములో నేను మా తల్లి ఉ ంటున్నామని చాలా హీనంగా చూస్తూ విమర్శించేవారు. నోటి మాట వల్ల బాధ కలుగకుండా ప్రభువు నన్ను అమ్మను ఆదరించి భద్రపరిచేవారు. నా భర్తకు పని లేని రోజులలో నేను మా అమ్మ ఉపవాసం ఉండి చేసిన ప్రార్థనా ఫలితంగా ఒక కంపెని యజమాని పరిచయంతో చిన్న ఉద్యోగము ఇచ్చారు. నా భర్త అతి శ్రద్ధతో, బాధ్యతతో పనులు నిర్వహించుచున్న తీరును బట్టి మొత్తము కంపెని తాళాలు అప్పచెప్పి చాలా ప్రేమగా చూచేవారు. వారిచ్చే జీతముతో ఇల్లు చాలా జాగ్రత్తగా నిర్వహిస్తూ బిడ్డలను చదివించుకొను గొప్ప ధన్యత ఇచ్చినది యేసుప్రభువని నా నమ్మకము. యెహోవాయందలి భయభక్తులు గలవారికి వారి దూత ద్వారా దేవుడు సమయోచితమైన సహాయాన్ని అందించగలరనే నమ్మకము నెరవేరునట్లు కంపెని యజమాని దూత ద్వారా దేవుడు సమయోచిత మైన సహాయాన్ని అందించగలరనే నమ్మకము నెరవేరునట్లు కంపనీ యజమాని దూతవలె సహాయపడుటకే దేవుడు ఆజ్ఞాపించారు. మమ్ములను అనాథలుగా విడువక ఆశీర్వదించి నడిపించారు.

నా తల్లి గొప్ప ఆత్మల జాలరిగా కనీసము 40 లేదా 50 మందిని విగ్రహారాధనల నుండి రక్షించి క్రీస్తును మాత్రమే సేవించే పరిచర్య చేసింది.మా ఇంటిలో పేద పిల్లలను పిలిపించి వస్త్రదానము, అన్నదానము పుస్తకాలు అందించి వారిని ప్రేమించేదాన్ని. చర్చికి వెళ్ళే అవకాశాలు లేనందున ఒక సంవత్సరములో ఒక్కసారి క్రొత్త సంవత్సరము రోజు మాత్రమే వెళ్ళేదాన్ని. నా బిడ్డలను అమ్మ దగ్గర పెంపకానికి ఇచ్చాను. ఆమె భక్తిగా మా బిడ్డలను పెంచింది. మా పిల్లలు క్రమంగా చర్చికి వెళ్ళేవారు. బాబు బాగా చదువుకొని యం.సి.ఎ పూర్తి చేశాడు. క్యాంపస్ ఇంటర్వ్యూలో మంచి ఉద్యోగము లభించింది. పాప 10వ తరగతి వరకు చదివింది. మా బందువుల అబ్బాయితో వివాహాము నిర్ణయించాము. అబ్బాయి ఐ.టి.ఐ

చదివి చిన్న ఉద్యోగము చేసేవాడు. తగినంతా కట్నం ఇచ్చాము. కూతురుకు ఒక పాప, బాబు కలిగారు. ప్రార్థనలో పట్టుదలతో ఉంటూ కుటుంబంలో భక్తి వాతావరణం నా భర్తకు తెలియకుండా బిడ్డలు విశ్వాసం కలిగి జీవించే విధంగా జాగ్రత్తపడేదాన్ని.

"దుష్టుల ఆలోచన చొప్పున నడువక పాపుల మార్గమున నిలువక అపహాసకులు కూర్చుండు చోట కూర్చుండక దివారాత్రము దానిని ధ్యానించువాడు ధన్యుడు" కీర్తన 1:1 మాటలను నిరంతరము ధ్యానం చేస్తూ ఆనందించేదాన్ని. మరొక వాక్య భాగంలో

"మహోన్నతుని చాటున నివసించువాడు" కీర్తన 91:1 ఈ అధ్యాయంలో ఉన్న అమూల్య వాగ్దానాలన్నీ వాడుకొని ధైర్యము తెచ్చుకునే దానిని. అనేక సందర్భాలలో ప్రభువు దర్శనం ద్వారా నాకు బోధించేవారు కానీ సరిగ్గా అర్థం చేసుకునే జ్ఞానం లేనందున ఎక్కువగా క్రీస్తును గురించి తెలుసుకోలేని స్థితిలో చాలా కాలము గడిపాను.

ఇల్లు కొనుటలో దేవుని అద్భుతము చూచుట :

మాకు నివసించుటకు మంచి ఇల్లు కావాలని చాలా ప్రార్థించాము. మంచి అపార్టుమెంటులో కావాలంటే 36 లక్షలు కావాల్సి వచ్చింది. బాబు మంచి ఉద్యోగి గనుక అతనికి లోను లభిస్తుందనే ధైర్యంతో నేను బాబు బేరం చేయడానికి వెళ్ళాము. 32 లక్షలకు అడిగితే ఇవ్వమన్నారు. 33 లక్షల 50వేలకు బేరం కుదిరింది. కొంత సొమ్ము అడ్వాన్సు ఇమ్మన్నారు దానికి కూడా తగిన ఎసొమ్ములేదు. ఇంటి వద్ద నా భర్త చాలా కోపపడి డబ్బు లేనప్పుడు ఎందుకు బేరం కుదుర్చుకున్నారని విసుక్కున్నారు. నా ప్రభువు నా పట్ల తప్పక అద్భుతం చేస్తారని మీరు ఊరకుండి దేవుడు చూపే అద్భుత రక్షణ కొరకు ఎదురు చూడాలి. ఆయనే చూచుకొనును అని నమ్ముతున్నాని చెప్పాను. మా నాన్న గతంలో బ్యాంకులో కొంత డబ్బు వేశారు. అది పెరిగి ఉంటుంది. సంతకం పెట్టుట రాదు. అది ఫిక్స్‌డ్ చేసిన తరువాత తిరిగి దానిని చూడలేదు. మా నాన్న ఆరోగ్యం బాగా లేక బలహీనంగా ఉన్నందున ఆయన బదులు కాగితాలు తీసుకొని బ్యాంకుకు వెళ్ళాను. చాలా శ్రమతో లక్ష రూపాయలు లభించాయి. ఇంటికి అడ్వాన్సు ఇచ్చాము. అది దేవుని వలన లభించిన సహాయము అని ఆయనను స్తుతించాము. బాబు ద్వారా లోను ప్రయత్నం చేయగా ఒక్కవారంలో లోను లభించింది. మొత్తము డబ్బు చెల్లించలేక 5 లక్షలు వడ్డీ లేకుండ నోటు రాసుకున్నాము. 1 నెలలో చెల్లిస్తామని హామి ఇచ్చాము. మరి కొంత డబ్బు కొరకు నా నగలు అమ్మి డబ్బు అంతా ఇచ్చాము. ఇల్లు లభించగా కాకినాడలో స్థిరపడినాము. ఈ అద్భుతము ప్రార్థన ద్వారా జరిగింది. నా బిడ్డ వివాహము చేసే సమయంలో ప్రభువును తెలిసికొన్న వ్యక్తి కావాలని కోరింది. కాని 1లక్ష 50వేల సొమ్ము కావాలన్నారు ఒకటిన్నర ఎకరం పొలం కూడా ఇచ్చాము. ఈ సహాయమంతా ప్రభువు కృప వలననే పొందాను.

నా భర్తకు ఫ్యాను వైరు తగిలి ఎలక్ట్రిక్ షాకు కొట్టింది. ఆయనను ముట్టుకున్న స్నేహితుడు కూడా షాక్‌కు గురి అయ్యాడు. అది గమనించిన మరొక స్నేహితుడు మెయిన్ ఆఫ్ చేశాడు.

ఇద్దరు క్షేమంగా ఉండుట ప్రభువు కృపగా భావించి దేవుని స్తుతించాను. ఇది రెండవ అద్భుతము.

మా బాబు మంచిగా చదువుకొవడం వలన అమెరికాలో జాబు పొందాడు. ప్రభువు కృపలో మా వంశంలోని అమ్మాయి ప్రభువు నమ్మిన వ్యక్తి గురించి ప్రార్థించాను. వినయము గల మంచి అమ్మాయితో మా బాబు వివాహం జరిగింది. వారు అమెరికా వెళ్ళి స్థిరపడ్డారు. వారికి ఒక బాబు పుట్టాడు. ప్రభువు బహుమతిగా దయచేశాడు. నా తల్లిదండ్రులతో నా భర్తను వదిలి పెట్టి నేను ప్రార్థన చేసుకొని భర్తను వదిలిపెట్టి అమెరికా ప్రయాణమయ్యాను. “నేను నిన్నువిడువను, ఎడబాయను” అనే వాగ్దానము నమ్మాను. మార్గంలో దుబాయి కనెక్షను విమానం తెలియక దారి తప్పాను. భాష రాదు. అంతలో ఒక తెలుగమ్మాయి అమ్మా, నీవు నాలుగవ ఫ్లోరుకు వెళ్లాలని దేవదూత వలె బోధించింది. ప్రభువా దిక్కుతోచని స్థితిలో నీవే నాకు తోడుగా ఉండి సరైన మార్గంలో నడిపించండి. నా కుమారుడు గాబరా పడగలడు అని ప్రార్థించి కనిపెట్టాను. అంతలో దేవుని హస్తం నాపై ఉండగా ఒక ఎత్తైన అమెరికా వ్యక్తి నా పరిస్థితి గమనించి నేను మరొక విమానంలో అమెరికా చేరు వరకు కనిపెట్టుచూ గమ్యం చేరుటకు సహాయపడినాడు. ప్రభువుకు శ్రమలో మొఱ్ఱపెట్టగా జవాబు దయచేశాడు. దుబాయిలో తప్పిపోయిన నేను మూడు రోజులు ఉండవలసి వచ్చింది. తప్పిపోయిన గొఱ్ఱె పిల్లను వెదకినట్లు దేవుడే నన్ను చేయిపట్టి నా బాబు దగ్గరకు చేర్చారు.

మా బాబు ఆఫీసు పేపర్లు పోగొట్టుకొని చాలా ఇబ్బంది పడ్డాడు. చాలా కలవరంతో ఎంతో నమ్మకముతో ప్రార్థన చేశాను. అద్భుతంగా సమయోచిత సహాయం లభించి దేవుని స్తుతించాను. అమెరికా జీవితమంతా క్రొత్త ప్రపంచం గా భావించాను. సహవాసము కొరకు దేవునికి ప్రార్థించగా నా ప్రార్థనను ఆలకించిన నా రక్షకుడు నా కుమారుని స్నేహితుల ద్వారా మంచి తెలుగువారు ప్రార్థన సహవాసమునకు వెళ్ళు ధన్యత కలిగించారు. స్వంత భాషతో మాట్లాడే ధన్యత చాలా గొప్పది. అమెరికాలో తెలుగువారి ఆప్యాయత ఎంతో అపురూపమై పరమానందం కలిగించి నన్ను ఎంతో ఆత్మీయంగా బలపర్చుచున్నది. నేను పాటలు పాడేదానిగా వారు గుర్తించారు. నా పాటను విని ప్రభువులో ఆనందించుట చూచి నేను ఆయనకు సాక్షిగా పాటల ద్వారా సాక్ష్యము ద్వారా మహిమ పరచాలని నిర్ణయించుకున్నాను.

అనుకొనని రీతిగా దేవుని గొప్ప ప్రణాళిక ఆధారంగా నాకు చాంధీని మేడం గారు పరిచయమయ్యారు. అమె గొప్ప ఉద్యోగిగా పదవి విరమణ చేసిన వ్యక్తి అయిననూ విజయవాడలో యస్.ఎఫ్.ఆర్ కాలేజిలో ప్రిన్సిపాల్‌గా ఉన్న ఆమె నాలాంటి అనామకురాలిని చేరి ఎంతో మంచి స్నేహంతో గొప్ప ప్రేమను చూపుట నన్ను చాలా ఆశ్చర్యపరచింది. క్రీస్తు ప్రేమతో చాలా తగ్గింపు వినయం ఉంది. ఆమె విజయవాడ వాస్తవ్యురాలైన గ్రేస్ విజయమ్మగారికి నన్ను పరిచయం చేశారు. నా సాక్ష్యము ఫోను ద్వారా ఓర్పుగా వ్రాసుకొని

ఎంతో ప్రేమగా మాట్లాడి వారు ప్రచురించు పుస్తకములో ముద్రించుటకు నిర్ణయించుట దేవుని గొప్ప సంకల్పముగా నమ్మి దేవుని స్తుతిస్తున్నాను.

నాకిష్టమైన వాక్య భాగము

**"కొండలతట్టు నా కన్నుతెల్లుచున్నాను. నాకు సహాయము ఎక్కడ నుండి వచ్చును. యెహోవా వలననే నాకు సహాయము కలుగును"**

కీర్తనలు 121వ అధ్యాయంలో దేవుడే నాకు గొప్ప సహకారిగా నా జీవితమును నడిపిస్తున్నారు. నేను అమెరికా వచ్చినపుడు తెచ్చుకున్న కొన్ని చీరలు ఉపయోగించి నందున క్రిస్మస్ పండుగకు క్రొత్త సంఘములో మంచి చీర లేదని ఆలోచన కలిగియుండగా నా దేవుడు నా నిట్టుర్పులు గమనించిన వాడు గనుక చాంధినీ మేడం గారి మనస్సులో నా మాటను ఉంచి ఒక మంచి చీరను దయచేసి నన్ను సంతోషపెట్టారు. నా తల్లి నేటికి ఆత్మల సంపాదనలో ఆనందించి నన్ను ఆత్మీయంగా బలపర్చి మా కొరకు ప్రార్థిస్తుంది నాకు ఇష్టమైన పాట

"కన్నీరు తుడచువాడా, నేనానధనుకానెననడూ
అమ్మ నాన్న దూరమైనా, నా ఆస్తి కొల్పోయినా
నా అమ్మ నాన్నవు నీవే ప్రభు"

మీకు కూడ అండ ప్రభువే కావాలని నా ప్రార్థన. ఆమెన్

# 31. కన్నీటిలోయలో ఏకాంత జీవితంలో దు:ఖమును తొలగించి రక్షణనిచ్చి ఆనందింపజేసిన క్రీస్తు నా ప్రభువు

**రాజ్యలక్ష్మి, టెక్సాస్, అమెరికా**

**"చెవియొగ్గి నా యొద్దకు రండి మీరు వినిన యెడల మీరు బ్రతుకుదురు, నేను మీతో నిత్య నిబంధన చేసేదను. దావీదుకు చూపిన శాశ్వత కృపను మీకు చూపెదను." యెషయా 55:3**



పరిశుద్ధుడగు యేసు నామములో మీకు వందనములు.

నా పేరు రాజ్యలక్ష్మి నేను బాల్యంలో గడిపిన ప్రాంతం తూర్పు గోదావరి జిల్లా, దొండపేట సమీపంలో ఏడిద అనే చిన్న గ్రామము. మా తల్లిదండ్రులకు 9 మంది సంతానములో నా ముందు ఇద్దరు అన్నయ్యల తరువాత ఇద్దరు మరణించారు, నా తరువాత తమ్ముడు ఉన్నారు. నా జీవితంలో ఎన్నో చేదు అనుభవాలను ఎదుర్కొన్నాను. చాలా గారాభంగా బాల్యం గడిపాను. విగ్రహారాధన కుటుంబంలో జన్మించాను. మా కుల వృత్తి బట్టలు నేయుట. బట్టలు అమ్ము వ్యాపారము చేసేవారము, అంతమంది పిల్లలను కని పెంచిన తల్లికి మానసికంగా ధైర్యం లేక మానసిక ఒత్తిళ్ళకు తట్టుకోలేక పెద్దన్నయ్య పెండ్లి తరువాత ఆత్మహత్య చేసుకొని మరణించింది. ఈ ప్రమాదము సంభవించిన రోజులలో నేను 10వ తరగతి చదువుచున్నాను. ఆడపిల్లలకు తల్లి చాలా అవసరముంటుంది. నాకు ఆ సంతోషము ప్రేమ కరువైంది. నాన్నకు చిన్న వయసు ఉంది పిల్లలను చూచుకొనుటకు రెండవ వివాహము చేశారు. మారు తల్లి వలన మా తండ్రి ప్రేమకు దూరమయ్యాను. నా గుండెలో చెప్పుకోలేని దిగులు, బెంగ తీవ్రంగా బాధించింది.

నేను నా బాధను ఎవరితో చెప్పుకోలేక గుండె బరువుతో ఏడుస్తూ గడిపేవాడిని. నాకు సంబంధాలు చాలా వచ్చిననూ మా ఊరి అబ్బాయి నా అన్న స్నేహితుడు ఇంజనీరింగులో ఉండగా నాకు సంబంధము తెచ్చారు. ఆ సంబంధము కుదిరిన 15 రోజులకు అమ్మ మరణించింది. మాది విగ్రహారాధన కుటుంబం కనుక దీపారధన చేసేవారము. మా ఆయన నాలుగవ సంవత్సరంలో పెండ్లి కుదిరింది. ఆ తరువాత సంవత్సరము పాప పుట్టింది. నా భర్త పేరు వెంకటేశ్వర్లు మా అత్తగారి స్నేహితుల పరిచయం ద్వారా సువార్తికులు ఇంటికి వచ్చి క్రీస్తు ప్రేమను బోధించుటను బట్టి అత్తగారు క్రీస్తును రక్షకునిగా అంగీకరించారు.

ఆమె రక్షించబడుటకు కారణము ఆమెకు పెండ్లి అయిన తరువాత నా భర్త అన్నగారు పుట్టిన తరువాత 16 సంవత్సరాల వరకు పిల్లలు లేరు. అందరు అపహసించేవారట, ఆ రోజులలో సువార్తీకురాలు

“అమ్మా, క్రీస్తు అద్భుతాలు చేస్తారు” అని చెప్పగా ఆమె అవసరతను బట్టి క్రీస్తును నమ్మింది. ఆ సువార్తికురాలు చెప్పిన తరువాత గర్భము వచ్చుట గమనించలేదు. ఆసుపత్రిలో చూపించగా గర్భవతి అని చెప్పారు. ఆ తరువాత రాజమండ్రిలో నా భర్త పుట్టారు. మంచి పేరు పెట్టాలని ఆశించగా మా అత్తగారి పిన్నత్తగారు మామగారి పేరు వెంకటేశ్వర్లు అని పెట్టారంటా. నా భర్తకు ఒక్క సంవత్సరము వయసులో మరణకరమైన వ్యాధి కలుగుట వలన చాలా ఖంగారు పడిన సమయంలో క్రీస్తును నమ్మిన నా గుండెలో తల్లి లేని లోటు నిరంతరం బాధించేది. నాన్న రెండవ భార్య వలన నాపై ప్రేమ తగ్గింది. అన్నయ్య వదినల వల్ల నన్ను గతంలో గారాభంగా చూచిన రోజులు మర్చిపోయారు. నాకు కలిగిన విరక్తి వలన విగ్రహాలకు దూరమయ్యాను. ఆ తరువాత అత్తగారు క్రీస్తును నమ్మినందున విగ్రహాల జోలికి పోలేదు. అందువలన నాకు కాస్త ప్రశాంతత కలిగింది. మా అత్తగారు క్రీస్తును గురించి చెప్పినపుడు నేను సరిగా వినిపించుకునే దానిని కాదు. ఏ పూజలు, నోములు చేయకుండా 3 సంవత్సరాలు గడిచాయి. నా భర్తకు చిన్న వయసులో వివాహము జరుగుట ద్వారా ప్రేమను వ్యక్తం చేయుట తెలియనందున నాకు తీవ్రమైన బాధతో నాకు ప్రేమ కరువైందని తలంచేదానిని.

క్రీస్తు విశ్వాసీ దూరంగా ఉన్న గుడెంతో నుండి వచ్చి యేసు నామంలో నూనె రాసి ప్రార్థించగానే బాబు బ్రతికాడంట. ఆ సంఘటన వల్ల అద్భుత స్వస్థత ఇచ్చిన క్రీస్తు పట్ల వెంటనే అపార ప్రేమ, నమ్మకం కలిగినందున మా మామగారుకూడా వెంటనే క్రీస్తును అంగీకరించారట. అత్తగారి విశ్వాసం కన్నా అధికమైన విశ్వాసంతో క్రీస్తుకు సాక్షిగా ఉండి చాలా మంది ప్రోత్సహించే వారు. మా అత్తగారు క్రీస్తును వెంబడించినపుడు బంధువుల అవమానపరచినా ఎంతగానో సహించారు. మామగారు అత్తను ధైర్యపరచి బీదలకు బియ్యము, చందాలు ఇచ్చి భార్య ఆరాధనకు వెళ్ళుట ప్రోత్సహించేవారు. నేను మాత్రం నా మనస్సులో ఒంటరి తనం బెంగను వదులుకోలేకపోయాను.

నా భర్తకు మొదటిగా ఆలమూరులో ఉద్యోగము లభించింది. రావులపాలెంలో బంధువుల ప్రోత్సాహంతో నేను పూజలు చేయ వలసి వచ్చింది. 1981వ సంవత్సరములో హిందువులలో కొందరు క్రీస్తును నమ్మిన ఆడవారంతా ఒక ఇంట్లో చేరి చక్కటి పాటలు పాడి ప్రార్థనలు చేసేవారు. నన్ను కూడ పిలిచేవారు. నేను సినిమా పాటలు శ్రావ్యంగా పాడుటను బట్టి వారు నాడు క్రీస్తు పాటలు నేర్పి నాతో పాడించుకొనేవారు. నాతో సన్నిహితంగా ఉండేవారంతా పెద్దవారే. వారు ప్రార్థించుట నేర్పించారు. దేవుని గురించి తెలియజెసేవారు. కొంచెము కొంచెముగా క్రీస్తును ప్రేమించుటకు ఆరంభించిన వెంటనే నా భర్తకు రామచంద్రపురంలో

ఉద్యోగం లభించింది.

భక్తసింగు గారి విశ్వాసులైన హెబ్రోను సహవాసంలోనివారు నాకు పరిచయ మయ్యారు. వారిలో 70 సం॥లకు పైబడిన వృద్ధ స్త్రీ నాకు పూజలు చేయవద్దని సలహా ఇచ్చి నన్ను విగ్రమారాధన చేయనీయకుండా కాపాడింది. 1983 నుండి పూజలు మానివేసాము. రక్షణ స్థిరతగానీ లోతైన భక్తి జీవితము నాలో లేదు. ఆ తరువాత గుడివాడలో ఉద్యోగము వచ్చినందున ఆ ప్రాంతం చేరగానే మరలా క్రీస్తును ప్రేమించే విశ్వాసులు నాకు లభించారు. చర్చి అనుభవం నాకు లేదు బైబిలు నా దగ్గర ఉండేది. నాలో ఒంటరితనం బెంగ తీరలేదు నాకెవరులేరు. భర్త సరిగా ప్రేమించలేరు గనుక బ్రతికి ఏం చెయ్యాలి? చనిపోవాలని చాలాసార్లు తలంచేదాన్ని నిరుత్సాహంగా దినాలు గడిపేరోజుల్లో క్రీస్తు గూర్చి ఎక్కువగా ఆలోచించేదాన్ని నా అన్న ఇల్లు కొనుక్కొని కనీసము ఒక్క చెల్లినే కద, నన్ను ఆహ్వానించలేదు. భర్త కూడ స్నేహితులతో సినిమాలు షికార్లు పూర్తి చేసుకొని చాలా ఆలస్యంగా ఇల్లు చేరేవారు. పిల్లలను సంరక్షించుట స్కూలుకు క్రమంగా పంపి చాలా శ్రద్దగా చూచుకొనేదాన్ని ఎందుకో నాలో చాలా వేదన కలుగుట వల్ల మరణించాలనే కోరిక తరచుగా వేధించేది. ఒకవేళ నా తల్లి మరణము వల్ల నాలో ఆ భావాలు కలుగుతున్నాయా అని తలంచేదాన్ని. ఒకసారి ఎలుకల మందు తెచ్చుకొని వాడుటకు ప్రయత్నించాను. నా ఇంటిలో క్రైస్తవ క్యాలెండరు ఉండేది. ఆ రోజు వాక్యం చదివినపుడు నాలో క్రొత్త భావాలతో వింతైన ధైర్యం వచ్చింది.మరణము నుండి ఆశ్చర్యంగా తప్పించి నన్ను నిలబెట్టారు. నా అన్నయ్యలు కూడా మరణించారు. శాపగ్రస్తమైన కుటుంబము నుండి వచ్చిన నేను ఆశీర్వదకరంగా మార్చారు. మా నాన్న పెండ్లి చేసుకున్న భార్యను పిన్ని అని పిలిచిచేదాన్ని. వదిన, పిన్ని గార్ల పై గుణిగేదాన్ని హృదయంలో పాపం దాగి ఉందని నాకు తెలుసు. ప్రభువు దర్శనం వాక్యం తరువాత చాలా ఆసక్తిగా దేవునికి వెంబడించసాగాను. ఉపవాస ప్రార్థనలు క్రమంగా చేయసాగాను. అత్తగారితో ప్రార్థనలు చేయుట వల్ల నేను కూడ మంచి విశ్వాసినని నామ్మారు. ప్రసాదాలు లేకుండా పూజలు మానివేసి నా జాగ్రత్తతో నేనుండి క్రీస్తునే సేవించుట కారంభించాను. వాక్యములో గుడార్థములేవి తెలుసుకొన లేకపోయాను. పిల్లలతో పూజలు చేయలేదు. విగ్రహములు పూజించిన అలవాటును బట్టి చిన్న యేసు పటాన్ని కిటికలో పెట్టి పిల్లలతో నమస్కారం చేయించి బడికి పంపేదాన్ని నేను మాత్రము సహవాసంలో క్రమంగా పాల్గొని ఆత్మీయ మేలు పొందెదాన్ని మా పాప 10వ తరగతి చదివింది. కానీ మా పాప సరిగ్గా చదివేవాడు కాదు. నా భర్త పట్టించుకోవడం లేదు. నా భర్తకు తూని బదిలీ అయింది అన్నారు కాని విజయవాడ ప్రయత్నించి పిల్లల చదువు కోసం ప్రయత్నాలన్నీ ఫలించగా మంచి కాలేజిలో చేర్పించగలిగాము. నా మాటకు విలువనిచ్చి మాట్లాడే వారు కాదు. వ్యతిరేకత చూపించే భర్తతో ఓర్పుగా సహిస్తూ బిడ్డలను క్రమ శిక్షణలో పెంచుకోగలిగాను.

“ప్రభువా, దిక్కు లేని దానను, భర్త ప్రేమ సరిగా అందుకోలేని స్థితిలో పిల్లల భారము

భరించాలంటే నీవే నాకు దారి చూపించి, నా బిడ్డలు శ్రద్ధగా చదివి ఉన్నత స్థితికి చేరునట్లు దయతో దయతో ఆశీర్వదించండి అని దీనంగా ప్రార్థించాను. బాబుకు మంచి ప్రైవేటు చెప్పిస్తూ పాపను మంచి కాలేజిలో ఇంటరులో చేర్పించాము. మా బాబు పుట్టుకతోనే ఒక కాలు చాలా బలహీనంగా ఉండేది. చదువు కూడ సరిగా లేదని చాలా బాధపడేదాన్ని నా భర్త రోడ్డు మరియు బిల్డింగుల సెక్షనులో సివిల్ ఇంజనీరింగు పని చేస్తూ సర్వదా అదే వ్యాపకంలో ఉండేవారు. మా నాన్న మామగారు కూడా మరణించారు. నా పాప వివాహము వారు బ్రతికి ఉన్నప్పుడే చేయాలని కోరుకునేదాన్ని బాగా ప్రార్థన చేసికుంటూ రేడియోలో భక్తుల ప్రసంగాలు వినేదాన్ని. జోషిగారి సందేశాలన్ని నాకు బాగా అర్థమయ్యేది. వింటూ దేవునిలో ఆనందించేదాన్ని నా అత్త విధవరాలిగా నన్ను చేరింది. ఆమెతో ప్రార్థిస్తూ ఇతర భక్తి గల స్త్రీలతో సహవాసం కలిగి బాగా ప్రార్థనలు చేసుకొనేవారము. వారంతా ఎల్.ఇ.ఎఫ్ జాషువా డానియేలుగారి ద్వారా తర్ఫీదు పొందిన దైవజనుల బోధలు వల్ల ఆత్మీయంగా చాలా అభివృద్ధి చెందాను. వారి ఉజ్జీవ సభలు స్టువర్టుపురములో జరుగనైయున్నావని తెలిపారు. నేను అత్తగారు వెళ్ళి ఆత్మీయ మేలులు పొందాలని చాలా ఆశించాము. దొంగల ప్రాంతము గనుక నా భర్త ఇష్టపడలేదు. నా సహవాసంలోని స్త్రీలు వారి దగ్గర ఉన్న భక్తుల జీవిత చరిత్రలు మరెన్నో ఆత్మీయ మెళకువలనందించే పుస్తకాలను అందించేవారు. అప్పట్లో విజయవాడ పబ్లిక్ గ్రౌండులో వారి ఉజ్జీవ కూటములు 5 రోజులకు ఏర్పాటు చేశారు. నాకు తోడుగా ఉండి అత్తగారు ఆమె తమ్ముడు మరణించాడని మరొక ఊరు వెళ్ళింది. ఒంటరిదానవయ్యాను. అత్త నన్ను బాగా ప్రేమగా చూచేది. చాలా శ్రద్ధగా పనులు చేసి సంసారాన్ని బాధ్యతగా చూచుకొనుటను బట్టి నన్ను ప్రశంశించేది. నా భర్త నేను మీటింగుకు వెళ్ళుటకు ఆశిస్తున్నానని గ్రహించి నేను తీసుకొని వెళ్తానని చెప్పారు. పరమానంద భరితురాలినై కనిపెట్టాను. నన్ను మీటింగుకు తీసుకొని వెళ్ళి పూర్తయిన తరువాత నేను తిరిగి వచ్చినపుడు తోడుకొని వచ్చి సహకారమందించారు. మీటింగు సమయంలో హిందు స్త్రీ నాకు సమీపంలో కూర్చుని చాలా మంచి జీవిత సాక్ష్యమని తెలిపారు.

పైకి మంచిగా మాట్లాడేదాన్ని గాని నాలో దిగులు చింత, కోపం ఏ మాత్రం తగ్గలేదు. ఆ రోజు చాలా పెద్ద వర్షం వచ్చింది. ఆ సమయంలో ఆ హిందూ స్త్రీ నా కొరకు గొప్ప అనుభవాలు గల సాక్ష్యము వినిపించుట. దేవుని ప్రత్యేక ప్రణాళికగా ఎంచి చాలా ఆనందించాను. నా భర్త ప్రేమతో రెండవ రోజు కూడ తీసుకొనివెళ్లారు. మా పాస్టరమ్మగారు నన్ను వెదకి చేరారు. ఆమె ప్రక్క ప్రభుని నమ్మిన వృద్ధురాలు ఉంది. ఆమెతో మాట్లాడినపుడు మేమున్న ఇంటికి సమీపంలో వారి ఇల్లు ఉందని చెప్పింది. ఆమె ద్వారా 3 రోజులు మీటీంగుకు హజరగుటకు సహాయపడింది. ప్రసంగము చెప్పిన దైవజనుల మాటలో

"మీకు చాలా ఆటంకాలు కలుగుతాయి, భయపడవద్దు గానీ సంతోషించుడి అంతే కాదు అవన్నీ సైతాను కలిగించేవి కావని నమ్మండి" మీటింగుల మధ్యలో ఒక రోజు బావగారు

మా ఇంటికి వచ్చారు. నాకయితే మీటింగుకు వెళ్ళాలని ఆశ ఉంది. నా ఆలోచనలను గ్రహించి “అమ్మా, నేను వేరే ఊరు వెళ్ళి సాయంత్రం తిరిగి వస్తాను గనుక నీవు మీటింగుకు వెళ్ళవచ్చునన్నారు” అది కూడ దేవుని చిత్తమని నమ్మాను. ప్రక్క ఇంటి విశ్వాసీతోడుగా వచ్చినందున మీటింగులకు వెళ్ళగలిగాను. దేవునిలో చాలా ఆనందించాను. ఆటంకాలు వచ్చినపుడు సమయోచిత సహాయము కొరకు ప్రార్థించాలని చెప్పారు. మా పాస్టరు గారు. జాన్ మోహన్ రావుగారి దైవోపదేశముల ద్వారా ఆత్మీయంగా స్థిరపడ్డాను. కొంత కాలము బైబిలు సందేశాల ద్వారా ఆధ్యాత్మికంగా బలపడిన తరువాత 2001లో నీటి బాప్తిస్మము తీసుకున్నాను. నా భర్త మాత్రము విగ్రహారాధన చేసేవారు అయినను నా విశ్వాస జీవితంలో నేను నా అత్తగారు కలిసి నా భర్త రక్షణ కొరకు అవిరామంగా ప్రార్థించిన ప్రార్థనా ఫలితంగా 2011లో నా భర్త రక్షణ పొంది నీటి బాప్తిస్మము పొందారు. నేనయితే సంపూర్ణ భక్తిని పాటించునపుడు నాన్న పైకి అన్న వదినలపై, అత్తగారిపై ఉన్న కోపాన్ని పగను పూర్తిగా తొలగించుకొనగలిగి చాలా నెమ్మది పొందాను.

నాలో ఉన్న ప్రాచీన స్వభావమును గమనించగా నాపై నాకు అసహ్యత కలిగి నాలో స్వార్థపరమైన తలంపులను తొలగించుకొని ఆత్మలో ఆనందించాను. వృద్ధాప్యంలో అత్తను చాలా ప్రేమించాను. అప్పట్లో నా బిడ్డలు ఇంటరు చదివే రోజులలో పాస్టరుగారు సందుశాల ఆధారంగా వదినను, పిన్నిని స్వయంగా క్షమాపణ కోరాలని తెల్పారు. నేను వారి ప్రాంతమునకు వెళ్ళి ఒక్కవారము నుండి క్షమాపణ కోరాను. మా వదిన కూడా తన ప్రవర్తనకు బాధపడి తన ద్వారా నేను మనస్సు బాధ కలిగించిన రీతిని బట్టి క్షమించమని అడిగింది. ఆ రోజులలో నాకు దర్శనము వచ్చింది. జక్కయ్య ఇంట్లో రక్షణ లభించింది. అనే మాట కూడా స్వరం ద్వారా వినగలిగాను.

నా బిడ్డలిద్దరు చిన్న వయసులో ఉన్నట్లుగా కనిపించారు. మా అందరి సమక్షంలో దైవజనులు తెల్లని వస్త్రములతో కనిపించారు. నా పిల్లలిద్దరు కోతి పిల్లల ఆకృతిలో తోకలున్నట్లు చూచాను. వారి స్నేహితుల మధ్య తిరుగుట చూచాను. ప్రభువే ఆత్మీయార్థం నేర్పించారు. బిడ్డల సహవాసం సరిగ్గా లేదని కోతి మనస్థత్వం గలవారితో కలిసి జీవిస్తున్నట్లుగా గ్రహించి వారిని హెచ్చరించి ప్రభుని ప్రేమతో జీవించాలని బోధించాను. ప్రభువు ఆ స్థితిలో తగిన మెళకువలన్నీ ఇచ్చి ఆత్మీయంగా దిగజారి పోకుండా కనికరించి లేవనెత్తి వారిని భక్తితో స్థిరపరిచారు. నేను క్షమాపణ కోరుట చిన్న వదిన నిరుత్సాహ పరచినను వదలలేదు.

చర్చిలో సభ్యుల బలహీనతలను గమనించిన నాభర్త నన్ను చర్చికి వెళ్ళవద్దు పాప పెండ్లి అయ్యేవరకు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. నా భర్త యేసు పటము కిటికి దగ్గర ఉన్నది కూడ తీసివేయాలని ఆజ్ఞాపించారు. కూబుల్ పెట్టినందున సినిమా చూడాలన్న ఆశ ఉండేది. ప్రభువు ప్రార్థనల ద్వారా ఆ ఆశలన్నీ తీసివేశారు. మా బావగారి అమ్మాయికి నా విశ్వాస జీవితం గురించి వివరించాను. అద్భుతంగా ఆమె క్రీస్తును అంగీకరించింది. కానీ

నాకు సహవాసం లేక ప్రార్థనలో తగ్గిపోయిన రోజుల్లో నా ద్వారా రక్షింపబడిన ఆమె నన్ను హెచ్చరించింది.

"పిన్ని నీవు నాకు బోధించి నీవే ఆత్మీయంగా దిగజారిపోకూడదు" ఈ మాటలు నాకు తగిలాయి. వెంటనే పశ్చాత్తాపంతో దేవునిని చేరాను. అత్తగారు నాకు మంచి ఆత్మీయ సహవాసిగా ప్రేమతో క్రీస్తును గూర్చి చెప్పుచూ ఇద్దరము ప్రార్థించుకొని ఆత్మీయంగా ప్రేమతో కాలం గడిపే రోజులలో మందిరములో దేవుని సేకరించాలనే ఆశ కలిగింది. అత్తగారితో చెప్పాను. మా ఇంటిలో పని చేసే అమ్మాయి శుక్రవారం తలంటుకొని దేవుని గురించి మాట్లాడుట విని ప్రశ్నించాను. ఆమె వెంటనే అమ్మ, నాకు తెలిసిన ప్రార్థన సహవాసం ఉంది మంచి దైవజనుడు వాక్యం బోధిస్తాడని తెలిపింది. ఆమె పని మాని వేసింది కాని అడ్రసు ఇచ్చింది. ఆ మందిరానికి వెళ్ళుట వలన చాలా బలపడ్డాను. సైతాను నాపై దాడి చేసి ఆ రోజులలో చాలా బలహీనత పెట్టింది కాని కేరళ వైద్యం తీసుకున్నాను.

ఏదో తెలిసి తెలియని ప్రార్థనలన్నీ చేసేదాన్ని గాని, స్వస్థత ప్రార్థనలెలా చేయాలో తెలియదు. నా బలహీనత అదే స్థితిలో నుండగా నేను రాజీపడి జీవించే రోజుల్లోనే పాప పెండ్లి నిర్ణయమయింది. మా చిన్న అత్తగారు విగ్రహారాధనపై మక్కువ గలది. గనుక ఆమెతో పూజలన్నీ చేయించింది. నా కుమార్తె అంత మంచి రంగు గల రూపంగా లేదు. కాని ఉద్యోగంలో చాలా ప్రతిభ చూపగల మంచి బాధ్యత గలదిగా అందరి మంచితనం పొందింది. పెండ్లి సమయంలో పెండ్లి కొడుకు వాలకం సరిగ్గా లేదు. నాకీ పెళ్ళి వద్దని చెప్పింది. అందరూ సర్ది చెప్పగా పెండ్లి జరిగింది. ఆమె భర్త చాలా భయంకరమైన కఠిన స్వభావం గలవాడు. ఎంతో ఓర్పుతో శ్రమలు సహించి పూర్తిగా నాల్గున్నర సంవత్సరాలు కాపురము చేయగా ఒక బాబు కల్గాడు. అమెరికాలో ఉద్యోగి అని ఆశపడి చేసాము గాని దయ ప్రేమ లేనివాడిగా చాలా హింసలకు గురి చేయగా వాళ్ళ నాన్న గౌరవం కోసం కొంతకాలము గడిపింది గాని ఇక సహించ లేక తిరిగి అమెరికా నుండి భర్త నుండి దూరమై ఇండియా వచ్చేసింది. ఆ భర్తకు భార్య వద్దు గాని, కుమారుడు కావాలని కోర్టులో కేసు పెట్టాడు. చాలా బాధలు పెట్టారు. నా కుమార్తె దు:ఖ పరస్థితి గమనించిన నా కుమారుడు తన ఆత్మీయ స్థితిలో చాలా మార్పు చెంది, నా భక్తిని గౌరవిస్తూ ప్రార్థనలలో ఏకీభవించేవాడు. ఆ దు:ఖంలో పాప వివాహము విచ్ఛిన్నమయిన కాలంలోనే మా చిన్న అన్నయ్య మరణించాడు. నాకు కూడా మరణం సంభవించుననే భయము కల్గింది. నా భర్త కూడా ప్రభువును నమ్మాలని చాలా భారంతో ప్రార్థించేదాన్ని. నా భర్త మొదటి రోజుల్లో వ్యతిరేకత చూపిననూ, తరువాత తగ్గించుకొని, తన కుమార్తె స్థితి గమనించి క్రీస్తును అంగీకరించి 2001వ సంవత్సరము జూలై 27వ తేది బాప్తీస్మము తీసుకున్నారు. క్రైస్తవ విశ్వాస జీవితంలో శ్రమలు, బాధలు, శోధనలలో పూర్తిగా దేవునిపై ఆధారపడు స్థితిని నేర్పించగలరని పూర్తిగా అందరము గ్రహించి విలువైన పాఠాలను నేర్చుకోగల్గాము.

మా బాబు బాధలను బట్టి ప్రార్థనల పట్ల శ్రద్ధ చూపించిననూ, రక్షణలో స్థిరత లేదు. ఏ కష్టము రానీయక ప్రేమతో, శ్రద్ధతో పెంచుకున్నాను. మా సంఘ కాపరి మా బాబును బాగా హెచ్చరించి, ఏ విధంగానైనను చర్చికి రావడము మానవద్దన్నారు. మా పాప అమెరికాలో ఒంటరిగా పని చేయుటకు నిర్ణయించుకొని నన్ను ఆమెకు తోడుగా ఉండాలని ఆశించింది. నేను మా కుమార్తెతో నా మనవడిని తీసుకొని అమెరికా చేరాను. అది 2007వ సంవత్సరములో మా అల్లుడు నా బిడ్డపై చాలా కేసులు బనాయించాడు. లాయరు ద్వారా చెప్పిన రీతిగా అమెరికా వచ్చి అద్దె ఇంట్లో ఉండి కేసు చూడాలన్నారు. నేను పాప చాలా భారంతో ప్రార్థించి విడుదల కావాలని కోరుకున్నాము. మా పాప చాలా ధైర్యంగా శ్రమలన్నీ సహించింది. ప్రార్థనలో మా బాబు ఉద్యోగము నిమిత్తము ప్రార్థించగా దర్శనం ద్వారా వచ్చినట్లు ప్రభువే చూపారు. మా బావగారి అమ్మాయి నా ద్వారా రక్షణ పొందిననూ, ప్రవచన వరం లభించు ధన్యతను పొంది "బాబుకు మంచి భవిష్యత్తు లభిస్తుంది ప్రార్థించండి" నిజంగానే మా వంశంలోని డిగ్రీ చదువుచున్న అమ్మాయి కట్నం లేకుండా క్రీస్తుపై నమ్మకముడగల కోడలు నాకు లభించింది. గాయపడిన మనస్సునకు చాలా ఊరట లభించింది. పాప సమస్యలను సానుభూతితో అర్థం చేసుకొని మా బాధలలో తోడుగా ఉండి మాకు ఎంతో సహకరించిన వ్యక్తి మా ఇంటికి కోడలిగా వచ్చిన రీతిని బట్టి నేను చాలా స్తుతించి కృతజ్ఞతలో మరింత ఎక్కువ ప్రార్థించుట ఆరంభించాను.

అమెరికా జీవితంలో నా కుమార్తెను గతంలో రోడ్డుపై అందరూ గమనించే రీతిగా కొట్టి హింసించుటను చూచిన ప్రక్కింటివారు సాక్ష్యం చెప్పగా కేసులో పాపకు సపోర్టు లభించింది. ఒక నిర్ణయము ద్వారా పాప దగ్గర, భర్త దగ్గర కూడా బాబు నివసించాలని కోర్టు నిర్ణయించారు. చివరకు విడాకులు మంజూరయ్యాయి. నా కుమార్తెకు విద్యార్హతలు ఉండడం వలన ఒంటరిగా ఉద్యోగం చేస్తూ ఉండగా నేను బాబును పోషిస్తూ కొంత కాలము గడిపాను. భర్తను వదలి నేను పాపతో బాధలో గడిపే రోజుల్లో దేవుణ్ణి ప్రార్థించేదానను. తిరిగి రెండవ వివాహము చేసుకొనుటకు కొన్ని సంబంధాలు లభించాయి అడ్రసులు మార్చుకొని కనిపెట్టు కాలంలో సరిగ్గా నా భర్త రిటైర్‌మెంటు రోజుననే పెండ్లయి విడాకులు తీసుకున్న అబ్బాయి నా కుమార్తెను వివాహము చేసుకొనుటకు ఇష్టపడ్డారు. విశ్వాసంతో నేను నా భర్త ప్రార్థించేవారము. కాబోవు రెండవ భర్త మంచివాడే కావాలనియు, దేవునిని తెలిసికొన్న వ్యక్తి రావాలని ప్రార్థించాము. చివరకు 2014లో నవంబరు నెలలో మా పాప వివరాలు ఆయనకు సరిగా లభించాయి. వివాహమునకు ఉభయుల అంగీకారము జరిగింది. ఈ శ్రమలో కూడా నా కుమార్తెను బాధించిన వ్యక్తిపై కోపము రాలేదు. ఈ శ్రమ ద్వారా దేవుడు ఏ పాఠము నేర్పగలరోనని నమ్మకంగా ప్రార్థించుచు, స్తుతించుచు సర్వ వేళలలో ప్రార్థన దైవ సన్నిధిలో కాలాన్ని నడిపేవారము. స్తుతిలో శక్తి ఉందని నమ్మాము. ఆ రోజులలో కీర్తనలు 34 ద్వారా శ్రమలో ఉండగా దేవుని స్వరం బిగ్గరగా వినిపించింది.

ఈ దీనుడు మొఱ్ఱ పెట్టగా యెహోవా ఆలకించెను. ఆయన శ్రమలన్నిటిలో నుండి విడిపించెను. కీర్తనలు 34:6 కొన్నిసార్లు మా పొరపాట్లను బట్టి శ్రమలను ఎదుర్కొంటునే ఉంటాము. అయినను పశ్చాత్తాపం ద్వారా ప్రభుని చేరాలని తెలిసికోగలిగాము.

అతిక్రమములను దాచిపెట్టువాడు వర్ధిల్లడు. వాటిని ఒప్పుకొని విడిచిపెట్టువాడు కనికరము పొందును. సామెతలు 28:13 వాగ్దానము నమ్మి కనికరము పొందుటకే ఆశించాను. దేవుని యందు భయభక్తులు కలిగి యుండుట బహు ధైర్యము పుట్టించగలదు. జ్ఞానము కల్గిస్తుంది.

నిత్యము భయము కల్గి ప్రవర్తించువాడు ధన్యుడు, హృదయమును కఠిన పర్చుకొనువాడు కీడులో పడును. సామెతలు 28:14 ఈ మాటను బట్టి కీడులో పడకుండా తప్పించుకొనుటకే ప్రభుని ఆశ్రయించాము.

నా బిడ్డలను ఇద్దరినీ ప్రభువు అమెరికాలో స్థిరపరిచారు. బాబు అమెరికాలో హూస్టన్‌లో ఉద్యోగిగా ఉంటూ నన్ను, నా భర్తను అమెరికా ఆహ్వానించినప్పుడు నా భర్తకు అద్భుతంగా వెంటనే ఉద్యోగం లభించింది. నా కుమార్తె రెండవ వివాహము విజయవంతమై వర్ధిల్లుచూ భక్తిలో స్థిరపడి వారిద్దరూ యెహోషువా వలె, నేను నా కుటుంబము యెహోవానే సేవిస్తామనే నమ్మకంతో ఆనందంగా జీవిస్తున్నారు. నేను నా భర్త కూడా అమెరికాలో స్థిరపడ్డాము. యిద్దరు బిడ్డలను విభిన్న ప్రాంతాలలో దర్శిస్తూ క్రీస్తు ప్రేమలో, ఆయన విలువైన సన్నిధి మాతో ఉండగా ఆనందంగా జీవితయాత్ర కొనసాగిస్తున్నాము. గతంలో సినిమా పిచ్చి, నవలలు చదివే అలవాటు నుండి పూర్తిగా నన్ను విడిపించారు. ఉన్న పరిస్థితులలో సణుగుడు, చింతకు దూరమై తృప్తితో జీవించగల్గుచున్నాను. గొప్ప వాగ్దనమిచ్చి ఆనందింపచేశారు.

నీ విమోచకుడును ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడైన యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు నీకు ప్రయోజనము కలుగునట్లు నీ దేవుడనగు యెహోవానగు నేను నీకు ఉపదేశము చేయుదును. నీవు నడవవలసిన త్రోవను నిన్ను నడిపించెదను. యెషయా 48:17

నా భ్ర కూడా క్రీస్తు పట్ల భక్తిని అలవర్చుకొని ఆయనకు ప్రేరణ కల్గిన తరువాత బిడ్డల సహకారము, సలహా మేరకు మా గ్రామము ఏడిదలో ఒక మంచి మందిరము ప్రార్ధనకై నిర్మించాము. గతంలో నా బలహీనతలతో జీవించే రోజుల్లో అత్తగారిపై అయిష్టత, కోపం కల్గిన రోజుల్లో వాక్యము ద్వారా సరి చేసుకొనే ధన్యతనిచ్చారు. యెహోవా యందు భయభక్తులు కల్గియుండుట, చెడు తనమును అసహ్యించుకొనుటయే.

సామెతలు: 8:13 ప్రతి సమస్య తలెత్తినప్పుడు రక్షణకై నా జాడ అడిగి పొందుకొనుటకు వాక్యము చాలా సహాయ పడుట వలన గొప్ప ఆదరణ లభించేది. నా బిడ్డల రక్షణకై చాలా బాగా ప్రార్ధించగా వారి జీవితంలో పొందిన రక్షణ, ఆనందము, తృప్తిని పూర్తిగా అనుభవించి " అమ్మ, యింత వివరంగా క్రీస్తు ప్రేమను గూర్చి వివరించలేదా లేదా నేను గ్రహించకొనలేకపోయానా, ఈ ప్రేమ మాధుర్యము చెప్పునశక్యమైనదిగా నిలుస్తుందమ్మా" అని నా కుమార్తె ఆనందించింది.

నా కుమార్తె, తాను స్థిరపడిన తరువాత తమ్ముడిని క్రీస్తు ప్రేమలో బాగా బలపర్చింది. ఇప్పటికీ ఫోన్ ద్వారా మంచి ప్రోత్సాహమిస్తుంది. కొన్నిసార్లు మరణ దూత మమ్ములను వెంటాడి బెదిరించేది ఆ సమయాల్లో వాక్యము గోడపై కనబడగా వెంటనే బైబిలు తీసి చదువుకొనేదాన్ని. కొన్నిసార్లు ప్రభుని స్వరము వినిపించేది. నాకు అందించి ఆదరించిన వాక్య భాగాలలో కొన్ని ఏవనగా రాజు క్రోధము మరణదూత జ్ఞాని అయినవాడు ఆ క్రోధమును శాంతి పరచును. సామెతలు 16:14
చెవియొగ్గి నా యొద్దకు రండి మీరు వినిన యెడల మీరు బ్రతుకుదురు నేను మీతో నిత్య నిబంధన చేసెదను దావీదుకు చూపిన శాశ్వత కృపను మీకు చూపుదును. యెషయా: 55:3 ఈ మాటల ద్వారా ఊరట పొంది సమస్యలలో తగిన సమయ సహాయాన్ని పొందాను.

నేను మంచి మేత గల చోట వాటిని మెపెదను ఇశ్రయేలు యొక్క ఉన్నత స్థలముల మీద వాటికి దొడ్డి ఏర్పడును. అక్కడ అవి మంచి దొడ్డిలో పండుకొనును ఇశ్రయేల పర్వతముల మీద బలమైన మేతగల స్థలమందు అవి మేయును. యెహెజ్కేలు: 34:34

ఈ వాక్యము నాకు ప్రభువు మధురమైన మెల్లని స్వరంతో వినిపింపజేశారు. చెప్పిన మాట నెరవేర్చి మా కుటుంబాలన్నింటికీ ఆత్మీయాహారంతో పోషించాడు. నా బిడ్డల ఆత్మీయ నేత్రాలు తెరిపించారు. నా భర్తలో గొప్ప మారు మనస్సునిచ్చి ఆయన కార్యముల పట్ల ఆసక్తి పెంచారు. అసహనము, కోపము, నిర్లక్ష్య స్వభావాన్ని తొలగించి గొప్ప మార్పును నా భర్తలో కలిగించి గతంలో నా వేధన, దిగులు, చింతలన్నీ తొలగించేశారు. నాకు ప్రీతిపాత్రమైన వాక్య భాగము యెషయా 55:3

చెవి యొగ్గి నా యొద్దకు రండి మీరు వినిన యెడల మీరు బ్రతుకుదురు నేను మీదో నిత్యనిబంధన చేసెదను దావీదునకు చూపిన శాశ్వత కృపను మీకు చూపెదను.

గతంలో గల తుఫానుల తాకిడికి అలలచే అటు ఇటు కొట్టబడినా రక్షించిన ఆయన హస్తమును ఆదరించిన వాక్యమును మరవగలనా. శ్రమల ద్వారా విధేయత నేర్పి, కష్టపడడము నేర్చుకొనే ధన్యతనిచ్చారు. ఇబ్బంది కాలములో పరీక్షించి పుటము వేసిన బంగారంగా మార్చారు. నిత్య నిబంధనతో ప్రేమిస్తున్నారు. అనేకులకు సాక్షిగా ఉంచారు. నాకున్నదానిలో పేదలకు, వృద్ధులకు సహాయపడుచున్నాను. వెదకనివారికి దొరికితినన్న వాక్యం నా పట్ల వెరవేర్చి నా యీ సాక్ష్యము మీకు ఆత్మీయ మేలు కల్గించాలని నా దీన ప్రార్థన. సర్వ కృపానిధియగు నా ప్రభువు నా నోట వుంచిన సాక్ష్యము, పాట ఒక్కటే **“ప్రభువా స్తోత్రం”**.

# 32. సత్యాన్వేషణలో క్రీస్తు నన్ను వెదకి రక్షించి సరియైన మార్గంలో నడిపిస్తున్నారు.

**లలిత, హైదరాబాదు / అమెరికా**

"నశించినదానిని వెదకి రక్షించుటకు మనుష్య కుమారుడు వచ్చెను".

**లూకా 19:10**



దేవుని పరిశుద్ధ నామమునకు స్తోత్రములు. మాది అదిలాబాదు జిల్లా. తండ్రి లక్ష్మారెడ్డి గారు వ్యవసాయం చేసేవారు. వారి కుటుంబములో జన్మించాను. నా పేరు లలిత, మా తల్లిదండ్రులుకు 6 మంది సంతానంలో ముగ్గురు ఆడపిల్లలము, ముగ్గురు మగ పిల్లలు జన్మించారు. హైదరాబాదులో అమ్మమ్మ ఉండేవారు. నా బాల్యము పల్లెటూరిలోనే గడిపాను. అమ్మమ్మ కూడా ఆహ్వానించేది. రెండు స్థలాలలో పెరిగాను. అందువలన నా విద్యాభ్యాసం సరిగ్గా సాగలేదు. 10వ తరగతి వరకు చదివాను. ఆ తరువాత వివాహము జరిగింది. మా అత్తగారిది రంగారెడ్డి జిల్లా. వారంతా విపరీతంగా పూజలు చేసేవారు. అమ్మ మాత్రం తన స్నేహితులను బట్టి కాథలిక్ చర్చిలో పూజలు చేస్తుండటం వల్ల వెళ్ళేది. నేను కూడా అమ్మతో వెళ్ళేదాన్ని. ఆరోగ్యమాత చర్చికి వెళ్ళేదాన్ని. నాకేమీ అర్థమయ్యేది కాదు. అమ్మమ్మకు విగ్రహాలు పూజించే అలవాటు లేనందున, నేను అత్తగారి ఇంట్లో పూజలు, దేవుళ్ళ ఫోటోలు, దీపారాధనలతో కాలం గడిచేది. నా వివాహము 1972 సం॥లో జరిగింది. నాకు ఆడపిల్లలు 5 మంది కలిగారు. ఆ తర్వాత 10వ సం॥ం తదనంతరము హైదరాబాదులో స్థిరపడ్డాము. నా 9 సం॥ల వివాహ జీవితంలో 5 మంది బిడ్డలు కల్గిన తరువాత 30వ ఏటలో చాలా బలహీనమయ్యాను. కుడికాలికి మోకాలుకి మధ్య విపరీతమైన నొప్పితో పస్ ఏర్పడినది. కాలు విపరీతంగా వాచిపోయినందున నడవలేక చాలా శ్రమపడ్డాను. డాక్టర్లు ఆపరేషన్ చేయాలన్నారు. ఆ తర్వాత నా బాధ గల భాగం కోసి పస్ అంతా తొలగించారు. పస్ మాత్రం 4 లీటర్లు తీశామన్నారు. ఈ పస్ ప్రభావము గుండెకు చేరినందున రక్తము విషపూరితమవుతుందన్నారు.

నా జీవితం చాలా క్లిష్టమైనదిగా మరణము తప్పదని డాక్టరు తెలిపారు. నా బిడ్డలు చాలా చిన్నవారు, పెద్ద పాపకు 8 సంవత్సరాలయితే చిన్న పాపకు నెలల పిల్లగా పాలు త్రాగేది. నా భర్త స్నేహితులలో ఒకరు ఉస్మానియా ఆస్పత్రిలో పని

చేసేవారు. వైద్యుల ద్వారా మంచి ఖరీదైన ఇంజక్షన్లు ఇచ్చారు. అవి వాడిన తర్వాత బ్రతికితే బ్రతకవచ్చునని తేల్చారు. ఆ రోజుల్లో అమ్మమ్మ రాజమాణిక్యమ్మ గారు తన ఇంటిలో అద్దెకున్న వారు క్రీస్తును నమ్మిన విశ్వాసులైనందున క్రీస్తుపట్ల నమ్మకం కల్గి ఆమె మన్నామిని స్ట్రీస్ రాక్ చర్చికి వెళ్ళి ఆత్మీయంగా బలపడి రక్షణ అనుభవాన్ని పొంది బాప్తీస్మము అనుభవం ద్వారా ఆధ్యాత్మికతలో స్థిరపడింది. నా పరిస్థితి చూసి క్రీస్తు స్వస్థపర్చే గొప్ప దేవుడు, అసధ్యాలను సుసాధ్యం చేస్తాడని ధైర్యం చెప్పింది. సరోజిని ఆస్పత్రి దగ్గర అమ్మమ్మ ఉంటూ తన స్నేహితులైన సహ విశ్వాసులతో కలిసి నా కోసం చాలా భారంగా ప్రార్థించేది. ఆ స్థితిలో 4 రోజులు అపస్మారక స్థితికి చేరాను. అనగా కోమాలో ఉన్నాను. శరీరమంతా వాచిపోయింది. బంధువులు, స్నేహితులంతా చాలా దు:ఖిస్తునే ఉన్నారు. ఏప్రియల్ నెలలో ఆస్పత్రిలో చేరిన నేను జూలై నెల వరకు అక్కడే కాలము గడిపి వైద్యము చేయించుకోవలసి వచ్చింది. నేను బిడ్డలను శ్రద్ధగా పెంచుకొనేదాన్ని. నేను మంచంపై గడపవలసినందున బిడ్డల సంరక్షణ నా అత్తగారిపై పడింది. ఆమె చూసిన రీతిని బట్టి తలలో పేలు, పుండ్లుతో పాడయ్యారు. సరిగ్గా జాకెట్లు ధరించలేనందున శరీరం వాచి లావాయిపోయింది. 6 నెలల వరకు గాయము నుండి రశి ఆగలేదు. బైబిలు జ్ఞానము లేదు. ప్రసంగాలు అర్థమయ్యేవి కాదు. కాథలిక్ విశ్వాసములో మరియమ్మ విగ్రహాన్ని చేరి కాళ్ళు భక్తితో ముద్దు పెట్టుకొనేదాన్ని. నేను నెమ్మదిగా కోలుకొనుటకు 2 సం॥లు పట్టింది. అన్యుల సహవాసంలో గడుపుచూ లోకస్తుల రీతి కాలము గడిపేదాన్ని. భర్త సంపాదన సరిగ్గా ఉండేదిగాని పొలము సరిగ్గా పండనందున అప్పుల భారం ఎదుర్కొన్నాము.

నా భర్త నా బలహీనతలకు విసుగు చెంది వ్యసనాలకు గురయ్యారు. గుర్రపు రేసులలో కాలము గడిపేవారు. మనకు గుర్రపు రేసులు తగవండి అని చెప్పినను ఆస్థి అంతా నష్టం చేసేశారు. తినుటకు కూడా డబ్బుండేది కాదు. అట్టి కష్ట పరిస్థితులలో మేహదిపట్నం దగ్గర అమ్మమ్మ ఇంటిలో చిన్న గదిలో అద్దెకు చేరాము. ఆ ప్రాంతంలో మంచి క్రైస్తవ విశ్వాసుల సహకారంతో నేను క్రీస్తును గూర్చి తెలిసికొని వాక్యం చదివి ప్రార్థించాలనే ఆశను పెంపొందించుకోగలిగాను. చేతి పనులు చేసుకొని బిడ్డలను పోషించుటకు మిషను కుట్టేదాన్ని. నా పిల్లలు కొంచెం పెద్దవాళ్ళు కాగానే ఇంట్లో ఆర్థిక పరిస్థితులను గమనించి ప్రైవేటు చెప్పుటకు ఆరంభించారు. నా భర్త రేసులో చాలా నష్టపడ్డారు. అప్పుల బాధ తట్టుకోలేక ఇల్లు వదలి పారిపోయి కొంత కాలము గడిపి వచ్చేవారు. పెద్ద పాప బి.ఈ.డి. పూర్తి చేసింది. మంచి కాలేజీలలో చేర్పించి మంచి విద్యను ఇచ్చాను. రెండవ అమ్మాయి యం.సి.ఎ. చేసింది. పిల్లలకు మంచి ఉద్యోగాలు లభించాయి. పిల్లలు మంచి విశ్వాసంతో ఉండేవారు. అవసరాలలో నిర్ణయాల కొరకు ఉపవాసములు కూడా ఉండేవారు.

పెద్ద పాప నీటి బాప్తీస్మము తీసుకొన్నది. 5 మంది పిల్లలను అతి శ్రద్ధతో విద్యామంతులను చేశాను. ఒక్క ఆడపిల్లకు పెండ్లి చేయలేని స్థితిలో భర్త వ్యసనాలతో పెండ్లి ఎలా చేయగలదని విమర్శించేవారు. పెద్ద పాప పెండ్లి కోసం చాలా భారంతో ప్రార్ధించేదాన్ని. ఒక పెండ్లిలో మా అమ్మాయిని చూసిన యువకుడు తల్లిదండ్రుల సహకారంతో వివాహానికి సిద్ధమయ్యాడు. అయితే కట్నం కావాలన్నారు. నేను కట్నం ఇచ్చే స్థితిలో లేను, ప్రభువా, నీవే ఈ కార్యం జరిపించాలని ప్రార్ధించాను. నేను ఉపసంలో కనిపెట్టినప్పుడు దర్శనంలో పాప కొరకు వచ్చి అడిగిన వ్యక్తి కనిపించాడు. ప్రభుని చిత్తమని నమ్మాను.

రాక్ చర్చిలోనే నేను నీటి బాప్తీస్మమునకై సిద్ధపడి తీసుకొన్నాను. నా భర్తలో మార్పు లేదు. బొట్టు లేకుండా పెండ్లి ఎలా చేయాలో కలవర పడ్డాను. నా నిత్య ప్రార్ధనలో నా బిడ్డలకు మంచి సంబంధాలు కట్నం లేకుండా పెండ్లి జరగాలని, అవమానించిన స్థానంలో ఘనత పొందాలని ప్రార్ధించేదాన్ని. అద్భుత రీతిగా పెద్ద పాపకు 1996 సం॥లో మంచి ఉద్యోగము లభించింది. ఆ రోజుల్లో మొదటిగా వచ్చిన సంబంధమే వారు దర్శనములో చూపిన రీతిగా వచ్చి చేసిన అభ్యర్ధనను బట్టి వివాహము జరిపించాము. హిందూ వివాహము చేయుట తప్పలేదు. పాప చాలా దు:ఖ పడింది. నీటి బాప్తీస్మం జరిగినందున విగ్రహారాధన, ఆచారాలన్నీ కాస్త భయం కల్గించింది. అమ్మకు లోబడాలని హెచ్చరించగా నా బిడ్డ పెండ్లికి ఒప్పుకున్నది. పాప ప్రార్ధించి దర్శనాలు పొంది దేవుని స్వరం కూడా విన్నది. వాక్యముల ద్వారా కూడా మాట్లాడారు.

జలములు భూమి మీదికి ఇకను పొర్లుచు రావని నోవహు కాలమున నేను ఒట్టు పెట్టుకొనినట్లు నీ మీద కోపముగా వుండననియు నిన్ను గద్దింపననియు నేను ఒట్టు పెట్టుకొనియున్నాను. యెషయా 54:9

ప్రభువు ప్రవచనాత్మకంగా మాట్లాడారు. “నా కుమారీ, త్వరపడి వివాహము చేశావు. రక్షణ పొందిన బిడ్డను నీకిచ్చే సమర్ధుడను కానా? ఆమె గర్భాన్ని మూస్తాను. విలువైన ప్రార్ధనలు చేయుట ద్వారా విడుదలనిస్తాను” అని సూటిగా మాట్లాడారు. మరొకసారి కూడా వాక్యముల ద్వారా మాట్లాడి ఆదరించారు. యిర్మియా 31:20

ఎఫ్రాయిము నాకిష్టమైన కుమారుడా! నా ముద్దు బిడ్డా! నేనతనికి విరోధముగా మాటలాడునపుడెల్ల అతని జ్ఞాపకము నన్ను విడుకున్నది. అతని గూర్చి నా కడుపులో చాలా వేదనగా వున్నది. తప్పక నేనతని కరుణింతును. ఇదే యెహోవా వాక్కు.

వాగ్దానమిచ్చి నెరవేర్చిన ప్రభువు నా  గర్భాన్ని తెరిచాడు. మా బిడ్డలందరూ ఆడపిల్లలే గనక ఆడపిల్ల పుడితుందుని తప్పదని హేళన చేసిన కొందరిముందు ప్రభువు సిగ్గుపర్చక మగపిల్లవాడినిచ్చి గౌరవించారు. జానీ ప్రసన్న అనే పేరు కూడా ప్రభువే తేల్చారు. నేడు ఇంజనీరింగు కోర్సులో ఉన్నాడు. 1997 సం॥లో నా భర్త అప్పుల బాధ పడలేక

ఇంటి నుండి దూరమై ఒక సంవత్సరము గడిచింది. ఈ పరిస్థితులలో బంధువులంతా చాలా వ్యతిరేకంగా మాట్లాడేవారు. చాలా అవమానాలు, విమర్శలను భరించాము. వాగ్దానాలను నమ్మి ధైర్యంగా ప్రార్ధన ద్వారా సాగిపోయాము. మా విశ్వాసానికి ప్రభువే విజయాన్ని ప్రసాదించారు.

"భూదిగంతముల నుండి నేను పట్టుకొని దాని కొసల నుండి పిలుచుకొనినవాడా నా స్నేహితుడైన అబ్రహాము సంతానము. యెషయా 41:9-11

ఈ వాగ్దానము నాకు ధైర్యమునిచ్చి ఆదరణ కల్పించింది. నన్ను బాధించువారంతా దూరమయ్యారు. మా పాపకు బాబు తర్వాత పాప పుట్టింది. పాప అన్ని బహుమతులను ప్రార్ధన ద్వారా పొందింది. నేడు డాక్టరు కోర్సు చదువుచున్నది. నా భర్త ఇల్లు విడిచి వెళ్ళిన ఒక సంవత్సరము తర్వాత తిరిగి వచ్చి ఇల్లు చేరారు. నా భర్తలో మార్పు కలిగింది. మమ్ములను ఆత్మీయంగా బలపర్చిన చర్చి ప్రకాష్‌నగర్ కాలనీలో ఫ్రైజ్ ద లార్డ్ మందిరము మరొక పాపకు ఎమ్.సి.ఎ. చదివిన అమ్మాయికి రూ.30,000/-ల జీతము గల ఉద్యోగము లభించింది. మా బిడ్డల చదువులు ఉద్యోగములను చూస్తూ అనేకులు అసూయతో నలగిపోయారు. నా భర్త నన్ను, నా బిడ్డల విశ్వసమును, బిడ్డల ఉన్నత స్థితి ప్రభువు వలన లభించిందని నమ్మారు. నా భర్త రక్షణ పొంది బాప్తీస్మం తీసుకొన్నారు. 4 నెలల తేడాలో యిద్దరు పిల్లల వివాహము చేయగగాను. మరొకసారి నేను అనారోగ్యం గురుయ్యాను. గర్భసంచి తీసివేయవలసిన బలహీనత కలిగింది.

ప్రభుని ప్రార్ధించగా ఆపరేషన్ లేకుండా అద్భుత స్వస్థత లభించింది. కొన్నిసార్లు అమెరికా చూసి వచ్చిన వారంతా నయాగర జలపాతం వివరాలు చెప్పగా నేను కూడా జీవితంలో ఒకసారైనా చూడాలని ఆశించేదాన్ని. మా నాల్గవ అమ్మాయి అర్చనకు 10 సం॥లు గడిచినా సంతానం కలుగలేదు. నిరీక్షణతో కనిపెట్టుచూ ప్రార్ధిస్తున్నాము.

అల్లుడు క్రీస్తును నమ్మి బాప్తీస్మం తీసుకొన్నారు. చివరిగా అమ్మాయి శ్వేత తన భర్తతో అమెరికాలో న్యూజెర్సీలో స్థిరపడింది. నా భర్త కూడా శ్యామ్ కిషోర్‌గారి ప్రసంగాలచే ప్రభావితమై క్రమముగా ఆరాధనలలో పాల్గొని గొప్ప ఆత్మీయ బలాన్ని పొందుచున్నారు. దేవునికి కృతజ్ఞత చెల్లిస్తున్నాము. నా భర్త బైబీలు ధ్యానము చేస్తు అనేక మర్మాలను పరిశుద్ధాత్మ బోధించగా దేవునిలో స్థిరపడ్డారు. మేహదిపట్నంలో ఇల్లు అమ్మివేశాము. విగ్రహారాధన గల ప్రాంతం చేరాము. వారి కోసం ప్రార్ధించేదాన్ని. మరొకసారి మరొక ప్రమాదాన్ని ఎదుర్కొన్నాను. అనుకోనిరీతిగా క్రింద పడ్డాను. పళ్ళు గుచ్చుకొని రక్తస్రావము జరిగింది. షుగర్ జబ్బు వల్ల చాలా నీర్సమయ్యాను. తలలో జుట్టంతా బాగా ఊడిపోయింది. నూనె రాసి ప్రార్ధించుకొన్నాను. అరచేతి మందము జుట్టు ఊడిపోవుట వలన ప్రమాదమని నమ్మాను. ప్రభువే సహాయ పడ్డారు.

దయ చూపారు. ఐదవ పాప కుటుంబము అమెరికాలో స్థిరపడిన నన్ను నా భర్తను ఆహ్వానించగా వెళ్ళి చాలా ప్రాంతాలు చూసి ఆనందించాము. నయాగర జలపాతము కూడా ఆశించింది చూడగలిగాను. ప్రార్థన ఫలితంగా నా జట్టు తిరిగి లభించింది. అమెరికాలో 2013 నెలలు గడిపి ఇల్లు చేరాము. నాటి నుండి నేటి వరకు మా కుటుంబము పట్ల అనేక అద్భుతాలు చేశారు. ఎన్ని చేదు అనుభవాలను దాటి కృపద్వారా ఆయన అద్భుతంగా ఆశీర్వదించారు. లెక్కించలేని మేలులు చేసి ఎన్నో రకాల శోధనలు శ్రమలు, వ్యాధి బాధలలో ప్రభువును ప్రార్థించగా వాగ్దానాలనిచ్చి, దర్శనాలనిచ్చి విశ్వాసంతో నిలబెట్టారు.

క్రీస్తును ఎరుగని వంశములో జన్మించి అమ్మమ్మ ద్వారా గొప్ప విశ్వాస సహాయంలో భక్తిని నేర్చుకోగలిగాను. భర్త బాధ్యతలన్ని తప్పించుకొని దూరమైనప్పుడు ఐదు మంది ఆడ పిల్లలను చదివించి, వివాహాలు జరిపించుటలో ప్రభువే నన్ను అద్భుతంగా చేయిపట్టి నడిపించిన క్రీస్తు నా ఆరాధ్య దైవమైనందున సదా కాలము నేను నా కుటుంబము క్రీస్తునే సేవిస్తూ సాగిపోతున్నాము. జేమ్స్ కల్యాణపు బ్రదర్ గారి అమెరికా ప్రేయర్ సెల్‌నకు పరిచయం చేశారు. రా।। 09:00 గం।।ల నుండి జరిగే మా ప్రార్థన సెల్ బండారి క్రిస్టోఫర్ పెర్సిస్‌గారు, సులోచనగారి నిర్వహణలో దివ్య సందేశాలనందుకొని ఆనందిస్తూ సాక్ష్యం మీతో పంచుకొను ధన్యత పొందాను. అందరినీ ప్రభువు దీవించాలని నా ప్రార్థన. ఆమెన్.

# 33. నా యవ్వన జీవితంలో ప్రత్యక్షమైన దేవుని ప్రేమ వల్ల యేసుతో జీవితాన్ని సాగిస్తున్నాను

**చక్రవర్తి గారు**

"యూదుడని, గ్రీసు దేశస్తుడని బేధు లేదు, ఒక్క ప్రభువే అందరికీ ప్రభువై యుండి తనకు ప్రార్థన చేయువారందరి యెడల కృప చూపుటకు ఐశ్వర్యవంతుడై యున్నాడు, ఎందుకనగా ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయువాడు రక్షింపబడును". రోమా 10:12-13



ప్రభువు నామములో మీకు వందనములు!

ప్రభువు ఉచిత దయతో నన్ను తన స్వకీయ జనములోని వ్యక్తిగా రక్షించుకొని క్రీస్తుకు సాక్షిగా నిలిపారు. ఆయన సహవాసమునకు పిలిచిన వారిలో అల్పుడను మీకందరికి శుభములు.

నిరీక్షనకు ఆధారమైన యేసు క్రీస్తు మధురమైన ప్రేమను గూర్చి మీకు తెలుపాలని నా ఆకాంక్ష.

నా బాల్యము :-

నా పేరు చక్రవర్తి నేను 1975వ సంవత్సరములో కె. అప్పారావు, కె శారద. దంపతులకు జన్మించాను. మా తల్లిదండ్రులు మూగ విగ్రహములను ఆరాధించే వారు. బాల్యములో వారితో ఏకీభవించుట వల్ల క్రీస్తు అనగా ఎవరు ఆయన ప్రేమ ఎట్టిదో గ్రహించలేక పోయాను. బాల్యం నుండి సృష్టిని చూస్తు ఆనందిస్తూ బాగా ఆలోచించేవాడిని. మరణించిన వ్యక్తులను చూచి చాలా బాధపడేవాడిని. చివరకు నా తల్లిదండ్రులు, స్నేహితులు నా సన్నిహితులంతా మరణించిన తరువాత నేను ఒంటరిని అవుతానా? అనే ఆవేదనకు గురి అయ్యేవాడిని. బాల్యం గనుక అంతా మరిచిపోయేవాడిని.

క్రీస్తుతో పరిచయము :

నేను రాజమండ్రిలో 7వ తగరతిచదివే రోజులలో మా ఇంటికి దైవ సేవకురాలు వచ్చింది. క్రీస్తును గురించి వివరించింది. క్రీస్తును విశ్వసించినవారు మౌనంగాఉండలేరు. మీరు కనిపెట్టి ప్రార్థించినచో శక్తిని పొందుతారు. భూదిగంతముల వరకు సాక్షులై యుందురనే ఆజ్ఞను ప్రతి విశ్వాసీ పాటిస్తునే ఉంటారు. యేసు ప్రభువు నిజమైన దేవుడు లోకమును సృష్టించిన సృష్టికర్త దేవుడు మాట్లాడే దేవుడు సజీవుడు ఇంకా చాలా విషయాలు చెప్పింది. నా హృదయంలో ఆమె చెప్పిన మాటలు నాటుకుపోయాయి. ఒంటరిగా ఉన్నసమయంలో యేసూ నాతో మాట్లాడు అని అడిగేవాడిని. ఈ లోగా మా నాన్న గారికి విజయవాడ బదిలీ అయినందున

అక్కడికి చేరాము. ఆ రోజులలో యవ్వనంలో అడుగు పెట్టినందున లోకాశలతో నిండి సినిమాలు షికార్లు అలవాటయ్యాయి. అల్లరితో కూడిన ఆటపాటలతో ఇంటరు పూర్తి చేసుకొని ఖాళీగా ఉండే రోజులలో నాకు మతిమరుపు వచ్చింది. అయిననూ 3 సంవత్సరముల తరువాత సిద్ధార్థ ఇంజనీరింగు కాలేజిలో సీటు లభించింది. ఇంటరు మొదటి సంవత్సరము పరీక్షల సమయంలో ఏదీ గుర్తుకు రాలేదు. అప్పుడు యేసయ్య గుర్తుకు వచ్చి "యేసు నన్ను కరుణించి నాతో మాట్లాడండి" అని ప్రార్థించాను. నా నిర్లక్ష్య జీవితమును గమనించిన నా తల్లి కోపపడింది. మా అమ్మ ప్రభువును నమ్మి రహస్యంగా బైబిలు చదివి ప్రార్థించుకొనేది. నాన్న గారికి ఇష్టముండేది కాదు. నేను మంచిగా జీవించాలని కన్నీటితో ప్రార్థన చేసేది. తల్లి ప్రార్థన బహు శక్తి గలది. అది బిడ్డల జీవితాలకు ప్రాకారంగా భద్రత ఇచ్చేది. ఆమె ప్రార్థన ఫలితంగా నాకు దైవజనుల కుటుంబంతో పరిచయం వల్ల ఆ కుటుంబంలో అన్నపూర్ణ అమ్మగారు దేవదానం గారు నా కొరకు ప్రార్థించినపుడు ఆత్మీయంగా పరిశుద్ధాత్మ నింపుదలతో ప్రవచనాత్మకంగా నా జీవితం గురించి ప్రవచించింది. "నేను ప్రేమించుచున్న నా ప్రియ కుమారుడా, చెవి యొగ్గి నా మాటలు ఆలకించుము. నీవు వినుచున్న మాటలు మానవ మాత్రుడు చెప్పునవి కాదు. సోదె చెప్పువారు. మాంత్రికుల మాటలు అసలే కావు. సోదె చెప్పువారు మాత్రికుల మాటలు అసలే లేవు. సర్వ శక్తి మంతుడను, సర్వ సైన్యములకు అధిపతి అయిన యెహావాను మాటలాడుచున్నాను. చాలా సార్లు "యేసూ, నాతో మాట్లాడు" అనుచు బాల్యము నుండి ప్రార్థిస్తునే ఉన్నావు. నీవు ఊహించని రీతిగా నీతో మాటలాడుచునే ఉన్నావు. నీవు నిరంతరం నిలువబడినను కూర్చున్ననూ నా నామము స్మరిస్తున్నావు. నీవు నాశన కరమైన జీవితం జీవించుట నాకిష్టము లేదు. సృష్టికర్తనైన నా వైపు మాత్రమే చూడాలి. మనుష్యుల వైపు చూడకు, నీకున్న మతి మరుపును తీసి వేస్తాను. నా జ్ఞానముతో నిన్ను నింపుతాను.

లోకాశలకు దూరంగా జీవించాలి. ఇదే యెహెూవా వాక్కు నేనీ మాటలు విని అవాక్కయ్యాను. అన్నపూర్ణమ్మగారు, నా విషయాలన్నీ మీకెవరు చెప్పారు.

బాబు మాట్లాడినది నేను కాదు నీ గురించి నాకేమి తెలియదు, నిన్ను మొట్ట మొదటి సారిగా చూస్తున్నాను. దేవుడే అన్య భాషల వరాన్ని ప్రవచన వరాన్ని ఇచ్చేవాడు బైబిలులో వాక్యము శ్రద్ధగా విను.

"ఇందువలన దేవుని ఆత్మ వలన మాటలాడు వాడెవడును యేసు శాపగ్రస్తుని చెప్పదనియు, పరిశుద్ధాత్మ వలన తప్ప ఎవడును యేసు ప్రభువని చెప్పడనియు నేను మీకు తెలియజేయుచున్నాను" 1 కొరింథీ 12:3

దేవుడు నా గురించి చెప్పిన సత్యాలు పెడచెవిని పెట్టి గత జీవితంలో నా పాప జీవితాన్ని కొనసాగించాను. ప్రమాదము ద్వారా క్రీస్తు నన్ను సంధించుట అది 1998 సెప్టెంబరు 9వ తేది నేను స్కూటరులో ప్రయాణించు సమయంలో ఆటో నగరు వద్ద పెద్ద యాక్సిడెంటు

సంభవించింది. 15 అడుగుట డివైడరు మీదుగా ప్రాకుచూ జారిపోయి గొప్ప ప్రమాదంలో చిక్కుకుపోయాను. నన్ను గమనించినవారంతా నేను చనిపోయి ఉంటానని భావించారు. నా తల్లి ప్రార్ధనా పరురాలైనందున ఆమెకు ప్రభువు బయలుపర్చగా ప్రార్ధించమని స్వరంతో హెచ్చరించుట ఆ దయామయుని అపార ప్రేమగా గుర్తించి కన్నీటితో స్తుతించాము. ఆమె ప్రార్ధన ఆపత్కాలములో నన్ను రక్షించి ప్రాకారముగా నిలిచి నన్ను బ్రతికించింది. నా కొరకు ఆత్మీయ తల్లిదండ్రులైన అన్న పూర్ణమ్మగారు ఆమె భర్త, ఎలిషాగారు నిత్యమూ నా కోసం ప్రార్ధించేవారు. నన్ను జీవించుటకు మరొక తరుణమిచ్చిన మంచి దేవుడు మరణము తప్పించి నరకము తప్పించారు. ఇక ప్రభువు ప్రభావము, శక్తి గుర్తించి మరింత ఎక్కువగా తెలుసుకోవాలని బైబిలు చాల శ్రద్ధగా చదువుటకు ఆరంభించాను. నా పాత రోత జీవితం ఇక వద్దని దానిని విడనాడినా అలవాట్లన్నీ మార్చుకున్నాను. నేను ప్రార్ధించుట చేత కానివాడిని గనుక స్నేహితుల ద్వారా విశ్వాస సమాజము మరనాతా పేరున గణనీయ సేవలు చేయుట విన్నాను. ఎందరో విశ్వాసులు ఆ సంఘారాధనలలో ఆత్మీయ మేలు పొందుట తెలిసికొని ఆరాధనలలో పాల్గొన్నాను. ఎంతో ఆనందంతో ఆరాధనలో పాటలు వింటూ బైబిలు సందేశాలు వింటూ గొప్ప విశ్వాసుల ప్రార్ధనలలో ఏకీభవిస్తూ ప్రభువు సన్నిధిలో పరమానంద భరితుడనయ్యాను.

ప్రార్ధన జీవితము ఆరంభమయింది.

నా నిర్ణయమేమనగా క్రీస్తే నా ఆరాధ్య దైవముగా నా జీవితమంతా సేవిస్తానని నిర్ణయించుకొన్న రోజు 1998వ సంవత్సరము సెప్టెంబరు 10వ తేది నా హృదయమంతటితో ప్రార్ధించాను.

“తండ్రి, యేసయ్యా, నన్ను నశింపచేయుటకు ఇష్టము లేక రెప్పపాటులో నా మరణము కొట్టివేసి నన్ను సజీవుల లెక్కలో ఉంచినందుకు వేలాది వందనములు నీకే కృతజ్ఞతా వందనములు కోట్లాది స్తుతులు చెల్లిస్తున్నాను. ఆమెన్. ఆ తరువాత ఎడతెగక లేఖనాలు ధ్యానించే వాడిని.

నేను రక్షించబడిన నాటి నుండి సామెతలు కీర్తనల గ్రంథము బాగా చదువుట కారంభిచాను. క్రీస్తు అందించిన వాక్యపు వెలుగులో నా యవ్వన జీవితాన్ని సరిచేసుకుంటూ వాగ్దానాలు నమ్ముకుంటూ, హెచ్చరికలన్నీ స్వీకరిస్తూ నా పొరపాట్లు సరి చేసుకొని రక్షణానుభవాన్ని కాపాడుకుంటున్నారు. అల్లూరి విశ్వ ప్రసాదు గారి సందేశాలు హెచ్చరికలు ఆప్యాయత నన్ను నా జీవితాన్ని చాలా మార్చినందున ఆనందంగా నా జీవితాన్ని కొనసాగిస్తున్నాను. లేఖనాల గూర్చిన జ్ఞానవగాహన లేక చాలా సందేహాలు వస్తుండేవి. దైవజనుల సంప్రదింపులు నాకు ఆత్మీయంగా బలమునిచ్చేవి. ఒక రోజు 1998 వ సంవత్సరము నవంబరు 11వ తేదిన నా జీవితములో క్రొత్త అనుభవాన్ని పొందిన రోజు ఏకాంతంగా ప్రార్ధిస్తూ, స్తుతిస్తూ ఉండగానే ఆత్మ శక్తి నన్ను తాకింది. ఆ శక్తి నాకు అనుభవం అయిన తరువాత నా పాపాలు

క్షమించబడిన స్థిరత కలిగింది. వినయముతో దీనంగా ప్రార్థించుట నేర్చుకున్నాను.

"ప్రభువా, వెండి బంగారములు నేను ఆశించుట లేదు గాని కలువరి సిలువలో నీవు కార్చిన రక్తముతో నన్ను శుద్ధీకరించు నీ స్వరం నాకు వినిపించింది. నన్ను తృప్తి పరచు". ఆమెన్.

"వెంటనే ప్రభువు స్వరముతో మాట్లాడారు" కుమారుడ నీ పాపములన్నీ కొట్టివేసి నా రక్తముతో నిన్ను కడిగి శుద్ధీకరించియున్నాను". దేవునికి మహిమ కలుగును గాక. ఆ తరువాత 1999 జనవరి 15వ తేది మరనాతా విశ్వాస సమాజములో పాస్టరు అల్లూరి విశ్వ ప్రసాద్ గారిచే తండ్రి కుమార పరిశుద్ధాత్మ ద్వారా నీటి బాప్తిస్మం పొందాను.

ఆత్మీయ జీవితంలో అభివృద్ధి :-

నాతో వచ్చిన భక్తి భావాల్ని బట్టి నా తల్లితోబుట్టువులు చాలా ఆనందించారు. ఎప్పుడైతే క్రీస్తులో ఎదుగుటకాశిస్తామో వెంటనే అపవాది నిరుత్సాహపర్చుటకు పన్నాగాలు పన్నుతుంది కద! నా మిత్రులంతా నన్ను హేళన చేస్తూ "అమీబా వలె మార్పులు వస్తున్నాయి" పరివర్తన చెందిన చక్రవర్తిని చూడండి అనేవారు మా నాన్న తన విగ్రహాలను వదలలేదు

"ఒరేయ్ నీకిప్పుడే భక్తి ఎందుకు? వృద్ధులకే కావాలి, బైబిలు ముట్టుకుంటే కాళ్ళు విరుగగొట్టగలను జాగ్రత" అని చాలా బెదిరించారు. ప్రతికూల పరిస్థితుల లో నన్ను దేవుని కృప ద్వారా నిలబెట్టినందున నా విశ్వాస జీవితాన్ని నిలుపుకున్నాను. బైబిలు నా అవసరాలలో నుండి తీసి బయటకు విసిరి వేశారు. బైబిలులో ప్రతి సందర్భానికి వాక్యము వ్రాయబడింది. "నా నిమిత్తము జనులు మిమ్మును నిందించి హింసించి మీ మీద అబద్ధముగా చెడ్డమాటలెల్ల పలుకునప్పుడు మీరు ధన్యులు" విభిన్న విశ్వాసాల వల్ల ఇంట్లో సమాధానము కొల్పోయాము. 8 నెలలుగా నెమ్మది లేదు. నేను నాన్న రక్షణకై చాలా భారంతో ప్రార్థించాను. అనుకొనని రీతిగా 2000 సంవత్సరములో మా నాన్న బైబిలులో ఏముందో తెలిసికోవాలని చదువుటకారంభించాను. దీనిని బట్టి మరలా గృహంలో శాంతి నెలకొన్నది. నేను సహ విశ్వాసుల మాటలకు గాయబడి ఆ సంఘమునకు దూరమయ్యాను. కాని నిజమైన శాంతి లేదు. ఒక సంఘమును ఆశ్రయించగా అక్కడ బల్లా ఆరాధన లేదు. ఎక్కడ బాప్తీస్మం పొందావు? అది నచ్చదు మరలా తీసుకోవాలన్నారు. మూడవ సంఘస్తుల మాటల్లో మా సంఘంలోనే నిజమైన భక్తులున్నారు. ఆ రాత్రి ప్రార్థించి సంఘ కాపరిలో నా సంఘంలో వారే పరలోకానికి అర్హులని చెప్పవద్దు. క్రీస్తు రక్తములో వారే వెళ్తారని చెప్పాను. ఒక రోజు యూత్ మీటింగునకై స్కూటరు మీద వెళ్ళు వేళలో ఎదురుగా వచ్చి వ్యక్తి వల్ల ప్రమాదం ఎదురైంది. నాకు కలిగిన భద్రత క్షేమమును బట్టి ఆనందించి స్తుతించాను. మనుష్యుల వైపు చూడరాదని నిర్ణయించుకున్నాను. దేవుడు నాకు తోడుగా ఉండి దర్శనము ద్వారా మాట్లాడేవారు. ఒక రాత్రి చంద్రశేఖర్ అనే సహోదరుడు మీద సీలింగు ఫ్యాను పడగా కుడి కన్ను గాయపడుటను చూచాను. నా సోదరుడు గుజరాత్‌లో ఉండగా భూకంపము వచ్చిన వార్త విని కొందరు

విశ్వాసులము కలిసి భారంతో ప్రార్థించసాగాము. ప్రభువు పరిశుద్ధాత్మ ద్వారా మాలో ఒకరికి ప్రవచనమిచ్చారు. "భయపడవద్దు అపనమ్మకస్తులుగా ఉండరాదు. నేను సజీవుడవు గనుక నీ సోదరుడు కూడా సజీవంగా ఉన్నాడు. ఇదే యెహోవా వాక్కు వాక్యమును స్థిరపరచి మాకు అభయమిచ్చారు.

"ఏలయనగా ఇద్దరు ముగ్గురు ఎక్కువ కూడి యుందురో నేను వారి మధ్యన ఉండును. యేసయ్యను నమ్ముకొని ఆయననే ఆశ్రయించి జీవిస్తూ ఆయన నమ్మదగినవాడు. నీతిమంతుడు, పరిశుద్ధుడు గనుక ప్రార్ధనలకు జవాబు ఇచ్చి సంతోషపెట్టు ప్రేమామయుడు గుజరాత్‌లో అన్నయ్య క్షేమముగా ఉన్నట్లు ఫోను ద్వారా తెలిపాడు.

యేసయ్యా నామము యుగయుగములకు మహిమ కలుగును గాక.

యేసయ్యా మా పట్ల చేసిన ఉపకారములకు ఏమిచ్చి ఋణము తీర్చుకొనగలను. ఉచితముగా ఆయన నాకు అనుగ్రహించిన రక్షణ పాత్రను చేత పట్టుకొని అన్య జనులలో యేసయ్య నామమును మహిమపరచడం తప్ప నేనేమి చేయలేను. క్రీస్తును ఎరుగక లోకాశలతో మునిగిపోయిన నా జీవితాన్ని సరి చేసిన క్రీస్తును నమ్ముట మాత్రమే కాదు. ఆత్మ నింపుదలతో నశించిన ఆత్మలకై భారంతో ప్రార్థించుట ప్రతి విశ్వాసీ యొక్క కర్తవ్యముగా భావిస్తున్నాను. అనేక సంఘాలు నమ్మకాలు ప్రతి వ్యక్తిని కలవరపరుస్తాయి గానీ మార్గమైన సత్యమైన జీవమైన యేసువైపు మాత్రమే చూస్తూ ఆయనవైపు గురి చూడాలి.

"యేసు క్రీస్తు అందరికి ప్రభువు" రోమా 10:12

క్రీస్తుకు రంగు కులం పక్షపాతం లేదని నమ్మి ఆశ్రయించు ప్రార్థించు ఆమెన్

# 34. దిక్కు లేని దీన దరిద్రులకు అండగా ఉండు క్రీస్తు నా రక్షకుడు.

**అబ్రహాము , విజయవాడ**

**"నా శ్రమలో నేను యెహోవాకు మొఱ్ఱ పెట్టితిని, నా దేవునికి ప్రార్థన చేసితిని. ఆయన తన ఆలయములో నా ప్రార్థన అంగీకరించెను"**
**కీర్తనలు 18:6**



ప్రభువైన యేసు నామము సదా జయము కలుగును గాక.

నా పేరు క్రీస్తును నమ్మిన తరువాత అబ్రహాముగా మార్చబడింది. మేము విగ్రహారాధన చేసే వంశంలో బంగారపు పని చేసేవాడిని. నాన్న నా బాల్యంలో చనిపోయారు, అమ్మ ఒంటరితనంలో నేను నా చెల్లి ముగ్గురము పోషింపబడుటకు చాలా శ్రమ పడింది. నా తల్లి కష్టం చూచి చాలా దు:ఖ పడేవాడిని. ఇడ్లి కొరకు విస్తరాకులు కుట్టి అమ్మేది. 2రుపాయల ఆకులు, 80 పైసల పుల్లలు కొని తయారు చేసి అమ్మగా 5 రుపాయలు లభించేవి. అసలు పోగా మిగిలిన రెండు రూపాయలతో బియ్యం తెచ్చి అన్నం వండి మాకు పెట్టి మిగిలినది ఆమె తినేది. రాత్రి పూట పూలు అమ్మి కోంత డబ్బు తెచ్చేది. మా అమ్మ అక్క కొడుకుతో విజయవాడ సమీపాన పోర్కఎలో జీవించేవారము. వారు వారి స్నేహితుల ద్వారా క్రీస్తును నమ్మి హెబ్రోను సహవాసంలో క్రీస్తును ఆరాధించుట మేము గమనించాము. వారు మమ్ములను దర్శించుటకు వచ్చి క్రీస్తు ప్రేమను, సువార్తనుతెలియజేస్తూ సాక్ష్య అనుభవం చెప్పగా శ్రద్ధగా వినేవారము. మా అమ్మ పేదరికం, ఒంటరితనం వలన ప్రేమ గల మాటలు ఆమెకు ఊరట కలిగించేవి. క్రీస్తును వెంబడిస్తూ చర్చికి వెళు ్ళటకారంభించింది. నాకు చెల్లికి మధ్య ఒక తమ్ముడు పుట్టాడు మెడపై గడ్డ బాధ వలన బాధతో మరణించాడు. నేను నాల్గవ తరగతిలో నుండగా నాన్న లేకపోవుట, ఒంటరితనంలో పోషణ కొరకు డబ్బులు సంపాదించుట తెలియలేదు. అది 1986వ సం॥ నాకు 10సం॥ వయస్సు ఉన్నప్పుడు మా బంధువుల బంగారు కొట్టులో పని చేసేవాడిని. రాను పోను చార్జీలకు ఇచ్చి వారానికి 60 రూపాయలు జీతంగా ఇచ్చేవారు. అమ్మకు ఇచ్చేవాడిని. అమ్మ క్రీస్తును నమ్మి ఆరాధిస్తూ సంఘ ఆరాధనకు రమ్మని చెప్తూ ఉండేది. ఆమె ప్రోత్సాహంతో కుటుంబమంతా చర్చికి వెళ్ళుటకు అలవాటు చేసుకున్నాము. నాలో కలిగిన నమ్మకము

ఏమనగా ఏ దేవుని పూజించినా, విగ్రహమును పూజించినా భక్తి చూపాలి అని నాకు తెలియును కాని కండ్లు మూసుకొని యేసుతో మాట్లాడుట నాకు క్రొత్తగా భావించి ఆ రోజు ప్రసంగం వినుటకు ఆరంభించాను. కొబ్బరికాయ, అగరుబత్తి, పండ్లు అవసరం లేని దేవుడని గ్రహించాను. ఆయన ప్రసంగంలో అబ్రహాము కథ, విశ్వాసం, ఆత్మ ఫలాలు, ఫలించుట, తీగగా ఉండాలి అనే మంచి మాటలు విన్నాను. మనస్సులో ఏదో ప్రశాంతత నెమ్మది కలిగాయి. ఆరాధన పూర్తి అయింది. టీ, బిస్కట్లు ఇచ్చారు. అంతా క్రొత్త వారే అయినా ఆప్యాయంగా మాట్లాడారు. అదరి ముఖాలలో ఏదో సంతోషం, శాంతి కనిపించాయి. ప్రతి ఆదివారము చర్చికి వెళ్ళుట కారంభించాము. చాలా అర్థవంతమైన, ఆకర్షణీయమైన సందేశాలు నాకు చాలా నచ్చాయి. ఆ దైవజనునికి 65 సం॥ ఉంటాయి. నన్ను రమ్మని పిలిచారు. ఎన్నో విషయాలు మాట్లాడారు. బాబు ఎంతో ఆసక్తితో వచ్చి సందేశాలు వింటున్నావు. విశ్వాసంతో ఉంటున్నావు. రక్షకుడైన యేసును అంగీకరించి బాప్తిస్మము తీసుకొని రొట్టె ద్రాక్షరసము స్వీకరించి మరి ఎక్కువ దీవెనలు పొందవచ్చు కద! సిద్ధపడగలవా? అని ప్రశ్నించారు.

ఆయన మాటలు నమ్మి యేసే నిజమైన దేవుడని నమ్మాను. వచ్చేవారం బాప్తిస్మము ఇస్తాను అన్నారు. బైబిలు గురించి, ప్రార్థన గురించి తెలియకుండానే నేను బాప్తిస్మము తీసుకోవాలని అంగీకరించి క్రీస్తునే వెంబడించాలని ఆశించాను. నేను బంగారు షాపు అన్న క్రీస్తును నమ్మి బాప్తిస్మము తీసుకున్నారు కాని శ్రమలు, శోధనలు, బాధలు వెన్నంటి ఉండేవి. ఆయనను గమనించాక మొదటి ఆసక్తి తగ్గి లోకాశలలో తీనమయ్యాను. సినిమాల పిచ్చి ఉండేది. 365 రోజులలో 400 సినిమాలు చూచేవాడిని. ఆదివారం 4 సినిమాలు రెండు టికెట్లు కొని ఒక టికెట్టు బ్లాకులో అమ్మి ఫ్రీగా చూచాను అన్న సంతోషంతో అక్రమంగా జీవించుటకు ఆరంభించాను. దైవ సహవాస అనుభవాలు అన్ని కోల్పోయాను, డిటెక్టివ్ పుస్తకాలు బాగా చదివే వాడిని మధ్యలో క్రొత్త నిబంధన చదువుటకారంభించాను. బైబిలో మాటలు నా మనస్సు కు గ్రుచ్చుకొనగా మహా పాపిని అని గుర్తించగలిగాను. బైబిలు వాక్యం అద్దం వంటిది అని మన పాపాలు చూపిస్తుంది. అదే సరిచేయగలదని నమ్మాను. కంటితో మోహపు చూస్తే పాపమని గ్రహించాను. పాపనికి జీతము మరణము నిత్యాగ్ని గల నరకానికి పాత్రుడనని గ్రహించాను. గతంలో అమాయకుడిగా ఉండేవాడిని, యండమూరి వీరేంద్రగారి రచనలు అంటే చాలా ఇష్టం సినిమాలు చూచిన అనుభవంతో ఒక డైరెక్టరు కావాలనిపించేది. నిజానికి మా ఇల్లు పూరిల్లు. ఆరుబయట పండుకొని ఆకాశంలోకి చూచేవాడిని ఏదో తెలియని భయం నన్ను ఆవరించేది. ఎంత రాత్రయినా సినిమాకు వెళ్లేవాడిని.

కొంత కాలము లోక ఆశలతో జీవించే రోజులలో నన్ను చాలా ప్రేమించి ఇష్టపడిన పెద్దనాన్న గారు ఎముకల క్యాన్సరు వచ్చినందుకు చాలా బాధ పడేవారు. బాల్యంలో నాన్న ప్రేమ తెలియని నాకు ఆయన ప్రేమ నన్ను ఆదరించేది. నాలో నిర్మలమైన మనస్సాక్షి లేదు. కాస్త మోసము, కుయుక్తి ఉండేది. ఇతరులకు నష్టం కలిగిస్తే నేను బాగు పడతానన్న ఆశ ఉ

ండేది. అబద్దాలు, మాయ మాటలు చెప్పి డబ్బు సంపాదించేవాడిని.

మా పెద్దనాన్న బాధలో ఉండగా నేను దగ్గర ఉండి చూచేవాడిని. గుంటూరు ఆసుపత్రిలో ఉండగా ఆయన చెంతనే ఉండి ఆయన చివరి గడియలలో ఆయనతోనే ఉన్నాను. ఎన్నో సార్లు మంచి మాటలు చెప్పి ధైర్యపరిచేవాడిని. ఆయన బ్రతికిన రోజులలో ప్రక్క బెడ్‌పై ఉన్న పాప క్యాన్సరుతో బాధపడుతున్నప్పుడు పెద్దనాన్న నీవు బాధ పడుతున్నావు నేను ఏం పాపం చేవానని నాకు ఈ శిక్ష అని అడిగినపుడు నిజమే బాబు అని నెమ్మది పొంది ప్రార్థన చేసుకున్నాడు. ఆ తరువాతనే మరణించాడు. నా జీవితం కూడా ఈ విధంగా ఉంటుందా? అని ఆలోచించాను. నాలో నాకే జీవితమంటే విరక్తి కలిగి ఆత్మహత్య చేసుకోవాలని తలంచాను. కనకదుర్గ వారధి చేరాను. అక్కడ ఏదో స్వరము వినిపించింది. ప్రభుని స్వరం అని నాకు తెలియదు. ఇది ఆత్మహాత్య కద! మంచిది కాదు అనే స్వరం వినబడింది. నాకు కనువిప్పు కలిగింది. గతమంతా గుర్తుకు వచ్చింది. ఒకానొక సమయంలో పాస్టరు గారితో సంప్రదించి బాప్తిస్మము తీసుకొని క్రీస్తును వెంబడిస్తాను అనే మాట మీరుచున్నాను ప్రభువే నా మరణం తప్పించి రక్షించారా? అని ఆలోచించాను. తిరిగి నా విశ్వాసం కాపాడుకోవాలని తలంచాను. మా పెద్ద అమ్మ నా పట్ల శ్రద్ధ కలిగి పాస్టరు గారిని ప్రార్థించమని అడిగింది. నేను తప్పు చేశానని పశ్చాత్తాపముతో కృంగిన స్థితిలో దేవుని ప్రార్థించి మందిరానికి తిరిగి వెళ్ళి ప్రభు రాత్రి భోజనము తీసుకున్నాను. ఆ రోజు జాయిస్ మేయరుగారు మా టి.విలో వస్తున్న తెలుగు అనువాదం సందేశం వినుచుండగా నా హృదయాన్ని తాకింది. ప్రభువు నీ హృదయము తట్టుచున్నాడు, నీ పాపములు కెంపువలె ఎర్రనివైనను, హిమము కంటె తెల్లగా చేయుటకు ప్రభువు సిద్ధంగా ఉన్నాడు. అని చెప్పినపుడు పశ్చాత్తాప హృదయముతో నోటితో, శరీరముతో చేసిన పాపలను క్షమించమని ఒప్పుకొని ప్రార్థించినపుడు విమోచించబడిన వ్యక్తిగా నా హృదయ భారం తగ్గింది. నెమ్మదితో శాంతి ఆనందంతో దేవుని స్తుతించాను. యురేకా అని గట్టిగా అరచినట్లుగా నేను క్రీస్తు ప్రేమను కనుగొన్నానని అరవాలనిపించింది. బల్లారాధనలో పాలుపొంది బలం కలిగి గిప్ప నిరీక్షణ కలిగియున్నాను. పరలోకంలో నిత్యత్వంలో నివసించే ధన్యత ఉన్నదన్న సంతోషంతో మరణం ఎప్పుడు వచ్చినా పర్వాలేదు అనే వ్యక్తిగా క్రీస్తు కొరకు జీవిస్తున్నాను.

"ఎవని మనస్సు నీ మీద ఆనుకొనునో వానిని పూర్ణశాంతి గలవానిగా చేయుదువు" యెషయా 26:3

ఈ వాగ్దానం నా పట్ల నెరవేరింది. ఆ తరువాత నాకు మా కుటం కాకపోయినా క్రీస్తును నమ్మిన శారాతో నా వివాహం జరిగింది. ఇది ప్రభువు చిత్తమని నమ్మి దేవునిని స్తుతించాను. సువార్త బోధించుటకు దేవుని వాక్యం నేర్చుకున్నాను. నాకు ఇద్దరు పాపలు సంతానం కలిగారు.

ఇంట్లోనే సువార్త కూడిక పెట్టుకునేవారము. రెండవ పాప జన్మించినప్పటి నుండి చాలా

శ్రమలను అనుభవించాము. సిజేరియన్ ఆపరేషన్ చేయాలని అర్ధరాత్రి నా అనుమతి కోరినారు. పాప పుట్టగానే పరీక్షలు చేయాలన్నారు. పాపను ప్రత్యేకంగా ఇంక్యుబేషనులో ఉంచారు. పాప శరీరంలో రక్తం క్రమంగా తగ్గి పోతుందని చెప్పారు. లివరు సరిగా పెరగలేదు అన్నారు. ప్లెటెట్లు పడిపోతున్నాయని చెప్పారు. భయంతో ప్రార్థించి బ్లడు బ్యాంకు డోనరును కనుక్కొన్నాము. 28 సం॥ యవ్వనస్థుడు పాపకు తగిన ప్లేట్లెట్లు ఇస్తానన్నాడు. మీరు పాపను చూడండని అడిగి భోజనము పెట్టించాలని హెూటలుకు తీసుకొని వెళ్ళగా అతనే నాకు కూడా బిల్లు కట్టాడు. ఆదరణ, ప్రేమ చూపించారు.

ఆ యవ్వనస్థునికి శరీరమంతా ట్యూబులు అమార్చారని చాలా బాధ పడ్డాను. ఆసుపత్రిలో నా వలె బాధలో ఉన్నవారికి సువార్త చెప్పి క్రీస్తు సహాయం చేసే దేవుడని ప్రేమామయుడని ధైర్యం చెప్పెవాడిని. రెండవ ఆసుపత్రిలో సంప్రదించగా రెండవ ఆసుపత్రిలో సంప్రదించగా ఒక రోజుకే చాలా వేల రూపాయలు ఖర్చు అవుతుందన్నారు. తిరిగి అమెరికన్ ఆసుపత్రి చేరాము. క్రీస్తును నమ్మిన నర్సులు చాలా ప్రార్థన చేసి పరిచర్య చేసేవారు. అప్పటికే 50 వేలు ఖర్చు అయింది. ఇంటికి తీసుకొని వెళ్ళమన్నారు. డబ్బులేదు. స్వస్థత కలుగలేదు. ప్రభువా, నిన్ను పూర్తిగా నమ్మాను, నీ సేవ చేస్తున్నాను. నాకే ఈ పరిసి&థతి ఎదురయినపుడు వేరే వాళ్లకు స్వస్థత రక్షణ సువార్త ఏ రీతిగా చెప్పగలను అని ప్రార్థించాను. అప్పుడే నర్సు ఆప్యాయంగా భుజం తట్టి ప్రార్థన చేయి బాబు నేను రెమెండేషను లెటరు ఇస్తానని మణిపాల్ పెద్ద ఆసుపత్రికి పంపారు. రక్తంలో మందు కనీసం రెండు చుక్కల పాలు పట్టించండి అని చెప్పారు. మరలా వారం తరువాత రమ్మని చెప్పారు. ఖర్చు లేకుండా వారే చార్జీలకు 50 రుపాయలు ఇచ్చి పంపారు. నా ప్రక్కగా ఉన్న విశ్వాసి మాటలు నన్ను ఆదరించి ధైర్యం కలిగించాయి.

యోబు గ్రంథంలో ఒక మాట

“నీ భక్తి నీకు ధైర్యం పుట్టించదా, నీ భక్తి నీకు సహాయము చేయదా?” చాలా నిరీక్షణను ఇచ్చింది. ప్రార్థన మానక చేస్తుండగా ఒక వారం రోజులలో పాపలో చాలా మార్పు కనిపించింది. ఈ బిడ్డ ఇంకా బ్రతికే ఉన్నదా? అని అడిగారు. చాలా ఆశ్చర్యపడ్డారు. 2 గంటలు కూడా బ్రతకదు అన్నారు 14 రోజులు బ్రతికింది. లీవరు ఎదుగుదల లేదు 90 రోజులలో మరణించవచ్చు అన్నారు. ఆ సమయంలో మంచి ఆకారంలో నా బిడ్డను నాకు ఇచ్చారు. బ్రతికించుట దేవుని నిర్ణయమని చెప్పాను. ఆయన దయ కొరకు క్రీస్తును ప్రార్థిస్తున్నానని తెలిపాను. అద్భుత రీతిగా మా నమ్మకాన్ని బట్టి 5 సం॥ 6 నెలలు ఏ వ్యాధి లేకుండా ఆరోగ్యంగా, అందంగా జీవిస్తుంది. ఆ బిడ్డ బ్రతుకుట ఒక అద్భుతమని నా సువార్తలో సాక్ష్యమును తెలుపుచూ క్రీస్తును మహిమ పరుస్తూ ఘనపర్చుచున్నాను. నా భార్య నాకు అధైర్యము కలిగినపుడు ధైర్యం చెబుతూ మంచి విశ్వాసీగా నాకు ఆత్మీయతలో సహాకరిగా ఉంది.

నా సంఘ కాపరి జయకుమార్ గారు అమెరికా, దుబాయ్, సింగపూరు దర్శించిన గొప్ప దైవజనుడు. సంఘస్తులందరిని ఆత్మీయతలో నడిపిసుతన్నారు. సేవకు నేను నావంతు సహకారమందిస్తున్నాను. నా షాపుకు అనేక మంది వస్తుంటారు గనుక నాకు తోచిన రీతిగా అందరికి సువార్త చెపుతుంటాను. ఆత్మీయంగా సలహాలు ఇస్తూ, మానసికంగా వారికి తగిన సంప్రదింపుల ద్వారా ఊరట కలిగించుచు పరిచర్య చేస్తూ క్రీస్తు కొరకు నమ్మకమైన సాక్షిగా జీవిస్తున్నాను. రోజు క్రమముగా వాక్య ధ్యానం చేస్తూ ప్రార్థించుకొనుట నాకు ఎంతో ఆనందము, శాంతి లభిస్తుంది.

నేను నిత్యత్వంలో జీవిస్తాను అనే నిరీక్షణ ఉంది. పరలోకంలో నా పేరు వ్రాయబడి ఉంటుందనే నమ్మకం ఉంది. ప్రతి రోజు ఒక వాక్యము తీసుకొని దేవుడిచ్చిన జ్ఞానంతో దానిపై తలంపులు ఒక పేజిలో రాసి అనుదిన ద్యానాంవాలు 100 మందికి మేయిలు పంపుతాను. చాలా మంది ఆ వాక్యధ్యానాలు ఆత్మీయంగా బలసరుస్తున్నాయని చెపుతున్నారు. నా జీవితంలో అతి పేదరికం నుండి ఆయన కృప ద్వారా రక్షించుకొని నాటి నుండి నేటి వరకు ఆయన రెక్కల నీడలో దాచి కాపాడుచున్నారు. మా పాప అతిభయంకరమైన వ్యాధి నుండి అద్భుత స్వస్థత ఇచ్చి దేవుడు కాపాడినాడు.

ఈ నా సాక్ష్యము మీ విశ్వాసాన్ని అభివృద్ధి కలిగించాలని నా దీన ప్రార్థన ఆమెన్.

# 35. క్రీస్తు నన్ను వెదకి రక్షించుటకు గొప్ప విశ్వాసులను పరిచయం చేశారు.

**అమలేశ్వరీ, హైదరాబాదు**

"దేవుని ప్రేమించువారికి అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడిన వారికి మేలు కలుగుటకై సమస్తము సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము" రోమా 8:28



ప్రభువైన యేసు నామము స్తుతి నొందును గాక.

నా పేరు అమలేశ్వరీ, నా సాక్ష్యమును మీతో పంచుకొనుటకు ఇచ్చిన ధన్యతను బట్టి నా రక్షకుడైన యేసును స్తుతించి ఘనపరచుచున్నాను. చదువు చున్న మీకు నా కృతజ్ఞతలు. క్రీస్తునన్ను రక్షించి నడిపించి నా కుటుంబమును దీవించిన రీతిని బట్టి చాలా స్తుతిస్తూ కృతజ్ఞత కలిగియున్నాను. బంగారము చేయు పని వంశంలో విగ్రహారాధన చేస్తూ గడిపిన మాకు క్రీస్తు విశ్వాసులలో పరిచయం కలిగిన రీతిని బట్టి గొప్ప రక్షణ ఆశీర్వాదాలను పొంది క్రీస్తులో ఆనందిస్తున్నాము. నా తల్లి దండ్రులకు మొదటిగా పుట్టిన మా అక్క మరణించి నందున నన్ను చాలా గారాభంగా పెంచారు. మా ప్రక్క ఇంటిలో మా కులం నుండి క్రీస్తును నమ్మిన తాతయ్య వరుస గల బంధువుల ఇంట్లోనే పెరిగాను. వారికి ఆడ పిల్లలంటే చాలా ఇష్టము వారు క్రీస్తును ప్రార్థించుట బట్టి క్రీస్తును గురించి తెలిసికోగలిగాను. నాకు క్రీస్తు పట్ల ప్రేమ, భక్తి ఉండేది. నాకు రక్షణ గూర్చిన అవగాహన లేదు. పదవ తరగతి పాసు అవగానే పాలిటెక్నిక్ కాలేజిలో ఆడ పిల్లలకు ప్రత్యేక కాలేజి, హాస్టలులో చేరాను. హాస్టలులో కొందరు క్రీస్తును నమ్మిన విశ్వాసులు ఉండేవారు. వారంతా కలిసి ప్రార్థనలు చేసుకొని బైబిలు వాక్యాలు ధ్యానిస్తూ సహవాసము కలిగియుండుట గమనించి, నేను కూడా వారిలో కలిసి పాల్గొనే దానను చాలా ఆనందంతో శాంతితో గడిపేవారము విజయ వాడలో ఉన్న మా పెద్దమ్మ కుమార్తె వివాహామునకు వెళ్ళగా వారి అత్తగారి బంధువులంతా క్రీస్తును నమ్మిన హిందువులైనను విశ్వాసులుగా ఉండుట నాకు ఆనందం కలిగించింది. నాన్న స్కూలు టీచరు గా పని చేసేవారు, చాలా ఊర్లు తిరుగుచూ ఉండేవారము. భక్తి విషయంలో నేను రేడియో ప్రసంగాలు వినుటకు ఏమాత్రము ఆటంకము కలిగించలేదు. మా బంధువులు నాకు పరిచయం చేసినా విజయవాడ పడవల రేవులో సేవ చేయు పాస్టరు జయకుమారుగారు నాకు అవసరము రక్షణను గూర్చి బాప్తిస్మము ఆవశ్యకత

క్రీస్తు సువార్త బోధలు, మరణము పునరుత్తానము, పరలోకము నరకము గూర్చి చాలా వివరంగా బోధించారు. ఆత్మీయ సహవాసంలో చాలా అభివృద్ధి పొందాను. స్నేహితులు బహుమతిగా పెద్ద బైబిలు ఇచ్చారు.

బైబిలు చదువుట ద్వారా మరి ఎక్కువగా క్రీస్తును గురించి తెలిసికోగలిగాను. 1994వ సంవత్సరములో వివాహము నిశ్చయమైనది. హిందూ పద్దతిలోనే వివాహము జరిగింది. నా బైబిలు నాతోనే ఉంచుకున్నాను. హైదరాబాదు భర్తతో కాపురము ఆరంభించి పూజలు చేయు భర్తతో ఏకీభవించేదాన్ని మొదటిగా నాకు గర్భస్రావమయింది. కొంచెం బాధ కలిగి కృంగి పోయాను. అదే రోజులలో మా నాన్న మరణించారు. మరింత నిరూత్సాహము కలిగింది. నా భర్తకు బాల్యము నుండి మైగ్రేన్ తలనొప్పి చాలా ఎక్కువగా ఉండేది. చాలా బాధతో మరణము మేము ఆత్మహత్య చేసుకోవాలనుకునేవారు. సహించ లేక బాధ పడు పరిస్థితి గమనించిన నా ఇంటి ప్రక్కవారు క్రీస్తును నమ్మినందున యేసు నామములో ప్రార్ధించినచో ఏ వ్యాధి అయినా తగ్గిపోతుందని తెలిపారు. ప్రక్క వారింట్లో ప్రార్ధనా కూటమునకు రమ్మని ఆహ్వానించారు. మేమిద్దరము వారింటికి వెళ్ళాము. 17 సం॥ల వయస్సు ఉన్న యవ్వనస్థురాలు ఆప్యాయంగా స్వీకరించి నా భర్త కొరకు ప్రత్యేక ప్రార్ధనలు చేసింది. ఆశ్చర్య రీతిగా నా భర్తకు తక్షణము అద్భుత స్వస్థత లభించింది. మా ఇద్దరిలో క్రీస్తు పట్ల క్రీస్తు విశ్వాసుల పట్ల ప్రత్యేక నమ్మకము ఏర్పడి మరింత ఎక్కువ క్రీస్తును గురించి తెలుసుకోవాలని నా భర్త కోరాడు. పాస్టరుగారు, మా ఇంటి ప్రక్కవారు మేము మూడు కుటుంబాలు చేరి ప్రార్ధనలు చేసుకొనుటకు ఆరంభించాము. విశ్వాసములో చాలా మార్పు కలిగింది. నా భర్తతో అంతరుద్యము కలిగింది. నేను పుట్టింటికి ప్రసవ దినాల సమయంలో విగ్రహాలన్ని బావిలో పడవేసారు.

పుట్టిన బాబును తీసికొని హైదరాబాదు చేరాను. విగ్రహారాధన పూర్తిగా మాని వేసాము. 1996వ సం॥ క్రిస్టమస్ కాలంలో ఆరాధన సమయంలో బాప్తిస్మము తీసుకొనుటకు సిద్ధపడిన వారికి ఇస్తామని ప్రకటించారు. మేము పూర్తిగా క్రీస్తును విశ్వసించి పశ్చాత్తాపముతో మా పాపాలన్నీ ఒప్పుకొని సిద్ధపడగా ఇద్దరము ఒకేసారి బాప్తిస్మము తీసుకున్నాము. క్రీస్తు విశ్వాసుల సహవాసంలో చాలా ఆనందంతో జీవించుట ప్రభువు దీవెన అని నమ్ముకున్నాము. మా నాన్న మరణము తరువాత అమ్మ చాలా ఒంటరిగా ఉండేది. మా తోబుట్టువులిద్దరు వారి సంసారాలలో తీనమయ్యేవారు నా సోదరులు ఉద్యోగ రీత్యా దూరంగా ఉండేవారు. గనుక మమ్ములను ఆదరించి ఆప్యాయంగా మాట్లాడేవారు లేరు. నేను నా భర్త బిడ్డలు ఒకరినొకరము ఆప్యాయత పెంచుకుంటూ సమవాసంలో ఆనందిస్తూ గడుపుచున్నాము.

నేను బొట్టు ఎందుకు తీసివేయాలి? అని ఆలోచనలో ఉండగా దేవుడే స్పష్టంగా తెలియచేయాలని కోరాను. నాకు నెమ్మది కలుగలేదు. ఆ రోజే బాబు చేయి పట్టుకొని చర్చికి బయలు దేరే సమయంలో అనుకోని రీతిగా అకారణంగా బాబు చేయి విరిగినట్లు కలుకుమన్న శబ్ధము విన్నాము. బాబు అకస్మత్తుగా కలిగిన బాధతో చాలా చాలా ఏడుస్తున్నాడు. నాకు

చాలా ఆందోళన కలిగింది. వెంటనే దేవునికి నిబంధన చేసుకోగలిగాను. ప్రభువా బాబుకు చేయి బాగు చేసిన యెడల బొట్టు తీసి వేస్తాను. ఎన్నటికీ బొట్టు పెట్టుకొనని ప్రార్థించి బాబును దయ చూపి స్వస్థత ఇమ్మని అడిగాను. ప్రభువు తనను మొఱ్ఱపెట్టు వారికి తప్పక జవాబునిచ్చు దేవుడు గనుక బాబును డాక్టరు దగ్గరకు తీసుకొని వెళ్ళి చూపగా వెంటనే నొప్పి తగ్గి మామూలుగా చేతిని కదప గలిగాడు. యేసు మొదటిగా నా భర్తను రక్షించాడు, ఇద్దరము బాప్తిస్మము తీసుకొను కృపను ఇచ్చారు. బొట్టు తీయుటకు బాబు శ్రమ ద్వారా మాట్లాడి మార్పు కలిగించారు.

మాకు సహాయము చేయవలసి వస్తుందని నా బంధువులు స్నేహితులు ఆదుకొనుటకు సమీపించని రోజులలో సంఘం మేము ఒక బంధముగా దేవుడు కృపలో దేవుడు ప్రేమ చూపి నడిపించారు. బాబు ఒక నెల 15 రోజుల బిడ్డతో ఉద్యోగము చేయవలసి వచ్చేది. నాకు బాబు పుట్టిన తరువాత గర్భస్రావమయింది. ఆ తరువాత దినకరన్ ప్రార్థనలో ఏకీభవించి భక్తి నేర్చుకొనే వారము. ఆత్మ పూర్ణుడైన దినకరన్ గారు. ఎవరో వినుచున్న స్త్రీకి గర్భములో ఆడపిల్లలను ప్రభువు చూపుచున్నారు తల్లి బిడ్డ క్షేమముగా ఉంటారు. మంచి ప్రసవం ఇస్తానని ప్రభువు చూపుతున్నారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారు. ఆ ప్రవచనం నెరవేర్పుగా నాకు అమ్మాయి దేవుడు సుఖ ప్రసవం ద్వారా ఇచ్చాడు. నివసించుటకు మంచి అపార్టుమెంటు ఇచ్చారు. బాబు రష్యాలో డాక్టరు కోర్సు చదివే ధన్యత ఇచ్చారు, కీ బోర్డు ప్లే చేస్తూ సాక్షిగా ఉన్నాడు. ఆర్థికంగా దేవుడు దీవించిన తరువాత కారు కొనాలా? ఇల్లు కట్టించాలా అని తలంచి ప్రార్థించాము. దైవజనునికి ఈ అంశము చెప్పాను. ప్రార్థనలో ఇల్లు కట్టుకోమని సూచించారు. విజయవాడలో ఇల్లు నిర్మించాము. అన్ని అవసరాలు తీర్చి చివరకు కారు కూడ ఇచ్చి ఆశీర్వదించాడు.

“మనలను ప్రేమించిన వారి ద్వారా మనము వీటన్నిటిలో అత్యధిక విజయము పొందుచున్నాము. రోమా 8:37

విజయమిచ్చు ప్రార్థనలకు జవాబిచ్చువాడు యేసు క్రీస్తు. ఈ రీతిగా దేవుని చిత్తములో మా కొరికలు తీర్చి నా బిడ్డలకు మంచి విద్యను ఇచ్చి దీవించారు. మా పాప బాబు ఇద్దరు పాటలు బాగా పాడగలరు. మేము చాలా సంతోషించాము. మేము క్రొత్తగా కట్టించిన ఇల్లు ప్రార్థనలకు ప్రాధాన్యత ఇచ్చి రీతిగా ఒక హాలు నిర్మించాము. ఆరాధన జరిగించుటకు వీలుగా సిద్ధపరిచాము. దేవునికి కానుకలు ఇచ్చుటలో దేవుడే తగిన రీతిగా హెచ్చరించి నేర్పించాడు. క్రీస్తును నమ్మిన క్రొత్తలో చాలా తక్కువ సొమ్ము చందాగా ఇచ్చేవారము. మలాకీ గ్రంథములో ఇచ్చి దేవునిని శోధిస్తే ఆకాశ వాకిండ్లు తెరచి పట్టజాలని దీవెనలు ఇస్తామన్నారు కద అని సంబర పడుట కాదు గాని కష్టాలు, నిందలు, ఇరుకులు శోధనలలో ఎదుర్కొన్నాము. మీరు ప్రార్థన చేస్తారు కద, ఈ శ్రమలు ఎందుకు అని ప్రశ్నించేవారు. ఒకసారి నా భర్తను నేను బండి మీద నుండి పడగా ప్రమాదాన్ని ఎదుర్కొన్నాము. నా కాలు బెణికినందున నెల రోజులు ఆసుపత్రి పాలయ్యాను. ఆ రోజులలో క్రీస్తు మరింత సన్నిహితంగా ఆత్మీయంగా బోధించారు. ఇన్ని అద్భుతాలను చేసిన దేవునికి సదా కృతజ్ఞత చెల్లిస్తూ మీరు కూడా దీవెనలు ప్రార్థన ద్వారా పొందాలని నా కోరిక. ఆమెన్

# 36. రక్షణ, స్వస్థత ఇచ్చేది క్రీస్తేనని విశ్వసించి ఆయనను వెంబడిస్తున్నాను.

**నాగేశ్వర రావు, విజయవాడ**

"యెహోవాను స్తుతించుడి, ఆయన దయాళుడు, ఆయన కృప నిరంతరముండును" కీర్తనలు 136:1-6



ప్రభువైన యేసు నామము స్తుతి మహిమ కలుగును గాక.

నా పేరు నాగేశ్వర రావు. నా తల్లిదండ్రులు విగ్రహారాధన చేసేవారు. మేము కూడా వారిని అనుసరించి భజనలు చేస్తూ భక్తి గీతాలు పాడడంలో ఆసక్తి చూపేవాడిని. నా కుటుంబంలో నా తల్లిదండ్రులిద్దరు విద్యాహీనులు నా తోబుట్టువులలో చిన్న తమ్ముడు చదువుకుంటున్నాడు. నేను 8వ తరగతిలో ఉన్న వయసు నుండి తల నొప్పితో విపరీతంగా బాధ పడేవాడిని. చిన్న వ్యాపారం చేసి మా కుటుంబాన్ని పోషించే తల్లిదండ్రులను సుఖపెట్టాలని బాగా చదవాలనే ఆశ ఉండేది. 10వ తరగతి పరీక్షలు వ్రాసిన తరువాత ఆ ఊరిలో వంతెన నిర్మాణంలో సెలవు రోజులలో పని చేసి డబ్బులు సంపాదించాలని చేరాను. మాకు పనులు చెప్పు సర్వేయరు గారు క్రీస్తును నమ్మిన విశ్వాసులు. ఒక రోజు నేను పని చేస్తున్న వేళలో ఆయన పడుకొని నిద్రపోతున్నారు. మా ఊరికి వార్త పత్రిక కూడా వచ్చేది కాదు. నా పదవ తరగతి రిజల్టు వచ్చిన విషయం నా స్నేహితుడు నేను రెండవ క్లాసులో పాస్ అయినట్లు తెలిపాడు. నా తమ్ముడు 5వ తరగతి చదువుతున్నాడు. పాస్ అయినట్లుగా చెప్పిన ఆనందంలో గట్టిగా మాట్లాడుట వలన సర్వేయరుగారు లేచారు. నేను ఆనందంతో సర్వేయరుగారికి చెప్పాను. ఆయన నాకు చెప్పిన ప్రవచనాత్మక మాటలు నేను మరువలేను.

"నీవు పదవ తరగతిలో రెండవ క్లాసులో పాస్ అయ్యావు కద! నీవు గనుక యేసును నమ్ముకుంటే చాలా దీవెనలు పొందుకుంటావు, నీవు నీ కుటుంబం సుఖంగా జీవిస్తారు. చాలా దూర ప్రాంతంలో స్థిరపడతావు,

నీవు 80 సంవత్సరాలు జీవిస్తావు" నా మాటలు తప్పక గుర్తుంచుకోవాలి

నెరవేరినపుడు నన్ను తలంచుకోగలవు" నేను చాలా ఆశ్చర్య పడ్డాను.

ఆ మాటలు నా మనస్సులో ఉంచుకున్నాను. ఆ తరువాత కాలేజిలో చేరి చదువు పూర్తి అయిన వెంటనే హైదరాబాదులో ఉద్యోగములో స్థిరపడ్డాను. పాలిటెక్నిక్ చదివి ఉద్యోగము చేస్తున్న అమలేశ్వరిని భార్యగా వివాహమాడాను. ఆమె గతంలో క్రీస్తును నమ్మి ఆమె బైబిలు తన దగ్గర ఉంచుకొన్న వ్యక్తిగా చాలా కాలం వరకు నాకు తెలియదు. మాకు హిందు వివాహము చేశారు. రహస్యముగా ప్రార్థించుకునేదట. నా తల నొప్పి బాల్యం నుండి వెంటాడుతుంది. తల గిర గిర తిరుగుతున్నట్లు భావన కలిగి ఆందోళనతో జీవించేవాడిని. నాకు టి.వి.యస్ బండి ఉండేది. అది ఎక్కి ఏదైనా లారి క్రింద మరనించాలి అన్నంత తలనొప్పి ఉండేది. ఒకసారి ఆత్మహత్య ప్రయత్నం చేసి విఫలమయ్యాను. దేవునికి నాతో పని ఉండి రక్షించారని భావిస్తాను. మేము ఆర్థికంగా స్థిరపడ్డాము. మాకు ఒక ఇల్లు, అపార్టుమెంటు ఉంది. దానిలో అద్దెకు ఉన్నవారు క్రైస్తవులు వారు నేను పడుచున్న బాధను గమనించేవారు. యేసు ప్రభువు స్వస్థపరచు దేవుడు, శక్తిగలవాడు మీరు నమ్మి ప్రార&థన చేయించుకుంటే మీ తలనొప్పి తగ్గుతుంది అని చెప్పి ఇంటికి ఆహ్వానించారు వారి ఇంటికి వెళ్ళాలని నేను నా భార్య ఆలోచించే రోజులలో నా బార్య తనకు క్రీస్తుపై నమ్మకం ఉందని  చెప్పింది. ఇద్దరము ప్రక్క ఇంటికి వెళ్ళి దైవజనుడు వచ్చి ప్రార్థించునని ఆశతో వెళ్ళగా ఆయన రావడానికి కొన్ని ఆటంకాలు కల్గినందున ఇంట్లో ఇంటరు చదివే పాపకు 17 సం॥ ఉంటాయి. మంచి ప్రార్థన నా కొరకు చేసింది. ప్రార్థప చేయవలసిన దైవజనులు రాలేదు. యవ్వనస్థురాలు ఆసక్తితో, భక్తితో చేసిన ప్రార్థన ఫలితంగా నాలో అద్భుత స్వస్థత కనిపించింది. తల తిరుగుడు తగ్గింది. క్రీస్తు పట్ల నమ్మకము కలిగింది. ఆ కుటుంబములో సంఘ ఆరాధనలో పాల్గొనేవారము. నేను నా భార్య రక్షణను గూర్చిన సందేశాలన్నీ అంగీకరించి క్రిస్మస్ రోజు బాప్తిస్మము తీసుకున్నాము.  ప్రతి అవసరం కొరకు ప్రార్థించేవారము. నా భార్య మొదటిగా ప్రసవం కొరకు పుట్టింటికి వెళ్ళింది. నాకు బాబు కావాలని ప్రార్థించాను. అడిగిన రీతిగానే మగ బిడ్డను ప్రసాదించాడు. మామగారు బాబు పుట్టకముందే చనిపోయినందున వారి పేరు మోహన్ రెడ్డి ఆ పేరునే బాబుకు నామకరణం చేశాము.

క్రీస్తును నమ్మినందు వల్ల బంధువుల నుండి చాలా వ్యతిరేకతలు వచ్చాయి. బొట్టు పెట్టనందుకు బాధ పెట్టేవారు. అన్ని పరిస్థితులలోన కుటుంబములో దైవజనులు, విశ్వాసులు సహాకరించేవారు. నిజమైన ఆప్యాయత అందించేవారు. ఆత్మీయ బందువులుగా నిలిచారు. ఆత్మీయంగా బలపడి మంచి సహవాసంలో క్రీస్తును గురించి మరి ఎక్కువగా తెలికోగలిగాము. ఎక్కడ ప్రార్థనలు జరిగితే అక్కడే వెళ్లి ప్రార్థన వాక్యము, సహవాసంలో ఎడతెగని బంధం కలిగియున్నాము. ప్రభువు రెండవ ఇల్లు కట్టించుకొను

ధన్యత ఇచ్చారు. గృహ కూడికలకు అనుగుణంగా ఇల్లు నిర్మించాము. పెండ్లి అయిన 5 సం॥లకు మరొక బిడ్డ కొరకు ప్రార్థన చేశాము. పాప కావాలని ప్రార్థించగా పాపను అనుగ్రహించాడు దేవునిని చాలా స్తుతించాము.

దైవజనులు పాపకు పవిత్ర రూతు అని నామకరణం చేశారు. నేను బాల్యంలో భజనలు చేసినందుకు ఈ రోజు క్వయరులో ఆరాధనలలో నేను పాప పాల్గొని దేవుని ఘనపరచి ఆరాధన చేయు ధన్యత పొంది ఆనంది స్తున్నాము. మా సంఘ కాపరి గారు నాకు వాక్య పరిచర్య చేయు ధన్యత కూడా ఇస్తారు. వారితో సేవకు వెళ్ళె అవకాశం కలిగియుంటున్నాను. తల్లిదండ్రులు చదువు లేని వారైనా నన్ను చదివించి ఉన్నత స్థానంలో చూచి ఆనందించు భాగ్యము ఇచ్చారు. ఈ ఆశీర్వాదాలు మేము నమ్మిన క్రీస్తు ద్వారానే పొందగలిగాము. నా తలనొప్పి అనే బాధ వలన ఆ రక్షకునికి దగ్గర అయ్యాము. ఆయన కట్టడలు ప్రేమను గ్రహించుటకు శ్రమ నొందుట మేలాయెను.

నా సాక్ష్యము మీకు ఆత్మీయ మేలు కలిగించాలని నా ప్రార్థన ఆమెన్.

# 37. నా రక్షణకు కారణభూతుడైన యేసు క్రీస్తు

**ఉమా శంకర్**

**"నీ మార్గము యెహోవాకు అప్పగించుము. నీవు ఆయనను నమ్ముకొనుము ఆయన నీ కార్యము నెరవేర్చును" కీర్తనలు 37:5**



ప్రభువైన యేసు నామములో మీకు వందనములు.

నా పేరు ఉమా శంకర్ నేను కాపు కుటుంబంలో జన్మించాను. నేను పుట్టినది మొదలుకొని నా తల్లిదండ్రులు విగ్రహారాధనలో పెంచారు. నేను క్రిష్టియన్ మిషనరీ స్కూల్‌లో చదువుకున్నాను అయినను నాకు యేసు క్రీస్తు గురించి అంతగా తెలియదు. మొదటి నుండి దేవుని సేవకులు మా ఇంటిఇ వచ్చి క్రీస్తు గురించి సువార్త చెప్పేవారు. ఆ సమయంలో మా తల్లిదండ్రులు, అక్కలు, అన్న అందరు వినేవారు. నేను వినేవాడిని కాదు. పైగా అందరిని శారీరకంగా మానసికంగా ఎంతో బాధ పెట్టేవాడిని. దైవజనులను ఇంటికి రావద్దని చెప్పేవాడిని. వారిని తిట్టేవాడిని. వారు నన్ను మా కుటుంబ సభ్యులందరిని ప్రేమించి వచ్చి, వాక్యం చెప్పేవారు. మా ఇంటిలో మొదటి పెద్దక్క తరువాత అమ్మ రక్షింపబడినారు. వారు రక్షింపబడిన తరువాత వారిని, వారితోపాటు ఇంటికి వచ్చినవారు దైవజనులను, సేవకులను, సేవకురాండ్రను బాగా బాధించేవాడిని. ఆ సమయంలో దేవుడు నన్ను పట్టుకొని నా కొక ముల్లు ఉంచారు. నాకుడి కాలుపై గడ్డగా ఉంచినాడు. ఆ ముల్లు ద్వారా దేవుడు నన్ను ప్రేమించి, తన బిడ్డగా చేసుకొనుటకు ఇష్టపడియున్నాడు. ఆ విషయమును నేను గ్రహించలేక చాలా కాలము బాధపడినాను. నా కాలు తీసివేసినా బాగుండును అనుకుని బాధపడేవాడిని. ఆ సమయంలో దైవసేవకులు టి.కె. జయకుమార్ సిస్టర్. కృపా జయకుమార్ గారు నా దగ్గరకు వచ్చి దేవుని సువార్తను చెప్పినారు. నేను విని మరచిపోయి మరలా వారిపై తిరుగుబాటు చేసేవాడిని. అలా నేను చాలా రోజులు కాలు పుండుతో బాధ పడినాను. 1996లో మరలా సేవకులు టి.కె. జయకుమార్ సిస్టర్. కృపా జయకుమార్ గారు నా దగ్గరకు వచ్చి దేవుని వాక్యం నిర్గమ 15:26, యోబు 5:19 ప్రకారము చెప్పగా నేను విని ఇక నేను హస్పిటల్‌కి వైద్యుల వద్దకు వెళ్ళను నా కాలు బాగుపడితే దేవుని యొద్దకు వస్తాను, అని దైవజనులకు చెప్పి వారు నా గురించి ప్రార్థించి నేను ఎలాగు ప్రార్థన చేసుకోవాలో చెప్పి నేర్పించారు.

ఆ రీతిగా నేను ప్రతి దినము ప్రార్థన చేసుకొనుచుండగా దేవుడు నా ప్రార్థన మరియు దైవజనులు సంఘము చేసిన ప్రార్థన విని ఆశ్చర్యకరంగా నా కాలు స్వస్థత పరచినాడు.

4 నెలలకు పైగా బాధించిన నా కాలు పుండు పూర్తిగా నమయమైంది. నిజముగా దేవుడు ఆశ్చర్యకరుడు, ఆశ్చర్యకార్యములు చేయువాడని గ్రహించి పూర్తిగా విగ్రహారాధన విడిచిపెట్టి జీవముఇచ్చి రక్షించిన యేసు క్రీస్తును నా జీవితంలో స్వంత రక్షకునిగా 1997 జనవరి 1వ తేదిన నీటి బాప్తిస్మము ద్వారా రక్షణ పొందాను. రక్షింపబడిన దినము నుండి ఇప్పటి వరకు విగ్రహారాధన విడచి సజీవుడైన దేవునికి వాక్యమునకు లోబడి దైవజనులు చెప్పిన ప్రకారము జీవిస్తున్నాను. అందుకు దేవునికి స్తోత్రము, నా రక్షణకు ముందు దైవజనులను ఎదురించినందుకు ఇంటి వారందరిని బాధపరచినందుకు దేవుడు నా శరీరంలో ఉంచి నా ఆత్మీయ మనో నేత్రములు తెరచి జీవము గల దేవుని తెలిసికొనే భాగ్యము ఇచ్చినందులకు ముందుగా సేవకులను క్షమించమని కోరాను. దేవుడు నాకు ఆరోగ్యము, స్వస్థత ఇచ్చి రక్షించి దేవుని బిడ్డగా జీవించే భాగ్యము నాకిచ్చినందుకు దేవునికి స్తోత్రము చెల్లించుచున్నాను. నిజముగా సేవకులు చెప్పిన ప్రకారము నిజ దేవునిని తెలిసికొను భాగ్యము నాకు దొరికింది. నిజముగా దేవుడు నన్ను ప్రేమించి నన్ను తన బిడ్డగా చేసుకొనుటకు ఇష్టపడి నన్ను ఈ రకంగా మార్చుకున్నాడు అని గ్రహించి మారుమనస్సు రక్షణ బాప్తిస్మము ద్వారా దేవుని బిడ్డగా జీవించే భాగ్యము నాకు కల్పించి, నేడు విజయవాడ పట్టణంలో గుణదల గ్రామంలో గల ఓలివ ప్రార్థనా మందిరములో పాస్టరు టి.కె. జయ కుమార్ గారి సంఘంలో సంఘ పెద్దగా పరిచర్యలో పాలి భాగస్థులుగా నన్ను ఉంచినందులకు దేవునికి కృతజ్ఞతలు తెలియ చేయుచున్నాను.

నా సాక్ష్య జీవితాన్ని చదివిన వారికందరికీ ఆత్మ సంబంధమైన దీవెనలు కలుగును గాక. ప్రతి వ్యక్తి నీకు బలమైన సాక్షిగా జీవించు ధన్యత ఇవ్వండి. నీ మెండైన ఆశీర్వాదాలతో నింపండి. యేసు నామంలో ప్రార్థిస్తున్నాను. ఆమెన్.

# 38. బైబిలు గ్రంథములోని వాక్యములు అమూల్య సత్యము గలవని గ్రహించి క్రీస్తును అంగీకరించాను.

**చంద్ర శేఖర్ రెడ్డి, గుంటూరు**

**"తనంతట తానే బోధించువాడు స్వకీయ మహిమను వెదకును గానీ తన్ను పంపిన వాని మహిమను వెదకువాడు సత్యవంతుడు. ఆయన యందు ఏ దుర్నీతీయు లేదు." యోహాను 7:18**

**పరిచయము :**



ప్రభువు నామములో మీకు శుభములు నా పేరు చంద్ర శేఖర్ రెడ్డి నా బాల్యము గుంటూరు జిల్లా గురజాల మండలములో ఒక చిన్న గ్రామములో గడిపాము. నా తండ్రి గారి పేరు జ్ఞానా రెడ్డి గారు, తల్లి పేరు సుందరమ్మ గారు. అన్న గారు కోటి రెడ్డి. తల్లిదండ్రులు మేము వ్యవసాయ కుటుంబములో హిందూ ఆచారాలలో గడిపాము. వినాయకుడు, వెంకటేశ్వర్లు, శివుడు మా ఆరాధ్య దైవములు. భక్తితో పూజలు చేసే వారము నా తల్లికి క్రీస్తును గురించి ఎవరో పరిచయము చేశారు. అన్ని విగ్రహములతో పాటు క్రీస్తును కూడ పూజించుట వలన క్రీస్తును గురించి తెలుసుకోగలిగాము. క్రీస్తును గురించి సువార్త బోధించే ఎలీషా గారు మంచితనము, ఆప్యాయత ఆయన బోధలు విను అవకాశము మాకు కలిగింది.

అది నాకు 8వ తరగతిలో మొదటిగా సువార్త విను భాగ్యం లభించింది. అన్ని దేవుళ్ళతోపాటు క్రీస్తు ఒక దేవుడని మాత్రమే నమ్మాను. ఆ తరువాత ఇంటరు చదివే రోజులలో స్టువర్టుపురములో జాషువ డానియేల్ గారి సహవాస కూడికలు ఎల్.ఇ.ఎఫ్ (లేమెన్ ఎవాంజలికల్ ఫెలోషిప్) వారు ఏడాదికి ఒకసారి సమీపంలో గల ఆ సహవాసపు సభ్యుల కొరకు నిర్వహించు ఉజ్జీవ సభలకు వెళ్ళుట ద్వారా నాకు ప్రార్థన అనుభవం ఆరంభమైంది. వాక్యము అర్థము అయ్యేది కాదు. ప్రార్థన చేయుట తెలిసికొనిన వెంటనే బాగా ప్రార్థన చేయాలనే ఆసక్తి కలిగింది. నాన్న పొలములో మిరపకాయలు ఆరబెట్టిన సమయంలో కాపలా కాస్తు రాత్రంతా పొలంలో గడిపే రోజులలో ఎలుగెత్తి ప్రార్థించుటకు ఇష్టపడేవాడిని.

ఆ రోజులలో మీటింగు బోధలలో సామెతల గ్రంథంలో వాక్యము ఆసక్తి కలిగించింది.

**"జ్ఞానము లేనివారికి బుద్ధి కలిగించుటకు యౌవనులకు తెలివియు, వివేచనయు**

**పుట్టించుటకు తగిన సామెతలు" సామెతలు 1:4**

యవ్వన కాలములో జ్ఞానము చాలా అవసరము గనుక మరింత జ్ఞానము కావాలంటే బైబిలు చదువాలనే ఆశ ఆరంభమైంది. సామెతలన్నీ ఇష్టపడేవాడిని. సామెతల ఆధారంగా దేవుడికి దగ్గరయ్యాను. అనుకోని రీతిగా పేతురు అనే పేరు గల దైవజనునితో పరిచయము కలిగింది. ఆ రోజులో డిగ్రీ చదువుకుంటూ ఆయనతో సహవాసం చేస్తూ ఆయన చెప్పే సువార్త వినేవాడిని. కొన్ని సార్లు ఆయనతో సువార్త సేవ చేయుటకు వెళ్ళేవాడిని. కీర్తనలు కూడ చాలా మంచి అర్థముతో ఉండగా చదివి గ్రహించేవాడిని.

**"యెహోవాను బట్టి సంతోషించుము తయన నీ హృదయవాంఛలను తీర్చును" కీర్తన37:4**

దేవునిలో ఆనందముంటుందనియు ఆయన హృదయ వాంఛలు తీర్చువాడనియు సరిగ్గా తెలుసుకోవాలని బైబిలు మొత్తము చదివి సారాంశాన్ని తెలుసుకోవాలని ఆశించాను. ఆదికాండము మొదలుకొని ప్రకటన వరకు 66 పుస్తకముల గురించి తెలుసుకొని దేవునికిష్టమైన వ్యక్తిగా బ్రతకాలనే కోరికతో వాక్యం వినాలనే ప్రోత్సాహంతో ప్రతి బోధను వినేవాడిని. ఆ రోజులలో మరొక బోధకుడి బోధను కూడ విన్నాను. వీరిద్దరి వాక్య బోధలు విభిన్నంగా ఉండేవి సమీపంలో కొందరు విశ్వాసులు రెండవ వ్యక్తి బోధలు ఇతరులను ఆకర్షించుటకు కల్పనా కథలలో వ్యక్తి గత ఘనత కోరువాడని త్వరలోనే గ్రహించగలిగాను. ఎందుకు ఈ దేవున్ని నమ్మాలని కొన్ని సార్లు మదనపడేవాడిని మనుష్యులు అబద్దికులుగా ఉండవచ్చు గాని దేవుడు అబద్ధమాడని సత్యవంతుడు అని మొదటి భక్తుడైన పేతురు గారి బోధల ద్వారా గ్రహించాను. నా హృదయంలో కలిగిన కలవరానికి జవాబుగా దైవ వాక్యములో సత్యాలు నాకు కనువిప్పు కలిగించేవి. సూటిగా జవాబు లభించేది.

**"దురాలోచనలు నెరవేర్చువాని చూచి వ్యసనపడకుము. కోపము మానుము ఆగ్రహము విడచిపెట్టుము, వ్యసనపడకుము, అది కీడుకే కారణము" అదే అధ్యాయంలో చెడ్డవారిని చూచి నీవు వ్యసనపడకుము యెహోవా యందు నమ్మిక యుంచి మేలు చేయుము. కీర్తనలు 37:7,8**

దేవుని వాక్యము సమస్యల నుండి తప్పిపోకుండా కాపాడగలదు. ఆదరించగలదు. బైబిలు చదువుటకు ఆరంభించి అతి ఆసక్తితో పట్టుదలగా రోజుకు 7 నుండి 8 గంటలు చదువుచూ అన్నం తినాలనే ఆశ ఉండేది కాదు గతంలో నవలలు ఆరంభించి ముగించే వరకు ఆగక చదివిన అలవాటును బట్టి బైబిలు కూడ అదే ఆసక్తితో చదువుట ద్వారా ఒక్కొక్క వచనము అర్థము కాగలిగితే ఎంతో ఆనందము కలుగుతుందనే ఆశయం కలిగింది. బైబిలులోని వాక్యము మరొక సారి నాతో సూటిగా మాట్లాడింది.

**"నేను నోరు తెరచి ఉపమానము చెప్పెదను. పూర్వకాలపు గూఢ వాక్యములను నేను తెలియజెప్పెదను. కీర్తనలు 78:2, 3**

మాకు తెలిసిన సంగతులను మా పితరులు మాకు వివరించిన సంగతులను చెప్పెదను. ఆ తరువాత యెషయా, యిర్మియా గ్రంథాలను శ్రద్ధగా చదివాను

"బొమ్మల పూజల వలన వచ్చు జ్ఞానము వ్యర్థము జనముల ఆచారాలు వ్యర్థములు

అడవిలో తయారు చేసిన విగ్రహాలు వెండి బంగారంతో పూత పూయబడి తరువాత అవి పలుకవు, నడువనేరవు మోయవలసివచ్చును. విగ్రహారాధన బలులు అన్నీ వ్యర్థమని నమ్మి ఇక ఎన్నటికినీ విగ్రహాల జోలికి పోరాదని నిర్ణయించుకొన్నాను. బోధకుల బోధల ద్వారా నమ్మిక మాత్రమే చాలదు. గాని పాపాల కొరకు పశ్చాత్తాప పడి రక్షణానుభవం పొంది రక్షణ స్థిరత ద్వారా ఆత్మీయంగా అభివృద్ధి పొందాలని విన్నాను. క్రొత్త నిబంధనలో రక్షణ గురించి సవివరంగా వ్రాయబడింది.

పరిశుద్ధ పౌలు జీవితములో సౌలు పౌలుగా మారిన విధము ఆయన వ్రాసిన పత్రికల సారాంశమును గ్రహించిన తరువాత 2000 సంవత్సరముల క్రితం జీవించిన పౌలు ఇంత విజ్ఞానంతో పౌలు ఎలా వ్రాయగలిగినాడు. ఆ రోజులలో వ్రాయబడిన బైబిలు గ్రంథమును సామాన్య వ్యక్తులు వ్రాయలేరు. దేవుడే వారితో వ్రాయించాడు. ఒక్కొక్క వాక్యములో గల అమూల్య సత్యము సంపద నన్ను ఆశ్చర్యపడేలా చేసింది.

**"నేను క్రీస్తుతో కూడ సిలువవేయబడియున్నాను. ఇకను జీవించువాడను నేను కాదు క్రీస్తే నాయందు జీవించుచున్నాడు. నేనిప్పుడు శరీరమందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి నా కొరకు తన్ను తాను అప్పగించుకొనిన దేవుని కుమారుని యందలి విశ్వాసము వలన జీవించు చున్నాను". గలతీ 2:20** నేను కూడ పౌలు జీవితాన్ని అనుకరించి ఆయనవలె అవివాహితునిగా క్రీస్తు కొరకు జీవించాలని ఆశించాను. బైబిలు సత్యాలను ఉన్నవి ఉన్నట్లుగా చెప్పగలిగితే నేర్చుకోవాలని చాలా ఆశించాను. క్రీస్తు అడుగు జాడలలో నడుచుకోవాలంటే క్రీస్తు రక్తంలో కడుగబడాలని తెలుసుకొన్నాను. మరొక సువార్తికునితో పరిచయం కలిగింది.

**"మన ప్రభువైన యేసు క్రీస్తు అను తన కుమారుని సహవాసమునకు మిమ్ములనుపిలిచిన దేవుడు నమ్మదగినవాడు" 1కొరింథీ 1:9** అబద్ధము తెలియని నమ్మకమైనవాడు క్రీస్తు గనుక క్రీస్తును నమ్మి ఆయన రక్తం ద్వారా కడుగబడి ఇతరులను బాధిస్తే మంచిది కాదు. ఉన్నది ఉన్నట్లు వాక్యం చెప్పగల బోధకులు కావాలి. కొంత వాక్యమునకు కలిపి చెప్పేవారు ఉంటారని తెలుసుకొన్నాను.

**"మేము దేవుని వాక్యమును కలిపి చెరిపెడు అనేకుల వలె ఉండక నిష్కాపట్యము గలవారమును దేవుని వలన నియమింపబడినవారమునై యుండి క్రీస్తునందు దేవుని యెదుట బోధించుచున్నాము". 2 కొరింథీ 2:17** ఆ రోజుల్లోనే కలిపి చెప్పే బోధకులుగా నుండగా నేడు అలా ఉండుట సామాన్యమే అనుకున్నాను. నేను తెలుసుకొన్న సత్యాలన్ని ఇతరులకు చెప్పుటకు ఆరంభించాను.

**ఎవరైన బోధించగలిగితే స్వంత ఘనత కొరకు కాదు గాని దేవునిని మాత్రమే ఘనపరచాలి. యోహాను 7:17, 18** "అద్వితీయ దేవుని వలన వచ్చు మెప్పును కోరక ఒకని వలన మీరు మెప్పు పొందుచున్న ఎలాగు నమ్మగలరు. నేను తండ్రి యొద్ద మీమీద నేరము మోపుచున్నానని తలంచకుడి. వాక్యము విలువను సరిగ్గా తెలిసికొని, పరిశుద్ధ గ్రంథమును మన భాషలో

మనకందరికీ అందుబాటులో ఉంచిన గొప్ప ధన్యతను బట్టి దేవునిని ఎంతగానో స్తుతియించుచునే ఉంటాను.దేవుని నమ్మిన నాటి నుండి నేటి వరకు 13 సంవత్సరములుగా ఎన్నో సార్లు బైబిలు చదువుటయే కాక కామెంటరీలు కూడ తెరచి చూచాను. ఎవరు వాక్యం బోధించిననూ వెళ్ళి వినే వాడిని బైబిలు గ్రంథాన్ని ఉన్నది ఉన్నట్లుగా గ్రహించాలని అన్ని పరిశీలించి దేవుడు మెచ్చేరీతిగా బ్రతకాలని ఆశించాను.

ప్రతి పుస్తకము 66 పుస్తకాల విలువైన సందేశాలను అందించగలదు. ఎన్నో విలువైన పాఠాలు నేర్చుకొనగలము. అప్పుడే దేవునికి సంపూర్ణంగా సమర్పించుకోగలము. దేవుడిచ్చిన కుటుంబమును పోషించుకోవాలంటే ఉద్యోగము చేయాలి గనుక ఎం.బి.ఎ చదివిన తరువాత ఉద్యోగములో చేరాను. కాని అది రాత్రి వేళ చేసే పని కావడం వలన అలిసిపోయేవాడిని. వాక్య పరిచర్యకు సరియైన సదవకాశాలు లభించలేదు. కేవలము శని, ఆది వారములు దేవుని సేవకు వినియోగించేవాడిని. దీనిని బట్టి స్కూలు టీచరుగా ప్రైవేట్ స్కులులో చేరాను. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6:30 వరకు జాబులో ఉండేవాడిని. ఎవరి క్రింద పని చేస్తున్నానో వారికి లోబడాలి. స్వేచ్ఛగా దైవ సేవ చేయు అవకాశం కోసం చాలా తపించేవాడిని. క్రీస్తు ఎరుగని వారికి క్రీస్తును గురించి బోధించుట కారంభించగా వారు నా మాటలు నమ్మి చాలా ఆనందించువారు. చాలా వివరంగా బైబిలు బోధించుటలో ప్రావీణ్యత ఉంది గనుక పూర్తిగా సమర్పించుకొని అనేకులకు బోధిస్తే మంచి ఫలితాలు లభిస్తాయని నన్ను హెచ్చరించారు. ఎంతో భారంతో ప్రార్థించసాగాను. అదే రోజులలో నాకు బందువుల అమ్మాయితో వివాహము నిర్ణయించారు. నా కుటింబీకులందరు హిందువులైనందున రాజీ పడ్డాను గానీ క్రీస్తును అంగీకరించిన భార్య కొరకు భారంతో ప్రార్థన చేశాను. నిర్ణయించిన భార్యతో నా విశ్వాసము గురించి సంప్రదించాను. ఉద్యోగము చేయగలనో లేదో గానీ సేవ చేయగలను అనే ఆశ ఉన్నదని సమ్మతమేనా అని ప్రశ్నించాను. నేను ప్రార్థించిన ప్రార్థనలకు జవాబుగా నాకు లభించిన నా భార్య నా భక్తిని సమర్థించింది. చివరకు నా విశ్వాసంతో ఏకీభవించి దేవుని శక్తిని గ్రహించి మారుమనస్సు పొందింది. నా సేవలో మంచి సహాకారమందించుచున్నది. ఇద్దరము చివరకు సంపూర్ణ సేవలో లీనమై క్రీస్తే నిజ దేవుడని ప్రకటించుటకు సిద్ధమయ్యాము. నేను పని చేయుచున్న సంస్థవారు నా ఆసక్తిని గమనించి ఆర్థికముగా సహాయపడగలమని హామి ఇచ్చారు. వారిచ్చే డబ్బుపై ఆసక్తి చూపలేదు గాని దైవసేవలో లీనమై సంతృప్తికరంగా క్రీస్తు లేఖనాలలో నేను తెలిసికొనిన సత్యాలన్ని సవివరంగా బోధించుచూ అనేకులు క్రీస్తు ప్రేమకు సాక్షులుగా జీవించు భాగ్యము కలిగించుట నా భాగ్యముగా భావించి సాగిపోతున్నాను.

ఒకటిన్నర సంవత్సరాలుగా నాకు ఆర్థిక సహాయము లభించింది. నా సేవను అనేకులు ప్రోత్సహించారు. కనీసము 1000 మందికి పైగా వాక్యమును బోధించగలిగాను. 40 నుండి 60 మంది ఆసక్తితో క్రీస్తు పరిచర్యలో తర్ఫీదు పొందుతున్నారు. నా గురించి తెలుసుకొన్న వారి ద్వారా పరిసర గ్రామాలు, పట్టణాలలో వాక్య పరిచర్యకై ఆహ్వానించగా వెళ్ళి బోధించుటలో

ఆనందించుచున్నాను. వాక్యము బోధించి వారి ఆత్మీయ స్థితికై ప్రార్థించే భారము ప్రభువిచ్చారు. వాట్సప్‌లోను, ఫేస్ బుక్‌లోనూ నా పరిచయము నా వాక్య బోధన గమనించిన జయశీల సోదరి ఆమె నిర్వహించుచున్న ప్రార్థన సెల్ గుంపులో ఆడియో రికార్డు ద్వారా వాక్య పరిచర్యతో పాటు నా జీవితంలో హిందూ మతాచారాల నుండి ఏ రీతిగా క్రీస్తును నమ్మవలెనో దానికి ఆధారమైన పరిమాణాలన్నీ తెలుపవలెనని ఆమె కోరారు. నా పరిచయము మరికొందరికీ ఆత్మీయ మేలు అందించగలదనే విశ్వాసంతో ఈ సాక్ష్యాన్ని మీతో పంచుకొనగలుగుతున్నాను. నా ప్రభువును నా హృదయములో ఏరీతిగా ప్రతిష్టించుకొన్నానో ఆయన ప్రేమ నన్ను ఆయన పరిచర్యకు ఏ రీతిగా నడిపించుచున్నారో వివరించగల ధన్యత ప్రభువు నేడు నాకిచ్చిన రీతిని బట్టి దేవునినే మహిమపరచుచున్నాను. నేను గొప్ప ప్రసంగీకుడను అనే పిలిపించుకొనే స్వార్థము నాలో లేదు గాని నా జీవితము కన్నా క్రీస్తు జీవితము ప్రధానమైనది. ఆయన తన సహవాసమునకై ఏర్పాటు చేసుకొని పిలిచిన దేవుడు నమ్మదగినవాడు. బైబిలులో విశ్వాసుల జాబితాలోని వారు కూడా ఏదో పొరపాట్లు చేసిన వారైననూ క్రీస్తు ప్రేమను బట్టి గుర్తింపు కలిగి అనేకులకు మాదిరిగా ఉన్నారు. ఎన్నో తరతరాల వారు దూరము కావచ్చు గాని క్రీస్తును గురించిన సువార్త బైబిలు వాక్యము మారనిది. మోసము చేయరాదు. దైవ వాక్యాన్ని ప్రతి హృదయంలో ప్రతిష్టించుకొని పదిల పరచుకొన్నప్పుడు

ఆ దేవుడే అద్భుతముగా మన జీవితాలను నడిపించగలరు. ఈ అనుభవాలన్నీ నా హృదయములో పదిలపరచుకొని కేవలము దేవుని కొరకే జీవించుటకు అరంభించాను. నా కుటుంబ జీవితములో నన్ను, నా భార్యను దీవించి ఒక పాపను, బాబును మాకు ఇచ్చారు. పాపకు 5 సంవత్సరములు, బాబుకు 10 నెలలు. నా హృదయాన్ని ఏలుచున్న నా ప్రభువు ఆజ్ఞలు గైకొని భక్తితో పవిత్రంగా క్రీస్తుకై జీవించుటకు బైబిలు గ్రంథము పైన పూర్తిగా ఆధారపడుచున్నాను. ప్రార్థన సహవాసము ప్రతి విశ్వాసికి అత్యవసరము. నా పరిచర్యలో నావలె బోధించు అనేక పరిచారకులకు తర్ఫీదు ఇయ్యుటకు ప్రయత్నిస్తున్నాను. కోత విస్తారంగా ఉంది. పనివారు చాలా కొద్ది మంది ఉంటున్నారు. ప్రతి వ్యక్తి క్రీస్తు అనుచరులుగా సత్య సంబంధులు గా జీవించాలని నా ఆశయమైయున్నది. దేవుని పక్షంగా నిలిచి దేవునికి ప్రతి ఒక్కరం జీవితాన్ని సమర్పించుకొని జీవించుటకు సంసిద్ధులైయుండాలి. దేవుని రాజ్యం చేరుటకు నీతిగా పవిత్రంగా జీవించాలని నా ప్రార్థన. ప్రేమ నమ్మకమైన ప్రియమైన ప్రభువా, నీ ఘనమైన నీ నామమునకు సదా స్తుతి కలుగును గాక. నీ అమూల్యమైన నిష్కళంకమైన రక్తమును బలిగా ఇచ్చినందులకై వందనములు. నా సాక్ష్య జీవితాన్ని చదివిన వారికందరికీ ఆత్మ సంబంధమైన దీవెనలు కలుగును గాక. నీలో స్థిరంగా నీతిగా జీవిస్తూ నీ పక్షంగా నిలిచే సమృద్ధి, సంతృప్తి, శాంతి గల దీవెనలనివ్వండి.

ప్రతి వ్యక్తి నీకు బలమైన సాక్షిగా జీవించు ధన్యత ఇవ్వండి. నీ మెండైన ఆశీర్వాదాలతో నింపండి. యేసు నామంలో ప్రార్థిస్తున్నాను. ఆమెన్.

# 39. నా వేదనలో అద్భుత ప్రేమామయుడగు క్రీస్తే కృపామయుడగు రక్షకుడని కనుగొన్నాను.

**విజయ్ వెంకట్రామన్, గిండీ, మద్రాసు**

**"యెహోవా ఇంతగా నీవు నన్ను హెచ్చించుటకు నేనెంతటివాడను"**
**2 సమూయేలు 7:18**



ప్రభువు నామములో మీకు శుభములు కలుగును గాక.

నా సాక్ష్యం వివరించు ధన్యత ఆ క్రీస్తు నాకందించారు, ఆ క్రీస్తుకే స్తుతి మహిమ కలుగును గాక. ఏ మంచి నాలో లేకున్న నన్ను క్రీస్తు ప్రేమించి నన్ను వెదకి రక్షించి తన స్వరక్తమిచ్చి నన్ను తన బిడ్డగా స్వీకరించాడు. నా కున్న జ్ఞానమును బట్టి గానీ, నా సమర్థత యోగ్యతను బట్టి గానీ, క్రీస్తు బిడ్డగా నన్ను మార్చుకొని, స్వీకరించి ఉచిత కృప ద్వారా నన్ను బండపై నిలిపి నా అడుగులు స్థిరపరిచారు. ఆ బండ క్రీస్తుగా నమ్ముతాను. పూజారి వంశంలో జన్మించాను. నా పేరు విజయ్ వెంకట్రామన్, ఇంజనీరుగా అన్నా విశ్వ విద్యాలయంలో మెకానికల్ విభాగంలో స్థిరపడ్డాను. భక్తితో అన్ని విగ్రహములను పూజించుట మా దినచర్యగా ఉండేది. నిష్టగల భక్తి పాటిస్తూ వేదాంత విద్యాభ్యాసం చేస్తూ అన్ని మత గ్రంథాలు మత గ్రంథాలు పఠించుట మా వంశాచారంగా ఉండేది. నిజమైన దేవుడు ఎవరు? ఎలా పూజించాలి అనే ప్రశ్న నాలో నిత్యము చెలరేగేది.

అలవాటుగా పూజలు చేసిననూ, సత్య దైవాన్వేషణ ఆ తపన నాలో మండే జ్వాలగా ఉండేది. డిసెంబరు చలి రోజులలో కూడా ఉదయాన్నే లేచి స్నానం చేసి పుష్పాలన్నీ సేకరించి విగ్రహాలకు నైవేద్యం పెట్టి మంత్రాలు, శ్లోకాలు వల్లిస్తూ పూజలు జరిగించేవాడిని. ఏదో నాటికి ఏదో దేవుడు గానీ దేవత గానీ దర్శనమిచ్చి నేనే దేవుడనని చెబుతారని ఆశ నాలో నిత్యము నిలిచి ఉండేది. సహజంగా నేను చాలా తెలివి గల విధ్యార్థిగా ఉంటూ చూచేవారు అసూయపడు రీతిగా చాలా ప్రగతి సాధించేవాడిని. నేనున్న తరగతిలో ప్రథమ స్థానము నాదై యుంటూ అన్ని రంగాలలో ప్రవేశము కలిగినవాడనై అందరి దృష్టినన్ను కేంద్రీకరించే రీతిగా జీవించగలిగాను. యూదులవలె అన్ని నియమాలు పాటిస్తూ వేదాలు చదువుటలో అతి శ్రద్ధ చూపుతూ గ్రీకుల వలె మతాచారాలలో నిష్ట కలిగి యుండి జ్ఞానార్జన చేయు తపనతో

జీవించాను. ఈ స్థితిలో ఉన్న నాకు ఆర్థికంగా చాలా దీనస్థితి ఉండేది. మంచి విద్యావంతులుగా నా తల్లిదండ్రులు లేని కారణమున సరైన ఉద్యోగము లేనివారై వచ్చే పరిమిత సంపాదనతో మా జీతాలు కట్టుట కూడ దుర్భరంగా ఉండేది. నాకు విపరీతంగా ఆకలితో సగం భోజనం తింటూ కొన్ని సార్లు ఏమి లేకుండా స్కూలులో గడిపేవాడిని. కాని నా హృదయములో దేవుని గూర్చిన తపన, అగ్ని ఆరేది కాదు.

నా తల్లిలో క్రీస్తును గురించిన అవగాహన తన మూడవ యేట మరణించిన తల్లి తరువాత కలిగింది. బాల్యంలో సమీపంలో క్యాథలిక్ చర్చిలో చేతులు చాచి సిలువపై వ్రేలాడు స్థలంలో చేరి కన్నీరు కార్చేది. నా హృదయములో ఆవేదన, ఆలంబన లేని ఒంటరితనంలో క్రీస్తు పాదాలు చేరి గుండె పగిలేలా ఏడ్చేదటా. ఆ రోజులలో ఎవరు ఆరాధించని వేళలో వెళ్ళేదట. యుక్త వయసులో మా నాన్న వివాహము చేసుకొనే సమయంలో నా తల్లి నమ్మిన క్రీస్తుకు ప్రార్థించుట విగ్రహారాధన చేయకపోవుట ముఖ్యంగా జాతకాల ఫలితాలు కలియక అనేక అడ్డంకులను ఎదుర్కొని బంధు వర్గంలో తర్జన భర్జనలు చెలరేగాయయంట. నేను జన్మించిన రీతి వారికి కలిగిన కలిమిని గమనించి బాధించిన వారంతా ఆశ్చర్యపడు రీతిగా జాతకాలు తారుమారు అయ్యాయి. నేనొక అపురూపమైన బహుమతిగా అమ్మ భావించేదట. అమ్మ నమ్మిన సత్యమేదనగా

**"మంచి అనే విత్తనం నాటుదాం, ప్రేమ అనే నీరు పోద్దాం,**
**ఆనందం అనే పంటను కోసుకుందాం"**

ఆమెలో బాల్యంలో సిలువ ప్రేమ అనే విత్తనం నాటిన ఫలితంగా మారాకు తొడిగి మొక్క చిగురించి వృక్షంగా శాఖోప శాఖలుగా నాలో ఆ విశ్వాసము నిలిచింది. నేను బాల్యంలో ఉండగానే మరణించారు. మా తాత ఫార్మసీ కంపెనీలో ఒక ఆసుపత్రిలో ఉద్యోగిగా చిన్న జీతం తెచ్చుకొంటూ, అమ్మ చిన్న పనులు చేసిన సంపాదనతోనే మేమంతా జీవించేవారము. మా నాన్న నిలుకడగా 2 లేదా 3 నెలలు మాత్రమే ఉద్యోగం చేసేవాడు. ఒకే ఉద్యోగం స్థిరంగా చేసేవాడు కాదు. తాత మరణం తరువాత చాలా బెంగపడి జ్వర తీవ్రతతో మూర్ఛలు వచ్చేవి. చాలా నీరస స్థితి చేరగా మా స్కూలు టీచర్లు మా దీన, హీనమైన ఆర్థిక స్థితి గతులు అనారోగ్య స్థితిని బట్టి బాధపడేవారు.

క్రీస్తును నమ్మిన విశ్వాసులుగా ఉన్న మా ఉపాధ్యాయులు దైవిక ఉజ్జీవ సభలకు మమ్ములను ఆహ్వానించారు. మద్రాసు సమీపంలో చాలకుడి అనే ప్రాంతమునకు మా అమ్మా, నాన్న వెళ్ళారు. ప్రార్థించిన దైవజనుడు ప్రవచనాత్మకంగా

**"మన మధ్య ఉన్న బాలుడు జ్వరము మూర్ఛవ్యాధితో బాధపడుతున్నాడు. దేవుడు అద్భుతంగా అతనికి స్వస్థత ఇస్తున్నాడు. ఒక ఎన్నటికీ సంభవించదు అన్నారు"**

ఇక అమ్మ కన్నీటిమయమైన కన్నులతో దేవునిని స్తుతిస్తూ ఆమెలో విశ్వాస అంకురము మొలకెత్తింది. ఆమె ప్రొటెస్టెంటు విశ్వాసుల సహవాసంలో క్రమంగా, ప్రార్థన, వాక్యము,

సహవాసము, పరిశుద్ధాత్మను ఆశ్రయించి ఆత్మీయంగా బలపడింది. మా అమ్మ విశ్వాసాన్ని గమనించిన మా నాన్నమ్మకు ఒక రోజు ఉబ్బస వ్యాధి చాలా తీవ్రంగా ప్రమాద స్థితికి చేరింది. ఆ సమయంలో మా దగ్గర డబ్బులేదు. ఆసుపత్రికి తీసుకొని వెళ్ళుటకు వాహనము అనుకూలత లేదు. మా నాన్న వెంటనే మా నాన్నమ్మగారిని చేతులతో ఎత్తుకొని

"యేసు ప్రభువా, నీవే నిజమైన దేవుడవు అయితే నా తల్లి రక్షించు, నా ఆచారాలు వదులుకొని నిన్నే వెంబడిస్తాను" అని అరచి ప్రార్థన చేశాడు. వెనువెంటనే ఒక రిక్షా ఇంటి ముందు ఆగింది. ఆసుపత్రికి తరలించాము. ఆ రోజు డాక్టరు ఏదో పని మీద బయటికి వెళ్ళి అప్పుడే తిరిగి వచ్చారు. ఈ లోపు మా నాన్నమ్మ కూడా యేసయ్యా, నన్ను కనికరించి రక్షించు అని ప్రార్థించింది. తనలో ఏదో భారము తొలగిపోయిన భావం కలిగింది. కేవలము కొబ్బరి నూనె రాసుకొనగా కాలు సంపూర్ణ స్వస్థత కలిగింది. ఇవన్నీ సంభవించిననూ, నా విగ్రహారాధన నిండిన విశ్వాసంలో ఎట్టి మార్పు రాలేదు. పాస్టరుగారు ఇంటికి వచ్చి సందేశాలు చెప్పిననూ నేను ఇల్లు వదలి బయటికి వెళ్ళేవాడిని. నేను నిజదేవుని సత్యాన్వేషణలో కనీసము 50 పుస్తకాలు చదివాను. మాతల్లి క్రీస్తును నమ్ముటను బట్టి ద్వేషించాను. ఎన్నో రీతులుగా నా తల్లి ప్రార్థనలు చేసి నన్ను మార్చాలని చూచింది కుదరలేదు. ఆ రోజులలో దేవుడైన క్రీస్తు నేను నమ్మిన దేవతల కంటే పూజ్యనీయుడు. అధికుడని నమ్మలేకపోయాను. క్రైస్తవ సంస్థలో చదివి ఎందరో భక్తుల జీవితాలన్నీ తెలిసికొన్నాను. నాలో క్రీస్తును గూర్చిన ఆలోచనలు రానీయలేదు.

ఎందెందు వెదకిననూ నిజదేవుని ఉనికి తెలుసుకో లేనందున క్రీస్తును గూర్చి బైబిలు చదివి తెలుసుకోవాలని ఎందరో ఇచ్చిన సలహామేరకు బైబిలు ప్రప్రథమముగా చదువుటకు ఆరంభించాను. రాతివంటి నా కఠిన హృదయము మెల్లగా కరుగుటకు ఆరంభమైంది. మా అమ్మతో సండే స్కూలుకు వెళ్ళుటకు ఆరంభించాను. బైబిలు సత్యాలు నాలో దాగిన ప్రశ్నలకు జవాబునందించగా మరింత ఆశతో చదువుటకారంభించాను. నమ్మి బాప్తిస్మం పొందినవాడు రక్షింపబడును. నమ్మనివానికి శిక్ష విధింపబడును. అనే వాక్యము ఆధారంగా క్రీస్తే ఏకైక రక్షకునిగా నా పాపాలు, అవిధేయత, నిర్లక్ష్యము గర్వ స్వభావము దేవుని ముందు ఒప్పుకొని మారుమనస్సు పొందారు. నా ఇంటివారు కూడ గతంలో నానమ్మ స్వస్థత చూచి నమ్మి బాప్తిస్మం పొందాను. రక్షణాభవంలో స్థిరత కలిగిన వెంటనే నీటి బాప్తిస్మము తీసుకొన్నాను. దైవసేవకుల బోధలన్నీ వినయంతో అనుసరించి ఆత్మీయంగా చాలా అభివృద్ధి పొందాను. దేవుడే నాకు మంచి జ్ఞానం అవగాహన కలిగించారు. యెహోవా యందలి భయ భక్తులు జ్ఞానమునకు మూలము. ఈ వాక్యం నా పట్ల నెరవేరింది. నా హృదయ వాంఛలన్నీ అడిగినవన్నీ ప్రార్థన చేయగా అనుగ్రహించిన దేవుని స్తుతించాను.

నా జీవితంలో అనేక స్వస్థతలను పొందాను. క్రీస్తు ప్రేమ నాలో నిండుగా నిలిచింది. ఆయన పొందిన గాయముల వల్ల నేను సంపూర్ణ స్వస్థత పొందాను. గతంలో ఫిట్స్ వలన

బాల్యంనుండి నీరసంగా ఉండేవాడిని. రాత్రి వేళలో డాక్టర్ల ఇంటికి తీసుకొని వెళ్ళి వైద్యం చేయించు ప్రమాద స్థితి ఎదుర్కొనేవాడిని. నా విశ్వాసము పరీక్షించుటకై ఇక మందులు వాడనని ప్రార్థించాను. సైనస్ వ్యాధి ఆపరేషన్ అవసరం అన్నారు. రెండు సార్లు కూడ నేను, మా అమ్మ విశ్వాసంతో కత్తి నాపై పడరాదని మందులు వాడనని క్రీస్తు శక్తిని ఆశ్రయించి అద్భుత స్వస్థత నాటి నుండి నేటి వరకు పొందగలిగాను. మా ఇంటి వారిలో నానమ్మ భయంకర ఉబ్బస వ్యాధి, డయాబిటీస్, రక్తపోటు ఈ వ్యాధుల నివారణకై పెట్టెలో దాచిన మందులన్నీ పడవేసి కేవలము క్రీస్తు స్వస్థతపై ఆధారపడి భక్తితో జీవించి ప్రశాంతంగా ప్రభువు సన్నిధి చేరింది.

పరమతండ్రియగు వెద్యుడు బాగుచేయువాడని క్రీస్తు అనేక రోగులను స్వస్థపరచువాడనియు, మరణించినవారిని కూడ బ్రతికించిన దయామయుడు క్రీస్తు మాత్రమే ఏకైక దేవుడని అందరూ నమ్మాలి. ప్రపంచంలో నేను ఎవరిని ప్రేమించకుండా సదా నిన్నే ప్రేమించాలి. నా ప్రగతికి కారణము నీవే ప్రభువా. నేనెన్నడు గర్వపడక సదా నీ పట్ల కృతజ్ఞతతో జీవిస్తాను అని కన్నీటితో నా పెదవులతో కృతజ్ఞతా భావంతో దేవుని స్తుతిస్తూ ఉంటాను.

విద్యారంగంలో అంచెలంచెలుగా నా గుర్తింపు అత్యున్నత స్థితికి చేరుట కేవలము దేవుని కృపగా భావిస్తాను.

**మొదటిగా విజేతలను అగుట :**

బాల్యంలో స్కూల్లో సైన్సు ఎగ్జిబిషన్ ప్రదర్శనలో నేను అతి తక్కువ ఖర్చుతో చేసిన వేదికపై పిలిచి అందరిముందు కంసోలేషన్ ప్రైజ్ ఇవ్వగా అది చాలా విలువైన బహుమతిగా ఎంచి దేవుని స్తుతించాను.

**రెండవదిగా హైస్కూల్‌లో ప్రవేశము :**

పై చదువులకు ప్రత్యేక స్కూలులో చేరాలంటే డబ్బు పలుకుబడి చాలా అవసరము. 8వ తరగతి పూర్తి అయిన వెంటనే 9వ తరగతిలో ప్రవేశించుటకు 8వ తరగతి చదివిన స్కూల్ ప్రిన్సిపాల్ గారికి దయ కలుగుట వల్ల రికమెండేషన్ ఉత్తరము వ్రాసి ఫీజులో తగ్గింపు ఇవ్వాలని నా కొరకు కోరింది. నాకు దేవుడిచ్చిన జ్ఞానంతో ఆ స్కూల్‌లో 10వ తరగతిలో 95% మార్కులు పొందాను. మొత్తం టౌనులో రెండవ స్థానాన్ని పొందాను. దేవుని కుడిచేయి నన్ను పట్టుకొని నడిపించుట నేను స్పష్టంగా అనుభవించాను. ఆ తరువాత స్థాయి హయర్ సెకండరీ స్కూల్ ప్రవేశం పొందాను.

నేను దేవునిని అడిగి పొందగలననే విశ్వాసముతో కనిపెట్టు సమయంలో స్థానిక పాస్టరుగారు నా పుస్తకాల ఖర్చుకై 1000 రూపాయలు అందించారు. నా దృష్టిలో ఆ సొమ్ము కోట్లు రూపాయలు విలువ గలది. నా తల్లి ధైర్యముగా పెద్ద స్కూలులో అడ్మిషన్ కొరకు ప్రిన్సిపాల్ గారి వద్ద చల్లగా నవ్వి ప్రాధేయ పడింది. మొదటి వ్యక్తిగా నాకు ఇంటర్వ్యూ ఇచ్చినందున నా వెనుక నుండి కనిపెట్టువారు ప్రిన్సిపాల్‌గారిని విమర్శించారు. ఆమె స్పష్టంగా

చెప్పింది. డబ్బు కన్నా జ్ఞానము మంచి ప్రవర్తన అవసరము. నేను నా ఇష్టంతో చేసే పనులు నా కవసరము. మీకు అడ్మిషను కావాలంటే ఓర్పుతో కనిపెట్టాలి. అని తెలిపింది. నేను బాగా చదివి స్కూలుకు పేరు తేగలనన్న నమ్మిక ఆమెకు నా పట్ల కలిగింది. నా దేవుడు నా పట్ల దయ కలుగునట్లు ప్రిన్సిపాల్ గారి హృదయము సిద్ధపరిచారు. నా ఫీజు కూడ ఆమె కట్టగలనని చెప్పి నేను తెచ్చిన 1000 రూపాయలతో సీటు పొందగలిగాను.

**ఇంజనీరింగు కాలేజిలో ప్రవేశము :**

విద్యారంగంలో ప్రతిస్థాయిలో నిలుచుటకు ప్రార్థన చేసి కనిపెట్టెవాడిని 96% మార్కులతో మెకానిక్ ఇంజనీరింగులో సీటుకై ప్రార్థించాను. ఆ సంవత్సరము ఇంటర్వ్యూ లేకుండా రూలు పెట్టుట నా కొరకేనని తలంచాను. నా పరీక్షలు వ్రాయు సమయంలో తగిన భోజనం లేదు. మంచి నీళ్ళు త్రాగి పరీక్ష వ్రాసాను. కాలేజిలో చదువుటకు ఫీజుకు డబ్బు కట్టాలంటే నాన్నకు వచ్చే 3000 రూపాయలు సరిపోవు. తమ్ముడు చదువుకోవాలి, ఇంటిలో భోజనానికి గడవాలి. నేను ఇంజనీరింగు చదివేలా దేవుడే చేస్తాడని సాక్ష్యమివ్వాలని నా ఆశ ఉండేది.

యెహోవా సమస్తమును చూచుకొనును అనే వాక్యమును నమ్మాను. నా తల్లి పని చేసే యజమాని మద్రాసు వెళ్ళడానికి చార్జీలు ఇచ్చారు. అక్కడ ఇంజనీరింగు కాలేజిలో అడ్మిషన్ కౌన్సెలింగు నిమిత్తము కనీసము 5000 రూపాయలు అవసరమై యున్నవి. ఆ రోజు ప్రయాణము చేయు సాయంత్రము నా తల్లి స్నేహితురాలనని చెప్పి నా దగ్గరకు వచ్చి బాబు నీకు డబ్బు అవసరం ఉందా? అని ప్రశ్నించింది. నేను వెంటనే లేదండి అన్నాను. అప్పటికే పూజారుల వంశస్థులమైన మేము క్రీస్తును వెంబడిస్తున్నామని హేళన చేస్తున్నారు. మా పేదరికంలో ఆకలి, మానసిక గాయాలు, అవమానాలు, క్లిష్టపరిస్థితులన్నీ కలబోసి మేము నమ్మిన శక్తి గల దేవునిని అవమానించుట సహించలేక పోయాము. నన్ను చూచిన ఆ ఆంటీ బాబు, గత రెండు రోజులుగా విజయ్ అనే పేరు మూడుసార్లు ఒక స్వరము పలుకుట విన్నాను. అంతే కాదు. "నీదగ్గర డబ్బులన్నీ లెక్కించు" వెంటనే నాకుమారుడితో విజయ్ అనే పేరుగల క్రీస్తును నమ్మినవారు తెలుసా అని అడుగగా, నాకు తెలిసిన విజయ్ బ్రాహ్మణ వంశంలోని వాడు యేసును నమ్మిన పేద విద్యార్థి ఉన్నాడని చెప్పాడు. నా దగ్గర ఉన్న సొమ్మంతా లెక్కించగా 5000 రూపాయలు మాత్రమే ఉన్నవి. అది నీ అవసరతల కొరకు దేవుడే నన్ను నీ దగ్గరకు పంపాడు. అని చెప్పిన మాటలకు చాలా ఆశ్చర్యపడ్డాను.

నేను నమ్మిన దేవునికి నా పట్ల ఎంత ప్రేమ, దయ ఉంది గనుక తన దూతలను పంపి వారిని సిద్ధపరచి అవసరములు తీర్చగలడని స్పష్టంగా తెలుసుకొన్నాను. ఆంటీ ఆసక్తితో నా కొరకు తెచ్చిన సొమ్మును అంగీకరించి మద్రాసు చేరాను. అన్నా విశ్వ విద్యాలయంలో మెకానికల్ ఇంజనీరింగు చాలా ప్రాముఖ్యమైన కోర్సుగా గౌరవముంది. అడ్మిషన్ సమయంలో 28 వేల రూపాయలు చెల్లించాలి. మరొక అద్భుతము కొరకు ప్రార్థించసాగాను. బ్యాంకు ద్వారా విద్యకై లోను పెట్టినవారు 700 మంది ఉన్నారు. బ్యాంకు మేనేజరు గారు నా పేరు

అడ్రసు తీసుకొని అవకాశమున్నపుడు పిలుస్తాను అని తెలిపారు. గతంలో 5000 రూపాయలు ఇచ్చిన ఆంటీ నన్ను పిలచి, నా భర్త నేను భోజనం చేయు వేళలో నీకు సహాయం చేయాలనే తలంపు కలిగింది. మా ఇంట్లో ఇన్సురెన్సుకై దాచిన 14000 రూపాయలు నీవు ప్రస్తుతము వాడుకొని బ్యాంకులోను లభించగానే ఒక నెలలో చెల్లించి నీ అవసరము తీర్చుకో అన్నారు. అదే రోజు బ్యాంకు మేనేజరు స్వయంగా మా ఇల్లు అడ్రసు తెలిసికొని వచ్చారు. దేవుని ప్రేమ ఆ బ్యాంకు మేనేజరు డైరీ గమనించు వేళలో తాకినందున నా పేరు అడ్రాసుకు సహాయం చేయాలనే దృఢ నిశ్చయము కలిగింది గనుక ఇల్లు తెలిసికొని వచ్చారు. ఆ ఇల్లు వెదకుటకు రెండు గంటలు విలువైన సమయాన్ని వినియోగించిన బ్యాంకు మేనెజరు నా వివరాలు మార్కులు తెలిసికొని తప్పక సహాయము చేయగలనని రమ్మని తెలిపారు. నా పేరు హిందువుల పేరుండుట, నా ఇంటిలో దేవుని పటాలు లేనందున ప్రశ్నించారు. క్రీస్తును నమ్మిన హిందువులమనగానే వందనములు బాబు నా పేరు ముత్తు స్వామి, క్రీస్తును నమ్మానని తెలిపారు. నాకు సహాయపడుటకు చాలా ఆనందించారు. నేను ఇంజనీరింగు కోర్సులో మొదటి 5 ర్యాంకులలో ఒకటి పొందగల రెండు వ్యాసాలు ప్రచురించు ప్రతిభతో గుర్తింపు పొందాను. దేవునిని నమ్మిన వారికి దేవుని దీవెన అభిస్తుంది. నేను సొమ్ము చెల్లించుటకు సహాయపడిన బ్యాంకు మేనేజరు గారికి బదిలీ జరుగుట వలన నాకు సహాయపడు వరకు దేవుని హస్తము తోడుందని నమ్మాను.

ప్రభువు హస్తము ఎల్లప్పుడు నాతో ఉన్న భావముతో నా జీవితంలో ప్రార్థన చేస్తూ స్తుతిస్తూ వాక్యధ్యానంలో గడుపుచూ ప్రతిచోట క్రీస్తే రక్షకుడని సాక్ష్యము చెప్పుట దినచర్యగా మారింది. నా సాక్ష్యం విన్న ఓ సోదరికి క్రీస్తు త్యాగము స్వరక్తమిచ్చి మనలను కొన్నారని ప్రేమగల రక్షకుడని తెలిపాను. నా సాక్ష్యం ఆమెను ఆకర్షించగా క్రీస్తును స్వీకరించింది.

**జపాను దర్శించు భాగ్యము అవకాశము లభించింది :**

కొన్ని వేల మంది విద్యార్థులలో 200 మంది ఇంజనీర్లు సమ్మర్ రీసర్చి కోర్సులో నేర్చుకొను కోర్సు కొరకు నన్ను కూడ ఎన్నుకొన్నారు. జర్మనీ అకాడమి వారు నా ఖర్చులు భరించుటకు సమ్మతించారు. ప్రభువు అద్భుతంగా నా చార్జీలు కూడా తిరిగి వచ్చిన తరువాత చెల్లించు అవకాశము ఇచ్చి గౌరవంగా జర్మనీ ఆహ్వానించారు. దేవుడే నా కొరకు గొప్ప అవకాశం కలిగించి నన్ను సంతోషపెట్టారు. హల్లెలూయ.

మొదటి సారి విమాన ప్రయాణము నాకు వింత అనుభూతి కలిగించింది. నా కాలేజిలో సీనియర్ సభ్యుడు నా కొరకు వేచియుండి 5 అంతస్తుల భవనంలో చక్కని గది వసతిగా ఇచ్చారని తెలిపాడు. నన్ను దేవుని ప్రేమతో అందరూ చాలా కనిపెట్టి చూచారు. తిరిగి వచ్చినపుడు విమానంలో గొప్పవారు కూర్చుండు బిజినెస్ సీట్ ఉచితంగా ఇచ్చారు. చిన్న, చిన్న కోరికలు, ఇష్టాలు గుర్తించే దేవుని స్తుతించాను.

**ముగింపు :**

నా విద్యాభ్యాసం ముగించక మునుపే నా కొరకు ఉద్యోగ ఇంటర్వ్యూలు వేచి ఉన్నాయి. నాకు బాధ కలిగించినదేమనగా ఆ రోజులలో ప్రొఫెసర్ నన్ను మానసికంగా మాటలతో అకారణంగా బాధించేవారు. ప్రతి ఇంటర్వ్యూలో విద్యార్హతలు ఎక్కువైనందున నీవు తగవని నిరాకరించారు. చివరకు జర్మనీ కోర్సు నా అప్లికేషన్‌లో తెలుపక అప్లై చేశాను. నా తోటివారంతా నీ అప్లికేషను నిరాకరించారు. నీకీ ఉద్యోగము రాదన్నారు. నా నమ్మకమంతా నేను నమ్మిన నా దేవుడు నా అవసరములు తీర్చును గనుక ప్రార్థించి కనిపెట్టాను. ఆ రాత్రి ఫోను కాల్ వచ్చింది. నేను సెలెక్షను లిస్టులో ఉన్నాను అని తెలిపారు. వెంటనే రమ్మని పిలిచారు. ఆ రీతిగా ఉద్యోగము లభించింది. నాకున్న సొమ్ముతో నా కన్నా పేదవారి అవసరాలు తీర్చేవాడిని. నాప్రభువు, నాజీవితంలో, నామాటలు, చేష్టలు, తలంపులు, క్రియలు, క్రీస్తును పోలి రూపాంతరము చెందుట యేసే నా జీవితాశయము.

చాలాసార్లు ఆశీర్వాదాలన్నీ దేవుని నుండి పొందిన తరువాత దేవునికి తగిన రీతిగా కృతజ్ఞత తెలుపలేనివాడిగా కాలం గడిపేస్తాము. ఆశీర్వాదములనిచ్చిన దేవునిని మరువరాదు.

అందరి జీవితాలలో అత్యుత్తమైన బహుమతి ఏదనగా క్రీస్తు ఉచితముగా అందించిన రక్షణ భాగ్యము ఆయన మనలను ప్రేమించి రక్తము కార్చి ఇచ్చిన రక్షణకై స్తుతిస్తూ నమ్మకమగు సాక్షులుగా జీవించాలని నా ప్రార్థన.

దేవుడు మిమ్ములను ఆశీర్వదించును గాక. ఆమెన్.

# 40. క్రీస్తును ప్రేమించుటలో గొప్ప శాంతిని పొందాను.

**హెప్సీబా, అమెరికా**

**"దు:ఖపడువారు ధన్యులు వారు ఓదార్చబడుదురు" మత్తయి 5:8**



ప్రభువు నామంలో అందరికి వందనములు. నా తల్లిదండ్రులు క్రైస్తవులు, విశ్వాసంలోనున్ననూ నా తల్లి భక్తసింగ్ గారి హెబ్రోను సహవాసమునకు వెళ్ళేవారు. మా బాల్యంలో మా నాన్నగారు పక్షవాతమునకు గురైనందున నా తల్లి ప్రార్థన బాల్యంలో ఓర్పుతో శ్రద్ధగా చేసేది. నా ఇద్దరు అన్నయ్యలను, నన్ను ప్రేమతో పెంచింది. నా తల్లి గొప్ప విశ్వాసీ ప్రార్థనా పరురాలు. ఏనాడు వేదిక ఎక్కి ప్రసంగించలేదు గాని వాక్యానుసారంగా జీవించిన గొప్ప విశ్వాసురాలుగా నేను ఆరాధిస్తాను. ఆమె ఒంటరిగా చేయు ప్రార్థనలను నేను శ్రద్ధగా గమనించి వినాలనే ఆశతో పిల్లిలాగ నడిచి ఆమె ప్రక్క చేరి వినేదాన్ని. ఆమెను బాధించే బాధలన్ని దేవునికి విన్నవించుకొనుచుండగా గ్రహించేదాన్ని దేవునితో పెనుగులాడి జయించిన యాకోబు వలె పట్టుదలతో ప్రార్థించే నిజాయితి నన్ను ముగ్ధురాలిని చేసేది. నిజాయితిగా జీవించే ఆమె జీవిత గమనం నన్ను ఆశ్చర్యపరిచేది.

ఆమె చాలా నిరాడంబరంగా జీవిస్తూ ఆమెకు ఉన్నదానిలోనే ఇతరులకు సహాయం చేసేది. విలువైన సలహాలను ఇచ్చి అందరి ప్రేమకు పాత్రురాలిగా జీవించి మా కుటుంబ గౌరవాన్ని పెంచింది. ఆమె ద్వారా ఎన్నో జీవిత పాఠాలను నేర్చుకొన్నందున నేడు అమెరికాలో సుభిక్షంగా జీవించే ధన్యత పొందగలిగాను. నా తల్లిని బట్టి ఎల్లప్పుడు దేవునికి కృతజ్ఞతలు చెల్లిస్తాను. అమ్మా, మేము ఆర్.టి.సి కాలనీలో చాలా కాలము నివసించాము. మా నాన్న గారి అనారోగ్యము కారణంగా స్వల్ప కాలములోనే మరణించారు. ఇంటి బాధ్యతలు మా ముగ్గురి విద్యాభ్యాసము బరువంతా అమ్మ చూసుకొనేది. అమ్మ ఉద్యోగం చేసేది. మా అమ్మ ఇంటి ఖర్చుల నిర్వహణలో ఎన్నో శ్రమలనెదుర్కొనుట బాగా గమనించేదానిని కనీసం ఇంటి కరెంటు బిల్లు అమ్మకు కొంత సొమ్ము మిగులుతుందని అడ్డదారిలో సహాయపడుటకు దైర్యం చేశాను

మోసకరమైన పద్ధతులు దేవునికి హేయమని అమ్మ నేర్పింది :

1980-85 సంవత్సర కాలములో జరిగిన సంఘటన. ఎలక్రిసిటి సిబ్బంది ప్రతి ఇంటికి వచ్చి రీడింగు చూచి తగిన బిల్లు పంపుట పరిపాటి. ఆ మీటరు రీడింగు చూపిస్తుందని ప్రక్క ఇంటి వారు అడ్డు దారిలో చేయు ప్రయత్నాలన్ని క్షుణ్ణంగా తెలుసుకొన్నాను. మా అన్న సహాయంతో ఆ అమరిక చేసాను. దీని ప్రక్రియ రీడింగు తీసుకొనే సమయంలో రాగి తీగ తొలగించాలి. ఆ పని చేయుటకు మర్చిపోయాము. చివరకు ఎలక్రిసిటి సిబ్బందితో ఒకరు వచ్చి రీడింగు చూచినపుడు రాగి తీగ అమరిక గమనించాడు. మా అమ్మను పిలిచి ప్రశ్నించాడు. అమ్మా మీరు ఈ పని చేయరని నాకు తెలుసు ఎవరు చేశారు. అని అడిగినపుడు చిన్న పిల్లలు చేసిఉంటారని నమ్మాడు. అమ్మ మేము ప్రార్థన చేసుకొనే సమయంలో మమ్ములను సూటిగా ప్రశ్నించింది. అబద్దము చెప్పలేక ఇద్దరము కలిసి చేశామని ఒప్పుకొన్నాము. అమ్మా కరెంటు బిల్లు తగ్గితే నీ ఖర్చులు ఆదా చేయవచ్చునని ఈ పని చేశాము అని చెప్పాము.

అమ్మ ఖర్చుల పట్ల శ్రద్ధ కలిగి ఉండుటలో ప్రేమ దాగి ఉండవచ్చు గాని సంపాదించు పద్దతి మోసకరమైనది. అది దేవుని దృష్టిలో పాపమే కద! ఈ ప్రశ్న దేవుడు నన్ను ప్రశ్నించినచో నేను ఏమి జవాబు చెప్పాలో ఆలోచించావా? అని మెల్లగా నన్ను గద్దించి, దేవునికి భయపడి తప్పులు చేయరాదని సూటిగా నా తప్పును తెలియజేసింది. ఈ రీతిగా బాల్యం నుండి నిజాయితిగా జీవించాలనియు, ప్రతి పనిని దేవుడు పరిశీలిస్తాడని వివేకము నేర్పింది. అంత మంచి అమ్మకు క్యాన్సర్ వ్యాధి వలన క్షీణించిన స్థితిలో మూడు నెలల్లోనే తాను ప్రేమించిన ప్రభువు సన్నిధికి చేరింది. నా 4వ తరగతిలో నాన్న మరణించాడు. మేము ముగ్గురము అనాథలము అయ్యాము. ఆడ పిల్లకు తల్లి అవసరము ఎంతో ఉంటుంది కద! అన్నయ్యలు విద్యానంతరము వివాహితులయ్యారు. నాకప్పటికీ 21 సంవత్సరములు వచ్చాక చాలా ఒంటరిగా బాధపడేదాన్ని అమ్మ తన మరణ పడకలో నాకు విలువైన సలహా ఇచ్చింది. అమ్మా, జీవితం విలువైనది, జాగ్రత్తగా నిజాయితిగా జీవించాలి. దేవునిని నిరంతరము హత్తుకొని, ప్రతి సమస్యలలో కేవలము దేవునిపై ఆధారపడాలి. నీకు మంచి చెడు చెప్పే వారుండరు. ఆయనే నీకు ఆలోచన కర్తగా, కాపరిగా ఉండాలి. నీ అన్నలు నీకొరకు సమయం వెచ్చించలేరు. ఉద్యోగాలలోను, వారి కుటుంబాలతో బిజీ అయిపోతారు. నీవే నీ జీవితాన్ని ధైర్యంగా, స్వతంత్రంగా జీవించుటకు అలవాటు చేసికో సర్వ శక్తిమంతుడు ప్రేమ మయుడగు క్రీస్తు దు:ఖితులను ఓదార్చి నిన్ను విడువక ఎడబాయక ప్రేమిస్తారని నమ్ముకో. నా జీవితంలో ఎవరెవరో ప్రవేశించారు. సమాయానుకూలంగా సీజనల్‌గా సహాయపడి దూరమయ్యేవారు. తరచుగా నిరాశకు గురైపోయే దానిని. ఆ రోజులలో ఉద్యోగంలో చేరాను. ఆర్థికంగా కాస్త సహాయం లభించింది. నా జీవితందు:ఖ భారంతో నడుపుతున్నాని గమనించిన మా ఆఫీసరు క్రైస్తవుడు కాడు. కాని మనసున్న మంచి వ్యక్తి శ్రేయోభిలాషిగా నన్ను పిలిచి మాట్లాడాడు. అమ్మా, నీవు యవ్వంలో ఉన్నావు నీవు చాలా నిరాశతో జీవించుచు ఆనందముగా గడుపవలసిన కాలమును జారవిడచుకుంటున్నావు. నీవు నమ్మిన దేవునిని శ్రద్ధగా సేవించుకో. ఆయనే

నిన్ను రక్షించి నిజమైన ఆనందకరమైన జీవితాన్నిస్తారు. నీకున్న కలలను నిజం చేసుకో. నీవు నీ జీవితాన్ని సుఖమయం చేసుకొంటావో, పాడు చేసుకొంటావో అది నీ చేతులలో ఉంది. నేను నీకు అవసరమగు చేయూతనిచ్చి కాపాడుతాను అని చెప్పారు.

ఆ రోజులలో ఒక అన్నయ్య అమెరికా నుండి వచ్చి అమెరికా సంబంధాన్ని నాకు స్థిరం చేశాడు. నేను అమెరికాలో న్యూయార్కు ప్రాంతానికి వచ్చాను. తల్లి తండ్రిగా దేవుడు నడిపిస్తూ అన్నయ్య సహకారంతో ధైర్యంగా జీవించుట కారంభించాను. క్రొత్తగా చేరిన నాకు చాలా సమస్యలు ఎదుర్కొనవలసి వచ్చింది. నా తల్లి ఉండి ఉంటే నాకు మంచి సలహాలనిచ్చి ఊరటనిచ్చేది కదా! అని చాలా సార్లు దు:ఖ పడేదాన్ని. అమ్మ సలహా పాటించి దేవునిని నమ్మాలని అధికంగా ప్రార్థించుకొనే దానిని. నాకు అండగా నూతనంగా ఒక ఆంటీ పరిచయమయ్యారు. ఆ తరువాత 6 నెలలకు మరొక ఆంటి పరిచయ మయ్యారు. వారి ఆదరణ నన్ను బలపరచి శాంతిని చేకూర్చింది. నాకు ప్రభువు మరొక మంచి బహుమాణంగా గర్భఫలానిచ్చారు. ఎవేవో తినాలని ఆశ ఉండేది. వాటిలో ఒకటి లడ్డు ఇండియాలో తయారు చేసినది తినాలని ఆశించాను. అద్భుతరీతిగా మనసులో ఆలోచలను గ్రహించగలిగిన నా దేవుడు ఆదివారం చర్చి తరువాత భోజన ఫెలోషిప్ సమయంలో ఇండియా లడ్డులు చర్చి సభ్యులలో ఒకరు తెచ్చారు. దేవుడే నాకోసం తయారు చేయించి తెచ్చి పెట్టారని నమ్మాను. వెంటనే దేవుని స్తుతించి ఆశ్చర్యపడుతూ తినేశాను

దేవుడు చూపిన కృపకు కృతజ్ఞతగా దేవుని సేవించాలనే ఆశతో స్థానికంగా ఉన్న మెథడిస్ట్ చర్చివారు నిర్వహించే సండేస్కూల్‌లో బాలబాలికలకు చెప్పు టీచరుగా స్థిరపడ్డాను. ఉదయం 8 గంటల నుండి 9 గంటల వరకు ప్రతి ఆదివారము ఒక తరగతి 9 నుండి 12 వరకు ఇంకొక తరగతి తీసుకొని 12 నుండి 2 వరకు ఊరి చివరగా ఉన్న పేదవారి దగ్గరకు వెళ్ళి వారిని సమకూర్చి పాఠాలు చెప్పెదాన్ని కొంత సొమ్ము ఖర్చు పెట్టి బిస్కట్లు కొన్విడం వల్ల ఆకర్షణతో పిల్లలంతా చేరేవారు. క్రిస్టమస్ సమయంలో కొందరు స్నేహితులతో కలిసి వారికి బహుమతులందించే దాన్ని. 1999లో నా తల్లికి సుపరితులైన కుటుంబములోని వ్యక్తితో నాకు వివాహము అగుట ప్రభువు చిత్తమని నమ్మాను. నా భర్త సహకారంతో నేను ఉద్యోగము చేయకుండనే పిల్లలను పెంచుతూ 6 సంవత్సరాలు గడిపాను. ఆ తరువాత ఉద్యోగ ప్రయత్నాలు చేశాను.

వంట గదికి అంకితమైననాకు బయట ప్రపంచంతో సంబంధాలు లేనందున నా థృక్పథం మారుతుందని నా భర్త అనేవారు. ఎన్ని అప్లికేషన్లు పెట్టిననూ తగిన జాబు రాలేదు. నా భర్త సంపాదన మీద కుటుంబము గడుపుట అమెరికా లో క్లిష్టతరం గనుక తప్పక ఉద్యోగము చేయాలని ఆశించాను. నా స్నేహితులతో నా ఆర్థిక స్థితి గూర్చి సంప్రదించినపుడు సూటిగా కాకపోయినా ఒక్కొక్క జాకెటు కుడితే 25 డాలర్లు వస్తాయని సూచించారు. అది సరదాగా అన్నాను అని చెప్పారు. అది చాలా సిరియస్‌గా తీసుకొని ఆలోచించాను. నాకు మాస్టరు

డిగ్రీ ఉన్ననూ చివరకు జాకెట్లు కుట్టే స్థాయికి చేరానా? అని ఆలోచించాను. ఆ రాత్రంతా చాలా బాధతో ప్రార్థించాను. ప్రభువు నా పట్ల ప్రత్యేక శ్రద్ధ కలిగిన వాడు. ఎల్లప్పుడు తోడుగా నుండి నడిపించు ఆదరణ కర్తగా నా జీవితానికి మంచి మలుపు చూపించారు. ఆ రోజు తరువాత నాకు మొదటిగా నాకు సుపరిచితులైన ఒక సోదరుడు నన్ను చేరి "అమ్మా, నీకొక ఉద్యోగ అవకాశం ఇవ్వనా? నీవు తప్పక చేయగలవు ఇంగ్లీషు నుండి తెలుగునకు తర్జుమా చేయుట, తెలుగు నుండి ఇంగ్లీషుకు మార్చు పని చేయుట అది ప్రయత్నించమని చెప్పి గంటకు జీతము నిర్ణయిస్తామని తెలిపారు. ఫోను నంబరు కూడ ఇచ్చారు. నేను వారిని సంప్రదించగానే కోర్టు కేసులో ఆంధ్రలో గుంటూరుకు చెందిన స్త్రీ సమస్యతో కో ర్టు వారికి విషయము వివరించుటకు ఆమె తెలుగు మాటలు కోర్టు వారికి తెలుపుట, కోర్టు వారికి చెప్పిన ఇంగ్లిషు మాటలు ఆమెకు తెలియజేయు పని అప్పగించారు. నేను ఆ పని చేయుటకు ఆరంభించిన కాలంలో ముందుగా కాస్త భయంతో నోరు పెగలలేదు. ప్రార్థించుకొని ధైర్యంగా నా పని ముగించగలిగాను ఆ కోర్టు కేసుకు సంబంధించిన అధినేతలంతా నన్ను చాలా ప్రశంసించారు.

"అమ్మా, ఈ పనిని ఇంత సమర్థవంతంగా నీవు మాత్రమే చేయగలిగావు గతంలో 6 మంది ప్రయత్నించి విఫలమయ్యారు. అని తెలిపి చర్చి వారు లాయర్లు పొగిడారు. నన్ను ఈ రకమైన ఉద్యోగంలో స్థిరపరుస్తూ గంటకు 100 డాలర్ల జీతము నిర్ణయించారు. వరుసగా మూడు రోజులు చేసిన పనికి 600 డాలర్లు లబించగా దేవుని దృష్టిలో నా స్థితి గతిని మార్చిన ప్రభుని ప్రణాళికను బట్టి మనసారా దేవుని ఎంతగానో స్తుతించాను. నాతో ఉన్న సమర్థతను వెలికి తీసి సంతోషపెట్టారు. ఆ తరువాత సమీపంగా ఉన్న ఆసుపత్రిలో రాత్రి డ్యూటి చేయవలసి వచ్చింది. ఈ రీతిగా 3 సంవత్సరములు పని చేశాను. ఎక్కడ నిలుస్తామో అక్కడనే పుష్పించి ఫలించాలన్న మాటను సార్థకము చేసుకొన్నాను. నేను పని చేస్తున్న సంస్థలోనే మేనెజరుగా సూపర్ వైజరు స్థాయికి ఎదిగి ఉద్యోగము కొనసాగించుచున్నాను.

గతంలో అమెరికా జీవనంలో గర్భముతో ఉండగా తోడులేని రోజులలో తల్లి అవసరం ఉన్న సమయంలో సిజెరియన్ ఆపరేషన్ జరుగుట రెండు రోజులు నొప్పులు బాదతో దేవునిని ఆశ్రయించుట నా ప్రతి అవసరంలో నా తల్లి చెప్పిన మాటల ఆధారంగా నా అవసరములు తీర్చె దేవునిని ఆశ్రయించాను. అమెరికాలో 9 సంవత్సరాల జీవితంలో ఉద్యోగం లేనపుడు రకరకాల వేదనలతో దేవుడే ఆదుకొని నేడు ఉన్నత స్థానంలో ఉంచారు. నేడు నేను కొనసాగిస్తున్న సూపరువైజరు పోస్టులో అతిశ్రద్ధగా పని చేస్తూ నమ్మకముగా చేయు వ్యక్తిగా పేరు పొంది ఆ స్థానం నిలబెట్టుకొన్నాను. తెల్లవారి మధ్య పని చేయుచూ సమర్థతో చేయుట కొందరి అసూయకు కారణమయ్యేది నామకార్థ క్రైస్తవులు ఉద్యోగ స్థలంలో నా ప్రవర్తనను గమనించి నీవు నిజంగా మంచి ప్రవర్తన కలిగిన క్రైస్తవురాలివి అని అభినందించేవారు. నిన్ను ఏ స్థలంలో అయినా నమ్మవచ్చు అని చెప్పేవారు. ఒకసారి నా జీవితంలో జరిగిన

అద్భుతం వివరించుటకు ఇష్టపడుతున్నాను.

దేవుడు నాపై శ్రద్ధ వహిస్తున్నాడు అనుటకు మంచి నిదర్శనము. నేను కుటుంబముతో వెళ్ళు తెలుగు చర్చిలో వేడుక సమయంలో కెమెరా, నా నగలు కొన్ని బ్యాగులో ఉంచిన చర్చిలో ఫెలోషిప్ డిన్నరు తరువాత ప్రక్కగా ఉన్న గదిలో ఒక మూలన పెట్టాను. ఇంటికి వచ్చుటలో త్వరపడి బ్యాగును మర్చిపోయాను. ఇంటిలో లేదు ఎక్కడ ఉంచాను అని 2, 3 వారముల తరువాత జ్ఞాపకము చేసుకొన్నాను. నాకు ఆ చర్చిలో ఒకరి వల్ల బేదాభిప్రాయము కలిగి చర్చికి వెళ్ళలేదు. కనీసము బ్యాగు తెచ్చుకోవాలని తిరిగి ఆ చర్చికి వెళ్లాను. నాలో బలహీనతలన్ని ప్రభువు చూపించారు. చర్చికి వెళ్ళకపోవుట మంచిది కాదు. క్రమముగా చర్చికి వెళ్ళాలని, ఎవరిపై కోపం పెట్టుకోరాదనియు నేర్చుకొన్నాను. దేవునిని క్షమాపణ అడిగాను. నేను తిరిగి చర్చికి వెళ్ళి ఆ గదిలో ఉన్న బ్యాగును గుర్తించి చాలా ఆశ్యర్యపడ్డాను. ఎందుకంటే ఆ రూముకు తాళం లేదు ఎప్పుడు తెరచి ఉంటుంది అందరు ఆ ప్రాంతంలో తిరుగుతూ ఉండగా ఎవరికి దొరకకుండా భద్రముగా నాకు ప్రభువు ఆ బ్యాగును అప్పగించారని నమ్మి హృదయపూర్వకంగా స్తుతించాను. వస్తువులు లెక్క చూడగా ఏమియు పోలేదు. దావీదు సమస్తము సంపాదించుకొన్న రీతిగా నా వస్తువులన్ని లభించాయి. దేవునికే స్తుతులు.

దేవుడు గతం నుండి నేటి వరకు ప్రతి క్షణం కంటికి రెప్పవలె కాపాడుతూ నిత్యము నడిపించుచున్న నా రక్షకుని ఏరీతిగా స్తుతించగలను. నా రక్షణ పాత్రను చేబూని నిత్యము స్తుతించుచునే ఉన్నాను. కీర్తన 115

ఎన్నిక లేని నన్ను తల్లిదండ్రులకు దూరమై నిరాశతో కృంగిన నాకు దేవుడు ప్రతి సమయంలో నా కవసరమగు వ్యక్తులను నా జీవితంలో నిలిపి నా జీవితాన్ని అత్యంత సమసర్థవంతంగా తీర్చిదిద్దే ధన్యత ఇచ్చారు.

**ఎందుకో నన్నింతగా నీవు ప్రేమించితివో దేవా,**
**అందుకో నా దీన స్తుతి పాత్ర హల్లెలూయా యేసయ్యా**
**అని నిత్యము కీర్తించుచున్నాను.**
దేవుని దయ కృప నిత్యము మనకందరికి తోడై యుండును గాక! ఆమెన్

# 41. క్రీస్తును నమ్మిన వారి జీవితం ద్వారా క్రీస్తును కనుగొన్నాను.

పరంజ్యోతి, ఏలూరు

"దేవుడను నేనే మరి ఏదేవుడును లేడు. నేను దేవుడను నన్ను పోలిన వాడెవుడును లేడు" యెషయా 46:9




ప్రభువు నామంలో మీకు శుభములు!

క్రీస్తే సర్వాధికారి సృష్టికర్తయగు నా ప్రభువు నామమునకే మహిమ కలుగును గాక, నా పేరు పరంజ్యోతి కాని జ్యోతి అని పిలుస్తారు. మా మరదలు అరుణ జ్యోతి తన పిజి చదువు పూర్తి చేయుటకు ఏలురులో మా ఇంట్లో ఉండాలని వచ్చింది. నేను హిందూ కుటింబీకురాలిగా పూజలు చేస్తూ అన్ని ఆచారాలను పాటించేదాన్ని మా అరుణ కూడ గతంలో పూజ చేసినను క్రీస్తును నమ్మిన తరువాత క్రీస్తే తన జీవిత సర్వస్వముగా భావించి బైబిలు చదువుట, ప్రార్థించుట తోటి విశ్వాసులలో క్రైస్తవ ఆరాధనలలో లీనమయ్యేది. ఎల్లప్పుడూ ఆనందంగా ఉండేది. అరుణ గాని తన నమ్మిన క్రైస్తవుల స్నేహితులు గాని నేను పూజ చేసిన వస్తువులు తినేది కాదు. నాకు చాలా కోపము వచ్చేది. మీ ఫలహారాలు తినరని చాలా చిరాగ్గా కోపపడేదాన్ని మా దేవునికి అది ఇష్టము లేదని తెలిపింది. అంతేకాదు నా బంధువులెవరు క్రీస్తును తెలుసుకోలేకపోతున్నారని అరుణ చాలా బాధపడేది.

అమె నమ్మకము, ఆమె స్థిరమైన భక్తి చాలా ఆశ్చర్యం కలిగించేది. ఒంటరిగా ఉన్నప్పుడు అరుణ జీవితంలో చాలా నిబ్బరంగా ప్రశాంతంగా ఆనందంగా క్రైస్తవ విశ్వాసంలో ధైర్యంగా తాను నమ్మిన దేవుని గురించి చెప్పుచున్నపుడు ఎందుకు నేను పూజించిన దేవుళ్ళ గురించి చెప్పలేక పోతున్నాని బాధపడేదాన్ని. నమ్మకముగా చెప్పగలిగినపుడే ఆ దేవుడు శక్తిమంతుడు అని గ్రహించాను. ఆ ఆలోచన వచ్చిన తరువాత నిజమైన దేవుడెవరో తెలుసుకోవాలన్న ఆశ నాలో కలిగింది.

ఎవరు సత్యమైన దేవుడని గ్రహించినపుడే పూజలు చేస్తానని రెండు నెలలుగా పూజు అన్ని మాని వేసాను. పూజ గది తీసిన రోజు అకస్మత్తుగా సిలువను చూచాను. వెంటనే అంతరాత్మలో నాలో నాకే ప్రభోదము కలిగింది.

నిజ దేవుడెవరో తెలిస్తే ఆయనను పూజిస్తానని తలంచావు కదా అని గురుత్తు చేసింది. వెంటనే విగ్రహాలన్ని ఒక మూలన పడవేసాను. నాకున్న ఆరు గదులలో ఏడు అడుగుల ఎత్తు గల విగ్రహాలు ఉండేది. రాత్రి సమయంలో అవన్ని నన్ను వోంబడిస్తున్న భావన కలిగి అవి తీయుట పొరపాటా, అని తలంచాను. అవి దయ్యాల రూపంలో ఉగ్ర రూపంలోనున్నట్లుగా గమనించాను. బైబిలు గ్రంథమును తలగడ క్రింద పెట్టుకొని నిద్రించితే బాగుంటుందని ఒకసారి అరుణ పిల్లలతో చెప్పుట విన్నందున వెంటనే బైబిలు తల క్రింద ఉంచుకొన్నాను ఆ రాత్రి మరలా దర్శనములో బైబిలు రెఫరెన్సులు స్వరం వినిపించగా నాక బైబిలు జ్ఞానం తెలియనందున ఏమి అర్ధము కాలేదు. అరుణ తను చదువు ధ్యాసలోను, ప్రైవేలు క్రమంగా నేర్పించు స్థలాలకు వెళ్ళుట, క్రీస్తును నమ్మిన అహల్యా ఆంటీతో ప్రార్థన సహవాసానికి వెళు ళ్ళటలో చాలా బిజీగా ఉండేది. నా అనుభవాలను చెప్పాలని ఆవించిచిననూ వెంటనే తెలుపలేకపోయాను. ఆ రోజు ఉదయాన్నే ఏడు గంటలకు టిపిన్ చేసి అరుణకు ఇచ్చి కాలేజికి పంపాను. స్నానం చేసి ప్రార్థన చేయాలని కుర్చున్నాను. నాకు ఎలా ప్రార్థన చేయాలో తెలియలేదు. ఆ సాయంత్రము అరుణ రాక కోసం కనిపెట్టసాగాను. అరుణ ఇల్లు చేరిన తరువాత కబుర్లు చెప్పుకొనే సమయంలో ఆ రోజు జరిగిన సంఘటనలన్ని వివరించింది. ఆమె అహల్యా అంటీ ఇంటికి వెళ్ళాలి అన్నది. ఆ రోజు అహల్య ఆంటీకి రాత్రి కలిఇన దర్శన వివరాలు చెప్పింది. ఆమె ఒక ఇల్లు చూచిందంట. ఆ ఇంటిపై గొప్ప వెలుగు ప్రసరించుట గమనించిందట వాక్యము కూడ తెలిసిందట. ప్రభువు వాక్యంలో చెప్పినట్లుగా

నేను వెదకని వారికి దొరికితిని, అనియు దేవుని వెదకువారు కలరేమో అని దేవుడు శ్రద్ధగా వెదకుచున్నాడని సత్యము గూర్చి చెప్పింది. ఆమెకు విశ్వాస జీవితంలో చాలా అనుభవం ఉన్ననూ దర్శనం పొందిన అనుభవం ప్రప్రథమము అని ధైర్యంతో ఆనందంగా వివరించిందట. ఎవరో నూతన వ్యక్తులను దేవుడు వెలుగుగా దర్శించాలని చూస్తురని కూడ అహల్యా గారు చెప్పారు. వెంటనే నేను ఈ విషయము విని ఆ గొప్ప భాగ్యము పొందిన నూతన విశ్వాసీని అదృష్టవంతురాలిని నేనేనమ్మా అని తెలిపాను. అరుణ అవాక్కయింది. ఆశ్చర్యంతో ఆనందించింది. అరుణతో వెంటనే ప్రార్థన చేయించుకున్నాను. ప్రార్థించు పద్ధతి నేర్చుకొన్నాను. వెంటనే నా విశ్వాసాన్ని అభివృద్ధి చేయుటకు అనేక దర్శనాల ద్వారా ప్రభువు సందేశాలు హెచ్చరికలు చేసే వారు. అరుణ వలె నేను కూడ ప్రభువుతో ఆనందించుట నేర్చుకోగలిగాను. నా ముగ్గురు బిడ్డలను ప్రభువు ప్రేమలో పెంచుటకు సండేస్కూలులో ఆధ్యాత్మిక జ్ఞానం పొందుటకు అరుణ చాలా సహాయపడింది. నాకు ముగ్గురు కుమారులు. నా పెద్ద కుమారుడు క్రీస్తును రక్షకునిగా స్వీకరించి నీటి బాప్తిస్మము తీసుకొన్నాడు. నేను కూడ బాప్తిస్మము పొంది దేవునిలో ఆనందిస్తున్నాను. నా భర్త మందిరానికి వెళ్ళుటకు సమ్మతించేవారు కాదు. 7 సంవత్సరాలు మందిరానుభవం పొందలేదు. ఒంటరిగానే ప్రారింథంచుకొనేదానిని మన్నా మందిరములో పాస్టరుగారైన జ్యోతిరాజు నాన్న గారు నిర్వహించు రాజారావు గారిచర్చికి

వెళ్ళుచు ఆత్మీయంగా బలంపొందాను. ఆ పాస్టరుగారు ఇంటికి వస్తే నా భర్త చాలా విసుగు చెంది తరిమివేసేవారు. కనీసము ఒక పూరి గుడిసెలో ప్రార్థించుకోవాలని చాలా ఆశించాను కొద్ది మంది విశ్వాసులు కలిసి ప్రార్థించాము. నా పేర చిన్న స్థలముండగా నా కుమారుడు సహకరించి నాన్న అమ్మ స్థలము కిష్టము వచ్చిన రీతిగా దేవునికి వాడుకోనీయమని ప్రాధేయపడగా సమ్మతించారు అక్కడ బావి కూడా ఉంది. కుదరన్నారు. ఆ తరువాత రోడ్డు ప్రక్క స్థలము నిర్ణయించాము. పాస్టరుగారు ఆయన పేరున ఆ స్థలము చర్చి కావాలని అడిగారు. పాస్టరుగారి పేరున వ్రాయుటకు కొందరు సమ్మతించలేదు. ఉపవాస ప్రార్థనలు అవసరమని పాస్టరుగారు చెప్పారు.

1 సంవత్సరము 6 నెలలు ఒక పూట భోజనముతో కనిపెట్టి ఆర్థికంగా చాలా నలిగిపోయాను. తెలిసిన వారి వద్ద చందాలు ప్రోగు చేసాను. పూజలు చేస్తానన్న వ్యక్తులతో చర్చి కట్టించుటకు ప్రభువు దయ చూపారు. చివరకు తాఇయాకుల మందిరము కోరితే నా మనస్సులో నా ఇంటి కన్నా మందిరము ఉత్తమమైనదిగా ఉండాలని కన్నీటితో ప్రార్థన చేశాను. చివరకు స్లాబు పడు ధన్యతను ఇచ్చి ప్రభువు దీవించారు. ఆ బుధవారం కూడిక తరువాత ఆదివారము ఆరాధన ఆరంభమైనది. ప్రార్థనా మందిరములో రోజు 6 లేదా 7 మంది ప్రార్థనలు చేసికినగలుగుచున్నారు. కొందరు మానక కూడుకొనుచు బైబిలులో ఒక అధ్యాయం చదువుట, పాట పాడి కీర్తించుట ప్రార్థించుట ఇట్టి క్రమములో కొనసాగుటను బట్టి నా హృదయము ఆనందముతో దేవుని ఘనపర్చి స్తుతిస్తున్నాను. ఆ రోజుల్లో నా భర్తకు నడుము నొప్పి ఆరంభమైంది. ఆపరేషన్ అవసరమన్నారు. ప్రభువు కొన్ని వాక్యాలు తెలిపి ఆదరించారు.

నా భర్తకు కాళ్ళు చేతులు పని చేసేవి కావు. యేసు రక్తము అని తెలిపి మందులు ఇచ్చే దాన్ని ఒకరోజు చర్చికి వెళ్ళిన సంధర్భములో సైతాను నాలో నిరుత్సాహేము కలిగించి, నీ భర్తకు పరిచర్య చేయలేవేమో అనే తలంపు కలిగించాడు. మా ఇంటికి ఫిజియోధెరపి చేయు డాక్టరు చికిత్స చేసి వెళ్ళగానే అకస్మాత్తుగా నా భర్త మరణించాడు. నేను అనాలోచనగా మాట్లాడరాదని గ్రహించి పశ్చాత్తాపపడ్డాను. చాలా దు:ఖపడ్డాను. ప్రభువే అద్భుతంగా నన్ను ఆయన ప్రేమతో నిలువబెట్టి ప్రార్థనలో కొనసాగించారు. నాకు చాలా అప్పులున్నాయి. నా జీవితంలో అప4ల బాధ వలన క్రీస్తు నామానికి అవమానము కలుగరాదని ప్రార్థించాను. మొదటి శనివారము మా బంధువులు ప్రార్థన పెట్టించారు. రెండవ శనివారము మా ఇంట్లో ప్రార్థనా కూటము జరిగించాను. ఆ రాత్రి పాస్టరుగారికి దర్శనము కలిగిందట నేను పెద్ద గోతిలో పడిపోయి మెల్లగా పైకి లేచినట్లు ప్రభువు చూపించారని తెల్పారు.

ప్రభువు చిత్తములో నేను అప్పులన్నీ తీర్చుకొని పైకి లేవగలననే నిరీక్షణ కలిగించేవారు. వెను వెంటనే మా పొలమునకు బేరము చేయదలిచాను. మా బిడ్డలు బాబాయితో సంప్రదించాలన్నారు. ఆయన వెంటనే సమ్మతించారు. పొలము అమ్మిన వెంటనే అప్పులన్నీ అద్భుతంగా తోడుగా నీడగా ఉన్న నా ప్రభువును ప్రార్థించాను.

“ఒంటరి జీవితంలో నీ కొరకు బ్రతికే ధన్యతనీయండి. లేదా నీ సన్నిధిలో జీవించు కృపనీయండి అని ప్రార్థించాను. నేను ముఖ్యమైన అప్పులు తీర్చినను కొన్ని అప్పులు మిగిలిననూ ఎవరిని సహాయం కొరదలచలేదు గానీ ప్రార్థించాను మా బంధువులలో ఒకామె అమెరికాలో నివాసము చేస్తుంది. ప్రభువు ఆమెను ప్రేరేపించగా స్వయంగా ఫోను చేసి నీవు భర్తను కోల్పోయి ఇబ్బందిలో ఉన్నట్లు గమనించాను. నీకు అవసరాలుంటాయి. ఈ డబ్బు తీర్చనవసరము లేదు. ఎంత కావాలి అని అడిగింది. ఒక లో రుపాయలు చాలు అన్నాను. వెంటనే సొమ్ము జమ చేసింది. దేవుడు తన ఐశ్వర్యము చొప్పున మహిమలో ప్రతి అవసరము తీర్చువాడనియు, ఆయన రాజ్యమును, నీతిని వెదకినచో సమస్తము సమృద్ధిగా దయచేయునని అనుభవం ద్వారా తెలిసికున్నాను. దేవునిని ప్రేమించిన గర్వంతో విమర్శించిన నన్ను అరుణ ప్రార్థనలు ఆమె సాక్షి జీవితం ద్వారా నన్ను రక్షించారు. మీరు లోకానికి పత్రికల వంటి వారనియు, మీ సత్క్రియలు పరలోకంలో దేవుని మహిమ పరచునట్లు వారి యెదుట వెలుగును ప్రకాశింపచేయు జీవితము అరుణ వలె విశ్వాసీకి చాలా అవసరమని గ్రహించాను. నిత్యము నిలువెత్తు విగ్రహాలను పూజించిన నన్ను ప్రభువు దర్శనాల ద్వారా, వాక్యం ద్వారా ప్రభువును నమ్మిన బిడ్డల ద్వారా రక్షించి హెచ్చరించి ప్రేమించి పోషిస్తున్నారు. కీర్తనలు 121 నాకు అతి ప్రియమైనది.

అది ఆపదలలో కొండల తట్టు కన్నులెత్తుచున్నాను అనే వాక్యం ధైర్యమిచ్చింది. ఈ సంవత్సరములో 33వ కీర్తనను వాగ్దానముగా ఇచ్చారు.

పురుగు వంటి నన్ను, ఎన్నికలేని నన్ను తన బిడ్డగా ఎన్నుకొని చిన్న మందిరములో నిత్యారాధనలను జరిగించు ధన్యత ఇచ్చారు. నా గ్రామమంతా రక్షించబడాలనే ఆకాంక్ష. అరుణ వంటి విశ్వాసులు మరింత ఉజ్జీవంతో ప్రతిచోట సాక్షిగా జీవించాలని నా నిరంతర ప్రార్థన. నా బిడ్డలంతా క్రీస్తును ప్రేమించి ఆయన మహిమార్థం జీవించాలనే నా ఆశ.

ప్రియ చదువరీ, నాకంత విద్య లేనప్పటికీ ఉన్న కొద్ది జ్ఞానముతో కొందరి ఆత్మల రక్షణకై నన్ను ఉపయోగించుకొన్నారు. నా ఆరోగ్యము సరిగా ఉండి బ్రతికినంతా కాలము క్రీస్తుకు గొప్ప సాక్షిగా ఉండుటకు ప్రార్థించండి.

మీరంతా ప్రభువులో ఆనందించాలనీ నా ప్రార్థన. ఆమెన్.

# 42. క్రీస్తు ప్రేమను, క్రీస్తును ప్రేమించే విశ్వాసుల ప్రేమను కనుగొన్నాను.

రాంబాబు, గన్నవరం

"నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్యకుమారుడు వచ్చెనని అతనితో చెప్పెను" లూకా 19:10



ప్రభువు నామంలో మీకు వందనములు!

నా పేరు రాంబాబు క్రీస్తును ప్రేమించి నమ్మకంగా దేవునిని వెంబడించిన విశ్వాసీ అరుణ గారి ప్రేమ వల్ల నిజ దేవునిని గూర్చి తెలిసికొనగలిగాను. నశించిన జీవితానుల వెదకి రక్షించే రక్షకుడు ప్రేమగల క్రీస్తేనని అనుభవ పూర్వకముగా తెలిసికోగలిగాను. కేవలము గొప్ప భాగ్యమైన రక్షణను ఉచితముగా సిలువలో కార్చిన రక్త ధారల ప్రభావమును బట్టి నేను దేవునిని సదా స్తుతిస్తున్నాను. ఎంతో గొప్ప రక్షణనిచ్చి లోకానికి హిందువులకు వింతైన జనముగా నన్ను చేసిన క్రీస్తుకే మహిమ కలుగునుగాక. నా సాక్ష్యమును క్లుప్తముగా వివరించుటకు ధన్యత ఇచ్చిన జయశీల గారికి వందనాలు. మొదటిగా దేవుని కృపకై కృతజ్ఞత చెల్లిస్తున్నాను. ఈ సాక్ష్యము దీవెనకరంగా దేవుడు మార్చాలని నా దీన ప్రార్థన.

పరిచయము :-

పూజలు చేయు హిందువుల గృహములో జన్మించాను. నలుగురు తోబుట్టువులతో ప్రేమగా జీవించాము. అక్క, నేను, తమ్ముడు, చెల్లి మేము వ్యవసాయము చేయు కుటుంబములో జన్మించాము. విగ్రహారాధన చాలా ప్రియమైనదిగా ఉండగా నాగేంద్ర స్వామి దగ్గర పుట్టలు గుట్టలు దర్శించేవారము. పైడమ్మ తల్లి దగ్గర అన్న ప్రాసన చూస్తూ తల వెంట్రుకలు బహుమతిగా ఇచ్చేవారము. అరుణగారు కృష్ణారావుగారు మాకు పరిచయస్థులు నా ద్వారా పొలం పనులు చేయిస్తూ నన్ను విద్యావంతుడిని చేయాలని వారెంతో శ్రద్ధ వహించేవారు. అరుణగారు నన్ను స్వంత తల్లివలె చూచారు. ఆమె నమ్మిన క్రీస్తు మందిరానికి నన్ను కూడ తీసుకొని వెళ్ళుచూ ఉండేది. నేను తోడుగా వెళ్ళి ఆమెతో పాటు ఆరాధనలో పాల్గొనేవాడిని కాని ఏ మాత్రము నమ్మకము, ఆసక్తిగాని లేదు. నేను పదవ తరగతి ఉత్తీర్ణుడయిన తరువాత ఐ.ఐ.టి లో చేరాను. అది డిప్లొమా కోర్సు గనుక శ్రద్ధగా చదువుకుంటునే తోటి విద్యార్థుల ప్రలోభాలకు పడిపోయాను. లోకాశలు స్థిరమని, మనస్సాక్షిని కోల్పోయాను. వ్యర్థమైన షికార్లు చేస్తూ కాలయాపన చేసేవాడిని. స్నేహితులతో సినిమాలు ఎక్కువయ్యాయి. ఇతరులతో వ్యర్థంగా

మాట్లాడేవాడిని కాదు. చెడు తలంపులతో నా మనస్సంతా నిండిపోయేది. ఒక రోజు రాత్రి చాలా ఆలస్యంగా నిద్రపోయాను. గాఢ నిద్రలో ఉండగా అరుణగారు నమ్మిన క్రీస్తు దర్శనము నాకు కలిగింది. ఆకాశము లోనుండి చేతి నీడను చూచాను. రెండు చేతులు చాచి ప్రేమతో నన్ను ఆహ్వానిస్తున్న చేతులను చూచాను. క్రిందికి చూడగానే అందరు రొమ్ము కొట్టుకొనుచు పరుగిడుచున్న దృశ్యము కనిపించింది. వారంతా నిత్య నరకములో ప్రవేశిస్తున్నామని బిగ్గరగా ఏడ్చుట చూచాను. నా పాపాలన్ని జ్ఞాపకం రాగా నేను కూడ నరకములోనికి వెళ్తానేమోనని చాలా ఏడుస్తూ ఉండగా ఆకస్మత్తుగా పాస్టరుగారు కనిపించారు.

ఆయన చెయి పట్టుకొని అయ్యా, నరకము వెళ్ళకుండా ఉండాలంటే నేను ఏమి చేయాలి పరలోకం వెళ్ళుటకు ఏమి చేయాలి? అని పాస్టరు గారిని అడిగాను. పాస్టరుగారు చాలా ఓర్పుతో సువార్త చెప్పి, క్రీస్తు సిలువలో కార్చిన రక్తము ద్వారా ఉచిత రక్షణ పొంది నీటి బాప్తిస్మము తీసుకోవాలి. పరిశుద్ధాత్మ నీకు బోధించి సర్వసత్యములోనికి నడిపిస్తారు. ఈ రీతిగా బాప్తిస్మము తీసుకున్నాను. అదంతా కలలో చూడగలిగాను. రక్షణానుభవం కావాలని భారంతో ప్రార్థన చేశాను. నాకు దగ్గరగా ఉన్న కాలువలో బాప్తిస్మము తీసుకొనుటకు సిద్ధపడ్డాను. నేను దేవుని రాజ్యానికి వారసుడను కావాలని ప్రార్థించాను కానీ పశ్చాత్తాప ప్రార్థన ద్వారా గొప్ప నెమ్మది, సంతోషము లభించగా సైతాను నాకు నిరుత్సాహము కలిగించాలని బాప్తిస్మము తీసుకోవద్దు అని భ్రమ పరచింది. నేను యేసు రక్తము జయం అంటు పదే పదే పలికి సైతాను ఆలోచనలను దూరం చేశాను. నేను ఇష్టతలో పాస్టరుగారి సమక్షంలో కాలువ దగ్గరకు వెళ్ళి బాప్తిస్మము తీసుకొన్నాను. ఈ అనుభవాలన్ని దర్శనములో పూర్తిగా చూడగలిగాను. ఆ తరువాత ప్రార్థన చేయాలో నాకు రాని సమయంలో నా చెల్లి నా కంటె ముందుగా క్రీస్తును నమ్ముటను బట్టి ప్రార్థన చేయు వివరాలు తెలిపింది. నేను పొందిన ధర్మములను బట్టి నేను చాలా భయపడ్డాను. రాత్రి నిద్రపోకుండా క్రీస్తు నామంలో ప్రార్థించుట నా చెల్లి, కుటంబంలో వారు చూచి చాలా ఆశ్చర్యపడ్డారు. రెండవసారి కూడ అదే దర్శనము చూచిన తరువాత అరుణ గారితో వివరంగా చెప్పాను. ఆమె చాలా సంతోషించి ప్రభువు నన్ను రక్షించి తన బిడ్డగా మార్చుకొని నీ ద్వారా సేవ చేయిస్తారని తెలుస్తున్నది గనుక నీవు గతంలో వలె పాపంలో పడిపోవద్దు. దేవుని ఆశ్రయించు, బైబిలు చదువుటకు ఆశ కలిగింది. ప్రభువు వాక్యము ద్వారా మాట్లాడేవారు. క్రొత్త అనుభవం ఆనందం కలిగించింది.

“ఏలయనగా దేవుడు తాను పంపినవానికి కొలత లేకుండా ఆత్మ అనుగ్రహించును గనుక ఆయన దేవుని మాటలే పలుకును. కుమారుని విశ్వసించు వాడే నిత్య జీవము గలవాడు” యోహాను 2:34

లోకాశలతో జీవితము గడుపుట వ్యర్థమని తెల్పారు. శరీరాశ, నేత్రాశ లోకమునకు చెందినవి. వాటిపై సైతానుకు జయమున్నది గనుక రోజు సర్వాంగ కవచాన్ని ధరించి సైతానును ఎదురించాని వాక్యం ద్వారా తెలిసికోగలిగాను. యవ్వన కాలములో కాడిమోయుట శ్రేష్టమైన అనుభవం అని గ్రహించాను. యేసు నన్ను ఎన్నుకొన్నాడని ఇతరుల ప్రోత్సాహం

హెచ్చరికల ద్వారా నన్ను సర్వసత్యంలోకి నడిపిస్తున్నారని రూఢిగా నమ్మాను. యవ్వనములో శోధనలు ఎక్కువగా వస్తాయి. జాగరుకతతో వాటిపై విజయం పొందాలని దృఢంగా నిర్ణచించుకొన్నాను. విజయవాడలో చిన్న ఇల్లు అద్దెకు తీసుకొన్నాను. వివాహ సమయం వచ్చింది. మంచి విశ్వాసీ నాకు భార్యగా రావాలని ప్రార్థించాను. ప్రభువు నా ప్రార్థనలకు జవాబుగా దైవసేవకుని కుమార్తెను వివామమాడు కృపను ఇచ్చారు. చిన్న పల్లెటూరులో నా సేవను ఆరంభించాను. అవిడిటెక్కల గ్రామములను ప్రభువే చూపించారు. కాని నేను ఏదైనా పోషణ కొరకు పని చేయుటకు ఆరభించాను. ప్రభువు నన్ను వెంటాడి ఆత్మల జాలరిగా ఉండాలని దర్శనముద్వారా మాట్లాడారు. నన్ను ఆకాశములో మూడు స్టేజీల ద్వారా మూడవ ఆకాశంలో మూడు ప్రాంతాల గుండా తీసుకొని పోగా నా ఆత్మతో ప్రతి అనుభవాన్ని చూడగలిగాను. నాకు నీదగ్గర ప్రవాంతత లభిస్తుంది ప్రభు నీతోనే ఉంటానని చెప్పాను. నీ సమయమింకా రాలేదు పరలోకం చేరక ముందు నీ సాక్ష్యం భూలోకములో కాపాడుకో నా పిలుపుకు తగిన విధంగా యధార్థంగా జీవించు అని హెచ్చరించారు. నా ఆత్మ తిరిగి నాలోనికి వచ్చింది. నేను కలవరించుట అపస్మారక స్థితికి చేరుట చూచి నా స్వకీయులంతా నా చుట్టు చేరి ఏడుస్తూ కనిపించారు. వారందరికీ నా పరలోక దర్ధనము గురించి వివరించాను. నాకయితే చాలీ చాలని జీతంతో సేవలో తిరుగుటకు చాలా కష్టంగా ఉండేది. మా మామగారి సేవకు సహాయపడేవాడిని. ఆయన వృద్ధాప్యం వలన బలహీన స్థితికి చేరగా సహకారిగా ఉండ దలిచాను. నేను ధనాశ లేని వానిగా, మోసమనేది తెలియనివానిగా ప్రభువును ఘనపర్చుచూ సేవ చేయసాగాను. నేను సేవకై పరిసర గ్రామాలు దర్శించేవాడిని తిరువూరు సమీపంలో చిన్న గ్రామాలలో ప్రార్థనా కూటలు సిద్ధపరచి అనేకులకు సువార్త బోధించి వారి అవసరాలలో, శ్రమలలో ప్రార్థిస్తూ నా కాలము గడుపుచున్నాను. నా సంఘస్థులలో ఒక కుటింబీకులు వారి బాబు బాగా ఏడుస్తున్నాడు గనుక ప్రార్థించమని తెలిపారు. ఆ చిన్నబాబు చేతికి, మేడలో కట్టబడిన తాయిత్తులను చూచి, వాటిని తీసివేయాలని చెప్పాను. అవి సైతాను పని అన్నాను.

యేసు నామమంలో యేసు రక్తమే జయము స్తుతి స్తోత్రములు అని ఆరాధించి, కొబ్బరి నూనె తిసుకొని క్రీస్తు రక్తముగా మార్చాలని ప్రభువుని ప్రార్థించి బాబుకు రాసాను. బాబుపై దుష్ట శక్తి తీవ్రంగా పని చేయగా వాడు ఏడుస్తూ ఉండిపోయాడు. బాబుకు విడుదల కలిగిన వెంటనే హాయిగా నవ్వుతూ ఆడుకోగలిగాడు. ఈ అద్భుతమును గమనించిన కొందరు క్రీస్తును స్వంత రక్షకునిగా అంగీకరించారు. నేను దేవుని పని జీవితాంతము నమ్మకముగా చేయుటకు నిర్ణయించుకొన్నాను. దేవుడు కూడ శుభకరమైన ఆనవాళ్ళు కనబరచి సేవలో ఫలితాలను బట్టి ప్రోత్సహిస్తున్నారు. ఈ పరిస్థితి గమనించిన సైతానుకు సంబంధించిన దేవతలు నాతో సూటిగా మాట్లాడారు నీవు అందరినీ నా ఆ దినం నుండి తొలగించి క్రీస్తు అనుచరులుగా మార్చుచున్నావు. బలి కోరుచున్నానని కేకలు వేసింది. ఆ కేకలు వేయు సమయంలో ఎవరో నా గది తలుపు తట్టుట వినుచున్నాను. ఎవరా అని గమనించగా తెల్ల

వస్త్రాలతో సర్వాంగ కవచముల ఆయుధాల సముదాయంలో కనిపించిన ప్రభువు ఉనికి చూచి సైతాను అనుచరుడైన దేవతలంతా త్వరపడి పారిపోయారు. దేవుడు అద్భుతంగా దేవతల నుండి సంరక్షించారు.

నా పట్ల కృప చూపుచూ చాలా ఉపకారాలు ప్రభువు నాకు చేసారు. నా వివాహం అయిన తరువాత 7 సంవత్సరాలుగా సంతానం కలుగలేదు. సంఘస్తులకు ప్రార్థన చేసి అద్భుతాలు చేస్తున్న నా జీవితంలో లోటు పాటు వల్ల విమర్శలు అవమానాలు ఎదుర్కొన్నాను. నా నిరీక్షణ అబ్రహాము శారాల వలె వాగ్ధానములు నెరవేర్చువాడు. క్రీస్తేనని నమ్మి కనిపెట్టగా నాకు దర్శనములో కుమారుడు పుట్టినట్లు ఆడుకుంటున్నట్లు చూచి నమ్మాను. కనిపెటినాను.

ఆస్పత్రికి వెళ్ళాలని ఎందరో సలహా ఇచ్చారు. నేను ప్రభువుపై ఆశ పెట్టుకొని నిరీక్షించాను. నాకు దర్శనములో చూపిన రీతిగా ఒక బాబును బహుమతిగా ఇచ్చారు. నేటికి 3 సంవత్సరాలుగా గడిచాయి. బాబులో ఆనందిస్తున్నాము. నా సేవా భారమేమనగా యవ్వనములోనున్న స్త్రీ పురుషులను శోధనలోనికి ప్రవేశించిన నశించి పోకుండా వారిని సంరక్షించాలి. రక్షణానుభవం పొంది క్రీస్తులో అందరు ఆనందించి పరలోకంలో చేరి స్తుతించి సదా ఆయనతో నిత్యత్వంలో గడుపు కృప పొందాలని నా ఆకాంక్ష సంఘంలో వారంతా ఉజ్జీవంతో ప్రభుని ఆరాధించాలి. మా మామగారి సంఘంతో సహకరించి దేవునితో భళా నమ్మకమైన మంచి దాసుడా అని పేరు పొందాలని నా కోరిక. ఎన్నో కలలు, దర్శనలను ఇచ్చి ప్రభువు ఆదరించి ప్రేమిస్తూ నడిపిస్తున్నారు. హల్లెలూయ.

నా తల్లిదండ్రులు మరచిననూ మరువని నా దేవుడు నా కుడి చేయి పట్టి నడిపిస్తూ రాబోవు విషయములు స్పష్టముగా చూపించి ఏ రీతిగా నమ్మకముగా నిలబడాలో తెలియజేస్తున్నారు. క్రీస్తు నన్ను ఎన్నుకొని జిగట గల లోకాశలతో రాజీ పడకుండా విద్యావంతునిగా నిలిపి పేరు పెట్టి తన సేవకుడిగా ఆత్మల జాలరిగా జీవించాలని పరలోక దర్శనాలు చూపించి నిరీక్షణ ఇచ్చారు. తగిన భాగస్వామిగా విశ్వాసుల తల్లిదండ్రుల పెంపకంలో ఉన్న స్త్రీని భార్యగా నాకు ఇప్పించారు. పరిసర గ్రామాలలో సువార్త బోధించు ధన్యత ఇచ్చి సువార్త ప్రకటించు పాదాలు సుందరమైనవని తెలియజేసారు. క్రీస్తే సజీవమైన నిజ రక్షకుడు పరలోకం చేర్చు ఏకైక మార్గదర్శి క్రీస్తు. నా ఇష్టమైన పాట,

నీవుంటే నాకు చాలు యేసయ్యా, నీవెంట నేను ఉంటా నేసయ్యా

ఎన్ని శ్రమలొచ్చిన ఇబ్బందులెదురైననూ నీవు నాకు చాలు యేసయ్యా అని తలస్తూ జీవిస్తున్నాను. అరుణమ్మ గారికి ప్రభువు ప్రేమను ఇచ్చి నాలాంటి వారికి ఆదరించి క్రీస్తులోనికి నడిపించిన గొప్ప ఉపకారాన్ని జీవితంలో మరువలేను. ఎన్నికలేని నన్ను బండపై నా అడుగులు స్థిరపరచి క్రొత్త గీతాన్ని నా నోట ఉంచారు. ప్రియ చదువరీ, నా జీవిత సాక్ష్యం చదివిన తరువాత క్రీస్తు సర్వ శక్తిమంతుడు పరలోకానికి చేర్చు గొప్ప దేవుని ఆశ్రయించి ప్రార్థన, వాక్యం సహవాసంలో సాగిపోగలవా? ఆయన కృప మీతో సదా నిలుచును గాక.

# 43. నరులెల్లరు నను విడచినను క్రీస్తు నన్ను ఆదరించి నడిపిస్తున్నారు.

**జీవన కుమారి, గన్నవరం**

"బంధింపబడిన వారిని చెరసాల నుండి వెలుపలికి తెచ్చుటకును, చీకటిలో నివసించువారిని బంధీ గృహములో నుండి వెలుపలికి తెచ్చుటకును యెహోవానగు నేనే నీతి విషయములో నిన్ను పిలిచి నీ చేయి పట్టుకొని యున్నాను". యెషయా 42:7



ప్రభువు నామములో మీకు వందనములు!

నా పేరు జీవన కుమారీ నేను మధ్య తరగతి కుటుంబంలో జన్మించాను. పూర్వీకుల నుండి విగ్రహారాధనతో జీవించుచున్నప్పటికీ నా జీవితం కష్టాల పాలై దీన స్థితిలో మన్నెం తులసమ్మ గారి అమ్మాయి ఝాన్సీ గారి పరిచయము వలన అరుణమ్మగారు నన్ను చేరదీసి ఆదరించి జీవించే మార్గం చూపారు. క్రీస్తు అనే గొప్ప ఆదరించు దేవుడిని పరిచయం చేసారు. నాన్నకు లివరు పాడయి కామెర్ల వ్యాధితో నీరసమైనపుడు నా 8వ తరగతి చదువును మానివేసాను. మా నాన్నమ్మకు తన స్నేహితుల పరిచయం వలన క్రీస్తును నమ్మి ప్రార్థన చేసుకొనేది. ఆమె క్రీస్తును ఆరాధించి ప్రార్థనలకు వెళ్ళుట వలన నాకు క్రీస్తును గూరించి తెలుసుకొనే అవకాశం కలిగింది గాని మనస్సులో ఆరాధించేదాన్ని కాదు.

నా చిన్న వయసులో హస్టలులో చదివించుట వలన ఇంటి పనులు చేయుట తెలియకుండా పెరిగాను. మేము నలుగురు అక్కా చెల్లెలము కలిసి పెరిగినను అక్కకు పెండ్లయిన తరువాత వారు విడిపోయారు. నాకు 13 సం॥ వయసులో నా బావకు 22 సం॥ ఉన్ననూ నా చదువు మాన్పించి తెలిసి తెలియని వయసులో నాకు పెండ్లి చేశారు.

అమ్మ నాన్నలు నా పెండ్లి అయిందిలె అని తలంచి నన్ను పట్టించుకోలేదు. నా భర్తకు నేను ఇష్టం లేదని గ్రహించాను. బలవంతంగా నా పెండ్లి జరిగింది అనే కోపంతో ఆస్తి లేదనే వంకతో నన్ను చిత్రహింసలకు గురి చేసేవాడు. నేను గర్భవతిని అయ్యాను. శారీరకంగా సంబంధం ఉన్ననూ మనస్సు లేనివాడిగా చాలా క్రూరంగా కొట్టుచు, ఎగిరి ఎగిరి తన్నుచు క్రింద పడవేసి బాధించేవాడు. నా తల్లిదండ్రులు దగ్గర లేరు ఎవరికీ చెప్పుకోలేక ఏడ్చేదాన్ని ఒకసారి 7వ నెలలో కడుపుపై కాలువేసి త్రొక్కాడు భయంకరమైన బాధతో అరిచాను. మరణించిన మగ బిడ్డను కూడా పట్టించుకోలేదు. నాకు చాలా రక్తస్రావం అయింది. అసహాయ

స్థితి అనుభవించాను.

ఆడదానికి అత్తగారిల్లు భర్త ఆధారము కావాలి కద, అని సహించి జీవించ సాగాను నా గర్భసంచి క్షీణించిందని పిల్లలు పుట్టు అవకాశం లేదని డాక్టర్లు చెప్పారు. నా భర్తకు అత్తగారికి ఆ మాట చాలా బాధ కలిగించింది. మరెక్కువ తీవ్రంగా బాధించేవారు. భార్య ఒక ఆడది అని వాడుకొనుటకు ఒక బొమ్మ వంటిదని నా భర్త ప్రవర్తించుట వలన నాకు నెమ్మది లేని స్థితిలో గతంలో నాన్నమ్మ చెప్పిన క్రీస్తును ప్రార్థించేదాన్ని దయగల దేవుడు గర్భము తెరచినందున మరలా ఇద్దరు ఆడ పిల్లలు కల్గారు. వంశోద్ధారకుడు పుట్టలేదని మా అత్తగారు నిందించేవారు. నా బాల్యంలో నాన్నమ్మ ప్రార్థనలు నాకు చాలా ఇష్టముగా ఉండేవి. చీకటి శక్తుల ప్రభావము వలన నేను బాల్యంలో పీడించబడినపుడు మందిరములో ప్రార్థనా పరుడైన దైవజనుడు నూనె రాసి యేసు నామంలో ప్రార్థన చేయగా సైతాను శక్తి నుండి విడుదల పొందిన రీతిని బట్టి నా తల్లి దండ్రులు కూడా నాన్నమ్మ విశ్వాసంలో ప్రార్థనలకు వెళి బాప్తిస్మము తీసుకొని సంఘ సభ్యులైనారు. నా జీవితం గురించి వారికి సరైన అవగాహన లేదు. ఇంట్లో వంట చేయుటకు కూరగాయలు తెచ్చి ఇచ్చేవారు కాదు. నా భర్త బంధువుల ఇంట్లో భోజనం చేసేవారు. నేను మూడు నెలలుగా అన్నంలో కారం, ఉప్పు వేసుకొని నేను పిల్లలు ఆకలి తీర్చుకొన్నాము. నా తోటి కోడలుకు బాబు పుట్టాడని నాకు పుట్టలేదని అవహేళన చేస్తూ చులకనగా చూచేవారు. నేను క్రీస్తు నామంలో ఏడ్చి ప్రార్థన చేసే దాన్ని నా పెద్ద పాపకు ఒక సంవత్సరము, చిన్న పాపకు రెండు నెలలు నా హీన స్థితిని భరించే శక్తి లేక నేను ఇద్దరి పిల్లలతో కలిసి మరణించుట మంచిదని తలంచాను.

రాత్రి పమయంలో నీటిలో పడి చనిపోవడానికి సిద్ధంగా ఉన్నప్పుడు ఒక వృద్ధుడు నన్ను పలుకరించి ఆపాడు. "అయ్యా, నన్ను పోషించేవారు లేరు బిడ్డల జీవితం పట్ల నేను బాధ్యతలు నిర్వహించలేను. మరణించక తప్పదు అన్నాను" అమ్మా, నిన్ను పోషించి కాపాడే దేవుడున్నాడు భయపడవద్దు, మరణము చాలా భయంకరమైనది ఆత్మహత్య పాపము. బిడ్డలను చంపుట మరెక్కువ పాపము. నీకు నీ బిడ్డలకు భవిష్యత్తులో మంచి జీవితము దేవడు ఇస్తాడు. నా మాట నమ్ము. నేను ఇంటికి తిరిగి వెళ్ళు వరకు గమనించి తాను వెళ్ళిపోయాడు. ఆయన నాకెన్నడు కనిపించలేదు. ఆ రీతిగా దేవుడే ఆ వృద్ధుని ద్వారా మరణం తప్పించి రక్షించారు. క్రీస్తును ప్రార్థించుట బాల్యములో తెలిసికొన్నందున

"ప్రభువా, ఐగుప్తు చెర దాస్యము నుండి ఇశ్రాయేలీయులను తప్పించావు కద! ప్రేమ లేని నా భర్త మరియు బంధువుల నుండి నన్ను నా బిడ్డలను తప్పించు అని ఏడుస్తూ ప్రార్థన చేసేదాన్ని, నా భర్తను మార్చు రక్షించు అని ప్రార్థించాలని నాకెవరు చెప్పలేదు. తెలియని రీతిగా నేన నా బిడ్డలతో గన్నవరం చేరాను. అరుణగారు నా పరిస్థితి గుర్తించారు. అక్కడి ప్రార్థనా మందిరము నాకు ఆశ్రయపురముగా మారింది. వారి ప్రార్థనలు, ఆదరణ నన్ను బ్రతికించాయి. భాస్కర రావు గారి ఇంట్లో పాచి పని చేసుకొని వారు ఇచ్చిన ఆహార& నాకు

నా బిడ్డలకు సరిపోయేది. గతంలో కారం తిని ఆరోగ్యం పాడైనందున దేవుడు మంచి ప్రాంతం చేర్చి పోషించాడు. నిజానికి నా భర్త ఆస్తిపరుడైనను నాకు హక్కులేదని పేదరికంలో నన్ను ఉంచేవాడు కాని మా అత్తగారు నేను తిరిగి గర్భం దాల్చి మగ పిల్లవాడిని కనాలని ఇంటికి పిలిచారు. ఎంగిలి భోజనము తిని, వాడిన బట్టలు కట్టుకోవడం ఎందుకు అన్నారు. నాకు జీవము గల దేవుడు తోడుగా ఉంటానన్న వాగ్దానము నమ్మాను. ధైర్యంగా నా భర్తను నిరాకరించి ఒంటరిగా బిడ్డలను చదివించుకొని జీవించుటకు సంఘస్తులు సహాయము చేస్తున్నారు. కావాలసిన బట్టలు పుస్తకాలు కొనిస్తున్నారు.

పుట్టింటికి వెళ్ళి నాన్న దగ్గర ఉండుటకు వారికి ఆర్థిక స్థోమత లేదు. వారిపై ఆధారపడి వారికి బరువై యుండుట మంచిది కాదు అని తలంచాను. అమ్మకు తెలిసిన వారు కనిపించి నా పరిస్థితి చూచి ఆదరించి నా కోసం ప్రార్థించారు. ఆ రాత్రి ప్రభువు దర్శనము చూచాను. ఆ దర్శనములో పరలోకంలో అందమైన తోటకు గేట్లు ఉన్నాయి. రెండవ గేటు దగ్గర ఒక చీటి చూపించగా మూడవ గేటు చేరాను. నీవు మరణించదలిచిననూ నీ సమయము రాలేదు. పోయి నీ బిడ్డలను సంరక్షించాలి అన్నారు. మాధురి, కీర్తన పేర్లు నా బిడ్డలను అందరి సహకారముతో చదివించకోగలుగుచూ ప్రశాంతంగా జీవించుట ప్రభువు ఇచ్చిన ప్రత్యేక దయగా భావిస్తున్నాను. ప్రార్థన, వాక్యం, సహవాసం నాకు సమృద్ధిగా లభించుట దేవుని కృప.

నా శ్రమలో అరుణమ్మగారి ఆదరణ నాకు కొండంత ధైర్యం కలిగించింది. ఆమెకు వందనాలు చెప్పి కృతజ్ఞత కలిగి ఉంటాను. బాల్యంలో తల్లిదండ్రుల ఐశ్వర్యంతో ప్రేమతో పెరుగలేదు. హాస్టలులో చాలి చాలని భోజనంతో బ్రతికాను. నాకు చేతబడి చీకటి ప్రభావం వలన మా కుటుంబం గొప్ప దేవునిని తెలిసికొని దేవుని ఆరాధించుట ఉపకారముగా భావించి స్తుతిస్తున్నాను.

బిడ్డల విద్య కొరకు కలెక్టరు గారిని ధైర్యంగా చేరి స్కాలర్ షిప్ మరియు చిన్న ఇల్లు పొందాను. దేవుడు ఆదరణ కర్త ప్రేమతో కనిపెట్టి చూచు నన్ను నమ్మకము బాల్యంలో నాన్నమ్మ కలిగించినందున భర్త, అత్త నిరాధరణ సహించాను. శారీరకంగా, మానసికంగా అనేక బాధలు ఒంటరిగా భరించాను అని ఏడ్చాను గాని దేవుడు నాకు ఇమ్మానుయేలుగా ఈ లోకంలో పరలోకంలో ఉంటానని పరలోకం చూపి నిరీక్షణ ఇచ్చి ఇద్దరి బిడ్డలను బ్రతికించుకొను ధైర్యము ఇచ్చారు. ఆ క్రీస్తు నాశ్రయించి జీవించగలను. నా కోసం ప్రార్థించండి.

ఈ సాక్ష్యం చదివిన వారిని దేవుడు దీవించును గాక. ఆమెన్.

# 44. కేన్సర్ వ్యాధితో పోరాడి విజేతగా ప్రభుని చేరిన విశ్వాస వీరుని వీరగాథ

**సేమ్ భల్లా, ముంబాయి**

**"ఒక సంతతివారు ఆయనను సేవించెదరు. రాబోవుతరమునకు ప్రభువును గురించి వివరింతురు" కీర్తనలు 22:30**



ప్రభువైన యేసు క్రీస్తు అద్వితీయ నామంలో శుభములు.

**పరిచయము:**

(శ్రీ సామ్యూల్ రవి కుమార్, క్రిష్టఫర్ భల్లా రిటైర్డ్ అసిస్టెంట్ కమీషనర్ కస్టమ్స్ అండ్ సెంట్రల్ ఎక్సైస్)

దేవుని విశ్వాస్యత నమ్మకత్వాన్ని సేమ్ జీవితము వేడుకగా జరిపిన సమయంలో సేకరించిన జీవిత విశేషములు. "నేను బ్రతుకు దినములన్నియు కృపాక్షేమములే నా వెంట వచ్చును' చిరకాలము యెహోవా మందిరములో నివాసము చేసెదను' కీర్తనలు 23:6

ఈ చిన్న పుస్తకము ద్వారా కొన్ని దశాబ్దాలుగా మా చిన్న కుటుంబము దేవుని ప్రేమ ఆయన విశ్వాస్యతలో గడిపిన అమూల్య జ్ఞాపకాల సంపద, దేవుని అపారమైన కృప, క్షేమములు మమ్ములను వెంబడించిన రీతిని, మధుర జ్ఞాపకాలన్నీ సమకూర్చి వ్రాయబడింది. మా కుటుంబమును దేవుడు ప్రేమించిన రీతి చదువరులంతా గ్రహించాలని, ఈ తరములోనే కాక, రాబోవు తరములన్నీ మా కుటుంబమును ఆయన దక్షిణ హస్తము పట్టుకొని నడిపించిన తీరు ఆదర్శముగా నిలిచిపోవాలని మా ఆకాంక్ష. దేవుడు మా కిచ్చిన స్ఫూర్తి ప్రోత్సాహము మా కన్నీటి లోయలలో, కష్టాలలో కీర్తించి పాడే ధన్యత అనుభావాలు మా జీవితాంతము దేవుని మహిమపరచాలని మా జీవితా శయము. మా నాన్నగారు జీవితంలో విలువలనందించి నడిపించిన తీరును బట్టి, డాడీ నిన్ను సదా ప్రేమిస్తున్నాము. సదాకాలము మీ జ్ఞాపకాలతో జీవిస్తాము. మిమ్ములను, మీ ప్రేమను చాలా కోల్పొతున్నాము. గుడ్‌బై డాడీ.

2012 ఆగష్టు 16వ తేది నా జీవితంలో మరుపురాని రోజు అదే రోజు డాక్టర్లు నా జీవితంలో క్యాన్సరు వ్యాధి సోకిన వ్యక్తినని మూత్రపిండాలలో కలిగిన ఈ వ్యాధిని

గురించి తెలిపి స్థిరపరిచారు. ఒక్కసారిగా ప్రముఖ హాస్పిటల్ అయిన టాటామెమోరియల్ ఆసుపత్రిలో పరీక్షల పరీక్షల ఫలితతంగా క్యాన్సరులో గల నాలుగు స్టేజిలలో నా వ్యాధిని గురించి తెలిపి, ఇక నా జీవితము అర్థాంతరంగా ముగియబోతుందని కొద్ది సమయము నాకు మిగిలిందని తెలిసికొన్నాను. ఈ భయంకర సత్యము విన్నతరువాత నేనేమి కలవర పడలేదు. నిరాశకు గురి కాలేదు. నా శాంతిని మీకిస్తానని అభయమిచ్చిన క్రీస్తు అందించిన శాంతి నా గుండెల నిండా నిండినందున అది నన్ను బలంగా స్థిరంగా నిబ్బరంగా నిలుచు ధన్యతను ఇచ్చింది. ఆ తరువాత వెను వెంటనే ఎముకల డాక్టరు సలహాను బట్టి తుంటి ఎముక నుండి ఆరంభించిన క్యాన్సరు వ్యాధికి కారణమగు భాగమును ఆపరేషన్ ద్వారా సరిచేయదలిచారు. ఆ సలహాను బట్టి ఆ ఆపరేషన్ ద్వారా ఆరంభమయిన శారీరక బాధలకు విశ్వాస పరీక్షలకు నా శరీరము మనస్సు విషమ పరీక్షలకు లోను అయింది. నా దినచర్య క్రీస్తు తలంపులలో ఆరంభించు మంచి విశ్వాసీగా జీవించే క్రమంలో, వాక్య పఠనములో నేనందుకున్న వాక్య భాగము ద్వారా దేవుడు నాతో మాట్లాడారు. **“నీవు నా దాసుడవనియు నేను నిన్ను ఉపేక్షింపక యేర్పరచుకొంటిననియు నేను నీతో చెప్పియున్నాను. నీకు తోడైయున్నాను. భయపడకుము నేను నీ దేవుడనై యున్నాను. దిగులుపడకుము నేను నిన్ను బలపరతును. నీకు సహాయము చేయువాడను నేనే. నీతియను నా దక్షిణ హస్తముతో నిన్ను ఆదుకొందును” యెషయా 41:10**

నా వైద్య పరీక్షల ఫలితాల వివరములు తెలిసికొన్న నా భార్య బిడ్డలు, స్వకీయులు, నా సంఘస్థులు, విశ్వాసుల సహవాస సభ్యులు విపరీతంగా దు:ఖ సాగరంలో మునిగిపోయి నాకు చాలా ఆదరణ ధైర్యము కలిగించు ప్రేమ ప్రార్థనల ద్వారా నన్ను వెన్నంటి ఆత్మీయంగా చాలా ఆప్యాయత చూపి దైవవాక్యాన్ని ,చూపించారు.

**“నేను యెహోవాను, సర్వశరీరులకు దేవుడను. నాకు అసాధ్యమైనదేదైన నుండునా” యిర్మీయా 32:27**

ఈ నమ్మకముతో దేవునిపై ఆధారపడి ఏ శ్రమయైనను భరించుటకు సంసిద్ధముగా ఉన్నాను. ఆ తరువాత 2012 అక్టోబరు 12వ తేది కోహినూరు ఆసుపత్రిలో ఆపరేషన్ చేశారు. ఆ సమయంలో ప్రార్థించాను.

“ప్రభువా, నాకు ఆపరేషన్ చేయు డాక్టర్లకు మంచి అవగాహన ఇచ్చి సరైన నిర్ణయము తీసుకొని తగిన చికిత్స చేసి నన్ను స్వస్థపరచండి”. అని వేడుకున్నాను. ఆపరేషన్ సరిగ్గా పూర్తి అయిననూ వి.టెక్ అను పేరు గల ప్రమాద స్థితి ఎదుర్కొనవలసి వచ్చింది.

వెంటనే ఐదు నిమిషాలుగా మరణావస్థను చేరాను. వెంటనే 12 షాకులిచ్చారు. ప్రభువు నా ప్రార్థనలు, స్వకీయుల ప్రార్థనా పరులందరి అవిరామంగా, అకుంఠిత దీక్షతో చేయు స్వస్థతల ప్రార్థనలు దేవుడు ఆలకించి నన్ను కనికరించి నాకు స్పృహ

కలిగించారు. నన్ను ఐ.సి.యు లోనే చికిత్స చేసి సరిగ్గా కొల్కొనే వరకు ఆసుపత్రిలోనే ఉంచేశారు. ఈ పరిస్థితులలో క్యాన్సరు చికిత్సను తాత్కాలికంగా మూడు నెలలుగా వాయిదా వేసి ఆపివేసారు. అద్భుత రీతిగా సి.టి. స్కాను చేయుట ద్వారా క్యాన్సరు కణాలు 5 సెం. మి. నుండి 3.2 సెం.మి. తగ్గినట్లుగా గమనించారు. ప్రభువు నా పట్ల అపారమైన దయను కనపరచినందుకు దేవుని స్తుతించాను. హల్లెలూయ

ఆ తరువాత నా బలహీన స్థితిలోనే ఉంటూ మౌనంగా ప్రార్థించు సమయంలో వరుసగా గుండె బలహీనత ద్వారా ఎటాక్స్ వచ్చి ఖంగారు పెట్టెవి. కొన్ని గుండె పోట్లు తీవ్రంగా రావడం వలన చాలా బాధ, భయం ఎదుర్కొన్నాను. సరిగ్గా 2013వ సంవత్సరము జనవరి 20వ తేది నా భార్యతో బయటకు వెళ్ళుటకు ప్రయత్నించే సమయంలో గుండెపోటు తీవ్రమైనందున నేలపైకి ఒరిగిపోయాను. ఆ బలహీనత గుండెపోటు అని గుర్తించలేకపోయాను. ఆ తరువాత వరుసగా రెండు సార్లు గుండెపోటులననుభవించాను. జనవరి 28వ తేది ఇంటిలోనే రెండు సార్లు గుండెపోటు వచ్చింది. వెంటనే ఆసుపత్రికి తరలించి ఐ.సి.యు లో ఉంచారు. నన్ను గమనించి చూడసాగారు. వెను వెంటనే జనవరి 30వ తేది అతి తీవ్రంగా గుండె పోటు వచ్చిన ఫలితంగా డాక్టరు నా ప్రాణం మీద ఆశలు వదులుకొన్నారు. నేను బ్రతుకుతానన్న ఆశ అందరూ కొల్పోసాగారు. మానవులందరికీ అసాధ్యమైనది, దేవునికి సాధ్యము అని నమ్మాను. నేను నమ్మిన దేవుడు వాగ్దానములన్నీ నెరవేర్చువాడు గనుక వాక్యము ఆధారంగా నా విశ్వాసము దృఢపడింది. "యెహెూవా హస్తము సాహస కార్యములు చేయును. నేను చావను సజీవుడనై యెహెూవా క్రియలు వివరించెదను. యెహెూవా కఠినముగా శిక్షించును గాని ఆయన నన్ను మరణమునకు అప్పగించలేదు." కీర్తనలు 118:16-18

ఆ తరువాత 2013వ సంవత్సరము సెప్టెంబరు 15వ తేది మరొక సారి తీవ్రంగా గుండెపోటు బాధ భరించాను. మరొకసారి నాకు జీవమిచ్చి బ్రతికించారు. దేవునికే వందనములు. కీర్తనాకారుడు నాకు దేవుడు చేసిన ఉపకారములకు నేనేమి చెల్లించగను అని కృతజ్ఞత కనుపరిచాడు. నేను కూడ దేవుని ప్రేమ కృప తలపోసుకొని, నా ధనము, సంపద ఏమి కోరడు గాని నా నోటితో ఆయనను ఘనపరచి, మహిమ పరచుట కోరుకుంటాడని గ్రహించాను. ఆయన అద్భుత నామమును నేను అనుభవించాను. అద్భుత అనుభవాల గురించి సాక్ష్యమిచ్చి దేవునిని ఘనపరచి మహిమపరచుట నా కర్తవ్యముగా భావించాను.

ప్రియ చదువరీ, విశ్వాసంతో పదే, పదే ఎడతెగక ప్రార్థన చేస్తే సందేహము లేకుండా దేవుని నమ్ముకుంటే మన జీవితములలో అద్భుతములు చేస్తారు, అద్వితీయ అద్భుత దేవునికి సదా మహిమ కలుగును గాక. హల్లెలూయ.

# 45. యేసు ప్రభువు సర్వ శక్తిమంతుడు, అల్ఫా, ఒమెగా గలవాడని చెప్పగలను

**సుశీలా భల్లా, ముంబాయి**

ప్రభువు నామమునకు మహిమ కలుగును గాక!

**పరిచయము**

సేమ్ భల్లా గారి జీవితము ఆశావాదంతో నిండి అనేకులకు ఆదర్శంగా మిగిలింది. ఆయన ముంబాయి వాసీ. క్రిష్టఫర్ భల్లా గారి ప్రథమ పుత్రికగా 1954వ సంవత్సరము జనవరి 16వ తేది జన్మించారు. సమర్థవంతంగా విద్యాబుద్ధులు పూర్తి సమర్ధతతో కస్టమ్స్ ఆఫీసరుగా ఉద్యోగ ధర్మం నిర్వహించారు. విజయవాడకు చెందిన సుసీలా జోయన్‌ను వివాహమాడారు. ఇద్దరు ఆడపిల్లల తల్లింద్రులుగా సుఖ జీవనం గడిపారు. అనుకోని పరిస్థితులలో కిడ్నీ వ్యాధి వల్ల కొన్ని సంవత్సరములు కఠిన శ్రలు భరించి ప్రశాంతంగా ప్రభుని చేరారు. వీరి విశ్వాస జీవితము అనేకులకు ఆదర్శంగా నిలిచింది. ఈ భక్తుని జీవితం గురించి అతని భార్య బిడ్డలు సన్నిహితులంతా వారి అనుభవాలన్నీ గంభీరంగా సాక్ష్యం తెలుపగా వాటిని క్లుప్తంగా ప్రచురిస్తున్నాము.

నా భర్త ప్రభుని ప్రేమించి మహిమలో ప్రవేశించగా నా భర్త సేమ్ భల్లా గురించి వివరించుటకు ముందుగా సర్వశక్తిమంతుడైన దేవునిని మహిమపరచు చున్నాను. మా కుటుంబ దాంపత్య జీవితము దాంపత్య అనుభవానికి అల్ఫా, ఒమేగా అని చెప్పగలను. ఆది, అంతము ప్రభువే, మూడు పేటల త్రాడులో మూడవ త్రాడు ప్రభువే. నా కుటుంబ జీవితంలో 36 సుధీర్ఘ సంవత్సరముల అనుభవంలో నా భర్త సుగుణములను వర్ణించాలంటే ఆయన అసమాన ప్రేమ గలవాడు. సరదాగా, వినోధ భరితంగా ఆహ్లోదంగా మా జీవితాలను గడిపాము.

మా అత్తగారు పెద్ద కుమారుని ప్రేమకు పాత్రురాలై బాధ్యత గల కుమారునిగా విధులు నిర్వహించారు. అక్కయ్య హిల్డాగారిని తమ్ముళ్ళను ముగ్గురిని కంటికి రెప్పలా ఆప్యాయంగా కాపాడుకొనేవారు. మంచి సోదరునిగా జీవించారు. నా పట్ల సాటియైన సహకారిగా సపోర్టుచేయు భర్తగా నాకు అన్ని విషయాలలో సహకారాన్ని అందించారు. నా ఇద్దరు బిడ్డలకు మంచి తండ్రిగా, స్నేహితునిగా మనసారా మనస్సు విప్పి సంప్రదిస్తూ అన్యోన్యతలో గడిపిన అపురూప జ్ఞాపకాల నిచ్చి మరుపు రాని తండ్రిగా నిలిచారు. మా వివాహ జీవిత బాధ్యతలు ఆయన మోస్తూ నాకందించిన భారాలు నేను సమంగా పంచుకొని ఆనందించాము. నేను మా పుట్టింటిలో 9 మంది తోబుట్టువులము గనుక చిన్న దానిని గారాబంగా పెరిగానని గుర్తించి నన్ను పెద్ద కోడలిగా నిర్వహించు బాధ్యతలలో కనిపెట్టి నడిపించి సమర్థవంతమైన పెద్ద కోడలుగా తీర్చిదిద్దారు. నేను నా భర్తతో గడిపిన 36 సంవత్సరముల వివాహ జీవితంలో సుధీర్ఘము అనుకోను గాని దేవునినే కేంద్రంగా చేసుకొని అమూల్యమైన సమయాన్ని గడిపిన సంతృప్తి చాలా గొప్పది. అత్యంత ఆనంద భరిత కుటుంబముగా క్రీస్తును ప్రేమిస్తూ ఆయనకు ప్రాధాన్యతను ఇచ్చి చాలా విలువైన సమయంగా గడిపిన అనుభవం చాలా అపురూపమైనది.

జీవితమందించే విలువైన సంతోషాలు, సంబరాలలో లబించిన వింతైన సంతృప్తి గల గొప్ప మనసున్న భర్తకు  నా బిడ్డలు నేను ఎంత కృతజ్ఞత తెలిపిననూ చాలదని భావిస్తాను. దేవుని విశ్వాస్యతను, చిన్న విషయాలలో దేవుని దయను చూపించే అనుభవాలను గూర్చి మాదిరికరమైన అనుకరించగలిగినట్లు చేసి చూపించేవారు.

నా బిడ్డలు ప్రగతి సాధించుటలో ఎన్నో శిఖర అనుభవాలు, లోయానుభవాలు అధిగమించి వారిని బట్టి గౌరవించే రీతిగా తల్లిదండ్రులుగా కలిసి ప్రముఖ పాత్రను అతి సమర్థవంతంగా గడిపామన్నది నగ్న సత్యము. గత నాలుగు సంవత్సరములుగా క్యాన్సరు వ్యాధితో నా భర్త పోరాడిన సంవత్సరములు అనుకోని రీతిగా ఎదుర్కొన్న గొప్ప బాధకరమైన లోయ అనుభవం. ఒక్కసారిగి షాక్‌తో స్తంభించిన చేదు అనుభవాల సంపుటీ కన్నీటిమయమై ఆందోళనతో కూడినదిగా గడిపామని తెలుపగలను.

మేము ఎదుర్కొన్న శ్రమ బాధలు అన్నీ క్రీస్తుకు అతి సన్నిహితులుగా జీవించి అవకాశం కలిగించి ఆయన ప్రేమ, దయ, ఆదరణ సహ విశ్వాసుల ప్రేమ ఇవన్నీ అతి స్పష్టంగా గ్రహించే గొప్ప జీవిత పాఠములను నేర్పించింది. మా కుటుంబములో ఒకరికొకరము అతి సన్నిహితముగా బ్రతికే తరుణమిచ్చింది. దేవుని వాగ్ధానములను అతి స్పష్టంగా నమ్ముచు, సందేహింపక క్రీస్తును హత్తుకొని జీవించుచు ప్రతి దినము దేవుని దానము, ఆయన ఇచ్చిన ఊపిరితో జీవిస్తున్నామన్నా అవగాహన కలిగించింది. ప్రతి దినము నూతనంగా పుట్టి ఆయన ప్రేమను అతి స్పష్టంగా అనుభవించగలిగాము. గతము కంటే అధికముగా మా పరీక్ష సమయంలో ఆయన ప్రతిదినము మా పట్ల కనపరచు అద్భుతములను చవిచూడగలిగాము. దేవునికే వందనములు.

సేవా జీవితంలో చూపిన నిబ్బరము విశ్వాసము దేవుని చిత్తాన్ని స్పష్టంగా గ్రహించిన విధానమును బట్టి నేను కూడ సంతోషంగా ఈ బాధను దిగమ్రింగి నవ్వలిగిన రోజులు దేవుడు ఇచ్చాడు. నేను నిత్యత్వము కొరకు ఇంత గొప్ప మనసున్న విలువలు గల వ్యక్తిత్వము గల భర్తను దేవుడు నాకిచ్చినందున ఆయన జీవితంలో నేను సగ భాగమై జీవించు ధన్యత ఇచ్చినందున దేవునికి సదా కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను.

నా భర్తను గౌరవిస్తూ, శ్రమలో ఆయనకు నమ్మకంగా పరిచర్య చేసి, ప్రేమించే భార్యగా ఉండు భాగ్యము పొందినందుకు అతిశయిస్తున్నాను. నా కుటుంబమునకు స్నేహితులందరికి నా కందించిన సంపూర్ణ సహకారమునకు సంతోషిస్తూ నిండు  కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను. ఎన్నో సంవత్సరములు నా జీవితానికి స్పూర్తి ఉత్సాహం ఇచ్చింది వీరేనని ఆనందిస్తాను. సేమ్ జీవితము మరణము దేవుని మహిమార్థమై నిలిచింది. మీరంతా దేవుని మహిమ కొరకు జీవించి విలువైన జ్ఞాపకాలను నా భర్త సేమ్‌ను గూర్చిన రీతిగా జీవించాలని నా దీన ప్రార్థన.

దేవుడు మిమ్ములను ఆ విధంగా దీవించునుగాక. ఆమెన్.

# 46. అద్భుత సహన శీలి, ప్రేమగల నాన్ననిచ్చిన దేవుని ప్రేమిస్తున్నాను.

**ఆర్తీ భల్లా, ఢిల్లీ**

**"నా కుమారుడా, నీ తండ్రి ఉపదేశము ఆలకించుము, నీ తల్లి చెప్పు బోధను త్రోసివేయకుము" సామెతలు 1:8**

ప్రభువు నామమునకు మహిమ కలుగును గాక!

నా పేరు ఆర్తీ భల్లా, నేను సేమ్ బల్లా గారి ప్రథమ పుత్రికను. సృష్టికర్త అయిన దేవుడు ఈ లోకంలో జీవించేధన్యతను ఇచ్చి సేమ్ భల్లా గారిని నాకు తండ్రిగా నిర్ణయించిన అపురూప భాగ్యమును బట్టి దేవుని గొప్ప ప్రేమను గుర్తించి స్తుతిస్తున్నాను. బాల్యములో నేను ఏడ్చుట మా నాన్నగారు సహించలేకపోయేవారు. మా అమ్మకు చెప్పేవారు నా వివాహం వరకు నాకు నా ఉన్నత విద్యకు స్ఫూర్తి ఇచ్చి గొప్పగా వివాహము విద్యావంతుడైన భర్తను ఎన్నికచేసి నిర్వహించిన రిసెప్షన్ సమయంలో నేను మాట్లాడిన మాటలు తెల్పాలని కోరుకుంటుంన్నాను. దేవుడు చేసిన మేళ్ళను ప్రతి ఒక్కటి లెక్కించగా, లెక్కించలేని మేలులను చేసిన దేవునికి కృపను బట్టి ఆశీర్వాదాలను బట్టి నా తండ్రిని చూచాక, ఆయన ప్రేమను అనుభవిస్తూ దేవుని ప్రేమించుట తెలిసికొనగలిగాను.

"నాన్నగారు, ఈ ప్రపంచంలో అతి గొప్ప తండ్రివి, ఉత్తమ ప్రేమ గల తండ్రివి" అని తెలిపారు. బెస్ట్ డాడీ అని ప్రపంచంలో బెస్ట్ డాడీ అని బిరుదునిస్తూ సంతోషిస్తున్నాను.

నా తండ్రి, నాకు మంచి స్నేహితునిగా నమ్మకమైన తోడుగా పసి హృదయం గల నిష్కల్మషమైన వ్యక్తిగా గుర్తించగలిగాను. కొబ్బరికాయ బయట గట్టిగా ఉన్ననూ లోపల అందమైన సుతిమెత్తని పదార్థము ఇమిడి ఉన్నట్లు నేను

వర్ణించగలను. నాన్న గారి గురించి ఫేస్ బుక్‌లో వర్ణించిన అభినందనలను బట్టి చాలా అతిశయిస్తాను. నా బాల్యంలో మా నాన్నగారు నేను సద్దామ్ హుస్సేన్‌లాగా ఉంటాను కాబట్టి సరిగా ప్రవర్తించు క్రమశిక్షణ విషయంలో గానీ, శుభ్రత విషయంలోగానీ, పెద్ద వారిని గౌరవించే విషయంలోగానీ, చాలా ప్రత్యేకంగా గమనించి సరిచేసేవారు. దేనికి రాజీపడేవారు కాదు. ఏదైనా పని చెబితే వెంటనే చేయాలి నిర్లక్ష్యాన్ని సహించేవారు కాదు.

నన్ను నా చెల్లిని చాలా ప్రేమించారు. దేవుని బిడ్డలుగా చూచేవారు. ఒకసారి నేను విసిగించినపుడు నన్ను బాధించారు. నేను మౌనంగా ఉండిపోయాను. తరువాత నాన్నగారు నన్ను బాధపరిచారు అన్నాను వెంటనే కన్నీటితో పశ్చాత్తాపంతో సారీ మమ్మీ, మరోసారి కొట్టను అన్నారు. మాకు ఏది అవసరమో అడగకముందే అందజేసేవారు.

మా నాన్నకు క్యాన్సరు వ్యాధి అని తెలియగానే నేను నమ్మలేకపోయాను. చాలా ఆరోగ్యంగా ఉండేవారు. మానాన్న మంచి విశ్వాసీగా, దైవ వాక్యములను కంఠత పట్టి అప్పుజెప్పుటలో ఆనందించేవారు. దాని అవసరం వస్తుందని ఆ రోజులలో అనుకోలేదు గాని చరమ దశలో క్యాన్సరు వ్యాధి బ్రెయిన్‌లో ప్రవేశించి మాట సరిగ్గా ఉన్నను చదువు శక్తి లోపించిన సమయంలో ఆయన నేర్చుకున్న వాక్యాలు వల్లించి మమ్ములనందరినీ ఆశ్చర్యపరిచేవారు. ఆయనలో ఉన్న గొప్ప సుగుణము హర్షించదగినది.

"సంతోషము గల మనస్సు ఆరోగ్య కారణము. నలిగిన మనస్సు ఎముకలను ఎండిపోజేయును" సామెతలు 17:22

నాలుగు సంవత్సరములు బ్రతుకుటకు ఆశ్చర్యము కలిగించిన విషయము ఏమనగా కీమోతెరపీ వంటి చికిత్సల వల్ల నాలుగవ స్టేజి క్యాన్సరు వల్ల రోజులు గాని, నెలలు గాని, బ్రతుకుతారు కానీ ఆనందంగా ఆశావాదంతో జీవించుటకు ప్రయత్నించిన రీతిని బట్టి బ్రతికి ఆనందము కలిగించారని నమ్ముతాము. టాటా ఆసుపత్రి వారు నాన్నతో సంప్రదించిన వేళలో డాక్టరు గారు సరేనండి నా ఆపరేషన్ కొరకు ఎప్పుడు రమ్మంటారు? అని ధైర్యంగా, నిబ్బరంగా శాంతంగా ప్రశ్నించేవారు. అదే రోజు నాతో అమ్మా, సరదాగా బేకరీకి వెళ్దాం అని నాకు తినే పదార్థములు కొని పెట్టి నాన్న చాలా ప్రశాంతంగా ఉండుట నాకు ఆశ్చర్యం కలిగించింది. నాకు నాన్న ఆపరేషన్ బాధ ఎదుర్కొన

వలసిన స్థితికై దు:ఖం వచ్చింది. నాన్న, మీకు క్యాన్సరు అన్నారు కదా అని అడిగితే వెంటనే మాట మార్చి చూడు తల్లి, కేక్ చాలా రుచిగా ఉంది తిను అన్నారు. మా అమ్మ ఏడుస్తు కూర్చొని యుండగా, జెన్నీ ఎందుకు ఏడుస్తావు? నా ఆత్మ కొరకు ప్రార్థించు అని తెలిపారు. నేను పుట్టిన తరువాత చెల్లీ పుట్టింది. మా ఇద్దరికీ ముందు మా తల్లి దండ్రులకు అందమైన బాబు జన్మించాడు 10 నెలల వయసులో పాకుచున్న సమయంలో నేలపై పడిన మందు పొరపాటున తినినందుకు ఆకస్మిక మరణం సంభవించింది. ఆ సమాధికి వెళ్ళి జ్ఞాపకార్థ సమావేశాలు చేయలేదు. శరీరము పాడైన ఆత్మ ప్రభుని చేరును కద! మనమే పరలోకంలో బాబును చూస్తాము అని ఎంతో గొప్ప నిరీక్షణతో జీవించారు.

నాన్న నీరస స్థితిలో నుండగా వెనువెంటనే ఎన్నో శోధనలు శ్రమలను ఎదుర్కొన్నాము. అమెరికా నున్న చెల్లి కారు ప్రమాదానికి గురైంది. అద్భుతంగా స్వల్ప గాయాలతో నిలిచింది. నాకు గర్భం వల్ల కొన్ని ఆవాంతరాలు వచ్చి ప్రథమ స్టేజిలోనే పొగొట్టుకొన్న స్థితిలో మా నాన్న చూపిన నిబ్బరము నెమ్మది గల మనస్సు మాకు ధైర్యము కలిగించేది. ఈ శ్రమలో దేవుడి ప్రేమ మమ్ములను ఆవరించి ఆదుకొన్నది. శ్రమలలో చూపిన సహనము ఎంతో భక్తితో నిండిన వారే చూపగలరు. ఇది క్యాన్సరు వ్యాధితో ఉన్నవారు చూపగలుగుట అసాధ్యమే గానీ నాన్న జయించారు.

నా వివాహ సమయంలో నా కొరకు ప్రవీన్ అనే భక్తి, వినయము గల ఇంజనీరు చదివిన వ్యక్తిని నిర్ణయించారు. నేను ముందుగా ఆయనతో మాట్లాడినపుడు మొదటి మాట ఏదనగా ఆరతీ నేను మీ తల్లిదండ్రులను కలిసి మాట్లాడినపుడు వారు నాకు చాలా నచ్చారు. నాకది చాలు అన్నారు. మా ఇద్దరి వివాహం తరువాత చిన్న చిన్న వాగ్వాదాలు కలిగినపుడు మా నాన్న ఎల్లప్పుడు నా భర్తనే సపోర్టు చేసేవారు. భర్తను గౌరవించి తగ్గించుకొని ప్రేమతో మెలగాలనీ బోధించేవారు. నాన్న నా మాటలు వినుటకు ఆసక్తి చూపి ప్రేమను కనబరిచేవారు. నేను నా భర్త అన్యోన్యంగా ఉండగా చిన్నపుడు ఆయన కళ్ళు ఆనందంతో మెరుస్తూ ఉండేవి. కంప్యూటరు, స్కైపు వినియోగించుటలో ఆసక్తి ఉండేది కాదు. డాడీ విండోస్ మూయాలి అనగానే కిటికీలు మూసెయమ్మ అనగా నవ్వు వచ్చేది. కంపూటరు విండోస్ అని అర్థం

కానంత అమాయకంగా ఉండేవారు. నా తల్లిని మమ్ములను చాలా ప్రేమించారు. అమ్మను చాలా అభినందించేవారు. అమ్మ కట్టుకున్న చీరెలన్నీ స్వయంగా నాన్న ఎన్నిక చేసేవారు. ఆమెను రాణీ ఈగ అనేవారు. నాన్నను అమ్మ ఆక్సీజన్‌గా భావించేవారు. చివరకు మరణించక ముందు కోమాలోకి వెళ్ళారు. చివరిగా ఆయన నోట నుండి వచ్చిన ఆఖరి మాట అమ్మను పిలిచే ముద్దు పేరు జెన్నీ అంతే కళ్ళు ప్రశాంతంగా మూతపడ్డాయి.

ఆయన మరణాన్ని అమ్మ, నేను, నా భర్త, చెల్లి స్వయంగా గమనించి చూచాము. ఆయనకు లివరు పాడయినపుడు, కర్తమయముగా ఉన్నప్పుడు దు:ఖ పడక పాటలు పాడేవారు. స్థానిక పాస్టరు గారు తోబుట్టువులు, విశ్వాసులు నాన్నను చూచుటకు వచ్చినపుడు నవ్వుతూ ప్రశాంతంగా బాధను అనుభవించుట చూచి చాలా ఆశ్చర్యపడి సేమ్ మీ జీవితము మాకందరికీ విలువైన పాఠాలు నేర్పిస్తుంది. నిజంగా మీరు చాలా గొప్ప విశ్వాసీ. దేవుని ప్రేమించే వ్యక్తిగా సాక్షిగానున్నారన్నపుడు నేను నాలో దేవుడు గొప్పవాడనేవారు. అందరి ప్రశంసలు విన్నపుడు సేమ్ అనే పేరుకు గొప్ప ఆదర్శం చూపించు క్రీస్తుకు ప్రియమైనవాడు మా నాన్న కద! అని చాలా గర్వించి దేవుని స్తుతిస్తాను. నేను నా తండ్రిని పరలోకంలో చూడాలన్న వాంఛతో నిత్యత్వము కొరకు నిత్యము సిద్ధపడుతున్నాను.

ప్రార్థన :-

పరలోకమందున్న మా తండ్రి, మా ప్రభూ మా నాన్న వంటి అద్భుత వ్యక్తిని నాకనుగ్రహించినందుకు వందనములు నీ ప్రేమ, నీ అద్వితీయ గొప్ప తనాన్ని నాన్న ద్వారా చూపించారు. నాన్న మంచితనానికీ పునాది మీ ప్రేమ అని నాన్న అంగీకరించి నిన్నే మహిమపరచుచూ, నిన్నే ఘనపరచుటకు ఇష్టపడేవారు. నా ప్రభువైన యేసు క్రీస్తుకు సదా ఘనత మహిమ కలుగును గాక. ఆమెన్.

డాడీ, నేను మిమ్ములను దూరం చేసుకొని ఎంతో హృదయవిదారకంగా మిస్ చేస్తున్న బాధతో ఉన్నాను. కానీ మీరు నిత్యత్వంలో మంచి దేవుని చెంత ఉన్నారని ఆనందిస్తూ, మీ దగ్గరకు వచ్చి మిమ్ములను పరలోకంలో చూడగలననే నిరీక్షణ కలిగి యున్నాను.

# 47. విలువైన జీవిత పాఠాలు నేర్పించిన నాన్న దేవుని బహుగా ప్రేమించుట నేర్పించారు.

**గ్రేస్ అపూర్వ, అమెరికా**

**"నా జీవిత కాలమంతయు నేను యెహోవా మందిరములో నివసింప గోరుచున్నాను" కీర్తనలు 27:4**

సర్వ సృష్టికి అధిపతిగా ఉన్న దేవుడు మా నాన్నను మా కొరకై సృష్టించారు. నాకు 29 సంవత్సరములు ఉన్నప్పుడు 2016మే నెల 6వ తేది ఆయన మరణాన్ని దగ్గర ఉండి గమనించాను. ఇన్ని సంవత్సరాలుగా ఆయన సమర్థతను అన్ని కోణాల నుండి వీక్షించాను. నేను నా తండ్రిని క్షుణ్ణంగా తెలిసికోగలిగాను. నా యుద్ధాలన్నిటిలో నాతోనే ఉన్నారు. ఆయన సున్నితంగా క్రమశిక్షణనందించే వారు. ఆనందంతో అవసరాలన్నీ సమకూర్చేవారు. అతి శ్రద్ధతో పనిచేసేవారు, ఆహ్లాదంగా హాస్య ధోరణితో తన చుట్టు వారిని నవ్విస్తూ సంతోషపరచు మంచి వ్యక్తి ఆయన జీవిత పాఠాలు నేర్పించేవారు. ఆయన చెప్పిన ఒక సత్యమేమనగా ప్రతి మానవుడు ఏదో పొరపాటులో పడవచ్చు గాని తిరిగి లేచి సరిచేసుకొనుటలో అసాధారణ వ్యక్తిత్వము దాగి ఉంటుంది. అక్షయతను ధరించాలంటే మన తోటివారికి మన ఆశీర్వాదములు పంచుటయే. క్షయమైన అస్థిరమైన లోకానుభవాలు పొందాలనుకొనుట క్షయమైనది, తాత్కాలిక సుఖాలను ఇచ్చేదని గ్రహించాలి నేను నా జీవితంలో చూచిన అనేక మందిని గమనించగా మా నాన్న క్రీస్తును పోలి నడుస్తూ క్రీస్తు స్వారూప్యంలోకి శ్రమల ద్వారా క్యాన్సరు వ్యాధి ద్వారా రూపాంతరము చెందారని చెప్పగలను.

మా నాన్నను దర్శించుటకు వచ్చిన అనేకుల అభిప్రాయంలో సేమ్ నిజముగా దేవుని హృదయానుసారుడు. ఆయన శ్రమలో, బాధలో చూపుతున్న ఓర్పు, సహనము, నిబ్బరము, ఆశావాదము, దేవుని పట్ల అపారమైన ప్రేమ, మరణం గురించి సరైన అవగాహన, పరలోకం గురించి నిరీక్షణ చాలా విలువైన సాక్ష్యము

తెలుపుతుంది.

"నాన్నగారి మరణ సమయంలో ఎందరో ప్రశంసలతో కొనియాడి తెలిపిన మాటలను బట్టి ఒక పెద్ద కాన్వాస్‌పై చిత్రించినది మా నాన్న లక్షణములు అని తలంచాను. నాన్న అసహన స్థితిలో పరుండి బాధపడు సమయంలో నా అక్క నన్ను మరపించు రీతిగా స్వార్థం లేని సేవలనందించి ప్రేమ చూపింది.

నా తల్లి మా నాన్న గారి పట్ల చూపిన ప్రేమ చేసిన పరిచర్య, నాన్న శ్రమలో చూపిన ప్రోత్సాహము, స్ఫూర్తి మేము ముగ్గురము కలిసి పంచుకొనే తీయని జ్ఞాపకాలు, నాన్న దగ్గర నిలిచి చూపగల ఆప్యాయత మా బంధాన్ని మరింత దృఢంగా నిలిపింది. మా కుటుంబమంతా కలిసి సెంటరులో ఉన్న పానీపూరీ తినుట వంటివి వ్రాయుటకు సాక్ష్యము కాగితాలు సరిపోవు. లెక్కించలేని అనుభవాలు దాగివున్నాయి. శ్రమలలో ఆయన చూపించిన ఓర్పు బాల్యంలో నా తుంటరి తనాన్ని భరించి, నా చేయి పట్టుకొని నడిపించిన తీరు, తప్పు చేసినపుడు కృంగిన వేళలో అపజయములలో నన్ను లేపి నిలిపి వెన్ను తట్టి చెప్పిన అనుభవాలన్నీ మరువలేనివి. నేను వెళ్ళు వంకర మార్గములు సరిచేసి నేను క్రమంగా నడిచే ధన్యత ఇచ్చారు.

నేను కన్న కలలన్నీ నిరూపించుటకు చేయుతనిచ్చారు. ఆర్థికంగా ఎలాంటి అవసరమైన సంతోషంగా తీర్చారు. ప్రతిచోట ఆయన తన ఉనికితో ఉత్సాహ పరిచేవారు. ఇంతటి గొప్ప వ్యక్తి కుటుంబంలో నేను ఒక భాగమై దేవుని చిత్తంలో మధుర జ్ఞాపకాలను అందించిన దేవునికి నా నిండు కృతజ్ఞతలు.

ప్రియమైన డాడీ, నీవు వదిలిన జ్ఞాపకాలు, ఏర్పడిన శూన్యాన్ని పూర్తి చేయుటకు ఎన్నటికీ సాధ్యము కాదు. ఎన్ని ప్రశంసలు చెప్పిననూ సరిపోవు. నీ ప్రేమకు నేనెంతో ఋణపడియున్నాను. పరలోకంలో నిన్ను చూస్తానన్న ఆశ. నిరీక్షణ దేవుని బట్టి కలిగినందున నెమ్మది పొందగలను.

నా చేతులు చాచి ఒక పెద్ద అలింగనము చేసుకోవాలని ఉంది. నీ ప్రేమ అపురూపం, అద్భుతము, నేను, అమ్మ అక్క కలిసి ప్రభువు ఇచ్చే ఆదరణతో జీవిస్తూ నీతో గడిపిన మధుర స్మృతులతో నిలుస్తాము. గుడ్ బై డాడీ.

# 48. క్రీస్తు ప్రేమలో ఎదిగే గొప్ప అవకాశం మా సేమ్ అంకుల్ ద్వారా ప్రభువు నాకిచ్చారు.

**ప్రవీన్ కుమార్ పండిట్, (సేమ్ అల్లుడు)**

**“నీతిమంతుని నోరు జీవపు ఊట, నీతిమంతుని పెదవులు అనేకులకు ఉపదేశించును” సామెతలు 10:11, 21**

ప్రభువు నామంలో మీకు శభములు. నా వివాహము సేమ్ అంకుల్ గారి ప్రథమ కుమార్తె ఆరతిభల్లాతో జరిగిన అనుభవం దేవుని చిత్తమని దృఢంగా నమ్ముతాను. నా మామ సేమ్ గారు నాకు గొప్ప స్నేహితుడు, ఆయన జీవితంలో ఎన్నో విషయములు నేను అభినందిచదగినవి ఉన్నవి.

ఆయన తెలిపిన అనేక జీవిత విలువల్లో మొదటి విషయము చాలా ప్రత్యేకత గలది “నిజమైన ప్రేమకు అవధులు ఉండవు” ఆర్థికపకంగా కానీ మరే విధంగా అయినా సరే అవధిలేనిదిగా ఉంటుంది. ఇద్దరము కలిసి కొన్ని సార్లు వంట చేసి ఆనందిచేవారము. కలిసి తినుట ఎంతో ఆహ్లాదకరము.

మరణము ద్వారా శాశ్వతంగా గుడ్ బై చెప్పుటకు చాలా బాధ పడ్డాను. కానీ ఆయన నేడు మంచి స్థలములో ప్రభువు చెంత ఉన్నారు. క్యాన్సరు వ్యాధితో ఆయన పోరాడిన నాలుగు సంవత్సరములు నేను సమీపంగా ఉండి గమనించిన విషయాలు ఏవనగా ఆయన మంచి పోరాటము పోరాడారు, ఏనాడు నిరుత్సాహపడలేదు, ఆశావాదంతో ఉండేవారు. సణుగుట, గొణుగుట, దు:ఖించుట, బాధను కనబరచుట నేను చూడలేదు. ఆయన బాధలో భక్తితో దేవునిని ప్రార్థించేవారు. ప్రతి ప్రార్థనలో కుటుంబంలో ప్రతి వ్యక్తి కొరకు ప్రార్థన చేసేవారు. ఆయన మనస్సులో భావాలు స్వంత బిడ్డగా భావించి నాతో చెప్పేవారు. కొన్ని సార్లు ఇద్దరము కలిసి టి.వి. ప్రోగ్రాములు, క్రికెట్ ఆటలను చూస్తూ ఆనందించేవారము. ఎంతో గొప్ప వ్యక్తిత్వము కలిగిన గొప్ప మనసున్న వ్యక్తి, గొప్ప స్నేహితుడు, గొప్ప ఫిలాసఫర్ అయిన అంకుల్ గారిని వదలి ఉండాలంటే కష్టంగా ఉంది.

సేమ్ అంకుల్ చాలా ప్రేమ గలవారు. తన స్వంత బిడ్డలు తనతో ఉండాలని ఆశిస్తూ అలాగే బంధువులు, చిన్నలు అంతా తనతో ఉండాలని ఆశించేవారు. మొదటిసారిగా ఒక రెస్టారెంటులో ఆయనను కలుసుకొన్నాను. మా అత్తమామలతో మొదటిగా మాట్లాడిన సమయంలో వారి ఆప్యాయత, వారు సౌమ్యంగా మాట్లాడిన తీరు నన్ను విపరీతంగా ఆకర్షించింది. నేను బిడియపడకుండా చాలా స్వేచ్ఛగా మాట్లాడే అవకాశమిచ్చారు. వారికి దేవుడిచ్చిన ఇద్దరు ఆడపిల్లలు తలాంతులను బట్టి ధైర్యసాహసాలను బట్టి చాలా ఆనందించి అతిశయించేవారు. వారి మాటలలో ప్రేమ, ప్రాధాన్యత కలిగి జీవించాలి. గాని మనమధ్య ఆర్థిక అవసరాలు అవరోధాలు కారాదు. అది నిజంగా గొప్ప సత్యము. ఆయన చేసిన ప్రార్థనలకు 100% జవాబును దేవుని నుండి పొందగలిగిన స్థితిని నేను గమనించాను.

ఆయన విలువైన కుటుంబము ప్రేమ గల అనుబంధాలను గ్రహించి, ఆయన వదిలిపెట్టిన అధర్శాలన్నీ నేను అందుకొని నిలుపు బాధ్యత ఉంటుందని నా నమ్మకము. సేమ్ అంకుల్ గారు, ఆంటీ, ఇద్దరు కుమార్తెలు ప్రేమగల బంధంతో దైవభక్తితో, దైవ వాక్యాన్ని ఇతరులతో పంచుకొనుటలో అసక్తిని నేను అభినందిస్తూ ఇంత విలువలు గల మంచి ఆప్యాయతను అందించే సభ్యులతో నేను బంధమేర్పరచుకొనుటను బట్టి చాలా ఆనందిస్తూ దేవునికి స్తుతి, మహిమ, కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను.

మంచి ఆదర్శములను మిగిల్చిన అంకుల్ గారు నా ఉద్యోగ ధర్మాలలో ఇంటర్వ్యూ సమయాలలో, గణనీయమైన సలహాలను ఇచ్చేవారు. అతి సన్నిహితులైన తార్నాక పాస్టర్ అంకుల్ బెంగళూరులో మరణించిన సమయంలో అంకుల్ సేమ్ చాలా దు:ఖించారు. గొప్ప ఆదర్శాలు గల, దైవ భక్తి గల సమర్థులైన నోబుల్ లక్షణాలు ఉన్న ఇద్దరిని పోగొట్టుకొన్నాము. నా జీవితంలో సేమ్ అంకుల్ రోల్ మోడల్. వారిని నిత్యత్వంలో కలుస్తానన్న నిరీక్షణతో ఉన్నాను.

మీ ప్రేమకై నా నిండు కృతజ్ఞతలు. గుడ్ బై అంకుల్.

దేవుడు మిమ్ములను ఆశీర్వదించును గాక. ఆమెన్.

# 49. ధనము లోక భోగాలు నిజమైన శాంతిని, సంతోషాన్ని ప్రసాదించవు గాని క్రీస్తు నా జీవితంలో చాలును అని నేర్పించారు.

**గంగా,**

"దేవుని స్తుతించుడి." కీర్తనలు 150:1

ప్రభువు నామములో మీకు శుభములు నా పేరు గంగా. బంగారము పనిముట్లు చేయు కంసాలి వృత్తిలో ఉండేవాడిని. అన్య దేవతల పూజలలో నా సమయాన్ని వినియోగించేవాడిని. నా వ్యాపారము మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్థిల్లి, చాలా మంది కస్టమర్లు నా షాపులో కొనుగోలు చేసేవారు. నా వ్యాపారము అభివృద్ధి చెందింది. ధనము నేను కోరినట్లు సమకూడింది. బెల్లము ఉన్నచోట చీమలు చేరినట్లు నా నలుగురు స్నేహితుల స్నేహములో నా వ్యాపారము క్షీణించుటకు మద్యపానము అలవాటు చేశారు. వ్యాపారంలో దీక్షలో నుండి తొలగి త్రాగుడు వ్యసనములో నా ఆస్తిని కోల్పోయాను. కుటుంబ బాధ్యతలు నా ఖర్చులపై ఆధారపడగా సర్వము కోల్పోయి అప్పుల పాలయ్యాను. నాతో స్నేహంగా ఉన్న స్నేహితులంతా దూరమయ్యారు. నిరాశ చెందగా జీవితములో ఆశ కోల్పోయాను. నా జీవితం దు:ఖంతో నిండిపోయి అసహాయ స్థితిలో ఉండగా మా మేలు కోరే సన్నిహితులు నాకు క్రీస్తు గొప్ప దేవుడనియు, పాపాల భారాలు మోస్తూ మనలను రక్షించువాడని బైబిలు వాక్యము బోధించారు.

**"ప్రయాసపడి భారము మోయువారలారా నాయొద్దకు రండి విశ్రాంతి కలుగజేతును" మత్తయి 11:28**

క్రీస్తు పలికిన ఆదరణ ప్రేమతో కూడిన ఆహ్వానంతో పాటు ఆత్మ విషయమై దీనులైన వారు ధన్యులు. దు:ఖపడువారు ధన్యులు, వారు ఓదార్చబడుదురు.

ఈ లోకంలో శ్రమ కలుగును. ధైర్యము తెచ్చుకోవాలన్న వాక్యాలు నాకు క్రొత్త ఉత్సాహము స్ఫూర్తిని ఇచ్చాయి. ఆ క్రీస్తుతో జీవితం ఎలా ఉంటుందని తెలిసికొనగోరాను. మా ప్రాంతంలో కొందరు విశ్వాసులంతా సాయంత్రము నిద్రపోవుటకు ముందుగా సమకూడి మంచి అర్థవంతమైన పాటలు కలిసి పాడి, క్రీస్తును గూర్చి బైబిలులో ఉన్న వాక్యాలు చదువుట, కొందరు మంచి మాటలతో ప్రార్థన చేయుట నేను ఆసక్తితో గమనించాను. నాలో ఉన్న అసహాయ స్థితి అప్పుల పాలైన దిక్కులేని స్థితిలో ఆధ్యాత్మిక ఆవశ్యకతను కోరుకున్నాను. వారు నన్ను ఆహ్వానించగా ప్రార్థనలకు వెళ్ళాను. పాస్టరు రామ్‌గారు నన్ను ప్రేమతో ప్రార్థనా సమావేశానికి ఆహ్వానించి నాపై చేతులుంచి నా కొరకు క్రీస్తు నామంలో ప్రార్థించారు. ఆయన మాటలు నన్ను చాలా ఆకర్షించాయి. మరెక్కువ క్రీస్తు గూర్చి తెలుసుకోవాలన్న తృష్ణ ఆరంభమయింది.

నాకొక పరిశుద్ధ గ్రంథము ఇచ్చి దేవుడే నీకు మంచి జీవితాన్ని ప్రసాదిస్తారు గనుక శ్రద్ధగా చదువుకోవాలని కోరారు. వెంటనే దైవ వాక్యమును చదువుట ధ్యానించుట కారంభించాను. త్రాగుడు వ్యసనము క్రమంగా దూరమయింది. నా పాత రోత జీవితంలో చేసిన పాపాలన్నీ క్రీస్తు సిలువ రక్తములో ప్రక్షాళన చేసుకొని క్రీస్తులో క్రొత్త జీవితము ఆరంభించి మారుమనస్సు పొంది నీటి బాప్తిస్మము స్వీకరించాను. క్రీస్తు నాలో కలిగించిన గొప్ప మార్పును గమనించిన నా స్నేహితులు ఆశ్చర్యపడ్డారు. వారు మద్యపానీయం సేవించుటకు ఆహ్వానించగా నిరాకరించాను. నాలో క్రీస్తు పాపంపై అసహ్యత కలిగించారు. డబ్బు విలువను గ్రహించే పేదరికము విలువైన పాఠాలను నేర్పించింది.

క్రీస్తు జీవితం నాకు జీవిత పాఠాలు నేర్పింది. క్రీస్తు సజీవుడు, మంచి కాపరి, రక్షకుడు, ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త బలవంతుడగు దేవుడు, నిత్యుడు, సమాధానకర్తగా నా జీవితాన్ని పరిపాలించుటకు నా జీవితంలో పూర్తి అధికారాన్ని దేవునికే సమర్పించాను. నా జీవితంలో గమ్యం క్రీస్తే, నా జీవితమును చేయి పట్టుకొని నడిపించి భయపడకు అని అభయమిచ్చారు. నాతో గతంలో సన్నిహితంగా నున్న స్నేహితులందరికీ క్రీస్తు నా జీవితాన్ని ఏ రీతిగా మార్చారో, ఏ రీతిగా నాలో శాంతి సమాధానము, నిత్య సంతోషాన్ని

కలిగించారో సవివరంగా నా సాక్ష్యాన్ని వివరించగా ఆసక్తితో విన్నారు.

“మీరు దేవుని ఆలయమైయున్నారు అని మీరెరుగరా? ఎవడైననూ దేవుని ఆలయాన్ని పాడు చేసిన యెడల దేవుడు వానిని పాడు చేయును. దేవుని ఆలయము పరిశుద్ధమునైయున్నది. మీరు ఆ ఆలయమై యున్నారు. నా సందేశాన్ని విన్నవారు నా జీవితంలో మార్పును చూసినవారంతాక్రీస్తును నమ్ముటకు ముందుకు వచ్చారు. నా స్వకీయులంతా క్రైస్తవులుగా మారారు. నాకు ఆత్మ జాలరిగా ఉండు ధన్యత తలాంతు క్రీస్తు నాకు ఇచ్చారని గ్రహించి గ్రామాలకు వెళ్ళి క్రీస్తే నిజమైన దేవుడు, ఏకైక మార్గము, సత్యము, జీవము పరలోకంలో ప్రవేశించుటకు ధన్యత ఇచ్చే రక్షకుడు అని బోధించుచు మారుమూల గ్రామాలను ప్రభావితం చేస్తున్నాను. నా కొరకు ప్రార్థన చేయండి.

ఈ సాక్ష్యము చదివి మార్పు చెందిన వారిని దేవుడు దీవించునుగాక

# 50. క్రీస్తే మార్గము, సత్యము, జీవమని క్రీస్తు నేర్పించారు.

**సెంతిల్ కుమార్, చెన్నై**

**"నీవు అన్ని విషయములలో మితముగా ఉండుము, శ్రమ పడుము, సువార్తికుని పని చేయుము" 2తిమోతి 4:5**

ప్రభువు నామములో మీకు వందనములు నా పేరు సెంతిల్ కుమార్ నా అనుభవ సాక్షాన్ని వివరించు గొప్ప ధన్యత ఇచ్చిన ప్రభువుకు సదా స్తుతి కలుగునుగాక.

నేను హిందు సాంప్రదాయపు కుటుంబంలో జన్మించాను. చెన్నైలో డాన్‌బోస్కో హయర్ సెకండరీ స్కూల్‌లో విద్యాబ్యాసం ఆరంభించాను. నాలో ఆత్మ నూన్యత భావం వలన నిరాశతో ప్రతి ఒక్కరికి దూరంగా నా భవిష్యత్తు గురించి ఆలోచించగానే నాలో నిరాశ నిస్రృహలు నన్ను చుట్టుముట్టేవి. నేను చదివిన కేథలిక్ స్కూల్‌లో నిర్వహణ జరిగేది. గొప్ప వ్యక్తిత్వము భక్తితో గొప్ప పేరు పొందిన పునీత డానుబోస్కోగారి పేరు పెట్టబడిన సంస్థ గనుక ఆయన చరిత్ర వివరించగా విని ఆయన ఆదర్శాల పట్ల చాలా ప్రభావితం అయ్యాను. ఆయన అధికముగా ప్రేమించిన దేవుడు ఎవరైనా కానీ ఆయన గురించి తెలుసుకోవాలనే తపన ఆశ కలిగి యున్నాను. ఆయన డాన్ బోస్కో కన్నా గొప్ప ప్రేమ గలవాడని, పరలోకములో ఉండేవాడని తెలిసికొన్నాను. ఈ నమ్మకము సరిగ్గా నాకే తోచింది. నన్ను ఎవరు బలవంతంగా ఈ నమ్మకానికి నన్ను అవకాశం ఇవ్వలేదు.

నేను విగ్రహాల శక్తిని ఆశ్రయించుటకు స్వస్తి చెప్పాను. కేవలము దేవుని ఔన్నత్యాన్ని తెలుసుకొనే తపన ఆరంభమయింది. మా స్కూలులోని విద్యార్థులందరికి ఉచితంగా గిద్యోను క్రొత్త నిబంధన బైబిల్స్‌ను ఇచ్చారు.

సృష్టికర్తయైన దేవుడు ఎలా ఉంటాడో ఆ లక్షణములన్ని బైబిలులో వివరించిన క్రీస్తు జీవితంలో నేను కనుగొన్నాను. క్రీస్తు పుట్టుక, ఆయన సేవ, క్రీస్తు కొండ మీద చేసిన ప్రసంగముల సారాంశము, రోగుట పట్ల దయ, జాలి, సిలువ మరణాన్ని సహించుట, తిరిగి లేచి శిష్యులకు అభయమిచ్చుట సజీవుడై రానైయున్నాడన్న సత్యము నన్ను ఆయన పట్ల గొప్ప సత్యము, ఆయనను గొప్ప ఆసక్తితో వెంబడించే ప్రేమను పెంచుకొన్నాను. క్రీస్తు లక్షణములలోని ఔన్నత్యము నేను నమ్మిన దేవుళ్ళలో ఎన్నడు చూడలేకపోయాను. ఆయనను గౌరవించి సాష్టాంగ నమస్కారము చేస్తూ నా బలహీనతలు, పాపాలు, అపజయములు అన్ని వివరించాడు. పశ్చాత్తాపముతో క్షమించమని ప్రార్థించాను.

"ఆ సెరాపులలో ఒకడు తాను బలిపీఠము మీద నుండి కారుతో తీసిన నిప్పును చేత పట్టుకొని నా యొద్దకు ఎగిరి వచ్చి నా నోటికి దానిని తగిలించి, ఇది పెదవులకు తగిలెను గనుక నీ పాపమునకు ప్రాయశ్చిత్తమాయెను. నీ దోషము తొలగిపోయెను". అనెను. ఈ వాక్యానుసారంగా నా పాపాలన్ని క్రీస్తు క్షమించగా మారుమనస్సు పొందానన్న స్థిరత కలిగింది. సమస్తము నూతనంగా మారింది. క్రొత్త విశ్వాస జీవితము ఆరంభమయింది. దేవుడగు, ప్రభువగు యేసుతో నా పరిచయము సన్నిహిత అనుబంధము నా జీవిత విధానాన్ని మార్చివేసింది. నా పాప జీవితంలో నా అలవాట్లు మారిపోయాయి. లోకాశలపై జయము లభించింది.

నాలో దాగిన ఆత్మనూన్యతా భావాలన్ని సమసిపోయాయి. దేవుని యందు భయ భక్తులు కలిగియుంటే మన జీవితాల్లో జ్ఞానము కలిగి మంచి అవగాహనతో, వివేకముతో జీవించవచ్చును అనుటకు నా జీవితమే సాక్షముగా మారింది. నాకు వైద్య విద్య చేయు అవకాశము లభించింది. మంచి ర్యాంకు పొందుట గమనించినవారంతా నాలో క్రీస్తు కలిగించిన జ్ఞానోదయాన్ని బట్టి ఆశ్చర్యపడ్డారు. క్రీస్తును నమ్మినవారగు యవ్వనస్తుల బృందము చేయు గణనీయమైన కార్యక్రమములలో ఎవాంజిలికల్‌ఫెలోషిప్ అనువారు ప్రతి కాలేజి హాస్టలులో ప్రార్థన సెల్ ఆరంభించగా నేను కూడ సభ్యుడనయ్యాను. నాలో ఆత్మీయంగా అభివృద్ధి కొనసాగిన గొప్ప అవకాశం వల్ల క్రీస్తునే వెంబడిస్తూ సాగిపోవుచూ క్రీస్తుతో, సహవాసం, ప్రార్థన, వాక్యము, ఉపవాస ప్రార్థనలు

నా జీవిత క్రమంలో ప్రధానమైనది.

క్రైస్తవ సంస్థలలో చదివే విద్యార్థులు ఎందరో ఉండగా నా జీవితంలో సత్యము జీవమై, మార్గమైన క్రీస్తు, గర్భములో ఉండగానే నన్ను ఎన్నుకొని ఆయన గురించి గ్రహింపు అవగాహన కలిగించు సత్యాన్వేషణలో కేవలము గిద్యోను బైబిలు చదివి క్రీస్తే నా జీవిత ఆరాధ్య దైవంగా నిర్ణయించుకొను గొప్ప ధన్యత ఇచ్చిన ఆ క్రీస్తుకు నేనేమి అర్పించగలను? నా రక్షణ పాత్రను చేబూని నిత్యము నా వైద్య వృత్తి ద్వారా నా రక్షకుని సేవిస్తూ, నా జీవితం ద్వారా దేవునిని సదా మహిమపరచుటయే. నా జీవితంలో క్రీస్తుకు అత్యుత్తమైన ప్రాముఖ్యతనిచ్చి ప్రతిచోట ఆయన సాక్షిగా జీవిస్తున్నాను. నా చిన్న సాక్ష్యమును దేవుడు దీవించును గాక!

మీకు సదా ప్రభువు తోడుగా ఉండును గాక. ఆమెన్.

# 51. మంచి స్నేహితులు దేవుడిచ్చిన బహుమతిగా నమ్మి దేవుని స్తుతిస్తున్నాను.

**క్లే పాల్, అమెరికా**

**"జ్ఞానుల ఉపదేశము జీవపు ఊట అది మరణ పాశములోనుండి విడిపించును" సామెతలు 13:14**

ప్రభువు నామములో మీకు వందనములు నా పేరు క్లే పాల్.

నా బాల్యము నుండి క్రైస్తవ విశ్వాసంలోనే పెరిగాను. మంచి సంఘస్తుల సహవాసంలో ఆనందించు రోజులలో నాకు ఆరోగ్యములో తేడా కనిపించింది. డయాబిటిస్ వంశపార పర్యంగా వస్తుందని అది గుండె జబ్బు, కిడ్నీలు ఫెయిల్ అగుట, ఊపిరితిత్తుల వ్యాధి, కంటి చూపు లోపము, కాళ్ళు చేతులు నీరసపడుట మొదలగు వ్యాధి నష్టాలతో బ్రతికి జీవిస్తూ చచ్చి బ్రతుకుచూ అనారోగ్యంగా జీవించుట కలవాటు పడ్డాను. నా తల్లికి మధుమేహం అనగా డయాబిటిస్ వ్యాధి వల్ల అకాలమరణము పాలై తన 48వ ఏట ప్రభువు సన్నిధి చేరింది. నాకు 49 సం॥లు వచ్చిన క్రమంలో నాకీ వ్యాధి వల్ల మూత్రపిండాల పని క్షీణింపసాగింది. అది 40% పాడయిపోయినట్లు డాక్టర్లు తెలిపారు.

నాకున్న ఏకైక కుమారుడు గ్రాడ్యుయేట్ పూర్తిఅగు నాటికి నేను బ్రతికి ఉండాలనేది నా ఆకాంక్ష. ఇక రెండు రోజులలో గ్రాడ్యుయేషన్ వేడుక జరుగనైయుండగా నాకు గుండెపోటు సంభవించింది. నాకైతే వింతైన రీతిగా ఆ వ్యాధి సంభవించింది. వారానికి 5 లేదా 6 రోజులు పని చేస్తూ లావు శరీరం కాక సన్నగానే ఉండేవాడిని కొలెస్ట్రాల్ కూడా అధికంగా లేదు. నా శరీరంలో నరాలలో వింతైన ప్లేగు నన్ను క్షీణింపచేసిందని దాక్టర్లు పరీక్షలు చేసి తెలిపారు. నాకు గుండె ఆపరేషన్ బైపాస్ చేయుట తప్పదని డాక్టరు అన్ని సిద్ధం చేస్తున్నారు. నా జీవితంలో నాకు ఉద్యోగము, ఇల్లు, నా బిడ్డ గ్రాడ్యుయేషన్ ముఖ్యమే గాని ఊపిరిత్తిత్తులు చితికిపోయి ఉన్నవి.

నేను నా భార్య గుండెలు అవిసిపోయేలా ఎడ్చాము. నా రక్త నాళాలు పరీక్షించుటకు వాడిన డై పదార్థ ఫలితంగా కిడ్నీలు 20% మరలా క్షీణించాయి. క్రమంగా నా మూత్ర పిండాలన్ని మరలా క్షీణించగా అవి మార్చవలసి వచ్చింది. నాకొరకు ఎంతో మంది ప్రార్థిస్తున్నారు. ఆ తర్వాత ప్రార్థన నా కొరకు కిడ్నీ దానం చేసేవారు కావాలని నా భార్యతో పాటు అందరూ ప్రార్థన చేయగా దేవుని ప్రేమ మారుమూల గ్రామంలో ఉన్న నా కుమారుని తండ్రి పాల్ గారు ముందుకు వచ్చి నా ప్రాణమును రక్షించుటకు సిద్ధపడ్డారు. కేవలము క్రీస్తు చెప్పిన మాట నెరవేర్పుగా భావించి చాలా స్తుతించాను.

**"తన స్నేహితుని కొరకు తన ప్రాణము పెట్టువానికంటే ఎక్కువ ప్రేమ గలవాడెవడునులేడు" నేను మిమ్ములను ప్రేమించిన ప్రకారము మీరొకనినొకడు ప్రేమించవలెననుటయే నా ఆజ్ఞ. నేను దాసులని పిలువక స్నేహితులను పిలచుచున్నాను" యోహాను 15:12, 13**

ఈ వాక్యభాగమును వాగ్దానముగా నమ్మాను. క్రీస్తే నా స్నేహితుడైయుండగా నా కొరకు డొనేషన్ చేయుటకు ప్రాణమైన కిడ్నీని నాకు బహుకరించుటలో దేవుని ఆజ్ఞను నమ్మకముగా అవలంబించిన పాల్‌గారునాకు అతి ప్రీతి పాత్రుడు అయ్యాడు. అదే సమయంలో నా భార్య కిడ్నీ ఇవ్వాలని కనిపెట్టుకొనుచుండగా పాల్‌గారు నా భార్యను సమీపించి ఆమె భుజముపై చేయి వేసి నా కిడ్నీ కూడా పరీక్షించనీయండమ్మా నేను రెడీగా ఉన్నాను అన్నాడు. నాకు పాల్‌తో పరిచయములు లేవు. చాలా కొద్దిసార్లు మాత్రమే పలుకరించి ప్రార్థించాను. ఆయన నా కొరకు, నా అనారోగ్యము కొరకు త్యాగము చేయుటకు ముందుకు వచ్చిన రీతిని బట్టి నా చాలా కృతజ్ఞతతో ఉప్పొంగింది.

పాల్‌గారు క్రమంగా జర్నీ ఫెలోషిప్‌లో సభ్యునిగా ఉన్నారు. ఆ సహవాసానికి వెళ్లి సభ్యులను చూచిన జ్ఞాపకం ఉన్నది. నర్సు వచ్చి నా భార్యకు బదులుగా పాల్‌గారిని పరీక్షించగా చక్కగా నా కిడ్నీ మార్పిడికి సరిపోయింది. వెంటనే ఆపరేషన్ ద్వారా పాల్‌గారి కిడ్నీని అమర్చారు. తాత్కాలికంగా బ్రతికాను గానీ బలహీనస్థితిలో ఉన్నాను. నా ఆధ్యాత్మిక స్థితిలో గణనీయమైన మార్పు కలిగింది. ఊహించని రీతిగా నాలో విశ్వాసం అభివృద్ధి చెందింది. నా ప్రార్థనలో

కృతజ్ఞత స్తుతి అధికమయింది. ఎందరో చేసిన ప్రార్థనల ఫలితాన్ని దానితో పాటుగా దేవుడు తన హస్తాన్ని నాపై ఉంచి సంరక్షిస్తున్నారు. నా శరీరముపై 10 మెడికల్ ప్రోసిజర్లు 6 నెలలలో నాలుగు సార్లు ఆపరేషన్లు ఆ తరువాత డయాలసిస్ స్థితికి చేరాను. అప్పుడు పాల్ గారి కిడ్నీ డొనేట్ చేయగా అన్యోన్యత పెంచుకొని అతి సన్నిహితులమై నేడు ఒకే సహవాస సభ్యులుగా ఉన్నాము. 2010 సంవత్సరములో నా శరీరములో అధిక బాధ, భావోద్రేకములు అధికంగా ఉండేవి. ఈ శారీరక మానసిక పోరాటాలలో పాల్‌గారు నా కుటుంబానికి ఆదరణ ఇచ్చారు. ఆయనతో పాటు దేవుని హస్తము చాలా గొప్పగా సహాయము చేసింది. ప్రతి చిన్న అవసరములో యేసు ప్రభువు చాలిన దేవునిగా మాతో ఉన్నారు. దేవుని ఔన్నత్యము సుందరమైన సన్నిధి. ఆయన చిత్తము నెరవేర్చు కర్తవ్యము మమ్ములను ఆశీర్వాదాలను అందించే నిరీక్షణతో నిత్యత్వము గురించి ఎదురుచూచే ధన్యతను ఇస్తున్నవి.

యేసు ప్రభువు మీకు తోడుగా ఉండును గాక. ఆమెన్.

# 52. అస్తవ్యస్థంగా మారిన నా జీవితము విచ్ఛిన్నము కాకుండా నా ప్రభువు నన్ను క్షమించి రక్షించారు.

**జెస్సికా, అమెరికా**

**"నిన్ను ఆశ్రయించిన వారిని నీవు విడచిపెట్టువాడవు కావు. కావున నీ నామమెరిగినవారు నిన్ను నమ్ముకొందురు" కీర్తనలు 9:10**

ప్రభువు నామములో మీకు శుభములు కలుగును గాక. నా బాల్యమంతా చాలా ఆహ్లాదంగా, అందమైన అమెరికా అందించిన సర్వసమృద్ధిలో గడిచింది. అద్భుతమైన ప్రేమ అందించు విశ్వాసులైన తల్లిదండ్రులు నన్ను చాలా గారాబంగా పెంచారు. వారు సండేస్కూలు క్రమము ప్రతి ఆదివారము కూడా క్రమంగా సంఘ ఆరాధనలో పాల్గొనే ధన్యత ఇచ్చారు. క్రీస్తు ప్రేమగలవాడు గనుక ఇరుగు పొరుగు వారి పట్ల ప్రేమ, దయ కలిగి యుండాలని బాగా నేర్పించారు. ప్రేమించి తిరిగి ప్రతిఫలము కోరని ప్రేమ, అవధులు లేని ప్రేమ నేర్చుకోగలిగాను. నాకు ప్రియమైన దేవుడు, నా తల్లిదండ్రులుగా నాకందించిన స్థిరమైన పునాదిగా ఉన్న విశ్వాసాన్ని బట్టి నేను ఎంతో కృతజ్ఞత కలిగియున్నాను. నా భవిష్యత్తు చీకటిమయంగాను, దారిలో ముళ్ళు, గొల్యాతువంటి సమస్యలను ఎదుర్కొనుటకు అవసరమగు వనరులనందించారు. మెస్‌గా ఉన్న పరిస్థితులు మెసేజ్‌గా మార్చగల దేవుడు. నన్ను నా జీవితం ద్వారా దేవుని మహిమపరచు అవకాశమిచ్చారు. నా పసి బాల్యం అమాయకంగా గడిపే 7 సం॥ల వయసులో మొగ్గగా నా పవిత్రత కోల్పోవు సంఘటన మానసికంగా కలదు. దు:ఖ పూరితం చేసింది. మా బంధువులలో ఒక కిరాతకుడు రహస్యంగా నా నోరు నొక్కి నన్ను పాప స్థితికి గురి చేసిన స్థితి. నోరు తెరచి చెప్పుకోలేక ఒకటిన్నర సంవత్సరములు దు:ఖంతో గడిపాను.

ఆ ప్రాంతంలో జరిగే దోపిడిలు గన్‌షాట్ ప్రమాద స్థితిలో నమ్మించి మోసం

చేసిన ఒక స్నేహితునితో పరిచయం కలిగింది. నేను ఒక విశ్వాసినేనని బాప్తిస్మము తీసుకొనదలిచానని చెప్పాడు. మరొకసారి మోసగించబడి యోగ్యత లేని వ్యభిచారిగా మరొక స్త్రీతో అక్రమ సంబంధం ఏర్పరచుకొనగా నా హృదయము విపరీతంగా దు:ఖపూరితమైంది. దిక్కులేని అసహాయ స్థితిలో ఏకాంతంగా ఏడ్చేదానిని నాకు సంభవించిన క్లిష్ట పరిస్థితులలో నా భావాలు, అభద్రత, నా అవమానము, నాబాధలన్నీ కప్పి పుచ్చుకొని ఏమి ఇతరులకు తెలియకుండా ముఖమునకు ముసుగు కప్పుకొన్న పరిస్థితి కలిగింది. దేవునికి తాత్కాలికముగా దూరం అగుటకు అంతులేని నిరాశ నిస్పృహలే కారణ మయ్యాయి. తల్లిదండ్రులు కూడా నాకు దూరమయ్యారు. అద్భుతరీతిగా నాన్నకు సంభవించిన క్యాన్సరు వ్యాధి వల్ల నేను తిరిగి పుట్టింటికి వెళ్ళు అవకాశం కలిగింది. నేను ఆ ఇల్లు ఖాళీ చేసి పోగొట్టుకొన్న తండ్రి ప్రేమను, పోగొట్టుకొన్న దేవుని ప్రేమను పునరుద్ధరించుకోగలిగాను. నాన్నకు అవసాన దశలో 9 నెలలు మనస్ఫూర్తిగా సేవ చేయగలిగాను. క్యాన్సరు వ్యాధి వలన నాన్న ప్రశాంతంగా ప్రభుని సన్నిధి చేరారు.

నాకు బాల్యంలో ఆత్మీయతను అందించి ఆధ్యాత్మికంగా సహాయపడిన స్థానిక సంఘంలో ప్రసంగాలు, బైబిలు స్టడీ నా గాయపడిన హృదయానికి పూర్తి ఉపశమనం కలిగించాయి. మంచి రోజులు, మంచివి కాని రోజులలో సృష్టికర్త మనకు తోడుగా ఉంటాడని గ్రహించాను. ఏది ఉత్తమమైనదో తెలియజేయు దేవునికి మొట్టపెట్టునప్పుడునిగూఢమైన విషయాలను బయలు పరచు దేవుడు నాతో సూటిగా మాట్లాడారు. నా బలహీనతలన్నీ దేవుని దగ్గర ఒప్పుకొని మారుమనస్సు అనుభవాన్ని పొందగా బాప్తీస్మము తీసుకొని పరిశు ద్ధాత్మ సన్నిధి అనుభవించుచూ ఆనందించాను.

బాల్యంలో నేర్చుకొన్న పాట అర్థం చేసుకొన్నాను. ఏదారిన్ ఏగుచున్నావో ఎరుగు ఈ దారి నిజమైన దారి, యేసయ్య నిజమైన దారి. ఇరుకు మార్గమని ఎరుగు పిరికితనము నీలో పెరుకు, పరిపూర్ణ విశ్వాసమొంది పరుగెత్తి పరమందు చేరు. మన కన్నీరంతా కవిలె బుడ్డిలో దాచు దేవుడు, కన్నీరు తుడచి ఆలింగనం చేసుకొని ఆదుకొనే దేవుడు, నా రక్షకుడయి నడిపించు చుండగా, గతాన్ని మరచి క్రొత్త జీవితాన్ని ఆరంభించసాగాను.

నా తండ్రి మరణించిన తరువాత జ్ఞాపకార్థ కూటములో

బ్లెసింగ్ ఇన్ ట్రేజెడి, శ్రమలో లభించు ఆశీర్వాదములు అనే పాట పాడాను. దేవుని కట్టడలను నేర్చుకొనుటకు శ్రమనొందుట నాకు మేలాయెను. నాన్న అమ్మ ఇద్దరు లేని ఆ ప్రాంతంలో ఒంటరిగా జీవించుట కన్నా స్థలము మార్పు మంచిదని గ్రహించాను. క్రొత్త ప్రాంతము చేరి క్రొత్త ఉద్యోగములో చేరి ఆనందంగా క్రొత్త జీవితం కొనసాగించాను.

క్రొత్త జీవితంలో క్రొత్త విశ్వాసంతో నేను గడిపిన జీవితం నాకు ఆహ్లాదాన్నిచ్చింది. నర్సింగ్ కోర్సులో ప్రవేశించి తరువాత పేదలకు, బాధితులకు ఆదరణ కలిగిస్తూ వైద్య పరిచర్యలు కొనసాగించాను. మరలా క్రొత్త విశ్వాసులు, క్రొత్త సహవాసము, క్రొత్త సంఘము ద్వారా ఆధ్యాత్మికంగా ఎదుగు ధన్యత నా ప్రభువు నాకు అనుగ్రహించాడు. నా గతాన్ని తలంచుకుంటే అతి దారుణంగా మోసగించబడి, క్లిష్ట పరిస్థితులలో చేదు అనుభవాలను చవిచూచిన నన్ను ప్రేమతో చేయి పట్టి తన బాహువులలో నన్ను దాచి నాకు క్రొత్త జీవితమిచ్చి నడిపించుచు నా పరిస్థితులన్నీ తారుమారు చేసి అందమైన అతిసుందరమైన భవిష్యత్తునందించిన నా ప్రభువు స్తుతికి పాత్రుడు. నా జీవితం ప్రభువు చేతులలో నుండి సైతాను దొంగిలించకుండా దయతో నా కొరకు ప్రార్థించండి.

ప్రభువా,

నీ జల్దరు వృక్షపు నీడలలో నేనాందభరితుడనైతిని, బలురక్కసి వృక్షపు గాయములు ప్రేమాహస్తములతో తాకు ప్రభూ.

దేవుడు మిమ్ములను దీవించును గాక. ఆమెన్.

# 53. వేదాలసారము గ్రహించిననూ, క్రీస్తే జీవమిచ్చు ఏకైక దేవుడని తెలిసికొన్నాను.

**వేదాచలము, బెంగళూరు**

**"నేనే మార్గము, సత్యము, జీవమునై యున్నాను" యోహాను 14:6**

ప్రభువు నామములో మీకు శుభములు కలుగును గాక.

నేను సాంప్రదాయ కుటుంబంలో సంస్కృత పండితుడగు తాతగారి పెంపకములో హిందు మత ప్రచారకుల సన్నిధిలోబాల్యం గడిపాను. నేను క్రీస్తును తెలుసుకొని గెత్సేమనే మినిస్ట్రీస్ కార్యక్రమాలు చేపట్టి క్రీస్తు ప్రేమను ప్రచారము చేయు విశ్వాసీగా మారాను. తాతగారు గొప్ప వేదాంతుడైననూ నాన్నగారు నాస్తికుడిగా లోకానుసారంగా జీవించువాడు. తాతగారి ఆదర్శాలకు ప్రభావితుడనై మతపరమైన పుస్తకాలు చదువుచూ, నెలల కొలది ధ్యానాలు, వ్రతాలు, ఉపవాసాలతో భక్తి చేయుటకు అలవాటు పడ్డాను.

విద్యాభ్యాసం ముగించి ప్రముఖ బ్యాంకులో ఉద్యోగిగా చేరాను. లోకాశలచే ఉప్పొంగి మార్గము తప్పి వ్యర్థముగా కాలము గడిపేవాడిని. దురాశలకు లోనయ్యాను. నాకు శాంతి లేదు. ఆశీర్వాదములకై అర్రులు చాచాను. వ్యర్థంగా ధనాన్ని ఖర్చు చేయుట వలన అప్పులపాలయ్యాను. ఇంటి బాధ్యతలు నాపై పడినవి. అధిక ఖర్చులు చేసినందుకు నేరస్థునిగా మిగిలాను. చాలా వ్యతిరేకతలు ఎదుర్కొన్నాను. జీవితము చాలా క్లిష్టంగా తోచింది. అవమానాలన్నీ భరించే ధైర్యము లేక మరణము శ్రేష్టంగా తోచింది. విషము తీసుకొవాలనుకున్నాను. మాకు తెలిసిన ఒక సోదరి క్రీస్తు ప్రేమ కలిగిన విశ్వాసీ, నా జీవితాన్ని గమనించి, మంచి బోధ చేయుటకు ఆహ్వానించింది. అసహాయ స్థితిలో ఆమె అభ్యర్థనను అంగీకరించి వెళ్ళాను.

అది 1992 వ సంవత్సరము నవంబరు 14వ తేది ప్రభువు ప్రేమ నన్ను తాకింది. పాప క్షమాపణ క్రీస్తు అవసరత స్పష్టంగా గ్రహించి, నా పాత రోత జీవితాన్ని క్రీస్తు చెంతనుంచి క్షమాపణ కోరాను. క్రీస్తు ప్రేమ, క్రీస్తు క్షమ ఎట్లుండునో ఆ రోజే గ్రహించాను. గతంలో చేసిన పూజలన్నీ వ్యర్థమని గ్రహించాను. సజీవుడైన క్రీస్తు సందేశము చాలా జ్ఞానయుక్తముగా అనుభవ పూర్వకముగా జీవించి నేర్చుకొన్నాను. జీవిత సత్యాలు వాగ్ధానాలను నమ్ముటకు నిర్ణయించుకొన్నాను. నేడే అనుకూల సమయము రక్షణ దినమని చెప్పగా అంగీకరించి ఆనాటి నుండి ఈనాటి వరకు క్రీస్తే నా ప్రభునిగా రక్షకునిగా స్వీకరించాను. నమ్మి బాప్తిస్మము పొందాలి. అపుడు పరిశుద్ధాత్మ అను వరాన్ని పొందగలరను సత్యాన్ని గ్రహించి ఆత్మను పొందాను.

నేను నమ్మిన క్రీస్తు నన్ను పాపము నుండి పూర్తిగా విమోచించారు. సైతాను శక్తుల ప్రభావము నాపైగాని, నా ఇంటివారిపై గాని పనిచేయలేదు. దేవుడు నన్ను తన శాంతితో నింపినను నా స్వంత జనులు, స్నేహితులు నా విశ్వాసాన్ని అంగీకరించలేక నాకు దూరమయ్యారు. నా జీవితము క్రీస్తుతో ఆనందంగా కొనసాగింది. వివాహ జీవితంలో నాకు ఇద్దరు అబ్బాయిలు కలిగారు. ఆనంద్ ఇశ్రాయేలు, మురియానంద కుమార్ ఇమ్మానుయేలు. ప్రభుని కృపను బట్టి ఇంటి వారంతా క్రీస్తు పరిచర్య ద్వారా మంచి విశ్వాసంతో సాక్ష్యమిస్తూ సేవలో కొనసాగుటను బట్టి ఆనందిస్తున్నాను. మా అందరి సేవ కేవలము అతి చిన్న గుడిసెలో ఆరంభించాము. ఎందరో మా ప్రార్థన చేసే కుటీరము చేరేవారు. మానసికంగా కష్టాలన్నిటిలోనున్నవారు అనారోగ్యం బాధపడేవారు స్వస్థత పొందేవారు. పాపంలో నలిగినవారు ఊరట చెంది రక్షణ ద్వారా పాప విమోచన పొంది క్రీస్తులో ఆనందించేవారు.

మా పరిచర్యలో క్రీస్తును ఎరుగని చాలామందికి క్రీస్తు సువార్తను బోధించి రక్షణను దాని ఆవశ్యకతను గుర్తింపచేసేవారము. మా చిన్న ప్రార్థనా సమావేశాలని క్రొత్త వ్యక్తులు చేరి అంతా కలిసి దేవుని జతపనివారిగా, దేవుని ప్రతినిధులుగా స్థిరపరిచారు.

**“భయపడకుము నేను నీకు సహాయము చేసెదను. నీ కుడి చేతిని పట్టుకొనుచున్నాను” యెషయా 41:13**

ఈ వాగ్ధానము నా పట్ల నెరవేర్చారు. దేవుడే నా చేయి పట్టుకొని నడిపిస్తూ అనేక మంది విశ్వాసుల సహవాసంలో ప్రార్థన, వాక్యధ్యానము, పరిశుద్ధాత్మ, కన్నీరు, సహవాస ప్రార్థనలతో మా ప్రార్థనా మందిరములో విశ్వాసులు క్రీస్తు ప్రేమతో సాగిపోయాము. పరిసర ప్రాంతాలలో క్రీస్తును గుర్తించగలిగారు. ఎడతెగక ప్రార్థన చేయాలి. మెళకువగా ఉండి ప్రార్థన చేయాలి. ఉపవాస ప్రార్థన ద్వారా ఆత్మ నింపుదల లభిస్తుందని నమ్మి 5 సార్లు 40 రోజులు క్రమంగా ఉపవాసములో ఉన్నాను. ఆత్మనింపుదల ద్వారా ఆత్మ వరాల గురించి పూర్తి అవగాహన పొందాను.

క్రీస్తును నమ్మిన నాటి నుండి నేటి వరకు 16 సుదీర్ఘ సంవత్సరములలో పరిశుద్ధ గ్రంథమును 29 సార్లు చదువగలిగాను. నా ఇద్దరు బిడ్డలు నా పరిచర్యలో సహకరించి దైవ సేవలో నిమగ్నమయ్యారు. సువార్తను ప్రకటించువారి పాదములు సుందరములు. ఆ ధన్యత ప్రభువు మా కుటుంబానికి ఇచ్చి దేవుని మహిమపరిచే కృపను ఇచ్చారు. నేను నా ఇంటివారును యెహోవానే సేవించెదము. యెహోషువ వలె క్రీస్తు పరిచర్యలో సాగిపోవుచున్నాము.

క్రీస్తే నిజమైన దేవుడు అని తెలుసుకొని అందరూ నిత్య రాజ్యంలో ప్రవేశించు నట్లు సువార్త చాటించి, ప్రార్థన చేద్దాం. ఆమెన్.

# 54.ప్రభుని సేవ చేయుటకు నా కు నా తల్లి జన్మ ఇచ్చింది గనుక సేవ చేస్తు క్రీస్తులో ఆనందిస్తున్నాను

**ఫ్రెడ్డి పాల్ గారు, కర్నూలు**

**"నా వెంబడి రండి నేను మిమ్ములను మనుష్యులను పట్టు జాలరులనుగా చేతునని వారితో చెప్పెను" మత్తయి 4:19**

పరిచయము :

మనుష్యులను పట్టు జాలరిగా ఉండుటకు నీకు జన్మ ఇచ్చానని నా తల్లి వెంకట రమణమ్మ నాకు తెలిపింది. దేవుని సేవ కొరకు ప్రోత్సహించింది.

నా పేరు ఫ్రెడ్డి పాల్ యేసన్న గారు మా నాన్న తోబుట్టువుగా జన్మించారు. మా తాతయ్య నరసింహా స్వామి నానమ్మ కమలమ్మ ఆమె స్నేహితుని ద్వారా కాథలిక్ విశ్వాసంలో ఉంటు అందరిని అదే నమ్మకములో పెంచింది. పెదనాన్న చిన్నయ్య తరువాత ఇద్దరు మగ పిల్లలు. ఒక పాప చనిపోయారు. 6వ వాడు యేసన్నగారు. ఆ తరువాత వ్యాకుల మేరీ ఆయన సేవలో చాలా సహాకరించింది. స్వంత రైసు మిల్లులు ఉండేవి. మా తల్లిదండ్రులకు ఒక సంవత్సరములో బాబు పుట్టి చనిపోయాడు. అమ్మ చూడలేదు. 1964వ సంవత్సరములో యేసన్న ప్రభువును నమ్మి సేవ చేశారు. మా అమ్మ నాన్నలకు యేసయ్యను నమ్ముకోవాలని సలహా ఇచ్చారు. ఈ సారి పుట్టిన బిడ్డ బ్రతికితే ఏమి చేస్తారని ప్రశించగా మా అమ్మ వెంటనే దేవుని సేవకు సమర్పిస్తానని తెలిపింది. ఆ మాట నమ్మకంగా నెరవేర్చింది. ప్రభువు చిత్తములో 1966 సంవత్సరము మార్చి 9వ తేదిన పుట్టాను. ఫ్రెడ్డిపాల్ లను పేరు పెట్టారు. నా తల్లి దైవ భక్తిలో నన్ను పెంచింది. నా బాల్యంలో చేయి విరిగింది. అదే కట్టుతో స్కూలుకు వెళ్ళెవాడిని. నేను 10వ తరగతి ఫేయిల్ అయ్యాను. తెలుగులో సున్న మార్కులు వచ్చాయి. ఆ రోజుల్లో అందరు ఏదో పని చేసి డబ్బులు సంపాదించేవారు. అమ్మ నేను డబ్బు సంపాదించుటకు గాని

వ్యాపారము చేయుటకు ఎన్నడు సమమ్మతించలేదు. నిన్ను డబ్బులు సంపాదిస్తావని కనలేదు. కేవలము దైవ సేవ చేయాలని కన్నాను అనేది. "ప్రభువా, నేను నీ పని చేస్తాను, నీవు నా పని చేయి అని ప్రార్థించాను. ఆ తరువాత యేసన్న గారి దగ్గరకు కొంత కాలమయ్యాక వచ్చి కలిసాను. నీవు వచ్చావు మంచిదే అయితే ఉపవాస ప్రార్థన చేసుకో అని చెప్పారు. యేసన్నగారు నిర్వహిస్తున్న క్రూసెడ్ మీటింగులకు నన్ను మిషనరీగా ముందు వెళ్ళమన్నారు. శారదా కాలనీలో ఆ రోజులలో చిన్న చర్చి ఉండేది. మదన పల్లిలో మీటింగులు ఆరంభించాను. 1990లో పాటలు పాడసాగాను. నేటికి అనేక ప్రాంతాలు తిరిగి 14 లక్షల కి.మి. ప్రయాణించాను. అనేక ప్రాంతాలలో మీటింగులు పెట్టించాను. కర్నూలు ప్రాంతంలో సేవ చేస్తున్నాను. 6000 మంది ఉన్న చర్చి నిర్వహణ గత సంవత్సరము 1000 మందికి ఆ తరువాత 1000 చర్చిలు కట్టబడగా 1075 మందికి బాప్తిస్మములు ఇచ్చాము. వివిధ దేశాలు పర్యటించాము. దక్షిణ ఆఫ్రికా, సింగపూరు పర్యటించాము. దక్షిణ ఆఫ్రికా, సింగపూరు, అండమాను వెళ్ళి సేవ చేశాము. చాలా పాటలు రాసాను. చాలా సి.డిలలో పాటలు పాడి దేవుని ఘనపర్చు సేవ చేస్తున్నాను.

నేడు నేను పాడిన పాటలు అనేక ప్రాంతాలలో గుర్తింపు పొందాయి.

ఉదా :- శాశ్వతమైనది నీవు నా యెడ చూపిన కృప మరియు పరిశు ద్ధాత్మ పాటలు ముఖ్యమైనవి. దేవుని సేవ చేయుటకు నాకు చాలా ఇష్టంగా ఉండేది. మంచి మాటలు, మంచి పనులు, మంచిగా పాడుటను బట్టి మంచి అని మనుష్యులు చెప్పుట గాని దేవుడే నీవు మంచివాడవని సాక్ష్యమివ్వాలి. అది నేను కోరతాను అని నా తల్లి నాకు మంచి మాటలు చెబుతూ ధైర్యపరచేది. ఆ రోజుల్లో నాన్న మరణము మా అందరికి చాలా దు:ఖం కలిగిందిచింది. అమ్మ ఏడ్చుట నేను చూడలేకపోయేవాడిని ధైర్యం చెప్పి నా దు:ఖము నాలోనే ఉంచుకొని ఇద్దరు చెల్లెలను ఒక తమ్ముడిని ఓదార్చాను. ఎక్కువ ఏడ్చకుండా కనిపెట్టి చూచాను. నేను సంపూర్ణ సేవకు వెళ్ళవలసి ఉన్నదని నా తల్లితో ఇంట్లో వారితో చెప్పాను. గొల్లున ఏడ్చారు. నీవు అమాయకుడివి మతిమరుపు పిల్లవాడివి కదా ఏమి తింటావు? ఎక్కడ పడుకుంటావు ఎలా జీవిస్తావు అని అమ్మ తోబుట్టువులంతా చాలా ఏడ్చారు. నా జీవితం గురించి బాధ పడ్డారు.

# 55. ఎముకలలో అగ్నిని కలిగియున్న దైవజనుడు క్రీస్తు ప్రేమతో చేసిన పరిచర్య సాక్ష్యము

**బెన్‌సన్ ఇడహెూసా, నైజీరియా, ఆఫ్రికా,**

**"పరిశుద్ధాత్మ మీమీదికి వచ్చినపుడు మీరు శక్తినొందుదురు గనుక మీరు యెరూషలేములోను యూదయ, సమరయ దేశములయందంతటను భూదిగంతముల వరకు నాకు సాక్షులై యుందురని చెప్పెను" అపొ 1:8**

ప్రభువును సేవించుటలో గొప్ప దీవెన దాగి ఉంది. గొప్ప సేవ చేసి క్రీస్తును సేవించిన వారి పాదాలు సుందరమైనవి. ఆశీర్వాదకరమైన జీవితం చిరస్మరనీయాలు. అట్టి దైవజనుడు బెన్‌సన్ జీవితం కొనియాడదగినది. నైజీరీయా దేశంలోని ఒక మారుమూల గ్రామములో నివశిస్తున్న అన్య కుటుంబంలో జాన్, శారా దంపతుల నాలుగవ సంతానంగా బెన్ జన్మించాడు. మొదటి ముగ్గురు బిడ్డలు సామాన్యమైన ఆరోగ్యంతో ఉండేవారు.

బెన్ మాత్రము పుట్టినప్పటి నుండి అనారోగ్యముతోనే ఉండేవాడు. తల్లి ప్రేమతో ఓర్పుతో బెన్‌కు పరిచర్యలు చేస్తూ కాలమంతా బెన్ కొరకు వినియోగించే భార్యపై చాలా విసిగికొనేవాడు. బుజ్జి వెంబడి జబ్బుతో నలిగి పోయిన బెన్ దిగజారిపోతుండగా తల్లితో తండ్రి "ఇదిగో నీ కుమారుడు మరొక సారి జబ్బు పడితే, వాడు నా ఇంట్లో ఉండరాదు. కుప్ప తొట్టిలో పడవేయాలి. లేకపోతే నీవు కూడా నా ఇంట్లో ఉండ తగవు. చాలా కఠినమైన నిర్ణయమును బట్టి తల్లి చాలా దు:ఖించింది. ఆ రాత్రి చల్లబడిన తరువాత వారు నివసించే గుడిసె నుండి నెలల పసికందును చిన్న గుడ్డలో చుట్టి 100 గజాల దూరంలో ఉన్న కుప్పతోట్టెలో పడవేసి ఏడుస్తూ వెను తిరిగి వచ్చింది. సరిగ్గా 2 గంటలు గడిచే సరికి భయంకరమైన వర్షం వచ్చింది. దూరంగా పసివాడి ఏడ్పు దయనీయంగా వినిపించగా ఆ తల్లి గుండె చెరువయింది. దు:ఖంతో ఆ చిమ్మ చీకటిలో పరుగెత్తి పసివాడిని చేరిన తల్లి ఆ పసికందును

గుండెలపై చేర్చుకొని వెక్కి వెక్కి ఏడ్చింది. బాబు దేవుడే నిన్ను కనికరించాడు. నీవు బ్రతికావు అంతే చాలు అని పలికింది. ఆమె కాస్త భయపడింది. భర్త వచ్చి బాబును తిరిగి తెచ్చానని తెలిస్తే ఆమెను ఇంటి నుండి తరిమివేస్తాడనే భయపడింది. అంతలో జాన్ ఇల్లు చేరి "ఇదిగో వాడిని మరలా తెచ్చావా? కుప్పతొట్టిలో పడవేసి రాలేదా? రేపు అయినా ఆ బిడ్డను పడేసి రావాలి అని బెదిరించాడు. శారా చాలా భయపడి దు:ఖపడి ఇక భర్త సహించలేడని తలంచి ఆ బిడ్డను రక్షించుకొనే మనస్సుతో తన భర్త ఇల్లు విడిచి కష్టపడి కూలి చేసి బిడ్డను బ్రతికించాలని నిర్ణయించుకొన్నది. కన్న తల్లి ప్రేమ ఎంత త్యాగాన్నయినా చేయగలదు కద. ఆమె పుట్టింటికి వచ్చి కష్టపడి పని చేస్తూ వారికి సహాయం చేయుచూ బిడ్డను పెంచింది. ఆమె ప్రార్థన ఫలించి ఆరోగ్యంతో పెద్దవాడయిన బెన్‌ను చూచి అందరు ఆశ్చర్యపడేవారు. ఒక రోజు శారా భర్త వ్యాపారము నిమిత్తము శారా గ్రామము చేరి తన బిడ్డ బెన్ ఆరోగ్యంగా ఉండుట చూచి అయిష్టతతోనే పలుకరించి తిరిగి తనతో ఇల్లు చేరాలని కోరాడు. శారా భర్తను చేరింది. 8వ ఏట భర్తను ఒప్పించి స్కూలులో చేర్పించాలని బ్రతిమిలాడింది. స్కూల్‌లో చేరిన బెన్ చాలా శ్రద్ధగా చదువుకునేవాడు. ఇంగ్లీషు నేర్చుకొనుటకు శ్రద్ధ వహించేవాడు. ఒక రోజు జాన్ కుమారుడైన బెన్‌ను పిలిచారు. బెన్ చాలా ఆశ్చర్యపడ్డారు. ఎందుకనగా ఏనాడు తండ్రి తనపై ప్రేమ చూపేవాడు కాదు. బెన్, నీవు నా తమ్ముడి ఇంటికి వెళ్ళి వ్యవసాయము చేస్తూ పనులు నేర్చుకోవాలి. అని చెప్పగానే బెన్ చాలా ఏడ్చాడు.

"అమ్మా, నన్నెందుకు నాన్న దూరంగా పంపదలిచాడు? అని అడిగినపుడు జాన్ కోపము పట్టుదల గ్రహించిన తల్లి "బాబు నీ కోసం రోజు ప్రార్థన చేస్తాను, నీ పట్ల దేవుని దయ ఉంది. ఆయనే నిన్ను సంరక్షిస్తాడు" అని కన్నీటితో తెలిపింది.

ఆ తల్లి శారా, ప్రేమతో అల్లిన చాప నిచ్చింది. "అమ్మా, నీ పూజలపై నమ్మకం లేదు. నీ దేవుడు నీ ప్రార్థన వినడు. నేను ఏదో రీతిగా బ్రతుకుతాను. నా కోసము బాధపడవద్దు. అన్నాడు. బెన్ చిన్నాయన జోసఫ్ గారి ఇంట్లో కష్టమైన పనులన్నీ నేర్చుకొని పొలము పనితో పాటు ఇంటి పనులు చేసేవాడు. చాలా కష్టమైన పని చేస్తూ రాత్రి వేళలో చిన్నాయన పిల్లలతో కథలు చెప్తూ గడిపేవాడు. ఆ పిల్లలంతా స్కూలుకు వెళ్ళి చదువుకునేవారు. బెన్‌కు కూడా

చదువుకోవాలనే జిజ్ఞాసతో జోసఫ్ గారిని చేరి "చిన్నాయనా నన్ను కూడా స్కూల్లో చేర్పించవా?" అని అడిగాడు. బెన్ నా దగ్గరకు నీవు ఎందుకు వచ్చావు? పొలము పనులు చేయాలి కద! నీకెందుకు ఈ చదువు పో చారాకు పడ్డాడు.

బెన్ పగల పని చూస్తూ తన తమ్ముళ్ళతో కలిసి వారి పాఠాలు వినేవాడు. చాలా శ్రద్ధగా పనులు చేస్తూ పాటలు నేర్చుకొనేవాడు.

ఒక రోజు తండ్రి పెద్దన్నయ్య బెన్‌ను చూడడానికి వచ్చారు. 14 సం॥ వయసు వచ్చాక తల్లిని చూచి చాలా సంతోషించాడు. బెన్‌కు చదువుపట్ల ఆసక్తి గమనించి 12 మైళ్ళు నడిచి వెళ్ళే ఊరిలో పాఠశాలలో చేరాడు. ఆ తరువాత బెన్ నాన్నమ్మ చదువుకోవడానికి పట్టణానికి తీసుకొని వెళ్ళింది. నాన్నమ్మ దగ్గర ఉంటూ వార్తా పత్రికలు అమ్మి డబ్బు సంపాదించి అవసరాలు తీర్చుకుంటూ నాన్నమ్మకు ఆర్థికంగా అండగా ఉండేవాడు. బెన్ మేనత్త ఒక హొటలు నడిపేది. అక్కడ పని చేయవలసి వచ్చింది. క్రమ శిక్షణతో శ్రద్ధగా కష్టించి పని చేయుట వల్ల అందరూ ప్రేమించేవారు. ఒక సారి వాళ్ళ నాన్న జాన్ వచ్చి బెన్‌ను చూచి ప్రేమతో మాట్లాడినందుకు సంతోషించాడు. తండ్రి ప్రేమ పొందినందుకు చాలా ఆనందించాడు. బెన్ స్వకీయులంతా విగ్రహారాధికులు అయిననూ బెన్ తన స్నేహితుల ద్వారా చర్చిలో పాటలు క్రీస్తు కథలు వినుటకు ఆదివారాలు వెళ్లి ఆనందించేవాడు.

చర్చికి వెళ్లుటకు ముందుగా ఒక రోజు స్నేహితులతో ఆటలాడుచుండగా పాటలు వినిపించాయి. లోపల పాస్టరుగారున్నారు. చిలిపిగా బంతితో అద్దం పగిలేలా బెన్ విసరగా అది పాస్టరు గారికి తగిలి వెనక్కు వచ్చి బెన్ చాతిని గాయపర్చగా వాపు వచ్చి క్రిందకు పడిపోయాడు. పాస్టరుగారు వచ్చి బెన్‌పై ప్రేమ చూచి ప్రార్థించగా స్వస్థత లభించింది. బాధించిన పాస్టరుగారు చూపిన ప్రేమను బట్టి క్రీస్తు గురించి మరెక్కువగా తెలిసికోవాలని ఆశించాడు. ఒకరోజు చర్చికి వెళ్ళి రక్షణ సువార్త విని ప్రసంగమయిన వెంటనే యేసు క్రీస్తును రక్షకునిగా అంగీకరించినవారు వేదిక చేరండి అనే ఆహ్వానాన్ని అందుకొని మోకరించగా ఆ మట్టిలో వినయముగా ఉన్న బెన్నిపై చేతులుంచి ప్రార్థించాడు. మోకరించిన బెన్‌పై పరిశుద్ధాత్మ ప్రభావం తాకింది. రక్షణానందంతో పైకి లేచి స్తుతించాడు. పాస్టరు గారు ఇంటికి పిలిచి యోహాను సువార్త అందించారు. అది బాగా చదివి యోహాను సువార్త ద్వారా పాస్టరుగారు చెప్పిన వాటిని

బాగా నేర్చుకున్నాడు. ప్రతి బుధవారం, శుక్రవారం, ఆదివారం క్రమంగా చర్చికి వెళ్ళేవాడు. బెన్ జాతిలో ప్రపథమంగా క్రీస్తును అంగీకరించిన వాడైనందున ఇతరులతో నీ సాక్ష్యము చెప్పాలని పాస్టరుగారు ప్రోత్సహించారు. బెన్ జాతిలో విశ్వాసిగా బెన్ అత్తకు సువార్త చెప్పగా లక్ష్యపెట్టలేదు. కాని తన స్నేహితుడు సామేల్ విని నమ్మి రక్షింపబడ్డాడు. బెన్ పని చేసే హెూటల్‌కు ఆటలో స్నేహితుడైన బెర్నార్డుకు క్రీస్తు గురించి చెప్పగా నిరుత్సాహ పరచి తక్కువ జాతి వెళ్ళె చిన్న చర్చి వద్దు పెద్ద చర్చికి వెళ్ళు అన్నాడు. బెన్ నిరాకరించి నన్ను రక్షణలోకి నడిపించిన వారిని వదులుకోను అన్నాడు. తన సాక్ష్యము చెప్పుచు కనబడే వారికి కరపత్రములు అందించే ఎముకలలో అగ్ని ఉన్న వ్యక్తిగా జీవించాడు. తన స్వకీయులు పూజలు చేసిన బోజనం తిన్నప్పుడు బెన్ పస్తుండేవాడు. “తెల్ల దొరల మతం వద్దు” అని తల్లిదండ్రులు, తోబుట్టువులు అపహసించేవారు. బెన్ పాస్టరుగారు దైవ వాక్యము వివరించగా

“అందరు పరిశుద్ధాత్మ నిండుకొనిన వారై ఆ ఆత్మ వారికి వాక్ శక్తిని అనుగ్రహించిన కొలది అన్య బాషలతో మాట్లాడసాగిరి” అపో 2:4

బెన్ నీవు పరిశుద్ధాత్మను పొందితే మరింత ఆసక్తితో సేవ చేయగలవని నా ధృఢ నమ్మకము. అదే ఆజ్ఞ తన శిష్యులకు ఇచ్చాడు గనుక చేతులుంచి ప్రార్థిచమని నీవు కోరావు గనుక చేస్తున్నానని పాస్టరు చెప్పి ప్రార్థన చేశాడు. తాతగార బెన్‌కు ఇచ్చిన పేరు “ఇడహెూసా” దీనికి అర్థము యెహెూవాయందు లక్ష్యముంచువాడు. ఆయన పేరుకు తగిన విధంగా జీవించాలని కోరాడు. తాత గారి సమయంలో బాటా కంపనీలో ఉద్యోగంలో చేరాడు. ఆ సొమ్ముతో ఉన్నత విద్య చదువుకోసాగాడు. తల్లిదండ్రులకు నూతన వస్త్రములు, తోటి వారికి బహుమతులతో స్వంత ఇల్లు చేరాడు.

తన తల్లిదండ్రులకు బెన్ క్రీస్తు సువార్త బోధించి నమ్ముకొని విగ్రహాలు జీవం లేనివి గనుక వదిలిపెట్టి సమాధానము పొందుడని ప్రాధేయపడగా కులాచారాలు వదిలితే సంఘంలో బెన్ జాతికి అవమానం కలుగును ఆ దేవతలు కోపం తెచ్చుకుంటారని నిరుత్సాహ పరచుటకు ప్రయత్నించారు. మీ కోసం రోజు ప్రార్థన చేస్తాను. మీరు మారాలి అన్నాడు. ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ వాక్యము బోధించేవాడు. అధికారులతో రెండు రోజులు సెలవు కావాలని అడిగి వారంలో శని ఆదివారములు ప్రతి గ్రామానికి

స్నేహితులతో వెళ్ళి గ్రామాధికారి అధికారం గౌరవిస్తూ అనుమతి తీసుకొని సువార్త ప్రకటనలో పాటలు పాడి ఆరాధించి వాక్యం బోధిస్తూ రోగుల కొరకు ప్రార్థించేవాడు. ఒక స్త్రీకి చాలా కాలంగా మూర్ఛ రోగిగా ఉండగా ప్రార్థన ద్వారా ఆమె స్వస్థపడుట చూచి అనేకులు క్రీస్తును అంగీకరించారు. తల్లి బలమీన స్థితిలో రోగిగా ఉండగా ప్రార్థించిన బెన్, విగ్రహాలన్ని కాల్చి వేశాడు. ఆమె స్వస్థత పొందింది. శాంతి సమాధానం కలిగాయని సాక్ష్యమిచ్చింది. బిని జాతి వారికై సేవ చేయుటలో ఆనందించేవాడు. తల్లికి ప్రార్థన చేయు విధానాన్ని నేర్పాడు. ఒక రోజు దేవుని స్వరాన్ని స్పష్టంగా విన్నాడు.

"బెన్ ప్రపంచమంతటికి సువార్త ప్రకటించుటకు నిన్ను పిలిచాను గనుక నీవు సువార్త ప్రకటించుచుండగా అనేక అద్భుతాలు నీ ద్వారా జరిగించి వాక్యమును స్థిరపరుస్తాను" అని తెలిపాడు. వెంటనే దేవుని సన్నిధి బెన్ పరుండిన గది అంతా ఆవరించింది. అనేక గ్రామాలలో బెన్ సేవా ఫలితంగా అద్దె ఇంటిలో కొనసాగిన సేవ వందలాది మంది చేరినపుడు సంఘముగా ఏర్పడగా తరుచుగా వెళ్ళి వాక్యము బోధించేవాడు. బెన్ వివాహం కొరకు ప్రభువు చిత్తంలో కని పెట్టి ప్రార్థించాడు.

మార్గరైట్‌ను నీ కొరకు సిద్ధపరిచానని తెలియచేవాడు. ఆమె అన్యురాలు, రోజు పూజ చేయుటలో ప్రసిద్దురాలు, నీవు నాకు భార్యనగుదువని ప్రభువు చెప్పారని సువార్త బోధించగా ఆమె బెన్‌ను అపహసించింది. ఒకరోజు బెన్ అన్ని గృహాలు దర్శిస్తూ మార్గరేట్ ఇల్లు చేరాడు. అందరూ ఏడుస్తూ కనిపించారు. ఆమె మామయ్య కుమార్తె వ్యాధి వల్ల ఆ రోజు ఉదయం మరణించిందని తెలిపారు. బెన్ ఆమె ఉన్న గదిని చేరి నేను సేవిస్తున్న దేవుడు తప్పక మీ పాపను బ్రతికిస్తాడు అని తెలిపాడు. ప్రార్థించుటకు అనుమతి కోరాడు. స్నేహితులతో బెడ్ దగ్గర మోకరించి ప్రార్థించగానే తుమ్మి పాప లేచింది. అందరు అవాక్కయ్యారు. అందరు గది చేరి ఆశ్చర్యం ఆనందంతో నిలిచారు. మార్గరేట్ బెన్ నమ్మిన దేవుడు గొప్ప శక్తిమంతుడని నమ్మింది. ఆమె అపహసించినందుకు పశ్చాత్తాపపడింది. మారుమనస్సు పొంది రక్షణ అనుభవం పొందింది. వారి వివాహము ఆనందంగా ముగిసింది. భార్య సహకారముతో ప్రార్థన ద్వారా మంచి స్థలము మందిరానికి పొంది ఘనమైన సేవ చేవారు. ఒకసారి ప్రార్థన కావాలని ఇద్దరు వ్యక్తులు బెన్ దగ్గరకు రాగా

ప్రభువు బెన్‌కు వారు దురుద్దేశ్యముతో వచ్చారని తెలిపారు. వారు దేవునిని శక్తిని ఎదురించు సందర్భాలు నష్టాలు తెలిపి ప్రార్థించగా అయ్యా, మేము కాలిపోవుచున్నాము క్షమించండి మాంత్రిక గురువు మీపై భూత శక్తిని పంపి పక్షవాతం రప్పించాలని మమ్ములను ప్రయోగించు పద్దతులు చెప్పి పంపగా వచ్చాము. కాని మీ దేవుడు శక్తిమంతుడు, గొప్పవాడు అన్నారు. బెన్ వారికి సువార్త చెప్పి ప్రార్థించాడు. వారు రక్షణ పొంది వెళ్ళి గురువు దగ్గరకు వచ్చి చెప్పగా వెంటనే గురువు వచ్చి "నీకు ఈ గొప్ప ఎలా వచ్చింది" అన్నాడు. ఇది దేవుని శక్తి సులభంగా రాదు. క్రీస్తును నమ్మాలి అని తెలిపాడు.

వెంటనె మాంత్రికుడు సువార్తకు లోబడి రక్షణ పొందాడు. ఆ తరువాత బెన్ బైబిలు తర్ఫీదు కొరకు అమెరికా వెళ్ళుటకు ప్రభువు ద్వారాలు తెలిచాడు. బెన్ ప్రసంగాలకై శక్తి గల ప్రార్థనలను బట్టి అనేక దేశాల నుండి ఆహ్వానాలు అందుకున్నాడు. ఎముకలలో అగ్ని మండుచుండగా తన స్వజనులు నశించి పోవుట చూచి ఆత్మయందు తీవ్రత కలిగి పరిశుద్ధాత్మ నడిపింపును బట్టి 3 సంవత్సరముల కోర్సు 2 సం॥లలో ముగించి తన స్వంత దేశం చేరాడు. విమానాశ్రయంలో భార్యతో సహా 20 మంది ఎదుర్కొనుటకు రాగా అందరు ఆత్మాభిషేకాన్ని పొంది క్రిందపడి భాషలు కూడా మాట్లాడారు. ఆత్మతో నింపబడి నట్లు బెన్‌ను వారు గుర్తించారు. ఎన్నో అద్భుతాలు జరిగినవి. ఒక వ్యక్తి మేడ పై నుండి పడి మరణించగా ప్రార్థించిన బెన్ అద్భుతం చూచాడు. దిక్కులేని స్థితిలో లేమిలో ఉన్న బెన్‌ను దేవుడు గుర్తించి కనికరించి గొప్ప ప్రార్థనా యోధునిగా మార్చారు.

దేవుడు మిమ్ములను కూడా మార్చగలడు ప్రార్థించండి. ఆమెన్

# 56. కారుణ్య కిరణమని పేరుగాంచిన, ఐడాస్కడ్డర్ సి.యం.సి వెల్లూరులో వైద్యశాలకు గణనీయమైన సేవలందించింది.

**ఐడాస్కడ్డర్, అమెరికా / వెల్లూరు.**

"బుద్ధిమంతులైతే ఆకాశమండలములోని జ్యోతులను పోలినవారై ప్రకావించెదరు. నీతి మార్గముననుసరించి నడుచుకొనునట్లు ఎవరు అనేకులను త్రిప్పుదురో వారు నక్షత్రము వలె నిరంతరము ప్రకాశించెదరు". దాని 12:3

ప్రభువు నామములో మీకు వందనములు!

అమెరికా దేశములో సర్వసంపదలతో గొప్ప అనుకూల వసతులతో దివ్యంగా బాల్యాన్ని గడిపిన 20 సంవత్సరముల యువతి ఐడా తన జీవితానుభవంలో సంభవిచిన సంఘటన ఆధారంగా ఆమె దృక్పథము దేవుని కొరకు తోటి మానవుల కొరకు నాటి నుండి నేటి వరకు దిగ్విజయంగా కొనసాగు వైద్యశాల పరిచర్యల ఫలితాలు లెక్కించలేము. ఆమె ఒంటరి పోరాటము ఫలించింది. 122 సంవత్సరాల క్రితము ఐడా తల్లిదండ్రులు అమెరికా దేశము వదలి క్రీస్తు ప్రేమ వారిని బలవంతం చేయగా ఇండియాలో దక్షిణ భారత దేశంలో తమిళనాడు ప్రాంతములో సువార్త సేవ చేయు సమయంలో ఐడా జన్మించింది. బాల్యము ఇండియాలోనే గడిపి తిరిగి అమెరికాలో యవ్వనము వరకు కాలము గడిపింది. తల్లిదండ్రులు "అమ్మా, ఇదే నీ దేశము ఇక్కడనే పుట్టావు" అని చెప్పినపుడు ఆమె సరిగా అర్థము కాలేదు. అమెరికాలో జీవితమంతా పరిశుభ్రమైన వీధులలో, సౌకర్యవంతమైన ఇళ్ళతో సుందరంగా ఉండే ప్రదేశము అమెరికాతో ఇండియాను పోలిస్తే ఆమెకు నరకములాగ తోచేది. మద్రాసు వరకు విమానంలో ప్రయాణించి ఆ తరువాత దిండి వనం వరకు రైలు ప్రయాణం చేయవలసి వచ్చేది. దారిలో దారిద్ర్యముతో నిండిన బిచ్చగాళ్ళు చేతులు చాపి యాచించిన విధం బాధ కలిగించేది. అమెరికా చల్లని ప్రాంతము, ఇండియా చాలా వేడి దేశము, పైకి లేచే దూళి, మరొప్రక్క రణగొణ ధ్వనులు, దుర్వాసనలు ఆమెను కలవరపరిచాయి. ఇంతలో మిషనరీగా ఇండియాలో ఆమె తల్లికి వ్యాధి వల్ల నీరస స్థితికి చేరింది.

అమ్మకు పరిచర్యలు చేస్తూ ఇండియాలోనే కాలు గడిపే అవసరత కలిగింది.

మొదటి అనుభవం :-

ఆమె తల్లితో విశ్రాంతి తీసుకునే సమయంలో ఆమె ఇంటి తలుపు తట్టిన ఒక బ్రాహ్మణ యువకుడు తన భార్య 14 సంవత్సరాల వయసులో గర్భవతియై ప్రసూతి వేదనతో బాధతో ఉన్నదని ఆమె వచ్చి తగిన సహాయము చేయాలని కోరాడు. ఐడా తండ్రి జాన్‌గారు ఒక డాక్టరుగారైననూ ఆ యువకుడు ఆయన పరిచర్యను తిరస్కరిస్తూ ఐడా తోడుగా వస్తానని అడిగిననూ "మగవారు ప్రసూతి చేయు సద్ధతి మాకు వద్దు" అని వెళ్ళిపోయాడు ఆ తిరస్కారము ఐడాను కలవరపరిచింది. తండ్రి "అమ్మా, నీవు ఈ సంఘటన మర్చిపో అని సముదాయించాడు"

రెండవ సంఘటన :- ఐడా నాన్నగారు డాక్టరుగా మంచి వైద్యం చేయుచుండగా ఐడా కూడా డాక్టరుగా అమెరికా నుండి వచ్చిందనే అపోహతో ఒక ముస్లిం యువకుడు కూడా తన భార్యకు ప్రసూతి నొప్పులు వచ్చాయని తెలిపాడు. రమ్మని ఐడాను పిలిచాడు మా నాన్న వస్తాడని చెప్పగా "వద్దమ్మా, మగ డాక్టర్లు మాకు వద్దు అని, ఆడవారు డాక్టర్లు లేరు కద! నా భార్యకు మరణము తప్పదని ఏడుస్తూ వెళ్ళిపోయాడు. ఐడాకు చాలా దు:ఖము కలిగింది. ఇట్టి మూఢ నమ్మకాల వల్ల మరణాన్ని ఆహ్వానిస్తున్నారని చాలా చింతించింది.

మూడవ సంఘటన :-

తరువాత అమ్మాళ్ అనే పదానికి మేడం అని అర్థం. ఆ మూడవ వ్యక్తి పిలుపు విని తలుపు తీసింది. ఐడా తన తలంపులతో గత ఇద్దరు వ్యక్తులు మనసు మార్చుకొని తిరిగి వచ్చారేమోనని ఆనందించింది కాని వారు కాదు. ఈ సారి హిందూ ముదిలియార్ ఆ వ్యక్తి ఐడా కాళ్ళపై పడి ఇంటి ఇంటిలో బాధపడు భార్యను రక్షించమని ప్రాధేయపడ్డాడు. అయ్యా, నేను డాక్టరును కాదు నేను సహాయము చేయలేనని చెప్పింది. ఐడా ఈ ముగ్గురు వ్యక్తుల భార్యలకు ఎలాంటి సహాయము చేయలేకపోయినందుకు చాలా దు:ఖించింది. ఐడా ఆలోచించసాగింది, ఒక మైలు దూరంలో ముగ్గురు వ్యక్తులు మరణించుట గమనించి ఎన్నో లక్షల మంది ఇదే సమస్యను ఎదుర్కొనుచున్నారా? అని బాధ పడింది. ఒక నేను ఇండియాలో జీవిస్తూ నేను ఈ మరణాలు చూడలేనని తలంచి, తిరిగి అమెరికా వెళ్ళిపోవాలని నిర్ణయించుకొన్నది. ఆ ఉదయాన్నే

కిటికి గుండా చూడగా ముగ్గురు స్త్రీలు మరణించగా వారి చావు మేళం వినిపించింది. భోరున ఏడుస్తూ ఆమె తన తల్లిదండ్రులతో సూటిగా చెప్పింది."అమ్మా, నాన్న నేను అమెరికా వెళ్ళి డాక్టరు కోర్సు చదువుతాను. నేను తిరిగి వచ్చి ఇండియాలో స్త్రీలను నా వైద్యంతో రక్షిస్తాను అని దృఢంగా తెలిపింది. ఆమె నిర్ణయము మార్చుకోలేదు. వెంటనే 1895వ సంవత్సరములో ఫిలదెల్ఫియా నగరములో మహిళా వైద్య కళాశాలలో చేరింది. ఆమె వైద్య విద్య ముగించే సమయంలో లూయిసా అనే ఇండియా మిషనరీ నుండి ఒక ఉత్తరము అందుకున్నది. వెళ్ళూరులో స్త్రీలకు వైద్యశాల నిర్మించాలంటే ఆ రోజులలో 50 వేల డాలర్లు అవసరం గనుక డొనేషన్లు సేకరించాలనే అభ్యర్ధనను తెలిసికొని ఐడా చాలా ఆలోచించసాగింది. ఇది నాకు సాధ్యమా? అని తలస్తూ తన కర్తవ్యం నిర్వహించుటకు తన ప్రయత్నం చేయాలని ఆశించింది. ఆమె కలిసికొన్న మొదటి వ్యక్తి పేరు మిస్టరు షెల్. మొదటిగా పొందిన విరాళము 10వేల డాలర్లు సొమ్ము గల చెక్కు అందించాడు. అంతేకాక ఐడాను తన వాహనంలో ఎక్కించుకొని మెడికల్ ఆసుపత్రికి అవసరమగు వస్తువులు కొనిచ్చాడు. ఆమెను గౌరవించుట ఐడాకు చాలా ఆనందం కలిగించింది. ఆమెతో పాటు చదివిన స్నేహితురాలు ఆమె కొరకు చార్జీలు ఎవరైనా ఇస్తే తనతో పాటు ఇండియా వస్తానంది. దేవుడు తనను ప్రేమించే వారి కోసం దాచిపెట్టినది కంటికి కనబడదు మనుష్య హృదయానికి గోచరము కాదు. ఐడా తన స్నేహితురాలు కలిసి క్రీస్తు పరిచర్య కొరకు ప్రయాసపడు పరిస్థితులు గమనించిన ఒక నల్ల జాతి స్త్రీ గేర్ ట్రూడ్ ఎంతో గొప్ప దాతృత్వము కలదై ఐడా స్నేహితురాలికి అయ్యే ఖర్చు తాను ఇస్తానని వాగ్ధానము చేసి ఆమెకు దేవుని పట్ల సువార్త పట్ల ఆసక్తిని కనబరిచింది. ఐడా చాలా ఆశ్చర్యపడి ఆనందంతో దేవుని స్తుతించింది.

ఐడా తన స్నేహితురాలు ఆనీహాంగ్‌కాక్ వెల్లూరు చేరారు. అప్పట్లో దక్షిణ భారత దేశం అంతా కరువు కోరల్లో చిక్కుకుంది. విచిత్రమేమిటో గాని ఐడా తండ్రి డాక్టరు జాన్ గారినే వైద్యం చేయమని కోరేవారు. యవ్వనంలో ఉన్న ఐడాను అడిగేవారు కాదు. ఆ రోజులలో జాన్‌గారు వ్యాధి గ్రస్తుడై బాధతో మరణించాడు. ఎంతో విలువైన సలహాలను ఇచ్చే ఆదరించు నాన్నను పోగొట్టుకున్న బాధలో చాలా ఏడ్చింది. చాలా శూన్యంలా అనిపించింది. ఐడా తల్లి చాలా ధైర్యం చెప్పి వైద్య సేవ ఆరంభించమని చాలా ప్రోత్సహించింది. ఆ

తరువాత వారున్న 12×10 కొలతలు గల గదిలో అమెరికా నుండి తెచ్చిన సామాను అమర్చి చిన్న వైద్య శాలను తెరచింది. మొదట్లో రోగులు ఎవరు రాలేదు. ఓర్పుతో ప్రార్ధన చేసి కనిపెట్టింది. కండ్ల కలకతో ఒక రోగి వచ్చింది. ఆమెకు స్వస్థత కలుగడం వలన మరి కొందరు చేరారు. ఐడా చాలా శ్రద్ధతో ప్రేమతో చేయు వైద్యమును బట్టి ఉదయాన్నే తలుపులు తెరువగానే గుంపులుగా చేరి వేచి యుండేవారు. వైద్య శాస్త్రము అమెరికాలో చదివిన జ్ఞానంతో విరిగిన ఎముకలను సరి చేయుట చిన్న పుండ్లను తొలగించుట చిన్న, చిన్న రోగాలు, జ్వరము విరోచనాలతో బాధపడు వారికి తగిన వైద్యం చేస్తూ వారికి దేవుని వాక్యం బోధిస్తూ కాలము గడిపేది. ఆమె ఆరంభించిన గది సరిపోనందున గెస్టు రూమ్ కూడా ఉపయోగిస్తూ దీర్ఘ కాలిక రోగులకు వసతి కలిగించు గదిలో పడకలు సిద్ధంచేసి ఆదుకొనుట వల్ల ఆనందం పొందేది. ఆ ప్రాంతంలో 5 లక్షల భారతీయ స్త్రీ పురుషులకు ఆమె ఏకైక డాక్టరుగా పరిచర్యలు చేసేది. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నము వరకు స్థానిక రోగులను చూచి ఆ తరువాత దూర ప్రాంతంలో ఉన్నవారిని అవసరంలో ఉన్న రోగుల ఆహ్వానమును బట్టి స్వయంగా వెళ్ళి పరిచర్య చేయుట తప్ప లేదు.

సరిగా 1901 వ సంవత్సరములో ఒక్క నెలలోనె 177 హిందు, ముస్లీముల గృహాలను దర్శించి రెండు సంవత్సరములలో 5000 మంది రోగులకు వైద్యం చేసింది. ఆ తరువాత 1902లో మేరీ తాబేర్‌షెల్ ఆసుపత్రిని ఆరంభించారు. ఆ రోజులలో కరువు సమసిపోయింది గాని వర్షాల వల్ల ప్రమాదకరమైన వ్యాధులు సోకాయి. 1903వ సంవత్సరములో భయంకరమైన ప్లేగు తెగులు తీవ్రంగా వ్యాపించింది. అప్పట్లో బ్రిటీషు వారికి భారతీయులకు అవగాహన లేదు. ఐడా ఇవేమి పట్టించుకొనక వ్యాధి గ్రస్థులను స్వస్థపరచుటలో లీనమైంది. ఐడా ప్రతి ఇల్లు దర్శిస్తూ వ్యాధి నిరోధక మందులు వాడుటను ప్రోత్సహించింది. పరిశుభ్రత కొరకు ఆరోగ్య నియమాలు పాటించుటకు తీవ్ర కృషి చేసి అనేక మందిని వ్యాధి నుండి కాపాడింది. 18 పడకలతో చిన్న ఆసుపత్రిగా ఆరంభించి 42 పడకలు ఉన్న ఆసుపత్రిగా మార్చింది. ఐడా తన ఒంటరి ప్రయాసకు తోడుగా కొందరు నర్సులకు తర్ఫీదు ఇవ్వాలని యోచించింది. అమెరికా వెళ్ళినప్పుడల్లా డొనేషన్లు సేకరించి నర్సింగు స్కూలు నెలకొల్పుటకు ప్రయాసపడింది. రోడ్డు ప్రక్కగా కొన్ని చిన్న క్లినిక్కులను కూడ ఆమె ఏర్పరచి అనేకులకు సహాయపడింది.

కొడైకెనాల్‌లో ఉన్న విదేశీయులలో తన ఆలోచనలన్నీ తెలుపుకొని వైద్య రంగంలో అనేక ఆసుపత్రులను ఏర్పరచుటకు తీవ్ర కృషిని చూచిన ఐడా తల్లి "అమ్మా ఐడా, నీవు చేస్తున్న పనితో తృప్తిపడు అని తెల్పినను ఆమె అవిరామంగా శ్రమపడింది. చివరకు ఆమె పట్టు వదలక 1913లో శ్రీమతి లూసీ లీబడి అనే స్త్రీ భారత దేశాన్ని దర్శించిన సమయంలో ఐడా చేస్తున్న పనులన్నీ పరిశీలించి చాల ఆశ్చర్యపడింది. స్త్రీల వైద్యశాల నిర్మాణము కొరకు ఐడా ఆలోచనలతో ఆమె ఏకీభవించింది. చివరకు 1916వ సంవత్సరము జనవరి నెలలో రక్షిణ భారత మెడికల్ అసోషియేషన్ వారు ఆమోదించగా 25 సీట్లతో స్త్రీల మహిళా కళాశాల ఆరంభమైంది. దానికి మూడు ఇళ్ళు అద్దెకు తీసుకున్నారు. 70 సంవత్సరాల వయస్సులో విరాళాలు సేకరించుటకు అనేక ప్రాంతాలు తిరిగింది. ఆ తరువాత ఆమె బలహీనమై విశ్రాంతి తీసుకొను సమయం ఆసన్నమయింది. కౌన్సిలు సమావేశాలలో కూడా క్లుప్తంగా మాట్లాడుట గానీ మౌనంగా నిలిచి తన వ్యక్తిత్వాన్ని కాపాడుకున్నది.

తన జీవిత మంతా నాయకురాలిగా నిలిచి వృద్ధాప్యంలో శిష్యురాలిగా అందరినీ వెంబడించుటలో వెనుకాడలేదు. సమర్థవంతంగా నిర్వహిస్తున్న వైద్యులను గమనించి చాలా తృప్తి చెంది ఆనందించి దేవుని స్తుతించింది. చివరకు 1968వ సంవత్సరము మే నెలలో 90 యేళ్ళ వయసులో క్రీస్తు ప్రేమ బలవంతం చేసి తనను వైద్య రంగంలో వాడుకొనినందుకు స్తుతిస్తూ మరణించింది.

చివరిగా ఆమె ధన్య జీవి, దేవుడు వాడుకొను వ్యక్తులు ధన్యులు. ఆమెన్

# 57. క్రైస్తవ మిషనరీ లండను నుండి టిబెట్టు, ఇండియా ప్రజలకు సువార్త అందించిన మెడికల్ ఆఫీసరుగారి జీవిత విశేషాలు.

**డాక్టరు లెహ్మన్ జీవితం, అమెరికా.**

"పరిశుద్ధాత్మ మీమీదికి వచ్చినపుడు మీరు శక్తి నొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశముల యందంతటను భూది గంతముల వరకును నాకు సాక్షులై యుందురని వారితో చెప్పెను". అపో 1:8

ప్రభువు నామములో మీకు వందనములు!

లెహ్మన్ పూర్తి పేరు డాక్టర్. జియోఫ్రీ లెహ్మన్. గౌరవ ప్రదమైన బ్రదరన్ మతశాఖకు చెందిన కుటుంబంలో జన్మించారు. లండనులో విద్యాభ్యాసము పూర్తి చేశారు. యవ్వనంలోనే క్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. సివిల్ ఇంజనీరింగు, మెడికల్ ఇంజనీరింగు డిగ్రీ పూర్తి చేశారు. ఆక్స్‌ఫర్డు విశ్వ విద్యాలయంలో డి.ఫిల్ డిగ్రీ పొందారు. ప్రపంచ వ్యాప్తంగా ఫ్యాక్టరీలు స్థాపించి గొప్ప సన్మానం ఇంగ్లాండులో స్వీకరించాలని కలలు కనేవాడు. గొప్ప గుర్తింపు కావాలని ఆశ కలిగి యుండేవాడు. ఒకసారి ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందగల కన్వెక్షనుకు హాజరయినపుడు ఇండియాలో ప్రజలు వైద్య సదుపాయం లేనివారై చాలా బాధలకు గురి అగుట గూర్చి విన్నాడు. వెంటనే డాక్టరు కోర్సులో చేరాడు. కళ్ళ డాక్టరుగా తర్ఫీదు పొందాడు. ట్రాఫికల్ వాధుల గురించి కూడ ట్రైనింగు ద్వారా డాక్టరు డిగ్రీ పొందాడు. ఆ తరువాత 1933వ సంవత్సరములో మోనికా అనే యువతితో వివాహాము జరిగింది. వారిద్దరు రెండు సంవత్సరాలు గడిచిన తరువాత 1935వ సంవత్సరములో డెహరాడూన్‌లో హెర్బర్ పేట అనే ఒక చిన్న గ్రామము చేరారు. అది హిమాలయ పర్వత చరియలలో ఉన్నది. వారి దగ్గరకు వచ్చిన రోగులంతా క్రీస్తు ఎవరు? ఆయన ప్రభావ విశేషాలన్ని తెలిసికొని వెళ్ళేవారు. డబ్బు కట్టలేని వారి పట్ల కనికరంతో ఉండేవారు. శారీరక స్వస్థత కన్న ఆత్మీయ స్వస్థత మేలని చెప్పేవారు. ఆ డాక్టరు సువార్తతో పాటు స్వీయ సాక్ష్యము చెప్పేవారు. మేము మిషనరీమే కాదు. మిషనరీ మెడికల్ అని చెప్పేవారు

లెహ్మన్ గారికి ఆ ప్రాంతం వారి భాషలోనే మాట్లాడి సువార్త బోధించాలనే ఆశ ఉండేది. హింధీ భాషలో గ్రామరు మాటలను సరిచేస్తు నేర్చుకునేవారు. వారు స్థానికంగా ఆస్పత్రిలో పని చేస్తూ గ్రామ గ్రామలలో సువార్త మహా సభలు నిర్వహించి వారికి క్రీస్తును గూర్చిన సువార్త బోధించే వారు. వారికి కరపత్రాలు బైబిళ్ళు అందించేవారు. వారికి అందించిన బైబిళ్ళు, కరపత్రాలు చదువుటకు వారికి చదువు రావాలి. వారి కొరకు స్కూళ్ళు ఆరంభించగా అన్ని వయసుల వారు చదువు నేర్చుకునేవారు. మాకు ఎన్నో వ్యతిరేకతలున్నప్పటికీ సంఘ పరిచర్య కొనసాగించాడు. ఒక వృద్ధుడు ఈ మిషనరీ సేవలను చూచి అభినందిస్తూ క్రీస్తు పరలోకం నుండి దిగివచ్చి మనలను రక్షించారు. ఈ డాక్టరు గారు ఇంగ్లాండు అనే దూర ప్రాంతం నుండి మారు మూలన ఉన్న మన ప్రాంతాలకు మన ప్రాంతాలకు వచ్చి ఆ క్రీస్తు సువార్త బోధించడానికి పరిచర్య చేస్తున్నారు. క్రీస్తు ప్రేమ తెలియని వారికి టిబెట్ ప్రాంతం వారికి సువార్త బోధిస్తూ కొన్ని ప్రాంతాలలో కేవలము క్రీస్తు లేని లోకాశలలో భోగాలతో జీవించుచు దేవునిని ఎరుగని వారికి తగిన సేవకులు బోధించుటకు చాలరని ఆ మిషనరీ దు:ఖించేవాడు. వృద్ధాప్యంలో రిటైర్డ్ అగువరకు శ్రమించాడు. ఒక్క వ్యక్తి గొప్ప కాంతిని పవర్ హౌస్‌గా నిలిచి ఎన్నో వేల మంది జీవితాలు వెలిగించాడు. లెహ్మన్ జీవితము ధన్యమయింది. అట్టి విశ్వాసులు ఈ తరానికి కావాలని ఆ భక్తుని ప్రార్ధన. ఆమెన్

## డా॥ సుందర రావు టి.యస్ గారి కుటుంబ సభ్యులు









దేవుని పరిచర్యలో నిమగ్నమై దీవెనలు పొందాలని నా దీన ప్రార్థన

ప్రభువునందు ప్రియ చదవరులకు మన రక్షకుడును ప్రభువైన యేసు క్రీస్తు నామములో శుభములు. శ్రీ మతి విజయ గ్రేస్ గారు దేవునిచేత వాఙ్మయ పరిచర్య చేయుటకు ఏర్పాటు చేయబడిన ఒక గొప్ప సేవకురాలు. తాను వ్రాస్తు అనేకులు తమ వ్యక్తిగత సాక్షాలను వ్రాయటానికి ప్రోత్సహిస్తున్న ప్రస్తుత సమాజానికి బర్నబా లాంటిది. నేను 5 దశాబ్ధాల నా పరిచర్య అనుభవాలను గూర్చి దేవుని మహిమార్థమై ఒక పుస్తకాన్ని వ్రాయాలని ఎన్నో మార్లు అనుకున్నాను. కాని అది దైవ సేవకురాలు విజయ గ్రేస్‌ని కలుసుకున్న తర్వాతే సాధ్యమైంది. (యెహోవా స్తోత్రార్హక్రియలను ఆయన బలమును ఆయన చేసిన ఆశ్చర్యకార్యములను దాచకుండ వాటిని వారి పిల్లలకు మేము చెప్పెదము. రాగల తరములలో పుట్టబోవు పిల్లలు దానినెరుగునట్లును వారు లేచి తమ పిల్లలకు దానిని వివరించునట్లును వీరును దేవుని యందు నిరీక్షణగలవారై దేవుని క్రియలను మరువకయుండి. కీర్త 78:4,5 లోవ్రాయబడిన ప్రకారము దేవుని కార్యములను ప్రచురము చేయుటకు తరువాత తరాలు తెలుసుకోవడానికి ఈ వాఙ్మయ పరిచర్య ఒక గొప్ప సాధనం. విజయగ్రేస్ గారు ఎంతోమంది దైవసేవకులను, విశ్వాసులను ప్రొత్సహించి వారి సాక్ష్యాలను ఇప్పటికే ఎన్నో పుస్తకాలలో ముద్రించింది. ఈ ముద్రణలు సమాజానికి ఎంతో దీవెనలు తెచ్చిపెట్టాయి. నా సాక్షము, నా ముగ్గురు కుమారులు, నా సతీమణి కూడా వ్రాయడానికి దేవుడు కృపననుగ్రహించినారు. కొన్ని సంవత్సరాలుగా విజయగ్రేస్ గారితో మా పరిచయం ఎంతో దీవెన దాయకం. దేవుడు దీర్గాయుషును ఆరోగ్యమునిచ్చి ఇంకా గ్రేస్ గారిని ఇలాగే అనేకులను ప్రోత్సహించే పరిచర్యలో దేవుడు వాడుకోవాలని మనసారా కోరుకుంటూ ప్రార్థిస్తున్నాము.



దైవజనులు బిషప్. బి.యస్.పాల్ మరియు కుటుంబ సభ్యులు